శ్రీరస్తు.

వైద్యశిఖామణియగు శ్రీమద్గోపాలదాసునిచే

రచియింపఁబడిన

చికిత్సాసారము.

ఆయుర్వేదాద్యనేకగ్రంథముల నవలోకించి

పువ్వాడ - సూర్యనారాయణరావుగారిచే

ఆంధ్రవచనరూపముగ రచియింపఁబడి

కాంచీనగరస్థిత సంస్కృతప్రాకృతాద్యనేకభాషానిపుణులగు

నివృత్తి - వీరాస్వామిశాస్త్రులవారిచే

లేఖకప్రమాదజనితదోషంబులు లేకుండునట్లుల పరిష్కరింపఁబడినది.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి

'వావిళ్ల' ముద్రాశాలయమున

ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

197.

శ్రీరస్తు.

విషయసూచిక.

శ్రీ ర స్తు.

వి ష య సూ చి క.

విషయసూచిక.

విషయసూచిక.

అవతరణిక.

శ్రీమదఖిలజగజ్జన్మస్థేమ ప్రళయప్రముఖలీలైకరసికుండగు భగవంతునిచే సృజింపఁబడిన నీప్రపంచంబునందు "ధర్మసారమిదం జగత్" అనుపురాణవచనానుసరణి ప్రజలు ముఖ్యంబుగ ధర్మార్థకామమోక్షంబులను పురుషార్థంబులం బడయవలయు. అట్టి పురుషార్థప్రాప్తికి "శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్"అనునటుల మానవులకు శరీరమే ప్రధానసాధనంబుగ నున్నయది. అట్టిశరీరంబునకు జ్వరాదిరోగంబులు రానీయక కాపాడుకొనవలయును. ఇటుల జేయుచుండినను "పూర్వజన్మకృతం పాపం వ్యాధిరూపేణ బాధతే"అను స్మృతివచనానుసరణి పూర్వజన్మసంపాదిత దుష్కృతములవలన వాతాదిదోషంబులు ప్రకోపించి జ్వరాగ్యనేకరోగములను కలుగంజేసి మనుజులను పీడింపుచుండును. దానంజేసి "తచ్ఛాంతిరౌషధైర్దానైః జపహోమసురార్చనైః" అనుటంబోలె యట్టి రోగంబులకు చరక, సుశ్రుత, వాగ్భటాది ప్రణీతాయుర్వేద తంత్రంబులలోఁ జెప్పియుండు చికిత్సాదులంజేసి తద్రోగంబులను నివర్తింపఁజేసుకొనవలయును. కావున వైద్యవరుండగు శ్రీమద్గోపాలదాసునిచే విరచింపంబడిన చికిత్సాసారంబను సార్థకనామంబుగల నీవైద్యగ్రంథము యెల్లరకుఁ దెల్లంబగునటుల సంస్కృతశ్లోకంబులకు తేటతెలుఁగున తాత్పర్యముతోడ కడుజాగరూకతతో శోధించి ముద్రాక్షరాంకితము జేయించినారము. ఇందు శారీరతత్వము, నాడీపరీక్షాద్యనేక దేహపరీక్షలు, శకునశాస్త్రము, సర్వధాన్యాది గుణాగుణంబులు, రసగంధక లోహరత్నప్రవాళాదుల శుద్ధిగావించు తెఱంగు, స్వర్ణరజత తామ్రాదిభస్మముల గావించువిధము, వానివాని గుణాగుణంబులు, సర్వజ్వరాతిసారసంగ్రహణ్యర్శోఽజీర్ణప్లీహ, మేహపాండుపానా

అవతరణిక.

శ్రీమదఖిలజగజ్జన్మస్థేమ ప్రళయప్రముఖలీలైకరసికుండగు భగవంతునిచే సృజింపఁబడిన నీప్రపంచంబునందు "ధర్మసారమిదం జగత్" అనుపురాణవచనానుసరణి ప్రజలు ముఖ్యంబుగ ధర్మార్థకామమోక్షంబులను పురుషార్థంబులం బడయవలయు. అట్టి పురుషార్థప్రాప్తికి "శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్" అనునటుల మానవులకు శరీరమే ప్రధానసాధనంబుగ నున్నయది. అట్టిశరీరంబునకు జ్వరాదిరోగంబులు రానీయక కాపాడుకొనవలయును. ఇటుల జేయుచుండినను "పూర్వజన్మకృతం పాపం వ్యాధిరూపేణ బాధతే" అను స్మృతివచనానుసరణి పూర్వజన్మసంపాదిత దుష్కృతములవలన వాతాదిదోషంబులు ప్రకోపించి జ్వరాద్యనేకరోగములను కలుగంజేసి మనుజులను పీడింపుచుండును. దానంజేసి "తచ్ఛాంతిరౌషధైర్దానైః జపహోమసురార్చనైః" అనుటంబోలె యట్టి రోగంబులకు చరక, సుశ్రుత, వాగ్భటాది ప్రణీతాయుర్వేద తంత్రంబులలోఁ జెప్పియుండు చికిత్సాదులంజేసి తద్రోగంబులను నివర్తింపఁజేసుకొనవలయును. కావున వైద్యవరుండగు శ్రీమద్గోపాలదాసునిచే విరచింపంబడిన చికిత్సాసారంబను సార్థకనామంబుగల నీవైద్యగ్రంథము యెల్లరకుఁ దెల్లంబగునటుల సంస్కృతశ్లోకంబులకు తేటతెలుఁగున తాత్పర్యముతోడ కడుజాగరూకతతో శోధించి ముద్రాక్షరాంకితము జేయించినారము. ఇందు శారీరతత్వము, నాడీపరీక్షాద్యనేక దేహపరీక్షలు, శకునశాస్త్రము, సర్వధాన్యాది గుణాగుణంబులు, రసగంధక లోహరత్నప్రవాళాదుల శుద్ధిగావించు తెఱంగు, స్వర్ణరజత తామ్రాదిభస్మముల గావించువిధము, వానివాని గుణాగుణంబులు, సర్వజ్వరాతీసారసంగ్రహణ్యర్శోజీర్ణప, మేహపాండుపాణ్డు

త్మయ కామిలామూత్రకృచ్ఛ్రమూత్రాఘాతోరుస్తంభాండవృద్ధ్యుపదం శాపస్మారభగందర శుక్రదోషాశీతివాతరోగవ్రణ స్త్రీబాలరోగాద్యనేక రోగంబులకు నిదానంబులు, వానివాని లక్షణంబులు, అచ్చటచ్చట అనేక మూలికాప్రయోగంబులు, రసచికిత్సలు, పథ్యవర్గము, కేశకృష్ణీకరణాది క్షుద్రరోగచికిత్సలు, సర్పవృశ్చికమూషకాది విషచికిత్సలును గలవు. నిదానభాగములో మాధవనిదానమెట్లు ప్రాశస్త్యము వహించి యున్నదో! చికిత్సావిషయములో నీగ్రంథ మంతకన్న నెక్కుడు ప్రయోజనకారి యని వక్కాణింపవచ్చును. మరియు బాలరోగప్రకరణమునం దనేకవిధములగు శాంతికకర్మములుకూడఁ దెల్పఁబడినవి. ఇట్టి గ్రంథరాజము వద్దనున్నచో నెట్టి యసాధ్యరోగములైనను వైద్యుల యపేక్ష లేక స్వయముగా కుదుర్చుకొనవచ్చుననుటకు సందియము లేదు కాన నీగ్రంథమును ఎల్లరును తప్పక పఠించి చికిత్సలఁ గావించుచు నారోగ్యభాగ్యము వడయుదురు గాత.

ఇట్లు,

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

శ్రీరస్తు.

గ్రంథసూచన.

ఔషధంబులు గావించునెడ యందు నవీనంబు లగు ద్రవ్యంబులనే ఉపయోగింపవలయును. అయినను వాయువిళంగములు, పిప్పళ్ళు, బెల్లము, ధనియాలు, తేనె, యీ మొదలగు ద్రవ్యంబు లొకసంవత్సరము నాటివిగ నుండవలయును. మఱియు అడ్డసరపాకు, చల్లపిల్లిగడ్డలు, తిప్పతీగె, పెద్దగుమ్ముడువేరు, కొడిసెపట్ట, పెద్దసోపు, పెన్నేరుగడ్డ, సుగంధిపాలవేళ్ళు, నేలవేము, ఈ మొదలగు ద్రవ్యంబులను సర్వకాలములయందును పచ్చివిగనే యౌషధాదులయం దుపయోగింపవలయును. అయినను నవి పచ్చివి యని ద్విగుణంబుగ స్వీకరింపంజనదు. మఱియు ద్రవ్యాంగములను జెప్పకయుండెడి యెల్లస్థలములయందును వాటిమూలములనే చేర్చుకొనవలయును.

ఔషధప్రతినిధి.

కషాయములు, చూర్ణములు, ఈ మొదలగువాటియం దుపయోగింపఁదగిన ద్రవ్యంబులలో నెవ్వియైనను లభింపవేని, నభావంబయ్యెనేని, వాటికిబదులుగ సమానగుణములుగల ద్రవ్యంబులను ధన్వంతరినిఘంటు మొదలగువాటి ననుసరించి గ్రహింపవలయును. మఱియు నౌషధంబులయం దుపయోగింపఁదగిన ద్రవ్యంబులకుఁ బ్రమాణము జెప్పఁబడకుండెడి యెల్లస్థలములయందును నా ద్రవ్యంబులను సమభాగములుగనే స్వీకరింపవలయును.

కషాయవిధి.

కషాయంబును గావించునెడ యం దుపయోగింపఁదగిన ద్రవ్యంబుల నన్నిటిని దినుసుకు నాలుగుతులములచొప్పున గ్రహించి వాటిని చక్కఁగ నలియఁగొట్టి భాండంబున వైచి యం దరువదినాలుగుపలముల మంచి యుదకముబోసి మందాగ్నిచే అష్టాంశముగ కాచి వడియగట్టి యాకషాయంబును బాలురు కాలుతులము మొద లొకతులము వఱకును, తక్కినవారు నాలుగుతులములవఱకును, త్రాగవలయును. మఱియు నాకషాయంబున శర్కర మొదలగువాటిని మిశ్రము జేయవలసియుండెనేని వాతపిత్తశ్లేష్మదోషంబులయం దాకషాయమునకుఁ గ్రమంబుగ నాలవభాగంబును, ఎనిమిదవభాగంబును,

పదియాఱవభాగంబును, జేర్చికొనవలయు. మఱియు తేనెను గలుపునెడ శ్లేష్మరోగమున కషాయంబునకు నాలుగవభాగంబును, పిత్తరోగమున నెనిమిదవభాగంబును, వాతరోగమున పదియాఱవభాగంబును జేర్చికొనవలయు. జీలకఱ్ఱ, గుగ్గిలము, క్షారములు, శిలాజిత్తు, ఇంగువ, ఈమొదలగువాటిని కాలుతులమునకన్న నధికముగ గ్రహింపంజనదు. మఱియు పాలు, బెల్లము, నెయ్యి, నూనె, కల్కము, చూర్ణము, ఈ మొదలగువాటిని కషాయంబులో నాలుగుతులములకన్న నధికముగ జేర్చుకొనందగదు.

కల్కవిధి.

ఆర్ద్రమునైనను, నితర శుష్కద్రవ్యంబులనైనను ఉదకముచే నూరి యుండ జేసినది కల్కమనంబడు. ఇట్టి కల్కంబొక తులప్రమాణం బుండవలయు. మఱియు నీకల్కంబున నెయ్యి, తేనె, నూనె, వీటిలో దేనినైనను మిశ్రముజేయునెడ ద్విగుణంబుగను, బెల్లము, శర్కర, వీటిని సమభాగములుగను జేర్చుకొనవలయు.

చూర్ణక్రమము.

శుష్కించిన ద్రవ్యములను చక్కగ దంచి చూర్ణముజేసి వస్త్రగాలిత మొనర్చిన నదియు చూర్ణమనంబడు. ఈచూర్ణంబును స్త్రీపురుషు లరతులము మొద లొకతుల మువఱకును, బాలురొకమాషము మొదలు మూడుమాషములవఱకును, దేహతత్త్వంబును, వ్యాధిబలంబును, దేశకాలంబులను నెఱింగి సేవింపవలయు. మఱియు నీచూర్ణంబున బెల్లమును మిశ్రముజేయునెడ చూర్ణంబునకు సమభాగంబుగను, శర్కర యయ్యెనేని ద్విగుణంబుగను, గలుపవలయు. ఇంగువను గలుపవలసియుండెనేని దానిని నేతితో వేగించి మిశ్రము జేయవలయు. నెయ్యినిగూడ గలుపవలసియుండెనేని ఇంగువకు ద్విగుణంబుగను, ఉదకంబును కలుపునెడ చూర్ణంబునకు నాలుగింతలును గలుపవలయు. మఱియు చూర్ణంబునైనను లేహ్యంబునైనను, గుటికలనైనను, కల్కమునైనను, సేవించినపిదప పాలు మొదలగువాటిని ద్రాగవలసియుండెనేని వాతరోగంబున ౧౨ తులములును, పిత్తరోగంబున ౮ తులములును, శ్లేష్మరోగంబున ౪ తులములను త్రాగవలయు. చూర్ణము మునుగునటుల యందు రసముబోసి యారసం బిగురువఱకు భద్రపఱచి యుంచునదియ భావన యనంబడు.

ఔషధసేవనకాలము.

కషాయము, చూర్ణము, ఈ మొదలగువాటిని సేవింపవలసినకాలము చెప్పంబడ కుండెనేని యెల్లస్థలంబులయందును ప్రాతస్సాయంకాలములయందే సేవింపవలయు. అయినను వమనవిరేచనములకు ప్రాతఃకాలమునందే యౌషధంబును సేవింపవలయు.

మఱియు వమనంబైనను, విరేచనంబైనను, చక్కగ నైనపిదప లఘువుగ భుజింపవలయు. అపానవాయు వర్థోగతంబగుటకు నౌషధంబును సేవింపవలసియుండిన భోజనాత్పూర్వమే పుచ్చుకొనవలయు. మఱియు నజీర్ణమును హరింపఁజేయునిమిత్తము సేవించెడి యెల్లయౌషధంబులను భోజనకాలంబుననే సేవింపవలయు. అగ్నిదీపనమును జనింపఁజేసెడి సర్వౌషధంబులను భోజనమధ్యంబున సేవింపవలయు. మఱియు వ్యానవాయువును శమింపఁజేయుటకై యౌషధంబును సేవింపవలసియుండిన భోజనం బైనపిదప సేవింపవలయు. ఎక్కిళ్ళు, కంపవాయువు, వీటికి భోజనముగావించుటకు ముందుగనైనను, భోజనకాలంబుననైనను, నౌషధంబును సేవింపవలయు. స్వరభేదమున సంధ్యాకాలభోజనకాలంబున నౌషధంబును సేవింపవలయు. ప్రాణవాతము, పిత్తము, వీటియందు సంధ్యాకాలభోజనంబైనపిదప ఔష[illegible] సేవింపవలయు. దాహము, ఓకర, ఎక్కిళ్లు, ఉబ్బసము, విషమదోషము, వీటియం దన్నమును భుజించిన పిదపనైనను, ముందుగనైనను, ఔషధంబును సేవింపవలయు. కర్ణరోగము, నేత్రరోగము, నాసారోగము, శిరోరోగము, వీటియందలి వాతాదిదోషంబులు హరించుటకై సేవించెడియౌషధంబులను భోజనాదిమధ్యాంతములయందును, రాత్రులయందును, సేవింపవలయు. మఱియు నీగ్రంథమున నౌషధంబులను నింతకాలమువఱకు సేవింపవలయునని జెప్పంబడకయుండినను రోగము నివృత్తియగువరకైనను, యుక్తమగు కాలమువఱకైనను, సేవింపవలయు.

స్నేహపాకవిధి.

నెయ్యి, నూనె, ఉదకము, ద్రవపదార్థములు, వీటిని కల్కమునకన్న నాలుగింతలధికంబుగ వైచి వండవలయు. మఱియు నందలి ద్రవ్యంబులు మృదువుగ నుండెనేని వాటికి నాలుగింతలు నుదకంబునైనను, రసంబునైనను, బోయవలయు. కఠిన ద్రవ్యంబులయ్యెనేని నెనిమిదింతలును, నత్యంత కఠినద్రవ్యంబు లయ్యెనేని పదియాఱింతలును, బోయవలయు. తైలములయందు కల్కములను నాలుగవభాగంబైనను, ఆఱవభాగంబైనను, ఎనిమిదవభాగంబైనను, బోయవలయు. పాలు, పెరుగు, స్వరసము, మజ్జిగ, ఈమొదలగువాటిని యాతైలంబున మిశ్రమము జేయవలసియుండెనేని వాటికి సమభాగంబులుగ జేర్చుకొనవలయు. ఇటుల భాగములనన్నిటిని క్రమంబుగ నేకముజేసి మందాగ్నియందునిచి తైలమును కాచవలయు. ఇటుల కాచెడితైలము మైనపక్వమై యందు నురుగుజనించినతోడనే దాని నగ్నియందు వైచిన చురచుర మనుశబ్దము లేకయుండెనేని పక్వంబైనదని యెరింగి యందుండి దించి సాంగశీతలమున వడియగట్టికొని భద్రపఱచవలయు.

గుటికవిధి.

మాత్రల నొనర్చునెడ యందుపయోగింపందగిన ద్రవ్యంబులనన్నిటిని చూర్ణముజేసి ఖల్వంబున వైచి యాయా యనుపానములతో చేలికినంటకుండువఱకు చక్కగ

మర్దించి మాత్రలుజేసి యుంచవలసినది భక్షించువరకు వాటిని నీడన యెండించవలయును. ఏ శ్లోకోక్తమైన మాత్రలయందు రసగంధకములను గలుపవలసియుండెనేని నా రసగంధకములను ఖల్వంబున నెప్పుడుగ మర్దించి పిదప యితరద్రవ్యంబులను జేర్చి చక్కగ మర్దింపవలయును.

భస్మవిధి.

తామ్రాదిభస్మంబులను గావించునెడ ఆయాలోహంబులను ప్రథమంబున క్రమంబుగ శుద్ధిజేసి పిదప పలచనిరేకులుగ నొనర్చి ఆయాయోగంబులయందుఁ జెప్పంబడియుండెడికలిని నాయాయోషధులను వాటికి లేపనముజేసి తగుమైనమూసయందునిచి దానిమూతిని బిగించి చీలమన్ను లేపనము జేసి యెండించి గజపుటము వేసిన నవి భస్మంబులగు. ఇటులఁ భస్మంబైనపిదప వానిని ఖల్వంబున నునిచి అనుపానవిశేషములచేఁ జక్కగ మర్దించి బిళ్లజేసి యెండించి మూసయందునిచి చీలమన్ను లేపనముజేసి పుటము వేయవలయు. ఇటుల ప్రతిపుటమునందును గావింపందగు.

ఈగ్రంథమునందు వమనవిరేచనాదిమాత్రలకు వల్లాదిప్రమాణంబులు జెప్పంబడియుండినను, "శ్లో. స్థితిర్నాస్త్యేవ మాత్రాయాః కాలమగ్నిం వయోబలమ్, ప్రకృతిం దోషదేశౌ చ దృష్ట్వా మాత్రాం ప్రకల్పయేత్. యతో మందాగ్నయో హ్రస్వా హీనసత్వా నరాః కలౌ, అతస్తు మాత్రా తద్యోగ్యా ప్రోచ్యతే సుజ్ఞసమ్మతా." అను వచనముల ప్రకరము ఇక్కలియుగమున జనులు మిగుల దుర్బలులుగను, మిక్కిలి యగ్నిదీపనము లేవారుగను, నుండుటచే దేశము, కాలము, వయస్సు, ప్రకృతి, దేహతత్త్వము, మొదలగువాటి నెఱింగి మాత్రలను బ్రయోగింపవలయును.

ఖల్వలక్షణము.

శ్లో. నీలఖల్వే బలారోగ్యం శ్వేతఖల్వే బలక్షయమ్
పీతఖల్వే త్రిదోషఘ్నం రక్తఖల్వే త్రిదోషకృత్.

తా. నల్లనిఖల్వంబున నౌషధంబును మర్దించి భక్షించిన బలారోగ్యము తెల్లనిఖల్వంబున బలక్షయంబును, పచ్చనిఖల్వంబున త్రిదోషశమనంబును, ఎఱ్ఱనిఖల్వంబున త్రిదోషోత్పత్తియుఁ గలుగు.

పరిమాణ (కొలత) నిర్ణయము.

శ్లో. యవోఽష్టసర్షపైః ప్రోక్తో గుంజాస్యాత్తచ్చతుష్టయమ్
మాషో గుంజాభిరష్టాభిస్సప్తభిర్వా భవేత్క్వచిత్.

శ్లో. యవఃషశ్చతుర్భిర్ధరణశ్శాణ ఇత్యపి కథ్యతే
యంకశ్చ తద్ద్వయం కోల స్తద్ద్వయం కర్ష ఉచ్యతే.
ప్తకర్షం పాణిమానం చతుష్కర్షం పలం స్మృతమ్
చతుష్పలై రంజలిస్స్యాచ్ఛరావోఽష్టపలస్స్మృతః.
ద్విశరావో భవేత్ప్రస్థశ్చతుఃప్రస్థైస్తథాఢకః.

తా. ఎనిమిది ఆవగింజలయెత్తు యొక యవయనియు, నాలుగు యవలయెత్తు గురిగింజయనియు. ఎనిమిది గురిగింజలయెత్తు, లేక ఏడు గురిగింజలయెత్తు మాషయము, నాలుగు మాషములయెత్తు ధరణియనియు, శాణమనియు, రెండుశాణముల త్తు యొకటంకమనియు, రెండుటంకములయెత్తు కోలమనియు, రెండుకోలములయెత్తు ర్షమనియు, ఏడుకర్షములయెత్తు పాణియనియు, నాలుగు కర్షములయెత్తు పలమనియు, నాలుగుపలములయెత్తు అంజలియనియు, ఎనిమిది పలములయెత్తు శరావమనియు, రెండుశరావములు యొకప్రస్థమనియు, నాలుగుప్రస్థములు ఆఢకమనియు జెప్పంబడు.

తూనికనిర్ణయము.

శ్లో. సర్షపః ప్రథమామాత్రా తేద్వాదశ యవస్స్మృతః
యవద్వయేన గుంజా స్యాత్త్రిగుంజో వల్ల ఉచ్యతే.
మాషశ్చ సప్తగుంజాభిశ్శాణో మాషచతుష్టయమ్
గద్యాణకశ్చ షణ్మాషః కర్షశ్చ దశమాషకః.
చతుఃకర్షైః పలం ప్రోక్తం దశశాణమితం బుధైః.

తా. పండ్రెండు ఆవాలయెత్తు యవయనియు, రెండు యవలయెత్తు గురిగింజ యము, మూడు గురిగింజలయెత్తు వల్లమనియు, ఏడు గురిగింజలయెత్తు మాషమనియు, గు మాషములయెత్తు శాణమనియు, ఆరు మాషములయెత్తు గద్యాణకమనియు, మాషములయెత్తు కర్షమనియు, నాలుగు కర్షములయెత్తు పలమనియు, జెప్పంబడు. యుం కొందఱు పదిశాణములయెత్తునే పలమని వచించెదరు.

పథ్యప్రశంస.

పథ్యే సతి గదార్తస్య కిమౌషధనిషేవణైః
పథ్యేఽసతి గదార్తస్య కిమౌషధనిషేవణైః.

తా. రోగికి పథ్యమునకన్న వేఱొండు ఔషధము దొఱకొనదు. పొనర్పనివానికి ఔషధమువలన ప్రయోజనమును లేదు. కావున పథ్యంబుగనుండి మౌషధసేవనం జేయవలయును.

ఆరోగ్యప్రశంస.

శ్లో. అబ్దే ద్వివారం వమనం చ కుర్యా
ద్విరేచనం చేత్క్రిమశస్త్రివారమ్
నస్యం చతుర్వార మథాంజనం చ
షడ్వారమప్యంజనమన్యదిష్టమ్.

తా. సహజంబుగ సంవత్సరమున రెండుమారులు వమనంబునకును, మూడు మారులు విరేచనమునకును, బుచ్చుకొనుటయే గాక నాలుగుమార్లు నస్యంబును, ఆరుమార్లు అంజనంబును, గావింపవలయును. అయినను దేహతత్త్వంబు నెఱింగి యుక్తానుసారంబుగ వమనవిరేచనాదుల కౌషధంబుల సేవింపందగు.

తైలాభ్యంజనగుణము.

శ్లో. తైలాభ్యంగస్త్వగ్రుజం హంతి సత్యం
పాదాభ్యంగో నేత్రరోగం నిహంతి
నేత్రాభ్యంగో దంతదోషాపనోదీ
శ్రోత్రాభ్యంగో దంతరోగం నిహన్యాత్.
మస్తాభ్యంగస్సర్వరోగం నిహన్యా
ద్దేహాభ్యంగశ్చర్మదోషాపహారీ.

తా. తైలాభ్యంజనముచే చర్మగతదోషంబును, పాదాభ్యంజనముచే నే[illegible]బులును, నేత్రాభ్యంజనముచే దంతదోషంబులును, శ్రోత్రాభ్యంజనముచే దం[illegible]గంబులును, శిరోభ్యంజనముచే సర్వరోగంబులును, దేహాభ్యంజనముచే చర్మగ[illegible] దోషంబులును నశించు.

దుష్టవైద్యనిదూషణము.

శ్లో. యశ్శాస్త్రమనభిజ్ఞాయ చికిత్సామేవ నాటయన్,
ఉపాచరతి తం విద్యాద్భిషజం గరళోపమమ్.

తా. ఏవైద్యుడు శాస్త్రానుభవంబు లేక సర్వశాస్త్రతత్త్వంబు నెఱింగినవానివలె నటించుచు చికిత్సం జేయునో నట్టివానిని విషతుల్యముగ నెంచవలయును.

శరీరలక్షణము.

శ్లో. తనుశ్శరీరమిత్యాదినామ్నా మనర్థతా స్మృతా
ద్విసప్తతిసహస్రాంత్రమష్టకోటివిలోమకమ్.
సప్తధాతుసమాయుక్తం శరీరం పాంచభౌతికమ్
పంచవింశతితత్త్వాఢ్యం షట్కోశం నవరంధ్రకమ్
షణ్ణవత్యంగుళాయామం రోగభోగాలయం వపుః

తా. * తనువు, శరీరమనను సన్వర్థనామములుగల నీదేహము 72 వేల నరములు, 8 కోట్ల వెంట్రుకలు, చర్మము, మాంసము, మేదస్సు, రక్తము, మజ్జము, స్నాయువు, ఎముకలు, అను నీ 7 ధాతువులు, పృథివ్యప్తేజోవాయ్వాకాశరూపమైన పంచభూతములు, అవ్యక్తాది 25 తత్త్వములు, 6 కోశములు, నేత్రములు, నాసికము, చెవులు, నోరు, మూత్రపురీషద్వారములను నవరంధ్రములు, వీటితోఁగూడి తొంబది యాఱంగుళముల పొడవుగలిగి రోగభోగాలయంబై వెలయుచుండును.

దేహతత్త్వశాస్త్రసంగ్రహము.

శ్లో. పిండజే మానుషే దేహే హ్యూర్ధ్వకాయస్త్రికోశకః,
కుతావన్నమయం కోశో వక్షః ప్రాణమయాన్వితమ్.
మనోమయస్తథా మూర్ధ్ని విజ్ఞానానందసంయుతః.

తా. అన్నరసముచే జనించిన నీమనుష్యశరీరోర్ధ్వకాయంబున 3 కోశంబులు గలవు. అం దుదరంబున అన్నమయకోశము, వక్షంబున ప్రాణమయకోశము, శిరస్సున మనోమయ కోశములుండును. ఇమ్మనోమయ కోశమునందే విజ్ఞానమయకోశము, ఆనందమయకోశము మిళితములై యున్నయవి.

---

* తనుః:— తన్యతే విస్తీర్యతే ఆహారేణేతి తనుః:— ఆహారముచే విస్తరింపబడునది కావున తనువనబడు. శరీరం— శీర్యత ఇతి శరీరం— నశించునది కావున శరీరమనబడు.

శ్లో. వపుర్నవశతస్నాయు త్రిశతాస్థిశతాధికమ్,
సప్తోత్తరం మర్మశతం సిరాః సప్తశతం తథా.
చతుర్వింశతి నాడ్యస్తా ధమన్యో రసవాహికాః,
మాంసపేశ్యః పంచశతం కండరా శ్చైవ షోడశ,
షట్పంచాశత్పంచశతపలరక్తం తు యౌవనే,
నృదేహే దశరంధ్రాణి నారీదేహే త్రయోదశ.
కలా స్సప్తాశయాస్సప్త ధాతవస్సప్త తన్మలాః,
సప్తోపధాతవస్సప్త త్వచస్సప్త ప్రకీర్తితాః.
శ్లేష్మాశయ స్స్యాదురసి తస్మాదామాశయ స్స్మృతః,
ఊర్ధ్వమగ్న్యాశయో నాభే స్తదధః పవనాశయః.
మలాశయ స్తదధ స్స్యా ద్వస్తిర్మూత్రాశయ స్తథా,
జీవరక్తాశయమురో నారీణామధికాస్త్రయః.
వాయుః పిత్తం కఫో దోషా స్తేషు వాయుశ్చ వీర్యవాన్,
రజోగుణాత్మకో రూక్షః పిత్తముష్ణం తిలోన్నితమ్.
కఫస్స్నిగ్ధో గురుశ్శ్వేత శ్శీతలశ్చ తమోగుణః,
సిరాధమన్యో నాభిస్థా స్సర్వా వ్యాప్యాన్యత్ర విస్తరః.

తా. శరీరము ౯౦౦ నరములతోడను, ౩౧౦ అస్థులతోడను, ౧౦౭ మర్మస్థానములతోడను, ౭౦౦ పోలునరములతోడను, ౨౪ రక్తవ్యాపకమగు బోలునరములతోడను, ౫౦౦ మాంసపుముద్దలతోడను, ౧౬ కండరములతోడను, యౌవనంబున ౫౫౬ పలముల రక్తముతోడను కూడియుండును. పురుషశరీరమునందు ౧౦ రంధ్రంబులును, స్త్రీశరీరమునందు ౧౩ రంధ్రములును నున్నయవి. ఈశరీరమున ౭ కళలు, ౭ ఆశయములు, ౭ ధాతువులు, ౭ ఉపధాతువులు, ౭ పొరలు నున్నయవి. మఱియు వక్షస్థలమున శ్లేష్మధాతువు, జీవరక్తాశయము, వీటికి క్రింద వస్తియను మూత్రాశయము నున్నయవి. అయినను స్త్రీలకు మూడు రక్తాశయము లధికముగనుండును. వాతపిత్తశ్లేష్మములయందు వాయువు వీర్యవంతమైనదిగను, రజోగుణస్వరూపముగను, శీతలముగను, పిత్తము ఉష్ణముగను, సత్వగుణస్వరూపముగను, శ్లేష్మము తామసగుణస్వరూపముగను, గురువుగను, శీతలముగను నుండును. మఱియు సిరాధమనులను నాడులు నాభిస్థానమునం దున్నయవి. కావున వీటి వివరణము అన్యగ్రంథములయందు విస్తారముగ జెప్పంబడియున్నది.

రక్తవిషయవివరణము.

శ్లో. భుక్తాన్నస్య రసః పూర్వరూపం భవతి కాంజికమ్,
సూక్ష్మరూపంద్రవో ఫేన్యాభ ఫేనాభాసమయే నృణామ్.
ప్రాణవాతాచ్ఛుద్ధిమేతి సహోష్మా రక్తతాం వ్రజేత్,
సహి ప్రాణరసో జ్ఞేయస్సంచరత్యపి సర్వదా.
రసస్థాలం జీవనం జ్ఞేయం తస్మాద్ధారణహేతుతః,
విషోత్థఫేనరోగేణ మహాశీతవిషేణ వా.
సంసృక్తశ్లేష్మపిత్తాభ్యాం ఘనరక్తం ఘనతాం వ్రజేత్,
స్తంభేతు కించిన్మాత్రస్య నిస్పర్శో జాయతేహితా.
హృదయే రక్తకోశస్య స్తంభే ప్రాణవియోగితా,
ఊష్మాద్యుత్తేజకానంగే రక్తం ద్రవతి నిస్సరత్.
మాత్రాధిక్యే రక్తస్య రోగో నాశోఽథవా భవేత్,
దేహస్వభావ నున్నస్య రక్తస్య స్తంభవేగయోః.
నాళాంతర్గతిసమ్మర్దే వేదనాః ప్రజాయతే,
తస్మాన్నిమిత్తమేవైతద్భోగజీవనయోర్మృతమ్.

తా. లోకంబున మనుజులచే భక్షింపబడు యన్నమువలన బుట్టిన రసధాతువు ప్రథమంబున గంజిరూపంబుగను, అతిసూక్ష్మమగు నురుగరూపంబుగను నగుచున్నయది. ఇట్టి రూపమున్నరసము ప్రాణవాయువుచే గొట్టంబడి పరిశుద్ధత్వముగలదై తేజస్సుతో గూడి రక్తంబై ప్రాణరసంబని చెప్పంబడుచు. సర్వదా శరీరమునందెల్లెడల సంచరింపుచున్నయది. ఇదియ ప్రాణధారణమునకు గారణముగనుండుటచే జీవరసమనంబడు. ఈ రసరూపంబగు రక్తము విషముచే జనించిన నురుగుతోనైనను, మహాశీతవిషంబుతోనైనను, కూడెనేని నప్పుడా రక్తము శ్లేష్మపిత్తంబులతో సంబంధించి స్తబ్ధత్వమునుజెందు. (అనగా ఱొమ్మునందుగడ్డకట్టు) ఇటుల రక్తము స్తంభించియుండునప్పుడు దేహి స్పర్శజ్ఞానశూన్యుడై వృక్షంబువలె నిశ్చేష్టితుడుగ నుండు. మఱియు హృదయమునందలి రక్తకోశము స్తంభించెనేని నాదేహంబునుండి ప్రాణంబులు వెలువెడలు. కావున ఱొమ్మునందు రక్తము గడ్డకట్టియుండునపుడు ఉష్ణంబులగు నౌషధాదులచే జికిత్సలంజేసిన నారక్తము ద్రవత్వమునుజెంది దేహమునందెల్లెడలవ్యాపించి దేహిని చలింపంజేయు. సాధారణంబుగ రక్తము శరీరంబునందుండవలసిన ప్రమాణంబునకన్న నధికరక్తంబుండినను, కొఱవడినను, నాదేహికి రోగంబైనను, మృత్యువైనను, సంభవించు. మఱియు స్వభావంబుగ వాయువుచే ప్రేరితమైన రక్తంబునకు నతివేగంబును, స్తంభనమును, నాళాంతర్గతి సమ్మ

ఉడుము, తొండ, మార్జాలము, కోతి, ఇవి మార్గంబు నడ్డగించినను, వైద్యుడు రోగి గృహంబు జొరునపుడు నాగృహంబునుండి మంగళకరములగు వస్తువులు బైటవచ్చినను, ఇవియన్నియుం నపశకునంబులు గాన నట్టి రోగికడకు వైద్యుండు బోవందగదు.

శుభశకునములు.

శ్లో. పున్నామాం వామతశ్శ్రేష్ఠో గజఖర్పర వర్జితః,
స్త్రీనామ్ని దక్షిణేశ్శ్రేష్ఠా శివాశ్యామా వివర్జితా.

తా. వైద్యుడు రోగిగృహంబున కేతెంచునెడ పురుషజాతి యెడమపార్శ్వంబునుండి కుడిపార్శ్వంబునకును, స్త్రీజాతి కుడిపార్శ్వంబునుండి యెడమపార్శ్వంబునకును, నేతెంచిన శుభంబు గలుగు. అయినను పురుషజాతియందేనుగ, కంచరగాడిదె, స్త్రీజాతియందు నల్లనక్క, ఇవి నేతెంచిన నశుభంబు గలుగు.

శ్లో. ఛత్రంగోద్విజ కన్యకామిషసురారోచన్యాంగనారోచనం
మాంగళ్యం నృపవాజివారణదధిస్తోత్రాదిపాఠశ్శుభః
సంగీతం కరుణాభయానకరసై ర్శ్రాత్రై ర్విహీనం స్మర
క్రీడాభావ మనోహరం కిమపి సద్యోగీ చ బాలస్తథా.

తా. మరియుం రోగికడ కేగువైద్యుని కభిముఖంబుగ గొడుగు, గోవు, బ్రాహ్మణులు, కన్యక, మాంసము, మద్యము, భోగముచాన, గోరోచనము, మంగళకరములగు పదార్థములు, రాజు, గుఱ్ఱము, ఏనుగ, పెరుగు వేదఘోషము కరుణాభయానకరసరహితములై శృంగారరస ప్రధానంబుగనుండు గానము, బాలుడు, ఉత్తముడగు యోగి, ఏతెంచిన శుభంబు గలుగు.

నాడీపరీక్ష.

శ్లో. వాతే వక్రా తదను చపలా శ్లేష్మరోగే స్థిరా స్యా
త్సర్వాకారా ప్రభవతి తదా వాతపిత్తప్రభావే,
నాడీ హంసీకఫపవనయోర్ద్వర్దురా శ్లేష్మపిత్తే
భిన్నా సూక్ష్మాపి చ విషమగదే సన్నిపాతే త్వలక్ష్యా.

తా. నాడి వాతరోగంబున వంకరెగను, పిత్తరోగంబున చంచలముగను, శ్లేష్మరోగంబున స్థిరముగను నడుచును. మరియు వాతపిత్తరోగంబున సర్వంబువలెను, శ్లేష్మ

వాతరోగంబున హంసవలెను, శ్లేష్మపిత్తరోగంబున కప్పవలెను, విషమజ్వరరోగంబున ఖండఖండములుగను, సూక్ష్మముగను, నాడి నడుచును. సన్నిపాతంబున నాడి అదృశ్యమై యనేక రీతులుగ నడుచును.

శ్లో. వాతే వక్రగతా నాడీ చపలా పిత్తవాహినీ,
స్థిరా శ్లేష్మవతో జ్ఞేయా ద్వంద్వజా సన్నిపాతజా.

తా. వాతరోగంబున వంకరగను, పిత్తరోగంబున చంచలముగను, శ్లేష్మరోగము, ద్వంద్వరోగము, సన్నిపాతము, వీటియందు స్థిరముగను, నాడి నడుచును. (ఇది పాఠాంతరము.)

శ్లో. కాష్ఠకుట్టో యథా కాష్ఠం కుట్టతే నాతివేగతః,
స్థిత్వా స్థిత్వా తథా నాడీ సన్నిపాతే భవేద్ధ్రువమ్.

తా. కట్టెలను భేదించువాడు నిలిచినిలిచి భేదించుచందంబున సన్నిపాతరోగంబున నాడి నిలిచినిలిచి నడుచును.

శ్లో. మందం మందం శిథిలశిథిలం వ్యాకులం వ్యాకులం వా
స్థిత్వా స్థిత్వా వహతి ధమనీ యాతి నాశం చ సూక్ష్మా
నిత్యం స్కంధే వహతి పునరప్యంగుళీస్సంస్పృశేద్వా
భావైరేవం బహువిధతరైస్సన్నిపాతే త్వసాధ్యా.

తా. అసాధ్యసన్నిపాతమునందు నాడి అతిమందముగను, మిగుల శిథిలముగను, మిక్కిలి వ్యాకులముగను, నిలిచినిలిచియుండు, అతిసూక్ష్మముగను, నాడి నశించినట్లుగను, మరల భుజంబులపై స్థిరముగనడుచుచు నంతలోనే యంగుళస్థానముజేరి యనేకరీతులుగ నడుచును.

శ్లో. ప్రాతశ్శ్లేష్మయుతా నాడీ మధ్యాహ్నే చాపి పైత్తికీ,
అపరాహ్ణే వాతకీ చ పునః పిత్తం నిశార్ధకే.

తా. నాడి ప్రాతఃకాలమున శ్లేష్మయుక్తంబుగను, మధ్యాహ్నంబున పిత్తయుక్తంబుగను, అపరాహ్ణంబున వాతయుక్తంబుగను, అర్ధరాత్రియందు మరల పిత్తయుక్తంబుగను నడుచును.

మూత్ర పరీక్ష.

శ్లో. * రక్తం పీతం తథా శ్వేతం కృష్ణం చైవ యథాక్రమమ్,
వాతే పిత్తే కఫే ప్రోక్తం సన్నిపాతే చ మూత్రకమ్.

* వాతే తు రక్తమూత్రం స్యాత్పీతవర్ణం తు పిత్తజే, పాండువర్ణం కఫే ప్రోక్తం కృష్ణవర్ణం త్రిదోషజే (ఇట్లు పాఠాంతరము కలదు.)

తా. మూత్రము వాతరోగంబున నెల్లగను, పిత్తరోగంబున పచ్చగను, శ్లేష్మ రోగంబున తెల్లగను, సన్నిపాతరోగంబున నల్లగను నుండును.

శ్లో. శ్యావనీలం వాతపిత్తే శ్వేతనీలం కఫమారుతే,
శ్లేష్మవాతసముద్భూతం మూత్రం కుంకుమపాండురమ్.

తా. మూత్రము వాతపిత్తరోగంబున ధూమ్రవర్ణముగను, వాతశ్లేష్మరోగంబున నురుగుబుడుగుగను, పిత్తశ్లేష్మరోగంబున మిశ్రవర్ణంబుగను నుండును.

శ్లో. ప్రాతర్మధ్యఘటాం ధారాం ధృత్వా మూత్రస్య రోగిణః,
తత్ర తైలలవం క్షిప్త్వా సాధ్యాసాధ్యం విచింతయేత్.

తా. ప్రాతఃకాలమున రోగిచే విసర్జింపబడు మూత్రము మొదటిధారను, కడపటిధారను, వదలి మధ్యధారను తుత్తినాగపుపాత్రయందైనను, కంచుపాత్రయందైనను గ్రహించి ఆమూత్రమునందొక తైలబిందువును తృణముచేవేసి వక్ష్యమాణరీతిగ బరీక్షించి సాధ్యాసాధ్యముల నెఱుంగవలయు. ఎట్లనిన.—

శ్లో. వాతే విసర్పతి ఛాయా పిత్తే భవతి బుద్బుదః,
శ్లేష్మణా చోపయాకారమసాధ్యం తలగం యది.

తా. ఇట్లామూత్రమునందువైచిన తైలబిందువు యెల్లెడలవ్యాపించిన వాతరోగంబనియు, బుగ్గలుబుగ్గలుగలేచిన పిత్తరోగంబనియు, ఆకారరూపములయ్యెనేని శ్లేష్మరోగంబనియు, ఆ మూత్రమునందా తైలబిందువు తేలక మునిగిపోయిన నారోగంబసాధ్యంబనియు నెఱుంగవలయు.

శ్లో. విస్తృతే బహులే స్పష్ట్యే ఊర్ధ్వగే కృచ్ఛ్రసాధ్యగః,
తలగే మ్రియతే రోగీ బ్రహ్మణాపి చికిత్సితః.

తా. మూత్రమునందువైచిన తైలబిందువు సర్వత్ర వ్యాపించిన నారోగము సాధ్యంబనియు, ఊర్ధ్వముగ బుగ్గలుబుగ్గలుగ లేచిన కష్టసాధ్యంబనియు, నెఱుంగవలయు. మఱియు తైలబిందువు వేసినతత్క్షణమున నది తేలక మునిగిపోయిన నారోగికి సకలజగత్సృష్టికర్తయగు బ్రహ్మదేవుడుసగా చికిత్సంజేసినను నారోగి జీవించుట దుర్లభంబని నెఱుంగవలయు.

కాలపరీక్ష.

శ్లో. అరుంధతీ ధ్రువం చైవ విష్ణోస్త్రీణి పదాని చ
ఆయుర్హీనా న పశ్యంతి చతుర్థం మాతృమండలమ్.

తా. అరుంధతి, ధ్రువము, విష్ణుసంబంధమైన మూడుస్థానములు, మాతృమండలము, ఇవి ఆయువులేనివారి కగుపడవు. అరుంధతిమొదలగు వాటియర్థముల వివరించెద.

శ్లో. అరుంధతీ భవే జ్జిహ్వా ధ్రువో నాసాగ్రమేవ చ,
విష్ణుస్తు భ్రూద్వయో ర్మధ్యే భ్రూద్వయం మాతృమండలమ్.

తా. అరుంధతి అనగా జిహ్వ, ధ్రువంబనగా నాసికాగ్రము, విష్ణుసంబంధములగు మూడుస్థానములన రెండు కనుబొమలకు మధ్యనుండు స్థానము, మాతృమండలంబన రెండు కనుబొమలు.

శ్లో. నాసాగ్రం భ్రూయుగం జిహ్వాం ముఖం చైవ న పశ్యతి,
కర్ణఘోషం న జానాతి స గచ్ఛేద్యమమందిరమ్.

తా. నాసికాగ్రము, కనుబొమలు, జిహ్వ, ముఖము, ఇవి ఎవని కగుపడవో అట్టివాడును, చెవులుమూసికొనిన నెవనికి కర్ణఘోషము వినుపించదో అట్టివాడును, వీరలు శీఘ్రముగ యమునిగృహమున కేగెదరు.

శ్లో. నవభ్రూపంచచక్షుష్య సప్తకర్ణత్రినాసికా
జిహ్వాం చ దినమేకం తు కాలచిహ్నం దినేదినే.

తా. తనకనుబొమల కనుగొననివాడు తొమ్మిదిదినములలోను, కనుబొమల మధ్యభాగము కనుగొనినవాడైదుదినములలోను, కర్ణఘోషము వినుపించనివాడేడుదినములలోను, నాసికాగ్రము కనుగొననివాడు మూడుదినములలోను, జిహ్వాగ్రము కనుగొననివాడొకదినములోను, యమపురము జేరునుగాన ప్రతిదినమును కాలచిహ్నమును బరీక్షింపుచుండవలయును.

శ్లో. అకస్మాద్ధి భవేత్స్థూలో హ్యకస్మాచ్చ కృశో భవేత్
అకస్మాదన్యథా భావే షణ్మాసైశ్చ వినశ్యతి.

తా. అకస్మాత్తుగ దేహము స్థూలంబైనను, శుష్కించినను కోపములేనివానికి కోపముగలిగినను, కోపముగలవానికి శాంతిగలిగినను, ఇట్టివా రారుమాసంబులలో మృతి నొందెదరు.

శ్లో. రసనాయాః కృష్ణభావో ముఖం కుంకుమసన్నిభమ్
జిహ్వాస్పర్శం న జానాతి దుర్లభం తస్య జీవితమ్.

తా. జిహ్వ నలుపుగనుండుట, ముఖం బెఱ్ఱగనుండుట, జిహ్వకు స్పర్శజ్ఞానము తెలియకుండుట, ఇట్టి లక్షణములుగలవాడు నిశ్చయముగ మృతినొందు.

శ్లో. సూర్యే కేంద్రే జ్వరమతితరం శీతవాతం చ చంద్రే
భౌమే రక్తం జ్ఞగురుభృగవో రోగనిర్ముక్తకాస్స్యుః

మందే మందం శిథిలమరణం జీవనాశం చ రాహుః
లగ్నం క్షేత్రం గ్రహబలయుతం యాతు వైద్యో విలోక్య.

తా. వైద్యుండు రోగికడకు వెడలునప్పుడేలగ్నమో ఆలగ్నంబునకు * కేంద్రస్థానంబున సూర్యుండుండిన రోగి మిగుల జ్వరపీడితుడనియు, చంద్రుడుండిన రోగికి శ్లేష్మ, వాత, రోగములు గలవనియు, అంగారకుండుండిన రక్తరోగము గలదనియు, బుధుడు, గురుడు, శుక్రుడుండిన రోగవిముక్తుం డగునని యు, శనియుండిన దీర్ఘరోగియై జీవించుననియు, రాహువైనను, కేతువైననుండిన శీఘ్రముగ మృతినొందునని యు, నెఱుంగవలయు. కావున వైద్యుడు ముఖ్యముగ జ్యోతిశ్శాస్త్రము నెరింగి లగ్నము, గ్రహబలము వీటిని బరీక్షించి రోగికడకు జనవలయు.

శ్లో. రాత్రౌ దాహో భవతి చ దివా జాయతే శీతలత్వం
కంఠే శ్లేష్మా విరసవదనః కుంకుమాకారనేత్రే
జిహ్వా కృష్ణా వహతి చ సదా స్థూలసూక్ష్మా చ నాడీ
తద్భైషజ్యం స్మరణమధునా రామరామేతి నామ.

తా. రాత్రియందు దాహము గలుగుట, పగలు చలిపట్టుట, కంఠమునందు కఫము కట్టుట, ముఖము వివర్ణముగ నుండుట, నేత్రములు రక్తవర్ణముగనుండుట, నాలుక నలుపువర్ణము గలిగియుండుట, ఒకసమయంబున నాడి యతివేగంబుగను, మరియొక సమయంబున నతిసూక్ష్మముగనడుచుట, ఇట్టి లక్షణములుగలరోగి జీవించుట దుర్లభము కావున నారోగి రామరామయని రామస్మరణ జేయుచుండవలయు.

శ్లో. సౌమ్యాదృష్టిర్భవతి విమలం హస్తపాదం సదోష్ణం
స్వల్పో దాహస్సరసవదనః కోమలా యస్య జిహ్వా
నాసాశ్వాసో వహతి సరళం స్వేదహీనో జ్వరోఽసౌ
సాధ్యో రోగీ భవతి నియతం వైద్యభైషజ్యయోగ్యః.

తా. సౌమ్యదృష్టి, తేటగలమాటలు, స్వల్పదాహము, ఇవి కలిగియుండుట, చేతులు, కాళ్లు ఉష్ణముగనుండుట, ఏపదార్థముభుజించిన రుచిగను, చిహ్వా మృదువుగను నుండుట, సరళముగ శ్వాస బైలువెడలుట, స్వేదరహితంబగు జ్వరము గలుగుట ఈలక్షణములుగలరోగి చికిత్స కర్హుండగు.

శ్లో. ఔషధం మంగళం మంత్రాహ్యన్యాశ్చ వివిధాః క్రియాః
యస్యాయుస్తస్య సిద్ధ్యంతి న సిద్ధ్యంతి గతాయుషః.

---

* కేంద్రస్థానంబనగా.—లగ్న, చతుర్థ, సప్తమ, దశమ, స్థానంబులు.

తా. ఆయువుగలవానికి నౌషధము, దేవబ్రాహ్మణపూజాదులు, మంత్రములు పరిహార నిరకరములగు దానాద్యనేకక్రియలు, ఇవియన్నియును సిద్ధించు. ఆయువులేనివానికవి సిద్ధించవు.

శ్లో. అన్నమూలం బలం పుంసాం రేతోమూలం తు జీవితమ్
తస్మాత్సర్వప్రయత్నేన వహ్నిం శుక్రం చ రక్షయేత్.

తా. బలంబున కన్నియును, జీవించుటకు శుక్లంబును గారణములు గాన పురుషుడు సర్వప్రయత్నములచే నన్నిని, శుక్లంబును రక్షింపవలయును.

ఋతువిచారము.

శ్లో. మార్గే పౌషే తథా మాఘే అషాఢే శ్రావణేఽపి చ,
భాద్రేమాసి చికిత్సజ్ఞైర్వాతో రాజా ప్రకీర్తితః.
అశ్వినే కార్తికే మాసే వైశాఖజ్యేష్ఠయోర్ధ్రువమ్
సర్వశాస్త్రవిచారజ్ఞైః పిత్తం రాజా ప్రకీర్తితః.
ఫాల్గునే చైత్రమాసే చ జంతుపీడాకరో మతః,
శీతలాంబుసముద్భూత శ్లేష్మా రాజా ప్రకీర్తితః.

తా. మార్గశీర్షము, పుష్యము, మాఘము, ఆషాఢము, శ్రావణము, భాద్రపదము, ఈ మాసంబులయందు వాయువు ప్రకోపంబుగను, ఆశ్వయుజము, కార్తికము, వైశాఖము, జ్యేష్ఠము, ఈ మాసంబులయందు పిత్తము ప్రకోపంబుగను, ఫాల్గుణము, చైత్రము, ఈ మాసంబులయందు శ్లేష్మము ప్రకోపంబులుగనునై సమస్తప్రాణులను పీడింపుచుండు.

శ్లో. సంధారణాధ్యశనజాగరణోచ్చభాషా
వ్యాయామయానకటుతిక్తకషాయరూక్షైః
చింతావ్యవాయభయలంఘనశోకభీత్యై
ర్వాయుః ప్రకోపముపయాతి ఘనాగమే చ.

తా. మూత్రాదులను బంధించుట, భోజనంబొనర్చిన తత్క్షణంబుననే మఱల భుజించుట, జాగరణము సేయుట, కంఠశోష గలుగునటుల మాటలాడుట, తిరిగితిరిగి వేసరుట, గుఱ్ఱము మొదలగువాటిని నెక్కుట, కారము, చేదు, వగరు, మందముగల పదార్థముల భుజించుట, చింతించుట, అతిమైథునం బొనర్చుట, భయపడుట, ఉపవాసము సేయుట,

రోపనం బొనర్చుట, బిగులుపడుట, వీటిచే వాతము ప్రకోపించు. మరియు వర్షించు నప్పుడు వాయువు ప్రకోపించియుండును.

శ్లో. కట్వమ్లక్షారలవణోష్ణవిదాహితీక్ష్ణైః
క్రోధాతపానలపరిశ్రమశుష్కశాకైః
క్షారాద్యజీర్ణవిషమాశనభోజనైశ్చ
పిత్తం ప్రకోపముపయాతి ఘనాత్యయే చ.

తా. కారము, పులుసు, ఉప్పు, ఉప్పుపదార్థములు, ఉష్ణపదార్థములు, మిరప కాయలు, ఇంగువ, శుష్కశాకములు, వీటిని విశేషముగ భుజించుటచేతను, అకాలం బున మిగులభుజించుట, విశేషముగ మద్యపానం బొనర్చుట, ఆగ్రహించుట, ఎండలో నుండుట, మిగుల శ్రమపడుట, నిప్పుదగ్గరయుండుట, ఈమొదలగు కార్యంబు లొన ర్చుటచేతను, పిత్తము ప్రకోపించు. మరియు వర్షాకాలాంత్యంబునను సాధారణముగ పిత్తము ప్రకోపించియుండును.

శ్లో. స్వప్నాద్దివా మధురశీతలమత్స్యమాంసై
ర్గుర్వమ్లపిచ్ఛిలతిలేక్షుపయోవికారైః
స్నిగ్ధాతితృప్తిలవణోదకపానభక్త్యై
శ్లేష్మా ప్రకోపముపయాతి తథా వసంతే.

తా. పగలు నిద్రించుటచేతను, మధురపదార్థములు, శీతలపదార్థములు, మత్స్య మాంసము, మందపదార్థములు, పులుసు, జిగటపదార్థములు, నువ్వులు, చెరుకుపాలు, వీటిచే జేయంబడిన పదార్థములు, గురుత్వముగలపదార్థములు, వీటిని భుజించుటచేతను, కడుపు నిండినపిదప నధికముగ భుజించుటచేతను, ఉప్పు, ఉదకము వీటిని అధికముగ సేవించుటచేతను, పాలుత్రాగినపిదప నీరుత్రాగుటచేతను, శ్లేష్మము ప్రకోపించు. మరియు వసంతఋతువునందు సాధారణముగ శ్లేష్మప్రకోపము గలిగియుండును.

ఇటుల ఋతువులయందు జనించెడి వాతపిత్తశ్లేష్మముల
ప్రకోపవిచారము ముగిసెను.

దోషత్రయలక్షణము.

శ్లో. తదేవమేతే క్రమశోవిశోధ్యా దోషాః ప్రదుష్టా యుగపత్త్రయోఽపి
కుర్వంతి రోగాన్వివిధాఞ్ఛరీరే సంస్థానసంజ్ఞా విగతాననేకాన్.

తా. ఇట్లు ప్రకోపించు వాతపిత్తశ్లేష్మములను క్రమముగ శోధింపవలయును. అట్లుల శోధింపక యుపేక్షించిన నావాతపిత్తశ్లేష్మములు శరీరమున వ్యాపించి నామరహితములగు నానావిధరోగములను గలుగఁజేయును. కావున నారోగలక్షణముల నుడువ నెవ్వరికిని శక్యంబుగాదు.

శ్లో. పారుష్యసంకోచనతోదశూలాశ్శ్యావత్వమంగవ్యథచేష్టభంగాః
స్తబ్ధత్వశీతత్వఖరత్వశోషాః కర్మాణి వాయోః ప్రవదంతి తజ్ఞాః.

తా. శరీరము బిగబట్టియుండుట, కడుపులో వ్యథకలుగుట, కడుపునొచ్చుట, శరీరము నలుపుగలిగి యుండుట, కాళ్ళుచేతులు నొచ్చుట, శరీరకంపము గలుగుట, అటు ఇటు చలింపనేరక మొద్దువలె నుండుట, శీతలము గలుగుట, శరీరము ముండ్లు బాఁకియుండుట, వాపుగలుగుట, ఇట్టిలక్షములు దోషయుక్తమగు వాతప్రకోపంబున గలుగునని యెఱుంగవలయును.

శ్లో. పరిభ్రమస్వేదవిదాహరాగో వైగంధ్యసంక్లేదవిపాదకోపాః
ప్రలాపమూర్ఛాభ్రమపీతభావా న్పిత్తస్య కర్మాణి వదంతి తజ్ఞాః.

తా. శరీరముదిరుగుట, చెమట, అతిదాహము, వస్తువులయందు ప్రేమ, దుర్గంధము, కోపము, ప్రలాపము, మూర్ఛ, భ్రాంతి, పసుపువర్ణము, ఇవిగలుగుట, శరీరమార్ద్రముగనుండుట, ఇట్టిలక్షణములు దోషయుక్తమగు పిత్తప్రకోపంబున గలుగునని నెఱుంగవలయును.

శ్లో. శ్వేతత్వశీతత్వగురుత్వకండూస్నేహప్రసేక స్తిమితావలేపాః
ఉత్సేధసంధానచిరక్రియాశ్చ కఫస్య కర్మాణి వదంతి తజ్ఞాః.

తా. శరీరమునకు తెలుపువర్ణము, శీతలము, బరువు, దురద, ఇవి గలిగియుండుట, శరీరము జిగటగనుండుట, చెమటపడియుండుట, స్తిమితముగ నుండుట, చలిపట్టుట, కార్యములయం దాలస్యముగనుండుట, ఇట్టి లక్షణములుగలిగిన దోషయుక్తమగు శ్లేష్మరోగంబని నెఱుంగవలయును.

శ్లో. ఏతాని లింగాని చ తత్కృతానాం
సర్వామయానాం చ విభిన్ననామ్నామ్
కశ్చిద్భవేత్ప్రాప్తివిశేష ఏవ
సంజ్ఞాంతరం యేన తు సంప్రయాతి.

తా. పైన నుదహరింపబడిన వాతపిత్తశ్లేష్మములచే ప్రకోపింపబడు సర్వరోగంబులు వేరునామంబులు గలిగి వెలయుచుండినను నీలక్షణంబులే వాటికిని గలిగియుండును.

ఒకానొకసమయంబున నీవాతపిత్తశ్లేష్మంబు లేకంబయ్యెనేని నప్పుడారోగము వేరొక నామంబుచే పిలుచుచుందుము.

సామాన్యరోగలక్షణము.

శ్లో. ఆలస్యతంద్రాహృదయావిశుద్ధి
దోషప్రవృత్తిర్గ్లపనత్తా చ మూత్రే
అల్పక్రియాత్వం చ విసుప్తతా చ
సామాన్యతో వ్యాధి ముపాదిశంతి.

తా. బడలిక గలుగుట, కండ్లు మూతలుబడుట, హృదయంబున వేదనగలిగి యుండుట, ఆవలింతలుగలుగుట, ముక్కున నీరుగారుట, మూత్రం బధికముగ విసర్జించుట, కొద్దిపనులుజేయుటకుసగా శక్తిలేకుండుట, నిదురబట్టకుండుట, ఇట్టి లక్షణములు గలిగెనేని సామాన్యరోగంబని తెలియంగవలయు.

దోషత్రయశమనవివరణము.

శ్లో. స్నిగ్ధోష్ణస్థిరవృష్యభోజ్యలవణస్వాద్వమ్లతైలాతప
స్నానాభ్యంజనవస్తిమాంసమదిరాసంవాహనోన్మర్దనైః
స్నేహస్వేదనిరూహశైత్యశయనైస్త్రీవ్రోపనాహాదిభిః
పానాహారవిహారభేషజమిదం వాయుం ప్రశాంతిం నయేత్.

తా. మృదువుగనుండు పదార్థములు, ఉష్ణపదార్థములు, బలకరములగు ద్రవ్యంబులు, ఉద్ధులచే జేయంబడిన పదార్థములు, ఉప్పుపదార్థములు, మధురపదార్థములు, పులుసుగల పదార్థములు, నూనెపదార్థములు, మాంసము, వీటిని భుజించుటచేతను, ఎండ కాచుకొనుట, స్నానంబొనర్చుట, అభ్యంజనము సేయుట, వస్తికర్మ, మిగుల గాలిలేని స్థలంబున బరుండుట, మద్యపానంబొనర్చుట, శరీరంబును మర్దించుట, తోముట, నూనె, నెయ్యి, ఇవి మొదలగుతైలంబుల పానముసేయుట, లేక లేపనంబొనర్చికొనుట, చమట కారునటులుంజేయుట, నిరూహణవస్తికర్మసేయుట, ఏకాంతస్థలంబున నిద్రించుట, పాలుద్రాగుట, విహారంబొనర్చుట, ఇట్టి కార్యంబులొనరించిన దోషత్రయం క్తమగు వాతరోగము శమనంబునొందు.

శ్లో. స్నిగ్ధస్వాదుకషాయశీతపవనఛాయానిశావ్యంజనం
జ్యోత్స్నాభూగృహవారియంత్రజలజస్త్రీగాత్రసంస్పర్శనమ్
సర్పిః క్షీరవిరేకసేకరుధిరస్రావప్రలేపాదికం
పానాహారవిహారభేషజమిదం పిత్తం ప్రశాంతిం నయేత్.

తా. మృదువగుపదార్థములు, మధురపదార్థములు, వగరుపదార్థములు, శీతల పదార్థములు, ఇవి భుజించుట, చల్లనిగాలి, చల్లనినీడ, వీటియందుండుట, రాత్రుల యందు గాలిలోనుండుట, మొరబ్బాలు, లేహములు వీటినిభుజించుట, వెన్నెలలో బరుండుట, నేలమాళికలయందువసించుట, జలయంత్రములసమీపమునందుండుట, యౌవన స్త్రీల నాలింగనంబొనర్చికొనుట, పాలు, నెయ్యి, ఇవిద్రాగుట, విరేచనమునకు బుచ్చుకొనుట, శరీరమునందలి దోషరక్తమునుదీయుట, చందనమునలదికొనుట, వింజామరలు, వట్టివేళ్ల విసనకఱ్ఱలు, వీటిచే విసరుకొనుట, శీతోదకాదులపానంబొనర్చుట, పిత్తహరమగుపదార్థముల భక్షించుట, విహరించుట, ఇట్టికార్యంబులొనర్చిన దోషయుక్తమగు పిత్తరోగము శమనంబునొందు.

శ్లో. రూక్షక్షారకషాయతిక్తకటుకవ్యాయామనిష్ఠీవనం
స్త్రీసేవాధ్వనియుద్ధజాగరజలక్రీడాపదాఘాతనమ్
ధూమస్నానశిరోవిరేకవమనం స్వేదోపవాసాదికం
పానాహారవిహారభేషజమిదం శ్లేష్మా శమం గచ్ఛతి.

తా. ఉష్ణపదార్థములు, ఉప్పుపదార్థములు, వగరుపదార్థములు, చేదుపదార్థములు, కారము, ఇవిభుజించుట, తిరుగుట, పదేపదేకాండ్రుమ్మివేయుట, స్త్రీసంభోగంబొనర్చుట, త్రోవనడుచుట, కుస్తీజేయుట, జాగరణముసేయుట, జలక్రీడలాడుట, పదేపదే కూర్చుండిలేచుట, పొగనుగ్రహించుట, ఒత్తడముకేసికొనుట, నస్యంబుసేయుట, వమనంబొనర్చుట, చమటగలుగునటులసేయుట, ఉపవాసముగావించుట, ఉష్ణోదకాదులను పానంబొనర్చుట, శ్లేష్మహరపదార్థములభుజించుట,విహరించుట, ఇట్టికార్యంబులొనర్చిన దోషయుక్తమగు శ్లేష్మరోగము శమనంబునొందు.

దోషోత్పత్తికాలము.

శ్లో. హేమంతవర్షాశిశిరేషు వాయోః
పిత్తస్య తోయాంతనిదాఘయోశ్చ
కఫస్య కోపః కుసుమాగమేషు
కుర్వీత యత్నం విహితం యదేషామ్.

తా. హేమంత, వర్ష, శిశిర, ఋతువులయందు వాయువుప్రకోపముగను, శరద్రుతువు, గ్రీష్మఋతువు, వీటిమధ్యంబున పిత్తముప్రకోపముగను, వసంతఋతువున శ్లేష్మముప్రకోపముగనునుండు, కావున నీకాలంబులనెఱింగి వాతపిత్తశ్లేష్మములకు జెప్పంబడిన చికిత్సలంజేయవలయు.

శ్లో. ఆమం జయేల్లంఘనకోష్ణపేయాల్లఘ్వల్పసూక్ష్మోదనతిక్తయూషైః
నిరూహణ స్వేదన పాచనైశ్చ సంశోధనైరూర్ధ్వమథ స్తథా చ.

తా. లంఘనము సేయుట, కొంచము ఉష్ణంబగు పేయమనుగంజిని త్రాగుట, ఉష్ణపదార్థముల భుజించుట, లఘువుగను, అల్పంబుగను, మృదువుగనుండెడి పైపేయము నంపలి నన్నమును భుజించుట, పెసలుమొదలగువాటి కట్టును త్రాగుట, నిరూహణ వస్తి సేయుట, చమటపట్టునటుల సేయుట, పాచనకర్మ సేయుట, విరేచనవమనములకు బుచ్చుకొనుట, వీటిచే ఆమరోగములు నశించు.

శ్లో. కఫప్రకోపే వమనం సనస్యం విరేచనం పిత్తభవే వికారే
వాతామయే వస్తివిశోధనం చ సంసర్గజే చ ప్రవిమిశ్రమేతత్.

తా. శ్లేష్మప్రకోపంబైన వమనమునకు బుచ్చుకొనుటయగాక నస్యమును జేయవలయు. పిత్తప్రకోపంబైన విరేచనమునకు బుచ్చుకొనవలయు - వాతప్రకోపంబైన వస్తి కర్మను, విరేచనమును జేయించవలయు. మరియును ద్విదోషములయందువస్తి, విరేచనములజేయించవలయు. *

శ్లో. బుద్ధ్వా తదన్యదపి తత్తదనుక్రమేణ
చేష్టాం స్వయం సమధిగమ్య యథానురూపం
రోగేషు భేషజమనల్పమతిర్విదధ్యా
చ్ఛాస్త్రం హి కించిదుపదేశబలం కరోతి.

తా. శాస్త్రమునందుదహరింపబడనియనేకరోగములు జనించుచుండు. కావున వాటిలక్షణములను బుద్ధిమంతులగువైద్యులెఱింగి తత్కాలోచితానుకూలంబగు నౌషధములచే చికిత్సలం జేయవలయు.

సర్వధాన్యాదిగుణములు.

శ్లో. శ్వేతా రక్తా స్థూలసూక్ష్మా యేచాన్యే శాలయశ్శుభా
స్స్వాదుపాకరసాస్స్నిగ్ధా వృష్యా బద్ధాల్పవర్చసః.

తా, తెలుపువర్ణము, రక్తవర్ణము, స్థూలము, సూక్ష్మములగుధాన్యములును, ఇతరములగు ననేకధాన్యములును, శ్రేష్ఠంబులైనవిగనున్నయవి. ఇవి మధురంబుగను, స్నిగ్ధముగను, పుష్టికరముగను, మలమును శోధింపందగినవిగను నుండుటయేగాక నివిపాతవిక

* శ్లేష్మయుక్తమగు ద్విదోషములకు నస్యంబును చేయవలయు.

ముండునప్పుడు పథ్యకరంబుగను, శరీరమున కారోగ్యమును గలుగంజేయునవిగను నున్న యవి.

శ్లో. కషాయాతు రసాః పథ్యా లఘవో మూత్రలా హిమాః
షష్టికా వ్రీహిషు శ్రేష్ఠా గౌరశ్చాసితగౌరతః.

తా. ముందుదహరింపంబడిన ధాన్యంబులలో తెలుపు, నలుపు తెలుపుగలిగి నఱువదిదినములలో ఫలించుధాన్యములు సర్వధాన్యంబులకన్న మిగుల నుత్తమంబైనవిగ నుండినను అందు తెలుపుగలధాన్యము మిగులపథ్యకరంబైనదిగను, మూత్రమును శోధింపదగినదిగను, లఘుత్వము, చల్లదనము, స్వల్పవగరుగలదిగను నున్నయది.

శ్లో. సూక్ష్మశీతో గురుస్స్వాదుస్సరో విడ్వాతకృద్యవః.

తా. యవలు స్వల్పశీతలముగలదిగను, శరీరమునకు బలకరంబుగను, మధురము గను, మలమును శోధింపందగినదిగను, వాతమును వృద్ధిజేయునదిగ నున్నయది.

శ్లో. సంధానకారీ మధురో గోధూమస్స్థైర్యకృద్రసః.

తా. గోధుమలు సంధానమును జేయునదిగను, మధురంబుగను, దృఢకరమగు రసమును జనింపంజేయునదిగను నున్నయది.

శ్లో. యుగంధరస్త్రిదోషఘ్నస్స్వాదుపథ్యో రసాయనః.

తా. జొన్నలు త్రిదోషంబులను హరింపంజేయుంటయగాక మధురంబైనదిగను, పథ్యకరంబైనదిగ నున్నది. మరియుజొన్నలు జరావ్యాధిని పరిహరించుటయేగాక, వీర్యవృద్ధి, బలము, పుష్టి, సంతోషము, నేత్రంబులకు హితము, వీటిని గలుగంజేయు.

శ్లో. ముద్గాఢకీ మసూరాదిశింబీధాన్యం విబంధకృత్
కషాయం స్వాదుసంగ్రాహికటుపాకం హిమం లఘు
మేదశ్శ్లేష్మాస్రపిత్తేషు హితం లేపోపసేకయోః.

తా. పెసలు, కందులు, చిరిశనగలు, ఇవి మొదలగు మరికొన్ని కాయధాన్యములు, వగరు, మధురత్వముగలవియై, మలబద్ధకము, కడుపుబ్బరము, వీటిని గలుగంజేయుంటయగాకవాటికట్టు, చేదు, శీతలము, లఘుత్వము, గలదిగను, మేదస్సు, శ్లేష్మము, రక్తపిత్తము, వీటికి హితంబునుజేయునదిగను, లేపనంబునకును, ఒత్తడమునకును, మిగుల శ్రేష్ఠంబైనదిగ నుండు.

శ్లో. వరోఽత్ర ముద్గోల్పచలః కలాయస్త్వతివాతలః
చణకో వాతలో రూక్షః కుళుత్థః కఫవాతహృత్.

తా. ముందుదహరింపంబడిన కాయధాన్యములలో పెసలు, స్వల్పవాతంబును బఠాణీలు నధికవాతంబును, శనగలు వాతంబును, మందంబును కలుగంజేయు. ఉలవలు వాతంబును, శ్లేష్మంబును పరిహరింపంజేయు.

శ్లో. వాస్తుకం గ్రహణీకుష్ఠత్రిదోషార్శహరం పరమ్
తద్వల్లఘుదళా చిల్లీ కాకమాచి చ మేథికా.

తా. చక్రవర్తికూర, సన్నచిల్లియాకులుగలవాపిలికూర, కాచకూర, మెంతికూర, ఇవిసంగ్రహణీ, కుష్టు, త్రిదోషములు, మూలవ్యాధులు మొదలగురోగంబులను హరింపంజేయు.

శ్లో. రండులీయో హిమో గ్రాహీ విషపిత్తాస్రకాసజిత్.

తా. చిట్టికూర చలవ, మందము, వీటినిగలుగంజేయునదిగను, విషము, పిత్తము, రక్తపిత్తము, దగ్గు, వీటిని నశింపంజేయునదిగను నున్నయది.

శ్లో. చాంగేరి కఫవాతాస్రసంగ్రహణ్యతిసారజిత్.

తా. చుక్కకూర శ్లేష్మ, వాత, రోగములు, రక్తముపడేరోగము, సంగ్రహణి అతిసారము, వీటిని హరింపంజేయు.

శ్లో. హృద్యం పటోలం కృమిజిత్స్వాదుశీతం రుచిప్రదం
పిత్తలం దీపనం భేదీ వాతఘ్నం బృహతీద్వయమ్.

తా. పొట్లకాయ, మధురముగను, చలవను గలుగఁజేయునదిగను, నుండుటయగాక హృదయమునందలి పురుగులను నశింపంజేయు. వాకుడుకాయ, పెద్దములకకాయ, ఇవి పిత్తము, దీపనము, వీటిని గలుగంజేయునవిగను, వాతము, విరేచనము, వీటిని శమింపంజేయునవిగను నున్నయవి.

శ్లో. కారవేల్లం సతిక్తం స్యాద్దీపనం కఫజిత్పరమ్.

తా. కాకరకాయ చేదుగలదిగనుండినను దీపనమును గలుగంజేసి, శ్లేష్మరోగంబును పరిహరింపంజేయు.

శ్లో. కర్కోటకం జ్వరశ్వాసదద్రుకుష్ఠవిషాపహమ్.

తా. ఆగాకరకాయ జ్వరము, శ్వాసము, దద్రుకుష్ఠము, విషము, వీటిని హరింపంజేయు.

శ్లో. వార్తాకం కఫవాతఘ్నం కించిద్వాతప్రకోపనమ్
సరం చ మూత్రలం ప్రోక్తం బలకృద్బాలమేవ తత్.

తా. వంకాయ శ్లేష్మ, వాత, రోగంబులను నశింపంజేయు. మరియు వంగ పిందెలు సారముగలవియై వాతంబును వృద్ధిజేయుంటయగాక బలంబునుగలుగంజేసి మూత్రము సరళముగ విసర్జనంబగునటులంజేయు.

శ్లో. బింబీఫలం స్వాదుశీతం స్తంభనం లేఖనం గురు
పిత్తాస్రదాహశోఫఘ్నం వాతాధ్మానవిబన్ధకృత్.

తా. దొండకాయలు, దొండకూర ఇవి, మధురము, చలవ, మందము, గురుత్వము - గలవిగనుండుటయగాక పైత్యరోగము, రక్తస్రావరోగము, తాపము, వాతరోగము, శోభ, కడుపుబ్బరము, వీటిని పరిహరింపంజేయు.

శ్లో. వృష్యం వర్ణకరం బలోజ్జననం పిత్తాపహం వాతజి
న్మూత్రాఘాతహరం ప్రమేహశమనం కృచ్ఛ్రాశ్మరీఛేదనమ్
విణ్మూత్రగ్లపనం తృషార్తిశమనం క్షీణాంగపుష్టిప్రదం
కూశ్మాండం ప్రవరం వదంతి భిషజో వల్లీఫలానాం పునః.

తా. * పెద్దగుమ్మడుకాయ వీర్యవృద్ధి, దేహంబునకు కాంతి, బలము వీటిని గలుగచేయుంటయేగాక, వాతము, పిత్తము, మూత్రాఘాతము, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, మూత్రాశ్మరీ ఈమొదలగురోగంబులను పరిహరింపచేయు. మరియు నది మలమూత్రంబులనుశోధించి దాహంబును శమింపచేయునదిగను కృశించెడివారికి బలంబును గలుగజేయునదిగను నున్నయది. తీగవలనజనించెడి ఫలంబులలో నిది శ్రేష్ఠంబైనదని వైద్యులు వచించెదరు.

శ్లో. జలజం పద్మకందాది గ్రాహిపిత్తాస్రహృద్గురుః.

తా. కలువలు, తామరగడ్డలు మొదలగునవి, పిత్తము, రక్తస్రావము, వీటిని హరింపజేయు.

శ్లో. దీపనస్సూరణో రుచ్యః కఫార్శోఘ్నో ప్రజిల్లఘుః.

తా. మిగుల లఘుపదార్థములగు తియ్యనికంద, అడవికంద, ఇవిఅగ్నిదీపనము, నోటికిరుచి, వీటిని గలుగజేయునవిగను, శ్లేష్మము, మూలవ్యాధి, రక్తస్రావము వీటిని హరింపజేయునవిగను నున్నయవి.

శ్లో. ఆర్ద్రిం పాచనదీపనం రుచికరం వృష్యం కటూష్ణం వరం
స్వర్యం మేహహరం కఫామయహరం శోఫాపహం శూలజిత్

* ఇదియ బూడిదగుమ్మడుకాయ యనంబడు.

జిహ్వాకంఠవిశోధనం సలవణం పథ్యం సదా భోజనే
నింబూతోయవిమిశ్రితం రుచికరం సందీపనం పారణమ్.

తా. అల్లము అజీర్ణమునుహరింపజేసి దీపనమును గలుగజేయుటయేగాక రుచి గలదిగను, బలకరమయినదిగనునుండు. అందు కారము, ఉష్ణము గలిగియుండుటచే నది స్వరదోషము, మేహము, శ్లేష్మరోగము, వాపు, శూల, వీటిని హరింపజేయు. మరియు అల్లపుస్వరసంబుదీసి నందు సైంధవలవణముచుచేర్చి సేవించిన జిహ్వా, కంఠము వీటి యందలిదోషములను హరింపచేయుం గాన దాని బ్రతిదినము బుచ్చుకొనిన భోజనహితము గలుగు. మరియు నిమ్మపండ్లరసముతో అల్లమునుచేర్చి పుచ్చుకొనిన మిగులరుచిని, దీప నమును, విరేచనమును గలుగజేయు.

శ్లో. భూకంద స్త్వతివాతలో బలకరశ్శ్లేష్మాణమత్యర్థకృ
ద్విష్టంభీ గురుమేదసోఽపి విషమో వాతామయం దీపయేత్
మేహం కుష్ఠరుజం కరోతి సతతం తద్వాతరక్తం మహా
త్పిండాళుః కృమికృచ్ఛ్రకుష్ఠమలహృత్పిత్తామయధ్వంసకః.

తా. పుట్టకొక్కులు మిక్కిలివాతము, బలము, అత్యంతశ్లేష్మము, మలమూత్ర బంధకము, వీటిని గలుగంజేయుటయగాక గురుత్వమయినదిగ నున్నయది. ఇవి మేదో రోగము, మేహము, కుష్ఠు, వాతరక్తము, వీటినివృద్ధిజేయు. గెనుసుగడ్డ, హృదయము నందలి పురుగులు, మూత్రకృచ్ఛ్రము, కుష్ఠురోగము, మలము, పైత్యరోగము, వీటిని నశింపజేయు.

శ్లో. ఔర్వారుకం పిత్తశీతం మూత్రఘ్నం రుచికారకమ్.

తా. నూగుదోసకాయ మధురము గలదియైనను, పిత్తము. శీతలము, వీటిని గలు గంజేయుటయేగాక మూత్రమును సరళముగ విసర్జింపంజేయు.

శ్లో. పత్రే పుష్పే ఫలే నాళే కందే చ గురుతా క్రమాత్
కందాస్తు వాతలాస్సర్వే కఫాజీర్ణకరా జడాః.

తా. ఎఱ్ఱగడ్డలు, వాటిఆకులు, పుష్పములు, ఫలములు, కాడలు, ఇవి క్రమం బుగనొకటికన్న నొకటి గురుత్వముగలవిగనుండు. పెద్దయెఱ్ఱగడ్డలు, గురుత్వముగలవి యైనను వాతము, శ్లేష్మము, అజీర్ణము వీనిని గలుగంజేయు

శ్లో. దాడిమం గ్రాహి దోషఘ్నం హృద్యం రోచనదీపనమ్
తద్వదామలకం పథ్యం మధురామ్లరసం సరమ్.

తా. దానిమ్మపండు రుచి, ప్రియము, ఇవిగలదిగను, దీపనమును గలుగంజేయుం బదిగను నుండుటయగాక గ్రహణిరోగములను హరింపంజేయుం. ఉశిరికాయ దాడిమ ఫలగుణముగలిగియుండినను నందుతీపు, పులుసు నుండుటచే హితంబును గలుగంజేయు.

శ్లో. దోషకృల్లకుచం స్వాదు పిత్తఘ్నం మృగలేండికమ్.

తా. అడివిపనస మధురమైనదైనను దోషమును జనింపంజేయుం. జింకమాంసము పిత్తమును శమనంబుజేయుం.

శ్లో. గుల్మవాతకఫశ్వాసకాసఘ్నం బీజపూరకమ్.

తా. మాదీఫలము గుల్మము, వాతము, శ్లేష్మము, శ్వాసకాసలు వీటిని నశింపంజేయుం.

శ్లో. చారాక్షోరుష్కరాంతస్థం వృష్యం పిత్తానిలాగ్నిజిత్.

తా. సారపప్పు, తానికాయలపప్పు, జీడిపప్పు, ఇవిపిత్తమును, వాతమును, ఉష్ణమును, హరించి బలమును గలుగంజేయుం.

శ్లో. ద్రాక్షా పరూషకామ్రాద్యమామం పిత్తకఫప్రదమ్.

తా. పచ్చిద్రాక్ష, ఫాలసాపండ్లు (అనగాజామపండ్లు) మామిడిపండ్లు ఇవి మొదలగుఫలములును, వాటికాయలును, ఆమమును, పిత్తమును, శ్లేష్మమును గలుగంజేయుం.

శ్లో. ద్రాక్షా మధుకఖర్జూరకాశ్మర్యం సపరూషకమ్
వాతపిత్తాస్రజిద్వృష్యం కేశఘ్నం చ శమీఫలమ్.

తా. దీపద్రాక్ష, అతిమధురము, ఖర్జూరము, పెద్దగుమ్మడుపండు, ఫాలసాపండు, ఇవిబలమును గలుగంజేసి, వాతము రక్తపైత్యము, వీటిని నశింపంజేయుం. జమ్మిపండ్లు వెంట్రుకలను నశింపజేయుం.

శ్లో. అల్పసిక్థా భవేత్పేయా బహుసిక్థా విలేపికా
సునిష్సిక్థో భవేన్మండః ప్రభూతస్త్వోదనస్మృతః.

తా. స్వల్పమెతుకులుగల గంజి పేయమనియు, నందు మెతుకులధికముగనుండిన విలేపియనియుం, మెతుకులులేనిగంజి మండమనియుం, గంజిలేకయుండు మెతుకులు ఓదనమనియుం (అనగా నన్నము) జెప్పంబడు.

శ్లో. మండశ్చతుర్దశగుణే తోయే సిద్ధోప్యసిక్థకః
పేయా సిక్థయుతా సిద్ధా చతుర్దశగుణేఽంభసి.
విలేపీ ఘనసిక్థా స్యాత్సిద్ధా తోయే చతుర్గుణే
మండపేయావిలేపీనా మోదనస్య చ లాఘవమ్.

తా. ఒకభాగపు బియ్యములో ౧౪ భాగములు నీరుపోసి మెతుకులు లేనటుల ఉడికించినది మండము. ఒకభాగపు బియ్యములో ౧౪ భాగములు నీరుపోసి మెతుకు లుండునటుల ఉడికించినది పేయము. ఇది మిగుల శ్రేష్ఠంబైనది. ఒకభాగము బియ్యము ౪ భాగములు నీరుపోసి మిగుల మెతుకు లుండునటుల పాకముచేసినది విలేపి. మఱియు మండము, పేయము, విలేపి ఈమూటికన్న నన్నము లఘుత్వముగ నుండు.

శ్లో. యథా శివ స్తత్ర మండో వాతపిత్తానులోమనః
తృడ్దాహగ్లానిదోషఘ్నం పాచనో ధాతుసామ్యకృత్
శిరోమార్దవకృత్స్వేదీ సంధుక్షయతి చానలమ్.

తా. జనులను జగద్రక్షకుండగు శివుండెటుల రక్షించునో నటుల, పేయము, విలేపి, మండము, ఇవి వాతపిత్తశ్లేష్మములను, అనులోమవాయువును, హరించి రక్షించును. అందు మండము దాహము, ఆయాసము, దోషము, వీటిని హరింపజేయుంటయ గాక పచనంబును, ధాతువృద్ధిని, శిరస్సుకు మృదుత్వమును అగ్నిదీపనమును, చమటను, గలుగజేయు.

శ్లో. క్షుత్తృష్ణాగ్లానిదౌర్బల్యకుక్షిరోగజ్వరాపహా
మహానులోమనీ జ్ఞేయా పేయా పాచనదీపనీ.

తా. పేయమనునది, ఆకలి, దాహము, ఆయాసము, దౌర్బల్యము, కుక్షిరోగము, జ్వరము, అనులోమవాయువు వీటిని హరింపజేసి పాచనదీపనములను గలుగజేయు.

శ్లో. విలేపీ గ్రాహిణీ హృద్యా జ్ఞేయా పాచనదీపనీ.

తా. విలేపియనునది దేహంబున కారోగ్యమును ఆకలిని, పాచనమును, గలుగజేసి గ్రహణిదోషములను హరింపజేయు.

శ్లో. వ్రణాక్షిరోగసంశుద్ధదుర్బలస్నేహపాయినామ్
సుధౌతః ప్రసృతస్స్విన్నస్త్యక్తోష్మా చోదనో లఘుః.

తా. చక్కగకడిగి పక్వముచేసి వార్చబడినన్నంబును, లేక, ఇగరబెట్టబడి కించిదుష్ణంబగు నన్నంబును, ఇవి వ్రణరోగంబును, నేత్రరోగంబును, దౌర్బల్యమును తైలపానముచే జనించిన దోషమును, హరింపచేయు. మఱియు రేచనపాచన దీపనములను గలుగజేయు.

శ్లో. ముద్గస్తు పథ్యస్సంశుద్ధవ్రణకంఠాక్షిరోగిణామ్.

తా. వెసలు రేచన పాచన దీపనాదులను గలుగంజేయుంటయగాక వ్రణము లను, కంఠరోగములను, నేత్రరోగములను నివృత్తిజేయు.

శ్లో. వాతానులోమీ కాళిత్రో గుల్మతూనిప్రతూనిజిత్.

తా. ఊలవలు వాతము, అనులోమవాతము, గుల్మము, తూనివాతము, ప్రతూని వాతము వీటిని నశింపంజేయు.

ఇట్లు పథ్యవర్గము ముగిసెను.

మూత్రవర్గము.

శ్లో. మూత్రం గవ్యం తథాజం మనుజభవమపి స్వేదకండూవినాశం
తిక్తం తీక్ష్ణం లఘూష్ణం సలవణసరసం పిత్తలం భేదిరూక్షమ్
హృద్యం రుచ్యం కృమిఘ్నం హుతవహజననం కుష్ఠమేదోవినాశం
గుల్మార్శోనాహశూలోదరకఫవిషజిచ్ఛోఫపాండుప్రణాశమ్.

తా. ఆవు, మేక, ఎద్దు, గాడిదె, వీటిమూత్రము, నరమూత్రము, ఇవికారము, చేదు, తీక్ష్ణము, లఘువు, ఉష్ణము, మధురము, ఉప్పు గలవిగనుండు. ఇందు కృష్ణవర్ణము గలది నుత్తమంబైనది. మఱియు నీమూత్రంబులు చమట, దురద, పిత్తము, విరేచనము, మందము, హృదయమునందలి పురుగులు, కుష్ఠువు, మేదోరోగము, అర్శ, గుల్మశూల, ఉదరశూల, శ్లేష్మము, విషము, శోభ, పాండువు, వీటిని నశింపజేసి దీపనంబును గలుగజేయు.

---

* శృతశీతోదకగుణము.

శ్లో. పిత్తోత్తరే పిత్తరోగే పిత్తాసృక్కఫపిత్తయోః
మూర్ఛాఛర్దిజ్వరే దాహే తృష్ణాతీసారపీడితే,
ధాతుక్షీణే విషార్తే చ సన్నిపాతే విశేషతః
శస్తం విరోధిరోగే చ శృతశీతం జలం సదా.

తా. కాగిచల్లారినయుదకము, పిత్తోద్రేకము, పైత్యరోగము, రక్తపైత్యము, శ్లేష్మము, పిత్తము, మూర్ఛ, వాంతి, జ్వరము, దాహము, అతిసారము, క్షీణధాతువు, విషము, సన్నిపాతము, విరుద్ధరోగము, వీటికి ప్రశస్తంబుగనుండు.

---

* కాగిచల్లారినయుదకము.

శీతోదకగుణము.

శ్లో. పార్శ్వశూలే ప్రతిశ్యాయే వాతరోగే గళగ్రహే
అధ్మానే స్తిమితే కోష్ఠే సద్యశ్శుద్ధా నవజ్వరే.
హిక్కాయాం స్నేహపిత్తే చ శీతాంబుపరివర్జయేత్.

తా. శీతోదకమును కుక్షిశూల, జలుబు, వాతరోగము, గళవ్యాధి, కడుపుబ్బరము, మలబద్ధకము, వెక్కిళ్లు, ఇవిగలవారును, జ్వరము శమించినవారును, తైలపానముచే జనించిన పైత్యరోగముగలవారును వర్జింపవలయును.

ఉష్ణశీతోదకగుణము.

శ్లో. గుల్మార్శోగ్రహణీక్షయేషు జఠరే మందానలాధ్మాతకే
శోఫే పాండుగళగ్రహే వ్రణగదే మేహే చ నేత్రామయే
వాతారుచ్యతిసారకే కఫయుతే కుష్ఠే ప్రతిశ్యాయకే
ఉష్ణం వారి సుశీతలం హితకరం స్వల్పం ప్రదేయం బుధైః.

తా. కాచి పానముజేయుటకు హితంబుగ చల్లారిననీళ్లు, గుల్మము, మూలవ్యాధి సంగ్రహణి, క్షయము, ఉదరరోగము, మందాగ్ని, కడుపుబ్బరము, శోభ, పాండువు, గళగ్రహరోగము, వ్రణము, మేహము, నేత్రరోగము, వాతము, అరుచి, అతిసారము, శ్లేష్మరోగము, కుష్ఠువు, జలుబు, ఈరోగంబులుగలవారు స్వల్పంబుగ పానంబొనర్చిన హితమును గలుగజేయు.

శుద్ధోదకగుణము,

శ్లో. అజీర్ణే చౌషధం వారి జీర్ణే వారి బలప్రదమ్
భోజనే చామృతం వారి రాత్రౌ వారి విషోపమమ్.

తా. అన్నము జీర్ణముగానియెడల ఉష్ణోదకము త్రాగవలయును. అన్నము జీర్ణమైనపిదప నుదకమును త్రాగిన బలంబును గలుగంజేయును. భోజనానంతరము ఉదకమును త్రాగిన నది అమృతతుల్యంబుగ నుండు అర్ధరాత్రులయం దుదకమును త్రాగిన నది విషతుల్యమై రోగంబుల జనింపజేయును.

శ్లో. పిబేద్ఘటసహస్రం తు యావన్నాస్తమితే రవౌ
అస్తంగతే దివానాథే బిందురేకో ఘటాయతే,

తా. సూర్యుండస్తమించువఱకు సహస్రఘటంబుల నుదకంబైనను త్రాగ వచ్చును. సూర్యుండస్తమించినపిదప నీరు త్రాగిన నందొక బిందువు నొకఘటసమానంబై రోగంబును గలుగఁజేయుం.

శ్లో. తప్తాయఃపిణ్డసంయుక్తం లోష్ఠనిర్వాపితం జలమ్
సర్వదోషహరం పథ్యం సదా నైరుజ్యకారకమ్.

తా. ఉదకమునందు యినపగుండునైనను, కుండపెంకులనైనను, ఇటికరాళ్లైనను చక్కగాకాల్చివేసి నాయుదకంబును వడియకట్టి పుచ్చుకొనిన సర్వదోషంబులు శమనంబగుటయగాక రోగను గలుగకుండునటుల చేయందగినదిగను, పథ్యకరంబైనదిగను నుండు.

శ్లో. ఉశీరమాంస్యా చ కచూరమేలాలవంగకాంకోలసవారికోష్ఠమ్
హరీతకీగంధమిదం సమం చ జలాధివాసః పృథివీశ్వరాణామ్.

తా. వట్టివేరు, జటామాంసి, కచ్చూరములు, ఏలక్కాయలు, లవంగములు, కంకోళములు, కురువేరు, కోష్ఠు, కరక్కాయలు, శ్రీగంధపుచెక్క, వీటిని సమభాగములుగదంచి చూర్ణముచేసి ఉదకంబునవేసి కాచి రాజులు మొదలగుసుకుమారులు త్రాగిన ఉష్ణము, పిత్తము, శ్లేష్మము, వీటిని హరింపంజేసి శరీరంబున నారోగ్యంబును గలుగంజేయుం.

క్షీరగుణము.

శ్లో. గోక్షీరమనభిష్యంది స్నిగ్ధం గురురసాయనమ్,
రక్తపిత్తహరం శీతం మధురం రసపాకయోః.

తా. ఆవుపాలు స్వల్పముగ స్రవించునదిగను, జిడ్డుగలదిగను, గురుత్వముగను, మధురముగను, నుండుటయగాక నది జరావ్యాధి, రక్తపైత్యము, వీటిని నశింపజేయునదిగను, వయస్థాపనను, నేత్రములకు హితము, శరీరంబునకు పుష్టి, బలము, ఉల్లాసము, చల్లదనము, వీటిని గలుగజేయునదిగను, పాకంబుల కుపయోగంబైనదిగను నున్నయది.

శ్లో. గవ్యతుల్యగుణం త్వాజం విశేషాచ్ఛోషిణే హితమ్
దీపనం లఘుసంగ్రాహి విశేషాచ్ఛ్వాపరం శృణు
అజనామల్పకాయత్వాత్కటుతిక్తనిషేవణాత్
నాత్యంబుపానాద్వ్యాయామాత్సర్వవ్యాధిహరం పయః.

తా. మేకపాలు, ఆవుపాలు గుణంబులతో సమమైనదిగ నుండినను నదిక్షయరోగంబునకు విశేషముగ హితంబును, దీపనమును గలుగంజేయుటయగాక లఘువుగను,

గ్రహణిరోగమును హరింపజేయునదిగను నున్నయది. మరియు మేకలు కారము, చేదుగలపదార్థములు, వీని భక్షించుటచేతను, స్వల్పముగ నీరు ద్రాగుటచేతను, మిగుల సంచారము చేయుటచేతను, వాటిపాలు సమస్తరోగములను నశింపజేయు.

శ్లో. మహిష్యాంవిమధురం మాహిషం వహ్నినాశనమ్
నిద్రాకరం శీతకరం గవ్యాత్స్నిగ్ధతరం గురు.

తా. బఱ్ఱెపాలు, దట్టముగ స్రవించునదిగను, మధురముగలదిగను, అగ్నిమాంద్యము, నిద్ర, శ్లేష్మము, వీటిని గలుగంజేయునదిగ, నుండినను, నది ఆవుపాలకన్నను నధికమందము, గురుత్వముగలదిగను నున్నయది.

పెరుగు, మజ్జిగ, గుణములు.

శ్లో. గవ్యం చ దీపనం తక్రం మేధ్యమర్శఃస్త్రిదోషనుత్.

తా. ఆవుమజ్జిగ దీపనమును, మిగులబుద్ధిని గలుగజేయుటయగాక మూలవ్యాధి, త్రిదోషములు, వీటిని నశింపజేయు.

శ్లో. మాహిషం శ్లేష్మలం తక్రం సాంద్రం శోఫకరం గురు.

తా. ఎనపమజ్జిగ కఫము, శోఫ, వీటిని గలుగజేయుటయగాక కఠినమైనదిగను, గురుత్వముగలదిగను నున్నయది.

శ్లో. సుస్నిగ్ధం ఛాగలం తక్రం లఘుదోషత్రయాపహమ్,
గుల్మార్శోగ్రహిణీశోఫపాండ్వామయవినాశనమ్.

తా. మేకమజ్జిగ మిక్కిలిస్నిగ్ధము, లఘుత్వము గలదిగను, త్రిదోషములను శమింపజేయునదిగను, గుల్మము, మూలవ్యాధి, సంగ్రహణి, శోఫ, పాండువు, ఈరోగంబులను నశింపజేయునదిగను నున్నయది.

శ్లో. ఘోలం మారుతపిత్తహారిమథితం వాతాపహం శ్లేష్మహృ
త్పిత్తశ్లేష్మవినాశ్యుదశ్విదధికం తక్రం త్రిదోషాపహమ్
మందాగ్న్యారుచౌ తథైవ నితరామన్యేషు రోగేష్వపి
శ్రేష్ఠం తక్రమిదం వదంతి మునయస్తేనోత్తమం ప్రాణినామ్.

తా. పెరుగులో నుదకంబునుజేర్చ చిలికి వెన్నయెత్తకయుంచబడినమజ్జిగ ఘోలమనబడు. ఇది పిత్తమును, వాతమును, నశింపంజేయు. మఱియు నీరుచేర్చక చిలికి వెన్న తీసినమజ్జిగ మథితమనబడు. ఇది వాతమును, శ్లేష్మమును హరింపజేయు. మఱియు పెఱుగునకు సమముగా జలంబునుచేర్చి చిలికి వెన్నతీసిన మజ్జిగ ఉదశ్వితమనబడు. ఇది

పిత్తశ్లేష్మములను నివృత్తిజేయును. పెరుగుకు కాలుభాగము నుదకంబునుజేర్చి చిలికి వెన్నతీసిన తక్రమనబడు. ఇది అన్నిటికన్న నుత్తమంబైనదిగ నుండుటయగాక త్రిదోషంబును శమనంబుజేసి మందాగ్ని, అరుచి, ఇవి మొదలగురోగంబులను పోకడచి నరుల కారోగ్యమును గలుగంజేయును.

శ్లో. వాతేఽమ్లం సైంధవోపేతం స్వాదుపిత్తే సశర్కరమ్
పిబేత్తక్రం కఫే చాపి వ్యోషక్షారసమన్వితమ్.

తా. పుల్లనిమజ్జిగలో తగుమాత్రము సైంధవలవణమునుజేర్చి పుచ్చుకొనిన వాతరోగము హరించు. మజ్జిగయు గంటు శర్కరకలిపి పుచ్చుకొనిన పైత్యరోగము హరించు. చిత్రమూలము, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, సైంధవలవణము, వీటిని తగుమాత్రము చూర్ణముచేసి పుల్లటిమజ్జిగలో కలిపి త్రాగిన శ్లేష్మరోగము హరించు.

శ్లో. తక్రాల్లఘుతరో మంథః కూర్చికా దధితక్రవత్,
గోజామహిషీణాం తక్రం తద్వద్ధిగుణాః పృథక్.

తా. ముందు జెప్పబడిన మథితము మంథమనబడు. అది మిగుల లఘుత్వము గలదిగనుండు. పాలలో పెరుగుబోసి కాచబడినది కూర్చికమనబడు. దీనికి పెరుగు, మజ్జిగ, వీటిగుణములు గలిగియుండు. ఆవు, మేక, ఎనుము, వీటిమజ్జిగకు ముందు జెప్పబడిన గుణము లెవ్వియో యాయాగుణంబు లాయా పెరుగులకును గలవని యెఱుంగవలయును.

వెన్నగుణములు.

శ్లో. గవ్యం వా మాహిషం వాపి నవనీతం నవోద్ధృతమ్
శస్యతే బాలవృద్ధస్య బలకృద్ధాతువర్ధనమ్.
సీతం బలాఢ్యం మధురామ్లవృష్యం
శ్లేష్మాపహం పిత్తమరుత్ప్రణాశమ్
శోషక్షయః క్షీణకృశాతివృద్ధ
బాలేషు పథ్యం నవనీతముక్తమ్.

తా. ఆవు, బఱ్ఱె, వీటి పెరుగును చిలికి తోడనే యెత్తబడినవెన్న నవనీతమనబడు. దానని బాలురు, వృద్ధులు, భక్షించిన బలమును, ధాతువృద్ధిని గలుగంజేయును. మరియును వెన్న, శీతలము, మధురము, పులుసు, ఇవిగలదిగ నుండుటయగాక శ్లేష్మము, పిత్తము వాతము వీటిని నశింపంజేసి బలమును గలుగంజేయును. మఱియును నావెన్న మూర్ఛ, క్షయము, క్షీణించుట, కృశించుట ఈరోగములుగలవారికిని బాలురు వృద్ధులు వీరికిని పథ్యకరంబుగ నుండు.

ఘృతగుణములు.

శ్లో. సర్పిస్తనాం చాప్యమృతం విషఘ్నం
చక్షుష్యమారోగ్యకరం చ వృష్యమ్,
రసాయనం మందమతీవ మేధ్యం
స్నేహోత్తమం చేతి బుధాస్తువంతి.

తా. ఆవునెయ్యి అమృతతుల్యంబయి విషంబును నశింపంజేసి నేత్రంబులకు హితంబును, శరీరంబునకారోగ్యము, పుష్టి, మందము, వీటినిగలుగంజేయుటయగాక, జిడ్డుగలదిగను, యజ్ఞంబులోనర్పుటకును రసాయనములు, తైలములు, వీటిని జేయుటకును మిగుల నుత్తమంబయినదిగ నుండు. ఇట్టిసుగుణంబులు దీనియందుండుటచే బుధజనులు దీనిని మిగుల శ్రేష్ఠంబని స్తుతించెదరు.

శ్లో. సర్పిస్త్వాహిషముత్తమం ధృతికరం సౌఖ్యప్రదం కాంతిదం
వాతశ్లేష్మనిబర్హణం బలకరం వర్ణప్రసాదక్షమమ్
దుర్నామగ్రహణీవికారశమనం మందానలోద్దీపనం
చక్షుష్యం నవగవ్యతః పరమిదం హృద్యం మనోహారి చ.

తా. బఱ్ఱెనెయ్యి ఉత్తమంబైనదిగను, ధైర్యము, ఆరోగ్యము, కాంతి, బలము అగ్నిదీపనము, నేత్రములకుహితము, వీటినిగలుగంజేయునదిగను నుండుటయగాక వాతము, శ్లేష్మము, మూలవ్యాధి, సంగ్రహణి, ఈరోగంబులను నశింపంజేయు. మఱియు బఱ్ఱెనెయ్యి ఆవునెయ్యికన్నను శ్రేష్ఠంబయి ఉల్లాసము, ప్రీతి వీటిని గలుగంజేయునదిగ నున్నయది.

శ్లో. దీపనీయమజాసర్పిశ్చక్షుష్యం బలవర్ధనమ్
కాసే శ్వాసే క్షయే వాపి పథ్యం పానేషు తల్లఘు.

తా. మేకనెయ్యి అగ్నిదీపనమును, నేత్రంబునకు చల్లన, శరీరంబునకు పుష్టి, వీటిని గలుగంజేయదగినదిగను, దగ్గు, శ్వాసము, క్షయము, వీటికి మిగుల పథ్యకరంబయినదిగను, త్రాగుటకు లఘుత్వముగలదిగను నుండు.

తేనెగుణములు.

శ్లో. త్రిదోషఘ్నం మధు ప్రోక్తమన్యత్సాన్యత్సన్నిపాతహమ్
హిక్కాశ్వాసకృమిచ్ఛర్దిమోహతృష్ణావిషాపహమ్.

తా. తేనెవాతము, పిత్తము, శ్లేష్మము, ఇతరములగు ననేకసన్నిపాతరోగములు, వెక్కిళ్లు, శ్వాసము, పురుగులు, వమనము, మూర్ఛ, దాహము, విషము, వీటిని నశింపంజేయు.

చె ఱు కు పా ల గు ణ ము.

శ్లో. శర్కరా సమవీర్యస్తు దంతనిష్పీడితో రసః
గురుర్విదాహివిష్టంభీ యాంత్రికస్తు ప్రకీర్తితః.

తా. పండ్లతోనమిలి మ్రింగబడిన చెఱకురసము చక్కెరతో సమమయినవీర్యము గలదిగనుండును. గానుగలో ఆడబడిన చెఱకురసము, గురుత్వముగలిదిగను, అహంకారము, అతిదాహము, వీటినిగలుగంజేయునదిగను నున్నయది.

శ్లో. సక్షారో మధురోఽతిమూత్రబహుళో రక్తస్య సంశోధనో
మేదోహానికరోఽతిపిత్తశమనో వాతఘ్నవిష్టంభనః
శ్లేష్మాణం జనయంశ్చ బృంహణకరో బల్యస్సదా స్వాస్థ్యకృ
చ్ఛోషఘ్నో విషహాస్రపిత్తశమనస్సేవ్యో విరేకే సదా.

తా. చెఱకు మధురము, ఉప్పుగలదిగ నుండుటయగాక అతిమూత్రము, శ్లేష్మము, పుష్టి, బలము, ఆరోగ్యము, వీటిని గలుగంజేసి రక్తగతరోగము, మేదస్సు. అత్యంతపిత్తము, వాతము, బడలిక, రక్తపైత్యము, విషము, విరేచనము వీటిని హరింపంజేయు.

బెల్లము, కలకండ, తెల్లచక్కెర, వీటిగుణములు.

శ్లో. విణ్మూత్రామయనాశనోఽగ్నిజననః కండూప్రమేహాంతకృ
త్స్నిగ్ధస్స్వాదుతరో లఘుశ్శ్రమహరః పథ్యః పురాణో గుడః.

తా. పాతబెల్లము స్నిగ్ధంబుగను, మధురంబుగను, లఘువుగను, పథ్యకరంబుగను నున్నయది. మరియు విరేచనము, బహుమూత్రము, దురద, ప్రమేహము, ఆయాసము, వీటిని పరిహరించి అగ్నిదీపనమును గలుగంజేయు.

శ్లో. దాహం నివారయతి పిత్తమపాకరోతి
తృష్ణాం ఛినత్తి వినిహంతి చ మోహమూర్ఛామ్
శోషం వినాశయతి శోధయతీంద్రియాణి
శీతా సదా సమధురా ఖలు శుద్ధఖండా.

తా. కలకండ మధురము, శీతలముగలదిగనుండుటయగాక విదాహము, పిత్తము, మూర్ఛ, శోష, దాహము, ఇంద్రియగతదోషము, వీటిని నశింపజేయు.

శ్లో. మూర్ఛామోహతృషాస్యశోషశమనీ దాహజ్వరధ్వంసనీ
శ్వాసఛర్దిమదాత్యయక్లమహరీ హృద్యా చ సంతర్పణీ

క్షీణే రేతసి పావకే చ విషమే క్షీణే క్షతే దుర్బలే
దుర్వారేఽపి చ రక్తపిత్తకగదే సేవ్యా సితా శర్కరా.

తా. మనోరమ్యంబగు తెల్లచక్కెర మూర్ఛ, మోహము, దాహము, ముఖశోషము, జ్వరము, బడలిక, శ్వాసము, ఓకర, వాంతి, ధాతుక్షయము, మందాగ్ని, దుర్బలము, క్షయము, ప్రబలమగు రక్తపైత్యము, వీటిని నశింపంజేయు.

తైలాదిగుణములు.

శ్లో. కండూహారం కాంతివివర్ధనం చ వర్చోవివృద్ధిం తనురోషణం చ
క్రిమిం నిహన్యాద్బలశుక్రకారి తైలం కృతశ్లేష్మమరుత్ప్రణాశమ్.

తా. నువ్వులనూనె దురదను హరింపంజేసి దేహమునకు కాంతి, బలము, వీర్యవృద్ధి, శ్లేష్మము, వీటిని గలుగంజేయునదిగను, మలమును వృద్ధిజేయునదిగను, వాతము, ఉదరమునందలి పురుగులు, వీటిని నశింపజేయునదిగను నున్నయది.

శ్లో. కటూష్ణం సార్షపం తైలం కఫశుక్రానిలాపహమ్
లఘుచోష్టం సికృత్స్వర్శ్యాత్కుష్ఠార్శోవ్రణజంతుజిత్.

తా. ఆవనూనె లఘువుగను, కారము, ఉష్ణముగలదిగను, శ్లేష్మము, శుక్లగతదోషము, వాతము, కుష్ఠము, మూలవ్యాధి, జంతురోగము, వ్రణములు వీటిని నశింపచేయునదిగను నున్నయది.

శ్లో. ఏరండతైలం క్రిమినాశనం చ సర్వత్ర శూలఘ్నమరుత్ప్రణాశమ్
కుష్ఠాపహం చాపి రసాయనం చ పిత్తప్రకోపానిలశోధనం చ.

తా. ఆముదము కడుపునందలి పురుగులు, సమస్తఉదరశూలలు, వాతము, కుష్ఠువ్యాధి, వీటిని నశింపజేయు. మరియు దీనిచే చేయంబడు రసాయనములను సేవించిన పిత్తరోగము, వాతరోగము, ఇవి నివృత్తియగు.

శ్లో. బృహద్గుల్మానిలకఫానుదరం విషమజ్వరం,
వాతశూలగజేంద్రాణా మేరండస్నేహకేసరీ.

తా. ఆముదము, అండవృద్ధి, గుల్మము, వాతము, శ్లేష్మము ఉదరరోగము విషమజ్వరము, వీటిని నశింపజేయు. మరియు ఏనుగంబోలినవాతశూలలను సింహము

* దీనిని కించిదుష్ణముచేసి వ్రణసంబంధమగు రోగములకు లేపనముచేసిన నవి నశించు.

వలె ఆముదము నశింపజేయు. (అనగా నాముదము పుచ్చుకొనిన వాతశూలలు నివృత్తియగు.

శ్లో. ఆమవాతగజేంద్రస్య శరీరవనచారిణః
ఏక ఏవాగ్రణీర్హంతా ఏరండస్నేహకేసరీ.

తా. శరీరంబను నీవనంబున ఆమవాయువనుగజము సంచరింపుచుండు, అటుల సంచరింపుచుండెడి గజమును ఆముదమను సింహము నొకటేతూరిగ సంహరించు. (అనగా వనంబున సంచరించు ఏనుగను సింహము ఒకతూరిగ హతంబుచేయుచందంబున నాముదము పుచ్చుకొనిన శరీరంబున జనించెడి ఆమవాయువు నశించు.)

శ్లో. కటీతటనికుంజేషు సంచరన్వాతకుంజరః
ఏరండతైలసింహస్య గంధమాఘ్రాయ గచ్ఛతి.

తా. వనతటంబులయందు సంచరించు ఏనుగ సింహగంధమునెరింగి బరుగిడు చందంబున నడుమున జనించెడి వాయువు నాముదపు వాసన తగిలినమాత్రంబున నశించు.

శ్లో. సర్వధాన్యసమావర్తజాతాని ఫలజాని చ
తైలవత్తాని తల్లేపః ఖర్జూకండూవినాశనః.

తా. ఈ చెప్పంబడిన ఆముదపుగుణములే సమస్తధాన్యములయందును, ఫలములయందును, తీయంబడిన తైలములకు గలిగియుండు. ఇవి లేపనముజేసిన వ్రణములు, దురద, ఇవి మానును.

మద్యగుణము.

శ్లో. వ్రణశోధనసంధానం రోపణం వాతలం మధు
త్రిదోషఘ్నం మధు ప్రోక్తం ఛర్దిశ్వాసవిషాపహమ్.

తా. మద్యము వ్రణములను, గాయములను మాన్పందగినదిగను, భిన్నంబైన యెముకలను, మాంసమును సంధానము చేయందగినదిగను, వాతమును వృద్ధిచేయందగినదిగను నుండుటయగాక త్రిదోషములు, వాంతి, శ్వాసము, విషము, వీటిని నశింపంజేయందగి నున్నయది.

ఇట్లు సమస్తపదార్థగుణంబులు ముగిసెను.

వమనౌషధములు.

శ్లో. గుడేన తుత్థకం దద్యాద్దుష్టం వారి పిబేన్ముహుః
పీత్వా రాజకకషాయం వా సింధుకృష్ణాసమన్వితమ్. (వమేత్)

తా. శుద్ధిచేసిన మైలతుత్తమును చూర్ణముచేసి దీనికిసమముగా బెల్లమును కలిపి * మాత్ర పక్వమయ్యేవరకు ఖల్వంబున చక్కగమర్దించి (౪) వరహాయెత్తుకు మించకుండునటుల మాత్రలుచేసి దేహతత్వమునెరింగి అందొకమాత్రను భక్షించి పలుమారు ఉష్ణోదకము త్రాగినను, లేక (౧) తులము మంగకాయలను దంచి నష్టాంశముగ, కషాయముకాచి అందు తగుమాత్రము సైంధవలవణము, పిప్పళ్లు, వీటిని చూర్ణముచేసి కలిపి త్రాగినను, వాంతియగు.

శ్లో. రంగం టంకణతుత్థాని మర్దయేద్ఘటికాత్రయమ్
జీమూతీఫలతోయేన నీలకంఠో భవేద్రసః.
సశర్కరం వల్లయుగ్మం ఛర్దనజ్వరనాశనమ్
పిత్తాదీంశ్చ జ్వరశ్వాసహిధ్మాకాసాదిదోషజిత్.

తా. శుద్ధిచేసిన పాదరసము, శుద్ధిచేసిన గంధకము, శుద్ధిచేసిన మైలతుత్తము, వీటిని సమభాగములుగ ఖల్వంబున చక్కగ మర్దించి పిమ్మట దేవరదంగిఫలరసముచే మూడుగడియలు చక్కగమర్దించి ఆరుగురుగింజలప్రమాణము మాత్రలుచేసి నీడన యెండించి అందొకమాత్రను దేహతత్వమునెరింగి చక్కెరతో పుచ్చుకొనిన వాంతియగుటయగాక జ్వరము, పిత్తము, శ్లేష్మము, వెక్కిళ్లు, శ్వాసకాసలు, ఇవి మొదలగు దోషంబులను సగా హరింపచేయు. (ఇది నీలకంఠరస మనంబడు.) ఈ శ్లోకమునందు రం అనిన రసమనియు గం అనిన గంధకమనియు నెరుంగవలయు.

విరేచనౌషధములు.

శ్లో. త్రివృత్సైంధవశుంఠీనాం చూర్ణముష్ణాంబు రేచనమ్
వ్యోషదంతిత్రివృత్పథ్యా నిలీనిర్గుండికాథవా.

తా. శుద్ధిజేసిన తెల్లతెగడ, సైంధవలవణము, శొంఠి, వీటిని సమముగ చూర్ణముజేసి 3 వరహాలయెత్తు చూర్ణమును ఉష్ణోదకముతో పుచ్చుకొనినను, లేక శొంఠి, పిప్పలి, మిరియాలు, దంతివేరు, శుద్ధిచేసిన తెల్లతెగడ కరక్కాయలు, నీలివేరు, నల్లవావిలిఆకు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి ఉష్ణోదకముతో పుచ్చుకొనినను, విరేచనమగు.

---

* మాత్రపక్వము అనగా చేతికి నంటకుండునటుకని నీగ్రంథమునం దెల్లెడల నెరుంగవలయు

శ్లో. హరీతకీభిః క్వథితం కషాయం
దంత్యగ్నికృష్ణాబిడచూర్ణమిశ్రమ్
విరేచనం తద్రుబుతైలమిశ్రం
నిరత్యయం యోజ్యమథామయఘ్నమ్.

తా. లేతకరక్కాయల కషాయములో దంతివేరు, చిత్రమూలము, పిప్పళ్లు, బిడాలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందాముదమునుకూడ చేర్చి పుచ్చుకొనిన నిర్వికారంబుగ విరేచనముగలిగి రోగములను నశింపజేయును.

శ్లో. రసం గంధం చ మరిచం టంకణం నాగరాభయా
జేపాలబీజసంయుక్తం క్రమేణ ద్విగుణం భవేత్.
మర్దయేద్దంతినీరేణ త్విచ్ఛాభేదీరసః స్మృతః
వల్లద్వయప్రమాణేన పిబేచ్ఛోష్ణోదకం ముహుః.
రేచనం జ్వరగుల్మస్య వాతశూలనివారణమ్.

తా. శుద్ధిచేసిన పాదరసము ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము ౨ భాగములు, మిరియాలు ౪ భాగములు, చమురు వెలిగారము ౮ భాగములు, శొంఠి ౧౬ భాగములు, కరక్కాయలు ౩౨ భాగములు, శుద్ధిచేసిన * నేపాళములు ౬౪ భాగములు, యీక్రమంబుగ సంచుకొని ముందుగ పాదరసము, గంధకము, వీటిని ఖల్వంబునం దునిచి మర్దించి పిదప యితరదినుసులను వెవ్వేరుగ చూర్ణముచేసి వస్త్రగాళితమొనర్చి ఇంతకుముందు మర్దించి యుంచుకొనిన రసగంధకములతోడ కలిపి దంతిమూలకషాయముచే మాత్ర పక్వమయ్యేవరకు ఖల్వమున మర్దించి "ఆఱు గురిగింజలప్రమాణమునకు మించకుండునటుల మాత్రలుజేసి నీడనయెండించి అందొకమాత్రను దేహతత్వము నెరింగి పుచ్చుకొని పలుమారు ఉష్ణోదకము త్రాగిన విరేచనముగలిగి జ్వరము, గుల్మము, వాతము, శూల, వీటిని నశింపజేయును.

---

* శుద్ధిజేయుటకు ముందు నేపాళములను రేకులుగ వొలిచి యందలి అగరులనుతీసి పారవేయవలయును. ఇట్లు చేయకనుపేక్షించిన వమనంబు గలుగు.

☞ "ఈగ్రంథమునందు వమన విరేచనాది మాత్రలకు వల్లాది ప్రమాణములు జెప్పంబడియుండినను, "శ్లో. స్థితిర్నాస్త్యేవ మాత్రాయాః కాలమగ్నిం వయోబలమ్, ప్రకృతిం దోషదేశౌ చ దృష్ట్వా మాత్రాం ప్రకల్పయేత్. యతో మందాగ్నయో హ్రస్వా హీనసత్వా నరాః కలౌ, అతస్తు మాత్రా తద్యోగ్యా ప్రోచ్యతే సుజ్ఞసమ్మతా." అను వచనముల ప్రకారము ఇక్కలియుగంబున జనులు మిగుల దుర్బలులుగను, మిక్కిలి అగ్నిదీపనము లేనివారుగను నుండుటచే దేశము, కాలము, వయస్సు, ప్రకృతి ఇవి మొదలగువాటిని నెరింగి మాత్రాదులను బ్రయోగించవలయును.

శ్లో. రసభాగో భవేదేకో గంధం చ ద్విగుణం భవేత్
టంకణస్య త్రయో భాగాశ్శృంగబేరం చతుర్గుణమ్.
మరిచం పంచభాగం చ షడ్భాగా చ హారీతకీ
జేపాలం సప్తభాగం స్యాత్సూక్ష్మచూర్ణాని కారయేత్.
భృంగరాజరసేనైవ ఖల్వే నిక్షిప్య మర్దయేత్
చణప్రమాణా వటికా గుడేన సహ భక్షయేత్.
ఉష్ణం సేకాదికం కుర్యాదుష్ణం వారి పిబేన్ముహుః
ఆమాంతరేచనం కుర్యాదజీర్ణజ్వరనాశనమ్.
జలోదరం కామిలాం చ శోఫశూలవినాశనమ్
రసశ్చింతామణిః ఖ్యాతశ్శూలపాండూదరం హరేత్.

తా. శుద్ధిచేసిన పాదరసము ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము ౨ భాగములు, శుద్ధిచేసిన చమురు వెలిగారభస్మము ౩ భాగములు, శొంఠి ౪ భాగములు, మిరియాలు ౫ భాగములు, కరక్కాయలు ౬ భాగములు, శుద్ధిచేసిన నేపాళములు ౭ భాగములు, వీటిని పైనజెప్పిన క్రమప్రకారము వెవ్వేరుగ ఖల్వమున క్రమముగా నూరి చూర్ణముగావించి అన్నిటిని యేకముజేసి అందు గుంటగలగరాకు రసముబోసి మాత్ర పక్వమయ్యేవరకు ఖల్వమున మర్దించి శనగలంతప్రమాణము మాత్రలుచేసి నీడన యెండించి దేహతత్వంబు నెరింగి అందొకమాత్రను బెల్లమునం దునిచి భక్షించి ఉష్ణోదకమును త్రాగిన విరేచనమగు. మరియు నుష్ణోదకంబుచే నాభియందు కాపడము వేసిన ఆమకట్టుపడువరకు విరేచనమగుటయేగాక జలోదరములు, కామిలలు, వాపులు, నొప్పులు, పాండురోగము, ఉదరరోగము, శూలలు, వీటిని నశింపంజేయు. (ఇది చింతామణిరసమనంబడు.)

శ్లో. స్తంభనం రేచనాంతే చ దధ్యోదనఘృతోదనమ్
అహిఫేనోథవానందభైరవో వా నియోజయేత్.

తా. విరేచనములు నిలవక యగుచుండెనేని పెరుగన్నమునైనను, ఘృతాన్నమయినను, మినపగింజంత నల్లమందునైనను, ఆనందభైరవ మాత్రనైనను, పుచ్చుకొ తత్క్షణంబున విరేచనములు నిలుచును.

నస్యము.

శ్లో. నస్యం విధేయం గుడనాగరేణ
జలేన వా సైంధవపిప్పలీనామ్
ఘూర్ణినస్య మన్యాహనుబాహుపృష్ఠ
శిరోఽక్షికంఠశ్రవణామయేషు.

తా. అల్లపురసములో బెల్లముంచేర్చి ముక్కులలో పిండినను, లేక పిప్పళ్లు, సైంధవలవణము, నీటిని జలములో నూరి ముక్కులలో పిండినను, పెదిమలు, భుజములు, వీపు, డొక్క, శిరస్సు, నేత్రములు, మెడ, చెవులు, వీటియందలి సర్వదోషములు హరించు. (ఇది నస్యమనబడు.)

నస్యనిషేధము.

శ్లో. భుక్తవత్యథవా స్నాతే నస్యం యోజ్యం న కర్హిచిత్
కృతే నస్యే శిరస్స్నానం రోగాదీంశ్చ వియోజయేత్.

తా. భోజనము, స్నానము, వీటిని గావించినతోడనే నస్యంబు నుపయోగింపం జనదు. మరియు నస్యం బొనర్చినపిదప శిరస్స్నానంబును జేయందగదు. ఇట్లొనర్చిన రోగంబులు జనించు.

దుష్టరక్తవిమోచనము.

శ్లో. రక్తప్రసాదాన్న భవంతి రోగా
స్తద్వైకృతా ద్వైకృతే జ్వరాద్యైః
తన్మోక్షణం తుంబికయా చ శృంగ్యా
జలౌకయా వాపి సిరావిమోక్షాత్.

ఇతి శ్రీమద్వైద్యశిఖామణినామ గోపాలదాసేన విరచితే చికిత్సా
సారనామక వైద్యశాస్త్రే వైద్యకౌశల్యం సమాప్తమ్.

తా. శరీరంబునందు రక్తము నిర్మలముగనుండిన రోగంబులు జనింపవు. మరియు నారక్తము వికారమును జెందెనేని జ్వరాదులను బుట్టించు. కావున సొరకాయ బుఱ్ఱలు, కొమ్ములు, జలగలు, వీటిచేతను, నాడులయందు శస్త్రములచేతను దుష్టరక్తమును స్రవింపచేయవలయు. ఇతర సోపరసశోధనమారణాదుల వచించెద.

ఇట్లు వైద్యశిఖామణియగు శ్రీమద్గోపాలదాసునిచే రచియింపబడిన
చికిత్సాసారంబునందు వైద్యకౌశల్యము ముగిసెను.

పాదరసశుద్ధి.

శ్లో. కుమారీ త్రిఫలా వ్యోషచిత్రకం నింబుకం రసమ్
దినైకం మరితం కృత్వా శుద్ధో భవతి పారదః.

తా. పాదరసమును, కలబందరసముచే నొకదినంబును, కరక్కాయలు, తాని కాయలు, నెల్లివరుగు, వీటికషాయంబుచే నొకదినంబును, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటికషాయముచే నొకదినంబును, చిత్రమూలకషాయముచే నొకదినంబును, నిమ్మపండ్లరసముచే నొకదినంబును, నిక్రమంబుగ ద్రవము లేకుండువరకు ఖల్వమున చక్కగ మర్దించిన నది శుద్ధియగు.

శ్లో. కర్కోటీ ముసలీ కన్యాద్రవం దత్వా విశోధయేత్.

తా. పాదరసమును, దేవరడొంగికాయలు, నేలతాటిగడ్డలు, కలబంద వీటిరసముచే వెవ్వేరుగ నొక్కొకదినము ద్రవము లేకుండువరకు ఖల్వమున చక్కగ మర్దించిన నది శుద్ధియగు.

శ్లో. కుమార్యా చ నిశాచూర్ణైర్దినమర్ధే విశోధయేత్.

తా. పాదరసమును, కలబందరసము, పసపుపొడి, వీటిచే వెవ్వేరుగ అరదినము ఖల్వమున మర్దించిన నది శుద్ధియగు.

శ్లో. కురంటకాంబుసంయోగాదాతపే మర్దయేద్రసమ్
శుద్ధో భవేత్తతస్సూతస్సర్వకార్యాణి సాధయేత్.

తా. ఖల్వంబున పాదరసమువైచి గోరింటాకురసముచే ద్రవము లేకుండువరకు నొకదినము యెండన మర్దించిన నది శుద్ధియగు. ఇటుల శుద్ధిచేసినరసము సర్వౌషధములయందు నుపయోగింపందగు.

* గంధకశుద్ధి.

శ్లో. సదుగ్ధభాండే చ విలమ్బ్య వస్త్రస్థితం నిరుద్ధ్వాథ బలిం పుటేత
దుగ్ధం గతోऽసౌ రసజారణాయ రసేన యోగ్యస్సకలక్రియాసు.

తా. ఒకకుండకు సగమువరకు పాలుబోసి నాపాలసమీపమున వ్రేలునటుల నొకవస్త్రమును నాకుండ మూతికిగట్టి యందు గంధకమువైచి ఒకమూకుడుచే దానిని గప్పి చీలమన్ను లేపనముజేసి యాకుండను గొంతువరకు పల్లమునబూడ్చి పుటమువేసిన నందలి గంధకము శుద్ధియగు. ఇట్లు శుద్ధిచేయబడినగంధకమును రసముజేర్చి ఔషధములు గావించుటకును, ఇతరములగు ననేకక్రియలు చేయుటకును నుపయోగించు.

☞ ఇటుల పాదరసంబును శుద్ధిగావించినపిదప దాని నొకవస్త్రంబున నునిచి గాజుపాత్రయందు పిండి యుండలిరసమునే ఔషధముల కుపయోగింపవలయు.

* నెల్లికాయగంధకము ఔషధములు గావించుటకు శ్రేష్ఠమైనదిగనుండుటచే దానినే స్వీకరించవలయు.

ఇంగిలీకశుద్ధి.

శ్లో. మేషీదుగ్ధేన దరదమమ్లవర్గేణ భావితమ్
సప్తవారం ప్రయత్నేన శుద్ధిమాయాతి నిశ్చితమ్.

తా. ఇంగిలీకమును మేకపాలచే నొకదినంబును, నిమ్మపండ్లరసము, పుల్లప్రబ్బలి ఇవి మొదలగు పుల్లనిరసములచే ౭ పూటలును, ద్రవము లేకుండువరకు ఖల్వమున మర్దించిన నది శుద్ధియగు.

హరితాళకశుద్ధి.

శ్లో. తాళకం పోటరీం బద్ధ్వా సమూత్రే కాంజికే పచేత్
డోలాయంత్రేణ యామైకం తతః కూష్మాండజే రసే.
తిలతైలే పచేద్యామం యామం చ త్రిఫలారసే
డోలాయంత్రే చతుర్యామమేవం శుద్ధ్యతి తాళకః.

తా. హరితాళకమును రేకులుగ వొలిచి సన్నముగ కత్తిరించి మడతగుడ్డన మూటగట్టి యొకకుండయందు గోమూత్రము, కలి, ఇవిబోసి నీటిచే నొకఝామును, బూడిదగుమ్ముడురసముచే నొకఝామును, నువ్వులనూనెచే నొకఝామును, త్రిఫలములు (అనగా కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు) వీటికషాయముచే నొకఝామును, నిత్తెఱంగున డోలాయంత్రంబున ౪ ఝాములు వండిన నది శుద్ధియగు.

మణిశిలశుద్ధి.

శ్లో. జయంతికాద్రవే డోలాయంత్రే శుద్ధ్యేన్మనశ్శిలా
దినమేకమజామూత్రే భృంగరాజరసేఽపి వా.

తా. మణిశిలను మడతగుడ్డన మూటగట్టి తక్కలి ఆకురసముచే డోలాయంత్రమున నొకదినమువండినను, లేక నల్లమేక మూత్రముచే నొకదినమువండినను, లేక గుంటగలగర రసముచే నొకదినమువండినను నది శుద్ధియగు.

మైలతుత్థశుద్ధి.

శ్లో. టంకణేన సమం పిష్ట్వాఽథవా లఘుపుటే పచేత్
తుత్థం శుద్ధం భవేత్క్షౌద్రే పుటితం వా విశేషతః.

తా. మైలతుత్తమునకు సమముగా * వెలిగారమును జేర్చి అందుదకము బోసి ద్రవము లేకుండువరకు ఖల్వమున చక్కగ మర్దించి బిళ్లజేసి తగుమాత్రపు ప్రమిదె యందునిచి మఱియొక ప్రమిదెచే దానిమూతినిగప్పి చీలమన్ను లేపనముజేసి యెండించి లఘుపుటము వేసినను, లేక అందు తేనెకలిపి మర్దించి బిళ్లజేసి పైక్రమప్రకారము లఘుపుటము వేసినను శుద్ధియగు.

† కఫరిశుద్ధి.

శ్లో. నరమూత్రే చ గోమూత్రే జంబామ్లే చ ససైంధవమ్
సప్తాహం త్రిదినం వాపి పక్వం శుద్ధ్యతి ఖర్పరమ్.

తా. కఫరిని ‡ నరమూత్రము, గుఱ్ఱపుమూత్రము, గోమూత్రము, వీటిలో దేనిచేనైనను 2 దినములుగాని, 3 దినములుగాని నానబెట్టినను, లేక, సైంధవలవణమును చూర్ణముచేసి నిమ్మపండ్లరసములో కలిపి 2 దినములైనను, లేక, 3 దినములైనను నానబెట్టినను నది శుద్ధియగు.

హేమమాక్షికశుద్ధి.

శ్లో. అగస్తిపత్రనిర్యాసైశ్శిగ్రుమూలం సువేష్టితమ్
తన్మధ్యే పుటితం శుద్ధం నింబుజామ్లేన పాచితమ్.

తా. హేమమాక్షికము, తారమాక్షికము, కాకమాక్షికము, వీటిలో దేనినైనను నెఱ్ఱగగాల్చి అవిశఆకు, మునగవేరు, వీటిరసములయందు నెఱ్ఱగనగువరకు ముంచుచుండినను, లేక వాటిని నెర్రగ కాల్చి నిమ్మపండ్లరసమున నెర్రగనగుపర్యంతము ముంచుచుండిన శుద్ధియగు.

శిలాజిత్తుశుద్ధి.

శ్లో. గోదుగ్ధే త్రిఫలాక్వాథే భృంగద్రావైశ్చ మర్దయేత్
ఆతపే దినమేకైకం శుష్కం శుద్ధ్యేచ్ఛిలాజతు.

---

* చమురు వెలిగారము ఔషధంబులకు శ్రేష్ఠంబైనదిగ నున్నయది.

† కఫరియనగా పాలతుత్తము.

‡ ఈమూత్రములు కఫరిశుద్ధియగువరకు ప్రతిదినము ప్రాతఃకాలమున పాత మూత్రమును వంచివేసి నూతనముగ నందు మూత్రమును నుంచుచుండవలయును.

తా. * శిలాజిత్తును ఆవుపాలచే నొకదినంబును, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికవరుగు. వీటికషాయముచే నొకదినంబును, గుంటగలగరాకురసముచే నొకదినంబును ద్రవము లేకుండువరకు ఖల్వమున మర్దించి నీమూడు దినంబులును యెండన యెండించిన నది శుద్ధియగు.

మణులు, ముత్తియములు, పగడములు, వీటిశుద్ధి.

శ్లో. స్వేదయేద్దోలికాయంత్రే జయంత్యాః స్వరసేన తు
మణిముక్తాప్రవాళాని తథా రత్నాన్యశేషతః.
క్షణాద్విశుద్ధవర్ణాని ప్రియంతే నాత్ర సంశయః.

తా. ఒకకుండయందు తక్కలిఆకు రసముబోసి అందు పచ్చలు, ముత్తియములు, పగడములు, ఇతరములగు ననేకరత్నములును వేసి డోలాయంత్రంబున వండిన నారత్నసమూహము వివర్ణముగలదై తత్క్షణంబున శుద్ధియగు.

శ్లో. ఉక్తమాక్షికవన్ముక్తాప్రవాళాని చ మారయేత్
వజ్రవత్సర్వరత్నాని శోధయేన్మారయేత్తథా.

తా. మరియు మాక్షికమును శుద్ధిచేయుతెఱంగున ముత్తియములు, పగడములు, వజ్రములు, మొదలగు నెల్లరత్నములను శుద్ధిచేసిన నవి శుద్ధియగు.

ఉపరసాదిశుద్ధులు.

శ్లో. మ్లేచ్ఛం స్యాద్విమలామ్లసైంధవజలే పక్వం విశుద్ధం భవే
త్తుత్థం టంకణసంయుతం సముదితం క్షౌద్రేణ వా సంయుతమ్
నిర్దోషం విషతిందుకం తుషజలే క్షిప్త్వాత్రిఘస్రం విషం
తేనైవాథ విభీతకస్య నిహితం కంకుష్ఠకం టంకణాత్.

తా. తామ్రమును పలచగ రేకులజేసి నిప్పయందుకాచి నిమ్మపండ్లు మొదలగు పుల్లని పండ్లరసములో తగుమాత్రము సైంధవలవణమువేసి అందు ముంచవలయు. ఇటుల ౭ పర్యాయములు కాచి ముంచి అందొకదినము నానబెట్టిన నది శుద్ధియగు. మరియు మైలతుత్తము, వెలిగారము, వీటిని సమముగ నుంచుకొని అందు తేనెబోసి

* కర్పూరశిలాజిత్తు, ముద్దశిలాజిత్తు, గోమూత్రశిలాజిత్తులన శిలాజిత్తులు 3 విధంబులు. ఇందు గోమూత్రశిలాజిత్తు శ్రేష్ఠము.

ద్రవము లేకుండువరకు ఖల్వమున మర్దించి బిళ్ళలుచేసి యెండనయెండించి పుటము వేసిన నది శుద్ధియగు. విషముష్టిగింజలను 3 దినములు కలియందు నానవేసిన నవి శుద్ధియగు. వసనాభి, నల్లమందు, మొదలగువాటిని విషముష్టిగింజల శుద్ధివలెనే కలియందు 3 దినములు నానవేసినను, తాసికాయలను కషాయముబెట్టి అందు 3 దినములు నానవేసినను నవి శుద్ధియగు. కంబుష్ఠము (యేనుగదంతము)ను వెలిగారమువలెనే శుద్ధిచేసిన శుద్ధియగు.

శ్లో. కాసీసం టంకణం శంఖవరాటౌ గౌరికం పృథక్
సీలాంజనం ఘనం ఘర్మే శుద్ధం స్యాజ్జంభనీరగమ్.

తా. అన్నభేది, వెలిగారము, శంఖము, గవ్వ, యెఱ్ఱకావిరాయి, అంజనపురాయి వీటిని నిమ్మపండ్లరసమున నొకదినము నానబెట్టి నీరు శుష్కించువరకు యెండన యెండించిన నవి శుద్ధియగు.

శ్లో. విద్రుమం మౌక్తికం శుక్తిసౌరాష్ట్రి చ భుజంగమః
ఇత్యాద్యమ్లేన శుద్ధం స్యాచ్ఛుద్ధం చోపరసాదికమ్.

తా. పగడములు, ముత్తియములు, ముత్తియపుచిప్పలు, సీసము, యఱ్ఱకావిరాయి, శిలాజిత్తు ఇవి మొదలగువాటిని పులుసుయందొకదినము నానవేసి యెండన యెండించిన శుద్ధియగు.

శ్లో. జేపాలం నిస్తుషం కృత్వా దుగ్ధే డోలాయుతం పచేత్
అంతర్జిహ్వాం పరిత్యజ్య యుజ్యాశ్చ రసకర్మణి.

తా. నేపాళములను రేకులుగవొలిచి యందలి అగరులనుతీసి పారవైచి పాలతో డోలాయంత్రమున పక్వమగువరకు వండిన నది శుద్ధియగు.

స్వర్ణాదిధాతుశోధన, వాటిమారణము.

శ్లో. * స్వర్ణతారౌ తామ్రనాగౌ వంగం కాంతం చ తీక్ష్ణకమ్
ముండాంతమష్టధా లోహం కాంస్యారం పంచకం త్రిధా
తైలే తక్రే గవాం మూత్రే కాంజికే చ కుళుత్థకే
సప్తధా తప్తనిర్వాపాత్సర్వలోహం విశుద్ధ్యతి.

---

* స్వర్ణము మొదలైనవన్నియుం లోహములనబడు. కంచు, అయిదువిధములుగను, పిత్తళి మూడువిధములుగను నున్నయవి.

* (కాంతము, ఇనపచిట్టెము, కంచు, ఇత్తడి, తప్పు) బంగారు, వెండి, తామ్రము, సీసము, తగరము, ఉక్కు, ఇనుము, పిత్తళి, వీటిని రేకులుగజేసి ఎఱ్ఱగకాల్చి తైలము, మజ్జిగ, గోమూత్రము, కలి, ఉలవకట్టు వీటిలో ప్రతిదానియందును, నేడేడుపర్యాయములు ముంచిన నవి శుద్ధియగు.

స్వర్ణమారణము.

శ్లో. స్వర్ణపత్రసమం నాగభస్మ నింబుజలేపి తమ్
త్రివారం గజపుటే చ సువర్ణం భస్మతాం వ్రజేత్.

తా. బంగారమును పలుచగ రేకులుజేసి శుద్ధిగావించి దానికి సమముగ సీసభస్మమును నిమ్మపండ్లరసముచే ఖల్వమున మర్దించి పై బంగారురేకులకు పట్టించి ప్రమిదెయందునిచి చీలమన్ను లేపనముజేసి యెండించి మూడుగజపుటములువేసిన బంగారము నిర్దోషముగ భస్మంబగు.

రౌప్యమారణము.

శ్లో. మాక్షికం చరవనింబుజప్లుతం లేప్యరౌప్యదళసంచయం పుటేత్
ద్విత్రివారమథ భస్మతాం వ్రజేత్పాతకౌఘ ఇవ శంకరస్మృతేః.

తా. వెండిరేకులకు శుద్ధిజేసిన హేమమాక్షికము, శుద్ధిజేసిన ఇంగిలీకము, వీటిని సమముగ నిమ్మపండ్లరసముచే ఖల్వమున మర్దించి లేపనముజేసి పైక్రమప్రకారము 2, 3, గజపుటములు వేసిన "శంకరుని నామస్మరణచే పాతకంబులు భస్మంబులగు చందంబున" రజితము భస్మంబగు.

తామ్రాదిమారణము.

శ్లో. తామ్రపాదాంశతస్సూతం తామ్రతుల్యం చ గంధకమ్
కన్యారసేన సంపిష్ట్వా తామ్రపత్రాణి లేపయేత్.
నిక్షిప్య హాండికామధ్యే శరావేణ నిరోధయేత్
హాండికాం పటునా పూర్య పచేద్యామత్రయం భిషక్
స్వాంగశీతం విచూర్ణ్యాథ వాంతిదోషవివర్జితమ్
(అన్యచ్చ) గంధకత్రిగుణేనాథ గజపుటేన మారణమ్.
(అన్యచ్చ) తామ్రాద్ద్విగుణభాగేన బలినా గజపుటే పచేత్.

---

* ఈమాటిని స్వస్వరూపముగ నెర్రగ కాల్చియుంచవలయు.

తా. శుద్ధిచేసినతామ్రము పలచగ రేకులుచేసి దానికి సమభాగము శుద్ధిచేసినగంధకము, నాలుగవభాగము శుద్ధిచేసిన పాదరసము, వీటిని కలబందరసముచే ఖల్వమున చక్కగ మర్దించి యాతామ్రరేకులకు పట్టించి యెండన యెండించి యొకకుండయందు సగము ఉప్పుబోసి దానిపై నీతామ్రరేకులను పరచి అందుపై మరల ఉప్పుబోసి ఆకుండకు తగుమైన మూతవేసి చేలమన్ను లేపనముచేసి యెండన యెండించి పిదప నాకుండను మూడుఝాములు గాఢాగ్నిచే వండి సాంగశైతలమున తామ్రరేకులనుదీసి ఖల్వమునందునిచి సన్నగ నూరినను, లేక తామ్రమునకు మూడింతలగంధకమును కలబందరసముచే ఖల్వముననూరి తామ్రరేకులకు పట్టించి చీలమన్ను లేపనముచేసి గజపుటము వేసి సాంగశైతలమునదీసి యాతామ్రరేకులను ఖల్వమున నూరినను, లేక తామ్రరేకులకు రెండింతలు గంధకమును కలబందరసముచే నూరి నారేకులకు పట్టించి గజపుటమువేసి సాంగశైతలమున నారేకులనుదీసి ఖల్వమున నూరినను, వాంతిదోషవర్జితమైన భస్మంబగు. ఈభస్మమును అనుపానవిశేషంబుతో సేవించిన నిది సర్వరోగంబులను నశింపజేయును.

శ్లో. ఘోషాలవర్తులే తామ్రం సత్వం హన్యాచ్చ యుక్తితః.

తా. శుద్ధిచేసినకంచు, శుద్ధిచేసిన హరితాళకము, శుద్ధిచేసిన వెలిగారము, శుద్ధిచేసిన తామ్రము, ఇవి సమభాగములు, మూసయందునిచి దానిమూతిని పెంకుచే మూసి చీలమన్ను లేపనముచేసి యెండబెట్టి కొలిమియందునిచి యూదిన భస్మమగు.

శ్లో. సత్వం చ రసకాదీనాం నిహన్యాత్తామ్రవత్సదా.

తా. శుద్ధిచేసిన కపరిని తామ్రభస్మమువలెనే పుటమువేసిన భస్మమగు.

శ్లో. తామ్రవద్ఘోషమారం చ శోధయేన్మారయేద్భిషక్.

తా. తామ్రంబువలెనే కంచును, పిత్తళిని, పుటమువేసిన భస్మంబగు.

వంగాదిమారణము.

శ్లో. మనశ్శిలాగంధయుతాభరూష
తోయప్లుతం*నాగదళం విమృష్టమ్
త్రిభిః పుటైః కుంభమితైః ప్రయాతి
భస్మత్వమేతత్ప్రవదంతి తజ్జ్ఞాః.

తా. శుద్ధిచేసిన మణిశిల, శుద్ధిచేసిన గంధకము, వీటిని అడ్డసరపురసముచే ఖల్వమున సన్నగనూరి శుద్ధిచేసిన సీసపురేకులకు లేపనముచేసి యెండించి దాని తగుమ

---

* నాగము అనగా నల్లసీసము.

రససిందూరము. 47

తా. ఈధాన్యాభ్రకము జిల్లేడుపాలతోనైనను, లేక జిల్లేడువేరు రసముతో

ఋన మూకుడుయందునిచి మూతిని బిగించి చీలమన్ను లేపనముచేసి గజపుటము వేసిన భస్మమగు. మరియు నాభస్మంబును అడ్డసరపురసముచే మర్దించి బిళ్ల చేసి యెండించి (ఇత్తెఱంగున) రెండుగజపుటములు వేసిన నిర్దుష్టమైన నాగభస్మమగు.

శ్లో. * వంగం సార్కపయస్తాలలిప్తం శుష్కం పుటైస్త్రిభిః
మ్రియతే ఖాప్రికే బ్రహ్మకాష్ఠఘర్షణయోగతః.

తా. శుద్ధిచేసినతగరమును పలచగ రేకులుజేసి శుద్ధిజేసిన హరితాళకమును, జిల్లేడుపాలతోనూరి యారేకులకు లేపనముచేసి యెండించి మంగలమందువైచి గాఢాగ్ని యందునిచి యెండిన మోదుగకఱ్ఱతో చక్కగ మర్దింపుచుండిన వంగము భస్మమగు. మరియు నీభస్మంబును జిల్లేడుపాలచేనూరి బిళ్ల చేసి యెండించి (ఇత్తెఱంగున) రెండు గజపుటములు వేసిన నిర్దుష్టమైన వంగ భస్మమగు.

శ్లో. పలాశద్రవయుక్తేన వంగపత్రాణి లేపయేత్
తాళేన పుటితం భస్మ త్రివారం జాయతే ధ్రువమ్.

తా. శుద్ధిచేసిన తగరమును పలచని రేకులుగజేసి, శుద్ధిచేసిన హరితాళకమును మోదుగపట్టరసముచే మర్దించి యారేకులకు లేపనముచేసి యెండించి మూకుడుయందు నిచి చీలమన్ను లేపనముచేసి క్రమముగ మూడుగజపుటములు వేసిన వంగము భస్మమగు.

లోహమారణము.

శ్లో. కాంతం తీక్ష్ణం చ ముండం చ పత్రీకృత్య ప్రయత్నతః
త్రిఫలాకల్కతోయాంతస్తప్తనిర్వాపితం పునః.
యావచ్ఛీర్యంతి పత్రాణి కుర్యాత్తావదతంద్రితః
త్రిఫలాకల్కసంమిశ్రం శరావే త్రిశ్చధా పుటేత్.
లోహం వారితరం త్వేవ జాయతే సర్వరోగజిత్.

తా. కాంతము, ఉక్కు, ఇనుము, వీటిని శుద్ధిచేసి (కాంతమునుదప్ప) నన్ని టిని సన్నపురేకులుగావించి కొలిమినిపూది, కరక్కాయ, తానికాయ, ఉశిరికవరుగు కషాయంబున నవి తునకలగువరకు అద్దుచుండవలయు. ఇట్లు చేసిన నవి తునకలగ

తా. శుద్ధిచేసినతామ్రమును పలచగ రేకులుచేసి దానికి సమభాగము శుద్ధిచే
సినగంధకము. నాలుగవభాగము శుద్ధిచేసిన పాదరసము ...

ములువేసిన భస్మమగు. ఈభస్మమును ఖల్వమునమూరి చూర్ణముచేసి యుదకమునందు వేసిన మునగక తేలవలయును. ఇట్టిభస్మమును సేవించిన సర్వరోగములు నశించు.

కిట్టమారణము.

శ్లో. సూక్ష్మచూర్ణమయః కిట్టం తాపితం ఖర్పరస్థితమ్
నిర్వాపితం తు గోమూత్రే శుద్ధం స్యాత్త్రిఫలాప్లుతైః
సప్తభిర్యోజయేద్వైద్యో మండూరో రోగనాశనః.

తా. ఇనపచిట్టెముకు సన్నగ చూర్ణముచేసి మూసయందునిచి కొలిమిన నెఱ్రగ నగువరకు నూది పిదప గోమూత్రముచే జల్లార్చిన నది శుద్ధియగు. ఇటుల శుద్ధిచేయ బడినదానిని కరకతాండ్ర ఉశిరికలకషాయమున నూరి బిళ్లచేసి యెండించి (ఇత్తెఱం గున) క్రమప్రకారము 2 పుటములువేసిన సమస్తరోగములను నివృత్తి చేయందగిన మండూరంబగు. ఈమండూరమును రోగబలంబునెరింగి బ్రయోగింపవలయును. (ఇదియె కిట్టమారణము.

శ్లో. క్షిప్త్వా క్షిప్త్వారనాళే తత్తప్తం కుర్యాచ్చ ఖర్పరే
త్రిస్సప్తధా పుటం చాథ కృత్వా శుద్ధ్యతి చాభ్రకః.

తా. కృష్ణాభ్రకమును పలచగ రేకులుతీసి మూకుడుయందువైచి కొలిమియం దునిచి పూది కలియందవద్దవలయును. ఇట్లు ౨౧ తూరి జేయుటయగాక ప్రతిపర్యాయ మును ఆ కలినివంచి మఱల నూతనముగ కలి బోయుచు నందద్దుచుండిన అభ్రకము శుద్ధిగును.

శ్లో. భాగద్వయం హి శాలీనామేకైకం కాంజికాభ్రయోః
గృహీత్వా [illegible]గళే వద్ధ్వా కరాభ్యాం మర్దయేత్తతః.
సుదృఢం సజలే పాత్రే తలే పతతి చూర్ణకమ్
తస్మాద్గృహీతం యత్నేన శుష్కం ధాన్యాభ్రముచ్యతే.

తా. ఇట్లు శుద్ధిజేయబడిన కృష్ణాభ్రకమును కలితోనూరి ముద్దజేసి యొకకుం డకు వాశనగట్టి దానిమీద యాముద్దనునిచి దానిపై రెండింతలువడ్లు, కలి, బోసి నక్కగట్టిన నది చూర్ణమయి పాత్రకడుగునజేరు. ఈచూర్ణమును జాగ్రతగ దీసి

తా. ఈధాన్యాభ్రకమును జిల్లేడుపాలతోనైనను, లేక జిల్లేడువేరు రసముతోనైనను, ఖల్వమున నూరి గజపుటము వేసిన భస్మంబగు. మఱియు నీభస్మమును జిల్లేడుపాలతోనైనను, జిల్లేడువేళ్ల రసముతోనైనను నూరి బిళ్లజేసి (ఇత్తెఱంగున) క్రమప్రకారము ౬ గజపుటములువేసిన నిర్దుష్టమైన భస్మమగు ఈభస్మంబును జేయుటకు రెండువిధములు గలవు. వచించెదవినుడు —

శ్లో. కృష్ణాభ్రం వహనే విశుద్ధ్యతి భృశం తత్కాంజికే తాపితం
శుద్ధం తద్రవివారిణా ఘనతరం పిష్ట్వా దినాంతే పుటేత్
కాషఘ్నం స్వకసేన వాథ వరయామూత్రేణ భావ్యం పున
ర్నిక్షేప్యం ద్రోఽపి మృతో భవేల్లఘుతరక్షీరాత్పుటైః పంచభిః.

తా. కృష్ణాభ్రకపురాళ్లను మూడుపర్యాయములు కొలిమినవేసి నెర్రగకాల్చి పుల్లనికలిలో మూడుపర్యాయములు ముంచిన నది శుద్ధియగు. పిదప దాని యెండించి గద్దపారతో దంచి సన్నగ చూర్ణముచేసి అందధికముగ జిల్లేడుపాలుబోసి ఖల్వమున రెండుఝాములు (ద్రవము లేకుండునంతవరకు) మర్దించి బిళ్లచేసి యెండించి నొక గజపుటమును, తులసిఆకు, దురదగొండి, నల్లేరు. వీటిరసములచే వెవ్వేరుగ ఖల్వంబున నొక్కొకఝాము నూరి యెండించి నొకపుటంబును, కరకతాండ్ర ఉశిరికలకషాయముచేనూరి బిళ్లచేసి యెండించి నొకపుటంబును, గోమూత్రముచే నొకఝాము మర్దించి బిళ్లచేసి యెండించి నొకపుటంబును, మరల జిల్లేడుపాలచే నొకఝామువరకు మర్దించి బిళ్ళచేసి యొకపుటంబును. (ఇత్తెఱంగున) నైదుగజపుటంబులువేసిన నిర్దుష్టమైన నభ్రకభస్మంబగు.

రససిందూరము.

శ్లో. పలమానం రసం శుద్ధం తావన్మాత్రం చ గంధకమ్
విధివత్కజ్జలీం కృత్వా న్యగ్రోధాంకురవారిణా.
భావనాత్రితయం దత్వా కాచకుప్యాం నిధాపయేత్
నిధాయ కచ్ఛపీయంత్రే వాలుకాభిః ప్రపూరయేత్.
దద్యాత్తదను మందాగ్నిం భిషగ్యామచతుష్టయమ్
జాయతే రససిందూరం తరుణారుణసన్నిభమ్.

తా. శుద్ధిచేసిన పాదరసము, శుద్ధిచేసినగంధకము, ఇవి సమభాగములు, ఈరెంటిని నొకఝాము ఖల్వమున మర్దించి అందు మఱ్ఱిఊడలు, మఱ్ఱిపూడలు, వీటిరసముబోసి మూడుపర్యాయములు * భావనజేసి పిదప కాచకుప్పెయందునిచి ఆకుప్పెను

* రసము అందిగురువరకు నానవేయుట భావనయనబడు.

నేడుమార్లు చీలమన్ను లేపనముజేసి యెండించి పిదప దానిని * కచ్ఛపయంత్రమున నునిచి యిసుకబోసి క్రమప్రకారము నాలుగుర్ఝాములు మందాగ్నిచే వండి మరుసటి దినముదయమున సాంగశీతలమున దీసి నాకుప్పెను పగలగొట్టి యందలి సిందూరమును గ్రహింపవలయును. ఈ సిందూరము బాలసూర్యునివర్ణము గలిగియుండవలయును. మరియు నీసిందూరమును గావించెడి మరియొక్క తెఱంగుగలదది వివరించెద.—

శ్లో. రసగంధకయోః కృత్వా కజ్జలీం సమభాగయోః
నవసాగరకం దత్వా కించిజ్జంబీరవారిణా.
విమర్ద్య త్రిదినం యత్నాత్కాంజికేన పునఃపునః
మృత్కర్పటావృతాయాం తు కాచకుప్యాం వినిక్షిపేత్.
సంరోధ్యే వాలుకాయంత్రే సచ్ఛిద్రే త్రిదినం పచేత్
సముద్ధరేన్నాళికస్థం భస్మేంద్రగోపసన్నిభమ్.

తా. శుద్ధిచేసిన పాదరసము, శుద్ధిచేసినగంధకము, ఇవి సమభాగములు. ఈరెంటిని ఖల్వమున నున్నగనూరి అందు నాలుగవభాగము నవాసాగరమువేసి నిమ్మపండ్లరసముబోసి మూడుదినంబులు చక్కగ మర్దించి మరల కలితో పలుమారులు నూరి యెండించి ౭ పర్యాయములు చీలమన్ను లేపనముచేయబడిన గాజుకుప్పెయందునిచి వాలుకాయంత్రమున నాకుప్పెమూతిని మూయకనే మూడుదినములు క్రమప్రకారము వండి సాంగశీతలమున నాకుప్పెను దీసి పగలగొట్టి దానిగొంతుయందుండెడి సిందూరమును గ్రహింపవలయును. ఈసిందూరము నింద్రకోపమను పురుగులవలె నెర్రగనుండవలయును.

ఇటుల రసోపరసశోధనమారణాదులు ముగిసెను.

పాదరసగుణాగుణములు.

శ్లో. సూతో శుద్ధతయా గుణం న కురుతే కుష్ఠాగ్నిమాంద్యక్రిమి
చ్ఛర్ద్యారోచకజాడ్యదాహమరణం ధత్తే నృణాం సేవనాత్
శుద్ధస్స్యాత్సకరః ... ...
... ... కాంతాజనానందనః.

తా. క్రమముగ శుద్ధిచేయంబడని రసభస్మసిందూరములను సేవనజేసిన జాడ్యముకుదరక బోవుటయగాక కుష్ఠువు, అగ్నిమాంద్యము, వాంతి, అరుచి, దాహము,

---

* ఒకకుండయందు మూడంగుళములపాడవు నిసుకబోసి యందు కుప్పెనునిచి దానిగొంతువరకు నిసుకబోయుటయు కచ్ఛపయంత్రమనంబడు.

కృమిజాడ్యము, ఇవి మొదలగురోగంబులు జనించి మరణము సగా గలుగు. క్రమంబుగ శుద్ధిజేయబడిన రసభస్మసిందూరములు సర్వరోగంబులను నశింపంజేసి బలము,వీర్యవృద్ధి, నేత్రములకు హితము, కాంతి, వీటిని గలుగంజేయుటయగాక మృత్యుసమానంబగు జాడ్యంబులను సగా బారందోలు.

తాళకగుణాగుణములు.

శ్లో. తాపస్ఫోటాంగసంకోచకఫమారుతమేహకృత్
అశుద్ధస్తాళకశ్శుద్ధో భూతః ప్రాగ్రోగహామృతమ్.

తా. క్రమముగ శుద్ధిజేయంబడని తాళకభస్మమును సేవించిన తాపము, వ్రణములు, శ్లేష్మము, వాతము, మేహము, ఈరోగంబులు జనించుటయగాక కాళ్లుచేతులను బిగబట్టికొనిపోవును. క్రమంబుగ శుద్ధిచేయబడిన హరితాళకభస్మ మమృతతుల్యం బగుటచే దానిని సేవించిన తాపాది పూర్వోక్తరోగంబులు నివృత్తియగు.

సువర్ణరౌప్యగుణాగుణములు.

శ్లో. యాన్రోగాన్ఘ్నంతి లోహాని సంసిద్ధాని మృతాని చ
తానేవ కుర్వతే శుద్ధాన్యమృతాని గురూణి చ.

తా. క్రమంబుగ శుద్ధిచేయబడిన తామ్రాది లోహభస్మములు ఏయేరోగంబులను నశింపంజేయునో ఆరోగంబులనెల్ల క్రమంబుగ శుద్ధిజేయబడని తామ్రాది భస్మంబులు జనింపంజేయు.

శ్లో. ఆయుర్లక్ష్మీప్రభాధీస్మృతికరమఖిలవ్యాధివిధ్వంసిపుణ్యం
భూతావేశప్రశాంతిస్మర ఇవ సుఖదం సౌఖ్యపుష్టిప్రకాశి
గాంగేయం చాథరౌప్యం గదహరమజరాకారిమేహప్రహారి
క్షీణానాం పుష్టికారి స్ఫుటమతికిరణం కారణం వీర్యవృద్ధేః.

తా. బంగారును, వెండిని, క్రమముగ భస్మముగావించిన ఆయువు, లక్ష్మీ, కాంతి, బుద్ధి, స్మృతి, ఆరోగ్యము, కామము, సౌమ్యపుష్టి, వీర్యవృద్ధి, ఇవి గలుగుట యగాక జ్వరము, మేహము, ఈమొదలగు సర్వరోగంబులును నివృత్తియగు. మరియును భూతప్రేతాదులు దూరంబుగ దొలంగు. పుణ్యంబును గలుగు.

తామ్రభస్మగుణములు.

శ్లో. గుల్మపాండుపరిణామశూలజిల్లేఖనం కృమిహరం విశోధనమ్
ప్లీహకుష్ఠజఠరవ్రణాపహం శ్లేష్మవాతజ్వరహరం శుచితామ్రమ్.

తా. క్రమంబుగ శుద్ధిచేయబడిన తామ్రభస్మమును సేవించిన గుల్మము, పాండువు, పరిణామశూల, కృమిరోగము, ప్లీహము, కుష్ఠువు, ఉదరరోగము, అనేక విధములగు వ్రణములు, శ్లేష్మము, వాతము, జ్వరము, ఈమొదలగు రోగంబులు నశించి దేహంబున కారోగ్యము గలుగు.

నాగవంగభస్మగుణములు.

శ్లో. వంగం దాహహరం పాండుజంతుమేహవినాశకమ్
తద్వన్నాగం చ దుర్నామవాతహృత్కించిదుష్ణకృత్.

తా. క్రమముగ శుద్ధిచేయబడిన వంగభస్మమును సేవించిన దాహము, పాండువు, జంతురోగము, మేహము, ఇవియన్నియుం హరించు. క్రమముగ శుద్ధిచేయబడిన సీసభస్మము, దాహము, పాండువు, జంతురోగము, మేహము, మూలవ్యాధి, వాతము, వీటినన్నిటిని హరింపంజేసి కించిదుష్ణంబును గలుగంజేయుం.

లోహభస్మగుణములు.

శ్లో. లోహం జంతువికారపాండుపవనక్షీణత్వపిత్తామయ
స్థౌల్యార్శోగ్రహణీజ్వరార్తికఫజిచ్ఛోఫభః ప్రమేహప్రణుత్
గుల్మప్లీహవిషాపహం బలకరం కుష్ఠాగ్నిమాంద్యప్రణు
త్సేవ్యాలంబిరసాయనం మృతిహరం కాంతాదికిట్టం తథా.

తా. క్రమంబుగ శుద్ధిచేయబడిన అయస్కాంతము, ఉక్కు, ఇనుము, ఇనుపచిట్టెము, వీటి సిందూరములను సేవించిన జంతువికారములు, పాండువు, వాతము, క్షయరోగము, పైత్యరోగము, స్థూలత్వము, మూలవ్యాధి, గ్రహణి, జ్వరము, శ్లేష్మము, శోభ, ప్రమేహము, గుల్మము, కడుపులోని గడ్డలు, సర్వవిషములు, కుష్ఠువు, అగ్నిమాంద్యము, ఇవి నశించి దేహంబునకు బలము, ఆరోగ్యము, గలుగు. మరియు వీటిని రసాయనంబులలో మిళితముచేసి సేవించిన మృత్యుసమానంబగు రోగంబులు దూరంబుగ దొలంగు.

అభ్రికభస్మగుణాగుణములు.

శ్లో. అశుద్ధమాయుర్హరణం నిహన్యా
త్కఫానిలోద్భూతకరం తథైవ
సచంద్రికం జంతుకరం తదత్ర
ఛేదాయ మందానలదం నృణాం స్యాత్.

తా. క్రమంబుగ శుద్ధిచేయబడని అభ్రకభస్మమును సేవించిన, శ్లేష్మము, వాతము, ప్రకోపించుటయగాక ఆయువు క్షయించు. మఱియు దీనిని క్రమంబుగ శుద్ధిచేసి భస్మముగావించినను అందు తళుకులు గలిగియుండిన నది ఉదరమునందు పురుగులను, మందాగ్నిని, గలుగంజేసి మృత్యుప్రాయము గావించు. క్రమంబుగ శుద్ధిచేయబడిన అభ్రకసిందూరమును సేవించిన పూర్వోక్తరోగంబులన్నియు నివృత్తియగుటయగాక ఆయుర్వృద్ధి సగా గలుగు.

గంధకగుణాగుణములు.

శ్లో. అశుద్ధగంధో భ్రమజాడ్యకుష్ఠ
దాహార్తిశోషం కురుతేఽథ శుద్ధః
విశేషతో మృత్యుహరోఽగ్నికర్తా
రసాయనః కుష్ఠహరో రుజాపహృత్.

తా. క్రమంబుగ శుద్ధిచేయబడని గంధకమును సేవించిన, భ్రమ, జాడ్యము, కుష్ఠువు, దాహము, శోష, ఇవిజనించు. క్రమంబుగ శుద్ధిచేయబడిన గంధకమును సేవించిన పూర్వోక్తభ్రమాదిరోగంబులు నశించి అగ్నిదీపనము, దేహమున కారోగ్యము గలుగుటయగాక మృత్యుసమానంబగు రోగంబులు సగా దూరంబుగ దొలంగు. దీనిని రసాయనంబులతో మిళితముచేసి సేవించిన కుష్ఠువు, శూల, సమస్త మేహవాయువులు, ఇవి హరించు. మఱికొందరు దీనిగుణంబులను వేరు విధంబుగ వచించిరి. అదియు వివరించెద.

(అన్యచ్చ)

శ్లో. గౌరీతేజః పరమమమృతం వాతపిత్తక్షయఘ్నం
ప్రజ్ఞాబోధి ప్రశమితజరం వృష్యమాయుష్యమగ్ర్యమ్
బల్యం స్నిగ్ధం రుచిదమకఫం దీపనం శీతవీర్యం
తత్తద్రోగైస్సకలగదహృద్యోగవాహీ తేంద్రబంధి.

ఇతి శ్రీమద్వైద్యశిఖామణినా గోపాలదాసేన విరచితే వైద్యచికిత్సాసారే రసోపరసశోధనమారణగుణాధికారస్సమాప్తః.

తా. క్రమంబుగ శుద్ధిచేయబడిన గంధక మమృతతుల్యం బగుటచే నది వాతము, పిత్తము, క్షయరోగము, శ్లేష్మము, వీటిని నివృత్తిచేసి, బుద్ధి, వీర్యవృద్ధి, ఆయువు, అగ్నిదీపనము, బలము, స్నిగ్ధము, రుచి, వీటిని గలుగంజేయుం. ఈగంధకమును అనుపాన విశేషముచే సేవించిన సర్వరోగంబులు నశించు. క్రమంబుగ శుద్ధిచేయబడని అభ్రక సిందూరము, క్రమంబుగ శుద్ధిచేయంబడని రసభస్మము వీటి సేవనచే జనించినరోగ ములను నగా గంధకము పరిహరింపంజేయుం.

ఇట్లు వైద్యశిఖామణియగు గోపాలదాసునిచే రచియింపబడిన వైద్యచికిత్సా సారంబున రసోపరసశోధనమారణ గుణాధికారములు ముగిసెను.

జ్వరనిదానము.

శ్లో. దక్షాపమానసంక్రుద్ధరుద్రనిశ్వాససంభవః
జ్వరోఽష్టధా పృథగ్ద్వంద్వసంఘాతాగంతుకస్మృతః.

తా. యజ్ఞంబు నొనర్చుచుండెడి దక్షావమానముచే రౌద్రాకారము జెందిన రుద్రుని నిట్టూర్పునుండి జనించిన జ్వరము, వాత, పిత్త, కఫ, వాతపిత్త, వాతకఫ, పిత్తకఫ, సన్నిపాత, ఆగంతుకములన నష్టవిధంబులుగ విలసిల్లె.

శ్లో. మిథ్యాహారవిహారాభ్యాం దోషాహ్యామాశయాశ్రయాః
బహిర్నిరస్య కోష్ఠాగ్నిం జ్వరదాస్యూరసానుగాః.

తా. అకాలమున భుజించుట, అధికముగ భుజించుట, మిగుల సంచారంబొన ర్చుట, శక్తినతిక్రమించి సంచారం బొనర్చుట, వీటిచే నామస్థానమున దోషములు జనించి అగ్నిమాంద్యమును గలుగంజేసి రసధాతుస్థానములందు వ్యాపించి జ్వరములను గలుగంజేయుం.

శ్లో. సర్వేషా మేవ రోగాణాం నిదానం కుపితామలాః.

తా. మలబద్ధకములచే సమస్తరోగంబులు జనింపుచున్నయవి.

శ్లో. అత్యంబుపానాద్విషమాశనాచ్చ
దివాశయాజ్జాగరణాచ్చ రాత్రౌ
సంధారణాన్మూత్రపురీషయోశ్చ
షడ్భిః ప్రకారైః ప్రభవంతి రోగాః.

తా. అధికముగ నీరుద్రాగుట, అకాలమున నధికముగ భుజించుట, పగలు నిద్రించుట, రాత్రులయందు జాగరణము సేయుట, మలమును, మూత్రమును, బంధించుట ఈ ౬ విధంబులచే రోగములు జనించు.

వాతజ్వరలక్షణము.

శ్లో. దేహః కంటకితస్తు వారివయనం హృత్కంఠ రాకర్షణం
కండూష్ఠశ్వాసనంచ శోషవమనం మూత్రం సువర్ణప్రభమ్
శైథిల్యం కటిశోధనం స్థిరతనుః కుక్షౌ చ వాతగ్రహా
స్స్వైర్దౌల్యం ముఖమమ్లమిచ్ఛతి గుణై రేభిశ్చ వాతజ్వరః.

తా. శరీరము గగుర్పొడుచుట, కన్నులలో నీరుకారుట, రొమ్మదురుట, అవయవములు బిగబట్టుట, దురద, ఉష్ణము, శ్వాసము, శోష, వాంతి, ఇవి కలుగుట, మూత్రము పచ్చగనుండుట, శరీరము శైథిల్యము జెందుట, నడుము, బలహీనముగనుండుట, మత్తతగనుండుట, కడుపు ఉబ్బియుండుట, నోరు తియ్యగనుండుట, పులుసుపదార్థములయం దిచ్ఛగలుగుట, ఇట్టి లక్షణంబులుండిన వాతజ్వరమని తెలియంగవలయు.

శ్లో. నవజ్వరే దివాస్వప్నస్నానాభ్యంగాన్నమైథునమ్
క్రోధప్రవాతవ్యాయామకషాయాంశ్చ వివర్జయేత్.

తా. నూతనముగ జ్వరమువచ్చినపుడు పగలునిద్రించుట, స్నానము, అభ్యంగనము జేయుట, అన్నముభుజించుట, మైథునంబొనర్చుట, కోపముజేయుట, గాలియందుండుట, సంచరించుట, * కషాయద్రవ్యముల సేవించుట, వీటినెల్ల వర్జింపవలయు.

వా త జ్వ ర చి కి త్స.

శ్లో. శఠీ పుష్కరమూలం చ భార్గీ శృంగీ దురాలభా
గుడూచీ నాగరం పాఠా కిరాతం కటురోహిణీ.
ఏష శఠ్యాదికః క్వాథస్సర్వవాతజ్వరాపహః
కాసాదిషు చ సర్వేషు దద్యాత్తోస్వేషద్రవేషు చ.

తా. కచ్చూరములు, తామరగడ్డలు, గంటుభారంగి, కరకపువ్వు, దురదగొండివేరు, తిప్పతీగ, శొంఠి, అగరుశొంఠి, లేక విషబొద్ది, నేలవేము, కటుకరోహిణి, వీటిని సమభాగములుగ దంచి † కషాయముబెట్టి అష్టాంశముగ కాచి పుచ్చుకొనిన సమస్త వాతజ్వరములు, దగ్గు, ఇవి హరించు. ఇది (శఠ్యాదికషాయము.)

శ్లో. కిరాతాబ్దామృతోదీచ్యబృహతీద్వయగోక్షురైః
సస్థిరాకలశీవిశ్వైః క్వాథో వాతజ్వరాపహః.

---

* కషాయద్రవ్యము లనగా, వగరు, మిగుల నెరుపుగలసిన తెలుపు, పరిమళద్రవ్యములు.

† కషాయముల నన్నిటిని ఇదేప్రకారము అష్టాంశముగ కాచవలయు.

తా. నేలవేము, తుంగగడ్డలు, తిప్పతీగె, కురువేరు, చిన్నములక, పెద్దములక, పల్లేరుకాయలు, కోలపొన్న, నేలపొన్న, శొంఠి, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన సమస్త వాతజ్వరములు హరించు. (ఇది కిరాతాదికషాయము.)

శ్లో. పిప్పలీశారిబాద్రాక్షాశతపుష్పాహరేణుభిః
కృతః కషాయస్సగుడో హన్యాత్పవనజం జ్వరమ్.

తా. పిప్పళ్లు, తెల్లసుగంధిపాలవేళ్లు, దీపద్రాక్ష, పెద్దసోపు, రేణుకవిత్తులు, వీటిని సమముగ దంచి కషాయముబెట్టి అందు పాతబెల్లంబైనను, చక్కెరనైనను కలిపి పుచ్చుకొనిన వాతజ్వరములు హరించు. (ఇది పిప్పల్యాదికషాయము.)

శ్లో. త్రిఫలావ్యోషసగుడా శర్కరా త్రివృతార్ధకమ్
మోదకం భక్షయిత్వా తు పిబేచ్చోష్ణం జలం పునః.
పార్శ్వశూలేఽరుచౌ కాసే జ్వరే చానిలసంభవే.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యీచూర్ణమునకు అరభాగము * శుద్ధిచేసిన తెల్లతెగడ చూర్ణమునుకలిపి పిమ్మట బెల్లము, శర్కర, వీటిని తగుమాత్రముగ పాకము బట్టి అందాచూర్ణమును వైచి ఉశిరికాయలంత మాత్రలుచేసి అందొకమాత్రను పుచ్చుకొని ఉష్ణోదకము త్రాగిన వాతజ్వరము, కుక్షిశూల, అరుచి, దగ్గు, హరించు. (ఇది త్రిఫలాదిమాత్రలు.)

పిత్తజ్వరలక్షణము.

శ్లో. పిత్తే సంభ్రమితా ముఖే కటుకతా శ్వాసోష్ణతా రక్తతా
మూత్రే తీవ్రశిరోర్తిరంగదహనం పార్శ్వే చ బాధారతిః
శోషః పశ్యతి నీలపీతతిమిరే రక్తే చ నేత్రే భ్రమిః
కంపోరోచకవిస్మయో విలపనైః పిత్తజ్వరం లక్షయేత్.

తా. భ్రాంతి, శ్వాస, శిరోవేదన, అతితాపము, కుక్షిశూల, శోష, కఫము, అరుచి ఇవి కలుగుట, నోరు చేదుగనుండుట, శరీరము ఉష్ణముగనుండుట, వస్తువుల యందు ప్రీతిలేకుండుట, మూత్రం బెఱ్ఱగనుండుట, పచ్చగను, నల్లగను, యెఱ్ఱగను, చీకటిగను, నేత్రములకగుబడుట, జిహ్వా రుచిహీనముగ నుండుట, ప్రజ్ఞలేకుండుట, వదురుట, నేత్రంబు లెఱ్ఱగనుండుట, వణకుట, విలపించుట, ఒడలుదిరుగుట, విస్మయించుట, ఇట్టి లక్షణంబులుగలిగిన పిత్తజ్వరమని ఎరుంగవలయును.

* ఆవుపాలలో తెల్లతెగడను మణుగునటులంజేసి ఆపాలిగురువరకు వండిన శుద్ధియగు.

పి త్తజ్వరచికిత్స.

శ్లో. ద్రాక్షాభయాపర్పటకాబ్దతిక్తా
క్వాథస్సశమ్యాకఫలో విదధ్యాత్
ప్రలాపమూర్ఛాభ్రమదాహశోష
తృష్ణాన్వితే పి త్తభవేజ్జ్వరే చ.

తా. దీపద్రాక్ష, కరక్కాయలు, పర్పాటకము, తుంగగడ్డలు, కటుకరోహిణి, రేలకాయలలోని గుజ్జు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన పదురుట, మూర్ఛ, భ్రమ, దాహము, శోష, నాలుకపీల్పు, ఈమొదలగు లక్షణములు గల పి త్తజ్వరము హరించు. (ఇది ద్రాక్షాదికషాయము.)

శ్లో. దురాలభాపర్పటకప్రియంగు
భూనింబవాసాకటురోహిణీనామ్
క్వాథం పిబేచ్ఛర్కరయావగాఢం
తృష్ణాస్రపి త్తజ్వరదాహయుక్తః.

తా. దురదగొండివేరు, పర్పాటకము, ప్రేంకణపువేరు, నేలవేము, అడ్డసరము, కటుకరోహిణి, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు చక్కెర కలిపి పుచ్చుకొనిన, దాహము, రక్తపైత్యజ్వరము, నాలుకపీల్పు, ఇవియన్నియుం హరించు. (ఇది దురాలభాదికషాయము)

శ్లో. ఏక ఏవ ఖలు పై త్తికజ్వరం హంతి పర్పటకృతః కషాయకః
చందనోదకమహౌషధాన్వితశ్చే త్తదా కిము పునర్విచారణా.

తా. పర్పాటకమును దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన పి త్తజ్వరము శమించు. మరియు పర్పాటకము, రక్తచందనము, వట్టివేళ్లు, శొంఠి, వీటిని సమముగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన నిస్సంశయముగ పి త్తజ్వరము హరించు. (ఇది పర్పటాది కషాయము.)

శ్లో. విదారి దాడిమం లోధ్రం కపిత్థం బీజపూరకమ్
ఏభిః ప్రదిహ్యాన్మూర్ధానం తృడ్దాహా ర్తస్య దేహినః.

తా. నేలగుమ్మడు, దాడిమపొలుపు, లొద్దుగపట్ట, వెలగపట్ట, మాదీఫలము, వీటిని సమభాగములుగ నుదకముబోసి నూరి కించిదుష్ణముజేసి శిరస్సునకు లేపనముజేసిన అంతిదాహము, తాపము, ఇవి హరించు.

శ్లో. కేసరం మాతులుంగస్య మధుసైంధవసంయుతమ్
జిహ్వాతాలుగళక్లోమశోషే మూర్ధని దాపయేత్.

తా. సైంధవలవణమును చూర్ణముజేసి అందు మాదీఫలపు కేసరములు తేనె వేసి చక్కగమర్దించి బిళ్లగాచేసి కించిదుష్ణముజేసి శిరస్సునకు కట్టిన జిహ్వా, దవడ, కంఠము, * క్లోమము వీటియందలి శోష హరించు.

శ్లో. ఉదుంబరశిఫాశ్శిన్నా లజ్జలం సితయాన్వితమ్
పీతం పిత్తజ్వరం హంతి పటోర్యావాశిఫాజలమ్.

తా. అత్తివేరుపట్ట, పెద్దసోపు, తిప్పతీగె, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు చక్కెరకలిపి పుచ్చుకొనినను, లేక చేదుపొట్ల, పెద్దసోపు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు చక్కెరకలిసి పుచ్చుకొనినను, పిత్తజ్వరము హరించు.

శ్లేష్మజ్వరలక్షణము.

శ్లో. నేత్రే వారియుతే గళగ్రహయుతశ్శ్వాసో ముఖే క్షారతా
పాదౌ దాహయుతౌ కరౌ చ బహుళం మూత్రం శిరోరోధనమ్
శోషస్సర్వశరీరసంధిషు మహాత్రాసావబాధారతి
స్స్వల్పస్వేదమిదం కళేబరమహో సోఽయం కఫాఖ్యో జ్వరః.

తా. నేత్రములయందు నీరు స్రవించుట, కంఠము కఫయుక్తముగ నుండుట, శ్వాస గలుగుట, నోరు ఉప్పగనుండుట, కాళ్లు చేతులు మండుట, మూత్ర మధికముగ విడుచుట, శిరశ్శూల, శోష, ఇవి గలుగుట, శరీరసంధులయందు నొచ్చుట, ఏవస్తువు యందును ప్రీతిలేకుండుట, స్వల్పముగ చమటపట్టుట, ఇట్టి లక్షణంబులు గలిగిన శ్లేష్మ జ్వరమని ఎరుంగవలయు.

శ్లేష్మజ్వరచికిత్స.

శ్లో. పిప్పలీ పిప్పలీమూలం చవ్యం చిత్రం చ నాగరమ్
మరీచైలాజమోదేంద్రపాఠా రేణుకజీరకమ్
భార్గీమహానింబఫలం హింగురోహిణిసర్షపమ్
విడంగాతివిషామూర్వాగణోఽయం కఫనాశనః.

తా. పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శొంఠి, మిరియాలు, ఏలకులు, ఓమము, కొడిశవిత్తులు. † అగరుశొంఠి, రేణుకలు, జీలకఱ్ఱ, గంటుభారంగి,

* క్లోమమనగా కడుపులోని కుడిప్రక్కనుండు మాంసఖండము.

† ఇది అభావంబైన విషబొద్దిని జేర్చుకొనవలయు.

వేపపిత్తులు, ఇంగువ, కటుకరోహిణి, అవాలు, వాయువిళంగములు, అతివస, దర్భవేరు, వీటిని సమముగదంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన శ్లేష్మజ్వరము హరించు. (ఇది పిప్పల్యాదికషాయము.)

శ్లో. పిప్పలీపిప్పలీమూలం చవ్యాం చిత్రకనాగరమ్
పంచకోలమిదం ప్రోక్తం శోధనం కఫనాశనమ్.

తా. పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శొంఠి, వీటిని సమముగదంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన శ్లేష్మజ్వరముహరించు. (ఇది పంచకోల కషాయము.)

శ్లో. కటుకీ పిప్పలీమూలం ముస్తా చైవ హరీతకీ
గిరమాలసమః క్వాథః సర్వజ్వరవినాశనః.

తా. కటుకరోహిణి, మోడి, తుంగగడ్డలు, కరక్కాయలు, రేలకాయలలోని గుజ్జు. వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన సమస్తజ్వరములు నశించు. (ఇది ఆరగ్వధపంచక కషాయము.)

శ్లో. పటోలత్రిఫలాతిక్తాశకేవాసామృతాభవః
క్వాథో మధుయుతః పీతో హన్యాత్కఫకృతం జ్వరమ్.

తా. చేదుపొట్ల, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, కటుకరోహిణి, కచ్చూరములు, అడ్డసరము, తిప్పతీగ, వీటిని సమభాగములుగదంచి కషాయముబెట్టి అందు తేనెకలిపి పుచ్చుకొనిన శ్లేష్మజ్వరము హరించు. (ఇది పటోలాదికషాయము.)

శ్లో. నిదిగ్ధికాఛిన్నరుహాోపకుల్యా
విశ్వౌషధైస్సాధితమంబుపీతమ్
హంతి జ్వరం శ్వాసబలాసకాస
శూలాగ్నిమాంద్యం జఠరానిలం చ.

తా. వాకుడువేరు, తిప్పతీగ, పిప్పళ్లు, శొంఠి, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన శ్లేష్మజ్వరము, శ్వాసము, దగ్గు, శూల, అగ్నిమాంద్యము, గర్భవాయువు, ఇవియన్నియు నశించు. (ఇది నిదిగ్ధికాదికషాయము.)

శ్లో. భూనింబనింబపిప్పల్యశ్శటీశుంఠీ శతావరీ
గుడూచీ బృహతీచేతి క్వాథో హన్యాత్కఫజ్వరమ్.

తా. నేలవేము, వేపపట్ట, పిప్పళ్లు, కచ్చూరములు, శొంఠి, చల్లపిల్లిగడ్డలు, తిప్పతీగ, వాకుడు,వీటిని సమముగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన కఫజ్వరము హరించు. (ఇది భూనింబాదికషాయము.)

వాతపిత్తజ్వరలక్షణము.

శ్లో. హృత్కంఠే దహనం శిరో౽ర్తివమనం కుక్షౌ చ వాతగ్రహ
శ్శ్వాసో దాహవిమోచనం తృడ్రుచిర్హాహాస్సదా నేత్రయోః
కండూస్స్వేదమతీవ విస్మయకరం కట్వామ్లమాస్యం సదా
మూత్రం ధూమలశ్యామవర్ణమథవా వాతే సపిత్తజ్వరే.

తా. రొమ్ము, కంఠము, వీటియందు మంటగలుగుట, తలనొచ్చుట, వాంతి శ్వాసము, తాపము, నాలుకపీల్పు, అరుచి, శరీరమునకు నవ, ఇవి గలుగుట, కుక్షియందు వాయువు బద్ధగించుట, నేత్రములుమండుట, చమటపట్టుట, మిగులవిస్మయించుట, నోరుచేదుగనైనను, పుల్లగనైననునుండుట, మూత్రము నీలవర్ణముగనైనను ధూమ్ర వర్ణముగనైనను నుండుట, ఇట్టిలక్షణంబులుగలిగిన వాతపిత్తజ్వరమని ఎరుంగవలయు.

వాతపిత్తజ్వరచికిత్స.

శ్లో. గుడూచీ పర్పటం ముస్తా కిరాతం విశ్వభేషజమ్
వాతపిత్తజ్వరే దేయం పంచభద్రమిదం శుభమ్.

తా. తిప్పతీగ, పర్పాటకము, తుంగగడ్డలు, నేలవేము, శొంఠి, వీటిని సమముగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతపిత్తజ్వరము హరించు. (ఇది పంచభద్ర కషాయము.)

శ్లో. ద్రాక్షా కిరాతామృతవాసకా శఠీ
క్వాథం పిబేత్పిత్తమరుజ్జ్వరం హరేత్.

తా. దీపద్రాక్ష, నేలవేము, తిప్పతీగ, అడ్డసరము, కచ్చూరములు, వీటిని సముముగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతపిత్తజ్వరము నశించు. (ఇది ద్రాక్షాది కషాయము.)

శ్లో. ఛిన్నా కిరాతాబ్దసవిశ్వపర్పటాస్సవాతపిత్తజ్వరహృన్నిపీతాః.

తా. తిప్పతీగ, నేలవేము, తుంగగడ్డలు, శొంఠి, పర్పాటకము, వీటిని సమముగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతపిత్తజ్వరము నశించు. (ఇది ఛిన్నాదికషాయము.)

వాతశ్లేష్మజ్వరలక్షణము.

శ్లో. స్నిగ్ధం ఘోరముఖం శిరో వ్యథయతే సర్వాంగపీడా భవే
న్నేత్రే వారియుతే కరోతి వమనం రోమాంచతా శ్లేష్మణి

దీర్ఘం నిశ్వసతే తథాతిదహనం చానిద్రదోషాకులం
మూత్రం ఫేనిలపల్వలం నిగదితం వాతజ్వరే శ్లేష్మజే.

తా. శరీరము జిగటగనుండుట, నోరుప్పగనుండుట, శిరోవేదనగలుగుట, సర్వాంగములయందు వేదనగలుగుట, నేత్రములయందు నీరు స్రవించుట, వాంతిగలుగుట, శరీరము గగుర్పొడుచుట, ముక్కుయందు శ్లేష్మము స్రవింపుచుండుట, నిట్టూర్పు, అతితాపము, దగగలుగుట, నిద్రపట్టకుండుట, మూత్రము నురుగుగట్టుట, ఇట్టిలక్షణంబులు గలిగిన వాతశ్లేష్మజ్వరమని యెఱుంగవలయు.

వాతశ్లేష్మజ్వరచికిత్స.

శ్లో. ముస్తాపర్పటకే శుంఠీ గుడూచీ సదురాలభా
కఫవాతారుచిచ్ఛర్దిదాహశోషనివారణః.

తా. తుంగగడ్డలు, పర్పాటకము, శొంఠి, తిప్పతీగ, దురదగొండి, వీటిని సమముగదంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన, వాతశ్లేష్మజ్వరము, అరుచి, వాంతి, దాహము, శోష, ఇవియన్నియుం హరించు. (ఇది ముస్తాదికషాయము.)

శ్లో. ఆరగ్వధగ్రంథికముస్తతిక్తాహరీతకీభిః క్వథితః కషాయః
సామే సశూలే కఫవాతయుక్తే జ్వరే హితో దీపనపాచనశ్చ.

తా. రేలకాయగుజ్జు, మోడి, తుంగగడ్డలు, కటుకరోహిణి, కరకాయలు, వీటిని సమముగదంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన ఆమశూలయుక్తమగు వాతశ్లేష్మజ్వరము హరించి దీపనపాచనములు గలుగు (ఇది ఆరగ్వధాదికషాయము.)

శ్లో. క్షుద్రామృతానాగరపుష్కరాహ్వైః
కృతః కషాయః కఫమారుతోత్తరే
సశ్వాసకాసారుచిపార్శ్వశూలే
జ్వరే త్రిదోషప్రభవేఽపి శస్యతే.

తా. నేలములక, తిప్పతీగ, శొంఠి, తామరగడ్డలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతశ్లేష్మజ్వరము, శ్వాసకాసలు, అరుచి, కుక్షిశూలలు, త్రిదోషజ్వరములు, ఇవి హరించు. (ఇది క్షుద్రాదికషాయము.)

పిత్తశ్లేష్మజ్వరలక్షణము.

శ్లో. నేత్రైః పశ్యతి నీలపీతతిమిరే రోమ్ణాం తథోద్ధర్షణం
కంపోఽరోచకవిస్మయో నచరతిర్వక్త్రే కటుక్షారతా

పాదౌ దాహయుతౌ తథా గళగ్రహాశ్శ్లేష్మన్నిద్ర వాంతి సదా
మూత్రం కుంకుమపాండురం భిషగిదం పిత్తే కఫాఖ్యే జ్వరే.

తా. పచ్చగను, నీలముగను, చీకటిగను, నేత్రములకు గుపడుట, గుర్గాడు చుట, శరీరము పణకుట, నోరు అరుచిగను, చేదుగను, ఉప్పగను నుండుట, విస్మయించుట, పాదములు మండుట, కంఠమున కఫముగట్టియుండుట, నిదురపట్టకయుండుట, వాంతిగలుగుట, మూత్రము యెరుపుగను, తెలుపుగనుండుట, ఇట్టిలక్షణంబులుగలిగిన పిత్తశ్లేష్మజ్వరమని యెరుంగవలయు.

పిత్తశ్లేష్మజ్వరచికిత్స.

శ్లో. కంటకార్యమృతా భార్గీ నాగరేంద్రయవాసకమ్
భూనింబచందనం ముస్తా పటోలం కటురోహిణీ.
కషాయం పాయయేదేతం పిత్తశ్లేష్మజ్వరాపహమ్
దాహతృష్ణారుచిర్ఛి కాకాసహృత్పార్శ్వశూలహృత్.

తా. వాకుడువేరు, తిప్పతీగ, గంటుభారంగి, శొంఠి, కొడిశపిత్తులు, దురదగొండి, నేలవేము, శ్రీగంధపుచక్క, తుంగగడ్డలు, చేదుపొట్ల, కటుకరోహిణి వీటిని సమభాగములుగదంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన పిత్తశ్లేష్మజ్వరము, దాహము, నాలుకపీల్పు, అరుచి, వెక్కిళ్ళు, దగ్గు, గర్భశూల, కుక్షిశూల, ఇవియన్నియు హరించు. (ఇది కంటకార్యాదికషాయము.)

శ్లో. పటోలం చందనం మూర్వా తిక్తా పాఠామృతాకణాః
పిత్తశ్లేష్మారుచిచ్ఛర్దిజ్వరకండూవిషాపహాః.

తా. చేదుపొట్ల, శ్రీగంధము, చాగవేళ్ళు, కటుకరోహిణి, అగరుకొంతి, తిప్పతీగ, పిప్పళ్ళు వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన పిత్తశ్లేష్మజ్వరము, అరుచి, వాంతి, దురద, విషము, ఇవి నశించు. (ఇది పటోలాదికషాయము.)

శ్లో. అమృతారిష్టకటుకాముస్తేంద్రయవనాగరైః
పటోలచందనాభ్యాం చ పిప్పలీచూర్ణయుక్సృతః.
అమృతాష్టకమేతచ్చ పిత్తశ్లేష్మజ్వరాపహమ్
ఛర్ద్యరోచకహృల్లాసదాహతృష్ణానివారణమ్.

తా. తిప్పతీగ, వేపపట్ట, కటుకరోహిణి, తుంగగడ్డలు, కొడిశవిత్తులు, శొంఠి, చేదుపొట్ల, శ్రీగంధపుచక్క, వీటిని సమముగ దంచి కషాయముబెట్టి అందు

కప్పలిమార్గ్ఘము కలిసి పుచ్చుకొనిన పిత్తశ్లేష్మజ్వరము, వాంతి, అరుచి, ఒళ్ళుమ్మడుచుట, దాహము, నాలుకపీల్పు, ఇవియన్నియు హరించు. (ఇది అమృతాష్టకకషాయము.)

శ్లో. తిక్తారోహిణీబలాధాన్యపర్పటాంభోదరైః కృతః
క్వాథః పునస్సమాయాతం జ్వరం శీఘ్రం నివారయేత్.

తా. కటుకరోహిణి, వట్టివేరు, చిట్టాముదపువేరు, ధనియాలు, పర్పాటకము, తుంగముస్తలు వీటిని సమముగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన అపథ్యముచే మరల వచ్చెడి పిత్తశ్లేష్మజ్వరము శీఘ్రంబుగ నశించు. (ఇది తిక్తాది కషాయము.)

శ్లో. జీరకం కారవల్ల్యంబుశీతపూర్వజ్వరే హితమ్.

తా. జీలకఱ్ఱను కాకరాకురసముతో నూరి ముద్దజేసి నెల్లికాయంత పుచ్చుకొనిన చలియుక్తమగు జ్వరము నశించు.

సన్నిపాతజ్వరలక్షణము.

శ్లో. కాసశ్వాసభ్రమోహారుచిభ్రమకృశతాః కర్ణయుగ్మం సనాదం
నిద్రానాశోఽతితృష్ణాగురుతరముదరం శీర్షసంధ్యస్థిపీడా
దాహశ్శీతం క్షణేన సతతగళవిరుగ్లోచనే స్రావయుక్తే
నిర్భుగ్నే చాతిరక్తే ప్రలపనముదితం లక్షణం సన్నిపాతే.

తా. దగ్గు, శ్వాసము, మోహము, అరుచి, భ్రమ, ఇవి గలుగుట, కృశించుట, చెవులలో శబ్దముగలుగుట, నిదుర బట్టకుండుట, అతిదాహము, మందము, ఇవికలిగి యుండుట, శిరస్సు, కీళ్లు, ఇవినొచ్చుట, శరీరము ఒకసమయంబున నుష్ణముగను, మరియొక సమయంబున శీతలముగను నుండుట, కంఠమున కఫము గట్టియుండుట, నేత్రంబులలో నీరుగారుట, కనుబొమలు ముడిబడుట, నేత్రములు యెఱ్ఱుపుబారియుండుట, ఏడ్చుట,వదరుట, ఇట్టి లక్షణంబులు గలిగిన సన్నిపాతజ్వరమని యెఱుంగవలయు.

(ప్రకారాంతరమ్)

శ్లో. క్షణే దాహః క్షణే శీతమస్థిసంధిశిరోరుజా
సాస్రావే కలుషే రక్తే నిర్భుగ్నే చాపి లోచనే.
సస్వనౌ సరుజౌ కర్ణౌ కంఠశ్శూకైరివావృతః
తంద్రామోహః ప్రలాపశ్చ కాసశ్వాసోరుచిర్భ్రమః.
పరిదగ్ధాఖరస్పర్శా జిహ్వాస్రస్తాంగతాపనమ్
ష్ఠీవనం రక్తపిత్తస్య కఫేనోన్మిశ్రితస్య చ.
శిరసోలోఠనం తృష్ణా నిద్రానాశో హృది వ్యథా
స్వేదమూత్రపురీషాణాం చిరాద్దర్శనమల్పశః.

కృశత్వం చాతిగాత్రాణాం సతతం కంఠకూజనమ్
స్ఫోటానాం శ్యావరక్తానాం మండలానాం చ దర్శనమ్.
మూకత్వం స్రోతసాం పాకో గురుత్వముదరస్య చ
చిరాత్పాకశ్చ దోషాణాం సన్నిపాతజ్వరాకృతిః.

తా. శరీరము ఒకసమయంబున నుష్ణముగను మరియొక సమయంబున శీతలముగను నుండుట, అస్థిసంధులయందును, శిరస్సుయందును వేదనగలుగుట, కనుబొమలు ముడిబడుట, నేత్రంబులు నీరుకారుచు కలతబారి ఎఱ్ఱగనుండుట, చెవులయందు విపరీతమయిన శబ్దములు, పోట్లు, ఇవి గలిగియుండుట, నాలుక ద్రవము లేక ముల్లుతాకినట్లుండుట, కండ్లు మూతలుబడుట, మోహముగలుగుట, వదురుట, దగ్గు, శ్వాసము, అరుచి,భ్రమ, ఇవి గలుగుట, నాలుకవ్రడికినట్లు ముండ్లుబారియుండుట, అవయవములు మిగుల శైథిల్యమును జెంది తాపము గలిగియుండుట, కఫము రక్తపీతవర్ణములు గలిగియుండుట, వికారముగ తలద్రిప్పుట, నాలుకపీల్పుకలిగియుండుట, నిదురబట్టకుండుట, బొమ్ములో శూలకలుగుట, ఒకానొకప్పుడు చమటబట్టుట, మలమూత్రములు బంధించి ఒకానొకప్పుడు స్వల్పముగ విసర్జనంబగుట. దినేదినే శరీరము కృశించుట, కంఠమున సదా శబ్దముగలిగియుండుట, శరీరమున నెఱ్ఱని, లేక నల్లని గ్రంథులును, నెఱ్ఱని లేక నల్లని మచ్చలునుగలుగుట, మూకత్వముగలుగుట, ఇంద్రియములు వైకల్యమును జెందియుండుట, దీపనములేకయుండుట, కడుపుకఠినమై రాయివలెనుండుట, దోషములు దీర్ఘకాలంబునకు పక్వమగుట, ఇట్టి లక్షణంబులుగలిగిన సన్నిపాతజ్వరమని ఎరుంగవలయు.

సాధ్యాసాధ్యసన్నిపాతవిచారము.

శ్లో. దోషే వివృద్ధే నష్టేఽగ్నౌ సర్వసంపూర్ణలక్షణః
సన్నిపాతజ్వరోఽసాధ్యః కృచ్ఛ్రసాధ్యస్తతోఽన్యథా.

తా. ముందుదహరింపబడిన సన్నిపాతలక్షణంబు లన్నియుంగలిగి అగ్నిదీపనమున్నశించి క్రమంబుగ దోషములు వృద్ధిజెందుచుండిన నాసన్నిపాతజ్వర మసాధ్యంబనియు పైనజెప్పంబడిన సన్నిపాతలక్షణంబులన్నియు లేక అందుకొన్నిలక్షణంబులు మాత్రము గలిగి క్రమంబుగ దోషంబులును తగ్గుచుండిన నాసన్నిపాతజ్వరము కష్టసాధ్యంబనియు నెరుంగవలయు.

శ్లో. సన్నిపాతజ్వరస్యాంతే కర్ణమూలే సుదారుణః
శోఫస్సంజాయతే తేన కశ్చిదేవ విముచ్యతే.

తా. సన్నిపాతజ్వరాంతంబున చెవులక్రింద భయంకరమగు వాపుగలిగి గడ్డలు కట్టును. అయిన నీగడ్డలు కొందఱికిమాత్రము స్వస్థంబగు.

సన్నిపాతజ్వరనిర్ణయము.

శ్లో. పిత్తకఫానిలవృద్ధ్యా దశదివసద్వాదశాహసప్తాహాత్
హంతి విముంచత్యాశు త్రిదోషజో ధాతుమలపాకాత్.

తా. పిత్తప్రకోపసన్నిపాతమునకు ౧౦ దినములు, శ్లేష్మప్రకోపసన్నిపాతమునకు ౧౨ దినములు, వాతప్రకోపసన్నిపాతమునకు ౭ దినములు, ప్రమాణము గలిగి యుండును. ఇకాలప్రమాణంబున సౌమ్యధాతువుగలిగి మలమూత్రములు ధారాళముగ వెడలుచుండిన నారోగి జీవించుననియు, ధాతువుసౌమ్యంబుగాకను, మలమూత్రములు ధారాళముగను, వెడలకుండిన నారోగి నిశ్చయముగ యమపురికేగుననియు నెఱుంగవలయు.

శ్లో. సప్తమే దివసే ప్రాప్తే దశమే ద్వాదశేఽపి వా
పునర్ఘోరతరో భూత్వా ప్రశమం యాతి హంతి వా.

తా. పైలక్షణంబులుగల సన్నిపాతము. ౭. ౧౦. ౧౨. ఈదినంబులకుపై అఘోరంబుగ వృద్ధియయ్యోనేని ఆరోగము స్వస్థంబునైనను, మృత్యువునైనను గలుగంజేయు.
(మతాంతరమ్)

శ్లో. సప్తమీద్విగుణా యావన్నవమ్యేకాదశీ తథా
ఏషా త్రిదోషమర్యాదా మోక్షాయ చ వధాయ చ.

తా. వాతపిత్తశ్లేష్మయుక్తమగు సన్నిపాతములు క్రమంబుగ ౧౪. ౧౮. ౨౨. ఈదినంబులలో అఘోరంబుగ వృద్ధియయ్యోనేని నివి స్వస్థంబునైనను, మరణంబునైనను, గలుగంజేయు.

శ్లో. దాహస్స్వేదో భ్రమస్తృష్ణాకంపోవిడ్భేదసంజ్ఞతా
కూజనం చాతివైవర్ణ్యమాకృతిర్జ్వరమోక్షణే.

తా. దాహము, చమట, భ్రమ, నాలుకపీల్పు, కంపము, ఇవి కలిగియుండుట, మలవిసర్జనంబగుట, ప్రజ్ఞలేకుండుట, కంఠమున శబ్దము గలుగుట, ఇట్టి లక్షణంబులు సన్నిపాతజ్వరము నశించునపుడు గలుగు.

శ్లో. సన్నిపాతజ్వరే పూర్వం కుర్యాదామకఫాపహమ్
పశ్చాచ్ఛ్లేష్మణి సంక్షీణే శమయేత్పిత్తమారుతౌ.

తా. సన్నిపాతజ్వరమునందు ఆమము, కఫము, వీటెని హరించెడి ఔషధములను ప్రథమంబున బుచ్చుకొనవలయు. కఫము క్షీణించినతోడనే వాతపిత్తంబులు రెండును శమించు.

శ్లో. లంఘనం వాలుకాస్వేదో నస్యనిష్ఠీవనం తథా
అవలేహాంజనం చైవ ప్రాక్ప్రయోజ్యం త్రిదోషజే.

తా. లంఘనముచేయుట, ఇసుకకాపిడిపట్టుట, నస్యముజేయుట, వమనముగ నౌషధము పుచ్చుకొనుట, జ్వరమును హరించు నౌషధంబుల సేవించుట, అంజనము వేసికొనుట, వీటిని సన్నిపాతజ్వరారంభమున జేయవలయు.

శ్లో. త్రిరాత్రం పంచరాత్రం వా దశరాత్రమథాపి వా
లంఘనం సన్నిపాతే తు కుర్యాదారోగ్యదర్శనాత్.

తా. సన్నిపాతరోగమునందు ౩, లేక, ౫, లేక ౧౦ దినంబులైనను, రోగము కుదురువఱకైనను లంఘనము వేయవలయు.

శ్లో. దోషాణామేవ సా శక్తిర్లంఘనే యా సహిష్ణుతా
కిఞ్చిద్దోషవిముక్తోఽపి లంఘనం సహతే నరః.

తా. మరియు లంఘనము ప్రాణమునకు క్లేశమును గలుగంజేయ దగినదిగనుండినను దోషప్రాబల్యము లంఘనమును నోర్చునటుల జేయుచున్నయది. కొందఱికి రోగము నివృత్తియైనను లంఘనముచే క్లేశము జనింపకయుండు. కావున రోగనివృత్తికాలంబు నెరింగి లంఘనమును వర్జింపవలయు.

శ్లో. ఆదా చామవినాశాయ ద్వితీయే పిత్తనాశనమ్
తృతీయే కఫనాశశ్చ చతుర్థే వాతనాశనమ్.
పంచమే చ క్షుధోత్పత్తిష్షష్ఠే చ లఘుగాత్రతా
సప్తమే జ్వరపాకస్స్యాదష్టమే జ్వరనాశనమ్
నవమే సర్వదోషఘ్నం లంఘనం కథ్యతే బుధైః.

తా. మొదటి లంఘనమున ఆమము, రెండవ లంఘనమున పిత్తము, మూడవ లంఘనమున శ్లేష్మము, నాలవలంఘనమున వాతము, శమించు. మరియు నైదవలంఘనమున నాకలి గలుగు. ఆఱవలంఘనమున శరీరము లఘువుగనుండు. ఏడవలంఘనమున జ్వరము పక్వమగు. ఎనిమిదవ లంఘనమున జ్వరమునశించు. తొమ్మిదవ లంఘనమున సర్వదోషంబులను హరించుగాన నిటుల లంఘనములు వేయవలయు.

శ్లో. జ్వరే లంఘనమేవాదావుపదిశ్యేదృతే జ్వరాత్
క్షయానిలభయక్రోధకామశోకశ్రమోద్భవాత్.

తా. జ్వరము వచ్చినతోడనే లంఘనము వేయవలయు. అయినను, క్షీణధాతువు గలవారికిని, వాతరోగము, భయము, క్రోధము, కామము, శోకము, శ్రమ వీటిచే జ్వరము జనించినవారికిని లంఘనము వేయంజనదు. (ఇది లంఘననిషేధము.)

శ్లో. ఆమాశయస్థో హత్వాగ్నిం రసమార్గాన్పిధాయ చ
విదధాతి జ్వరం దోషస్తస్మాత్కుర్వీత లంఘనమ్.

తా. ఆమమునాశ్రయించిన దోషము అగ్నిని నశింపంజేసి రసమార్గముల నడ్డగించి జ్వరంబును గలుగంజేయుఁగాన లంఘనము వేయవలయుం. ఇట్లుజేసిన ఆమదోషము నశించుటయగాక జ్వరంబును హరించు. (ఇదియులంఘనహేతువు.)

శ్లో. ప్రాణావిరోధినా చైనం లంఘనేనోపవాసయేత్
బలాధిష్ఠానమారోగ్యం యదర్థే సత్క్రియాక్రమః.

తా. మఱియుం ప్రాణంబునకు విరోధము గలుగకుండునటుల లంఘనములు వేయవలయుం. ప్రాణంబులుండిన బలమును నారోగ్యమును గలుగుటయగాక ధర్మాదిసత్కార్యంబులు సగా నొనర్పంబడు. (లంఘనమనగా భోజనమును వర్జించియుండుట.)

శ్లో. తచ్చ మారుతక్షుత్తృష్ణాముఖశోషభ్రమాన్వితే
కార్యం బాలేన వృద్ధేవా గర్భిణ్యాం న చ దుర్బలే.

తా. మఱియుం వాతరోగము, క్షుత్తు, దాహము, ముఖశోష, భ్రమ, దుర్బలము ఇవిగలవారికిని, బాలుఱు, వృద్ధులు, గర్భిణిస్త్రీలు ఈమొదలగువారికిని లంఘనము వేయంజనదు. (ఇది ద్వితీయలంఘననిషేధము.)

శ్లో. మృదుజ్వరో లఘుర్దేహశ్చలితాశ్చ యదా మలాః
పక్వం దోషం విజానీయాజ్జ్వరే దేయం తదౌషధమ్.

తా. జ్వరము స్వల్పముగనుండుట, దేహము తేలికగనుండుట, మలముజారుట, ఇట్టి లక్షణంబులు గలిగిన జ్వరము పక్వమైనదని యెఱింగి ఔషధంబుల బుచ్చుకొనవలయుం.

శ్లో. ఊష్మా పిత్తాదృతేనాస్తి జ్వరో నాస్త్యూష్మణా వినా
తస్మాత్పిత్తవిరుద్ధాని పిబేత్పిత్తేధికేధికమ్.

తా. ఉష్ణము పిత్తసంబంధము లేక జనింపదు. ఉష్ణసంబంధములేక జ్వరము జనింపదు. కావున పిత్తహరమగు నౌషధంబుల బుచ్చుకొనవలయు.

సన్నిపాతజ్వరచికిత్స.

శ్లో. మాతులుంగార్ద్రికరసం కోష్ఠం త్రిలవణాన్వితమ్
నస్యాద్వా సిద్ధవిహితం నస్యం తీక్ష్ణం ప్రయోజయేత్.

తా. కోష్ఠు, ఉప్పు, సైంధవలవణము, పాదరలవణము వీటిని సమముగ చూర్ణముజేసి అందు మాదీఫలము, అల్లము, వీటిరసము బోసి నూరి నస్యముజేసిన సన్నిపాత

జ్వరము నివృత్తియగు. ఇటులజేసినను శమింపదేని దీనికన్నను తీక్ష్ణంబగు నస్యంబును జేయవలయు.

శ్లో. మధూకసారసింధూత్థవచోషణకణాస్సమాః
శ్లక్ష్ణం పిష్ట్వాంభసా నస్యం కుర్యాత్సంజ్ఞా ప్రబోధనమ్.

తా. ఇప్పబంక, సైంధవలవణము, వస, మిరియాలు, పిప్పళ్లు, వీటిని సమముగ పుచ్చుకొని అందుదకముబోసి నూరి నస్యముజేసిన సన్నిపాతజ్వరము నశించు.

శ్లో. శిరీషబీజగోమూత్రకృష్ణామరిచసైంధవైః
అంజనం స్యాత్ప్రబోధాయ సరసోనశిలావచైః.

తా. దిరిశనపువిత్తులు, పిప్పళ్ళు, మిరియాలు, సైంధవలవణము, వెల్లుల్లి, మణిశిల, వస, వీటిని గోమూత్రముచే గంధముదీసి అంజనమువేసిన సన్నిపాతజర్వము హరించు.

శ్లో. కట్ఫలం పుష్కరం శృంగీ కృష్ణా చ మధునా సహ
శ్వాసకాసజ్వరహరశ్శ్రేష్ఠో లేహః కఫాంతకః.

తా. కాయఫలము, తామరగడ్డలు, కరకపువ్వు, పిప్పళ్ళు, వీటిని సమముగ చూర్ణముజేసి అందు తేనెబోసి లేహపాకముగ వండి రేగుబండంత పుచ్చుకొనిన శ్వాసము, దగ్గు, సన్నిపాతజ్వరము, కఫము, ఇవి యన్నియుం హరించు.

శ్లో. భూనింబదారుదశమూలమహౌషధాబ్ద
తిక్తేంద్రబీజధనికేభకణా కషాయః
తంద్రాప్రలాపకసనారుచిదాహమోహ
శ్వాసాదియుక్తమఖిలజ్వరమాశు హంతి.

తా. నేలవేము, దేవదారు, దశమూలములు (అనగా బిల్వవేరు, తక్కలి, దుందిలము, గుమ్ముడు, కలిగొట్టు, * ముయ్యాకుపొన్న, † కాలోపొన్న, వాకుడు, పెద్దములక, పల్లేరు) శొంఠి, తుంగగడ్డలు, కటుకరోహిణి, కొడిశవిత్తులు, దనియాలు, గజపిప్పలి వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన, తంద్ర, ప్రలాపము, దగ్గు, అరుచి, దాహము, మోహము, శ్వాస వీటియుక్తమగు సన్నిపాతము మొదలగు సమస్తజ్వరములు నశించు.

శ్లో. భార్గీభూనింబనింబైర్ఘనకటుకవచావ్యోషవాసావిశాలా
రాస్నానంతాపటోలీ సురతరురజనీపాటలాతిందుకైశ్చ
బ్రాహ్మీదార్వీగుడూచీత్రివృతమతివిషాపుష్కరత్రాయమాణై
ర్వ్యాఘ్రీసింహీకలింగైస్త్రిఫలసటియుతైః కల్పితస్తుల్యభాగైః.

* కోలపొన్న. † నేలపొన్న.

క్వాథో ద్వాత్రింశనామా త్రిభిరధికదశాన్ సన్నిపాతాన్నిహంతి
శూలం కాసాదిహిక్కాశ్వసనగుదరుజాధ్మానవిధ్వంసకారీ
ఊరుస్తంభాంత్రవృద్ధిగళగదమరుచిం సర్వసంధిగ్రహార్తి
స్రాతంగౌఘం నిహన్యాన్మృగరిపురిహ చేద్రోగజాలం తథైవ.

తా. గంటుభారంగి, నేలవేము, వేపపట్ట, తుంగగడ్డలు, కటుకరోహిణి, వస, శొంఠి, పిప్పలి, మిరియాలు, అడ్డసరము, పెద్దపాపర, సన్నరాష్ట్రకము, దురదగొండి, చేదుపొట్ల, దేవదారు, పసపు, కలిగొట్టు, నల్లతుమికి, సరస్వతిఆకు, మానిపసపు, తిప్పతీగ, తెల్లితెగడ, అతివస, తామరగడ్డలు, ములగోరంట, వాకుడు, పెద్దములక, కొడిశవిత్తులు, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, కచ్చూరములు, వీటిని సమముగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన ౧౩ సన్నిపాతములు, శూలలు, దగ్గు, వెక్కిళ్ళు, శ్వాస, గుదరోగము, ఆధ్మానము, ఊరుస్తంభము, అంత్రవృద్ధి, గళరోగము, అరుచి, కీళ్ళుబిగపట్టడము, ఈమొదలగు నేనుగవంటిరోగంబులను సింహంబుంబోలిన నీకషాయము నశింపంజేయు. (ఇది ద్వాత్రింశన్నామక కషాయము.)

శ్లో. స్వేదోద్గమే భృష్టకులుత్థచూర్ణం
నిపాతనం శస్తమితి బ్రువంతి
మృత్యుశ్చ తస్మిన్బహుపిచ్ఛలత్వా
చ్ఛ్యుతస్య జంతోః పురతస్సరత్వాత్.

తా. సన్నిపాతజ్వరము శీతలంబును నాశ్రయించి ప్రవర్తింపుచుండుటచే నధికముగ చమట స్రవింపుచుండు. మఱియు నిటులస్రవించెడి చమట కొంతకాలమునకు జిగటయగు. అప్పు డారోగికి మృత్యువాసన్నంబైయుండు గాన నీచమట హరించుటకై, ఉలవలువేయించి దానిని పిండిగావించి శరీరమునకు లేపనము జేయవలయు. (ఇది నిపాతన చూర్ణము.)

శ్లో. దార్వ్యంబుదస్తిక్తపలత్రికం చ క్షుద్రా పటోలీ రజనీ సనింబా
క్వాథో విదధ్యాజ్జ్వరసన్నిపాతే నిశ్చేతనే పుంసి విబోధనార్థమ్.

తా. మానిపసపు, తుంగగడ్డలు, కటుకరోహిణి, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, వాకుడు, చేదుపొట్ల, పసపు, వేపవేరుపట్ట, వీటిని సమముగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన సన్నిపాతజ్వరమునందలి భ్రమ నివృత్తియగుటయగాక తెలివియును గలుగు. (ఇది దార్వ్యాదికషాయము.)

శ్లో. లశునం తిక్తకం కాండం భార్గీ చాతివిషా తథా
నరమూత్రేణ చ క్వాథస్సన్నిపాతే సుదారుణః,

తా. వెల్లుల్లి, నేలవేము, కాకిదొండవేరు, గంటుభారంగి, అతివస వీటిని సమముగ దంచి నరమూత్రముతో కషాయముబెట్టి పుచ్చుకొనిన నతిఘోరంబగు సన్నిపాతము నగా హరించు. (ఇది లశునాదికషాయము.)

శ్లో. విషభాగో భవేదేకో మరీచానాం త్రయో మతాః
అరణ్యోత్పలజో భస్మ షోడశాంశసమన్వితమ్.
ఏకత్ర మిళితం చూర్ణం ధూర్తస్వరసభావితమ్
ఆతపే శోషితం తచ్చ శీతస్వేదహరం పరమ్.

తా. వసనాభి ౧ భాగము. మిరియాలు ౩ భాగములు. అడవియేరుపిడకల భస్మము ౧౬ భాగములు ఇటుల వీటినన్నిటిని చూర్ణముగావించి యేకముజేసి నల్లవుమ్మెత్తాకురసముచే తడిపి యెండబెట్టి శరీరమునకు లేపనముజేసిన సన్నిపాతజ్వరమునందు శైత్యప్రాబల్యముచే గలిగిన చమట హరించు. (ఇది వసనాభ్యాదిలేపనము.)

శ్లో. అథవా చణకా భ్రష్టా యవానీ చూర్ణమిశ్రితాః
వచోషణరజోయుక్తాః స్వేదసంశోషణా మతాః.

తా. వేయించినశనగలు, ఓమము, వస, మిరియాలు వీటిని సమభాగములుగ జూర్ణముజేసి శరీరమునకు లేపనముజేసిన సన్నిపాతమునందు శైత్యప్రాబల్యముచే స్రవింపుచుండెడి చమట హరించు. (ఇది చణకాదిలేపనము.)

శ్లో. ఉచ్ఛూకాం స్ఫుటితాం జిహ్వాం ద్రాక్షయా మధుపిష్టయా
ప్రలేపయేత్సఘృతయా సన్నిపాతాత్మకే జ్వరే.

తా. సన్నిపాతజ్వరమునందు నాలుక ముల్లుతాకినట్టయినను, పగిలినట్టయినను నుండిన దీపద్రాక్షను తేనెతో నూరి అందు కొంచము నెయ్యికలిపి జిహ్వకు పలుమారు లేపనముజేసిన నందలి దోషంబులన్నియును హరించు. (ఇది ఉచ్ఛూకాదిలేపనము.)

శ్లో. సనాగరం దేవదారు రాస్నాచిత్రకపేషితమ్
ప్రలేపనమిదం శ్రేష్ఠం గళశోఫవినాశనమ్.

తా. శొంఠి, దేవదారు, సన్నరాష్ట్రకము, చిత్రమూలము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందుదకముబోసి నూరి కించిదుష్ణముజేసి పలుమారు కంఠమునకు లేపనముజేసిన సన్నిపాతజ్వరమునందు కంఠమున జనించిన వాపులన్నియును నశించు. (ఇది నాగరాదిలేపనము.)

శ్లో. కుళుత్థం కట్ఫలం శుంఠీ కారవీ చ సమాంశకైః
సుఖోష్ణలేపనం కార్యం కర్ణమూలే ముహుర్ముహుః.

తా. ఉలవలు, కాయఫలము, శొంఠి, చేదుజీలకఱ్ఱ, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు నెయ్యి బోసి నూరి వుడికించి సుఖోష్ణముగ కర్ణమూలములయందలి శోథలకు పలుమారు లేపనముజేసిన నపహరించు. (ఇదికుళత్థాదిలేపనము.)

శ్లో. ఇంగుదిసిరాపిశాలా సైంధవసురదారురవిదుగ్ధైః
పత్తూః క్రమేణ లేపో హరతి మహాకర్ణకగ్రంథిమ్.

తా. గారపుచెట్టుగుజ్జు. వసపు, పెద్దపావరవేళ్లు, సైంధవలవణము, దేవదారు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు జిల్లేడుపాలుబోసి నూరి పలుమారు కర్ణమూలములయందు లేపనముచేసిన నుబ్బలి వాపులు హరించు (ఇది ఇంగుదీలేపనము.)

శ్లో. కిరాతం కటుకా పథ్యా కణా కాయఫలం వచా
ఉద్ధూళనం త్రిదోషే చ సదా శైత్యే చ శస్యతే.

తా. నేలవేము, కటుకరోహిణి, కరక్కాయలు, పిప్పళ్ళు, కాయఫలము, వస వీటిని సమభాగములుగ చూర్ణముచేసి శరీరమునకు పలుమారు పట్టించిన శీతలముచే స్రవింపుచుండెడి చమట హరించు. (ఇది ఉద్ధూళనలేపనము.)

శ్లో. కస్తూరీ మరిచం వాజిలాలా చమధునాంజనమ్,
తంద్రాం నివారయత్యాశు వ్యోషప్రధమనం తథా.

తా. కస్తూరి, మిరియాలు, వీటిని చూర్ణముజేసి అందు గుఱ్ఱపుజొల్లు, తేనెవేసి చక్కగనూరి నేత్రములకు అంజనమువేసినను, శొంఠి, పిప్పలి మిరియాలు, వీటిని సన్నగనూరి నస్యముజేసినను, తంద్ర హరించు. (ఇది కస్తూర్యాద్యంజనము)

శ్లో. తురంగలాలా సహితా మనశ్శిలా.
నిహంతి తంద్రాం సకృదంజనేన

తా. మణిశిలను చూర్ణముజేసి అందు గుఱ్ఱపుజొల్లువేసి చక్కగనూరి నేత్రముల కంజనమువేసిన తంద్ర హరించు. (ఇది మణిశిలాద్యంజనము.)

శ్లో. బబ్బూలపత్రాణి హరీతకీ చ సంస్వేదితా స్వేదవికారహంత్రీ.

తా. కరక్కాయలను చూర్ణముచేసి అందు నల్లతుమ్మఆకురసము బోసి నూరి శరీరమునకు లేపనముచేసిన శీతలముచే నధికముగ స్రవింపుచుండెడి చమట హరించు. (ఇది బబ్బూలాదిలేపనము.)

శ్లో. బిల్వోగ్నిమంథశ్శ్యోనాకః కాశ్మరీ పాటలా తథా
శాలిపర్ణీ పృశ్నిపర్ణీ బృహతీద్వయగోక్షురైః
ఉభయం దశమూలం స్యాత్సన్నిపాతహరో గణః

తా. దశమూలములు, (అనగా, మారేడు, తక్కాలి, దుందిలము, గుమ్ముడు, కలిగొట్టు, కోలపొన్న, నేలపొన్న, చిన్నములక, పెద్దములక, పల్లేరు) వీటివేళ్లను సమముగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన సన్నిపాతజ్వరములు హరించు. (ఇది దశమూల కషాయము.)

శ్లో. ఆర్ద్రికస్వరసోపేతం సైంధవం సకటుత్రయమ్
ఆకంఠే ధారయేచ్చాస్యే నిష్ఠీవేచ్చ పునఃపునః
తేనాస్య హృదయశ్లేష్మామన్యాపార్శ్వశిరోగళాత్
లీనో వ్యకృష్యతే శుష్కో లాఘవం చాస్య జాయతే.

తా. సైంధవలవణము, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందల్లపురసముబోసి చక్కగ మర్దించి నేరేడుపండంత మాత్రలుచేసి పుక్కిటనుంచుకొని దానిసారమును మ్రింగుటయగాక పలుమారు కఫమును ఉమ్మివేయుచుండవలయు. ఇటులచేసిన హృదయము, పెడతల నరము, పార్శ్వములు, శిరస్సు, కంఠము, వీటియందణిగియుండెడి కఫము నశించు. ఇటుల కఫము హరించుటచే దేహము లఘువుగనుండు.

శ్లో. సద్యస్త్రిపంచసప్తాహాద్దశాహాద్ద్వాదశాదపి
ఏకత్రింశదినైశ్శుద్ధసన్నిపాతీ సుజీవతి.

తా. సన్నిపాతజ్వరము తత్కాలంబునసైనను, 3, ౫, ౭, ౧౦, ౧౨, ౨౧, ౩౧, ఈదినంబులలోనైనను, స్వస్థంబయ్యెనేని యారోగి జీవించు.

శ్లో. ఆమ్లస్నిగ్ధోష్ణతీక్ష్ణైః కటుమధురసురాతాపసేవాకషాయై
స్స్వాదుక్రోధాలిరూక్షైర్గురుతరపిశితాహారసాహిత్యశీతైః
శోకవ్యాయామచింతాగ్రహగణవనితాత్యంతసంగప్రసంగైః
ప్రాయః కుప్యంతి పుంసాం మధుసమయశరద్వర్షణే సన్నిపాతాః.

తా. సన్నిపాతజ్వరారంభమున, పులుసు, స్నిగ్ధము, ఉష్ణము, తీక్ష్ణము, కారము, మధురము, వగరు, రుచి, ఇవిగలపదార్థములు, అతిరూక్షగలపదార్థములు, గురుత్వముగల మాంసములు, తృప్తినిగలుగజేసెడి పదార్థములు, శీతలపదార్థములు, వీటిని భుజించుటచేతను, మద్యపానంబొనర్చుటచేతను, యెండయందుండుటచేతను, క్రోధము, శోకము, వ్యాయామము, చింత, వీటిచేతను, అనిష్టగ్రహములు సోకుటచేతను, అనేక స్త్రీలతో సంభోగంబొనర్చుటచేతను, అతిమైథునంబొనర్చుటచేతను, సన్నిపాతములు ప్రకోపమునుజెందు. మఱియు, వసంతఋతువు, వర్షఋతువు, ఈఋతువులయందును సన్నిపాతంబులు సహజముగ ప్రకోపించు.

ఆగంతుకజ్వరలక్షణము.

శ్లో. అభిచారాభిఘాతాభ్యామభిషంగాభిశాపతః
ఆగంతుర్జాయతే దోషైర్యథా స్వంతం విభావయేత్.

తా. మాంత్రికప్రయోగములచే జనించెడిజ్వరము అభిచారమనియు, కట్టెలు, రాళ్లు, వీటిదెబ్బలచే జనించుజ్వరము అభిఘాతమనియు, పిశాచములు మొదలగునవి సోకుటచే గలిగినజ్వరము అభిషంగమనియు, శపించుటచే నుత్పన్నంబైనజ్వరము అభిశాపమనియు జెప్పంబడు. కావున నివియన్నియు ఆంగతుకంబులగుటచే వాటివాటిలక్షణంబుల నెఱింగి చికిత్సలం జేయవలయు.

శ్లో. అభిచారాభిశాపాభ్యాం మోహాస్తృష్ణా చ జాయతే,
భూతాభిషంగాత్కుప్యంతి భూతసామాన్యలక్షణాః.

తా. మోహము, తాపము, ఇవికలిగిన నభిచారాభిశాపజ్వరములనియు, ఆవేశము, విపరీతములగుమాటలు ఇవికలిగినభూతజ్వరమనియు, నెఱుంగవలయు. మరియు నీభూతజ్వరమునం దనేకదోషంబులు జనించు. వాటిని వివరించెద.—

శ్లో. వమనమరుచిశోషస్సర్వధోద్గారతృష్ణా
హృదయజఠరబాధాదాహసంతాపమూర్ఛాః
వదనవిరసతాస్యాద్గాత్రభంగోథకర్కం
వదతి పరవశత్వం దోషసంభూతతాపమ్.

తా. వాంతి, అరుచి, శోష, తేనుపులు, దాహము, కడుపు, ఱొమ్ము, వీటియందునొచ్చుట, తాపము, క్రోధము, మూర్ఛ, ఇవిగలుగుట, నోరుయెండుట, ఒడలు విరిచికొనుట, విపరీతముగను, కఠినముగను మాటలాడుట, పరవశముగనుండుట, ఇట్టిలక్షణంబులు కలిగియుండిన భూతజ్వరమని యెఱుంగవలయు.

శ్లో. అభిచారాభిశాపోత్థా జ్వరా హోమాదినా జయేత్
దానస్వస్త్యయనాతిర్థే హ్యుత్పాతగ్రహపీడనైః.

తా. అభిచారము, అభిశాపము, ఉత్పాతములు, గ్రహపీడలు, వీటిచే జనించిన జ్వరములకు హోమము, దేవపూజ, పుణ్యాహవాచనము, తీర్థయాత్ర, వీటిని గావించుట, గ్రహణపుణ్యకాలములయందు పుణ్యస్థలములయందు స్నానంబొనర్చుట, ఇట్టి కార్యంబులు జేయుటచే నవి శమించు.

శ్లో. భూతవిద్యాసముద్దిష్టైర్బంధావేశనతాడనైః
జయేద్భూతాభిషంగోత్థమనుశాంత్యా చ మానవః.

తా. భూతసంబంధముచే జనించిన జ్వరములకు భూతవిద్యయందు జెప్పంబడిన యంత్రములను గట్టుట, గ్రహావేశము జేయించుట, ప్రహరించుట, పంచాక్షరి మొదలగు మంత్రములను జపించుట, దిగదుడుపులు మొదలగు నుపచారంబుల గావించుట, ఈమొదలగు కార్యంబు లొనర్చుటచే నవి శమించు.

ఆగంతుకజ్వరచికిత్స.

శ్లో. మధూకసారం మరిచం సైంధవం పిప్పలీ వచా
సంజ్ఞాప్రబోధనం నస్యం దేయం భూతజ్వరే సదా.

తా. ఇప్పబంక, మిరియాలు, సైంధవలవణము, పిప్పళ్లు, వస, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి భూతావేశజ్వరితులకు నస్యము జేయించవలయు. (ఇది సంజ్ఞా ప్రబోధన నస్యము.)

శ్లో. నిదిగ్ధికానాగరికామృతానాం క్వాథం పిబేన్మిశ్రితపిప్పలీకమ్
జీర్ణజ్వరారోచకకాసశూలశ్వాసాగ్నిమాంద్యార్దితపీనసేషు.

తా. వాకుడువేళ్లు, శొంఠి, తిప్పతీగ, వీటిని సమభాగములుగ దంచి కషాయము బెట్టి అందు పిప్పలిచూర్ణము కలిపి పుచ్చుకొనిన జీర్ణజ్వరము, అరుచి, శ్వాస, దగ్గు శూల, అగ్నిమాంద్యము, అర్దితవాతము, పీనస, ఇవియన్నియు హరించు.

విషమజ్వరలక్షణము.

శ్లో. దోషోల్పోహితసంభూతో జ్వరోత్సృష్టస్య వా పునః
ధాతుమన్యతమం ప్రాప్య కరోతి విషమజ్వరమ్.

తా. జ్వరవిముక్తుడపథ్యం బొనర్చుటచే స్వల్పముగ దోషము జనించి ఆదిసప్త ధాతువులలో నొకధాతువు నాశ్రయించుకొని విషమజ్వరముగ పరిణమించు. వాటిలక్షణంబులెవ్వియనిన.

శ్లో. శీతపూర్వస్స విజ్ఞేయో దాహపూర్వో నిరంతరమ్
ఏకద్విత్రిచతుర్థస్స్యాద్విషమోన్యస్తు జీర్ణకః
ఏతే పంచజ్వరాః పీడాం కుర్వంతి బహువాసరమ్.

తా. మరియు విషమజ్వరము శీతలముసైననూ,ఉష్ణంబుసైననూ,ప్రధానంబుగగలదియై స్థిరముగ శరీరమున వ్యాపించి ఐకాహిక, ద్వ్యాహిక, త్ర్యాహిక, చాతుర్థికములను జ్వరములలో నేదైన నొకటిగ బరిణమిల్లి నదిక్రమంబుగ నజీర్ణజ్వరముగ విలసిల్లు.మఱియు

నై కాహికాదిజ్వరములును, అజీర్ణజ్వరంబును గూడి ౫ విధములగు విషమజ్వరము లగుచున్నయవి. ఈజ్వరములే అనేకవిధంబుల రోగులను బాధింపుచుండు.

శ్లో. యస్స్యాదనియతాత్కాలాచ్ఛీతోష్ణాభ్యాం తథైవ చ
వేగతశ్చాపి విషమో జ్వరస్స విషమో మతః.

తా. ఒకానొకసమయంబున శీతలముగను, మఱియొకసమయంబున నుష్ణంబుగ నుండుట, కాలము నియతంబులేక జ్వరమువచ్చుట, ఒకానొకసమయంబున నధికముగను, మఱియొకసమయంబున తక్కువగను, జ్వరము గలిగియుండుట, ఇట్టిలక్షణంబులుకలిగిన విషమజ్వరమని చెప్పంగబడును.

విషమజ్వరచికిత్స.

శ్లో. ముస్తామలకగుడూచీ విశ్వా చ కంటకారికాక్వాథః
శీతస్సకణాచూర్ణమధుభ్యాం విషమజ్వరం హంతి.

తా. తుంగగడ్డలు, నెల్లివరుగు, తిప్పతీగ, శొంఠి, వాకుడువేరు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణము తేనెకలిపి పుచ్చుకొనిన విషమజ్వరములు నశించు.

శ్లో. మహౌషధామృతా ముస్తా చందనోశీరధాన్యకైః
క్వాథస్తృతీయకం హంతి శర్కరామధుయోజితః.

తా. శొంఠి, తిప్పతీగ, తుంగగడ్డలు, శ్రీగంధపుచక్క, వట్టివేళ్లు, ధనియాలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు తేనె శర్కరకలిపి పుచ్చుకొనిన తార్తీయీకజ్వరము నశించు.

శ్లో. వాసా ధాత్రీ స్థిరా దారు ధాన్యనాగరసాధితమ్
సితామధుయుతం కుర్యాచ్చాతుర్థకనివారణమ్.

తా. అడ్డసరము, నెల్లివరుగు, కోలపొన్న, దేవదారు, ధనియాలు, శొంఠి, వీటిని సమభాగములుగదంచి కషాయముబెట్టి అందు తేనె శర్కర కలిపి పుచ్చుకొనిన చాతుర్థికజ్వరము హరించు.

శ్లో. కన్యాకర్తితసూత్రేణ హ్యపామార్గస్య మూలికా
రవౌ బద్ధ్వా జ్వరం హంతి తృతీయకచతుర్థకమ్.

తా. కన్యకచే దారము వడికించి అందైదుపోగులు బుచ్చుకొని పసపున దడిపి వుంచుకొని మరుసటిదిన ముదయమగు నాదివారంబున శుచిస్థలంబుననుండి యుత్తరేణి

చెట్టుయొద్దికేతెంచి దానిని షోడశోపచారంబులచే బూజించి వేరు తెగకుండునట్లు బెరికి తెచ్చి సాంబ్రాణిధూపమువేసి జ్వరపీడితుని సందిటగట్టిన త్ర్యాహిక, చాతుర్థిక జ్వరములు నివృత్తియగు.

శ్లో. కాకజంఘాబలాశ్యామాభృంగరాజాపమార్గకాః
ఏకైకం పుష్యయోగేన బద్ధ్వా చాతుర్థికం హరేత్.

తా. * వెలుమసంధివేరు, చిట్టాముదపువేరు, నల్లసుగంధిపాలవేరు, గుంటగలగరవేరు, ఉత్తరేణివేరు, వీటిలో దేనినైననొకటిని పుష్యమీనక్షత్రమున దెచ్చి పసపుధారంబున నామూలికనుగట్టి రెట్టనుగట్టుకొనిన చాతుర్థికజ్వరము నశించు.

శ్లో. కృష్ణాంబరే దృఢం బద్ధో గుగ్గులూలూకపుచ్ఛజః
ధూపశ్చాతుర్థికం హన్యాత్తమస్సూర్య ఇవోదితః.

తా. గుగ్గిలమునైనను, గుడ్లగూబ తోకయీకలనైనను, నీలివస్త్రంబున దృఢముగ మూటగట్టి ధూపమువేసిన, సూర్యుని తేజంబుచే నంధకారము నశించుతెఱంగున చాతుర్థికజ్వరము నశించు.

శ్లో. శోకాత్క్రోధాత్తథాజీర్ణాత్సంతాపాద్బలహానితః
అంతకాలే చ మర్త్యానాం జాయంతే దారుణా జ్వరాః.

తా. శోకము, క్రోధము, అజీర్ణము, సంతాపము, బలహాని, వీటిచే నంత్యకాలమాసన్నంబగువానికి దారుణమగు జ్వరము జనించు.

శ్లో. సర్వజ్వరాపహం నీలీ మూలం రాత్రిర్జ్వరాపహమ్
దుగ్ధికామూలికాకర్ణే హంతి వేళాజ్వరం తథా.

తా. నీలివేరుపట్ట. పసపు, వీటిని నుదకముచే మర్దించి కర్ణములయందుంచుకొనిన సర్వజ్వరములు హరించు. మరియు చిటిపాలవేరును నుదకముచే మర్దించి చెవులయందుంచుకొనిన కాలముతప్పక వచ్చెడిజ్వరము నశించు.

శ్లో. ఆతంకముక్తే కృశతాశ్రయాణాం
విముక్తపథ్యానుచితక్రియాణామ్
అల్పోఽపి దోషో విషమం విదధ్యా
జ్జ్వరం వివృద్ధం ప్రతిపక్షరుద్ధమ్.

తా. జ్వరవిముక్తుడు దినేదినే కృశించుచు పథ్యమును వర్జించి అనుచితమగు క్రియలంజేయుచుండిన వానికి గలిగియుండెడిదోషము నల్పంబైనను నది క్రమముగ ప్రకోపించి ప్రతిపక్షరుద్ధమగు విషమజ్వరమును జనింపంజేయు.

---

* చీకివెలగవేరు.

శ్లో॥ పటోలయష్టీ మధుతిక్తరోహిణీ
ఘనాభయాభిర్విషమజ్వరఘ్నః
కృతః కషాయస్త్రిఫలామృతావిషైః
పృథక్సృథగ్వా విషమజ్వరఘ్నః.

తా. చేదుపొట్ల, అతిమధురము, కటుకరోహిణి, తుంగగడ్డలు, కరక్కాయలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనినను, లేక, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, తిప్పతీగ, అడ్డసరము, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనినను, లేక యీరెంటిని యేకముజేసి కషాయముబెట్టి పుచ్చుకొనినను, సమస్తవిషమజ్వరములు హరించు. (ఇది పటోలాదికషాయము.)

శ్లో॥ ఆమలం చిత్రకం పథ్యా సైంధవం పిప్పలీకృతమ్
చూర్ణం తోయం గణో హ్యేషసర్వజ్వరవినాశనః
భేదీరుచికరశ్శ్లేష్మజేతా దీపనపాచనః.

తా. ఉశిరికవరుగు, చిత్రమూలము, కరక్కాయలు, సైంధవలవణము, పిప్పళ్లు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి ఉష్ణోదకముతో పుచ్చుకొనిన సుఖముగ విరేచనముగలిగి సమస్తజ్వరములు, శ్లేష్మము, ఇవి హరించుటయగాక నోటికి రుచియు, దీపనపాచనములును గలుగు.

శ్లో॥ పథ్యాస్థిరానాగరదేవదారుధాత్రీవృషైరుత్క్వథితః కషాయః
సితోపలామాక్షికసంప్రయుక్తశ్చాతుర్థికం హంత్యచిరేణ పీతః.

తా. కరక్కాయలు, కోలపొన్న, శొంఠి, దేవదారు, ఉశిరికవరుగు, అడ్డసరము, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు ఖండశర్కర, తేనె కలిపి పుచ్చుకొనిన చాతుర్థికజ్వర మతిశీఘ్రంబుగ నశించు. (ఇది పథ్యాదికషాయము.)

శ్లో॥ త్రిభిరథపరివృద్ధం పంచభిస్సప్తభిర్వా
దశభిరథ వివృద్ధం పిప్పలీవర్ధమానమ్
ఇతి పిబతి పయో యస్తస్య న శ్వాసకాస
జ్వరజఠరగుదార్శోవాతరక్తాక్షయాస్స్యుః.

తా. విషమజ్వరపీడితులు ప్రథమదివసంబున 3 పిప్పళ్లు ౨ దివసంబున ౫ పిప్పళ్ళు 3 వ దివసంబున ౭ పిప్పళ్ళు ౪ వ దివసంబున ౧౦ పిప్పళ్ళు ఈప్రకారము పిప్పళ్లను ఆవుపాలలో వేసి ఆపాలకు సమముగ నీళ్లుబోసి నీ రిగురుపర్యంతము కాచి పుచ్చుకొనిన శ్వాసకాసలు, విషమజ్వరము, ఉదరరోగము, మూలవ్యాధి, వాతము, రక్తముపడుట, క్షయములు, ఇవియన్నియు హరించు.

(ప్రకారాంతరమ్.)

శ్లో. క్షీరేణ పిప్పలీపంచతక్షీరాన్నం భుజ్యతేతు యః
దశాహం పంచవృద్ధిస్స్యాదపకర్ష స్తథైవ చ.

తా. ఆవుపాలకు సమముగ నీరుపోసి అందు ప్రథమదివసంబున ౫ పిప్పళ్ళు. ౨ వ దివసంబున ౬. 3 వ దివసంబున ౭. ౪ వ దినమున ౮. ౫ వ దినంబున ౯. ౬ వ దినంబున ౧౦ యీప్రకారముగ పిప్పళ్లను హెచ్చించి, ౭ వ దినంబున ౯. ౮ వ దినంబున ౮. ౯ వ దినంబున ౭. ౧౦ వ దినంబున ౬. ౧౧ వ దినంబున ౫. ఇటుల క్రమముగ పిప్పళ్లను తగ్గించి నీ రిగుడువరకు కాచి పుచ్చుకొనిన శ్వాసకాసలు, విషమజ్వరము, ఉదరరోగము, మూలవ్యాధి, వాతము, రక్తముపడుట, క్షయము, ఇవి యన్నియు హరించు. ఇందుకుపథ్యము. పాలుఅన్నమును భుజింపవలయు.

శ్లో. జ్వరేంజనం నిశాత్రైలకృష్ణామరిచసైంధవైః
వచాహరీతకీసర్పిర్ధూపస్స్యాద్విషమజ్వరే.

తా. పసపు, నువ్వులనూనె, పిప్పళ్లు, మిరియాలు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ ఖల్వమున మర్దించి నేత్రములకు అంజనమువేసినను, లేక వస, కరక్కాయలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు కొంచెముగ నెయ్యికలిపి ధూపము వేసినను, విషమజ్వరములు హరించు. (ఇవి అంజనధూపములు.)

శ్లో. అజాయాశ్చర్మరోమాణి వచాకుష్ఠం పలం కషా
నింబపత్రాణి మధు చ ధూపనం జ్వరనాశనమ్.

తా. వెంట్రుకల యుక్తమగు మేకచర్మము, వస, కోష్ఠు, గుగ్గిలము, వేపాకు, తేనె, వీటిని మర్దించి ధూపమువేసిన విషమజ్వరములు హరించు.

శ్లో. పలం కషానింబపత్రవచాకుష్ఠం హరీతకీ
సర్షపాస్సయవాస్సర్పిర్ధూపనం జ్వరనాశనమ్.

తా. గుగ్గిలము, వేపాకు, వస, కోష్ఠు, కరక్కాయలు, ఆవాలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు యవలపిండి నెయ్యికలిపి, ధూపమువేసిన విషమజ్వరములు హరించు. (ఇది అష్టాంగధూపము.)

శ్లో. సర్పత్వచా సర్షపహింగునింబ
పత్రాణ్యమీషాం సమచూర్ణధూపః
వినిగ్రహం రాక్షసడాకినీనాం
కరోతి రక్షాం విషమజ్వరస్య.

తా. పాముకుసుము, ఆవాలు, ఇంగువ, వేపాకు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి బ్రహ్మరక్షస్సు, శాకిని, డాకిని, ఇవి మొదలగుగ్రహములు సోకినవారికి ధూపముశేసిన నవి నివృత్తియగు. మరియు విషమజ్వరములు సగా హరించు.

శ్లో. కుమారీమూలకల్కైకం పిష్ట్వా కోలదలైర్వమేత్
విషమం తు జ్వరం హంతి వాతశ్లేష్మగదానపి.

తా. ఒకతులము కలబందవేరును పిప్పలికషాయముచే నూరి పుచ్చుకొనిన వమనముకలిగి విషమజ్వరము, వాతరోగము, శ్లేష్మరోగము, ఇవియన్నియును హరించు.

శ్లో. త్రిఫలారజనీయుగ్మం కంటకారీయుగం శటీ
త్రికటుగ్రంథికం మూర్వా గుడూచీధన్వయాసకః.
కటుకా పర్పటో ముస్తా త్రాయమాణా చ వాలకమ్
నింబపుష్కరమూలం చ మధుయష్టీ చ వత్సకః.
యవానీంద్రయవాభార్గీశిగ్రుబీజం సురాష్ట్రజా
వచాత్వక్పద్మకోశీరచందనాతివిషా బలా
శాలిపర్ణీ పృశ్నిపర్ణీ విడంగం తగరం తథా
చిత్రకం దేవకాష్ఠం చ చవ్యం ద్రాక్షాపటోలకమ్.
జీవకర్షభకౌ చైవ లవంగం వంశరోచనా
పుండరీకం చ కాకోలీ పత్రజం జాతిపత్రకమ్.
తాలీసపత్రం చ తథా సమభాగాని చూర్ణయేత్
సర్వచూర్ణస్య చార్ధాంశం కైరాతం ప్రక్షిపేత్సుధీః.
ఏతత్సుదర్శనం నామ చూర్ణం దోషత్రయాపహమ్
జ్వరాంశ్చ నిఖిలాన్ హంతి నాత్ర కార్యా విచారణా.
పృథగ్ద్వంద్వాగంతుకాంశ్చ ధాతుస్థాన్విషమజ్వరాన్
సన్నిపాతభవాంశ్చాపి పీనసానపి నాశయేత్.
శీతజ్వరైకాహికాదీన్మోహం తంద్రాం భ్రమం తృషామ్
శ్వాసకాసౌ చ పాండుం చ హృద్రోగం హంతి కామలామ్.
త్రికపృష్ఠకటీజానుపార్శ్వశూలనివారణమ్
శీతాంబునా పిబేద్ధీమాన్సర్వజ్వరనివృత్తయే.
సుదర్శనం యథా చక్రం దానవానాం వినాశనమ్
తద్వజ్జ్వరాణాం సర్వేషామిదం చూర్ణం ప్రణాశనమ్.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, పసపు, మానిపసపు, నేలములక, పెద్దములక, కచ్చూరములు, శొంఠి, పిప్పలి, మిరియాలు, మోడి, చాగవేళ్లు, తిప్పతీగ, దురదగొండి, కటుకరోహిణి, పర్పాటకము, తుంగగడ్డలు, నాగుదోస

విత్తులు, కానుగవేళ్లు, వేపవేపపట్ట, తామరగడ్డలు, అతిమధురము, తెల్లకొడిశవిత్తులు, ఓమము, నల్లకొడిశవిత్తులు, గంటుభారంగి, మునగవిత్తులు, కావిరాళ్లు, వస, లవంగపట్ట, తామరతూండ్లు, వట్టివేళ్లు, శ్రీగంధము, అతివస, చిట్టాముదపువేరు, కోలపొన్న, నేలపొన్న, వాయువిళంగములు, గ్రంథితగరము, చిత్రమూలము, దేవదారు, చవ్యము, దీపద్రాక్ష, చేదుపొట్ల, * జీవకము, ఋషభకము, లవంగములు, వెదురుప్పు, తెల్లతామర, తేలుమణిచెట్టుసమూలము, లవంగపత్రి, జాపత్రి, తాళిశపత్రి, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి యీ చూర్ణమునకు సగము నేలవేముచూర్ణము కలిపి శీతోదకముచే నొకతులము సేవించిన ప్రబలములగు వాతపిత్తశ్లేష్మజ్వరములు, వాతపిత్త, వాతశ్లేష్మ, పిత్తశ్లేష్మ, జ్వరములు, ఆగంతుకజ్వరములు, ధాతుగతజ్వరములు, విషమజ్వరములు, సన్నిపాతజ్వరములు, ఈ మొదలగు జ్వరములును, శీతజ్వరము, ఏకాహికాదిజ్వరములును, మోహము, తంద్ర, భ్రమ, పీనస, దాహము, శ్వాసము, కాసము, పాండువు, హృద్రోగము, కామిల, ఈ మొదలగు రోగంబులును. త్రికప్రదేశము (అనగా వెన్నెముకకు క్రిందిభాగము,) వీపు, నడుము, మోకాళ్లు, పార్శ్వములు, ఈ మొదలగువాటియందుగలిగెడి శూలలును, నిస్సంశయముగ హరించు. (ఇది సుదర్శనచూర్ణమనంబరగు.) శ్రీమన్నారాయణుని సుదర్శనము దానవులను సంహరించు భంగిని సుదర్శనచూర్ణము సర్వరోగంబులను హతంబుగావించు.

శ్లో. జీర్ణే జ్వరే కఫే క్షీణే క్షీరం స్యాదమృతోపమమ్
తదేవ తరుణే పీతం విషవద్ధంతి మానవమ్.

తా. జ్వరము జీర్ణంబై కఫము క్షీణించియుండునపుడు పాలుత్రాగిన నది అమృతపానతుల్యంబై సర్వరోగంబులను నశింపజేయు. ఐనను తరుణజ్వరమున పాలుత్రాగిన నది విషమించి రోగిని మృత్యువుపాలు గావించుగాన తరుణజ్వరమున పాలుత్రాగం జనదు.

శ్లో. అన్నకాంక్షా శిరఃకండూ క్షవథుర్గాత్రలాఘవమ్
ప్రస్వేదో ముఖపాకశ్చ జ్వరముక్తస్య లక్షణమ్.

తా. అన్నముమీద నిచ్ఛగలుగుట, శిరస్సు నవగొనుట, తుమ్ములుగలుగుట, శరీరము లఘువుగనుండుట, చమటపట్టుట, నోరు రుచిగనుండుట. ఈలక్షణంబులుగలిగిన జ్వరము నివృత్తియైనదని ఎఱుంగవలయు.

శ్లో. వ్యాయామం చ వ్యవాయం చ స్నానం చంక్రమణం తథా
జ్వరముక్తో న సేవేత యావన్న బలవాన్భవేత్.

---

* జీవకము, ఋషభకము, ఇవిదొరుకుట దుర్లభముగాన వీటికిబదులుగ, నేలగుమ్ముడు, వేగిసపట్ట, పెద్దపిల్లపీచర, ఇరుగుడు, అడ్డసరము, వీటిలో వేటినైనను రెంటిని గ్రహింపందగు.

తా. కఠినమగు పనులొనర్చుట, మైథునసంభోగమొనర్చుట, స్నానముజేయుట, తిరుగులాడుట. విడిచిన జ్వరము తుదకు శరీరమునకు చక్కగ బలమువచ్చువరకు వర్జింపవలయును ఇక జ్వరములకు రసచికిత్సలం జెప్పెద.

జ్వరములకు రసచికిత్సలు.

శ్లో. రసం హింగుల జేపాలం వృద్ధ్యా దంత్యంబుమర్దయేత్
దినార్ధేన జ్వరం హంతి తమస్సూర్యోదయో యథా.

తా. శుద్ధిజేసిన పాదరసము ౧ భాగము, శుద్ధిజేసిన గంధకము ౨ భాగములు. శుద్ధిజేసిన ఇంగిలీకము ౩ భాగములు. * శుద్ధిజేసిన నేపాళములు ౪ భాగములు, వీటిని భాగముల ప్రకారము ఖల్వమున నునిచి నేపాళములం దప్ప అన్నిటిని కలియనూరి పిదప నందు నేపాళములం జేర్చి నేలదంతివేరు కషాయముచే ఒకదినము చక్కగ ఖల్వమున మర్దించి రెండు గురిగింజలంతేసి మాత్రలుజేసి నీడనయెండించి అందొకమాత్రను సేవించిన, సూర్యుని తేజంబుచే నంధకారము నశించుచందంబున, రెండుఝాములలో జ్వరము హరించు. (ఇది బాలార్కరసము.)

శ్లో. శుద్ధసూతం విషం గంధం ధూర్తబీజం త్రిభిస్సమమ్
చతుర్ణాం ద్విగుణం వ్యోషం చూర్ణం గుంజాద్వయం హితమ్.
పక్వజంబీరకద్రావైర్యుక్తార్ద్రస్య ద్రవైర్యుతమ్
మహాజ్వరాంకుశో నామ జ్వరాణామంతకో భవేత్.
ఐకాహికం ద్వ్యాహికం వా త్ర్యాహికం వా చతుర్థకమ్
విషమం వా త్రిదోషోత్థం నాశయేద్యామమాత్రతః.

తా. శుద్ధిజేసిన పాదరసము ౧ భాగము. శుద్ధిచేసిన వసనాభి ౧ భాగము. శుద్ధిచేసిన గంధకము ౧ భాగము. ఈ ప్రకారము వీటినన్నిటిని ఖల్వమున కలియనూరి అందు శుద్ధిచేసిన నల్లఉమ్మెత్తవిత్తులను మూడుభాగములు చూర్ణముజేసి కలిపి పిమ్మట శొంఠి ౪ భాగములు. పిప్పళ్లు ౪ భాగములు. మిరియాలు ౪ భాగములు. ఇత్తెఱంగున వీటినన్నిటిని చూర్ణముజేసి పైచూర్ణంబుతో కలిపి నిమ్మపండ్లరసముచే ౧ దినము. అల్లపురసముచే ౧ దినము. ఖల్వమున చక్కగమర్దించి, రెండు గురిగింజలంత ప్రమాణము మాత్రలుజేసి నీడన యెండించి అందొకమాత్రను అనుపానవిశేషముచే బుచ్చుకొనిన నొకఝాములో ఐకాహిక, ద్వ్యాహిక, త్ర్యాహిక, చాతుర్థికజ్వరములు, విషమజ్వరములు, సన్నిపాతజ్వరములు, ఇవియన్నియు నశించు. (ఇది మహాజ్వరాంకుశము.)

---

* నేపాళంబులను శుద్ధిజేయుటకు ముందు అందలి అగరులనుతీసి పారవేయవలయును.

శ్లో. సూతశుల్బత్రివృత్తాబలితిక్తాదంతిబీజచపలావిషతిందుః
పథ్యయాసహవిచూర్ణ్యసమాంశం హేమవారిసహితందినమేకం.
వల్లయుగ్మఘుటికార్ద్రికవారా నాశయేదభినవజ్వరమాశు
విశ్వతాపహరణో త్ర చ పథ్యం ముద్గమూషసహితం దినమేకమ్.

తా. శుద్ధిచేసిన పాదరసము, తామ్రభస్మము, శుద్ధిచేసిన తెల్లతెగడ, శుద్ధిచేసిన గంధకము, కటుకరోహిణి, శుద్ధిచేసిన నేపాళములు, పిప్పళ్ళు, శుద్ధిచేసిన విషముష్టిగింజలు, కరక్కాయలు, వీటిని సమభాగములుగ నుంచుకొని ప్రథమంబున రసగంధకములను ఖల్వములో నునిచి కలియనూరి పైదినుసులలో చూర్ణము జేయందగినవాటిని చూర్ణముజేసి అన్నిటిని నొక్కటిగజేర్చి నల్లఉమ్మెత్తాకురసముచే నొక దినము మర్దించి ఆఱుగురిగింజలకు మించకుండునటుల మాత్రలుజేసి నీడనయెండించి యందొకమాత్రను అల్లపురసముతో బుచ్చుకొనిన నవీనముగ వచ్చినజ్వరములు, నొక దినములో హరించు. (ఇది విశ్వతాపహరణరసము.) ఇందుకు పథ్యము:—పెసరకట్టు అన్నమును భుజింపవలయును.

శ్లో. సూతం గంధం లోహకిట్టం విమర్ద్యం
సర్వైస్తుల్యం వత్సనాభం వియుంజాత్
ఆర్ద్రిం భృంగం బీజపూరం జయంతీ
నిర్గుండీకాభృంగరాజద్రవైశ్చ.
యుక్త్వా వైద్యో భావయిత్వా విధేయా
శాణార్ధార్ధం సన్నిపాతస్య నూనమ్
శీతం వాతం నిర్మలం స్నానపానం
పథ్యం దుగ్ధం శర్కరాభిర్యుతం చ.

తా. శుద్ధిచేసిన పాదరసము, శుద్ధిచేసిన గంధకము, మండూరము, ఇవి సమభాగములుగ నుంచుకొని వీటికి సమముగ శుద్ధిచేసినవసనాభిని చూర్ణముగావించి అందుజేర్చి అల్లపురసంబున నొకదినంబును, లవంగపట్టకషాయముచే నొకదినంబును, మాదీఫలరసంబున నొకదినంబును, భంగిఆకురసంబున నొకదినంబును, గుంటగలగర రసంబున నొకదినంబును, వావిలిఆకురసంబున నొకదినంబును, ఇత్తెఱంగున ప్రతిరసముచేతను, ఖల్వంబున చక్కగ మర్దించి * మాష ప్రమాణములంత మాత్రలుజేసి నీడన యెండించి అందొకమాత్రను యనుపానవిశేషంబుచే బుచ్చుకొని ప్రత్యహము శీతోదకస్నానపానంబు లొనర్చుచు, శీతలపదార్థములను భుజింపుచుండిన సన్నిపా

* మాష ప్రమాణము అనగా నాలుగుగురిగింజలయెత్తు.

సన్నిపాతంబులు నశించు. ఇందుకు పథ్యము:—పాలు, అన్నము, చక్కెర, వీటిని భక్షింపవలయును. (ఇది సన్నిపాత భైరవరసము.)

శ్లో. హింగుళం చ విషం వ్యోషం టంకణం మాగధీ శిఫా
పంచామ్ల్య భావయేత్త్రేధా సురసార్ద్రిక హేమభిః.
రసస్త్రిభువనే కీర్తిర్గుంజైకార్ద్రద్రవేణ వై
సర్వజ్వరవినాశం చ సన్నిపాతాంస్త్రయోదశ.

తా. శుద్ధిజేసిన ఇంగిలీకము, శుద్ధిజేసిన వసనాభి, శొంఠి, పిప్పలి, మిరియాలు, శుద్ధిజేసిన వెలిగారము, మోడి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి తులసిఆకురసంబుచే నొకదినంబును, అల్లపురసముచే నొకదినంబును, శుద్ధిజేసిన నల్లవుమ్మెత్తాకురసముచే నొకదినంబును, ఈరీతిన ప్రతిరసముచేతను ఖల్వమున చక్కగ మర్దించి గురిగింజలంతేసి మాత్రలుజేసి నీడన యెండించి యందొకమాత్రను దేహతత్వము నెఱింగి అల్లపురసముచే బుచ్చుకొనిన సమస్తజ్వరములును, పదమూడు సన్నిపాతంబులును నశించు. (ఇది త్రిభువనకీర్తిరసము.)

శ్లో. రసం గంధకం టంకణం వత్సనాభం
సమం మర్దయేద్ధూర్తబీజేన యామమ్
తతో వత్సనాగేన హైమైశ్చ బీజై
ర్రసై ర్భావయేచ్చ త్రివారం త్రివారమ్
కటుత్ర్యాదికం పంచవారం తతస్స్యా
దయం సూతరాజో మృతప్రాణదాయీ.

తా. శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన వెలిగారము, శుద్ధిజేసిన వసనాభి, వీటిని సమభాగములుగ చూర్ణముగావించి శుద్ధిజేసిన నల్లఉమ్మెత్తవిత్తులకషాయముచే నొకఝాము ఖల్వమున చక్కగ మర్దించి ఇదేరీతిన రెండు మారులుగావించి, పిదప శుద్ధిజేసిన వసనాభికషాయముచే నాప్రకారమే మూడుమారులు వదలక భావనజేసి, పిదప తంగేడువిత్తులకషాయముచే నదేప్రకారము, మూడుపర్యాయములు భావనచేసి, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటికషాయంబుచే మఱల నైదుమారులు భావనజేసి గురిగింజలంతేసి మాత్రలుజేయవలయును. (ఇది సూతరాజమృతప్రాణదాయీరసము.)

శ్లో. జ్వరే సన్నిపాతే జ్వరే నూతనే వా
మహాశ్లేష్మరోగే చ గుంజాప్రమాణమ్
పయఃపాయసం దాధికం తక్రభక్తం
సితా వా నవీనజ్వరే చార్ద్రసీరైః.

జ్వరే చాతిసారే ఘనద్రావయుక్తే
గ్రహణ్యర్శసాం క్షౌద్రసం సీతయా వా
జ్వరే వాయునామ్ని త్రికట్వగ్ని పీతం
ప్రకంపే చ బాహ్వాకయేకాంగవాతే.
అపస్మారమున్మాదవాతం నిహంతి
ప్రయుక్తో సితా పఞ్చభిర్ధూర్తబీజైః.

తా. ఈసూతరాజమృతప్రాణదాయీరసంబునం దొకమాత్రను అల్లపురసముచే బుచ్చుకొని పాలఅన్నంబునైనను, పెరుగన్నంబునైనను, మజ్జిగన్నంబునైనను, శర్కరాన్నంబునైనను, పాయసంబునైనను, భక్షించిన నది సన్నిపాతజ్వరము, నవీన జ్వరము, ప్రబలమైన శ్లేష్మరోగము, వీటిని హరించు. మరియు నీసూతరాజమృత ప్రాణదాయీరసమాత్రను జ్వరాతిసారములకు తుంగగడ్డల కషాయములోను, గ్రహణీరోగము, మూలవ్యాధి, వీటికి తేనె, శర్కరతోను, వాతజ్వరమునకు శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటికషాయముతోను, కంపవాయువు, బాహువాయువు, ఏకాంగవాయువు, వీటికి చిత్రమూలకషాయముతోను సేవింపవలయు. మరియు దీనిని శుద్ధిజేసిన ఉన్మెత్త విత్తులలో నైదును చూర్ణముగాచేసి యందు చక్కెరకలిపి సేవించిన అపస్మారవాయువు, ఉన్మాదవాయువు, ఇవి నశించు. (ఇది సూతరాజమృతప్రాణదాయీరస గుణములు.)

విషమజ్వరములకు రసచికిత్సలు.

శ్లో. తాళకఖర్పరమూషకయుగ్మం కాంచనపల్లవజరసేన ఘృష్టమ్.
మర్దయమర్దయ పునరపి మర్దయ శీతభయాదినివారణఘుటికా.

తా. శుద్ధిచేసిన హరితాళకము, శుద్ధిచేసిన కపరి, శుద్ధచేసిన గౌరీపాషాణము, శుద్ధిచేసిన ఉల్లిపాషాణము, వీటిని నల్లఉమ్మెత్తాకురసముచే ఖల్వమున పలుమారుమర్దించి గురిగింజలంతేసి మాత్రలుజేసి నీడనయెండించి యందొకమాత్రను దేహతత్వమునెరింగి పుచ్చుకొనిన చలియుక్తమగు శీతజ్వరము నశించు. దేహంబున కుష్ణమును గలుగు. (ఇది శీతారిరసము.)

శ్లో. పిష్ట్వా తాళకమేకభాగమమలం శంబూకచూర్ణం క్షిపే
ద్దత్వా చాథ నవాంశతోఽపి చ శిఖిగ్రీవం పునః పేషయేత్
కౌమారీరసమర్దితో గజపుటే పాకం చ శీతం తతో
గృహ్ణీయాదథ గుంజయా జర్వహరః ఖండేన సంయోజయేత్.
ఏకద్విత్రిభవం చతుర్థకమయం వేళాజ్వరం నాశయేత్
శీతారిశ్చ పలాయతే జ్వర ఇమం భానుం యథా శర్వరీ.

తా. శుద్ధిచేసిన హరితాళము ౧ భాగము. శంఖభస్మము ౧ భాగము. శుద్ధి జేసిన మైలతుత్తము ౯. భాగములు. ఇత్తీరున వీటినెల్ల చూర్ణముగావించి అందు కల బంకరసముబోసి ఖల్వమున నూరి బిళ్ళలుచేసి మూకుడుయందునిచి దానిని మరియొక మూకుడుచే గప్పి చేలమన్ను లేపనము జేసి యెండనయెండించి గజపుటము వేసి సాంగశీతల మున గ్రహించి ఆభస్మమును గురిగింజయెత్తు ఖండశర్కరతో సేవించిన, ఐకాహిక, ద్వ్యాహిక, త్ర్యాహిక, చాతుర్థికజ్వరములు, సూర్యుని గాంచినమాత్రంబున రాత్రి బరుగిడుభంగి, యీయౌషధంబును గాంచినమాత్రంబున నశించు. (ఇది శీతారి రసము.)

శ్లో. తుత్థం టంకణతాళకం బలివిషం స్యాత్ఖర్పరం పారద
స్సర్వం ఖల్వతలే విమర్ద్య మతిమాం స్తత్కారవల్లీరసైః
గుంజైకప్రమితా చ శర్కరయుతా సాజీరకేణాథవా
హ్యేకద్విత్రిచతుర్థశీతహరణశ్శీతాంకుశో నామతః.

తా. మైలతుత్తము, వెలిగారము, హరితాళకము, గంధకము, వసనాభి, కఫరి, పాదరసము, వీటినన్నిటిని శుద్ధిజేసి కాకరచెట్టుసమూలమును దంచి రసముతీసి అందా రసమునుబోసి యొకదినము ఖల్వమున మర్దించి గురిగింజలంతేసి మాత్రలుజేసి అందొక మాత్రను చక్కెరతోనైనను, జీలకఱ్ఱతోనయినను, సేవించిన ఐకాహిక, ద్వ్యాహిక, త్ర్యాహిక, చాతుర్థికాది శీతజ్వరములు హరించు. (ఇది శీతాంకుశరసము.)

శ్లో. చలదలతరుసేవా హోమమంత్రౌ త్రినేత్ర
ద్విజగురుజనపూజా విష్ణునామ్నాం సహస్రమ్
మణిధృతిరపి దానాన్యాశిషస్తాపసానాం
సకలమిదమరిష్టం యుక్తమష్టజ్వరాణామ్.

ఇతి శ్రీమద్వైద్యశిఖామణినా గోపాలదాసేన విరచితే
చికిత్సాసారే సర్వజ్వరలక్షణోపచారస్సమాప్తః.

తా. అశ్వత్థప్రదక్షిణము, నవగ్రహహోమము, పంచాక్షర్యాది మంత్రజప ములు, రుద్రాభిషేకము, బ్రాహ్మణపూజ, గురుపూజ, విష్ణుసహస్రనామపఠనము, మణి ధారణము, దానము, ఇవి యొనర్చుట, తాపసులచే నాశీర్వాదంబులు జెందుట, ఇవి సర్వజ్వరములను, సకలారిష్టంబులను, నశింపంజేయు. మఱియు "శ్లో. సముద్రస్యోత్త రేతీరే ద్వివిదో నామవానరః, తస్య స్మరణమాత్రేణ జ్వరోయాతి దిగంతరమ్". అను నీమంత్రమును ౧౦౮ పర్యాయములు జపించిన సర్వజ్వరములు హరించు.

ఇట్లు వైద్యశిఖామణియగు గోపాలదాసునిచే రచియింపబడిన చికిత్సా
సారంబున సర్వజ్వరలక్షణోపచారములు ముగిసెను.

అతిసారలక్షణము.

శ్లో. అరుణం ఫేనిలం రూక్షమల్పమల్పం ముహుర్ముహుః
సకృదామం సరుక్ఛబ్దం మారుతేనాతిసార్యతే.
పిత్తాత్పీతం హరితం లోహితం వా
తృష్ణామూర్ఛాదాహపాకజ్వరార్తః
శుక్లం సాంద్రశ్లేష్మణా శ్లేష్మజుష్టం
విస్రం శీతం హృష్టరోమా మనుష్యః.
వారాహస్నేహమాంసాంబుసదృశం సర్వరూపిణమ్
కృచ్ఛ్రసాధ్యమతీసారం విద్యాద్దోషత్రయోద్భవమ్.
జ్వరాతిసారయోరుక్తం నిదానం చ పృథక్పృథక్
తస్మాజ్జ్వరాతిసారస్య తేన నాత్రోదితం పునః.

తా. వాతాతీసారంబున మలము రొజ్జగను, నురుగునురుగుగను, ఉష్ణంబుగను, స్వల్పంబుగను, పదేపదే ఆమమిశ్రమమై బద్ధగించి అపానవాయువుతోఁగూడి శబ్దంబుతోడ బయలువెడలు. మఱియు ఆసనమున వ్యథయును గలిగియుండు. పిత్తాతీసారంబున మలము పచ్చగనయినను, పసరువర్ణంబుగనయినను, ఎరుపుగనయినను నుండుటయగాక దాహము, మూర్ఛ, జ్వరము, ఇవియును గలిగి గుదస్థానంబున వ్రణంబును గలిగియుండు. కఫాతీసారంబున మలము తెలుపువర్ణముగను, దట్టముగను, కఫమిశ్రముగను నుండుటయగాక అపక్వమాంస గంధముగలదయి స్రవించుచుండు. మఱియు చలి, గగుర్పాటు, ఇవియును గలిగియుండు. త్రిదోషయుక్తమగు నతిసారంబున మలము పందినెయ్యివలెనయినను, మాంసరసమువలెనయినను, ఇంక ననేకవర్ణంబులుగనయినను నుండు. ఇట్టి త్రిదోషయుక్తమగు నతిసారము కష్టసాధ్యంబని యెఱుంగవలయు. జ్వరములు, అతిసారములు, వీటికి వెవ్వేరుగ నిదానంబులను వివరించియుండుటచే నిచట జ్వరాతిసారంబునకు ప్రత్యేకముగ లక్షణములు చెప్పంబడవయ్యె.

శ్లో. ఆమపక్వక్రియాం హిత్వా నాతిసారే క్రియా హితా
అతస్సర్వాతిసారేషు జ్ఞేయం పక్వామలక్షణమ్.

తా. సమస్త అతిసారంబులకును ప్రథమంబున ఆమమును పక్వముజేసికొని పిదప అతిసారంబునకు చికిత్సంజేయవలయు.

శ్లో. ఆమే విలంఘనం శస్తమాదౌ పాచనమేవ చ
కార్యం వానశనస్యాంతే సద్రవం లఘుభోజనమ్.

తా. అతిసారంబులకు ప్రథమంబున లంఘనము వేసిన ఆమము పక్వంబగు. లంఘనానంతరమున ద్రవముగ నుండెడిఅన్నమును లఘువుగ భుజింపవలయు.

అతిసారచికిత్స.

శ్లో. నాగరాతివిషా ముస్తా భూనింబామృతవత్సకైః
సర్వజ్వరహరః క్వాథస్సర్వాతిసారనాశనః.

తా. శొంఠి, అతివస, తుంగగడ్డలు, నేలవేము, తిప్పతీగ, కొడిశపిత్తులు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన సమస్త అతిసారములు, జ్వరము, ఇవి నశించు. (ఇది నాగరాదికషాయము.)

శ్లో. ధాన్యాబ్దవాలకం బిల్వం నాగరైస్సాధితం జలమ్
దద్యాత్పాచనకం పూర్వమామాతిసారనాశనమ్.

తా. ధనియాలు, తుంగగడ్డలు, కురువేరు, మారేడుపండు, శొంఠి, వీటిని సమ భాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన ఆమము పక్వంబై ఆమాతిసారము హరించు. (ఇది ధాన్యాదికషాయము.)

శ్లో. నాగరం దేవకాష్ఠం చ ధాన్యకం బృహతీద్వయమ్
దద్యాత్పాచనకం పూర్వం జ్వరితాయ జ్వరాపహమ్.

తా. శొంఠి, దేవదారు, ధనియాలు, వాకుడు, పెద్దములక, వీటిని సమభాగము లుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన ఆమము పక్వమగుటయగాక జ్వరాతిసారము సగా హరించు. (ఇది ధాన్యపంచకకషాయము.)

శ్లో. సవత్సకస్సాతివిషస్సబిల్వస్సోదీచ్యముస్తశ్చ కృతః కషాయః
సామే సశూలే చ సశోణితే చ చిరప్రవృత్తేఽపి హితోఽతిసారే.

తా. కొడిశపిత్తులు, అతివస, మారేడుపండు, కురువేరు, తుంగగడ్డలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన ఆమము, శూల, రక్తము, వీటితో గూడి బహుకాలముండి బాధింపుచుండెడి అతిసారము నశించు.

శ్లో. స్నానాభ్యంగావగాహం చ గురుస్నిగ్ధాదిభోజనమ్
వ్యాయామమగ్నిసంతాపమతిసారీ వివర్జయేత్.

తా. స్నానము, అభ్యంజనము, వీటిని గావించుట, ఉదకంబున గ్రుంకుట, గురు పదార్థములను స్నిగ్ధపదార్థములను భక్షించుట, సంచరించుట, నిప్పుశెగ కాచుకొనుట, ఈ మొదలగువాటిని అతిసారరోగులు వర్జింపవలయును.

శ్లో. సదేవదారుస్సవిషస్సపాఠ
స్సజంతుశత్రుస్సఘనస్సతిక్తః
సవత్సకః క్వాథ ఉదాహృతోఽసౌ
శోఫాతిసారాంబుధికుంభజన్మా.

తా. దేవదారు, అతివస, అగరుశొంఠి, లేక విషబొద్ది, వాయువిళంగములు, తుంగగడ్డలు, మిరియాలు, కొడిశవిత్తులు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన "అగస్త్యమహాముని సముద్రమును నాపోశనం బొనర్చినటుల" శోభాతిసారంబులు హరించు. (ఇది దేవదార్వాది కషాయము.)

శ్లో. విడంగాతివిషా ముస్తా దారుపాఠాకలింగకమ్
మరిచేన సమాయుక్తం శోభాతీసారనాశనమ్.

తా. వాయువిళంగములు, అతివస, తుంగగడ్డలు, దేవదారు, అగరుశొంఠి, లేక విషబొద్ది, కొడిశవిత్తులు, మిరియాలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన నతిశీఘ్రంబుగ శోభాతిసారములు హరించు. (ఇది విడంగాది కషాయము.)

శ్లో. న తు సంగ్రహణం దద్యాత్పూర్వమామాతిసారిణామ్
దోషోహ్యాదౌ వర్ధమానో జనయత్యామయాన్బహూన్.

తా. ఆమాతిసారమునందు ప్రథమంబున ఆమమును బంధించెడి ఔషధమును ప్రయోగింపం జనదు. అటులంజేసిన ఆమము బద్ధగించి యా ఆమదోషము దేహంబున వ్యాపించి యనేక రోగంబులను గలుగంజేయు.

శ్లో. డింభకస్థవిరో వాపి వాతపిత్తాత్మకశ్చ యః
క్షీణధాతుబలార్తశ్చ బహుదోషోఽతివిశ్రుతః.
ఆమోఽపి స్తంభనీయస్స్యాత్పాచనాన్మరణం భవేత్.

తా. బాలురు, వృద్ధులు, వీరికిని, వాత, పిత్త, దోషంబులు గలవారికిని, ధాతుక్షయము, దౌర్బల్యము, ఇవి గలిగియుండుటచే ననేకదోషంబులు జనించియుండుగాన ఆమమును బంధింపవలయు. ఇట్లుజేయక పాచనంబునకిచ్చిన మరణంబు గలుగు.

శ్లో. కిరాతాబ్దామృతావిశ్వచందనోశీరవత్సకైః
శోభాతిసారశమనం విశేషాజ్జ్వరనాశనమ్.

తా. నేలవేము, తుంగగడ్డలు, తిప్పతీగ, శొంఠి, శ్రీగంధపుచెక్క, వట్టివేరు, కొడిశవిత్తులు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన, శోభాతిసారములు, జ్వరములు, ఇవి నశించు.

శ్లో. సల్లకీ బదరీ జంబూ ప్రియాళ్వామ్రార్జునత్వచః
పీతాః క్షీరేణ మధ్వాఢ్యాః పృథక్శోణితనాశనః.

తా. అందుగపట్ట, రేగుపట్ట, నేరేడుపట్ట, చారపట్ట, మామిడిపట్ట, మద్దిపట్ట, వీటిలో దేనినైనను, ఆవుపాలలో దంచి రసముదీసి యందు తేనవేసి త్రాగిన రక్తాతిసారము హరించు.

శ్లో. జంబ్వామ్రామలకీనాం చ పల్లవైశ్చ రసో జయేత్
మధ్వాజ్యక్షీరసంయుక్తో రక్తాతీసారనాశనః.

తా. నేరేడు, మామిడి, నెల్లి, వీటిచిగుళ్లను చక్కగ దంచి రసముదీసి అందు తేనె, నెయ్యి, పాలు, ఇవి కలిపి పుచ్చుకొనిన రక్తాతిసారము హరించు.

శ్లో. పుటపాకేన విపచేత్సుపక్వం దాడిమీఫలమ్
తద్రసో మధుసంయుక్తస్సర్వాతీసారనాశనః.

తా. చక్కగపండిన దాడిమఫలంబునైనను, దాని చిగుళ్ళనైనను దెచ్చి వస్త్రంబున మూటగట్టి దానిపై పేడ, మన్ను, ఇవిపొదిగి కుమ్ములోవేసి యుడికించి పిదప యందలి రసమును పిండుకొని అందు తేనెకలిపి త్రాగిన అతిసారంబులన్నియు నశించు.

శ్లో. చూర్ణం కించిద్ఘృతాభ్యక్తం శుంఠ్యా ఏరండజైర్దళైః
వేష్టితం పుటపాకేన విపచేన్మందవహ్నినా.
తత ఉద్ధృత్య తచ్చూర్ణం గ్రాహ్యం ప్రాతస్సితాసమమ్
తేన యాంతి శమం పీడా ఆమాతీసారసంభవాః.

తా. శొంఠిచూర్ణములో కొంచము నెయ్యిబోసి ముద్దజేసి యాముద్దను ఆముద పాకులో మూటగట్టి దానిని పేడ, మన్ను, వీటిలో పొదిగి కుమ్ములోవేసి యుడికించి యందుండిదీసి దానికిసమముగ శర్కర కలిపి ప్రాతఃకాలంబున రేగుబండంత సేవించిన ఆమాతీసారములు నశించు.

శ్లో. గుడేన ఖాదయేద్బిల్వం రక్తాతీసారనాశనమ్
ఆమశూలవిబంధఘ్నం కుక్షిరోగవినాశనమ్.

తా. మారేడుపండు గుజ్జుకుసమముగ బెల్లమును జేర్చి ప్రాతస్సాయంకాలముల యందు ఉశిరికాయంత సేవించిన రక్తాతిసారము, ఆమశూల, అవష్టంభనము, కుక్షిరోగము, ఇవియన్నియు హరించు.

శ్లో. పీత్వా శతావరీకల్కం పయసా క్షీరభుగ్జయేత్
రక్తాతిసారం పీత్వా వా తథా సిద్ధం ఘృతం నరః.

తా. చల్లపిల్లిగడ్డలను దంచి రసముదీసి దీనికి సమముగ పాలుబోసి చక్కగ కాచి త్రాగినను, చల్లపిల్లిగడ్డలరసములో నెయ్యిబోసి రసముచుండువరకు కాచి యందొకతులము సేవించినను, రక్తాతిసారము హరించు. యిందుకుపథ్యము:— పాలుఅన్నమును భుజింపవలయు.

శ్లో. గుదదాహే ప్రపాకే వా పటోలమధుకాంబునా
సేకాదికం ప్రశంసంతి ఛాగేన పయసాథవా.

తా. చేదుపొట్ల, అతిమధురము, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి అందు వస్త్రంబును తడిపి కించిదుష్ణముగ ఆసనమున ఒత్తడముపేయుటయగాక నాకషాయంబుచే ఆసనమును కడుగుచుండినను, లేక, మేకపాలును కాగబెట్టి యదేప్రకారము

ఆసనమున కాపడము వేసినను, అతిసారముచే జనించిన గుదవ్రణము, గుదసంతాపము ఇవి మానును.

శ్లో. కల్కస్తిలానాం కృష్ణానాం శర్కరాద్యక్షభాగికః
అజేన పయసా పీతస్సద్యోర్రక్తం నియచ్ఛతి.

తా. నల్లనువ్వులపిండి ౧ భాగము, శర్కర ౧¼ భాగము, మేకపాలు నాలుగు భాగములు, ఈతీరున వీటినన్నిటిని నొకటిగజేర్చి కాచి త్రాగిన రక్తాతిసారము హరించు.

శ్లో. మధ్యం లీఢ్వాకపిత్థస్య సవ్యోషక్షౌద్రశర్కరమ్
కట్ఫలం మధుయుక్తం వా ముచ్యతే జఠరామయాత్.

తా. వెలగపండుగుజ్జు, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, తేనె, చక్కెర, వీటిని సమముగ మర్దించి ముద్దజేసి తగుమాత్రము భక్షించినను, లేక కాయఫలమును చూర్ణముజేసి యందు తేనెకలిపి సేవించినను, జఠరాగ్ని సంబంధమగు ఆమదోషము హరించు.

శ్లో. కర్షోన్మితా తుగాక్షీరీ చాతుర్జాతం త్రికర్షకమ్
యవానీ ధాన్యకా జాజీ గ్రంథి వ్యోషపలాంశకమ్.
ఫలాని దాడిమాన్యష్టౌ సితాయాశ్చైకతః కృతమ్
గుణైః కపిత్థాష్టకవచ్చూర్ణయేద్దాడిమాష్టకమ్.

తా. వెదురుప్పు ౧ తులము, లవంగపట్ట ¼ తులము, లవంగపత్రి ¼ తులము, ఏలకులు ¼ తులము, నాగకేసరములు ¼ తులము, ఓమము, దనియాలు, జీలకర్ర, మోడి, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, ఇవియన్నియుం ౪ తులములు, దాడింబపండు ౮ తులములు, ఈతీరున వీటినన్నిటిని చూర్ణముజేసి యందు ౩౨ తులముల చక్కెర కలిపి ఆచూర్ణంబున నొకతులము సేవించిన జఠరాగ్నిసంబంధమగు ఆమదోషము హరించు. (ఇది దాడిమాష్టకచూర్ణము.)

అతిసారములకు రసచికిత్సలు.

శ్లో. హింగులం వత్సనాభం చ టంకణం మరిచం కణాః
మర్దయేదహిఫేనేన రసో హ్యానందభైరవః.

తా. శుద్ధిచేసిన ఇంగిలీకము, శుద్ధిచేసిన వసనాభి, శుద్ధిచేసిన వెలిగారము, మిరియాలు, పిప్పళ్లు, శుద్ధిచేసిన నల్లమందు, వీటిని సమభాగములుగ ఖల్వమున నునిచి కొడిశపట్టకషాయముచే చక్కగ మర్దించి గురిగింజలంత ప్రమాణముగ మాత్రలుజేసి నీడన యెండించవలయు. (ఇది ఆనందభైరవరసము.)

శ్లో. గుంజైకం వా ద్విగుంజం వా బలం జ్ఞాత్వా ప్రయోజయేత్
మధునా లేహయేచ్చాను కుటజస్య త్వచాపలమ్
చూర్ణితం కర్షమాత్రం తు త్రిదోషోత్థాతిసారజిత్.

తా. మఱియును ఈ ఆనందభైరవమాత్రలలో ౧ లేక ౨ మాత్రలను దేహబలంబును, వ్యాధిబలంబును, నెఱింగి తేనెతో నైనను, ఒకపలము కొడిశపట్టచూర్ణములో నైనను, సేవించిన త్రిదోషములచే జనించిన అతిసారములు హరించు. (ఇవి ఆనందభైరవ రసగుణములు.)

(ప్రకారాంతరమ్)

శ్లో. జాతీఫలం సైంధవహింగుళం చ వరాటశుంఠీవిషహైమబీజమ్
సపిప్పలీకం వటికాంచ కుర్యాద్గుంజాప్రమాణా జఠరామయఘ్నీ.
నిహంతి వాతం కఫశూలమాత్ర
మామాతిసారం గ్రహణీవికారమ్
నిహంతి శుష్కం సితయా సమేతం
రసోయమానంద ఇతి ప్రదిష్టః.

తా. జాజికాయ, సైంధవలవణము, శుద్ధిచేసిన ఇంగిలీకము, గవ్వలభస్మము, శొంఠి, శుద్ధిచేసిన వసనాభి, శుద్ధిచేసిన నల్లఉమ్మెత్తవిత్తులు, పిప్పళ్లు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు కొడిశచక్కకషాయముబోసి ఖల్వమున చక్కగ మర్దించి గురిగింజంతప్రమాణము మాత్రలుజేసి నీడనయెండించి అందొకమాత్రను శర్కరతో భక్షించిన వాతము, శ్లేష్మము, శూలము, ఆమాతిసారము, సంగ్రహణి, యోనిరోగము, ఇవియన్నియు నశించు. (ఇది ఆనందభైరవరసము.)

శ్లో. జాతీఫలం సర్పఫేనం టంకం గంధకజీరకే
ఏతాని సమభాగాని బాలదాడిమజీరకైః
పేషయేత్తేన కల్కేన పూరయేద్దాడిమీఫలమ్
అంగారే తచ్చ గోధూమచూర్ణే నాలేపితం పచేత్
అతిసారస్తంభనం స్యాత్పరం దీపనపాచనమ్.

తా. జాజికాయ, శుద్ధిచేసిన నల్లమందు, శుద్ధిజేసిన వెలిగారము, శుద్ధిచేసిన గంధకము, జీలకఱ్ఱ, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి దీనికి సమముగ లేత దాడిమ విత్తులనువైచి ఖల్వమున మర్దించి ముద్దగజేసి యీముద్దను విత్తులుదీసిన దాడిమచిప్పల యందునిచి దానిపై గోధుమపిండిపొదిగి కుమ్ములోవేసి యుడికించి, సాంగశీతలమున దీసి దానిని ఖల్వమునందునిచి చక్కగమర్దించి రెండుగురిగింజలంతేసి మాత్రలుజేసి నీడనయెండించి దేహతత్త్వము నెఱింగి యందొకమాత్రనైనను, రెండుమాత్రలనైనను,

భక్షించిన సర్వాతిసారంబులు హరించి దీపనపాచనములును గలుగు. (ఇది అతిసార స్తంభనమాత్రలు)

శ్లో. అతిసారే జ్వరే చైవ రక్తపిత్తే దృగామయే
ఆదౌ న ప్రతికుర్వీత వ్యాధివేగో హి దుస్తరః.

తా. అతిసారము, జ్వరము, రక్తపిత్తము, నేత్రరోగము, ఇవి జనించునపుడు చికిత్స జేయం జనదు. ఇటులచేసిన నవి ప్రబలంబులై చికిత్స జేయుంట కనర్హంబులగు.

ఇట్లు అతిసారరోగచికిత్స ముగిసెను.

సంగ్రహణీరోగలక్షణము.

శ్లో. అతీసారే నివృత్తేఽపి మందాగ్నే రహితాశినః
భూయస్సందూషితో వహ్నిర్గ్రహణీమభిదూషయేత్.
పక్వం వాసరుజం పూతిముహుర్బద్ధం ముహుర్ద్రవమ్
గ్రహణీరోగమాహుస్తమాయుర్వేదవిదో జనాః.

తా. అతిసారము నివృత్తియైనను అగ్నిమాంద్యము గలిగియుండుగాన నపథ్యము గావింపం జనదు. అటుల నపథ్యంబొనర్చిన, మరియు నత్యంతముగ అగ్ని నశించు. ఇటుల అగ్ని నశించుటవలన పిత్తధరయనునాడికి వైకల్యము గలిగినందుచే ఆ నాడిగతదోషము భక్షించినఅన్నమును పక్వాపక్వముగను, దుర్గంధముగను, నొకసమయంబున మలమును బద్ధగింపుచును, మరియొకసమయమున ద్రవముగను, మరల బద్ధగింపుచును, ద్రవముగను, ఆసనమున వ్యథను గలుగంజేయుచును. ఆమముతోడ బైటవెడలంజేయు. దీనినే ఆయుర్వేదవేత్తలు గ్రహణీరోగ మనియెదరు.

శ్లో. ఏకైకశస్సర్వశశ్చ దోషైరత్యర్థముచ్ఛ్రితైః
సా దుష్టా బహుశో ముక్తమామమేవ విముంచతి.

తా. మరియు నాపిత్తధర యనునాడి ఒక్కొక ధాతుదోషంబులతోనైనను, అనేకధాతువుల దోషంబులతోనైనను, గలిసి మిగులవృద్ధిజెంది ధాతుప్రదుష్టమై పలుమారు ఆమమునే బైటవెడలింపం జేయుచుండు.

శ్లో. గ్రహణీమాశ్రితం దోషమజీర్ణవదుపాచరేత్
అతిసారోక్తవిధినా తస్యామామం విపాచయేత్.

తా. గ్రహణిని నాశ్రయించుకొనియుండెడి దోషంబులకు అజీర్ణమునకు జెప్పబోయ్యెడి చికిత్సలనే జేయవలయు. సంగ్రహణులయందు ఆమమును పక్వముజేయుటకై అతిసారమునకు జెప్పియుండెడి చికిత్సలనే జేయవలయు.

సంగ్రహణీచికిత్స.

శ్లో. శుంఠీ సముస్తాతివిషాంగుడూచీంపి జెజ్జలేనక్వథితాంసమాంశామ్
మందానలత్వే సతతామవాతే సామానుబంధే గ్రహణీగదే చ.

తా. శొంఠి, తుంగగడ్డలు, అతివస, తిప్పతీగ, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన మందాగ్ని, ఆమవాతము, ఆమయుక్తమగు సంగ్రహణీ, ఇవియన్నియుం హరించు.

శ్లో. చూర్ణం చవ్యకచిత్రశ్రీవిశ్వభేషజనిర్మితమ్
తక్రేణ సహితం హంతి గ్రహణీం దుఃఖకారిణీమ్.

తా. చవ్యము, చిత్రమూలము, మారేడుపండు, శొంఠి, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి మజ్జిగలో కలిపి పుచ్చుకొనిన ఘోరంబగు సంగ్రహణి సగా నశించు.

శ్లో. రుచకాగ్నిమరిచానాం చూర్ణం తక్రేణ సేవితమ్
గ్రహణ్యుదరగుల్మార్శః క్షున్మాంద్యప్లీహనాశనమ్.

తా. పాదరలవణము, చిత్రమూలము, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి మజ్జిగలో కలిపిపుచ్చుకొనిన, సంగ్రహణి, ఉదరరోగము, గుల్మము, మూలవ్యాధి, అగ్నిమాంద్యము, ప్లీహము, ఇవియన్నియుం హరించు.

శ్లో. ఆమ్రమామ్రాతకం జంబూత్వక్కషాయే పచేద్భిషక్
యవాగూం శాలిభిర్యుక్తాం భుక్త్వా తాం గ్రహణీం జయేత్.

తా. మామిడిపట్ట, అంబాళపుపట్ట, నేరేడుపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు వరిబియ్యమువైచి గంజిగ కాచి త్రాగిన సంగ్రహణి నివృత్తి యగు.

శ్లో. భల్లాతకం త్రికటుకం త్రిఫలాలవణత్రయమ్
అంతర్ధూమం ద్విపలికం గోపురీషాగ్నినా దహేత్.
సక్షారస్సర్పిషా పీతో భోజ్యో వాప్యవచూర్ణితః
హృద్రోగపాండుగ్రహణిగుల్మోదావర్తశూలనుత్.

తా. జీడిగింజలు, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక్కాయలు, తానికాయలు, నెల్లిపరుగు, సైంధవలవణము, పాదరలవణము, ఉప్పు, ఇవి దినుసుకు నొక్కొక తులము, కరుధూపము, ౨ పలములు ఇటుల వీటినెల్ల చూర్ణముచేసి యొకపాత్రయందునిచి దానిమూతిని మరియొక పెంకుతో మూసి చీలమన్ను లేపనముజేసి అడవిపిడకలలో పుటమువేసి సాంగశీతలమున నాక్షారమును గ్రహించి ఖల్వమున నూరి దేహశక్త్యమునెఱింగి ఒకవరహాయెత్తుకు మించకుండునట్టుల సేవించినను; లేక నాక్షారంబును

మాత్రము సేవించినను, హృద్రోగము, పాండురోగము, గ్రహణి, గుల్మము, ఉదావర్తము, శూల, ఇవియన్నియును నశించు. (ఇది భల్లాతకాదిక్షారము.)

శ్లో. చిత్రకం పిప్పలీమూలం ద్వౌ క్షారౌ లవణాని చ
వ్యోషం హింగ్వజమోదం చ చవ్యమేకత్ర చూర్ణయేత్.
గుటికా మాతులుంగస్య దాడిమస్య రసేన వా
కృతా విపాచయత్యామం దీపయత్యాశు చానలమ్.

తా. చిత్రమూలము, మోడి, సర్జక్షారము, యవక్షారము, ఉప్పు, సైంధవలవణము, పాదరిలవణము, శొంఠి, పిప్పలి, మిరియాలు, ఇంగువ, ఓమము, చవ్యము, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి యందు మాదీఫలపురసంబునైనను, దాడిమఫలరసంబునైనను బోసి నూరి రేగుపండంతమాత్రలుజేసి నీడనగొండించి దేహతత్త్వము నెఱింగి భక్షించిన ఆమము పక్వంబై మందాగ్నిహరించి దీపనము గలుగు.

శ్లో. గ్రహణీదోషిణాం తక్రం దీపనం గ్రాహి లాఘవాత్
పథ్యం మధురపాకిత్వాన్న చ పిత్తప్రకోపనమ్.

తా. ఆవుమజ్జిగ పథ్యకారిగను, లఘువుగను, మధురముగను, నుండుటయేగాక పిత్తమును శాంతిచేయందగినదిగ నుండుటచే గ్రహణీరోగులు సాయావుమజ్జిగను గ్రహింపవలయును. ఇటులజేసిన గ్రహణులు నశించి అగ్నిదీపనము గలుగు.

శ్లో. బిడం యవానీం విష్టంభే పిబేదుష్ణేన వారిణా.

తా. బిడాలవణము, ఓమము, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి ఉష్ణోదకముతో పుచ్చుకొనిన మలబద్ధకము నశించు.

సంగ్రహణులకు రసచికిత్సలు.

శ్లో. హింగులం మరిచం గంధం పిప్పలీటంకణం విషమ్
కనకస్య చ బీజాని సమాంశం విజయాద్రవైః.
మర్దయేద్యామమాత్రం తు చణమాత్రా వటీకృతా
భక్షణాద్గ్రహణీం హంతి రసః కనకసుందరః
అగ్నిమాంద్యం జ్వరం తీవ్రమతిసారం చ నాశయేత్
దధ్యన్నం దాపయేత్పథ్యం తథా తక్రోదనం చరేత్.

తా. శుద్ధిచేసిన ఇంగిలీకము, మిరియాలు, శుద్ధిచేసిన గంధకము, పిప్పళ్లు, శుద్ధిచేసిన వెలిగారము, శుద్ధిచేసిన వసనాభి, శుద్ధిజేసిన నల్లఉమ్మెత్తవిత్తులు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి భంగికల్లీలకషాయముబోసి ౧ ఝాము ఖల్వమున మర్దించి శనగ

లంత మాత్రలుచేసి నీడనయెండించి అందొకమాత్రను భక్షించిన, సంగ్రహణి, అగ్ని మాంద్యము, తాపజ్వరము, అతిసారము, ఇవియన్నియుం హరించు. ఇందుకుపథ్యము:— పెరుగన్నంబుసైనను, మజ్జిగన్నంబుసైనను భక్షింపవలయుం. (ఇది కనకసుందరరసము.)

శ్లో. శుద్ధైః కపర్దవరాటకైర్గణనయా భల్లాతకాం స్తత్సమా
న్ప్రోతాన్ప్రబ్బులకంటకైర్లఘుపుటైః పక్వాంఘ్రిభాగం రసమ్
లేలీనేన సమం విమూర్ఛ్య విజయాసప్తానుభావ్యం శివ
ప్రోక్తోఽయం గ్రహణీకవాటకరసస్త్రివల్లకస్త్వౌషధః.

తా. * శుద్ధిజేయబడిన తెల్లగవ్వలకైనను శంఖములకైనను సమముగ జీడిగింజ లనుంచుకొని ఆజీడిగింజలను తుమ్మముండ్లచే తూట్లుపొడిచి యాగవ్వలను జీడిగింజలను కగుపైన కుండయందునిచి దానిమూతిని పెంకుచేగప్పి చీలమన్ను లేపనముజేసి లఘుపు టముజేసిన నవి భస్మంబగు. ఈభస్మంబును గ్రహించి ఇందుకు నాలవభాగము శుద్ధిచేసిన పాదరసము, శుద్ధిజేసిన గంధకము, వీటినిగలిపి అన్నిటిని నొకటిగజేర్చి నూరి పిదప భంగి కల్లిలకషాయములో ౭ పర్యాయములు భావనజేసి ఖల్వమున మర్దించి మూడువల్లముల యెత్తు మాత్రలుజేసి నీడయెండించి అందొకమాత్రను దేహతత్వమునెఱింగి పుచ్చు కొనిన అగ్నిమాంద్యము, తాపజ్వరము, అతిసారము, సంగ్రహణి, ఇవియన్నియుం హరించునని జగద్రక్షకుడగు పరమేశ్వరుడు వచించె. ఇందుకు పథ్యము:— పెరుగన్న ముసైనను, మజ్జిగన్నముసైనను, భక్షింపవలయుం (ఇది సంగ్రహణీకవాటకరసము.)

ఇట్లు సంగ్రహణీచికిత్స ముగిసెను.

---

† అర్శోరోగలక్షణము.

శ్లో. పృథగ్దోషైస్సమస్తైశ్చ శోణితాత్సహజాని చ
అర్శాంసి షట్ప్రకారాణి విద్యాద్గుదవళిత్రయే.
ప్రసారిణీ సర్జనీ చ గ్రాహికేతి వళీత్రయమ్

తా. వాత, పిత్త, శ్లేష్మముల ప్రత్యేకదోషములచేనైనను, లేక, ద్వంద్వము, సన్నిపాతము, రక్తము, వీటిదోషంబులచేనైనను, అర్శోరోగము జనించు. మరియుం నీఅర్శస్సు ప్రసారిణి, గ్రహణి, సర్జనీ అనుమూడువళులతో గూడియుండు.

శ్లో. గుదాదాహం కురాస్తేస్యుస్సహజాశ్శోణితోద్భవాః.

---

* గవ్వలను నొకదినము నిమ్మపండ్లరసములో నానబెట్టిన నవి శుద్ధియగు.

† ఇదియ మూలవ్యాధి.

తా. మఱియు నీరక్తార్శస్సున గుదస్థానంబునందలి వళులయందు మొలకలు గలిగి రక్తము స్రవింపుచుండు.

శ్లో. ఏకదోషా బాహ్యవళిస్సాద్యా వన్యాస్త్వసాధ్యకాః.

తా. ఒకదోషముచే జనించి బైటవెడలిన వళులుగలిగియుండెడి అర్శోరోగము సాధ్యంబనియు, తక్కినవి యసాధ్యంబులనియు నెఱుంగవలయు.

శ్లో. అర్శోతిసారగ్రహణీవికారాఃప్రాయేణచాన్యోన్యనిదానభూతాః
శాంతేఽనలే సంతి వసంతి దీప్తే రక్షేదతస్తేషు విశేషతోఽగ్నిమ్.

తా. మూలవ్యాధి, అతిసారము, సంగ్రహణి, ఇవి యొకటినినొకటి ఆశ్రయించి జనించు. ఇవి జనించుట కగ్నిమాంద్యము కారణముగాన అగ్నిని ప్రజ్వలింపంజేసెడి యౌషధంబుల సేవింపవలయు.

శ్లో. దుర్నామ్నాం సాధనోపాయశ్చతుర్ధా పరికీర్తితాః
భేషజక్షారశస్త్రాగ్నిసాధ్యత్వం యాప్యముచ్యతే.

తా. ఈ అర్శోరోగంబునకు ఔషధము, క్షారము, శస్త్రము, అగ్ని, యీ నాలుగువిధంబులగు నుపచారంబులం జేయవలయు. ఇటులజేసిన నవి శమించు.

అర్శోరోగచికిత్స.

శ్లో. తిలభల్లాతకం పథ్యా గుడశ్చేతి సమాంశకమ్
దుర్నామశ్వాసకాసఘ్నం ప్లీహపాండుజ్వరాపహమ్.

తా. నువ్వులు, * శుద్ధిజేసిన జీడిగింజలు, కరక్కాయలు, బెల్లము వీటిని సమభాగములుగ నూరి రేగుగింజంతమాత్రలు జేసి అందొకమాత్రను దేహతత్వమునెఱింగి భక్షించిన మూలవ్యాధి, శ్వాస, కాసలు, ప్లీహము, పాండు, జ్వరము, ఇవియన్నియు హరించు.

శ్లో. కృష్ణాశిరీషబీజార్కక్షీరైస్సామరసైంధవైః
హారిద్రాబ్ధిఖుత్ఖువిడ్గుంజాగోమూత్రైః పిప్పలీయుతైః
ఏతల్లేపత్రయం యోజ్యం శీఘ్రమర్శోవినాశనమ్.

తా. జటామాంసి, దిరిశనపువిత్తులు, దుప్పికొమ్ము, సైంధవలవణము, పసపు, జింకపెంటికలు, గురిగింజలు, పిప్పళ్ళు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు

* జీడిగింజలను గోమయముతో నుడికించిన నవి శుద్ధియగు. ఇటుల శుద్ధిచేసిన జీడిగింజలనే సర్వత్ర గ్రహింపవలయు.

జిల్లేడుపాలు, గోమూత్రముబోసి చక్కగనూరి మూడుపూటలును ఆసనమునందలి మొలకలకు లేపనముజేసిన మూలవ్యాధులు శీఘ్రింబుగ నశించు.

శ్లో. గుడేనశుంఠీమథవోపకుల్యాం పథ్యాంతృతీయామథ దాడిమం వా
ఆమేష్వజీర్ణేషు గుదామయేషు వర్చోవిబంధేషు చ నిత్యమిష్టమ్.

శొంఠి, పిప్పళ్లు, కరక్కాయలు, దాడిమకాయబెరడు, వీటిలో దేనినైనను బెల్లముతో నూరి భక్షించిన ఆమము, అజీర్ణము, మూలవ్యాధి, మలబద్ధము, ఇవి యన్నియు హరించు.

శ్లో. జ్యోతిష్కబీజకల్కేన లేపో రక్తార్శసాం హితః.

తా. మాల్కంగణీవిత్తులను దంచి ఉదకముబోసి నూరి ఉడికించి హితోష్ణముగ రక్తముస్రవించెడి మూలవ్యాధులకు లేపనముజేసిన నవి నివృత్తియగు.

శ్లో. స్నుహ్యగ్నిలాంగలీదంతిమూలైర్లేపోర్శసాం హితః.

తా. చిత్రమూలము, చన్నచర్లగడ్డ, నేలదంతివేరు, వీటిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి దీనిని బొంతజెముడుపాలచే నూరి ఆసనమునందలి మొలకలకు లేపనముజేసిన నవి నశించు.

శ్లో. సౌరణం కందమాదాయ పుటపాకేన పాచయేత్
సతైలగుడసంయుక్తో రసశ్చార్శోవికారనుత్.

తా. అడవికందగడ్డలకు తడివస్త్రమునుచుట్టి దానిపై పేడ, మన్ను, వీటిని లేపనముజేసి కుమ్ములోవేసి యుడికించి అం దావాలతైలము, బెల్లము, వీటిని సమభాగములుగజేర్చి నూరి భక్షించిన మూలవ్యాధులు నశించు.

శ్లో. అపామార్గస్య బీజానాం కల్కస్తండులవారిణా
పీతో రక్తార్శసాం నాశం కురుతే నాస్తి సంశయః.

తా. ఉత్తరేణివిత్తులను బియ్యపుకడుగుతో నూరి యుడికించి పుచ్చుకొనిన రక్తముస్రవించెడి మూలవ్యాధులు నిస్సంశయముగ హరించు.

శ్లో. విదారీమూలకల్కేన తిలకల్కం తు యోజయేత్
మధుక్షీరయుతః కుర్యాద్రక్తాతీసారనాశనమ్.

తా. నేలగుమ్ముడుగడ్డ, నువ్వులు, వీటిని సమభాగములుగ దంచి ఆవుపాలతో నూరి కల్కముజేసి అందు తేనెకలిపి పుచ్చుకొనిన రక్తముస్రవించెడి మూలవ్యాధులు నతిశీఘ్రింబుగ నశించు.

శ్లో. నవనీతతిలైః కల్కో జేతా రక్తార్శసాం మతః
నవనీతసితానాగకేసరైశ్చాపి తద్విధః.

తా. సువ్వులకుసమముగ ఆవువెన్నను జేర్చి నూరి భక్షించినను, లేక నాగకేసరములను చూర్ణముచేసి దానికిసమముగ ఆవువెన్న, చకక్కెర వీటిని జేర్చినూరి భక్షించినను, రక్తముస్రవించెడి మూలవ్యాధులు నశించు.

శ్లో. అర్కం పయస్సుధాకాండం కటుకాలాబుపల్లవాః
కరంజో బస్తమూత్రేణ లేపనం శ్రేష్ఠమర్శసామ్.

తా. బొంతజెముడుచిగుళ్లు, కటుకరోహిణి, చేదుసొరచిగుళ్లు, కానుగవిత్తులు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు జిల్లేడుపాలు, మేకమూత్రముబోసి నూరియుడికించి సుఖోష్ణముగ మూలవ్యాధులకు లేపనముజేసిన నవి హరించు. ఇది మూలవ్యాధులకు మిగుల శ్రేష్ఠమైనలేపనముగ నున్నయది.

శ్లో. కటుతుంబ్యాస్తథా దంత్యాశ్శకృచ్ఛ కుక్కుటస్య చ
ముసల్యాశ్చాశ్వగంధాయాశ్చిత్రకస్య చ యత్నతః.
మూలైస్తుల్యైః కృతం చూర్ణమర్కక్షీరేణ భావయేత్
స్నుహిక్షీరేణ మతిమాన్వారిణా పరిపేషయేత్.
వస్త్రవర్త్యా గుదం తేన సమాలిప్య సమంతతః
గుదే వినిక్షిపేద్యత్నాత్ప్రాతస్సాయం చ బుద్ధిమాన్.
వేదనా చ భవేత్తీవ్రా వహ్నినా స్వేదయేద్ధ్రువమ్
నోపశామ్యేత్తదా తేన తదా చైవోష్ణవారిణి.
వినివేశ్య గుదం తిష్ఠేద్వేదనాశమకారణాత్
అద్యాద్వృష్యమథాన్నం చ శిశిరం జలమాపిబేత్
గుదజానాం వినాశార్థం సప్తాహం తు సమాహితః
విధిమేవం ప్రకుర్వీత గతశంకస్తు మానవః.

తా. చేదుసొరచిగుళ్లు, దంతివేరుపట్ట, యెండిన చల్లపిల్లిగడ్డలు, పెన్నేరుగడ్డ, చిత్రమూలము, వీటిని సమభాగములుగ చూర్ణముగానించి అందు కోడిమలమువేసి కలిపి దానిని జిల్లేడుపాలు, బొంతజెముడుపాలు, వీటిచే వెవ్వేరుగ భావనజేసి యందుదకముబోసి నూరి వస్త్రమునకు పట్టించి ప్రాతస్సాయంకాలములయందు ఆసనమునకు లేపనముచేసినను, లేక దానిని వస్త్రమునకు పట్టించి వత్తిజేసి ఆసనంబున నెక్కించినను, మూలవ్యాధులు నశించు. ఇటులచేయుటచే నధికముగ మంటలుగలిగెనేని ఉష్ణోదకము మొదలగువాటిచే కాపడమువేయవలయు. ఇటులచేసియు నామంట శాంతిబొందకుండెనేని మనుజుడు కూర్చుండదగినపాత్రయం దుష్ణోదకముబోసి యందొకింతసేపు రోగిని కూర్చుండబెట్టిన నది శమించు. పిదప మధురము, మృదువు, మనస్సునకింపుగలపదార్థ

అన్నముసు భుజించి, శీతోదకంబును త్రాగవలయును. ఇటుల భయరహితుడై సప్తదినంబులు గావించిన మూలవ్యాధులు నశించు.

శ్లో. గుంజాసూరణకూశ్మాండబీజైర్వర్తి స్తథాగుణా.

తా. గురిగింజలు, అడవికంద, బూడిదెగుమ్మడు, లేక, దీనివిత్తులు, వీటిని సమభాగములుగ దంచి ఆ ముదకముబోసి నూరి వస్త్రమునకు పట్టించి ఆసనమునకు వేసినను లేక, వత్తిజేసి ఆసనమునం దెక్కించినను మూలవ్యాధులు హరించు.

శ్లో. నృకేశాస్సర్పనిర్మోకం వృషదంశస్య వర్మ చ
అర్కమూలం శమీపత్ర మర్శోభ్యో ధూపనం హితమ్.

తా. మనుష్యులవెంట్రుకలు, పాముకుబుసము, పిల్లిచర్మము, జిల్లేడువేరు, జమ్మిఆకు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి ఆసనమునకు పొగవేసిన మూలవ్యాధికి హితంబుగనుండు.

శ్లో. స్నుహీక్షీరనిశాలేప స్తథా గోమూత్రకల్కితః
యోజితో గోభవక్షీరవహ్నిమూలావచూర్ణితమ్.
పిబం స్తదేవ తేనైవ భుంజానో గుదజాంకురాన్.

తా. పసపుపొడియందు బొంతజెముడుపాలు, గోమూత్రముబోసి నూరి లేపనముజేసినను, లేక, చిత్రమూలమును చూర్ణముజేసి యందావుపాలుబోసి కలిపి త్రాగినను, మూలవ్యాధియందలి మొలకలు హరించు. ఇందుకు పథ్యము.—— పాలన్నము భుజింపవలయును.

శ్లో. పిబేదహరహస్తక్రం నిరన్నో వాతనాశతః
సప్తాహం వా దశాహం వా మాసార్ధం మాసమేవ వా.
బలకాలవికారజ్ఞో భిషక్తక్రం ప్రయోజయేత్.

తా. వాతార్శస్సుగలవాని దేహతత్త్వము నెఱింగి ప్రాణంబులకు విరోధము గలుగకుండునటుల ౭, ౧౦, ౧౫, ౩౦, యీదినములలో రోగి తాళుపర్యంతము అన్నమునుబెట్టక మజ్జిగను త్రాగించుచుండిన వాతార్శస్సు హరించు.

శ్లో. గౌరీపాషాణకర్షైకం స్నుహీకాండే వినిక్షిపేత్
పాచయేత్పుటపాకేన తత ఉద్ధృత్య యత్నతః.
రేవాచినీచకుష్ఠం చ కల్కీకృత్య త్రయం సమమ్
లేపయే త్తేన అర్శాంసి నివార్యంతే న సంశయః.

తా. బొంతజెముడుదుంపను తొఱ్ఱజేసి యందొకతులము గౌరీపాషాణము నునిచి, దానికి చీలమన్ను లేపనముజేసి పుటపాకముచే పక్వముజేసి సాంగశీతలమున

గ్రహించి దానికిసమముగ రేవలచిన్ని, కోష్ఠు, వీటినిజేర్చి బొంతజెముడుపాలచే చక్కగనూరి మూలవ్యాధిమొలకలకు లేపనముజేసిన నవి నిస్సంశయముగ హరించు.

శ్లో. దగ్ధ్వా న్యగ్రోధపత్రాణి తైలేన సహ లేపయేత్.

తా. పండు మఱ్ఱిఆకులనుగాల్చి భస్మముజేసి దానిని నువ్వులనూనెతోనైనను లేక ఆవనూనెతోనైనను మూలవ్యాధులకు లేపనముజేసిన నవి నశించు.

శ్లో. త్వచవిచిత్రకమూలస్య పిష్ట్వా కుంభే ప్రలేపయేత్
తక్రం వా దధి వా తత్ర జాతమర్శోహరం పిబేత్.

తా. చిత్రమూలపువేరుపట్టను నుదకముచే ఖల్వమున చక్కగ మర్దించి యొక కొత్తకుండలో దళముగ లేపనముజేసి యందు పెఱుగునైనను మజ్జిగనైనను బోసియుంచి పిదప దానిని మూలవ్యాధిపీడితులు పానంబొనర్చిన నామూలవ్యాధులు హరించు.

శ్లో. గుడవ్యోషవరావేల్లతిలారుష్కరచిత్రకైః
అర్శాంసి హంతి గుటికా త్వగ్వికారం చ శీలితా.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక్కాయలు, తానికాయలు, సెల్లివరుగు, వాయుంవిళంగములు, నువ్వులు, జీడిగింజలు, చిత్రమూలము, వీటిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి యందు బెల్లమువేసి నూరి రేగుపండంతమాత్రలుజేసి భక్షించిన మూలవ్యాధులు, చర్మమునందు వ్యాపించియుండెడిరోగములు ఇవియన్నియు నివృత్తి యగు.

శ్లో. అరళుత్వగ్వహ్నిసురేంద్రయవా
న్బిరిబిల్వససైంధవశుంఠియుతాత్
మధితేన పిబేద్వ్యది సప్తదిన
మర్శాంసి పతంతి సమూలమరమ్.

తా. పెద్దమానిపట్ట, లవంగపట్ట, చిత్రమూలము, కొడిశవిత్తులు, కానుగవిత్తులు, సైంధవలవణము, శొంఠి, వీటిని సమభాగములుగ చూర్ణముగావించి యందు చిక్కని మజ్జిగవైచి కలిపి ౭ దినములు పుచ్చుకొనిన మొలకలూడిపడి మూలవ్యాధులు హరించు.

శ్లో. కాంచనీ విషపాషాణం యవక్షారం చ హింగులమ్
జలే పిష్ట్వా న్యసేద్గుహ్యే ఏవం కుర్యాద్దినత్రయమ్.
క్షీరస్వేదం తథా కుర్యాత్క్షీరాహారీ ఘృతౌదనమ్
అర్శోరోగం నిహంత్యాశు సిద్ధం రోగ ఉదాహృతః.

తా. పసపు, పాషాణము, యవక్షారము, ఇంగిలీకము, వీటిని సమభాగములుగ నుంచుకొని అం దుదకముబోసి నూరి మాత్రలుచేసి యెండించి గంధముదీసి గుడ్డకు పట్టించి వత్తిచేసి మూడుదినములు గుదస్థానంబున నెక్కించుచుండుటయగాక పాలును

గాచి అందు వస్త్రము తడిపి ఆసనంబునకు యొత్తడము వేయుచుండిన మూలవ్యాధులు హరించు. ఇందుకు పథ్యము:—ఘృతాన్నమును, పాలన్నమును, భక్షింపవలయును. ఇది మిగుల శ్రేష్ఠంబైన క్రియ.

మూలరోగహరమంత్రము.

వాక్యాని. కంకరకురంకరంతరకంతాఝిలమిళతిరీయేరాజకరంతరఆరక్తా సారక్తాజోజాణే ఇహమంత్రాతాకేవసనహోయఅరిసాజాణావృక్ష ప్రకటనకరితాంకేసప్తకపిలామరకిహత్యా. ఏతన్మంత్రం ప్రత్యహం జపం కుర్యాత్.

తా. ఈమంత్రంబును ప్రత్యహము జంపించిన మూలవ్యాధులు హరించు.

శ్లో. సమూలపత్రకోకంబం బలద్వయమితం శుభమ్
భల్లాతఫలమజ్జాయామరీచస్య బలం పలమ్.
ఏతచ్చూర్ణీకృతం సూక్ష్మం భక్షయేత్కర్షసమ్మితమ్
అర్శాంకురాన్నిహంత్యాశు సబాహ్యాభ్యంతరానపి.

తా. కోకంబము, దానివేరు, దానిఆకులు, దానికాయలు, దానిపువ్వులు, దానిపట్ట, ఇవియన్నియును రెండుపలములు. జీడిపప్పు ౧ పలము, మిరియాలు ౧ పలము, వీటినన్నిటిని చూర్ణముచేసి ౧ తులముపుచ్చుకొనిన ఆసనమునను వెలపటను నుండెడి మూలవ్యాధిమొలకలు నశించు.

మూలవ్యాధికి రసచికిత్స.

శ్లో. సంమర్ద్య ప్రతిసారితా బహురసౌ తాభ్యాం చ గంధం సమం
లాంగల్యాసితసూరణేన చ పృథక్కర్త్వాచ తావత్పచేత్
గోళం జ్వాలముపైతి భాండనిహితం చుల్ల్యామథస్త్వౌషధై
స్సస్యాదర్శకుఠారకో ప్రపవనార్శఃపూర్వకవ్యాధిషు.

తా. శుద్ధిచేసిన నేపాళములు ౧ తులము, శుద్ధిచేసిన పాదరసము ౧ తులము, శుద్ధిచేసిన గంధకము ౨ తులములు, (ఇత్తెఱంగున) వీటిని ఖల్వమున మర్దించి పిదప చన్నచర్లగడ్డ ౧ తులము, తెల్లఅడవికంద ౧ తులము, వీటికి వస్త్రంబునుచుట్టి చీలమన్ను లేపనముచేసి కుమ్ములోవైచి దురద హరించువరకు పక్వముగ నుడికించి దీనిని పైనేపాళాదులతో చేర్చి మర్దించి నెయ్యిలేపనముచేసిన భాండమునందునిచి అందావిరివచ్చువరకు వండి ౨ గురిగింజలంతేసి మాత్రలుచేసి నీడనయెండించి అందొకమాత్రను బుచ్చుకొనిన రక్తవాతము, మూలవ్యాధి, ఇవి మొదలగురోగంబులు హరించు. (ఇది అర్శకుఠారము.)

శ్లో. వేగావరోధస్త్రీప్రపృష్ఠయానాన్యత్కటుకాశనమ్
యథా ఽఽస్వం దోషలం చాన్నమర్శసాం పరివర్జయేత్.

తా. మలమూత్రములు బంధించుట, స్త్రీసంగమం బొనర్చుట, అశ్వాదుల నెక్కుట, కారముగనుండెడి పదార్థములను, దోషమును జనింపంజేసెడి అన్నములను భుజించుట, వీటిని మూలవ్యాధిగలవారు వర్జింపవలయును.

ఇట్లు అర్శోరోగచికిత్స ముగిసెను.

అజీర్ణలక్షణము.

శ్లో. అత్యంబుపానాద్విషమాశనాద్వా
సంధారణాత్స్వప్నవిపర్యయాచ్చ
కాలేపి సాత్మ్యం లఘు చాతిభుక్త
మన్నం న సమ్యక్పరిణామమేతి.

తా. అధికముగ జలపానంబొనర్చుట, అకాలమున భుజించుట, మలమూత్రములను బంధించుట, అకాలమున నిద్రించుట, అధికముగ భుజించుట, వీటిచే భక్షించినయన్నము జీర్ణింపకయుండు.

శ్లో. యచ్చాప్యవలంబతే భుక్తం స్థిరం చాపి న జీర్యతే
ఆమం విదగ్ధం విష్టబ్ధం రసశేషమజీర్ణకమ్.

తా. భుజించినయన్నము జీర్ణింపక ఉదరంబుననుండునదియ యజీర్ణమనబడు. అందు ఆమాజీర్ణము, విదగ్ధాజీర్ణము, విష్టబ్ధాజీర్ణము, రసశేషాజీర్ణము, లన నజీర్ణంబులు నాలుగువిధంబులుగ నున్నయవి. అన్నము జీర్ణింపక మలంబుతోనైనను, వమనంబుతోనైనను, గలిసి బైలువెడలునది ఆమాజీర్ణమనియు, పులితేనుపులతో బైలువెడలునది విదగ్ధాజీర్ణమనియు, ఉదరము వుబ్బియుండునది విష్టబ్ధాజీర్ణమనియు, అన్నమునం దిచ్ఛలేకుండునది రసశేషాజీర్ణమనియు, నెఱుంగవలయును.

శ్లో. సూచీభిరివ గాత్రాణి తుదన్సంతిష్ఠతేఽనిలః
యస్యాజీర్ణేన సా వైద్యైర్విషూచీతి నిగద్యతే.

తా. అజీర్ణముగలవారికి సూదులచే పొడిచినటుల దేహంబున వాతవేదన గలిగియుండు. ఇదియ విషూచియన బరంగు.

అజీర్ణచికిత్స. [మోదా

శ్లో. సాముద్రసౌవర్చలసైంధవానాం క్షారోయవానాం చ తథాజ
హారీతకీపిప్పలిశృంగబేరం హింగుర్విడంగం చ సమాని కుర్యాత్.

ఏతాని చూర్ణాని ఘృతప్లుతాని భుంజీతగ్రాసాన్ప్రథమం చ పంచ
అజీర్ణవాతం గుదగుల్మవాతంవాతప్రమేహం విషమంచవాతమ్.
విషూచికాకామలపాండురోగం శ్వాసం చ కాసం చ హరేత్ప్ర
[యుక్తమ్.

తా. ఉప్పు, పాదరలవణము, సైంధవలవణము, యవక్షారము, ఓమము, కరక్కాయలు, పిప్పళ్లు, శొంఠి, ఇంగువ, వాయువిళంగములు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అన్నంబునకలుపుకొని నేతితో నయిదుకబళములు భక్షించిన అజీర్ణవాతము, గుదవాతము, గుల్మవాతము, వాతప్రమేహము, విషమవాతము, విషూచి, కామిల, పాండువు, శ్వాస, కాస, ఇవియన్నియు హరించు. (ఇది సాముద్రాదిచూర్ణము.)

శ్లో. త్రికటుకమజమోదాసైంధవం జీరకే ద్వే
సమచరణధృతానామష్టమో హింగుభాగః
ప్రథమకబళభోజీ సర్పిషాచూర్ణ మేత
జ్జనయతి జఠరాగ్నిం వాతగుల్మం నిహంతి.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, ఓమము, సైంధవలవణము, జీలకఱ్ఱ, సహజీర, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి యొకతులములో ౧ దవ భాగము నేతితో పొంగించిన యింగువను చూర్ణముచేసి పైచూర్ణమునందు కలిపి ౧ తులము యెత్తు అన్నంబున కలుపుకొని నేతితో నొకకబళము భక్షించిన, వాతగుల్మము, హరించుటయగాక అగ్నిదీపనమును గలుగు. (ఇది హింగ్వష్టకచూర్ణము.)

శ్లో. విషూచ్యామతివృద్ధాయాం పార్ష్ణ్యోర్దాహః ప్రశస్యతే
గంధకం కుంకుమం వాపి దద్యాన్నింబుజలేన వా.

తా. విషూచిరోగము గలవారికి మడిమలయందు రక్షలు వేసినను, చిల్లపెంకులను గాల్చి వాటిని త్రొక్కునటుల జేసినను, శుద్ధిచేసిన గంధకమునయినను, కుంకుమపువ్వైనను, నిమ్మపండ్లరసముచే నూరి త్రాగించినను, విషూచిరోగములు నశించు.

శ్లో. వ్యోషం కరంజస్య ఫలం హరిద్రానింబుకద్రవైః
నస్యాంజనే ప్రయోక్తవ్యే కుర్యాచ్ఛ జలసేచనమ్.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, కానుగవిత్తులు, పసపు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి, అందు నిమ్మపండ్లరసము కలిపి నస్యముజేసినను, లేక అంజనము వేసికొని శీతోదకముచే దేహమును తడుపుచుండినను, విషూచిరోగము హరించు.

శ్లో. లశునజీరకసైంధవసంచలం త్రికటురామఠచూర్ణమిదం సమమ్
సపది నింబురసేన విషూచికాం హరతి భో రతిభోగవిచక్షణే.

తా. వెల్లుల్లి, జీలకఱ్ఱ, సైంధవలవణము, పాదరలవణము, శొంఠి, పిప్పలి, మిరియాలు, నేతితోవేయించిన యింగువ, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు నిమ్మపండ్లరసముబోసి చక్కగ ఖల్వమున మర్దించి రేగుపండ్లంత మాత్రలుజేసి అందొక మాత్రను సేవించిన వాంతి, భ్రాంతులు, శీఘ్రింబుగ నశించు.

శ్లో. విడంగభల్లాతకచిత్రకాభయా
స్సనాగరాస్తుల్యగుడేన సర్పిషా
నిహంతి తే మందవహుతాశనాన్నరా
భవంతి తే బాడబతుల్యవహ్నాయః.

తా. వాయువిళంగములు, శుద్ధిజేసిన జీడిగింజలు, చిత్రమూలము, కరక్కాయలు, శొంఠి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికిసమముగ బెల్లము, నెయ్యి వేసి కలిపి నెల్లికాయంత భక్షించిన మందాగ్నినశించి బడబాగ్ని సమానంబగు. (అనగా మిగుల యగ్నిదీపనము గలుగు.) (ఇది విడంగాద్యవలేహికము.)

శ్లో. కుష్ఠసైంధవయోః కల్కం చుక్రతైలసమన్వితమ్
విషూచ్యాం మర్దనం కోష్ణం ఖల్లిశూలనివారణమ్.

తా. కోష్ఠు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి దీనికితగు మాత్రము పుల్లనికలి, నూనెబోసి చక్కగ కలిపి కించిదుష్ణముచేసి శరీరమునకు లేపనముచేసిన విషూచి, వాతశూల, ఇవి హరించు.

శ్లో. నింబూరసం చించిణిగాసమేతం విషూచికాశోషహరం కఫం చ
దుగ్ధేనపీతోయదిటంకణోసౌ ప్రశామ్య తేయంవమనంనిరుద్ధ్యాత్.

తా. నిమ్మపండ్లరసముతో పాతచింతపండుగుజ్జు కలిపిత్రాగిన విషూచి, శోష, శ్లేష్మము, ఇవి హరించు. మఱియు పేల్చినవెలిగారమును భస్మముచేసి పాలలో వేసి త్రాగిన, విషూచి తత్క్షణంబున నివృత్తియగు.

అజీర్ణములకు రసచికిత్సలు.

శ్లో. శుద్ధసూతం విషం గంధం ప్రత్యేకం చ సమం సమమ్
మరీచం సర్వతుల్యాంశం కంటకారీ ఫలద్రవైః.
మర్దయేద్భావయేద్యత్నా ద్యేకవింశతివారకమ్
గుంజాత్రయమిదం ఖాదేత్సర్వాజీర్ణప్రశాంతయే
సర్వోపద్రవసంయుక్తాం విషూచిమపి నాశయేత్.

తా. శుద్ధిచేసిన పాదరసము, శుద్ధిచేసిన వసనాభి, శుద్ధిచేసిన గంధకము, ఇవి సమభాగములు, వీటికిసమముగ మిరియాలు వేసి వాకుడుఫలరసముచే ఖల్వమున ౨౧

దినము ఆరగఆరగ నూరి మూడుగురిగింజలంతేసి మాత్రలుచేసి నీడనయెండించి అందొక మాత్రను భక్షించిన సమస్తాజీర్ణములు, అనేకరోగములతో కూడియుండెడి వాంతి, భ్రాంతులు, ఇవి నశించు. (ఇది అజీర్ణకంటకరసము.)

శ్లో. రసేన గంధం సహ టంకణేన సమం విషం యోజ్యమతస్త్రిభాగమ్
కపర్దశంఖావపి నేత్రభాగౌ మరీచకం చాష్టగుణం విమర్ద్య.
సుపక్వజంబీరరసేన ఖల్వే శుద్ధో భవత్యగ్నికుమారకోఽయమ్
అజీర్ణవాతం గుదగుల్మవాతం విషూచికాద్యం వినిహంతి సద్యః.

తా. శుద్ధిచేసిన పాదరసము, శుద్ధిచేసిన గంధకము, పేల్చిన వెలిగారభస్మము, ఇవి సమభాగములు. వీటికిసమముగ శుద్ధిచేసిన వసనాభి, గవ్వలభస్మము ౨ భాగములు, శంఖభస్మము ౨ భాగములు, మిరియాలు ౮ భాగములు, వీటినన్నిటిని యేకముచేసి చూర్ణముగావించి అందు చక్కగపండిన నిమ్మపండ్లరసముబోసి మూడుదినములు మర్దించి మూడుగురిగింజలంత మాత్రలుచేసి నీడనయెండించి అందొకమాత్రను భక్షించిన అజీర్ణవాతము, గుదవాతము, గుల్మవాతము, విషూచి, ఇవి మొదలగురోగంబులు హరించు. (ఇది అగ్నికుమారకరసము.)

శ్లో. వ్యాయామప్రమదాధ్వవాహనరతాః క్లాన్తా నతీసారిణ
శ్శూలశ్వాసవతస్తృషాపరిగతాః హిక్కామరుత్పీడితాః
క్షీణాః క్షీణకఫాశ్శిశుర్మదహతాస్వృద్ధాంస్తథాజీర్ణినో
రాత్రౌ జాగరితాన్నరాన్నిరశనాన్కామం దివా స్వాపయేత్.

తా. సంచారము, స్త్రీసంభోగము, వాహనారోహణము, వీటిని నధికముగ నొనర్చుటచే ఖేదముజెందినవారును, అతిసారరోగులును, శూల, శ్వాస, దాహము, వెక్కిళ్ళు, వాతరోగము, ఇవి గలవారును, కృశించినవారును, క్షీణకఫముగలవారును, శిశువులు, మత్తులు, వృద్ధులు, అజీర్ణరోగులు, వీరును, అల్పాహారం బొనర్చినవారును, రాత్రులయందు జాగరణముచేసినవారును, పగటియందు నిద్రింపవలయు.

ఇట్లు అజీర్ణరోగచికిత్స ముగిసెను.

క్రిమిరోగలక్షణము.

శ్లో. జ్వరో వివర్ణతా శూలం హృద్రోగ-ఛర్దనం భ్రమః
భక్తద్వేషోఽతిసారశ్చ సంజాతకృమిలక్షణమ్.

తా. జ్వరము, ముఖవైవర్ణ్యము, శూల, హృద్రోగము, వాంతి, భ్రమ, అన్నద్వేషము, అతిసారము, ఇవి కలిగియుండిన జంతురోగమని యెఱుంగవలయు.

క్రిమిరోగచికిత్స.

శ్లో. ముస్తాఖుపర్ణి ఫలదారుశిగ్రుక్వాథస్సకృష్ణాక్రిమిశత్రుకల్కః
మార్గద్వయేనాపి చిరప్రవృత్తాన్క్రిమిం నిహన్యాత్క్రిమిజాం
[శ్చ రోగాన్.

తా. తుంగగడ్డలు, ఎలుకచెవ్విపిత్తులు, కొడిశవిత్తులు, దేవదారు, మునగపట్ట, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి అందు పిప్పళ్లు, వాయువిళంగములు, ఇవి చూర్ణముజేసి నా కషాయములో కలిపిపుచ్చుకొనిన బహుకాలముగ నోరు, ఆసనము, వీటినుండిపడుచుండెడి పురుగులు నశించు.

శ్లో. విడంగం పారిభద్రాగ్రం బ్రహ్మబీజం పృథక్పృథక్
మధునా క్రిమినాశాయ నింబం వా హింగుసంయుతమ్.

తా. వాయువిళంగములు, వేపచిగురు, మోదుగవిత్తులు, వీటిలో దేనినైనను చూర్ణముచేసిన యందు తేనెకలిపి పుచ్చుకొనినను, లేక వేపచిగుళ్లలో యింగువవేసి యుదకముచే నూరి దేహతత్త్వమునెఱింగి భక్షించినను, పురుగులు హరించు.

శ్లో. భల్లాతకం వా పథ్యా చ చించామ్లేన హరేత్క్రిమీన్.

తా. జీడిగింజలను నుదకముచే నూరి పెరుగులోనైనను, చింతపండుపులుసులో నైనను కలిపిత్రాగిన, క్రిమిరోగము హరించు.

శ్లో. పలాశబీజం వల్లైకం స్నుహిక్షీరేణ జంతుజిత్.

తా. మోదుగగింజలను బొంతజెముడుపాలతో నూరి గురిగింజలంత భక్షించిన క్రిమిరోగము నశించు.

శ్లో. సౌవీరం పత్రశాకాంశ్చ వర్జయేత్క్రిమివాన్నరః.

తా. జంతురోగి, రేగుపండ్లు, ఆకుకూరలు, వీటిని భక్షింపంజనదు.

శ్లో. ఖదిరః కుటజః పిచుమందవచా
త్రికటుత్రిఫలాత్రివృతా సహితమ్
పశుమూత్రయుతం పిబ సప్తదినం
క్రిమికోటిశతాన్యపి హంత్యచిరాత్.

తా. చంద్రచావ, కొడిశవిత్తులు, వేపవిత్తులు, వస, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, కరక్కాయలు, తానికాయల్లు, నెల్లివరుగు, తెల్లతెగడ, వీటిని సమభాగములుగ దంచి గోమూత్రముచే కషాయముబెట్టి సప్తదివసంబులు పుచ్చుకొనిన ఉదరంబునందలి పురుగులు నశించు.

శ్లో. నింబవత్సకవిడంగసంయుతం రామఠేన సహ జంతునాశనమ్
నింబపత్రమజమోదకాన్వితం చూర్ణమేవ మధునా ప్రశస్యతే.

తా. వేపవిత్తులు, కొడిశవిత్తులు, వాయువిళంగములు, ఇంగువ, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి గోమూత్రముచే బుచ్చుకొనినను, లేక, వేపచిగురు, ఓమము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి తేనెతో పుచ్చుకొనినను, క్రిమిరోగము నశించు.

శ్లో. ఆఖుపర్ణీదళైః పిష్టైః పిష్టగేన చ పూపకాన్
భుక్త్వా సౌవీరకం చాను పిబేత్క్రిమిహరం పరమ్.

తా. ఎలుకచెవ్విఆకులను దంచి చూర్ణముజేసి అందు గోధుమపిండి కలిపి రొట్టెలుజేసి భక్షించి గోధుమలగంజి త్రాగిన క్రిమిజాడ్యము నశించు.

శ్లో. సువర్చికారామఠపత్రికాహ్వా విడంగబాహ్లీకకణాగ్నివిశ్వా
యవానికాగ్రంథికభద్రముస్తా తక్రేణ చూర్ణం క్రిమికోటిహారి.

తా. సద్యక్షారము, ఇంగువ, జాపత్రి, వాయువిళంగములు, కుంకుమపువ్వు, పిప్పళ్లు, చిత్రమూలము, శొంఠి, ఓమము, మోడి, తుంగగడ్డలు, వీటిని సమభాగములుగ చూర్ణముగాపించి అందు మజ్జిగకలిపి త్రాగిన నుదరమునందలి పురుగులు నశించు.

శ్లో. సారనాళాఖుపర్ణీవా తక్రం పాలాశబీజయుక్
హింగ్వాజమోదం తక్రం వా క్రిమిరోగం వినశ్యతి.

తా. ఎలుకచెవ్విఆకులచూర్ణము, మోదుగవిత్తులు, వీటిని సమభాగములుగ పుల్లని కలితో నూరి మజ్జిగలో కలిపి అందు ఇంగువ, ఓమము, వీటిచూర్ణమువేసి పుచ్చుకొనిన క్రిమిరోగము హరించు.

శ్లో. క్షీరాణి మాంసాని ఘృతాని చైవ దధీని శాకాని చ పత్రవంతి
సమాసతోమ్లంమధురాన్రసాంశ్చ క్రిమింజిఘాంసుఃపరివర్జయేచ్చ.

తా. పాలు, మాంసము, నెయ్యి, పెరుగు, ఆకుకూరలు, మధురము, పులుసు ఇవిగల రసద్రవ్యములు, వీటిని క్రిమిరోగపీడితులు వర్జింపవలయును.

ఇట్లు క్రిమిరోగచికిత్స ముగిసెను.

పాండురోగలక్షణము.

శ్లో. భ్రూనేత్రగుదవన్నాభిగుహ్యాశోఫోవివర్ణతా
బలాగ్నినాశనం కార్శ్యం పాండౌ సాసృగ్విరేచనమ్.

తా. కనుబొమలు, నేత్రములు, గుదస్థానము, పాదములు, నాభి, గుహ్యస్థలము, వీటియందు శోభగలిగి తేజోవిహీనమై బలము, అగ్నిదీపనము, ఇవి నశించి కృశింపుచు రక్తవిరేచనములగుచుండిన పాండురోగమని ఎఱుంగవలయు.

శ్లో. జ్వరారోచకహృల్లాసఛర్దితృష్ణాక్లమాన్వితమ్
క్షీణం హతేంద్రియం వృద్ధం సంత్యజేత్పాండురోగిణమ్.

తా. జ్వరము, అరుచి, హృదయమునందు వ్యథ, ఓకర, దాహము, ఆయాసము, క్షీణత్వము, ఇంద్రియవైకల్యము, ఈలక్షణంబులుగల పాండురోగికిని, ముదిమియందు పాండురోగము జనించినవారికిని చికిత్స జేయంజనదు.

శ్లో. పాండుదంతనఖోయశ్చ పాండునేత్రస్తు యో భవేత్
పాండుసంఘాతదర్శీ చ పాండురోగీ వినశ్యతి.

తా. దంతములు, నేత్రములు, నఖములు, ఇవియును దేహంబంతయును, రక్తవిహీనమై తెల్లబారియుండెనేని యాపాండురోగి యమపురమున నివసించునని ఎఱుంగవలయు.

శ్లో. పీతనేత్రాననఖారుచిర్దౌర్బల్యదాహకృత్
కామిలాబహుపిత్తైషా చిరాస్యాత్కుంభకామిలా.

తా. నేత్రములు, గోళ్లు, ముఖము, ఇవి పచ్చగనుండుట, అరుచి, దౌర్బల్యము, దాహము, ఇవికలుగుట, ఇట్టిలక్షణంబులు గలిగెనేని నత్యంతపైత్యముచే జనించిన కామిలారోగంబనియు, నిది బహుకాలముగ దేహంబునం దంటియుండెనేని కుంభకామిలయనియు నెఱుంగవలయు.

శ్లో. కృష్ణపీతశకృన్మూత్రశూలతృడ్దాహమోహవాన్
రక్తనేత్రాననస్త్యాజ్యః కామిలాఛర్ద్యరోచకీ.

తా. నల్లగను, పచ్చగను, మలమూత్రంబులు విడుచుట,శూలతాపము, మోహము, ఇవి కలిగియుండుట, నేత్రములు, ముఖము, ఇవి ఎఱుపుబారియుండుట, అరుచి, వాంతి, ఇవి కలిగియుండుట, ఇట్టి లక్షణంబులుగల కామిలారోగము అశక్యంబని ఎఱుంగవలయు.

శ్లో. హరితశ్యావపీతత్వక్క్షయతంద్రాగ్నినాశనైః
హలీమకం విజానీయాదంగమర్దతృషాభ్రమైః.

తా. శరీరము పింగళవర్ణము, ఆకుపసరువర్ణము, పసపువర్ణము, వీటిలో దేనితో నయినను గూడి రక్తమాంసములు మొదలగునవి క్షీణించియుండుట, తంద్రగలుగుట,

అగ్నిదీపనము లేకుండుట, ఒడలువిరుచుట, దాహము, భ్రమ, ఇవి కలుగుట, ఇట్టి లక్షణంబులుగలిగిన హాలీమక కామిలారోగంబని యెఱుంగవలయును.

పాండురోగాదిచికిత్స.

శ్లో. ఫలత్రికామృతా వాసా తిక్తా భూనింబనింబజః
క్వాథః క్షౌద్రయుతో హన్యాత్పాండురోగం సకామిలమ్.

తా. కరక్కాయ, తానికాయ, నెల్లివరుగు, తిప్పతీగ, అడ్డసరము, కటుకరోహిణి, నేలవేము, వేపపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు తగుమాత్రము తేనెవేసి త్రాగిన పాండురోగము, కామిలారోగము, ఇవి నశించు.

శ్లో. రసమామలకానాం తు సంశుద్ధం యత్ర పీడితమ్
ద్రోణం పచేచ్ఛ మృద్వగ్నౌ తత్రేమాని ప్రదాపయేత్.
చూర్ణితం పిప్పలీప్రస్థం మధుకం ద్విపలం తథా
ప్రస్థం గోస్తనికాయాశ్చ ద్రాక్షాయాః కల్కపేషితమ్.
శృంగబేరపలే ద్వేతు తుగాక్షీర్యాః పలద్వయమ్
తులార్ధం శర్కరాయాశ్చ ఘనీభూతం సముద్ధరేత్.
మధుప్రస్థసమాయుక్తం లేహయేత్పలసమ్మితమ్
హాలీమకం కామిలాం చ పాండుత్వం చాపకర్షతి.

తా. ౧౦౨౪ తులముల నెల్లికాయలరసమును మందాగ్నిచే చక్కగా కాచి అందు పిప్పలిచూర్ణము ౬౪ తులములు, అతిమధురచూర్ణము ౮ తులములు, విత్తులు తీసి మెత్తగదంచిన నల్లద్రాక్ష ౬౪ తులములు, శొంఠి, చూర్ణము ౮ తులములు, వెదురుప్పు ౮ తులములు, చక్కెర ౨౦౦ తులములు, యిత్తెఱంగున వీటినన్నిటిని నేకముగావించి పక్వముగ వండి దించుకొని అందఱువదినాలుగు తులములతేనెబోసి చక్కగ కలిపి పూటకు నాలుగుతులములచొప్పున సేవించిన హాలీమకకామిల, పాండువు, యివి నశించు. (ఇది అమలకాదిలేహము.)

శ్లో. పునర్నవానింబపటోలశుంఠీతిక్తామృతాదార్వ్యభయాకషాయః
సర్వాంగశోథోదరపాండురోగస్థౌల్యప్రసేకోర్ధ్వకఫామయేషు.

తా. తెల్లగలిజేరువేళ్ళు, వేపపట్ట, చేదుపొట్ల, శొంఠి, కటుకరోహిణి, తిప్పతీగ, మానిపసపు, కరక్కాయలు, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన సర్వాంగశోథ, ఉదరరోగము, పాండువు, స్థూలత్వము, నోట నీరుస్రవించుట, శ్లేష్మము, యివియన్నియును నశించు.

శ్లో. అయస్త్రిలస్త్ర్యూషణకోలభాగై
స్సర్వైస్సమం మాక్షికధాతుచూర్ణమ్
తైర్మోదకః క్షౌద్రయుతో హి భక్తః
పాండ్వామయే దూరగతేఽపి శస్తః.

తా. నువ్వులు ౧ తులము, శొంఠి. ౧ తులము, పిప్పలి ౧ తులము, మిరియాలు ౧ తులము, రేగుబండ్లబొబ్బర ౧ తులము, ఇటుల వీటినెల్ల చూర్ణముగావించి అందు, లోహభస్మము ౧ తులము, హేమమాక్షికభస్మము ౬ తులములువేసి తేనెతో ఖల్వమున చక్కగ మర్దించి రేగుగింజలంత మాత్రలుజేసి అందొకమాత్రను తేనెతో భక్షించిన అసాధ్యంబులగు పాండువ్రులు సగా నశించు.

శ్లో. యవగోధూమశాల్యన్నం రసైర్జాంగలజైశ్శుభైః
యద్గాఢకీమసూరాద్యై స్తయోర్భోజనమిష్యతే.

తా. యవలపిండి, గోధుమపిండి, వరిఅన్నము, అడవిమృగమాంసములు, పెసలు, కందులు, చిరిశనగలు, ఇవి మొదలగువాటిని కామిల, పాండురోగము, ఇవిగలవారు భుజింపవలయు.

శ్లో. త్రిఫలావా గుడూచ్యా వా దార్వ్యానింబస్య వా రసమ్
ప్రాతర్మధుయుతం వైద్యః కామిలార్తాయ యోజయేత్.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి అందు తేనెకలిపి పుచ్చుకొనినను, తిప్పతీగె, మానిపసపు, వేపపట్ట, వీటిలో దేనినైనను కషాయముబెట్టి అందు తేనెకలిపి ప్రాతఃకాలంబున పుచ్చుకొనినను, కామిలారోగములు హరించు.

శ్లో. ధాత్రీలోహరజోవ్యోషనిశాక్షౌద్రాజ్యశర్కరాః
లేహో నివారయత్యాశు కామిలాం శుద్ధతామపి.

తా. ఉసిరికవరుగు, (లోహభస్మము) శొంఠి, పిప్పలి, మిరియాలు, మానిపసపు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు తేనె, నెయ్యి, చక్కెర వేసి, లేహముజేసి పూటకు తులమెత్తు పుచ్చుకొనిన కామిల, పాండువు, ఇవి నశించు.

శ్లో. అంజనం కామలార్తానాం ద్రోణపుష్పీరసం శుభమ్
నిశాగైరికధాత్రీణాం చూర్ణంవాసం ప్రకల్పయేత్.

తా. తుమ్మిపువ్వులరసమును కన్నులలోపిండినను, లేక, మానిపసపు, కావిరాయి, నెల్లిపప్పు, వీటిని గంధముతీసి కన్నులయందు వేసినను కామిలలు హరించు.

శ్లో. గుడూచీపత్రసేసర్పిస్సక్షీరం మాహిషం ఘృతమ్
చతుర్గుణేన పయసా పాయయేత్తద్ధలీమకే.

తా. తిప్పతీగెరసములో నెయ్యి, పాలు, కలిపి త్రాగినను, లేక బఱ్ఱెనేతిలో ౪ రెంతలు పాలుబోసిత్రాగినను, హలీమకకామిల హరించు.

శ్లో. వ్యోషాగ్నివేల్లత్రిఫలాముస్తైస్తుల్యమయోరజః
చూర్ణితం తక్రమధ్వాజ్యకోష్ణతోయోపయోజితమ్
కామిలాపాండుహృద్రోగకుష్ఠార్శోమేహనాశనమ్.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, వాయువిళంగములు, కరక్కాయ, తానికాయ, నెల్లివరుగు, తుంగగడ్డలు, వీటిని సమభాగములుగ చూర్ణము చేసి దీనికిసమముగ లోహభస్మము వేసి కలిపి, మజ్జిగె, తేనె, నెయ్యి, ఉష్ణోదకము, వీటి అనుపానములచే దేహతత్త్వము నెఱింగి పుచ్చుకొనిన కామిల, పాండువు, హృద్రోగము, కుష్ఠువు, మూలవ్యాధి, మేహము, ఇవియన్నియుం హరించు.

శ్లో. అయే మనోజ్ఞకుండలే స్ఫురన్ముఖేందుమండలే
గవాంపయస్సనాగరం నిహంతి కామిలాభరమ్.

తా. శొంఠిచూర్ణమును ఆవుపాలలోకలిపి పుచ్చుకొనిన కామిలలు హరించు.

శ్లో. అర్కమూలం హరేన్నస్యాత్కామలాం తండులోదకైః.

తా. తెల్లజిల్లేడువేరుపట్టను బియ్యపుకడుగుతో నూరి ముక్కులలోపిండిన కామిలలు హరించు.

శ్లో. వ్యోషబిల్వద్విరజనీత్రిఫలాద్విపునర్నవా
ముస్తాచాయోరజః పాఠా విడంగం దేవదారు చ.
వృశ్చికాళీ చ భార్గీ చ సక్షీరైస్తైర్ఘృతం శృతమ్
సర్వాన్ప్రశమయత్యాశు వికారాన్మృత్తికాకృతాన్.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, మారేడుపండుగుజ్జు, పసపు, మ్రానిపసపు, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, ఎఱ్ఱగలిజేరు, తెల్లగలిజేరు, తుంగగడ్డలు, లోహభస్మము, అగరుశొంఠి, వాయువిళంగములు, దేవదారు, తేలుమణివేరు, లేక మేకకొమ్ముభస్మము, గంటుభారంగి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికి రెండింతలు నెయ్యి, పాలుబోసి ఘృతపాకముగ కాచి ౧ తులము పుచ్చుకొనిన పాండువు, కామిలలు, మన్నుభక్షించుటచే జనించినరోగములు, ఇవియన్నియు హరించు.

శ్లో. తద్వత్కేసరయష్ట్యాహ్వాపిప్పలీసురసాహ్వయైః
వృద్వేషణాయతల్లోల్యే వితరే భావితాం మృదమ్.

తా. నాగకేసరములు, అతిమధురము, పిప్పళ్లు, పసపు, తులసి, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి అందు రేగటిమన్ను వేసి 3 పర్యాయములు భావనచేసి భక్షించిన పూర్వము భక్షించిన మన్నుదోషము నశించు.

శ్లో. తిలపిష్టనిభం యస్తు కామిలావాన్ సృజేన్మలమ్
కఫరుద్ధపథం తస్య పిత్తం కఫహరైర్జయేత్.

తా. కామిలారోగికి నువ్వులపిండివలె మలంబుండు. మఱియు కంఠంబున కఫము కట్టియుండు. కావున నాపిత్తకఫమును హరించెడి యౌషధమును బుచ్చుకొనవలయు.

శ్లో. గోమూత్రేణ పిబేత్కుంభకామిలాయాం శిలాజతు.

తా. గోమూత్రములో శిలాజిత్తుభస్మమును కలిపిత్రాగిన కుంభకామిల హరించు.

శ్లో. వేణీఫలం న్యసేత్తోయే రాత్రౌ పర్యుషితం చ తత్
హంతి నస్యవిధానేన కామిలాం శుద్ధతామపి.

తా. దేవదాళిపండ్లను నలియగొట్టి రాత్రియందు శీతోదకంబున నానవేసి దానిరసమును నుదయమున పిండి ముక్కులలోవైచిన పాండువు, కామిలలు ఇవి హరించు.

శ్లో. ద్రోణపుష్పీరసోపేతా రోచనా హింగుసంయుతా
ధాత్రీనిశాగైరికా వా కామిలాపహమంజనమ్.

తా. తుమ్మిపువ్వులరసములో గోరోచనము, కొద్దిగ మంచి ఇంగువ, వీటిని కలిపి యైనను, లేక నెల్లివరుగు, మానిపసపు, కావిరాయి, వీటిని గంధముతీసియైనను కన్నులకు అంజనమువేసిన సమస్తకామిలలు హరించు.

శ్లో. లోహచూర్ణం నిశాయుగ్మం త్రిఫలా కటురోహిణీ
ప్రలిహ్యా మధుసర్పిర్భ్యాం కామలార్తస్సుఖీ భవేత్.

తా. లోహభస్మము, పసపు, మానిపసపు, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికవరుగు, కటుకరోహిణి, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు తేనె, నెయ్యి, ఇవి సమభాగములుగ గలిపి భక్షించిన కామిలలు హరించు.

శ్లో. మండూరం చూర్ణయేచ్ఛ్లక్ష్ణం గోమూత్రేష్టగుణే పచేత్
పంచకోలం దేవదారుముస్తావ్యోషఫలత్రయమ్.
విడంగం స్యాత్ప్రిలఫలం పాకాంతే చూర్ణితం క్షిపేత్
భక్షయేత్కర్షమాత్రం చ తక్రేణ తక్రభోజనమ్.
పాండుశోఫహలీమం చ ఊరుస్తంభం చ కామిలామ్
అర్శాంసి హంతి నోచిత్రం హంసమండూరకోహ్వయమ్.

తా. మండూరచూర్ణము ౪ తులములు, దీనికి ౮ దింతలు గోమూత్రముబోసి కషాయముబెట్టి అందు పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శొంఠి, దేవదారు, తుంగగడ్డలు, ఏలకులు, ఆకుపత్రి, లవంగములు, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, వాయువిళంగములు, వీటిని దినుసుకు ౭ తులములచొప్పున చూర్ణముగావించి వైచి ఘట్టిపడువరకు నుడికించి యాఔషధమునం దొకతులమును మజ్జిగలో కలిపిత్రాగిన, పాండువు, శోభ, హలీమకమను కామిల, ఊరుస్తంభవాయువు, కామిలలు, మూలవ్యాధి, ఈరోగంబులన్నియు నశించు. ఇందుకు పథ్యము:—మజ్జిగన్నమును భుజింపవలయు. (ఇది హంసమండూరము.)

శ్లో. రసగంధాభ్రలోహైక్యం పాండ్వారిఃపుటితం త్రిధా
కుమార్యా తు చతుర్వల్లం పాండుకామిలపూర్వహృత్.

తా. శుద్ధిచేసిన పాదరసము, శుద్ధిచేసిన గంధకము, అభ్రకభస్మము, లోహభస్మము, వీటిని సమభాగములుగ నుంచుకొని అందు కలబందరసముబోసి నూరి 3 పర్యాయములు గజపుటము వేసి దేహతత్త్వము నెఱింగి ౧-౨ గురిగింజలప్రమాణము సేవించిన పాండువు, కామిలలు, ఇవి నశించు. (ఇది పాండ్వారీరసము.)

ఇట్లు పాండురోగాదిచికిత్సలు ముగిసెను.

రక్తపిత్తలక్షణము.

శ్లో. రక్తపిత్తాధ్భ్రశం రక్తమూర్ధ్వం చాధః ప్రవర్తతే
రోమకూపైశ్చ యుగపచ్ఛైత్యకాంక్షారుచిర్వమిః.
ఊర్ధ్వం కర్ణాక్షినాసాస్యైర్మేఢ్రయోనిగుదైరధః
సాధ్యమూర్ధ్వమధో యాప్యమసాధ్యం యుగపద్గతమ్.

తా. నోరు, ఆసనము, రోమరంధ్రములు, వీటినుండి మిగుల రక్తము స్రవించుట, శీతలపదార్థములయం దిచ్ఛగలిగియుండుట, అరుచి, వాంతి, ఇవి కలుగుట, ఇట్టిలక్షణంబులుగలిగిన రక్తపిత్తంబని ఎఱుంగవలయు, శరీరోర్ధ్వద్వారంబులగు చెవులు, నేత్ర

ములు, ముక్కు, నోరు, వీటినుండి అధికముగ రక్తము స్రవింపుచుండిన సాధ్యంబనియు, అధోద్వారంబులగు శిశ్నము, యోని, గుదము, వీటినుండి అధికముగ రక్తము స్రవింపుచుండిన కష్టసాధ్యంబనియు, ఊర్ధ్వముఖంబుగను, అధోముఖంబుగను రక్తము స్రవింపుచుండిన నసాధ్యంబనియు నెఱుంగవలయు.

శ్లో. లోహితం ఛర్దయేద్యస్తు సతతం లోహితేక్షణః
లోహితాంగారకస్వప్నేక్షీ రక్తపిత్తీ వినశ్యతి.

తా. రక్తమును వమనంబొనర్చుట, సదా నేత్రంబులు నెఱ్ఱగనుండుట, స్వప్నంబున వస్తువులన్నియు నెఱ్ఱగనుండునట్టు గనుగొనుట, ఇట్టిలక్షణంబులుగల రక్తపిత్తరోగి యముసదనంబున నివసించునని యెఱుంగవలయు.

శ్లో. అక్షీణబలమాంసాగ్నేః కర్తవ్యమపతర్పణమ్.

తా. ఇట్టిలక్షణంబులుగల రక్తపిత్తరోగికి బలము, మాంసము, అగ్నిదీపనము, ఇవి నశింపకయుండిన నారోగిని చికిత్సలచే శోషింపంజేయనగు.

శ్లో. ఊర్ధ్వగే రేచనం శస్తమధోగే వమనం హితమ్.

తా. ఊర్ధ్వరంధ్రంబులనుండి రక్తము స్రవింపుచుండిన రేచనమునకును అధోముఖముగ రక్తము స్రవింపుచుండిన వమనంబునకును నివ్వవలయు.

రక్తపిత్తచికిత్స.

శ్లో. ఆరగ్వధేన ధాత్ర్యా వా త్రివృతాపథ్యయాథవా
విరేచనం ప్రయోక్తవ్యం శర్కరామాక్షికోత్తరమ్.

తా. రేలకాయగుజ్జు, ఉసిరివరుగు, వీటిని కషాయముబెట్టి అందు తేనె, చక్కెర వేసి పుచ్చుకొనినను, లేక తెల్లతెగడ, కరక్కాయలు, వీటిని కషాయముబెట్టి అందు తేనె చక్కెర కలిపి పుచ్చుకొనినను, విరేచనంబై రక్తపిత్తము హరించు.

శ్లో. నస్యం దాడిమపుష్పోత్థం రసో దూర్వాభవోఽథవా
ఆమ్రాస్థితః పలాండోర్వా నాసికాచ్యుతరక్తజిత్.

తా. దాడిమపువ్వులరసము, గరికెరసము, మామిడివిత్తులరసము, తెల్లవుల్లిగడ్డలరసము, వీటిలో దేనినైనను నస్యముజేసిన నాసికమునుండి స్రవించెడి రక్తరోగము నివృత్తియగు.

శ్లో. భృంగీగృహం తు క్షీరేణ నారీణాం నావనాంజయేత్
లోహం ఖదిరసారేణ నాసికారక్తనాశనమ్.

తా. తుమ్మెదగూడును చనుబాలతో నూరియైనను, లోహసిందూరమును చంద్రచావరసంబులో కలిపియైనను, నస్యముచేసిన నాసికంబునుంచి స్రవించెడిరక్తము నశించు.

శ్లో. వృషపత్రాణి నిష్పీడ్య రసం సమధుశర్కరమ్
అనేన ప్రశమం యాతి రక్తపిత్తం సుదారుణమ్.

తా. అడ్డసరపాకురసములో తేనె, చక్కెర కలిపి పుచ్చుకొనిన మిగుల నఘోరంబగు రక్తపిత్తము హరించు.

శ్లో. హ్రీబేరధాన్యకం శుంఠీ చందనం మధుయష్టికా
వృషోశీరయుతః క్వాథశ్శర్కరామధుయోజితః.

తా. కురువేరు, దనియాలు, శొంఠి, శ్రీగంధము, అతిమధురము, అడ్డసరపాకురసము, నల్లవట్టివేళ్లు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు చక్కెర, తేనె, కలిపి పుచ్చుకొనిన రక్తపిత్తము శమించుటయగాక, దాహము, పిత్తము, జ్వరము ఇవియన్నియుం నశించు.

శ్లో. ఆటరూషకమృద్వీకా పథ్యా క్వాథస్సశర్కరః
క్షౌద్రాఢ్యస్సకణశ్శ్వాసరక్తపిత్తనిబర్హణః.

తా. అడ్డసరపాకు, దీపద్రాక్ష, కరక్కాయలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు చక్కెర, తేనె, పిప్పలిచూర్ణము, వేసి పుచ్చుకొనిన రక్తపిత్తము, శ్వాస, ఇవి హరించు.

శ్లో. ముద్గాస్సలాజాస్సయవాస్సకృష్ణాస్సోశీరముస్తాస్సహచందనేన
బలాజలైః పర్యుషితః కషాయస్సరక్తపిత్తం శమయత్యుదీర్ణమ్.

తా. పెసలు, వరిపేలాలు, యవలసత్తు, పిప్పళ్లు, వట్టివేళ్లు, తుంగగడ్డలు, శ్రీగంధము, చిట్టాముదపువేరు, వీటిని సమభాగములుగ దంచి శీతోదకమున నానవేసి మరుదిన ముదయమున కషాయముబెట్టి పుచ్చుకొనిన రక్తపిత్తము నశించు.

శ్లో. పక్వోదుంబరకాశ్మర్యపథ్యా ఖర్జూరగోస్తనీః
మధునా ఘ్నంతి సంలీఢా రక్తపిత్తం పృథక్పృథక్.

తా. అత్తిపండ్లు, గుమ్ముడుపండ్లు, కరక్కాయలు, ఖర్జూరము, దీపద్రాక్ష, వీటిలో దేనినైనను తేనెతోమర్దించి సేవించిన, రక్తపిత్తము శమించు.

శ్లో. శృంగగైరికయోఃకల్కం ధాతక్యా మధుకస్య చ
ఘ్రాణస్రుతేసృజిప్రోక్తం యోషిత్క్షీరేణ నావనమ్.

తా. అల్లము, కావిరాయి, ఆరెపువ్వు అతిమధురము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు చనుబాలుబోసి నస్యముజేసిన రక్తపిత్తము నశించు,

శ్లో. మూలాని పుష్పాణి చ మాతులుంగ్యాః
స్సమం పిబేత్తండులధావనేన
ఘ్రాణప్రవృత్తే కలమాశు దేయం
సశర్కరం నాసికయోః పయో వా.

తా. మాదీఫలపువేరుపట్టయైనను, దానిపువ్వులయైనను, బియ్యపుకడుగుతో నూరి పుచ్చుకొనినను, లేక దానిరసములో చక్కెర, చనుబాలు కలిపి ముక్కులలో పిండినను రక్తపిత్తము హరించు.

శ్లో. ఉదుంబరాణి పక్వాని గుడేన మధునా పిబ
ఉపభుక్తాని నిఘ్నంతి నాసారక్తం నృణాం ధ్రువమ్.

తా. అత్తిపండ్లను సమముగ పాతబెల్లముయైనను, తేనెయైనను, జేర్చి భక్షించిన నాసికారక్తము హరించు.

శ్లో. హరీతకీదాడిమపుష్పదూర్వాలాక్షారసోనస్య విధానయోగాత్
నివారయత్యేవ చిరప్రవృత్తమప్యాశు నాసాంతరశోణితౌఘమ్.

తా. కరక్కాయలు, దాడింబపువ్వులు, గరికె, లక్క, వీటిని సమభాగములుగ నుదకముచే దంచి రసముదీసి ముక్కులలో పిడిచిన బహుకాలముగ స్రవింపుచుండెడి నాసికారక్తము హరించు.

శ్లో. శృతేనాజేన పయసా సుపిష్టం కుంకుమం పిబేత్
ఊర్ధ్వరక్తవినాశాయ తేనైవాజేన భోజనమ్.

తా. కుంకుమపువ్వును మేకపాలచే నూరి యుండికించిత్త్రాగిన ఊర్ధ్వముఖమునుండి స్రవించెడి రక్తపిత్తము హరించు. ఇందుకు పథ్యము.— మేకపాలతో అన్నమును భుజింపవలయును.

శ్లో. యష్టిమధుసమాయుక్తం క్షీరం సంక్వాథ్య శీతలమ్
శర్కరామధుసంమిశ్రం రక్తపిత్తాపహం పిబేత్.

తా. ఆవుపాలలో అతిమధురంబును వైచి చక్కగకాచి కించిదుష్ణంబుగ నుండునపుడు అందు చక్కెరతేనెవేసి పుచ్చుకొనిన రక్తపైత్యం బతిశీఘ్రంబుగ నశించు.

శ్లో. పలాశకల్కః క్వాథో వా సుశీతశ్శర్కరాన్వితః
పిబేద్వా మధుసర్పిర్భ్యాం గవాశ్వశకృతోరసమ్.

తా. మోదుగపువ్వులను నుదకంబుచే నూరి అందు చక్కెర కలిపిత్రాగినను, లేక ఆపువ్వులను కషాయముజెట్టి అందు చక్కెర జేర్చి త్రాగినను, లేక ఆవుపేడ రసమునందైనను, గుఱ్ఱపులద్దెరసమునందైనను, తేనె, నెయ్యి, కలిపి త్రాగినను, రక్తపిత్తము నశించు.

శ్లో. సక్షౌద్రం గ్రంథితే రక్తే లిహ్యాత్పారావతం శకృత్.

తా. తేనెలో పావురపిట్టమలమును కలిపి సేవించిన శరీరమునందలి గ్రంథులు నశించు.

శ్లో. అతినిస్సృతరక్తో వా క్షౌద్రేణ రుధిరం పిబేత్.

తా. రక్తపిత్తాదులచే మిగుల రక్తవిహీనంబైనరోగి, కుంకుమపువ్వును తేనెలో నూరి సేవించిన రక్తము వృద్ధియగు.

శ్లో. ఖదిరస్య ప్రియంగూనాం కోవిదారస్య శాల్మలేః
పుష్పచూర్ణాని మధునా లిహ్యాద్వా రక్తపిత్తనుత్.

తా. చండ్రపువ్వులు, ప్రేంకణపుపువ్వులు, ఎఱ్ఱకాంచనపువ్వులు, బూరుగ పువ్వులు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు తేనెకలిపి సేవించిన రక్తపిత్తము హరించు.

శ్లో. అశ్వత్థపత్రాగ్రరసాత్షడంశో
బోళోఽథ తస్మాద్ద్విగుణం మధు స్యాత్
రక్తప్రవాహోహృదయస్థితం వా
వాతో యథాభ్రం హరతే తథైవ.

తా. రావిచిగురురసము ౧ భాగము, రక్తబోళము ౬ భాగములు, తేనె ౧౨ భాగములు, ఇత్తెఱంగున వీటిని నేకముజేసిత్రాగిన రక్తస్రావము, హృదయమున గూడు కట్టుకొనియుండెడిరక్తము, "వాయువు మేఘంబుల నెగరకొట్టుచందంబున" ఇవి హరించు.

శ్లో. జయేన్నాసాశ్రితం రక్తం లీఢం వా క్షౌద్రపావకమ్.

తా. చిత్రమూలమును చూర్ణముజేసి అందు తేనెకలిపి సేవించిన బహుకాలం బుగ నాసికమునుండి స్రవింపుచుండెడిరక్తము హరించు.

శ్లో. గంధం సూతం మాక్షికం లోహచూర్ణం
సర్వం ఘృష్టం త్రైఫలేనోదకేన
లోహే పాత్రే గోపయస్యైవ ధృత్వా
రాత్రౌ దద్యాద్రక్తపిత్తప్రశాంత్యై.

తా. శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన పాదరసము, హేమమాక్షికభస్మము, లోహభస్మము, వీటిని సమభాగములుగ నొకటిగజేర్చి ఇనుపపాత్రయందు దునిచి కరక తాండ్ర ఉశిరికలకషాయముచే చక్కగ మర్దించి అందొక వరహాయెత్తును ఆవుపా లతో రాత్రులయందు పుచ్చుకొనిన రక్తపిత్తములు హరించు. (ఇది రక్తపిత్తసుధ యను ఖడు,

శ్లో. శాలిషష్టికనీవారచణకముద్గామసూరకాః
శ్యామాకాశ్చ ప్రియంగుశ్చ భోజనం రక్తపిత్తినామ్.

తా. ౬౦ దినంబులకుఫలించెడి వరిబియ్యము,నీవారతండులము, (అనఁగా నివ్వరిబియ్యము) శనగలు, పెసలు, చిరుశనగలు, చామబియ్యము, కొఱ్ఱబియ్యము, వీటిని రక్తపిత్తరోగులు భుజింపవలయును.

ఇట్లు రక్తపిత్తచికిత్స ముగిసెను.

* రాజయక్ష్మలక్షణము.

శ్లో. దైన్యం కాసమదాంగభేదవమథుశ్లేష్మాస్యతిశ్వాసతా
శోషస్త్వాలుతలేఽగ్నిమాంద్యమసకృన్నిష్ఠీవనం గాత్రరుక్
దాహః పాదకరాంబుజే స్వరహతిర్జాడ్యం చ హిక్కాజ్వరో
విడ్భేదక్లమపీనసారుచియుతస్స్యాద్రాజయక్ష్మా గదః.

తా. దైన్యము, కాస, మదము, శరీరమునొప్పి, వాంతి, కఫము, అతిశ్వాస, పీనస, అరుచి, అగ్నిమాంద్యము, శరీరము పోట్లు, కాళ్లుచేతులుమంట, స్వరభేదము, జడత్వము, వెక్కిళ్ళు, జ్వరము, బడలిక, ఇవి గలుగుట, దవడలు శుష్కించుట, సదా గళ్ళలుపడుచుండుట, మలము పెంటికలుకట్టి వుంటలుగపడుచుట, ఇట్టి లక్షణంబులు గలిగిన రాజయక్ష్మరోగంబని ఎఱుఁగవలయు.

శ్లో. కించిల్లింగయుతం దీప్తపావకం త్వకృశం నరమ్
ఉపాచరేదాత్మవంతం యక్ష్మిణం సాధ్యలక్షణమ్.

తా. పైలక్షణంబులలో కొన్నిలక్షణంబులును, అగ్నిదీపనమును, గలిగి దేహము శుష్కింపక బలంబును గలిగియుండెనేని యట్టియక్ష్మరోగి చికిత్స కర్హుండగు.

శ్లో. అర్థలింగైః కృచ్ఛ్రసాధ్యం సర్వలింగైః పరిత్యజేత్.

తా. మరియు నాయక్ష్మరోగికి పైన జెప్పినలక్షణంబులలో అర్థలక్షణంబులు మాత్రము కలిగియుండిన కష్టసాధ్యంబనియు, అన్నిలక్షణంబులుండిన నసాధ్యంబనియు ఎఱుంగవలయు.

శ్లో. అన్నస్య ద్వేషిణం కృచ్ఛ్రమేహినం శుక్లలక్షణమ్
స్త్రీసక్తం పథ్యక్షీణం వా క్షీణశుక్రం పరిత్యజేత్.

---

* ఇదియ క్షయరోగము.

తా. అన్నద్వేషముగలుగుట, అతిప్రయాసతో శుక్లయుక్తమగు మూత్రమును విసర్జించుట, మైథునమును వర్జింపకయుండుట, క్షీణధాతువు గలిగియుండుట, ఇట్టిలక్షణంబులు గలయక్ష్మరోగి జీవించుట దుర్లభముగాన చికిత్సజేయం జనదు.

శ్లో. క్షీయంతే ధాతవస్సర్వే తతశ్శుష్యతి మానవః
పరం దినసహస్రం తు యది జీవతి మానవః.
సుభిషగ్భిరుపక్రాంత స్తరుణశ్శోషపీడితః.

తా. క్షయరోగికి సర్వధాతువులు నశించి దేహము దినేదినే క్షీణింపుచుండు. కావున నిది యుత్పత్తియగునపుడే తగినచికిత్సలం జేయవలయు. ఇట్లు చికిత్సలుజేసినను నాయక్ష్మరోగి ౧౦౦౦ దినములలో యమపురికేగు.

శ్లో. మలాయత్తం బలం పుంసాం శుక్రాయత్తం తు జీవితమ్
తస్మాద్యత్నేన సంరక్షేద్యక్ష్మిణో బలరేతసీ.

తా. నరునకు బలంబునకు మలంబును, జీవించియుండుటకు శుక్రంబును కారణములు గాన యక్ష్మరోగి సర్వప్రయత్నములచే రేతస్సు, మలము, వీటిని సంరక్షింపుచుండవలయు.

శ్లో. పురీషం యత్నతో రక్షేచ్ఛుష్యతో రాజయక్ష్మణః
సర్వధాతుక్షయార్తస్య బలం తస్య హి విడ్బలమ్.

తా. యక్ష్మరోగముచే శుష్కించినవారికి స్వల్పముగ మలముజారెడు ఔషధములను నివ్వవలయు. సర్వధాతువులకును మలమే బలంబుగనుండుటచే మలపుష్టి గలుగునటుల తగినఔషధాదులను సగా నివ్వవలయు.

శ్లో. క్షయాదౌ శోధనం దద్యాద్వమనం రేచనం తథా
వాతశ్లేష్మహరం క్వాథం దద్యాద్దోషాపహం పురా.

తా. క్షయరోగారంభమున వమనమునకైనను, విరేచనమునకైనను, ఔషధంబును బుచ్చుకొనుటయగాక వాతశ్లేష్మంబులనుహరించెడి కషాయాదులను సగా సేవింపవలయు.

రాజయక్ష్మచికిత్స.

శ్లో. కృష్ణాద్రాక్షా సితాలేహః క్షయహా క్షౌద్రతైలవాన్
మధుసర్పిర్యుతో వాశ్వగంధా కృష్ణాసితోద్భవః.

తా. పిప్పళ్ళు, దీపద్రాక్ష, చక్కెర, తేనె, ఆవనూనె, వీటిని లేహముజేసి నెల్లికాయంత భక్షించినను, లేక తేనె, నెయ్యి, పెన్నేరుగడ్డ, పిప్పళ్ళు, చక్కెర, వీటిని లేహముజేసి నెల్లికాయంత భక్షించినను, యక్ష్మరోగము శమించు.

శ్లో. ఫలత్రికక్వాథవిశుద్ధమాదౌ
సిద్ధం గుడూచ్యా దశమూలసిద్ధమ్
క్షీరాదికాకోలియుగాదిసిద్ధం
శిలాజతు స్యాత్క్షయిషు ప్రశస్తమ్.

తా. కచ్చూరశిలాజిత్తును సన్నగనూరి మడతబట్టిన మూటగట్టి కరక్కాయ, తానికాయ, ఉసిరికవరగు, వీటికషాయముచే నుడికించి పిదప తిప్పతీగకషాయము, దశమూలముల కషాయము, ముయ్యాకుపొన్న కషాయము, కాకోలికషాయము, క్షీరకాకోలి కషాయము, వీటిచే వేర్వేరుగ భావనజేసి 3 గురుగింజలయెత్తు సేవించిన యక్ష్మరోగము శమించు.

శ్లో. వృంతాకం కారవేల్లం చ తైలం బిల్వం చ రాజికామ్
మైథునం చ దివానిద్రాం క్షయీ కోపం వివర్జయేత్.

తా. వంకాయలు, కాకరకాయలు, నువ్వులనూనె, మారేడుపిందెలు, ఆవాలు. మైథునము, పగలునిద్రించుట, కోపము, వీటిని యక్ష్మరోగి వర్జింపవలయు.

శ్లో. దశమూలబలారాస్నాపుష్కరాదారునాగరైః క్వథితమ్
పేయం పార్శ్వాంసశిరోరుక్షతకాసాదిశాంతయే సలిలమ్.

తా. దశమూలములు, చిట్టాముదపువేరు, సన్నరాష్ట్రకము, తామరగడ్డలు, దేవదారు, తుంగగడ్డలు, వీటిని సమభాగములుగ కషాయముజెట్టి పుచ్చుకొనిన పార్శ్వములు, భుజములు, శిరస్సు, ఱొమ్ము, వీటియందలి శూలలు, దగ్గు, శ్వాసము, ఇవియన్నియు హరించు. (ఇది దశమూలకషాయము.)

శ్లో. శర్కరామధుసంయుక్తం నవనీతం లిహన్క్షయీ
క్షీరాశీ లభతే పుష్టిమతుల్యే చాజ్యమాక్షికే.

తా. కలకండను చూర్ణముజేసి అందు తేనె, వెన్న కలిపి భక్షించినను, లేక, తేనె, నెయ్యి కలిపి పుచ్చుకొనినను క్షయము శమించు. మఱియు క్షయరోగి పాలు త్రాగిన శరీరంబునకు పుష్టిగలుగు.

శ్లో. కూశ్మాండకగిరోత్థేన రసేన పరిపేషితమ్
లాక్షాకర్షద్వయం పీత్వా జయేద్రక్తక్షయం తథా.

తా. అడవిగుమ్మడుకాయ రసముదీసి అందు ౨ తులముల లక్కచూర్ణము కలిపి త్రాగిన రక్తక్షయము శమించు.

శ్లో. శతపుష్పాసమధుకం కుష్ఠం తగరచందనే
ఆలేపనం స్యాత్సఘృతం శిరఃపార్శ్వాంసశూలనుత్.

---

* నెయ్యి, తేనె, వీటిని సమముగ జేర్చందగదు.

తా. పెద్దసోపు, అతిమధురము, కోష్ఠు, గ్రంథితగరము, శ్రీగంధము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు నెయ్యిబోసి నూరి, తలనొప్పి, పార్శ్వపునొప్పి, భుజములనొప్పి, వీటికి లేపనముజేసిన నవి హరించు.

శ్లో. ఏలాపత్రం నాగపుష్పం లవంగా
భాగాస్త్వేషాం ద్వౌ చ ఖర్జూరకస్య
ద్రాక్షాయష్టీశర్కరాపిప్పలీనాం
చత్వారో్యతత్క్షౌద్రయుక్తం క్షయే స్యాత్.

తా. ఏలకాయలు, లవంగపత్రి, నాగకేసరములు, లవంగములు, ఇవి దినుసు ౧కి ౧ భాగము, ఖర్జూరపుకాయలు ౨ భాగములు, ద్రాక్ష, అతిమధురము, చక్కెర, పిప్పళ్ళు ఇవి ౪ భాగములు, ఈతీరున వీటిని చూర్ణముజేసి అందు తేనె కలిపి భక్షించిన క్షయరోగము శమించు.

శ్లో. బలా విదారీ శ్రీపర్ణి బహుపత్రీ పునర్నవా
పయసా నిత్యమభ్యస్తాశ్శమయంతి క్షతక్షయమ్.

తా. చిట్టాముదపువేరు, నేలగుమ్ముడుగడ్డ, గుమ్ముడువేరు, మల్లుచామంతి, తెల్లగలిజేరువేరు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు ఆవుపాలు కలిపి త్రాగిన క్షయము శమించు.

శ్లో. సధాన్యయవగోధూమాముద్గాశ్చాపి సదా హితాః
స్త్రియశ్చతుఃపదే శ్రేష్ఠాః పుమాంసో విహగామతాః.

తా. దనియాలు, యవలసత్తు, గోధుములసత్తు, పెసలు, ఆడమృగాదులమాంసము, మొగపక్షిమాంసము, వీటిని భక్షించుటచే క్షయరోగికి హితంబు గలుగు.

శ్లో. ఛాగం మాంసం పయశ్ఛాగం సర్పిశ్ఛాగం సశర్కరమ్
ఛాగోపసేవా సతతం ఛాగమధ్యే తు యక్ష్మనుత్.

తా. మేకమాంసము, మేకపాలు, మేకనెయ్యి, చక్కెర, వీటిని భక్షించినను, లేక క్షయరోగి మేకలమందలో సదా కూర్చుండియుండినను సమస్తక్షయరోగములు శమించు.

శ్లో. గీతావాదిత్రశబ్దైశ్చ ప్రియస్తుతిభిరేవ చ
హర్షణాశ్వాసనైర్నిత్యం గురూణాం సముపాసనైః.
బ్రహ్మచర్యేణ దానేన తపసా దేవతార్చనైః
సత్యేనాచారయోగేన రవిమండలసేవయా.
వైద్యవిప్రార్చనాచ్చైవ రోగరాజో నివర్తతే.

తా. గీతము, వాద్యము, వేదఘోషము, ప్రియమగుస్తుతి, సంతోషము, వీటిచే యక్ష్మరోగికి హితము గలుగు. మరియుం గురుసేవజేయుంట, బ్రహ్మచర్యమునందుండుట, దానంబిచ్చుట, తపంబొనర్చుట, దేవతార్చనజేయుంట, సూర్యోపాసనము గావించుట, సత్యము, ఆచారము, ఇవి గలిగియుండుట, వైద్యులను, బ్రాహ్మణులను బూజించుట, వీటిచే రాజయక్ష్మరోగము నివృత్తియగు.

రాజయక్ష్మరోగమునకు రసచికిత్స.

శ్లో. రసభస్మత్రిభాగం స్యాద్భాగైకం హేమభస్మకమ్
మృతతామ్రస్య భాగైకం శిలాగంధకతాళకమ్.
ప్రతిభాగద్వయం శుద్ధమేకీకృత్వావచూర్ణయేత్
వరాటాన్పూరయేత్తేన చాజాక్షీరేణ టంకణమ్.
పిష్ట్వా తేన ముఖం రుద్ధ్వా మృద్భాండే సన్నిధాపయేత్
శుష్కం గజపుటే పాచ్యం చూర్ణయేత్స్వాంగశీతలమ్.
రసో రాజమృగాంకోఽయం చతుర్గుంజః క్షయాపహః
ఏకోనత్రింశన్మరిచైర్ఘృతేన సహ భక్షయేత్.
దశానాం పిప్పలీనాం చ చూర్ణం దత్వా ప్రదాపయేత్
క్షయే కాసజ్వరే పాండౌ గ్రహణ్యాం చాతిసారకే.

తా. పాదరసభస్మము 3 భాగములు, సువర్ణభస్మము ౧ భాగము, తామ్రభస్మము ౧ భాగము, శుద్ధిజేసిన మణిశిల ౨ భాగములు, శుద్ధిజేసిన గంధకము ౨ భాగములు, శుద్ధిజేసిన హరితాళకము ౨ భాగములు, ఈరీతి వీటినెల్ల ఖల్వమున చక్కగ ౧ దినము మర్దించి పెద్దతొఱ్ఱగవ్వలయం దీభస్మంబు నునిచి వెలిగారమును మేకపాలతో నూరి ఆగవ్వలమూతికి సందులేకుండునటుల పొదగి యెండబెట్టి తగుమాత్ర పుకుండయం దాగవ్వలనునిచి దానిమూతిని ప్రమిదెచే మూసి చీలమన్నుపట్టించి గజపుటమువేసి స్వాంగశీతలమున దానిని గ్రహించి ఖల్వమునందుంచి నన్నగి నూరియుంచుకొని ౨౯ గట్టిమిరియాలను వెచ్చజేసి చూర్ణముగావించి అందు నాలుగుగురిగింజలయెత్తు ఔషధమును వేసి సేవించినను, లేక ౧౦ పిప్పళ్ళను వెచ్చజేసి చూర్ణముగావించి అందు ౪ గురిగింజలయెత్తు ఔషధమును వైచి దానికిసమముగ నెయ్యిగలిపి సేవించినను, క్షయరోగములు, దగ్గు, జ్వరములు, పాండువు, గ్రహణి, అతిసారము, ఇవియన్నియుం నివృత్తియగు. (ఇది రాజమృగాంకరసము.)

ఇట్లు రాజయక్ష్మరోగచికిత్స ముగిసెను.

కాసలక్షణము.

శ్లో. ప్రాణోహ్యుదానానుగతః ప్రదుష్ట
స్సంభిన్న కాంస్యస్వనతుల్య ఘోషః
నిరేతి వక్త్రాత్సహసా సఘోషో
మనీషిభిః కాస ఇతి ప్రదిష్టః.

తా. ప్రాణవాయువు యుదానవాయువు తోడంగూడి దుష్టమై "భిన్నంబైన కంచుభాండము మ్రోగుచందంబున" రోగి వాగ్ద్వారంబునుండి అకస్మాత్తుగ శబ్దంబులు జనింపుచుండు. ఇటుల జనించెడిశబ్దములే కాస యనంబడు.

శ్లో. పంచ కాసా స్మృతా వాతపిత్తశ్లేష్మక్షతక్షయైః
క్షయాయోపేక్షితాస్సర్వే బలినశ్చ యథోత్తరమ్.

తా. వాతపిత్తశ్లేష్మములు ప్రకోపించి హృదయస్థానము నాశ్రయించుకొని క్షయరూపకమై క్రమేణ వాతకాస, పిత్తకాస, కఫకాస, ఉరక్షతకాస, క్షయకాస, లను ౫ విధములగు కాసలు జనించి క్రమేణ నొకటికన్నొకటి ప్రబలమై యనేక కాసక్షయరోగంబులను జనింపంజేయు. ఇట్లుత్పన్నంబయ్యెడి కాసక్షయములు కుదురుట దుర్లభంబయినను, వాటికి చికిత్సలం జేయుచుండవలయు. అట్లు చికిత్సలంజేయక ఉపేక్షించిన నారోగి యతిసత్వరంబుగ యమపురికి నయింపంబడు.

శ్లో. శుష్కం వినిష్ఠీవతి దుర్బలస్తు
ప్రక్షీణమాంసం రుధిరం సపూయమ్
తం సర్వలింగం భృశదుశ్చికిత్స్యం
చికిత్సితజ్ఞాః క్షయజం వదంతి.

తా. దినదినంబునకును దుర్బలంబుచే శరీరము కృశించి, "శుష్కించిన కాష్ఠంబుభంగి" ఎముకలు, మాంసము, రక్తము, చీము, ఇవి నశించి రక్తయుక్తమయి దుర్గంధముతోగూడి శుష్కించియుండెడి కఫము వాగ్ద్వారంబునుండి వెడలుచుండిన నదియ క్షయకాస మనబడు. ఈకాసరోగమే వృద్ధియై క్షయరోగంబును ఉత్పత్తిచేయునని ధన్వంతరి మొదలగు ఆయుర్వేదగ్రంథకర్తలు వక్కాణించిరి. కావున నిది అసాధ్యమయినరోగంబుగ నున్నయది.

కాసచికిత్స.

శ్లో. అమృతా నాగరం ఫంజీ వ్యాఘ్రీపర్ణీ చ సాధితః క్వాథః
పీతస్సకణాచూర్ణశ్శ్వాసకాసౌ జయత్యాశు.

తా. పిప్పలీగె, తుంగగడ్డలు, గంటుభారంగి, యజ్ఞఆముదపువేరు, కోలపొన్న, వీటిని సమభాగములుగ కషాయము బెట్టి అందు పిప్పలిచూర్ణము కలిపి త్రాగిన శ్వాస కాసలు హరించు.

శ్లో. తాళీశపత్రం మరిచం నాగరం పిప్పలీతుగా
యథోత్తరం భాగవృద్ధ్యా త్వగేలాచార్ధభాగికే.
పిప్పల్యష్టగుణా చాత్ర ప్రదేయా సితశర్కరా
శ్వాసకాసారుచిహరం తచ్చూర్ణం దీపనం పరమ్
హృత్పాండుగ్రహణీశోషప్లీహశోషజ్వరాపహమ్
ఛర్ద్యతిసారశూలఘ్నం మలవాతానులోమనమ్.

తా. తాళిసపత్రి ౧ తులము, మిరియాలు ౨ తులములు, తుంగగడ్డలు 3 తులములు, పిప్పళ్లు ర తులములు, వెదురుప్పు ౫ తులములు, లవంగపట్ట ½ తులము, ఏలకులు ½ తులము, ఇత్తీరున వీటిని చూర్ణంబుగాఁజేంచి అందు ఖండశర్కర 3౨ తులములు కలిపి సాయంప్రాతఃకాలములయందు సేవించిన శ్వాసకాసలు, అరుచి, హృద్రోగము, పాండురోగము, సంగ్రహణి, క్షయము, ప్లీహము, శోభ, జ్వరము, వాంతి, అతిసారము, శూల, మలబద్ధవాయువు అనులోమవాయువు, ఈ మొదలగు రోగంబులు హరించి అగ్నిదీపనము సగా గలుగు. (ఇది తాళిసచూర్ణము.)

శ్లో. అపామార్గస్య పంచాంగం సంపిష్టం నీలికారసే
శిలాతాళకసంయుక్తం వస్త్రే పర్పటికావృతా.
సాగ్నౌ క్షిప్త్వా భవేద్ధూమస్తం నిపీయ ముఖేన తు
వారయేద్దుస్తరం కాసం శ్వాసం ఘోరం భయావహమ్.

తా. ఉత్తరేణి పంచాంగములు (అనగా, ఉత్తరేణవేళ్లు, విత్తులు, ఆకులు, పట్ట, పువ్వులు) వీటిని నల్లవావిలియాకురసముచే నూరి అందు మణిశిల, హరితాళకము, వీటిని సమభాగములుగ కలిపి నూరి ఉశిరికాయంత ప్రమాణమునకు మించకుండునటుల వడియములు జేసి యెండించి వస్త్రమున మూటగట్టి అగ్నియందునిచి దానిపొగను త్రాగిన నఘోరంబగు శ్వాసకాసలు హరించు.

శ్లో. సంయుతం మధుసర్పిర్భ్యాం చూర్ణం త్రికటుసంభవమ్
నిహంతి తరసా కాసాన్సాధివ సతాం హరిః.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు తేనె నెయ్యి కలిపి భక్షించిన "సాధువుల వ్యసనంబును శ్రీహరి పరిహరించుచందం బున" శీఘ్రంబుగ శ్వాసకాసలు హరించు.

శ్లో. సేవితం మధుఖండాభ్యాం చూర్ణం మరిచజం యది
కిమర్థం క్రియతే చింతా శ్వాసకాసపరాజితైః.

తా. తేనె, కలకండ, వీటిని సమభాగములుగ * మిరియాలచూర్ణంబున కలిపి ప్రతిదినము సేవింపుచుండిన శ్వాసకాసలు నివృత్తియగు.

శ్లో. పిప్పలీ పిప్పలీమూలం విశ్వౌషధవిభీతకైః
మధునా సేవితం కాసః ప్రశామ్యతి కుతూహలాత్.

తా. పిప్పళ్ళు, మోడి, శొంఠి, వస, తానికాయ, వీటిని సమభాగములుగ చూర్ణముగావించి అందు తేనెకలిపి పుచ్చుకొనిన శ్వాసకాసలు హరించు.

శ్లో. వచేత్తు ద్రాం సపంచాంగాం పుటపాకేన తద్రసః
పిప్పలీచూర్ణసంయుక్తః కాసశ్వాసజ్వరాపహః.

తా. నేలములకవేరు, ఆకులు, పూలు, విత్తులు, పట్ట, వీటిని దంచి రసము దీసి వెచ్చజేసి యందు పిప్పలిచూర్ణము కలిపి త్రాగిన శ్వాసకాశలు, జ్వరము, ఇవి హరించు.

శ్లో. భార్గీద్రాక్షాసటీశృంగీపిప్పలీవిశ్వభేషజైః
గుడతైలయుతో లేహో హితో మారుతకాసినామ్.

తా. గంటుభారంగి, దీపద్రాక్ష, కచ్చూరములు, కరకపువ్వు, పిప్పళ్లు, శొంఠి, వీటిని సమభాగములుగ చూర్ణముగావించి అందు బెల్లము, ఆవనూనె వయిచి లేహపక్వముగవండి ౧ తులము భక్షించిన వాయువుచే జనించిన శ్వాసకాసలు హరించు.

శ్లో. శ్రీఖండయష్టి మధుశాలిపర్ణి
పాఠా పటోలేంద్రయవాబృహత్యౌ
మూర్వా గుడూచీ కటుకా కషాయః
క్షయోత్థకాసే చ సపిప్పలీకః.

తా. శ్రీగంధము, అతిమధురము, కోలపొన్న, అగరుశొంఠి, చేదుపొట్లు, కొడిశ విత్తులు, చిన్నములక, పెద్దములక, చాగవేరు, తిప్పతీగె, కటుకరోహిణి, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు పిప్పలి చూర్ణము కలిపి త్రాగిన క్షయంబుచే జనించిన శ్వాసకాసలు హరించు. (ఇది శ్రీఖండాదికషాయము.)

శ్లో. కుల్యాలవంగమరిచాక్షఫలత్వచస్స్యు
స్సారైవస్సమో నిగదితః ఖదిరస్యసారః

* మిరియాలచూర్ణమును నధికముగ నుంచుకొనవలయును.

బబ్బూలవల్కలకషాయజుషాం చతుర్ణాం
కాసాం నిహంతి వటికా ఘటికాత్రయేణ.

తా. లవంగములు, మిరియాలు, తానికాయలబెరడు, వీటిని సమభాగములుగ చూర్ణములుజేసి దీనికిసమముగ చంద్రాచావచూర్ణమును కలిపి అందు నల్లతుమ్మపట్ట కషాయము బోసి నూరి వడియములుజేసి యెండించి భక్షించిన 3 గడియలలో దగ్గు హరించు.

శ్లో. సౌభాగ్యహింగుళకణౌగరళం మరీచం
సంమర్ద్య నింబుజరసేన దినత్రయం చ
ఆనందభైరవవటీ తువరీ ప్రమాణా
నానానుపానసహితా సకలామయఘ్నీ.

తా. శుద్ధిజేసిన వెలిగారము, శుద్ధిజేసిన ఇంగిలీకము, శుద్ధిజేసిన వసనాభి, పిప్పళ్లు, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు నిమ్మపండ్లరసము బోసి 3 దినములు మర్దించి కందిగింజలంతప్రమాణము మాత్రలుజేసి యెండించి అం దొకమాత్రను యుక్తానుపానంబులచే సేవించిన సర్వరోగములు హరించు. (ఇది పం చానందభైరవము.)

శ్లో. అర్కమూలశిలే తుల్యే తతోర్ధే సకటుత్రికమ్
చూర్ణితం వహ్నినిక్షిప్తం పిబేద్ధూమం తు యోగవిత్.
భక్షయేదథ తాంబూలం పిబేద్దుగ్ధమథాంబువా
కాసాః పంచవిధా యాంతి శాంతిమాశు న సంశయః.

తా. జిల్లేడువేరపట్ట, మణిశిల, ఇవి యొక్కొకతులము, శొంఠి, పిప్పలి, మిరి యాలు, ఇవి దినుసుకు ½ తులము, ఇటుల వీటినెల్ల చూర్ణంబుగావించి అగ్నియందు వయిచి యాపొగను త్రాగి తాంబూలచర్వణముచేసినను, లేక పాలనయినను, ఉద కంబునయినను త్రాగినను, 5 విధములగు శ్వాసకాసలు నిస్సంశయముగ నశించు.

శ్లో. మనశ్శిలాలంమరిచం మాంసీ ముస్తా తథేంగుదీ
ఏషాం ధూమాం పిబేచ్చాను సుఖోష్ణం సగుడం పయః.

తా. మణిశిల, మిరియాలు, జటామాంసి, తుంగగడ్డలు, గారచెట్టుపట్ట, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అగ్నియందు వయిచి ఆపొగను త్రాగి పిదప యుష్ణోదక ములో బెల్లము కలిపి త్రాగిన శ్వాసకాసలు హరించు. (ఇది మణిశిలధూపము)

శ్లో. ఏషకాసాన్పృథగ్దృష్టాన్ద్వసన్నిపాతసముద్భవాన్
శనైరపి ప్రయోగేణ సాధయేదప్రసాధితాన్.

తా. పైనజెప్పబడిన ధూపాదులచే సమస్తశ్వాసకాసలు శమించు.

శ్లో. మనశ్శిలాలిప్తదళం బదర్యాశ్శుష్కమాతపే
సక్షారం ధూమపానం చ మహాకాసనిబర్హణమ్.

తా. మణిశిల, యవక్షారము, వీటిని నుదకముచే నూరి రేగాకులకు పట్టించి యెండబెట్టి అగ్నియందునిచి యా పొగను త్రాగిన ప్రబలమగుశ్వాసకాసలు హరించు.

శ్లో. శ్వాసకాసహరౌ బర్హిపాదౌ వా క్షౌద్రసర్పిషా
లిహ్యాన్మరిచచూర్ణం వా సఘృతం క్షౌద్రశర్కరమ్.

తా. నెమలికాళ్ళనునరికి చూర్ణముజేసి అందు తేనె, నెయ్యి, ఇవి సమముగ కలిపి పూటకు ౧ తులముచొప్పున సేవించినను, లేక మిరియాలచూర్ణముతో తేనె, నెయ్యి, చక్కెర, వీటిని సమముగ కలిపి పుచ్చుకొనినను శ్వాసకాసలు హరించు.

శ్లో. బదరీపత్రకల్కం వా ఘృతం భృష్టం ససైంధవమ్
స్వరోపఘాతే కాసే చ లేహమేనం ప్రయోజయేత్.

తా. రేగుఆకులను నూరి కల్కముజేసి అందు నెయ్యిబోసి సైంధవలవణమును కొంచెముగ జేర్చి లేహపాకముగ వండి భక్షించిన కాస, స్వరభేదము, ఇవి హరించు.

శ్లో. జాతీజటాకిసలయైర్బదరీదళైశ్చ
జాతీమసూరకఫలైస్సమనశ్శిలైశ్చ
స్యాద్ధూమవర్తిరిహ గుగ్గులునా సమేతైః
కాసే స్థితే బదరికాగ్నివిదహ్యమానైః.

తా. జాజివేరు, జాజిచిగుళ్లు, రేగుఆకులు, జాజికాయ, చిరిశనగపప్పు, మణిశిల, తెల్లగుగ్గిలము, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి దీనిని రేగుకట్టెల నిప్పులలో వేసి యందలి పొగనుత్రాగిన శ్వాసకాసలు హరించు. (ఇది జాత్యాదిధూపము.)

శ్లో. గుడక్షారోషణకణా దాడిమం శ్వాసకాసజిత్
క్రమాత్పలద్వయార్ధాక్షకర్షార్ధాక్షపలోన్మితమ్.

తా. బెల్లము ౨ తులములు, యవక్షారము ౪ తులము, మిరియాలు ౪ తులము, పిప్పళ్లు ౧ తులము, దాడిమపాలుపు ౪ తులములు, ఇటుల వీటినన్నిటిని చూర్ణముజేసి అందుదకముబోసి ఖల్వమున మర్దించి రేగుగింజలంత మాత్రలుచేసి యందొకమాత్రను భక్షించిన శ్వాసకాసలు హరించు.

శ్లో. త్రిజాతిమర్ధకర్షాంశం పిప్పల్యర్ధపలం సితా
ద్రాక్షామధుకఖర్జూరం పలాంశం శ్లక్ష్ణకల్కితమ్.
మధునా ఘుటికా ఘ్నంతి తా వృష్యా పిత్తశోణితమ్
కాసశ్వాసారుచిఛర్దిమూర్ఛాహిధ్మమతిభ్రమాన్.

క్షతక్షయస్వరభ్రంశప్లీహశోషాఢ్యమారుతాన్
రక్తనిష్ఠీవహృత్పార్శ్వరుక్పిపాసాజ్వరానపి.

తా. లవంగపట్ట ౪ తులము, లవంగపత్రి ౪ తులము, ఏలకులు ౪ తులము, పిప్పళ్లు ౨ తులములు, ఖండశర్కర, దీపద్రాక్ష, అతిమధురము, ఖర్జూరము, ఇవి దినుసుకు నాలుగు తులములు. ఇటుల వీటినన్నిటిని చూర్ణముగావించి అందు తేనెబోసి ఖల్వమున మర్దించి రేగుగింజలంత మాత్రలుజేసి యం దొకమాత్రను భక్షించిన వీర్యవృద్ధి గలుటయగాక శ్వాసకాసలు, రక్తపిత్తము, అరుచి, ఓకర, మూర్ఛ, వెక్కిళ్ళు, మతిభ్రమ, ఉరఃక్షతము, క్షయము, స్వరభేదము, ప్లీహము, శోష, వాయువు, నోటరక్తముపడుట, పార్శ్వశూలలు, శూలలు, దాహము, జ్వరము, ఇవియన్నియు నశించు. (ఇది త్రిజాతకగుటిక.)

శ్లో. అభ్రకం హారబీజం చ తీక్ష్ణశుల్బసమన్వితమ్
కాసమర్దవరాగస్తివేతసామ్లైర్విభావయేత్.
చతుర్గుంజావటీ హంతి కాసం పంచవిధం తథా.

తా. అభ్రకభస్మము, శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన గంధకము, ఉక్కుభస్మము, తామరభస్మము, వీటిని సమభాగములుగ ఖల్వమునం దునిచి దురదగొండివేళ్ళు, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, అవిశాకు, పుల్లప్రబ్బలి, వీటి కషాయములచే వేర్వేరుగ భావనజేసి పిదప చక్కగ మర్దించి ౮ గురిగింజలయెత్తు మాత్రలుజేసి నీడనయెండించి అం దొకమాత్రను భక్షించిన ౫ విధములగు శ్వాసకాసలు నశించు. (ఇది కాసారి రసము.)

ఇట్లు కాసచికిత్స ముగిసెను.

* హిక్కాశ్వాసలక్షణము.

శ్లో. ముహుర్ముహుర్వాయురుదేతి సస్వనో
యకృత్ప్లీహాంత్రాణి ముఖాదివాక్షిపన్
సఘోషవానాశు హినస్తి యస్మా
త్తతస్తు హిక్కేత్యభిధీయతే బుధైః.

తా. వాయువు శబ్దంబుతోగూడి పలుమారు బైలువెడలునపుడు † యకృత్తు ప్లీహము, ఆంత్రము, వీటిని కక్కునట్లు ధ్వనితోడ బైలువెడలునదియ హిక్కారోగము. మరియు నిది ప్రాణములను నశింపంజేయుటచే హిక్క యనబడు.

---

* హిక్క అనగా వెక్కిళ్లు.

† ఉదర దక్షిణపార్శ్వంబునం దుండెడి కృష్ణవర్ణయుక్తమగు మాంసము, బొమ్మునం దెడమప్రక్కనుండెడి పచ్చనిమాంసము. పేగులు.

శ్లో. యైరేవ కారణైర్హిక్కా బహుభిస్సంప్రజాయతే
తైరేవ కారణైశ్శ్వాసో ఘోరో భవతి దేహినామ్.

తా. ఏకా్కరణంబులచే హిక్కారోగము జనింపుచున్నదో ఆకారణంబుల చేతనే మహాఘోరంబగు శ్వాసకాసలును జనించు.

శ్లో. ఊర్ధ్వశ్వాసే ప్రకుపితే హ్యధశ్శ్వాసో నిరుధ్యతే
ముహ్యతే తామ్యతే చోర్ధ్వం శ్వాసస్తస్యైవ హంత్యసూన్.

తా. ఇటులజనించిన ఊర్ధ్వశ్వాసము ప్రకోపించెనేని అధశ్శ్వాసము అడ్డగింపబడు. ఇటుల అడ్డగింపబడుటచే మోహము, తాపము, ఇవి జనించుటయగాక నిది అపానస్థానంబున కుపితమయి ప్రాణవాయువును నశింపంజేయు.

శ్లో. గ్రీవాశిరసిసంగృహ్య శ్లేష్మాణం సముదీర్య చ
కరోతి పీనసం తేన రుద్ధో ఘుర్ఘురుకం తథా.

తా. మఱియు నీఊర్ధ్వశ్వాసము, కంఠము, శిరస్సు, వీటియందు వ్యాపకమయి కఫమును నాకర్షించి పీనసమును జనింపంజేయుటచే కంఠమున గుఱ్ఱుగుఱ్ఱుమను నొక శబ్దము జనించు.

శ్లో. శ్లేష్మణా దహ్యమానేవ భృశం భవతి దుఃఖితః
తస్యైవ చ విమోక్షాంతే ముహూర్తం లభతే సుఖమ్.

తా. కఫమును శ్వాసముపీల్చి ఘట్టిపరచి యది బయిలువెడలకుండునటుల నిరోధింపుచుండుటచే మహాబాధ గలుగు. ఆకఫము బయిటికి వెడలినపిదప నొకముహూర్తకాలము సుఖంబుగ నుండు.

హిక్కా శ్వాసచికిత్స.

శ్లో. హిక్కాశ్వాసీ పిబేద్భార్గీం సవిశ్వాముష్ణవారిణా
నాగరం వా సితాభార్గీం సౌవర్చలసమన్వితమ్.

తా. గంటుభారంగి, శొంఠి, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి ఆం దుష్ణోదకము కలిపిత్రాగినను, లేక శొంఠి, చక్కెర, గంటుభారంగి, సౌవర్చలవణము వీటిని సమభాగములుగ చూర్ణముజేసి ఉష్ణోదకంబున కలిపిత్రాగినను, వెక్కిళ్లు, శ్వాస ఇవి హరించు.

శ్లో. శృంగీకటుత్రికఫలత్రయకంటకారీ
భార్గీసపుష్కరజటాలవణాని పంచ

చూర్ణం పిబేదశిశిరేణ జలేన హిక్కా
శ్వాసోర్ధ్వవాతకస వాయరుచిషు ప్రశస్తమ్.

తా. కర్కటశృంగి, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, నేలములక, గంటుభారంగి, తామరగడ్డలు, జటామాంసి, సైంధవలవణము, పాకరలవణము, బిడాలవణము, కాచలవణము, ఉప్పు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అం దుష్ణోదకము కలిపి త్రాగిన వెక్కిళ్లు, శ్వాస, ఊర్ధ్వవాతము, దగ్గు, అరుచి, ఇవియన్నియును హరించు. ఇది శృంగ్యాదిచూర్ణము.

శ్లో. శుంఠీకణామరిచనాగదళంత్వగేలా
చూర్ణం కృతం క్రమవివర్ధితమూర్ధ్వమంత్యాత్
ఖాదేదిదం సమసితం గుదజాగ్నిమాంద్య
కాసారుచిశ్వాసనకంఠహృదామయేషు.

తా. శొంఠి ౬ భాగములు, పిప్పళ్ళు ౫ భాగములు, మిరియాలు ౪ భాగములు, తమలపాకులు 3 భాగములు, లవంగపట్ట ౨ భాగములు, ఏలక్కాయలు ౧ భాగము, యిటుల వీటినెల్ల చూర్ణముగావించి దీనికిసమముగ చక్కెరకలిపి పుచ్చుకొనిన హిక్కాశ్వాసము, మూలవ్యాధి, అగ్నిమాంద్యము, దగ్గు, అరుచి, కంఠరోగము, హృద్రోగము, యివియన్నియును నశించు.

శ్లో. మధుకం మధుసంయుక్తం పిప్పలీశర్కరాన్వితా
నాగరం గుడసంయుక్తం హిక్కాఘ్నం నావనత్రయమ్.

తా. అతిమధురము, తేనె, వీటిని సమభాగములుగ నూరి నస్యముజేసినను, పిప్పళ్లు, చక్కెర, వీటిని సమముగ నూరి నస్యముజేసినను, అల్లము, బెల్లము, వీటిని సమముగ నూరి నస్యముజేసినను, వెక్కిళ్ళు హరించు.

శ్లో. కటుతైలేన సంయుక్తో గుడో యావన్న సేవితః
తావన్నశ్యతి కింశ్వాసః పీయూషమధురాధరే.

తా. ఆవనూనెలో బెల్లము కలిపిసేవించిన ఊర్ధ్వశ్వాసయుక్త మగు వెక్కిళ్ళు తత్క్షణంబున హరించు.

శ్లో. కపిత్థస్వరసో వాపి రస ఆమలకస్య చ
పిప్పలీక్షౌద్రసంయుక్తో హిక్కాశ్వాసనివారణః.

తా. వెలగగుజ్జు, నెల్లికాయరసము, వీటిలో దేనియందయినను, పిప్పలిచూర్ణము తేనె కలిపి భక్షించిన వెక్కిళ్లు, శ్వాసలు, యివి హరించు.

శ్లో. ఖర్జూరం పిప్పలీద్రాక్షాశర్కరా చేతి తత్సమమ్
మధుసర్పిర్యుతో లేహో హిక్కాశ్వాసనివారణః.

తా. ఖర్జూరము ౧ భాగము, పిప్పళ్లు ౧ భాగము, దీపద్రాక్ష ౧ భాగము ఇటుల వీటినెల్ల చూర్ణముగావించి, అందు చక్కెర ౧ భాగము, తేనె ౧ భాగము, నెయ్యి ౧ భాగము కలిపి లేహపక్వముగ వండిభక్షించిన వెక్కిళ్లు, శ్వాసలు ఇవి నశించు.

శ్లో. మర్కటీనాం తు బీజానాం చూర్ణం మాక్షికసర్పిషా
ప్రలిహ్య ప్రాతరుత్థాయ శ్వాసాత్త్రస్తోవ్యథ్యమాప్నుయాత్.

తా. దురదగొండివిత్తులను చూర్ణముచేసి అందు తేనె, నెయ్యి కలిపి ప్రాతఃకాలంబున సేవించిన హిక్కాశ్వాసలు హరించు.

శ్లో. హింగుసౌవర్చలా జాజీ బిడపుష్కరచిత్రకైః,
సిద్ధా కర్కటశృంగ్యా చ యవాగూశ్శ్వాసహిక్కిణామ్.

తా. ఇంగువ, పొదరలవణము, జీలకఱ్ఱ, బిడాలవణము, తామరగడ్డలు, చిత్రమూలము, కరకపువ్వులు వీటిని సమభాగములుగ చూర్ణముచేసి యందు కలిపివైచి కాచి త్రాగిన వెక్కిళ్లు, శ్వాసలు, ఇవి హరించు.

శ్లో. గుడోషణ నిశా రాస్నా ద్రాక్షా మాగధికా స్సమాః
తైలేన చూర్ణితా లీఢా స్తీవ్రశ్వాసనుదస్సఏతాః.

తా. మిరియాలు, పసరు, సన్నరాష్ట్రకము, దీపద్రాక్ష, పిప్పళ్లు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి దీనికైదవభాగము బెల్లమునుకలిపి అం దావనూనె బోసి పుచ్చుకొనిన మహాప్రబలమగు హిక్కాశ్వాసకాసలు నశించు.

శ్లో. కాసమర్దకపత్రాణాం యూషశ్శోభాంజనస్య చ
శుష్కమూలకమండస్తు హిక్కాశ్వాసనివారణః.

తా. దురదగొండిఆకులు, మునగవేరుపట్ట, యెండిన ముల్లంగిగడ్డలు వీటిలో దేనినయినను కషాయముబెట్టి పుచ్చుకొనిన హిక్కాశ్వాసలు హరించు.

శ్లో. హరిద్రాపత్రమేరండమూలం లాక్షాం మనశ్శిలాం
సదేవదార్వాలం మాంసీ పిష్ట్వా వర్తిం ప్రకల్పయేత్
తాం ఘృతాక్తాం పిబేద్ధూమం యవాన్వా ఘృతసంయుతాన్.

తా. పసపుఆకులు, ఆముదమువేరుపట్ట, లక్క, మణిశిల, దేవదారుపట్ట, హరితాళకము, జటామాంసి, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అం దుదకము బోసి నూరి వస్త్రంబునకు లేపనముజేసి వత్తిగావించి యెండించి నేతిలో తడిపి అగ్నియందు కాల్చి దానిపొగను త్రాగినను, లేక, యవలపిండితో నెయ్యికలిపి అగ్నియందు వైచి దానిపొగనుత్రాగినను, హిక్కాశ్వాసలు హరించు.

శ్లో. పిప్పలీమూలమధుకగుడగోఽశ్వశకృద్రసాః
హిక్కాభిష్యందకాసఘ్నాః లిహ్యన్మధుఘృతాన్వితాన్.

తా. మోడి, అతిమధురము, బెల్లము వీటిని సమభాగములుగ దంచి ఆవుపేడ, గుఱ్ఱపులద్దె, వీటిరసములచే కషాయముబెట్టి అందు తేనె, నెయ్యి కలిపి పుచ్చుకొనిన వెక్కిళ్లు, శ్వాస, అభిష్యందము ఇవి నశించు.

శ్లో. కుళుత్థనాగరవ్యాఘ్రీ వాసాభిః క్వథితం జలమ్
పీతం పౌష్కరసంయుక్తం కాసశ్వాసనివారణమ్.

తా. ఉలవలు, శొంఠి, వాకుడువేరు, అడ్డసరపాకులు, తామరగడ్డలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన హిక్కాయుక్త మగుశ్వాసకాసలు హరించు.

శ్లో. ద్రాక్షాం హరీతకీం ముస్తాం కర్కటాభ్యాం దురాలభాం
సర్పిర్మధుభ్యాం విలిహన్ శ్వాసాన్ హంతి సుదారుణాన్.

తా. దీపద్రాక్ష, కరక్కాయలు, తుంగగడ్డలు, కరకపువ్వు, దురదగొండివేరు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు తేనె, నెయ్యి, వైచి లేహపక్వముగ వండి భక్షించిన మహాభయంకరమగు హిక్కాశ్వాసలు హరించు.

హిక్కాశ్వాసలకు రసచికిత్స.

శ్లో. రసాభ్ర హేమభస్మాని వైక్రాంతం సర్వతుల్యకం
సర్వైః పంచగుణం శంఖచూర్ణం శుష్కం విమర్దయేత్.

శ్లో. లేహయేన్మధునా మాషచతుష్కం సానుపానకం
హిక్కాం పంచవిధాం హంతి ముమూర్షోరపి తత్క్షణాత్.

తా. పాదరసభస్మము ౧ భాగము, అభ్రకభస్మము ౧ భాగము, సువర్ణభస్మము ౧ భాగము, వైక్రాంతభస్మము ౧౩ భాగములు, శంఖభస్మము ౩౦ భాగములు, ఇత్తెఱంగున వీటినన్నిటిని యేకముజేసి ఖల్వమున చక్కగ మర్దించి పూటకు ౪ మాషముల యెత్తుభస్మమును తేనెతో సేవించిన * ఐదువిధంబులగు వెక్కిళ్లు, మరణకాలంబున గలిగెడివెక్కిళ్లు, ఇవి నశించు.

శ్లో. కాసప్రకరణోక్తం చ భిషగత్ర నియోజయేత్
క్షయోక్తం వాత్ర కాసే చ హిక్కాశ్వాసే నియోజయేత్.

తా. కాసరోగంబునకు జెప్పంబడిన యౌషధంబులనే హిక్కాశ్వాసరోగం

---

* అన్నజము, యమళము, క్షుద్రము, గంభీరము, మహతి, అన హిక్కారోగంబు లైదువిధంబులుగ నుండు.

బునకు నుపయోగింపందగు. మఱియు క్షయరోగంబునకు జెప్పంబడినయౌషధంబులనే శ్వాస, కాస, వెక్కిళ్లు, ఈరోగంబులకును నుపయోగింపందగు.

ఇట్లు హిక్కాశ్వాసచికిత్స ముగిసెను.

స్వరభేదలక్షణము.

శ్లో. అత్యుచ్చభాషణవిషాధ్యయనాభిఘాత
సందూషణైః ప్రకుపితః పవనాదయశ్చ
స్రోతస్సుతేస్వరవహేషు కతాః ప్రదుష్టా
హన్యుస్స్వరం భవతి చాపి హి షడ్విధస్సః.

తా. కంఠశోషమగునటుల మాటలాడుట, బిగ్గర అధ్యయనాదుల గావించుట, విషసంపర్కము, అభిఘాతము, వీటిచే వాతపిత్తశ్లేష్మములు ప్రకోపించి దుష్టంబులై శబ్దవాహినులగు నాడీచతుష్టయములయందు వ్యాపించి వాతము, పిత్తము, శ్లేష్మము, సన్నిపాతము, క్షయము, మేదస్సు, లన ౬ విధంబులగు స్వరభేదములను గలుగంజేయు.

శ్లో. వాతేన కృష్ణనయనాననమూత్రవర్చా
భిన్నస్వరైర్వదతి గర్దభవత్స్వరం చ
పిత్తేన పీతనయనాననమూత్రవర్చా
బ్రూయాద్గళేన చ సదాహసమన్వితేన.
బ్రూయాత్కఫేన సతతం కఫపూర్ణకంఠ
స్స్వల్పం శనైర్వదతి చావిదివావిశేషాత్
సర్వాత్మకే భవతి సర్వవికారలింగం
తం చాప్యసాధ్యమృషయస్స్వరభేదమాహుః.

తా. ముఖము, నేత్రములు, మూత్రము, మలము, ఇవి నల్లగనుండుట, కంఠము పగిలి గాడిదెకూతవంటిస్వరము గలిగియుండుట, ఇట్టిలక్షణంబులు గలిగియుండిన వాతముచేజనించిన స్వరభేదమనియు, నేత్రములు, ముఖము, మూత్రము, మలము, ఇవి పచ్చగనుండుట, కంఠము తాపయుక్తమై స్వరము భిన్నమైయుండుట, ఇట్టిలక్షణంబులు గలిగియుండిన పైత్యముచేజనించిన స్వరభేదమనియు, సదా కంఠము కఫయుక్తమై హీనస్వరము గలిగియుండుట, పగటికాలంబున మృదువుగ మాటలాడుట, ఇట్టిలక్షణంబులు గలిగియుండిన శ్లేష్మముచే జనించిన స్వరభేదమనియు, వాతపిత్తశ్లేష్మస్వరభేదములయం దుదహరింపంబడిన లక్షణంబులన్నియు గలిగియుండిన త్రిదోషములచే జనించిన స్వరభేదమనియు నెఱుంగవలయు. ఈ త్రిదోషయుక్తమగు స్వరభేదం బసాధ్యంబని ఆయుర్వేదవేత్తలు వచించిరి.

స్వరభేదచికిత్స.

శ్లో. విభీతకఫలైర్యుక్తా పిప్పలీసైంధవం తథా
కాంజికేన భవేత్సాధ్యం స్వరభేదాద్విముచ్యతే.

తా. తానికాయలు, పిప్పళ్ళు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి వస్త్రగాలితమొనర్చి అందు పుల్లనికలి కలిపిపుచ్చుకొనిన స్వరభేదము నశించు.

శ్లో. పిప్పలీ పిప్పలీమూలం మరిచం విశ్వభేషజం
పిబేన్మూత్రేణ మతిమాన్ కఫజే స్వరసంక్షయే.

తా. పిప్పళ్ళు, మోడి, మిరియాలు, శొంఠి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు గోమూత్రముల కలిపిపుచ్చుకొనిన కఫముచేజనించిన స్వరభేదము నశించు.

శ్లో. చవ్యామ్లవేతసకటుత్రయతింత్రిడీకం
తాళీసజీరకతుగాదహనైస్సమాంశైః
చూర్ణం గుడప్రముదితం త్రిసుగంధియుక్తం
వైస్వర్యపీనసకఫారుచిషు ప్రశస్తమ్.

తా. చవ్యము, పుల్లప్రబ్బలి, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, చింతాకుపులుసు, తాళీశపత్రి, జీలకఱ్ఱ, వెదురుప్పు, చిత్రమూలము, లవంగపట్ట, లవంగపత్రి, ఏలక్కాయలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికిసమముగ బెల్లముకలిపి పుచ్చుకొనిన స్వరభేదము, పీనస, శ్లేష్మము, అరుచి, ఇవియన్నియు హరించు.

శ్లో. కాసమర్దకవార్తాక మార్కవైస్స్వరసైర్యుతం
క్షీరానుపానం పైత్తేషు పిబేత్సర్పిరతంద్రితః.

తా. దురదగొండివేళ్ళు, వంగవేళ్ళు, గుంటగలగర, వీటియందు సమముగ రసము దీసి అందు నెయ్యికలిపి ౧ పలము సేవించినపిదప ఆవుపాలు త్రాగిన పైత్యముచేగలిగిన స్వరభేదము హరించు.

శ్లో. ఆద్యేకోష్ణజలం పేయం జగ్ధ్వా ఘృతగుడౌదనం
సీతం ఘృతం హంత్యనిలం సిద్ధం మార్కవజే రసే.

తా. అన్నములో నెయ్యి, బెల్లము, వీటినికలుపుకొని భక్షించి యుంష్ణోదకమును త్రాగినను, లేక గుంటగలగరరసములో నెయ్యికలిపి పక్వముగ కాచి ఆవునెయ్యిని త్రాగినను వాయువుచేజనించిన స్వరభేదము హరించు.

శ్లో. అశ్నీయాచ్చ ససర్పిష్కం యష్టీమధుకపాయసమ్.

తా. పాయసములో నెయ్యి, అతిమధురచూర్ణము, వీటినివైచి భక్షించిన స్వర భేదము నశించు.

శ్లో. శర్కరామధుమిశ్రాణి శృతాని మధురైస్సహ
పిబేత్పయాంసి యస్యోచ్చైర్వదతో౽భిహతస్స్వరః.

తా. అతిమధురము, బాదముపప్పు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి పాల లోకలిపి యందు శర్కర, తేనె, వీటినివైచి పక్వముగ కాచిత్రాగిన బిగ్గరగ మాటలాడు టచే జనించిన స్వరభేదము హరించు.

శ్లో. వ్యాఘ్రీస్వరసవిపక్వం రాస్నానాట్యాలగోక్షురవ్యోషైః
సర్పిస్స్వరోపఘాతం హన్యాత్కాసం చ పంచవిధమ్.

తా. వాకుడువేరుసమూలమును దంచి రసముదీసి పక్వముగ కాచి అందు నెయ్యికలిపి పుచ్చుకొనినను, లేక, సన్నరాష్ట్రకము, చిట్టాముదపువేళ్ళు, పల్లేరుకా యలు, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు నెయ్యిజేర్చి పుచ్చుకొనినను, స్వరభేదము, ౫ విధంబులగు శ్వాసకాసలు, ఇవి హరించు.

శ్లో. విహితమసృణచూర్ణాన్యారనాళేన సార్థం
కలితరుఫలకృష్ణా సైంధవాని ప్రలిహ్యాత్.

తా. తానికాయలు, పిప్పళ్ళు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణ ముజేసి వస్త్రగాలితమొనర్చి అందు పుల్లనికలి కలిపి పుచ్చుకొనిన స్వరభేదము నశించు.

శ్లో. అభిలషతి విజేతుం యస్స్వరస్యప్రణాశం
స పిబతి సహ దుగ్ధేనామలక్యాః ఫలం వా.

తా. చక్కగఫలించిన ఉశిరికాయలపప్పును చూర్ణముజేసి పాలలో కలిపి త్రాగిన స్వరభేదము నశించు.

వాక్యమ్. కాసశ్వాసోపయుక్తా రసాః ప్రయోక్తవ్యాః.

తా. కాసశ్వాసలకు జెప్పియుండెడి రసమాత్రలను స్వరభేదములుగలవారును భుజింపవలయు.

వాక్యమ్. స్వరభేదస్య క్షయరోగాంతఃపాతిత్వాత్క్షయరోగోక్తమేవ కార్యమ్.

తా. స్వరభేదము క్షయరోగాంతర్గతంబై యుండుటవలన క్షయరోగంబునకు జెప్పియుండెడి చికిత్సలనే స్వరభేదమునకును జేయవలయు.

ఇట్లు స్వరభేదచికిత్స ముగిసెను.

అరోచకలక్షణము.

శ్లో. వాతాదిభిశ్శోకభయాతిలోభక్రోధైర్మనోఘ్నాశనరూపగంధైః
అరోచకాస్స్యుఃపరిహృష్టదంతకషాయవక్త్రస్యసతోఽనిలేన.

తా. వాతము, పిత్తము, కఫము, సన్నిపాతము, శోకము, భయము, అతిక్రోధము, లోభము, వీటిచే అరోచకరోగము జనించు. ఇటుల అరోచకము జనించినపిదప మనోవేదనయును, అన్నాదిరూపకమైన దుర్గంధంబును గలుగు. మఱియు వాతముచే జనించన అరుచికి దంతములు పులిసినట్టును, నోరు వగరుగను నుండు.

అరోచక చికిత్స.

శ్లో. అమ్లికాగుడతోయం చ త్వగేలామరిచాన్వితం
అభక్తచ్ఛందరోగేషు శస్తం కబళధారణమ్.

తా. లవంగపట్ట, ఏలకులు, వేయించినమిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి చింతపండు, బెల్లము, వీటిని నుదకంబున వయిచి కలిపి వడియగట్టుకొని నీరసంబును యాచూర్ణంబునకలిపి పుచ్చుకొనుటయగాక అన్నములో సగా కలుపుకొని భక్షించిన అరుచి నశించు.

శ్లో. కుష్ఠసౌవర్చలాజాజీ శర్కరా మరిచంబిడం
ధాన్యైలాపద్మకోశీరపిప్పల్యశ్చందనోత్పలం
లోధ్రతేజోవతీపథ్యా త్ర్యూషణం సయవాగ్రజం
ఆర్ద్రిదాడిమనిర్యాపసాజాజీ శర్కరాయుతః
సతైలమాక్షికాహ్యేతే చత్వారః కబళగ్రహాః
చతురోఽరోచకాన్ ఘ్నంతి వాతాద్యేకజ సర్వజాన్.

తా. కోష్ఠు, పాదరలవణము, జీలకఱ్ఱ, మిరియాలు, బిడాలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముగావించి అందు తేనె, చక్కెర, ఆవనూనె, సమముగకలిపి లేహపక్వముగవండి ప్రాతస్సాయంకాలములయందు రేగుబండంతసేవించినను, లేక, ధనియాలు, ఏలకులు, తామరదుంపలు, వట్టివేళ్ళు, పిప్పళ్ళు, శ్రీగంధము, నల్లకలువగడ్డలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు చక్కెర, ఆవనూనె, తేనె, సమముగ కలిపి లేహప్వముగవండి రేగుబండంత సేవించినను, లేక లొద్దుగపట్ట, మాల్కాంగణీ విత్తులు, కరక్కాయలు, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, యవక్షారము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు శర్కర, ఆవనూనె, తేనె, సమముగకలిపి లేహపక్వముగవండి రేగుబండంత ప్రాతస్సాయంకాలములయందు సేవించినను, లేక, జీలకఱ్ఱను చూర్ణముచేసి అందు దాడిమపండురసము, అల్లపురసము, చక్కెర, ఆవనూనె,

తేనె, వీటిని సమముగ కలిపి లేహపక్వముగ వండి రేగుబండంత సేవించినను, వాతము, పైత్యము, కఫము, సన్నిపాతము, వీటిచేజనించిన అరుచి నశించు.

శ్లో. శమయతి కేసరమరుచిం సలవణఘృతమాశు మాతులుంగస్య
దాడిమచర్వణమథవా చరకో రుచికారి సూచయామాస.

తా. మాదీఫలపుకేసరములు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణ ముచేసి అందు తగుమాత్రముసెయ్యికలిపి ప్రాతస్సాయంకాలములయందు భక్షించినను, లేక పుల్లదాడిమగింజలనైనను, తియ్యదాడిమగింజలనైనను, చక్కగనమిలి భక్షించినను అరుచి నశించునని చరకసంహితయం దుదహరింపబడి యున్నయది.

శ్లో. పిష్ట్వాజాజీసధాన్యాకం ఘృతప్రస్థే విపాచయేత్
కఫపిత్తారుచిహరం మందానలవమిం జయేత్.

తా. జీలకఱ్ఱ ౬౪ తులములు, ధనియాలు ౬౪ తులములు, ఇటుల వీటిని దంచి చూర్ణముగావించి యం దరువదినాలుగుతులముల ఆవునెయ్యిబోసి లేహపక్వముగవండి దేహతత్వముసెఱింగి తగుమాత్రముసేవించిన కఫము, పిత్తము, వీటిచే జనించిన అరుచి, మందాగ్ని, వాంతి, ఇవి హరించు.

శ్లో. అజాజీమరిచం కుష్ఠం బిడం సౌవర్చలం తథా
మధుకం శర్కరాతైలం వాతికే ముఖధావనమ్.

తా. జీలకఱ్ఱ, మిరియాలు, కోష్ఠు, బిడాలవణము, పాదరలవణము, అతిమధురము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు చక్కెర, ఆవనూనె, కలిపి పక్వముగవండి దంతధావనము, జిహ్వాకు లేపనము, వీటిని గావించిన వాతముచే నుత్పన్నంబైన అరుచి శీఘ్రింబుగ హరించు.

శ్లో. కారంజం దంతకాష్ఠం చ విధేయమరుచౌ సదా
కించి ల్లవణసంయుక్తమారనాళం విపాచయేత్
తేన గండూషకం కుర్యాదాస్యవైరస్యశాంతయే.

తా. కానుగపుల్లలచే దంతధావనం బొనర్చి పుల్లనికలిలో కొంచెముగ ఉప్పు కలిపి కాచి పుక్కిలించిన అరుచి హరించు.

శ్లో. శర్కరాదాడిమం చాథ ద్రాక్షాఖర్జూరమేవ చ
కేసరం మాతులుంగస్య సింధునా మధునాపి వా
ఆస్యవైరస్యశమనం భక్షయే త్తర్షసమ్మితమ్.

తా. దీపద్రాక్ష, ఖర్జూరము, మాదీఫలపుకాయలలోని కుసుమములు, వీటిని సమభాగములుగ దంచి అందు శర్కర, దాడిమపండురసము వైచి సైంధవలవణము

నైనను, తేనెనైనను కలిపి లేహపక్వముగవండి అందొకతులము సేవించిన అరుచిహరించి జిహ్వకు రుచిగలుగు.

శ్లో. విడంగచూర్ణకర్షైకం క్షౌద్రైశ్చతుర్గుణైర్ద్రుతం
అసాధ్యమపి సంహన్యాదరుచిం వక్త్రధారణాత్.

తా. ౧ తులము వాయువిళంగముల చూర్ణమునందు ౪ తులముల తేనె కలిపి కొంచము వెచ్చజేసి ఘట్టియైనపిదప రేగుబండంత మాత్రలుజేసి యం దొకమాత్రను పుక్కిట నునిచికొని దానిరసమును మ్రింగుచుండిన బహుకాలంబుగనుండెడి అరుచి హరించు.

శ్లో. త్రిత్ర్యూషణాని త్రిఫలారజనీద్వయం చ
చూర్ణీకృతాని యవశూకవిమిశ్రితాని
క్షౌద్రాన్వితాని వితరేన్ముఖధావనార్థ
మన్యాని తిక్తకటుకాని చ భేషజాని.

తా. లవంగపట్ట, ఏలకాయలు, లవంగపత్రి, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, కరకాయలు, తానికాయలు, నెల్లివరుగు, పసపు, మానిపసపు, యవాగ్రములు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు తేనెకలిపి, దంతధావనం బొనర్చుకాలం బున జిహ్వకును, దంతములకును, లేపనముజేసినను, లేక చేదు, కారముగల ఔషధం బులను సేవించినను, అరుచి హరించు.

శ్లో. శితావ్యోషకపిత్థానాం చూర్ణం క్షౌద్రేణ తద్వటీ
సర్వారోచకశాంత్యర్థం ధారయే ద్వదనాంబుజే.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు శర్కర, వెలగపండుగుజ్జు, తేనె కలిపి పక్వముగవండి నెల్లికాయంత పుక్కిట నునిచి కొని దానిరసమును మ్రింగుచుండిన అరుచి శీఘ్రముగ నశించు.

ఇట్లు అరోచకచికిత్స ముగిసెను.

ఛర్దిరోగలక్షణము.

శ్లో. శ్వాసకాసౌ జ్వరో హిక్కా తృష్ణావైస్వర్యమేవ చ
హృద్రోగ స్తమకశ్చైవ జ్ఞేయాశ్ఛర్దేరుపద్రవా.

తా. ఛర్దిరోగంబున శ్వాసము, కాసము, జ్వరము, వెక్కిళ్ళు, దాహము, స్వర భేదము, హృద్రోగము, మైకము, ఈయుపద్రవములు గలిగియుండు.

శ్లో. ఈషదుష్ణా సఫేనాయా సశూలా చ పునఃపునః
ఛర్దిర్భవతి లక్ష్మైతద్వాతచ్ఛర్దేః ప్రకీర్తితమ్.

తా. కించిదుష్ణము, నురుగు, కడుపుశూల వీటితోఁగూడి వమనం బగుచుండిన వాతఛర్దిరోగం బని తెలియంగవలయు.

శ్లో. సదాహా లోహితా పీతా హరితోష్ణాథవా భవేత్
ఛర్దిరేవ భవేల్లక్ష్మ పిత్తచ్ఛర్దేరసంశయః.

తా. తాపముగలిగి ఎఱుపు, పసపు, ఈవర్ణంబులు గలిగియైనను లేక ఆకుపసరు వర్ణముగలిగి ఉష్ణముగనైనను, వమనంబగుచుండిన పిత్తఛర్దిరోగంబని ఎఱుంగవలయు.

శ్లో. కఫమిశ్రా సహృద్దాహా ముహుర్ముహుస్సఘుర్ఘురా
సలాలా జంబాలయుతా శ్లేష్మఛర్దిః ప్రకీర్తితా.

తా. కఫమిశ్రమై హృదయంబున తాపముగలిగి కంఠమున సదా గుఱుగుఱు మను శబ్దముతోఁగూడి జొల్లుస్రవింపుచు జిగటగ వమనంబగుచుండిన శ్లేష్మఛర్దిరోగంబని ఎఱుంగవలయు.

శ్లో. ఛర్దనం వమనం జ్ఞేయం కుర్యాత్తచ్ఛాంతి భేషజమ్.

తా. వమనము, ఓకర, ఇవియ ఛర్దియనబడు. ఈ ఛర్దిరోగంబునకు ముందుద హరింపంబోయ్యెడి యౌషధంబులను సేవింపవలయు.

ఛర్దిరోగచికిత్స.

శ్లో. ఏలాలవంగగజకేసరకోలమజ్జా
లాజప్రియంగుఘనచందనపిప్పలీనాం
చూర్ణాని మాక్షికసితాసహితాని లీఢ్వా
ఛర్దిం నిహంతి కఫమారుతపిత్తజాతామ్.

తా. ఏలకులు, లవంగములు, నాగకేసరములు, రేగుగింజలలోని పప్పు, వరి పేలాలు, ప్రేంకణపువేళ్లు, తుంగగడ్డలు, శ్రీగంధపుచూరు, పిప్పళ్లు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు తేనె, చక్కెర, సమముగ కలిపి రేగుపండంత సేవించిన వాతపిత్తశ్లేష్మంబులచే జనించినఛర్ది హరించు.

శ్లో. చందనం చ మృణాళం చ వాలకం నాగరం వృషం
సతండులోదకక్షౌద్రైః పీతః కల్కో వమిం జయేత్.

తా. శ్రీగంధము, తామరపువ్వులలోని గద్దెలు, లేక తామరగడ్డలు, వట్టివేళ్లు, తుంగగడ్డలు, వీటిని సమముగ చూర్ణముచేసి అందు అడ్డసరపాకురసము, బియ్యపుకడుగు, తేనె కలిపి త్రాగిన ఛర్దులు హరించు.

శ్లో. సోదీచ్యగైరికం దేయం సేవ్యం వా తండులాంబునా
జాతీపత్రరసం కృష్ణామరిచం శర్కరాన్వితం
ఏతాని మధుయుక్తాని ఘ్నంతి ఛర్దిం చిరోద్భవామ్.

తా. కురువేరు, కావిరాయి, వీటిని సమభాగములుగ బియ్యపుకడుగుతో దంచి అందు తేనె కలిపిత్రాగినను, లేక పిప్పళ్లు, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు జాజాకురసము, తేనె, చక్కెర, కలిపిత్రాగినను, బహుకాలంబుగనుండెడి ఛర్ది హరించు.

శ్లో. చందనే హ్యాక్షమాత్రే చ సంయోజ్యామలకీరసం
పిబేన్మాక్షికసంయుక్తం ఛర్దిస్తేన నివార్యతే.

తా. ౧ తులము శ్రీగంధపుచక్కచూర్ణంబున నెల్లికాయలరసము, తేనె, వీటిని తగుమాత్రముగ కలిపిత్రాగిన ఛర్ది హరించు.

శ్లో. కషాయో భ్రిష్టముద్గానాం సలాజమధుశర్కరః
ఛర్ద్యతీసారదాహఘ్నో జ్వరఘ్నస్సంప్రకాశితః.

తా. వేయించిన పచ్చపెసలను కషాయముబెట్టి అందు పరిపేలపిండి, తేనె, శర్కర, కలిపి త్రాగిన వాంతులు, అతిసారము, దాహము, జ్వరము, ఇవియన్నియు హరించు.

శ్లో. కోలమజ్జాకణాబర్హి పక్షభస్మ సశర్కరం
మధునా లేహయేచ్ఛర్దిహిక్కాకోపస్య శాంతయే.

తా. రేగువిత్తులలోనిగుజ్జు, పిప్పళ్లు, వీటిని సమభాగములుగ చూర్ణము గావించి యందు తేనె, నెమలియీకలభస్మము, చక్కెర, కలిపి పుచ్చుకొనిన వాంతి, వెక్కిళ్ళు, ఇవి హరించు.

శ్లో. బీజపూరామ్రజంబూనాం పల్లవాని జటా పృథక్
విపచేత్పుటపాకేన క్షౌద్రయుక్తశ్చ తద్రసః.
ఛర్దిం నివారయేత్సద్యస్సర్వదోషసముద్భవామ్.

తా. మాదీఫలము, మామిడి, నేరేడు, వీటిచిగుళ్ళయందైనను, వేళ్ళపట్టలయందైనను, రసముదీసి అందు తేనెకలిపి కించిదుష్ణముచేసి పుచ్చుకొనిన సర్వదోషయుక్తమగువాంతి శీఘ్రంబుగ హరించు.

శ్లో. పిత్తచ్ఛర్దిర్వ్రజేద్దూర్వాతండులోదకపానతః
ధాత్రీరసేన వా పీతా సితా లాజాశ్చ హంతి తామ్.

తా. గరికరసమున బియ్యపుకడుగు కలిపిత్రాగినను లేక, నెల్లికాయలరసమున శర్కర, వరిపేలపిండి, కలిపి భక్షించినను, పిత్తచ్ఛర్ది హరించు.

శ్లో. సైంధవం సర్పిషా పీతం వాతచ్ఛర్దినివారణమ్.

తా. సైంధవలవణంబున నెయ్యి కలిపిసేవించిన వాతచ్ఛర్ది హరించు.

శ్లో. హరీతకీనాం చూర్ణం తు లిహ్యాన్మాక్షికసంయుతమ్
అధోభాగీకృతే దోషే ఛర్దిస్తేన నివార్యతే.

తా. కరక్కాయల చూర్ణమునకు సమముగా తేనె కలిపి సేవించిన అధోభాగగతమయిన ఛర్ది సగా హరించు.

శ్లో. ఆరక్తశాలిభక్తం గోదధిశర్కరావిమిశ్రం చ
కుర్యాద్భోజనమేతత్కఫచ్ఛర్దిచ్ఛిదం జంతోః.

తా. ఎఱ్ఱవడ్ల బియ్యపుఅన్నంబున ఆవుపెరుగు, శర్కర, కలుపుకొని భక్షించిన కఫయుక్తమగు ఛర్దులు హరించు.

శ్లో. మృద్భ్రిష్టలోష్టప్రభవం సుశీతం సలిలం పిబేత్.

తా. మంటిపుంటలనైనను, మంటిపెంకులనైనను, నెఱ్ఱగకాల్చి నుదకంబున వైచి వడియగట్టి యాయుదకంబును చల్లార్చి త్రాగిన ఛర్ది హరించు.

శ్లో. జంబ్వామ్రపల్లవోశీరవటశృంగావరోహజః
క్వాథః క్షౌద్రయుతశ్శీతః పీతో వా వినియచ్ఛతి.
ఛర్దిజ్వరమతీసారం మూర్ఛాం తృష్ణాం చ దుర్జయామ్.

తా. నేరేడుచిగుళ్ళు, మామిడిచిగుళ్ళు, వట్టివేళ్ళు, మఱ్ఱివూడలు, లేక మఱ్ఱిచిగుళ్ళు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు తేనె కలిపి పుచ్చుకొనిన వాంతి, జ్వరము, అతిసారము, మూర్ఛ, దాహము, ఇవి ప్రబలంబుగనుండినను, శీఘ్రంబుగ నశించు.

శ్లో. హింగునా శారిబామూలం సర్వవాంతిహరం పరమ్
జాతీఫలం వమా శోషే జాగరే విప్రయోజయేత్.

తా. సుగంధిపాలవేరును దంచి కషాయముబెట్టి అందు నేతితో పొంగించిన ఇంగువను స్వల్పముగ కలిపిపుచ్చుకొనిన సమస్తవాంతులు హరించు. మఱియు జాజికాయను కషాయముబెట్టి పుచ్చుకొనినను, లేక దానిని చూర్ణముగావించి యుష్ణోదకముతో సేవించినను వాంతి, ఓకర, శోష, నిదురరాకుండుట, ఇవియన్నియు హరించు.

శ్లో. ఉగ్రగంధారనాళేన పీతా ఛర్దిం నివారయేత్.

తా. వసను చూర్ణముగావించి పుల్లనికలితో బుచ్చుకొనిన ఛర్ది హరించు.

ఇట్లు ఛర్దిరోగచికిత్స ముగిసెను.

తృష్ణాలక్షణము.

శ్లో. సతతం యః పిబేత్తోయం న తృప్తిమధిగచ్ఛతి
పునః కాంక్షతి తోయం చ తం తృష్ణార్దితమాదిశేత్.

తా. సంతతము నీరుద్రాగుచుండినను తృప్తిలేకుండుట, పలుమారు నీరుద్రాగుట కిచ్ఛయించుట, ఇట్టిలక్షణంబులుగలిగిన తృష్ణయని ఎఱుంగవలయు.

తృష్ణాచికిత్స.

శ్లో. కాశ్మర్యశర్కరాయుక్తం చందనోశీరపద్మకమ్
ద్రాక్షామధుకసంయుక్తం పిత్తతృష్ణో జలం పిబేత్.

తా. గుమ్ముడుపండ్లు, శ్రీగంధము, వట్టివేరు, తామరతూండ్లు, దీపద్రాక్ష, అతిమధురము, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు చక్కెరకలిపి పుచ్చుకొనిన పైత్యముచే జనించిన తృష్ణ (దాహము) హరించు.

శ్లో. సజీరధాన్యార్ద్రికశృంగబేరసౌవర్చలానర్ధ్రపరిప్లుతాని
మద్యాని హృద్యాని చ గంధవంతి పీతాని సద్యశ్శమయంతి [తృష్ణామ్.

తా. జీలకఱ్ఱ, ధనియాలు, అల్లము, వట్టివేరు, పొదరలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముగావించి దీనిని మిగులశ్రేష్ఠంబగు కల్లునందు కలిపి పానముచేసిన దాహము హరించు.

శ్లో. ఆమ్రజంబూకషాయం వా పిబేన్మాక్షికసంయుతమ్
ఛర్దిం సర్వాం ప్రణుదతి తృష్ణాం చైవాపకర్షతి.

తా. మామిడిపట్ట, నేరేడుపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు తేనె కలిపిపుచ్చుకొనిన సమస్తభర్దులు, దాహము, ఇవి హరించు.

శ్లో. గోస్తనీక్షురసక్షీరయష్టిమధుమధూత్పలైః
నియతం నస్యతో పీతై స్తృష్ణా శామ్యతి తత్క్షణాత్.

తా. నల్లద్రాక్ష, అతిమధురము, నల్లకలువగడ్డలు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి అందు చెరుకురసము, పాలు, తేనె, వీటిని కలిపిత్రాగినను, లేక పై చూర్ణమును నస్యముజేసినను, తృష్ణ తత్క్షణంబున హరించు.

శ్లో. జీరకుస్తుంబరీద్రాక్షాచందనోత్పలశీతలమ్
శీతలేన సమం దద్యాత్తృష్ణాం హంత్యతిశీతలమ్.

తా. జీలకఱ్ఱ, ధనియాలు, దీపద్రాక్ష, శ్రీగంధము, నల్లకలువగడ్డలు, పచ్చకర్పూరము, వీటిని సమభాగములుగ దంచి శీతోదకంబుననాన వేసి పుచ్చుకొనిన దాహము హరించు.

శ్లో. రుగ్లాజాబ్దవటప్రరోహమధుకైర్మధ్వన్వితైః కల్పితా
వృగ్గాత్రిమాశు తృషాం భృశం ప్రశమయేదాస్యాంతరస్థా గుటీ.

తా. కోష్ఠు, వరిపేలాలు, తుంగగడ్డలు, మఱ్ఱిచిగుళ్ళు, అతిమధురము, వీటిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి అందు తేనెకలిపి మర్దించి మాత్రలుజేసి పుక్కిట నునిచికొని దానిరసమును మ్రింగుచుండిన ప్రబలముగనుండెడి అతిదాహము శీఘ్రముగ నశించు.

శ్లో. నిర్వాపితం తప్తలోష్ఠకపాలసికతాదిభిః
తృష్ణాయాం వమనోత్థాయాం సగుడం దధి శస్యతే.

తా. మంటిగడ్డలు, కుండఅంచుపెంకులు, దళమైనఇసుక, వీటిలో దేనినైనను నెఱ్ఱగకాల్చి ఆవుపెరుగుయందువేసి చల్లార్చి తేటగవంచుకొని అందు బెల్లము కలిపి సేవించిన వమనముచేగలిగిన అతిదాహము హరించు.

శ్లో. పిత్తజాయాం సితాయుక్తః పక్వోదుంబరజో రసః.

తా. చక్కగపండిన అత్తిపండ్లరసంబునందు చక్కెర కలిపిత్రాగిన పిత్తముచే జనించినదాహము హరించు.

శ్లో. మథితం శర్కరాయుక్తం లాజపిష్టైర్యుతం పిబేత్
సర్వాంగే లేపనం వా స్యాత్తిలపిష్టైస్సకాంజికైః,

తా. చిక్కమజ్జిగలో శర్కరవేసి యందు వరిపేలపిండి కలిపిత్రాగినను, లేక, గాచుగపిండిని పుల్లనికలితో నూరి సర్వాంగములకు లేపనముజేసినను, యెండలో సంచరించుటచే జనించిన అతిదాహము హరించు.

శ్లో. రోగోపసర్గజాతాయాం ధాన్యాంబుససితా మధు
వటప్రరోహయష్ట్యాహ్వా కణా మధుకృతా వటీ.
ముఖస్థాచిరకాలోత్థాం తృష్ణాం హన్యాత్సుదుస్తరామ్.

తా. ధనియాలను ఉదకంబుచే నూరి దానిరసమును పిడుచుకొని అందు తేనె, చక్కెర, కలిపిత్రాగిన జ్వరాదిరోగంబులచే జనించినతృష్ణ హరించు. మరియు నే యుపచారంబులచేతను దాహము శమింపకుండెనేని మఱ్ఱిచిగుళ్ళు, లేక మఱ్ఱియూడలకొనలు, అతిమధురము, పిప్పళ్ళు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు తేనెబోసి చక్కగ ఖల్వమున మర్దించి మాత్రలుజేసి అందొకమాత్రను పుక్కిట నునిచికొని దాని రసమును మ్రింగుచుండిన బహుకాలంబుగ పీడింపుచుండెడిదాహము నశించు.

ఇట్లు తృష్ణాచికిత్స ముగిసెను.

మూర్ఛాలక్షణము.

శ్లో. సంజ్ఞావహాసు నాడీషు పిహితాస్వనిలాదిభిః
తమోఽభ్యుపైతి సహసా సుఖదుఃఖవ్యపోహకృత్.
సుఖదుఃఖవ్యపోహాచ్చ నరః పతతి కాష్ఠవత్.

తా. శరీరమునందలి జ్ఞానవాహిను లగునాడులు వాతాదిదోషంబులచే నాక్రమింపబడెనేని నప్పుడు దేహి మోహమునుజెంది సుఖదుఃఖజ్ఞానరహితుడై భూమియందు "కాష్ఠంబువలె" ద్రెళ్ళు. ఇట్టిలక్షణంబులుగలిగిన మూర్ఛారోగమనియు, మోహరోగంబనియు, నెఱుంగవలయు.

శ్లో. హృత్పీడాజృంభణం గ్లానిస్సంజ్ఞాదౌర్బల్యమేవ చ
సర్వాసాం పూర్వరూపాణి యథా స్వం చ విభావయేత్.
మోహమూర్ఛేతి తామాహుష్షడ్విధా సా ప్రకీర్తితా.

తా. ఈమూర్ఛారోగము, వాత, పిత్త, శ్లేష్మము, రక్తము, వీటిప్రకోపములచేతను, మద్యముచేతను, విషముచేతను, జనించు. ఇ య్యారువిధంబులగు మూర్ఛారోగంబుల హృద్రోగము, ఒడలువిరుచుకొనుట, లేక, ఆవలింతలు, బడలిక, ప్రజ్ఞావిహీనము, ఇట్టిలక్షణంబులు గలుగు.

శ్లో. యథా దోషకషాయాంశ్చ జ్వరఘ్నాంశ్చ ప్రయోజయేత్.

తా. వాతాదిదోషంబులచే జనించినజ్వరములు నివృత్తియగుటకై చెప్పఁబడి యుండెడి కషాయంబులను నిమ్మూర్ఛారోగంబులయందు వాతాదిదోషంబుల నెఱింగి పుచ్చుకొనవలయుం.

శ్లో. రక్తజాయాం చ మూర్ఛాయాం హితశ్శీతక్రియావిధిః
మద్యజాయాం వమేన్మద్యం నిద్రాం సేవేద్యథా సుఖమ్.
విషజాయాం విషఘ్నాని భిషజాని ప్రదాపయేత్.

తా. రక్తదోషముచేజనించిన మూర్ఛారోగమునకు శీతలమై హితంబుగనుండు నౌషధంబుల బుచ్చుకొనవలయుం. మద్యముచే జనించినమూర్ఛకు యామద్యము బైలు వెడలునటుల వమనంబునకు బుచ్చుకొనుటయగాక నిద్రం జెందవలయుం. విషముచే జనించినమూర్ఛకు విషంబులహరించెడి యౌషధంబుల బుచ్చుకొనవలయుం. ఇట్లొనర్చినమూర్ఛలు నివృత్తియగు.

మూర్ఛాచికిత్స.

శ్లో. కోలమజ్జాకణోశీరకేసరం శీతవారిణా
పీతం మూర్ఛాం జయేల్లీఢ్వా కృష్ణాం వా మధుసంయుతామ్.

తా. రేగుగింజలగుజ్జు, పిప్పళ్లు, వట్టివేరు, నాగకేసరములు వీటిని సమభాగములుగ నుదకముచే దంచి రసముదీసిత్రాగినను, పిప్పళ్లచూర్ణమును తేనెలో కలిపి పుచ్చుకొనినను, మూర్ఛ హరించు.

శ్లో. మధునా హంత్యుపయుక్తాత్రిఫలారాత్రౌ గుడార్ద్రకం ప్రాతః
సప్తాహాత్పథ్యభుజోమదమూర్ఛాకాసకామలామోహాన్.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు తేనెకలిపి ౭ రాత్రులు నేవించుటయగాక, అల్లమును నూరి అందు బెల్లమునుజేర్చి రేగుపండంతముద్దజేసి ఏడుదినంబులు ప్రాతఃకాలంబుననేవించి యుక్తమగు పథ్యంబులొనర్చిన, మదమూర్ఛ, కాస, కామిల, మోహము, ఇవి హరించు.

శ్లో. మహౌషధామృతాద్రాక్షాపౌష్కరగ్రంథికోద్భవమ్
పిబేత్కణాయుతం క్వాథం మూర్ఛాయాం చ మదేషు చ.

తా. శొంఠి, తిప్పతీగ, దీపద్రాక్ష, తామరగడ్డలు, మోడి, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణము కలిపి నేవించిన మూర్ఛ, మదము, ఇవి హరించు.

శ్లో. పిచ్ఛేద్దురాలభాక్వాథం సఘృతం భ్రమశాంతయే
అంజనాన్యపి పీడాశ్చ ధూమాః ప్రధమనాని చ.

తా. దురదగొండివేళ్లను దంచి కషాయముజెట్టి యందు నెయ్యి కలిపి త్రాగినను, నేత్రములకు తగునైనఅంజనములు వేసికొనినను, రక్షలు మొదలగువాటిచే వ్యథనుకలుగ జేసినను యుక్తమైన పొగనుత్రాగినను తగునైన నస్యముజేసినను మూర్ఛ హరించు.

శ్లో. సూచీభిస్తోదనం శస్తం దాహపీడానఖాంతరే
లుంచనం నఖరోమ్ణాం చ దంతైర్దంశనమేవ చ.

తా. దేహమును సూదులచే బొడుచుట, నఖాంతరములయందగ్నిచే తాపమును గలుగంజేయుట, వెండ్రుకలను చిమటాలచే దీయుట, దంతములచే కొరుకుట, వీటిచే మూర్ఛరోగికి ప్రజ్ఞగలుగు.

శ్లో. ఆత్మగుప్తావఘర్షశ్చ హితస్తస్యావబోధనే.

తా. తీటకోయలకాయమీది నూగునైనను, దురదగొండిపై నూగునైనను, శరీరమునకు లేపనముజేసిన ప్రజ్ఞగలుగు.

ఇట్లు మూర్ఛారోగచికిత్స ముగిసెను.

మదాత్యయరోగలక్షణము.

శ్లో. యేవిషస్య గుణాః ప్రోక్తాస్తేఽపి మద్యే ప్రకీర్తితాః
తేన మిథ్యోపయుక్తేన భవత్యుగ్రో మదాత్యయః.

తా. విషసంబంధముచే గలిగెడిగుణంబులే కల్లు, సారాయి, ఈ మొదలగువాటికిని గలిగియుండు కావున ప్రమాణమునతిక్రమించి మిగుల మద్యపానాదు లొనర్పందగదు. ఇటులజేసిన మదాత్యయరోగము జనించు.

శ్లో. అత్యన్నభక్ష్యాపతతోదరేణ సాజీర్ణభుక్తేన తథా బలేన
ఉష్ణాభితప్తేన చ సేవ్యమానం కరోతి మద్యం వివిధాన్వికారాన్.

తా. మిగుల అన్నమునుభుజించుట, మిగుల జలపానం బొనర్చుట, వీటిచే గడుపుబ్బియుండెడువాడును, అజీర్ణను గలిగియుండునపుడు భుజించినవాడును, దుర్బలుడును, యెండచే దపింపబడినవాడును, వీరలు మద్యపానం బొనర్పందగదు. ఇటులజేసిన మదాత్యయాద్యనేకరోగంబులు జనించు.

శ్లో. హృద్గాత్రతోదకఫసంస్రుతికంఠధూమ
మూర్ఛావమీజ్వరశిరోవదనప్రదాహాః
ఆధ్మానముగ్రమథవోద్గిరణం విదాహాః
పానే జరాసముపగచ్ఛతి లక్షణాని.

తా. హృదయము, శరీరము, వీటియందు పొడిచినట్లు బాధ గలిగియుండుట, కఫము బైలువెడలుట, కంఠమున ఆవిరి వెడలుట, ముఖము, శిరస్సు వీటియందు తాపము గలుగుట, మూర్ఛ, వాంతి, జ్వరము, అతిదుర్బలము, తేనుపులు, విదాహము ఇవి గలుగుట, కడుపుబ్బుట, ఇట్టి లక్షణంబులుగలిగిన మదాత్యయరోగంబని యెఱుంగవలయు.

మదాత్యయరోగచికిత్స.

శ్లో. సౌవర్చలమజాజీ చ వృక్షామ్లం సామ్లవేతసమ్
త్వగేలామరిచార్ధాంశం శర్కరాభాగయోజితమ్.
ఏతల్లవణమష్టాంగమగ్నిసందీపనం పరమ్
మదాత్యయే కఫప్రాయే దద్యాత్స్రోతోవిశోధనమ్.

తా. పొదరలవణము, జీలకఱ్ఱ, చింతాకుపులుసు, పుల్లప్రబ్బలి, లవంగపట్ట, ఏలకులు, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికిరెండింతలు చక్కెర కలిపి ౧ తులము సేవించిన కఫయుక్తమగు మదాత్యయరోగము హరించి అగ్నిదీపనము గలుగు. (ఇది అష్టాంగలవణము.)

శ్లో. చవ్యం సౌవర్చలం హింగుపూరకం విశ్వభేషజమ్
చూర్ణం మద్యేన పాతవ్యం పానాత్యయరుజాపహమ్.

తా. చవ్యము, పొదరలవణము, ఇంగువ, మాదీఫలము, శొంఠి, వీటిని సమభాగములుగ చూర్ణముగావించి మద్యములో కలిపి త్రాగిన మదాత్యయరోగము హరించు.

శ్లో. త్రిఫలాయా రసో వాపి వ్యోషచూర్ణసమాహితః
శుష్కమూలకజోయూషః కౌల్థో వా మధూత్కటః.
సర్వజైస్సర్వమేవేదం ప్రయోక్తవ్యం చికిత్సితమ్.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిచూర్ణమును కలిపి త్రాగినను, లేక యెండిన ముల్లంగిగడ్డలను కషాయముబెట్టి పుచ్చుకొనినను, లేక ఉలవకట్టులో తేనె కలిపి త్రాగినను, మదాత్యయరోగము నశించు.

శ్లో. త్వక్పిప్పలీభుజగపుష్పబిడై రుపేతం
సేవేత హింగుమరిచై లయుతం ఫలామ్లమ్
ఉష్ణాంబుసైంధవయుతాత్వథవా బిడత్వ
క్చవ్యైలమూలమగధాఫలహింగుశుంఠీ.

తా. లవంగపట్ట, పిప్పళ్లు, నాగకేసరములు, బిడాలవణము, ఇంగువ, మిరియాలు, ఏలకులు, పుల్లప్రబ్బలి, వీటిని సమభాగములుగ చూర్ణము జేసి సేవించినను, లేక సైంధవలవణము, లేక బిడాలవణము, లవంగపట్ట, చవ్యము, ఏలకులు, మోడి, పిప్పలి, యింగువ, శొంఠి, వీటిని సమభాగములుగ చూర్ణము జేసి ఉష్ణోదకముతో బుచ్చుకొనినను, మదాత్యయరోగము నివృత్తియగు.

ఇట్లు మదాత్యయరోగచికిత్స ముగిసెను.

* దాహలక్షణము.

శ్లో. త్వచం ప్రాప్తస్సమానోష్మా పిత్తరక్తాభిమూర్ఛితః
దాహం ప్రకురుతే ఘోరం పిత్తవత్తత్ర భేషజమ్.

తా. సమానవాతంబువలన జనించిన ఉష్ణము చర్మమునందు వ్యాపించుటచే పిత్తరక్తము జెడు. అందుచే ఘోరంబగు తాపముజనించు. కావున నీ అతితాపమునకు పిత్తంబునకు జెప్పియుండెడి చికిత్సలనే జేయవలయు.

దాహచికిత్స.

శ్లో. శీతాంబుశీతలతరైశ్చ శయానమేనం
హారైర్మృణాళవలయైరబలాస్పృశేయుః
భిన్నోత్పలోజ్జ్వలహిమే శయనే శయీత
యంత్రేషు వాస జలబిందుషు పద్మినీనామ్.

తా. తామరకమలములయందు శయనించుట, ఊటగలబావులు, చెరువులు, గుంటలు, జలయంత్రములు, వీటికి సమీపంబున నుండుట, సుందరులగు స్త్రీల నాలింగనంబొనర్చికొనుట, ఇట్టి కార్యంబులచే దాహము శమించు.

శ్లో. బదరీపల్లవోత్థేన ఫేనేనారిష్టకస్య వా
సురామండాంబుదధ్యామ్లం మాతులుంగరసో మధు.

---

* దాహమనగా తాపము,

తా. రేగాకులనైనను వేపాకులనైనను, దంచి నురుగుదీసి యందు మద్యముమీఁది నీళ్లు, పెరుగుమీఁదినీళ్లు, మాదీఫలపురసము, కలిపి త్రాగిన తాపము శమించు.

శ్లో. సంపూర్ణమవగాహేత ద్రోణీం దాహార్దితో నరః.

తా. దాహపీడితుడు దోనీలలో శీతోదకంబును బోసి అందు మునిఁగియుండిన దాహము శమించు.

శ్లో. వాప్యః కమలహాసిన్యో జలయంత్రగృహాశ్శుభాః
నార్యశ్చందనదిగ్ధాంగ్యో దాహదైన్యహరామతాః.

తా. తామరకమలంబులుగల కొలంకులలోనైనను, బావులలోనైనను, స్నానము చేయుటచేతను, శ్రీగంధమును నలదికొనిన స్త్రీల నాలింగనం బొనర్చికొనుటచేతను, దాహము శమించు.

శ్లో. ప్రాతఃపర్యుషితం ధాన్యం సలిలం సితయాయుతమ్
అంతర్దాహం హరేత్పీతం దుఃఖం మృత్యుంజయో యథా.

తా. రాత్రి చారెడుధనియాలను దంచి శీతోదకమున నానబోసి ప్రాతఃకాలమునం దానీరును వడియగట్టి అందు చక్కెర కలిపి త్రాగిన "సాంబమూర్తి సాధువుల దుఃఖంబుల పరిహరింపం జేయుచందంబున" అంతర్దాహము నశించు.

శ్లో. సహస్రధౌతేన ఘృతేన దిగ్ధదేహస్య దాహః కృశతాం బిభర్తి
అన్యాంగనాసంగమసాదరస్య స్వీయేషు దారేషు యథాభిలాషః.

తా. నెయ్యిని వేయిమారులు శీతోదకంబుచే రుద్ది వెన్నవలెజేసి శరీరమునకు లేపనముజేసికొనిన "పరస్త్రీసంగమముచే స్వకామినియం దభిలాష తరుగుచందంబున" దాహము శీఘ్రంబుగ శమించు.

శ్లో. తృడ్దాహమోహాః ప్రశమం ప్రయాంతి
నింబప్రవాళోత్థితఫేనలేపాత్
యథా నరాణాం ధనినాం ధనాని
సమాగమాద్వారవిలాసినీనామ్.

తా. వేపచిగుళ్ళలో నుదకముబోసి దంచి రసముదీసి దానిని చిలికి పైన తేలిన నురుగును దేహమునకు లేపనముజేసికొనిన "ధనికునిధనము వేశ్యాస్త్రీసంగమముచే నశించుచాడ్పున" తాపము, తృష, మోహము, ఇవియన్నియుం నశించు.

శ్లో. దాహేఽతిశిశిరం తోయం క్రియా కార్యా సుశీతలా.

తా. ఇంత జెప్ప నేల: "శీతోదకమును పానం బొనర్చుటచేతను, దానిని ఉపచరించుటచేతను, దాహము శమించు,

శ్లో. సర్వాంగే చందనాలేపశ్చంద్రకస్తూరికాయుతః
శీతనీరజలేపో వా ధారాగారాతివేశనమ్.

తా. పచ్చకర్పూరము, కుంకుమపువ్వు, కస్తూరి, శ్రీగంధము, వీటిని సర్వాంగ ములకు లేపనము జేసికొనినను, తెల్లని తామరకమలములను నుదకముచే నూరి దేహమునకు లేపనము జేసికొనినను, జలయంత్రములు గలగృహంబున బరుండినను, తాపము శాంతిజెందు.

శ్లో. సహజస్నేహసోత్సాహముగ్ధమంజులాలాపినామ్
బాలకానాం సమాశ్లేష స్తాపం నిర్వాపయేజ్జవాత్.

తా. సహజస్నేహంబును, ఉత్సాహంబును, మనోజ్ఞంబు లగుమాటలును, గల బాలుర నాలింగనము జేసికొనుటచే, తాపము శమించు.

శ్లో. ఉశీరాగారశయనం తాళవృంతానువర్తనమ్
సాహిత్యసరసావాణి కవీనాం తాపహృత్త్రయమ్.

తా. వట్టివేళ్లచే నిర్మింపంబడిన గృహములయందు బరుండుటచేతను, విసన కఱ్ఱలచే విసురుకొనుటచేతను, పండితులు, కవీశ్వరులు, వీరలతో సంభాషించుటచేతను, తాపము శమించు.

శ్లో. పానీయామలకీద్రాక్షా నారికేళం సుశర్కరమ్
గాయనం సుకుమారీణాం దాహమూర్ఛాం హరేద్ధ్రితమ్.

తా. నెల్లికాయలు, దీపద్రాక్ష, వీటిరసమును ద్రాగుటచేతను, టెంకాయ నీరులో చక్కెరకలిపి త్రాగుటచేతను, సుకుమారులగు ప్రౌఢస్త్రీలగానముల నాలకించు టచేతను, తాపము, మూర్ఛ, ఇవి హరించు.

శ్లో. సేవనాయ హితం తాపే కోమలం మూత్రలం ఫలమ్.

తా. దాహపీడితుడు మృదువగుఫలంబులభక్షించిన మూత్రోత్సర్జనము చల్లనగు.

ఇట్లు దాహచికిత్స ముగిసెను.

ఉన్మాదలక్షణము.

శ్లో. ధీవిభ్రమస్సత్వపరిప్లవశ్చ పర్యాకులాదృష్టిరధీరతాచ [లింగమ్.
అబద్ధవాక్యం హృదయం చ శూన్యం సామాన్యమున్మాదగదస్య

తా. చిత్తభ్రాంతి గలుగుట, సత్వగుణము లేకుండుట, వికారముగ జూచుట, అధైర్యము జెందియుండుట, అసంగతముగ సంభాషించుట, అంతఃకరణము శూన్యముగ నుండుట, ఇట్టిలక్షణంబులు గలిగిన ఉన్మాదరోగంబని ఎరుంగవలయు.

శ్లో. యస్సన్నిపాతప్రభవోఽతిఘోరస్సర్వైస్సముత్థైస్సతు హేతుభిః [స్స్యాత్
అత్యర్థవాగ్విక్రమవీర్యచేష్టో జ్ఞానాదివిజ్ఞానబలాదివీర్యైః.
ఉన్మాదకాలే నియతశ్చ తస్య భూతోత్థఉన్మాదముదాహరంతి.

తా. సన్నిపాతోన్మాదంబున సన్నిపాతజ్వరమునకు గలలక్షణంబులన్నియు దృశ్యంబులగుటచే నీయఘోరంబగు యున్మాదం బసాధ్యంబుగాన నిట్టియున్మాదంబు గల రోగి చికిత్స కర్హుండుగాడని సుశ్రుతాద్యాయుర్వేదగ్రంథములయం దుపన్యసింపం బడి యున్నయది. మరియు సన్నిపాతోన్మాదలక్షణంబులన్నియు గలిగి మిగుల సంభాషణ, పరాక్రమము, అతిచేష్ట, తత్వజ్ఞానము, శిల్పాదిజ్ఞానము, స్మృత్యాదికథనము, బలము, ఇవియును గలిగియుండిన భూతోన్మాదంబని యెఱుంగవలయు.

ఉన్మాదచికిత్స.

శ్లో. త్ర్యూషణం హింగులవణం వచాకటురోహిణీ
శిరీషనక్తమూలానాం బీజం శ్వేతాశ్చసర్షపాః.
గోమూత్రపిష్టైరేతైస్తు వర్తిర్నేత్రాంజనే హితా
చాతుర్థికమపస్మార ఉన్మాదం చ నియచ్ఛతి.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, ఇంగువ, సైంధవలవణము, వస, కటుకరోహిణి, దిరిశనపువిత్తులు, కానుగవిత్తులు, తెల్లావాలు, వీటిని సమభాగములుగ గోమూత్రముచే దంచి రసముదీసి అందు వస్త్రంబునుదడిపి కన్నులలోపిండిన చాతుర్థికజ్వరము, అపస్మారము, ఉన్మాదము, ఇవియన్నియు నివృత్తియగు. (ఇది త్ర్యూషణవర్తి.)

శ్లో. సిద్ధార్థకవచాహింగు కరంజో దేవదారు చ
మంజిష్ఠాత్రిఫలాశ్వేతా కటభీత్వక్కటుత్రికాః.
సమాంశం చ ప్రియంగుశ్చ శిరీషో రజనీద్వయమ్
బస్తమూత్రేణ పిష్ట్వేద మగదం పానమంజనమ్.
నస్యమాలేపనం చైవ స్నానముద్వర్తనం తథా
అపస్మారవిషోన్మాదకృత్యాలక్ష్మీ జ్వరాపహమ్.
భూతేభ్యశ్చ భయంహంతి రాజద్వారే చ శస్యతే
సర్పిరేతేన సిద్ధం వా సగోమూత్రం తదర్థకృత్.

తా. తెల్లావాలు, వస, ఇంగువ, కానుగవిత్తులు, దేవదారుపట్ట, మంజిష్ఠి, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, పటిక, మాల్కంగినీవిత్తులు, లవంగపట్ట, శొంఠి,

పిప్పళ్ళు, మిరియాలు, కొఱ్ఱబియ్యము, దిరిశనపువిత్తులు, పసపు, మానిపసుపు, వీటిని సమముగ మేకపోతుమూత్రముచే నూరి బుచ్చుకొనినను, అంజనము, నస్యము, లేపనము, స్నానము, వీటిని గావించినను, అపస్మారము, విషము, ఉన్మాదము, కృత్యాప్రయోగము, జ్వరము, భూతబాధ, ఇవియన్నియుం నశించు. మరియుం నీయౌషధంబునందు నెయ్యి కలిపి పక్వముజేసి నాఘృతంబున సగము గోమూత్రముబోసి పుచ్చుకొనిన రాజద్వారంబున సగా గుణమును గలుగంజేయుం. (ఇది సిద్ధార్థకయోగము.)

శ్లో. కామశోకభయక్రోధహర్షేర్ష్యాలోభసంభవాన్
పరస్పరప్రతిద్వంద్వై రేభిరేవ శమం నయేత్.

తా. మరియుం నీసిద్ధార్థకయోగమును సేవించిన కామము, శోకము, భయము, క్రోధము, సంతోషము, అసూయ, లోభము, వీటిచే ప్రత్యేకములుగనైనను, ద్వంద్వములుగనైనను జనించినరోగంబులు నివృత్తియగు.

శ్లో. కార్పాసాస్థిమయూరపిఛ్ఛబృహతీనిర్మాల్యపిండీతక
త్వఙ్మాంసీవృషదంశవిట్తుషవచాకేశాహినిర్మోచనైః
నాగేంద్రద్విజశృంగహింగుమరిచైస్తుల్యైస్తు ధూపః కృత
స్స్కందోన్మాదపిశాచరాక్షససురావేశజ్వరఘ్నస్స్మృతః.

తా. ప్రత్తిగింజలు, నెమిలియీకెలు, వాకుడు, మొగిలిపువ్వము, మంగకాయలు, లవంగపట్ట, జటామాంసి, మార్జాలవిష్ఠము, వరిపొట్టు, వస, మనుజునివెంట్రుకలు, పాముకూసము, ఏనుగదంతము, దుప్పికొమ్ము, ఇంగువ, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి ధూపమువేసిన స్కందోన్మాదము, అపస్మారము, ఉన్మాదము, పిశాచములు, రాక్షసులు, దేవతాసంచారము, వీటిచే నుత్పన్నంబయిన జ్వరములు నశించు.

ఇట్లు ఉన్మాదచికిత్స ముగిసెను.

అపస్మారలక్షణము.

శ్లో. తమఃప్రవేశస్సంరంభో వేగోద్రేకో హతస్మృతిః
అపస్మార ఇతి జ్ఞేయో గదో ఘోరస్స ఫేనకః.

తా. తమోగుణము, తొందర, వెఱపు, అతివేగము, ఇవి గలిగియుండుట, స్మృతి నశించియుండుట, నోట నురుగు స్రవించుట, ఇట్టిలక్షణంబులు గలిగిన మిగుల ఘోరమయిన అపస్మారరోగంబని యెఱుంగవలయుం.

శ్లో. వాతికం వస్తిభిః ప్రాయః పైత్తికం చ విరేచనైః
కఫజం వమనప్రాయైరపస్మారముపాచరేత్.

తా. వాతముచేజనించిన నపస్మారంబునకు తరుచుగ వస్తికర్మ చేయవలయును. పైత్యముచే జనించిన నపస్మారంబునకు, విరేచనమునకు బుచ్చుకొనవలయును. శ్లేష్మముచే జనించిన నపస్మారంబునకు వమనమునకు బుచ్చుకొనవలయును.

అపస్మారచికిత్స.

శ్లో. పుష్యోద్ధృతం శునఃపిత్తమపస్మారఘ్నమంజనమ్
తదేవ సర్పిషా యుక్తం ధూపనం పరమం హితమ్.

తా. పుష్యమీనక్షత్రమున కుక్కపిత్తమును దీసి నేత్రముల కంజనము వేసినను, లేక దానిని నేతితో కలిపి ధూపము వేసినను, అపస్మారము నశించు.

శ్లో. మనోహ్వాతార్క్ష్యకం చైవ శకృత్పారావతస్య చ
అంజనం హంత్యపస్మారమున్మాదం చ విశేషతః.

తా. మణిశిల, రసాంజనము, పావురపు పెంటికలు, వీటిని నేత్రముల కంజనము వేసిన, అపస్మారము, ఉన్మాదము, ఇవి నశించు.

శ్లో. యష్టీహింగువచావజ్రీశిరీషలశునామయైః
సాజమూత్రైరపస్మారే సోన్మాదేనావనాంజనే.

తా. అతిమధురము, ఇంగువ, వస, దిరిశనపువిత్తులు, వెల్లుల్లి, కోష్ఠం, వీటిని సమభాగములుగ దంచి అందు బొంతజెముడుపాలు, మేకపంచితము కలిపి చక్కగ నూరి నేత్రముల కంజనము వేసినను, లేక నస్యము జేసినను, అపస్మారము, ఉన్మాదము, ఇవి హరించు.

శ్లో. వచామృతావ్యోషమధూకసారరుద్రాక్షసింధూద్భవబాష్పతాని
ఫలం సముద్రస్య రసోనకల్కం ధ్మాతం హి నాసాపుటమధ్యదేశే.
అపస్మృతిశ్లేష్మమరుచ్ఛిరోరుత్ప్రలాపతంద్రాభ్రమజాడ్యమోహాన్
ససన్నిపాతశ్రుతికాక్షిభంగాన్ సపీనసం హంతి హలీమకం చ.
రసాయనం భైరవనామధేయం జ్ఞాతం విచారాత్కవివిత్తలేన.

తా. వస, తిప్పతీగ, శొంఠి, పిప్పలి, మిరియాలు, ఇప్పబంక, రుద్రాక్ష, సైంధవలవణము, వాడజాజికాయ, తెల్లగడ్డలు, వీటిని సమభాగములుగ మలకపండ్లరసముచే నూరి అం దుదకముకలిపి ముక్కులలో పిండిన అపస్మారము, శ్లేష్మరోగము, వాయువు,

కపాలరోగము, వదురుట, తంద్ర, భ్రమ, మోహము, సన్నిపాతము, కర్ణరోగము, నేత్రవికారములు, పీనస, హలీమక మనుకామిల, ఇవియన్నియును హరించు. (ఇది విఠ్ఠలాచార్యులచే వచింపబడిన క్షీరవరసాయనము.)

శ్లో. శంఖపుష్పీవచాకుష్ఠైస్సిద్ధం బ్రాహ్మీరసే ఘృతమ్
పురాణం హంత్యపస్మారం మేధ్యమున్మాదనాశనమ్.

తా. శంఖపుష్పములు, వస, కోష్ఠు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు నెయ్యి, సరస్వతిఆకు (వల్లారి) రసముబోసి రస మిగురువరకు కాచి యందలి నెయ్యినివడియగట్టి పూట కొకతులముచొప్పున సేవించిన చాలాకాలమునుంచి బాధింపుచుండెడి అపస్మారము, ఉన్మాదము ఇవి హరించు.

శ్లో. ఘృతసైంధవహింగుభోక్యకర్షైర్ద్వాత్రింశచ్చతుర్గుణైః
మూత్రైస్సిద్ధమపస్మారం హృద్రోగగ్రహనాశనమ్.

తా. సైంధవలవణము ౧ తులము, ఇంగువ ౧ తులము, ఇత్తెఅంగున వీటిని చూర్ణముజేసి అందు నెయ్యి ౧ తులము, ఆవుపంచితము ౧౨ తులములు, కలిపి పంచిత మిగురువరకు పక్వముగ కాచి యందలి నెయ్యిని పూటకొక తులముచొప్పున సేవించిన అపస్మారము, హృద్రోగము, ఇవి నశించు.

శ్లో. అరణ్యాత్రపుసీచూర్ణం నస్యేనాపస్మృతిం జయేత్.

తా. వెఱ్ఱిపుచ్చవేరును చూర్ణముజేసి నస్యముజేసిన అపస్మారము నివృత్తియగు.

ఇట్లు అపస్మారచికిత్స ముగిసెను.

వాతవ్యాధిలక్షణము.

శ్లో. దేహే స్రోతాంసి రిక్తాని పూరయిత్వానిలో బలీ
కరోతి వివిధాన్వ్యాధీన్ సర్వాంగైకాంగసంశ్రయాన్.

తా. ప్రబలమగువాయువు శిరస్సుయందలి నరములు, బోలునరములు వీటియందు వ్యాపించి శరీరమునందలి యెల్ల అవయవములయందైనను, లేక యేదో నొకఅవయవముయందైనను, యనేకవిధములగు వాతరోగములను గలుగంజేయు.

శ్లో. సంకోచః పర్వణాం స్తంభో భంగోఽస్థ్నాం పర్వణామపి
రోమహర్షః ప్రలాపశ్చ పాణిపృష్ఠశిరోగ్రహః.
ఖాంజ్యపాంగుల్యకుబ్జత్వం శోషోఽంగానామనిద్రతా
గర్భశుక్రరజోనాశం స్పందనం గాత్రసుప్తతా.

శిరోనాసాక్షిజత్రూణాం గ్రీవాపార్శ్వాభికుంచలమ్
భేదస్తోదో౽ర్తిరాక్షేపో మోహశ్చాయాస ఏవ చ.
ఏవం విధాని రూపాణి కరోతి కుపితో౽నిలః
హేతుస్థాన విశేషైశ్చ భవేద్రోగ విశేషకృత్.
సర్వాంగైకాంగరోగాంశ్చ కుర్యాత్స్నాయుగతో౽నిలః
ఊర్ధ్వవాత మధోవాతం కుంభకం నళిమారుతమ్
సంధివాతం కటీవాతం శిరోవాతం వదన్త్యలమ్.

తా. కీళ్లు, గణుపులు, ఇవి బిగపట్టుట, ఎముకలసంధులయందును, సర్వసంధుల యందును పటపటయని మెటికెలు విరుగుట, శరీరము గగుర్పొడుచుట, వమరుట, చేతులు, వీపు, శిరస్సు, ఇవి బిగబట్టుట, కుంటితనము, పిచ్చుకుంటితనము, కుబ్జత్వము ఇవి కలుగుట, అంగములు శోషించియుండుట, శరీరము రూక్షగలిగియుండుట, నిదుర బట్టకయుండుట, గర్భము, వీర్యము, ఇవి నశించుట, ప్రతిమాసంబున స్త్రీలు ఋతువు గాకుండుట, శిరస్సు, నాసికము, నేత్రములు, మెడకొంకులు, మెడ, ఇవి సంకోచము లైయుండుట, కంపము, జడత్వము, మోహము, ఆయాసము, ఇవి గలుగుట, ప్రజ్ఞ లేకుండుట, గుహ్యస్థానంబులు పగిలి చురుకుగలిగియుండుట, ఇట్టిలక్షణంబులుగలిగిన వాతరోగంబని నెరుంగవలయు. మరియు వాయువు శిరోగతంబైన సర్వాంగవాయువు, ఏకాంగవాయువు, ఊర్ధ్వవాయువు, అధోవాయువు, కుంభకవాయువు, నళివాయువు, సంధివాయువు, కటివాయువు, శిరోవాయువు, ఈమొదలగు యనేక వాతరోగములను వాటివాటి హేతువిశేషములచేతను స్థానబలంబులచేతను, జనింపంజేయు.

శ్లో. అభ్యంగస్వేదనం వస్తి నస్యం స్నేహం విరేచనమ్
స్నిగ్ధామ్లలవణస్వాదు వృష్యం వాతానులోమనమ్.

తా. అభ్యంగనము, వస్తికర్మ, నస్యము, అంజనము, వీటినిగావించుట, చమట పడియునటులచేసుట, తైలము మొదలగువాటిచే మర్దనజేయించికొనుట, రేచనమునకు బుచ్చుకొనుట, స్నిగ్ధపదార్థము, పుష్టిగలపదార్థము, పులుసు, కారము, మధురము, ఇవి గలపదార్థములను సేవించుట, వీటిచే వాతవ్యాధులు హరించు.

వాతవ్యాధిచికిత్స.

శ్లో. వాజిగంధాబలాస్తిస్రో దశమూలీ మహౌషధమ్
గృధ్రనఖ్యాచ రాస్నాచ గణో మారుతనాశనః.

తా. పెన్నేరుగడ్డ, చిట్టాముట్టి, పేరాముట్టి, నాగచిట్టాముట్టి, దశమూలములు, శొంఠి, రేగుపండ్లు, అడవిరేగుపండ్లు, సన్నరాష్ట్రకము, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతవ్యాధి శమించు.

శ్లో. నిర్గుండ్యాచోపనాహం చ కరంజైశ్చాపి పిత్తలైః
భేషజైస్నేకలేపాది హ్యాభిషేకాదికం చరేత్.

తా. వావిలాకునైనను, కానుగాకునైనను, కానుగచక్కైనను, దంచి వెచ్చజేసి కట్టుటచేతను, పిత్తోద్రేకముగల యౌషధములచే లేపనములు, ఆవిరులు, స్నానములు, వీటిని గావించుటచేతను, వాతరోగము శమించు.

శ్లో. చిత్రకేంద్రయవాపాఠా కటుకాతివిషాభయా
మహావ్యాధిప్రశమనో యోగష్షట్చరణస్స్మృతః.

తా. చిత్రమూలము, కొడిశవిత్తులు, అగడుశొంఠి, కటుకరోహిణి, అతివస, కరక్కాయలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి తేనెతో సేవించిన మహావాతవ్యాధులు నశించు. (ఇదిషట్చరణయోగము.)

శ్లో. చిత్రకత్రిఫలావ్యోషభల్లాతకగుడం సమమ్
సేవనీయం ప్రయత్నేన వాతదోషనివారణమ్.

తా. చిత్రమూలము, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, శొంఠి, పిప్పలి, మిరియాలు, శుద్ధిజేసిన జీడిగింజలు, పాతబెల్లము, వీటినన్నిటిని సమముగ నేకముజేసి మర్దించి ప్రతిదినము నెల్లికాయంత భక్షించిన వాతరోగములు హరించు. (ఇది చిత్రకాద్యౌషధము.

శ్లో. ఏతద్యోగేన సంయుక్తం గుగ్గులుం మధుసర్పిషా
సంలేహ్యా నాశయేత్తూర్ణం వాతరోగం విశేషతః.

తా. పైచిత్రకాద్యౌషధమునకు సమముగ శుద్ధిజేసిన గుగ్గిలపుచూర్ణమును జేర్చి అందు తేనె, నెయ్యి కలిపి పక్వముగ యుడికించిసేవించిన వాతరోగములు శీఘ్రముగ నశించు.

శ్లో. సురతరురామఠకుష్ఠం శతపుష్పాసైంధవం వచార్కపయః
అస్థిగతానపి వాతాన్నిహంత్యేకేన లేపేన.

తా. దేవదారుపట్ట, ఇంగువ, కోష్ఠు, పెద్దసోపు, సైంధవలవణము, వస, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి జిల్లేడుపాలతో ఖల్వమున నూరి శరీరమున లేపనముజేసిన అస్థిగతవాయువులు నశించు.

శ్లో. శతపుష్పసురదారుదినేశపయోగరరామఠసింధుభవం హరతి
అపిలేపనతోఽస్థిగతం మరుతం కటిసంధిగతం త్రిదినాత్సతతమ్.

తా. పెద్దసోపు, దేవదారుపట్ట, వసనాభి, ఇంగువ, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు జిల్లేడుపాలుబోసి నూరి శరీరమునకు లేపనముజే

సిన అస్థిగతవాయువు, కటిగతవాయువు, సంధిగతవాయువు, ఈమొదలగువాయువులు మూడుదినములలో నశించు.

శ్లో. ప్రక్షయిత్వా క్షురేణాంగం కేవలానిలపీడితమ్
తత్ర ప్రలేపం దద్యాచ్చ పిష్ట్వా గుంజాఫలే కృతమ్.
తేనాప బాహుజాఃపీడా విశ్వాచీ గృధ్రసీ తథా
అన్యాశ్చ వాతజాః పీడా ప్రశమం యాతి వేగతః.

తా. వాతోపద్రవము గలిగియుండెడిస్థలమునందలి వెంట్రుకలం బోకడచి గురిగింజలమీదిపొట్టువొలిచి దానిని నుదకముచే నున్నగనూరి లేపనముజేసిన అపబాహువాయువు, విశ్వాచివాయువు, గృధ్రసివాయువు, ఈమొదలగు వాతరోగములన్నియు నివృత్తియగు.

శ్లో. రాస్నామృతా దేవదారు నాగరై రణ్డజం శృతమ్
సప్తధాతుగతే వాతే సామే సర్వాంగగే పిబేత్.

తా. సన్నరాష్టకము, తిప్పతీగ, దేవదారుపట్ట, శొంఠి, ఆముదపువేరు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన సప్తధాతుగతవాయువు, ఆమవాయువు, సర్వాంగవాయువు, ఈమొదలగు వాయువులన్నియు నశించు.

శ్లో. రాస్నాత్రిగుణభాగాస్యా దేకభాగ స్తతః పరః
ధన్వయాస బలై రండ దేవదారు శఠీవచా.
వాసకో నాగరం పథ్యా చవ్యము స్త పునర్నవా
గుడూచీ వృద్ధదారూ చ సతపుష్పా చ గోక్షురః.
అశ్వగంధా ప్రతివిషా కృతమూల శతావరీ
కృష్ణాసహాచరశ్చైవ ధాన్యకం బృహతీద్వయమ్.
ఏభిః కృతం పిబేత్క్వాథం శుంఠీచూర్ణేన సంయుతమ్
కృష్ణాచూర్ణేనవా యోగరాజగుగ్గులునాథవా.
అజమోదాదినా వాపి తైలే నైరణ్డజేనవా
సర్వాంగకంపే కుబ్జత్వే పక్షాఘాతేపబాహుకే.
గృధ్రస్యామామవాతే చ శ్లీపదే చాపతానకే
అంత్రవృద్ధా తథాధ్మానే జంఘాజానుగతేర్దితే.
శుక్రామయే మేఢ్రరోగే వంధ్యాయోన్యామయేషు చ
మహారాస్నాది గదితో బ్రహ్మణా గర్భకారణమ్.

తా. సన్నరాష్టకము 3 భాగములు, దురదగొండివేరు, చిట్టాముట్టివేరు, ఆముదపువేరు, దేవదారుపట్ట, కచ్చూరములు, వస, అడ్డసరము, శొంఠి, కరక్కాయలు,

చవ్యము, తుంగగడ్డలు, తెల్లగలిజేరు వేరు, తిప్పతీగె, పరంగిచెక్క, పెద్దసోపు, పల్లేరు వేళ్లు, పెన్నేరుగడ్డ, నల్లఅతివస, రేలపట్ట, చల్లపిల్లిగడ్డలు, పిప్పళ్లు, గోరంటవేరు, ధనియాలు, చిన్నములక, పెద్దములక, ఇవియన్నియు ఒక్కొకభాగముచొప్పున వీటినన్నిటిని యేకముజేసి దంచి కషాయముబెట్టి అందు శొంఠిచూర్ణంబునైనను, పిప్పలిచూర్ణంబునైనను, యోగరాజగుగ్గిలమునైనను, ఓమచూర్ణమునైనను, ఆముదమునైనను, కలిపి ప్రాతస్సాయంకాలములయందు పుచ్చుకొనిన సర్వాంగకంపవాయువు, కుబ్జవాయువు, పక్షఘాతవాయువు, అపబాహువాయువు, గృధ్రసివాయువు, ఆమవాయువు, శ్లీపదము, అపతానకవాయువు, అంత్రవృద్ధి, ఆధ్మానవాయువు, పిక్కలు, మోకాళ్లు, వీటియందలి వాయువు, శుక్రగతదోషము, అండవాయువు, మేఢ్రవాయువు, యోనిరోగము, ఈ మొదలగు వాతరోగంబులను, స్త్రీలవంధ్యత్వమును పరిహరింపంజేయుటయగాక దీనిని సేవించుటచే స్త్రీలకుగర్భోత్పత్తి సగా గలుగునని సృష్టికర్తయగు విరించి వచించె. కావున నీమహారాస్నాదికషాయము మిగుల శ్రేష్ఠంబైనదిగ నున్నయది. (ఇది మహారాస్నాది పంచకకషాయము.)

శ్లో. ఏరండబిల్వౌ బృహతీద్వయం చ సౌవర్చలవ్యోషవిరామఠం చ
సన్మాతులుంగీ లవణోత్తమం చ క్వాథోధనుర్వాతహరః ప్రశస్తః.

తా. ఆముదపువేళ్లు, మారేడువేళ్లు, వాకుడు, ములక, పాదరలవణము, శొంఠి, పిప్పలి, మిరియాలు, ఇంగువ, మాదీఫలపుబెరడు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన ధనుర్వాతము హరించు. (ఇది యేరండాది కషాయము.)

శ్లో. విశోధ్యైరండబీజాని పిష్ట్వా క్షీరే విపాచయేత్
తత్పాయసం కటీశూలే గృధ్రస్యాం పరమౌషధమ్.

తా. ఆముదపుపప్పును చూర్ణముగావించి యందు ఆవుపాలుబోసి యుడికించి ౧ పలమునకు మించకుండునటుల దేహతత్వమునెఱింగి సేవించిన నడుమునొప్పులు, గృధ్రసివాయువు, ఇవియన్నియు నశించు.

వాతరోగంబునకు రసచికిత్స.

శ్లో. అభ్రగంధవిషవ్యోష రసటంకాః సమాంశకాః
భావయేత్సప్తధా భృంగరసేన స్యాత్సమీరహా.
ఆర్ద్రద్రవేణ వల్లోవా ఖండవ్యోషేణ యోజితః
మహాన్వాతాఞ్జయత్యాశు నాసాధ్మాతస్సు సంజ్ఞకృత్.

తా. అభ్రకభస్మము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన వసనాభి, శొంఠి, పిప్పలి, మిరియాలు, శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన వెలిగారము, వీటిని సమభాగములుగ నూరి యందు గుంటగలగరాకు రసముబోసి చక్కగ ఖల్వమున మర్దించి ౭ పర్యాయ

ములు గుంటగలగరాకురసముచే భావనజేసి మూడుగురుగింజలంతేసి మాత్రలుజేసి నీడన యెండించి అం దొకమాత్రను అల్లపురసముచేనైనను, ఖండశర్కరతోనైనను, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, వీటిచూర్ణముచేనైనను, సేవించిన ప్రబలమగు వాతరోగంబు నివృత్తియగు. మరియు నీయౌషధమును ముక్కులలోపిండిన యందలి కల్మషము హరించు. (ఇది సమీరపన్నగరసము.)

శ్లో. సూతం గంధకచిత్రకం త్రికటుకం ముస్తం విషం త్రైఫలం
తుల్యాంశం విదధాత్తుమార్కవరసే కృత్వా చ గుంజావటీ
కుష్ఠాష్టాదశకం ప్రమేహకఫజం వాతప్రకోపం క్షయం
రోగానేకకరీంద్రదర్పదళనః పంచాననో వైద్యరాట్.

తా. శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన గంధకము, చిత్రమూలము, శొంఠి, పిప్పలి, మిరియాలు, తుంగగడ్డలు, శుద్ధిజేసిన వసనాభి, కరక్కాయలు, తానికాయలు, సెల్లివరుగు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు గుంటగలగరాకు రసముబోసి చక్కగ ఖల్వమున మర్దించి గురుగింజలంతేసి మాత్రలుజేసి నీడనయెండించి యందొక మాత్రను అనుపానవిశేషముచే బుచ్చుకొనిన పదునెనిమిది కుష్ఠరోగములు, ప్రమేహములు, శ్లేష్మరోగములు, వాతప్రకోపము, క్షయరోగము, ఈమొదలగు "గజముంబోలిన వాతరోగంబులను సింహంబుభంగి" నీయౌషధము నశింపంజేయు, కావున నిది అమృతతుల్యంబైనదిగ నున్నయది. (ఇది వాతగజసింహరసము.)

శ్లో. అత్ర క్వాథం ఘృతం తైలం చూర్ణం పాకావలేహికమ్
వటికా గుటికా ప్రోక్తా రసాస్తం నాత్ర లేఖితమ్.

తా. ఈవాతవ్యాధి కనేకకషాయంబులు, ఘృతములు, తైలములు, చూర్ణములు, పాకములు, లేహములు, వడియములు, మాత్రలు, రసములు, ఈమొదలగు ననేకచికిత్సలు ఇతరగ్రంథములయం దుదహరింపంబడియుండినను గ్రంథవిస్తరభీతిచే నేనిందు గొన్ని క్రియలనుమాత్రము నుదహరించినాడ.

శ్లో. వాతరోగస్త్వసాధ్యోఽయం దైవయోగాత్ప్రసిద్ధ్యతి
అనుమానేన కుర్వీత వైద్యకో న ప్రతిజ్ఞయా.

తా. వాతరోగంబులన్నియు నసాధ్యంబులుగాన వైద్యుండు నేనీరోగంబును కుదుర్చెదనని ప్రతిజ్ఞయొనర్చక చికిత్సలం జేయుచుండిన నది దైవయోగంబుచే సాధ్యంబుకాగలదు.

ఇట్లు వాతరోగచికిత్స ముగిసెను.

వాతరక్తలక్షణము.

శ్లో. జానుజంఘోరుకట్యంసహస్తపాదాంగసంధిషు
నిస్తోదస్ఫురణం భేదో గురుత్వం సుప్తిరేవ చ

కండూస్సంధిషు రుక్స్వాత్వా భూత్వా నశ్యతి వా సకృత్
వైవర్ణ్యం మండలోత్పత్తిర్వాతాసృక్పూర్వలక్షణమ్.

తా. మోకాళ్ళు, పిక్కలు, తొడలు, నడుము, హస్తములు, పాదములు, భుజములు, వీటిసందులలో పోట్లు గలిగియుండుట, స్ఫురించుట, పగిలినట్లుండుట, మొద్దవలెనుండుట, మందము, దురద, ఇవి గలిగియుండుట, సంధిస్థలములయం దొకానొకసమయంబున పోట్లు, నొప్పులుగలిగి మరియొకసమయంబున లేకయుండుట, శరీరము వివర్ణముగనుండుట, శరీరమున మండలములు కట్టియుండుట, ఇవి వాతరక్తరోగంబునకు పూర్వలక్షణంబులని ఎఱుంగవలయు.

శ్లో. ఉత్తానమవగాఢం చ ద్వివిధం వాతశోణితమ్
త్వఙ్మాంసాశ్రయముత్తానం గంభీరం త్వంతరాశ్రయమ్.

తా. ఈవాతరక్తరోగము ఉత్తానము, గంభీరము, లన రెండువిధంబులుగనుండు. అందు చర్మము, మాంసము, వీటిని నాశ్రయించియుండునది ఉత్తానమనియు, మేదస్సు మొదలగుధాతువులనాశ్రయించియుండునది గంభీరంబనియుం బఱంగు.

వాతరక్తచికిత్స.

శ్లో. పిండతైలాదినాభ్యంగం పానం తిక్తాదిసర్పిషా
సేకలేపాహ్యాసృఙ్ముక్తిశ్శోధనం చోభయోర్హితమ్.

తా. రక్తబోళంబును కషాయముబెట్టి యందు రెండింతలు నువ్వులనూనె బోసి పక్వముగ కాచి నభ్యంగనమున జేసికొనినను, కటుకరోహిణి మొదలగు వాతహరద్రవ్యములను కషాయము బెట్టి యందు రెండింతలు నెయ్యిబోసి ఘృతపక్వముగ కాచి యాఘృతమును పానంబొనర్చినను, వాతహరద్రవ్యములను కషాయముబెట్టి యొత్తడమువేసినను, దీనిచే లేపనంబులుజేసినను, జలగలు మొదలగువాటిచే దుష్టరక్తమును స్రవింపంజేసినను వమనవిరేచనములకు బుచ్చుకొనినను, వాతరక్తము శమించు.

శ్లో. సమధూచ్ఛిష్టమంజిష్ఠసర్జరససాధితమ్
పిండతైలాదినాభ్యంగో వాతరక్తరుజాపహః.

తా. తేనెమైనము, మంజిష్ఠి, గుగ్గిలము వీటితైలంబుసైనను, రక్తబోళతైలంబునైనను, నభ్యంగనముజేసికొనిన వాతరక్తము నశించు.

శ్లో. వాసాగుడూచీచతురంగుళానామేరండతైలేన పిబేత్కషాయమ్
క్రమేణ సర్వాంగజమప్యశేషం జయేదసృగ్వాతభవం వికారమ్.

తా. అడ్డరసము, తిప్పతీగ, రేలపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయము బెట్టి అందు చిట్టాముదముబోసి పుచ్చుకొనిన వాతరక్తముచే జనించినవికారములు సర్వాంగములయందు వ్యాపించియుండినను నవి నశించు.

శ్లో. మంజిష్ఠా కుటజామృతా ఘనవచా కుంఠీ హరిద్రాద్వయం
వాసా పర్పటశారిబా ప్రతివిషానంతావిశాలాజలమ్
క్షుద్రారిష్టపటోలకోష్ఠకటుకా భార్ఙీవిడంగాగ్నికమ్
మూర్వాదారుకళింగభృంగమగదాత్రాయంతి పాఠావరీ.
గాయత్రీ త్రిఫలా కిరాతకమహానింబాసనారగ్వధమ్
శ్యామావల్గుజచందనం సవరుణం పూతీకశాకోటకం
మంజిష్ఠాదిమముం కషాయవిధినా నిత్యం పుమాన్యః పిబే
త్త్వగ్దోషాహ్యాచిరేణ యాంతి విలయం కుష్ఠాని చాష్టాదశ.
వాతరక్తే ప్రసుప్తే చ విసర్పే విద్రధౌ తథా
సర్వేషు రక్తదోషేషు మంజిష్ఠాదిః ప్రశస్యతే.

తా. మంజిష్ఠి ౧ భాగము, కొడిశవిత్తులు ౨ భాగములు, తిప్పతీగె ౩ భాగములు, తుంగగడ్డలు ౪ భాగములు, వస ౫ భాగములు, శొంఠి ౬ భాగములు, పసపు ౭ భాగములు, మానిపసపు ౮ భాగములు, అడ్డసరము ౯ భాగములు, పర్పాటకము, ౧౦ భాగములు, సుగంధిపాలవేళ్ళు ౧౧ భాగములు, అతివస ౧౨ భాగములు, దురదగొండివేరు ౧౩ భాగములు, వెఱ్ఱిపుచ్చవేరు ౧౪ భాగములు, వట్టివేరు ౧౫ భాగములు, వాకుడు ౧౬ భాగములు, వేపపట్ట ౧౭ భాగములు, చేదుపొట్ల ౧౮ భాగములు, కోష్ఠు ౧౯ భాగములు, కటుకరోహిణి ౨౦ భాగములు, గంటుభారంగి ౨౧ భాగములు, వాయువిళంగములు ౨౨ భాగములు, చిత్రమూలము ౨౩ భాగములు, చాగపట్ట ౨౪ భాగములు, దేవదారు ౨౫ భాగములు, కొడిశపట్ట ౨౬ భాగములు, గుంటగలగర ౨౭ భాగములు, పిప్పళ్ళు ౨౮ భాగములు, గోరింట ౨౯ భాగములు, అగరుశొంఠి ౩౦ భాగములు, శతావరివేళ్ళు ౩౧ భాగములు, చంద్రచక్క ౩౨ భాగములు, కరక్కాయలు ౩౩ భాగములు, తాండ్రకాయలు ౩౪ భాగము తెల్లివరుగు ౩౫ భాగములు, శీమనేలవేము ౩౬ భాగములు, శుద్ధమ్రానుపట్ట ౩౭ భాగములు, వేగిసపట్ట ౩౮ భాగములు, రేలపట్ట ౩౯ భాగములు, నల్లతెగడ ౪౦ భాగములు, భావంచివిత్తులు ౪౧ భాగములు, శ్రీగంధము ౪౨ భాగములు, ఉశిమిడిపట్ట ౪౩ భాగములు, కానుగపట్ట ౪౪ భాగములు పెద్దపేకుమ్రానిపట్ట ౪౫ భాగములు, ఇత్తెరంగున వీటినెల్ల దంచి కషాయముబెట్టి ప్రత్యహముసేవించిన చర్మగతవాతదోషము, పదునెనిమిది కుష్ఠువులు, వాతరక్తము, అగ్నిజాలశ్వే బొబ్బలుగ జనించెడి

కుష్ఠువులు, విస్ఫోటకరోగము, కడుపులోనిబల్లలు, సమస్తరక్తదోషములు, ఇవియన్నియు నశించు. (ఇది మంజిష్ఠాదికషాయము)

శ్లో. ప్రస్థమేకం గుడూచ్యాశ్చ సార్ధప్రస్థం తు గుగ్గులుః
ప్రత్యేకం త్రిఫలాయాశ్చ తత్ప్రమాణం వినిర్దిశేత్.
సర్వమేకత్ర సంక్షిప్య క్వాథయేదుల్బణేఽంభసి
పాదశేషం పరిశ్రావ్య కషాయం గ్రాహయేద్భిషక్.
పునః పచేత్కషాయం వా యావత్సాంద్రత్వమాప్నుయాత్
దంతివ్యోషవిడంగాని గుడూచీ త్రిఫలాత్వచః.
తతశ్చార్ధపలం చూర్ణం గృహ్ణీయాత్తు ప్రతిప్రతి
చూర్ణం కర్షం త్రివృత్తాయాస్సర్వం తత్ర వినిక్షిపేత్.
తస్మిన్ సుసిద్ధం విజ్ఞాయ కోష్ణం పాత్రే వినిక్షిపేత్
తతశ్చాగ్నిబలం జ్ఞాత్వా తస్య మాత్రాం ప్రయోజయేత్
వాతరక్తం తథా కుష్ఠం గుదజానగ్నిసాదనమ్
దుష్టవ్రణం ప్రమేహం చ హ్యామవాతం భగందరమ్.
నాడ్యాఢ్యవాతాఖ్యశ్వయథూన్ సర్వాన్వాతామయాన్జయేత్
అశ్విభ్యాం నిర్మితః పూర్వం మాహిషాఖ్యశ్చ గుగ్గులుః.

తా. తిప్పతీగ ౬౪ తులములు, గుగ్గిలము ౯౬ తులములు, కరక్కాయలు ౬౪ తులములు, తానికాయలు ౬౪ తులములు, నెల్లిపప్పు ౬౪ తులములు, ఈతీరున వీటినెల్ల దంచి మిగుల నుదకముబోసి కషాయముబెట్టి చతుర్థాంశముగ దించుకొని దానిని వడియగట్టి మరల జిగటగకాచి. అందు దంతివేరుచూర్ణము, శొంఠిచూర్ణము, మిరియాలచూర్ణము, పిప్పలిచూర్ణము, వాయువిళంగములచూర్ణము, తిప్పసత్తు, కరక్కాయలచూర్ణము, తానికాయలచూర్ణము, నెల్లివరుగుచూర్ణము, లవంగపట్టచూర్ణము, ఇవి దినుసువకటింటికి ౨ తులములు. తెల్లతెగడచూర్ణము ౧ తులమువేసి చక్కగ కలిపి కించిదుష్ణముగ యుండికించి రేగుగింజప్రమాణమునకు మించకుండునటుల మాత్రలుచేసి రోగి దేహతత్త్వమును, అగ్నిబలంబును, నెఱింగి యం దొకమాత్రను సేవించిన వాతరక్తము, కుష్ఠువు, మూలవ్యాధి, అగ్నిమాంద్యము, దుష్టవ్రణములు, ప్రమేహము, ఆమవాతము, భగందరము, నాడీవాతము, సూతికావాతములు ఈమొదలగు వాతరోగంబులన్నియు నశించును. (ఇది యశ్వినీదేవతలచే నిర్మింపబడిన మాహిషగుగ్గిలము.)

శ్లో. పట   ఫలా తిక్తా గుడూచీ చ శతావరీ
ఏష క్వాథ   ేత్పీతో వాతాస్రం దాహసంయుతమ్.

తా. చేదుపొట్ల, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, కటుకరోహిణి, తిప్పతీగ, చల్లపిల్లిగడ్డలు, వీటిని సమభాగములుగ దంచి కషాయము బెట్టి పుచ్చుకొనిన తాపయుక్తమగు రక్తవాతము నశించు. (ఇది పటోల్యాదికషాయము.)

శ్లో. క్వాథో వాసా మృతా తిక్తా భవో వాతాస్రనోదనః.

తా. అడ్డసరము, తిప్పతీగ, కటుకరోహిణి, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతరక్తము నశించు. (ఇది వాసాదికషాయము.)

శ్లో. నవమహిషలోచనోదరసన్నిభవర్ణస్య గుగ్గులోః ప్రస్థమ్
ప్రక్షిప్యతోయరాశౌ త్రిఫలామమృతాంయథోక్తపరిమాణామ్.
సంసాధయేత్ప్రయత్నాద్దర్వ్యా సంఘట్టయేచ్చ తద్యావత్
అర్ధక్షపితం జాతం తోయం జ్వలనస్య సంసర్గాత్
అవతార్య వస్త్రపూతం పునరపి సంసాధయేద్దాషః
సాంద్రీభూతే తస్మిన్నవతార్య హిమోపస్పర్శమ్.
పథ్యాచూర్ణం ద్విపలం త్రికటుకచూర్ణం షడక్షపరిమాణమ్
క్రిమిరిపుచూర్ణార్ధపలం కర్షం కర్షం త్రివృద్దంత్యోః.
పలమేకం ఛిన్నరుహాం దత్వా దత్వా సంచూర్ణ్య యత్నేన
సంస్థాపయేచ్చ గుప్తం స్నిగ్ధే భాండే ఘృతేన సురభీణామ్.
ఆదాయ తస్య మాత్రాం విహితాతిథిదేవతాప్రణతిః
ఖాదేద్యథాగ్ని మనుజో వ్యాధిబలాపేక్షయా సమ్యక్.
ఇచ్ఛాహారో భేషజకాలశ్చ సర్వఏవాత్ర
తనురోధివాతశోణిత మేకద్విత్ర్యాల్బణం చిరోత్థమపి.
భగ్నస్రుతిపరిశుష్కం స్ఫుటితమపి నిహంతి యత్నేన
వ్రణం కాసకుష్ఠగుల్మశ్వయథూదరం పాండురోగమేదాంసి.
మందాగ్నిత్వవిబంధం ప్రమేహదోషాంశ్చ నాశయతి
సతతం నిషేవ్యమాణః కాలేన నిహంతరోగగణమ్.
అభిభూయ జరాదోషం కరోతి కైశోరకం రూపమ్.

తా. మదించిన దున్నపోతువంటి మహిసాక్షిగుగ్గిలము ౭౪ తులములు, తిప్పతీగ ౭౪ తులములు, కరక్కాయలు ౭౪ తులములు, తానికాయలు ౭౪ తులములు, నెల్లివరుగు ౭౪ తులములు, ఈతీరున వీటినెల్ల దంచి మిగుల నుదకముంబోసి గరిటచే కలియబెట్టుచు కషాయము కాచి దించుకొని వడియగట్టి మరల నాకషాయంబునే దట్టముగ కాచి చల్లారినపిదప యందు కరక్కాయలు ౮ తులములు, శొంఠి ౨ తులములు,

మిరియాలు ౨ తులములు, పిప్పళ్ళు ౨ తులములు, వాయువిళంగములు ౪ తులములు, తెల్లతెగడ ౧ తులము, దంతివేరు ౧ తులము, తిప్పసత్తు ౪ తులములు, ఇటుల వీటి నెల్ల చక్కగ చూర్ణముజేసివైచి చక్కగ కలియబెట్టి లేహపక్వముగ దించుకొని, ఆవు నెయ్యిబోసి యెండినకుండయం దీయౌషధమును నునిచి, వాశనగట్టి పిదప దేవతా పూజ, అతిథిపూజ, వీటిని యొనర్చి ధూపదీపనైవేద్యతాంబూలాదు లొసంగి నమ స్కారప్రదక్షిణాదుల గావించి యగ్నిబలంబును, వ్యాధిబలంబును నెఱింగి యీయౌష ధమును రేగుగింజంత ఇచ్ఛాపథ్యముగ నుండి సర్వదా సేవింపుచుండిన వాతరక్తము, వాతపిత్తశ్లేష్మములచే బ్రత్యేకములుగనైనను, ద్వంద్వములుగనైనను, త్రిదోషములతోఁ గూడియైనను, జనించి బహుకాలముగ బాధింపుచుండెడి రోగములు, అవయవములు పగిలియైనను, శుష్కించి పగిలియైనను, రక్తము స్రవింపుచుండెడిరోగములు, వ్రణ ములు, శ్వాసకాసలు, కుష్ఠురోగము, గుల్మరోగము, శోభలు, ఉదరరోగము, పాండు రోగము, మేదోరోగము, మందాగ్ని, కడుపుబ్బరములు, ప్రమేహములు, యీమొద లగు రోగంబులన్నియుఁ నశించుటయగాక జరాదోషము సగా నివృత్తియై యౌవనము గలుగు. (ఇది కైశోరగుగ్గిలము.)

శ్లో. మంజిష్ఠా త్రిఫలా తిక్తా వచా దారునిశా మృతా
నింబశ్చైషాం కృతః క్వాథో వాతరక్తవినాశనః.
పామాకపాలికాకుష్ఠ రక్తమండలజన్మతః

తా. మంజిష్ఠి, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, కటుకరోహిణి, వస, పసపు, మ్రానిపసపు, తిప్పతీగ, వేపపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయము బెట్టి పుచ్చుకొనిన వాతరక్తము, గజ్జి, కపాలకుష్ఠు, రక్తమండలము, ఇవియన్నియుఁ నశించు. (ఇది మంజిష్ఠాదికషాయము.)

శ్లో. పారదం చ క్రియాశుద్ధం తత్తుల్యం శుద్ధగంధకమ్
అభ్రికంతు ద్వయో స్తుల్యం త్రిభిస్తుల్యం తు గుగ్గులుమ్.
పర్యాంశ మమృతాసత్వం భావయే దౌషధైః పృథక్
నిర్గుండీగోక్షురచ్ఛిన్నాకోకిలాఖ్యాం ఫ్రిజైరసైః.
సప్తవారం తతో యుంజ్యాద్వాతరక్తే త్రివల్లకమ్
కోకిలాఖ్యస్య మూలానాం పానీయ మనుపాయయేత్.

తా. శుద్ధిచేసిన పాదరసము ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము ౧ భాగము అభ్రికసిందూరము ౨ భాగములు, శుద్ధిచేసిన మహిషాక్షిగుగ్గిలము ౪ భాగములు, తిప్ప సత్తు ౭ భాగములు, ఈతీరున వీటినెల్ల చూర్ణముచేసి పిదప వావిలి, పల్లేరు, తిప్పతీగ, లేటకోవిల, వీటివేళ్ళకషాయముచే పైచూర్ణమును ౬ పర్యాయములు భావనజేసి మూడు

వల్లములయెత్తు మాత్రలుజేసి నీడన యెండించి యందొకమాత్రను తీటకోవెల వేళ్ళ కషాయముచే భక్షించిన వాతరక్తములు నశించు.

వాక్యమ్. మందమప్యసాధ్యం జ్ఞేయమ్.

తా. ఈ వాతరక్తరోగము అల్పంబుగనుండినను నసాధ్యంబని యెఱుంగవలయు.

ఇట్లు వాతరక్తచికిత్స ముగిసెను.

ఊరుస్తంభలక్షణము.

శ్లో. యదా కఫాన్వితేనోరూ స్తబ్ధౌ శీతావచేతనా
సంయుక్తౌ పాదసదనకృచ్ఛ్రోద్ధరణసుప్తిభిః.
తమూరుస్తంభ మిత్యాహు రాఢ్యవాత మథాపరే.

తా. దోషయుక్తమగువాయువు దుష్టకఫముతో గలిసెనేని నప్పుడు తొడలు స్తంభించి స్పర్శజ్ఞానము లేక రక్తహీనమై శుష్కించి వేదనతోగూడి చలించుటకు సగా నశక్యంబుగనుండు. ఇట్లుండెనేని ఊరుస్తంభమనియు, ఆఢ్యవాతమనియు, ఎఱుంగ వలయు.

ఊరుస్తంభచికిత్స.

శ్లో. భల్లాతకామృతా శుంఠీ దారుపథ్యా పునర్నవా
పంచమూలీద్వయం మిశ్రమూరుస్తంభనిబర్హణమ్.

తా. శుద్ధిజేసిన జీడిగింజలు, తిప్పతీగ, శొంఠి, దేవదారుపట్ట, కరక్కాయలు, తెల్లగలిజేరువేరు, దశమూలములు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన ఊరుస్తంభవాతము నశించు.

శ్లో. పిప్పలీ పిప్పలీమూలం భల్లాతకఫలాని చ
కల్కం మధుయుతం పీత్వా ఊరుస్తంభాత్ప్రముచ్యతే.

తా. పిప్పళ్ళు, మోడి, శుద్ధిచేసిన జీడిగింజలు, వీటిని సమభాగములుగ కల్కము జేసి యందు తేనెవైచి మాత్రపక్వముగ ఖల్వమున మర్దించి రేగుపండంత భక్షించిన ఊరుస్తంభవాయువు హరించు.

శ్లో. క్షౌద్రసర్షపవల్మీకమృత్తికాసంయుతం భిషక్
గాఢం మృత్స్నాదనం కుర్యాద్దూరుస్తంభప్రలేపనమ్.

తా. ఆవాలు, పుట్టమన్ను, వీటిని సమభాగములుగ నుంచుకొని యందు తేనె బోసి నూరి దట్టముగ లేపనము జేసిన ఊరుస్తంభవాయువు హరించు. (ఇది మృత్సాదన లేపనము.)

శ్లో. యత్స్యాత్కఫప్రశమనం సచ మారుతకోపనమ్
తత్సర్వం సర్వదా కార్య మూరుస్తంభస్య భేషజమ్.

తా. శ్లేష్మమునుహరించెడి యౌషధంబులు వాతమును సగా హరించు. కావున నాయౌషధములను సేవించిన ఊరుస్తంభవాయువు నశించు.

శ్లో. పలమర్ధపలం వాపి లశునస్య సుకుట్టితమ్
హింగుజీరకసింధూత్థం సౌవర్చలకటుత్రికమ్.
ఏభి స్సంచూర్ణితై స్సర్వై స్తుల్యైర్లేన సంయుతమ్
యథాగ్ని భక్షయే త్ప్రాజ్ఞో రుబుక్వాథానుపానతః.
మాసమేకం ప్రయోగేణ సర్వాన్వాతామయాన్జయేత్
ఏకాంగసర్వాంగగతమూరుస్తంభం చ గృధ్రసీమ్.
కటి పృష్ఠాస్థిసంధిస్థమర్దితం చాపతంత్రకమ్
జ్వరం ధాతుగతం జీర్ణం నిత్యం శైత్యం కరాంఘ్రిజమ్.

తా. తెల్లగడ్డలు, ఇంగువ, జీలకఱ్ఱ, సైంధవలవణము, పాదరలవణము, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణము చేసి దీనికి సమముగ చిట్టాముదము కలిపి అగ్నిబలంబునెరింగి ర తులములకు మించకుండునటుల యొకమాసము సేవించుటయగాక ప్రతిదినంబును ఆముదపువేరును కషాయముబెట్టి త్రాగుచుండిన ఏకాంగవాతము, సర్వాంగవాతము, ఊరుస్తంభవాతము, గృధ్రసివాతము, నడుము, వీపు, అస్థిసంధులు, వీటియందలి వాతములు, ఆర్దితవాతము, అపతంత్రకవాతము, ఈమొదలగు సమస్తవాతంబులును, ధాతుగతజ్వరము, జీర్ణజ్వరము, చేతులు, కాళ్ళు, శీతలముగ నుండుట, ఇవియును నశించు. (ఇది లశునాదిప్రయోగము.)

శ్లో. పునర్నవా నాగరదారుపథ్యా భల్లాతకచ్ఛిన్నరుహాం కషాయః
దశాంఘ్రిమిశ్రః పరిపేయ ఊరుస్తంభేఽథవా మూత్రపురః ప్ర
[యోగః.

తా. తెల్లగలిజేరువేరు, శొంఠి, దేవదారుపట్ట, కరక్కాయలు, శుద్ధిచేసిన జీడిగింజలు, తిప్పతీగె, దశమూలములు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనినను, లేక మహిషాక్షీగుగ్గిలమును గోమూత్రంబున కలిపి పుచ్చుకొనినను, ఊరుస్తంభవాయువులు నశించు. (ఇది పునర్నవాదికషాయము.)

శ్లో. శిలాజతుం గుగ్గులుం వా పిప్పలీ మథ నాగరమ్
ఊరుస్తంభే పిబే న్మూత్రై ర్దశమూలీజలేన వా.

తా. శిలాజిత్తు భస్మమునైనను, శుద్ధిచేసిన గుగ్గిలము, పిప్పలి, శొంఠి, వీటిలో దేనినైనను చూర్ణముజేసి గోమూత్రమునందైనను, దశమూలకషాయమునందైనను కలిపి పుచ్చుకొనిన ఊరుస్తంభవాయువు నశించు.

ఊరుస్తంభవాతమునకు రసచికిత్స.

శ్లో. నిష్కత్రయం శుద్ధసూతం నిష్కద్వాదశగంధకమ్
గుంజాబీజం విషం నింబబీజం చ విజయా తథా
ప్రత్యేకం నిష్కమాత్రం తు మాషం జేపాలబీజకమ్
జాతీజంబీరదుత్తూరకాకమాచీద్రవైర్దినమ్.
మర్ద్యం సర్వం వటీం కుర్యా ద్ఘృతైర్గుంజాద్వయం పిబేత్
గుంజాగర్భో రసో నామ హింగుసైంధవసంయుతః.
సమండం దాపయే త్పథ్యమూరుస్తంభప్రశాంతయే.

తా. శుద్ధిజేసిన పాదరసము ౧ తులము, శుద్ధిజేసిన గంధకము ౪ తులములు, గురిగింజలపప్పు, శుద్ధిజేసిన వసనాభి, వేపపప్పు, గంజాయివిత్తులు, ఇవి దినుసుకు వరహా యెత్తు, శుద్ధిచేసిన నేపాళములు ౫ గురిగింజలయెత్తు, ఇటుల నన్నిటిని చూర్ణముజేసి యీచూర్ణమును జాజియాకురసముచే నొకదినంబును, నిమ్మపండ్లరసముచే నొకదినంబును, ఉమ్మెత్తాకురసముచే నొకదినంబును, నల్లకాచియాకురసముచే నొకదినంబును, చక్కగ మర్దించి రెండుగురిగింజలప్రమాణము మాత్రలుజేసి నీడన యెండించి యందు తగుమాత్రముగ ఇంగువ, నెయ్యి, సైంధవలవణము, కలిపి ప్రాతస్సాయంకాలములయందు సేవించిన ఊరుస్తంభవాయువు హరించు. ఇందుకుపథ్యము.—ఉలవకట్టుఅన్నమును భుజింపవలయు. (ఇది గుంజాగర్భరసము.)

ఇట్లు ఊరుస్తంభవాతచికిత్స ముగిసెను.

ఆమవాతలక్షణము.

శ్లో. అంగమర్దో ఒరుచి స్తృష్ణా ఆలస్యం గౌరవం జ్వరః
అపాక స్తనుతాంగానా మామవాతస్య లక్షణమ్.

తా. శరీరము విరుచుట, అరుచి, దాహము, బడలిక, జడత్వము, జ్వరము, అజీర్ణము, ఇవిగలుగుట, దేహము కృశించుట, ఇట్టిలక్షణంబులు గలిగిన ఆమవాతంబని యెరుంగవలయు.

శ్లో. హస్తపాదశిరోగుల్ఫత్రికజానూరుసంధిషు
కరోతి సరుజం శోఫం వ్యావిద్ధ ఇవ వృశ్చికైః.

తా. చేతులు, కాళ్ళు, శిరస్సు, మడిమలు, ముడ్డిపూస, తొడలు, పిక్కలు, మోకాళ్ళు, వీటిసంధులయందు "తేలుకుట్టినట్టు" పోట్లు, మంటలు, గలిగి వాపును గలిగియుండిన ఆమవాతంబని యెఱుంగవలయును.

శ్లో. జఠరం గర్జతే యస్య గుల్మవ త్పరిపీడితమ్
కటీపృష్ఠజడత్వం చ హ్యామో గుల్మాభిశంకితః.

తా. గుల్మవ్యాధి పీడించెడుచందంబున కడుపుయందు వేదనగలిగి గుఱుగుఱు మనుశబ్దము జనించి నడుము, వీపు, ఇవి బిగబట్టి కఠినంబుగనుండిన గుల్మసహిత ఆమ వాతంబని యెఱుంగవలయును.

శ్లో. కటీ పృష్ఠ వక్షదేశే తోదనం వస్తిశూలతా
గుల్మవజ్జఠరం గచ్ఛే త్తథాంతే శోఫ ఏవచ.

తా. నడుము, వీపు, ఱొమ్ము, వీటియందు వ్యథకలుగుట, పొత్తికడుపుయందు శూలగలుగుట, జఠరంబున గుల్మమువలె గర్జించుట, వాపుగలిగియుండుట, ఇట్టిలక్షణం బులు గలిగిన ఆమగుల్మవాతంబని యెఱుంగవలయును.

ఆమవాతచికిత్స.

శ్లో. రాస్నామృతారగ్వధదేవదారుత్రికంటకైరండపునర్నవానామ్
క్వాథం పిబే న్నాగరచూర్ణమిశ్రం జంఘోరుపృష్ఠత్రికపార్శ్వ
[శూలీ.

తా. సన్నరాష్ట్రకము, తిప్పతీగ, రేలపట్ట, దేవదారుపట్ట, పల్లేరుకాయలు, ఆముదపువేరు, తెల్లగలిజేరు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు శొంఠిచూర్ణము కలిపి పుచ్చుకొనిన పిక్కలు, తొడలు, వీపు, ముడ్డిపూస, పార్శ్వములు, పొత్తికడుపు, వీటియందలిశూలలు నివృత్తియగు.

శ్లో. శుంఠీగోక్షురకక్వాథః ప్రాతః ప్రాత ర్నిషేవితా
ఆమవాతం కటీశూలం పాచనో రుక్ప్రణాశనః.

తా. శొంఠి, పల్లేరుకాయలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి ప్రతిదినము ప్రాతఃకాలంబున సేవింపుచుండిన ఆమవాతము, నడుమునొప్పులు, అజీర్ణము, ఈ మొదలగురోగములు నశించుటయగాక అగ్నిదీపనము సగా గలుగు.

శ్లో. మణిమంథస్య భాగౌ ద్వౌ యవక్షారశ్చ తత్సమః
తథాజమోదభాగశ్చ నాగరా ద్భాగపంచకమ్.
దశచైవ హరీతక్యా స్సూక్ష్మం చూర్ణం కృతం శుభమ్

మస్త్వారనాళమూత్రైశ్చ సురయోష్ణోదకేన వా.
పీతం జయే దామవాతం గుల్మహృద్వస్తిజాంగదాన్
ప్లీహానమథ శూలాదీనానాహం చార్శసాం హితమ్.
వాతానులోమనమిదం చూర్ణం వైశ్వానరం స్మృతమ్.

తా. సైంధవలవణము ౨ భాగములు, యవక్షారము ౨ భాగములు, ఓమము ౩ భాగములు, శొంఠి ౫ భాగములు, కరక్కాయలు ౧౦ భాగములు, ఇటుల వీటిని చక్కగ చూర్ణముజేసి యీచూర్ణమును పూటకు అరతులముచొప్పున పెరుగుమీదినీళ్ళు, కలి, గోమూత్రము, కల్లు, ఉష్ణోదకము, వీటిలో దేనిచేనయినను బుచ్చుకొనిన ఆమవాతము, గుల్మము, హృద్రోగము, కటివాతము, పొత్తికడుపుశూలలు, ప్లీహము, ఆనాహము, మూలవ్యాధులు, ఇవియన్నియు హరించు. మఱియు వాతంబులు సగా అనులోమంబగు. (ఇది వయిశ్వానరచూర్ణము.)

శ్లో. హింగుచవ్యం బిడం శుంఠీ కృష్ణా జాజీ సపుష్కరమ్
భాగోత్తరమిదం చూర్ణం పీతం వాతామజిద్భవేత్.

తా. ఇంగువ ౧ భాగము, చవ్యము ౨ భాగములు, బిడాలవణము ౩ భాగములు, శొంఠి ౪ భాగములు, పిప్పళ్ళు ౫ భాగములు, జీలకఱ్ఱ ౬ భాగములు, తామరగడ్డలు ౭ భాగములు ఇటుల వీటిని చూర్ణముజేసి యనుపానవిశేషముచే బుచ్చుకొనిన ఆమవాతము నివృత్తియగు.

శ్లో. శుంఠీకల్కం వినిక్షిప్య రసై రేరండమూలజైః
విపచే త్పుటపాకేన తద్రసః క్షౌద్రసంయుతః.
ఆమవాతసముద్భూతాం పీడాం జయతి దుస్తరామ్.

తా. శొంఠిచూర్ణములో ఆముదపువేళ్ళరసము బోసి ముద్దగనూరి బిళ్ళజేసి యాబిళ్ళను రావియాకులయం దునిచి పుటమువేసి రసముతీసికొని అందు తేనెకలిపి పూటకు ౧ తులము సేవించిన ప్రబలమగు ఆమవాతములు హరించు.

శ్లో. విలాసినీవిలాసేన విలాసీహృదయం యథా
తథా గుడూచీవిశ్వేన హరే దామసమీరణమ్.

తా. తిప్పతీగ, శొంఠి, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనినను, లేక యీదినుసులను చూర్ణముగావించి సేవించినను, ''మిగుల సౌందర్యగర్వంబుచేత మదించిన మందయాన నిజవిలాసంబుచే విటపురుషుని హృదయంబును సాకర్షించుమాడ్కి'' ఆమవాయువు తత్క్షణంబున హరించు.

శ్లో. కర్షం నాగరచూర్ణస్య కాంజికేన పిబే త్సదా
. ఆమవాతప్రశమనం కఫవాతవినాశనమ్.

తా. ఒకతులము శొంఠిచూర్ణమును పుల్లనికలిలో కలిపి ప్రాతస్సాయంకాలముల యందు పుచ్చుకొనిన ఆమవాతము, కఫవాతము, ఇవి హరించు.

శ్లో. పంచకోలకచూర్ణం చ పిబే దుష్ణేన వారిణా
మందాగ్నిశూలగుల్మామకఫారోచకనాశనమ్.

తా. పిప్పలి, శొంఠి, మోడి, చవ్యము, చిత్రమూలము, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి యుష్ణోదకముతో బుచ్చుకొనిన మందాగ్ని, శూలలు, గుల్మము, ఆమము, కఫము, అరోచకము, ఇవియన్నియు నశించు.

శ్లో. త్రిఫలా నాగరం చైవ సూక్ష్మచూర్ణాని కారయేత్
మస్త్వారనాళతక్రేణ పేయా మాంసరసేన వా
ఆమవాతం నిహంత్యాశు శ్వయథుం సంధిసంస్థితమ్.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, శొంఠి, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి పెరుగుమీదినీళ్ళు, మజ్జిగ, పుల్లనికలి, పేయము, మాంసరసము, వీటిలో దేనిచేనయినను బుచ్చుకొనిన ఆమవాతము, సంధిగతవాతము, శోభలు, ఇవి నశించు.

ఆమవాతమునకు రసచికిత్స.

శ్లో. ప్రక్షిప్య గంధం రసపాదభాగం
కలాప్రమాణం చ విషం సమస్తాత్
కృశానుతోయేన చ భావయిత్వా
వల్లం దదీతాప్య మరుత్ప్రశాంత్యై.
అపస్మారతథోన్మాదే సర్వాంగే వ్యథనేపిచ
ఏకాంగవాతేసామేవాదంష్ట్రాబంధే హిమే తథా.
దేయోఽయం వల్లమాత్రం తు సర్వవాతనివృత్తయే.

తా. శుద్ధిజేసిన పాదరసము ౪ భాగములు, శుద్ధిజేసిన గంధకము ౧ భాగము, శుద్ధిజేసిన వసనాభి ౧౬ భాగములు, ఇటుల వీటిని చిత్రమూలకషాయముచే మూడు దినములు ఖల్వమున చక్కగ మర్దించి 3 గురిగింజలప్రమాణమునకు మించకుండునటుల మాత్రలుజేసి నీడన యెండించి యందొకమాత్రను అనుపానవిశేషముచే సేవించిన అపస్మారము, ఉన్మాదము, సర్వాంగవ్యథ, ఏకాంగవాతము, ఆమవాతము, హనుస్తంభవాతము, ఈ మొదలగువాతంబు లతిశీఘ్రింబుగ నశించుటయగాక శీతలము నగా హరించు. (ఇదియ వాతవిధ్వంసినీరసము.)

ఇట్లు ఆమవాతచికిత్స ముగిసెను.

శూలలక్షణము.

శ్లో. వాయుః ప్రవృద్ధో జనయేద్ధి శూలం
హృత్పార్శ్వపృష్ఠత్రికవస్తిదేశే.

తా. హృదయము, పార్శ్వములు, ముడ్డిపూస, వీపు, పొత్తికడుపు, వీటియందు శూలజనించిన వాతప్రదోషముచే గలిగినదని యెఱుంగవలయు.

శ్లో. వేదనా చ తృషా మూర్ఛా హ్యానాహో గౌరవారతిః
కాసశ్వాసౌ చ హిక్కా చ శూలస్యోపద్రవాః స్మృతాః.

తా. ఇటుల శూల జనించినపిదప వేదన, దాహము, మూర్ఛ, మలమూత్రముల బంధము, కాసశ్వాసలు, వెక్కిళ్ళు, శరీరము బరువు, అరుచి, ఈ యుపద్రవంబులు గలుగు.

శ్లో. భుక్తే జీర్యతి యచ్ఛూలం తదేవ పరిణామజమ్.

తా. భుజించినయన్నము జీర్ణించుసమయంబున జనించెడిశూల, పరిణామ శూల యనబడు.

శ్లో. ఆధ్మానాటోపవిణ్మూత్ర విబంధారతివేదనైః
స్నిగ్ధోపశమనం ప్రాయః పైత్తికం లక్షయేద్బుధః.

తా. ఉదరంబుబ్బి ప్రాణోపద్రవంబుగ నుండుట, మలమూత్రములు బంధించి యుండుట, ఏవస్తువుయందును ప్రీతిలేకుండుట, శరీరంబున వేదన గలిగియుండుట, ఇట్టి లక్షణంబులుగలిగిన పిత్తశూలయని యెఱుంగవలయు. ఇది స్నిగ్ధోపచారములచే శమించు.

శ్లో. ఆనాహగౌరవౌ ఛర్ది స్తృష్ణా జ్వరభ్రమో ఽరుచిః
కృశత్వం బలహానిశ్చ వేదనాతిప్రవర్తనమ్.
ఉపద్రవా దశైవైతే యస్య శూలస్య నాస్తిసః.

తా. మలమూత్రములు బంధించియుండుట, శరీరము బరువుగనుండుట, వాంతి, దాహము, జ్వరము, భ్రమ, అరుచి, దౌర్బల్యము, అతివేదన, ఇవి గలుగుట, దినదినంబునకు కృశించుట, ఈ పదియుపద్రవంబులునుగల శూలరోగి నిశ్చయముగ మృత్యువుం పొందునని యెఱుంగవలయు.

శూలచికిత్స.

శ్లో. ఏరండబిల్వబృహతీద్వయమాతులుంగ
పాషాణభిత్త్రికటుమూలకృతః కషాయః

క్షారహింగులవణోపబుత్తైలమిశ్ర
శ్శ్రోణిబ్యారుమేఢ్రహృదయస్తనరుజూపేయః.

తా. ఆముదపువేరు, బిల్వవేరు, వాకుడువేరు, పెద్దములకవేరు, మాదీఫలపు వేరు, కొండపిండివేరు, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు యవక్షారము, నేతితోపొంగించిన ఇంగువ, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి కలిపి యం దాముదముబోసి పుచ్చుకొనిన నడుమునొప్పులు, తొడలు, శిశ్నము, హృదయము, స్తనములు వీటియందలిశూలలు నివృత్తియగు.

శ్లో. త్రిఫలా క్వాథగోమూత్రక్షౌద్రక్షీరరసైః పృథక్
ఏరండతైలద్విగుణై స్త్రిత శూలనివారణే.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, కొండపిండివేరు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు గోమూత్రంబునైనను, తేనెనైనను, పాలనైనను, పైచి దీనికి రెండింతలు ఆముదము కలిపిత్రాగిన శూలలు నశించు.

శ్లో. శంబూకమూషణం చైవ పంచైవ లవణాని చ
సమాంశై ర్ఘుటికా కృత్వా కలంబుకరసేన వా.
ప్రాతర్భోజనకాలే వా భక్షయేత్తు యథాబలమ్
శూలాద్విముచ్యతే జంతు స్సహసా పరిణామజాత్.

తా. నత్తగుల్లలభస్మము, మిరియాలు, ఉప్పు, కాచలవణము, సైంధవలవణము, బిడాలవణము, పాదరలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి యందు కడిమి పట్టరసముబోసి ఖల్వమున మర్దించి మాత్రలుజేసి నీడన యెండించి యం దొకమాత్రను ప్రాతఃకాలంబుననైనను, భోజనకాలంబుననైనను, దేహతత్త్వము నెఱింగి భక్షించిన జంతుయుక్తమగు పరిణామశూల హరించు.

శ్లో. వమనం లంఘనం స్వేదః పాచనం ఫలవర్తయః
క్షారశ్చూర్ణాని ఘుటికా శ్శస్యంతే శూలనాశనాః.

తా. వమనంబునకు బుచ్చుకొనుట, లంఘనము నొనర్చుట, చమట వడియుంనటులజేసుట, జీర్ణింపంజేసెడి యౌషధంబుల బుచ్చుకొనుట, మలమును శోధించుట, వీటిచేతను, క్షారములు, చూర్ణములు, మాత్రలు, వీటిని సేవించుటచేతను, శూలలు నివారణమగు.

శ్లో. శతావరీపయష్ట్యాహ్వవాట్యాలకుశగోక్షురైః
శృతశీతం పిబే త్తోయం సగుడక్షౌద్రశర్కరమ్.
పిత్తాసృగ్దాహశూలఘ్నం సద్యోదాహరుజాపహమ్.

తా. చల్లపిల్లిగడ్డలు, అతిమధురము, చిట్టాముట్టివేరు, దర్భవేళ్ళు, పల్లేరుకాయలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి చల్లారినపిదప యందు బెల్లము, చక్కెర, తేనె, వీటిలో దేనినైనను కలిపి త్రాగిన రక్తపిత్తము, దాహము, శూలలు, ఇవి యన్నియు తక్షణంబున నశించు.

శ్లో. మదనస్య ఫలం తిక్తాం పిష్ట్వా కల్కం చ వారిణా
కోష్ణం కుర్యాన్నాభిలేపం శూలశాన్తిర్భవేత్తతః.

తా. మ్రంగకాయలు, కటుకరోహిణి, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి కించిదుష్ణము జేసి నాభియందు లేపనముజేసిన శూలలు హరించు.

శ్లో. త్రిఫలారిష్టయష్ట్యాహ్వకటుకారగ్వధైశ్శృతమ్
పాయయేన్మధునా మిశ్రం దాహశూలోపశాంతయే.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, వేపపట్ట, అతిమధురము, కటుకరోహిణి, రేలపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు తేనె కలిపి పుచ్చుకొనిన శూలలు, దాహము, ఇవి హరించు.

శ్లో. ఏకఏవ కుబేరాక్షో హంతి శూలసతత్రయమ్
కింపునర్లశునోపేతస్సైంధవేన చ హింగునా.

తా. గచ్చపప్పును వెచ్చచేసి యుదకముచే నూరి పుచ్చుకొనినను, వెల్లుల్లి, సైంధవలవణము, ఇంగువ, గచ్చపప్పు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి సేవించినను, నిస్సంశయముగ మున్నూరుశూలలు హరించు.

శ్లో. నాగరైరండయోః క్వాథః క్వాథ ఇంద్రయవస్య వా
హింగుసౌవర్చలోపేతో వాతశూలనివారణః.

తా. శొంఠి, ఆముదపువేరు, వీటిని సమభాగములుగనైనను, లేక కొడిశపిత్తులనైనను, దంచి కషాయముబెట్టి యందు ఇంగువ, పొదరలవణము, వీటిని సమముగ చూర్ణముజేసి కలిపి త్రాగిన వాతశూలలు హరించు.

శ్లో. శతావర్యాశ్చ మధునా యుక్తశ్శూలహరో రసః.

తా. చల్లపిల్లిగడ్డలరసములో తేనెకలిపి పుచ్చుకొనిన శూలలు హరించు.

శ్లో. హింగుగ్రంథికధాన్యకాగ్నికవచాచవ్యాగ్నిపాఠాశఠీ
వృక్షామ్లం లవణత్రయం త్రికటుకం క్షారద్వయం దాడిమమ్
పథ్యాపుష్కరవేతసామ్లహపుషాజాజాడ్యగంధైః కృతమ్
చూర్ణం భావితమేతదార్ద్రకరసే స్యాద్బీజపూరస్య వా
ఆధ్మానగ్రహణీవికారగుదజాన్గుల్మానుదావర్తకా

న్వాతాధ్మానగరోదరాశ్మరిరుజస్తూనిద్వయారోచకా
ఊరుస్తంభమతిభ్రమం చ మనసో బాధిర్య మష్ఠీలికం
ప్రత్యష్ఠీలికశ్వాసకాసమపహృత్తత్పీత ముష్ణాంబునా.
హృత్కుక్షివజ్ఞణకటీజఠరాంతరేషు
వస్తిస్తనాంసఫలకేషు చ పార్శ్వయోశ్చ
శూలాని నాశయతి వాతబలాసజాని
హింగ్వాద్యమాద్య మిదమశ్వినిసంహితాయామ్.

తా. ఇంగువ, మోడి, ధనియాలు, చిత్రమూలము, వస, చవ్యము, శుద్ధిజేసిన జీడిగింజలు, అగరుశొంఠి, కచ్చూరములు, సైంధవలవణము, బిడాలవణము, సౌవర్చలవణము, శొంఠి, పిప్పలి, మిరియాలు, సర్జక్షారము, యవక్షారము, దాడిమపాలుపు, కరక్కాయలు, తామరగడ్డలు, పుల్లప్రబ్బలి, బోడతరము, జీలకఱ్ఱ, అడవితులసి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు చింతాకుపులుసు కలిపి అల్లపురసమునైనను, మాదీఫలరసమునైనను, బోసి భావనజేసి యెండించి యం దొకతులమును యుష్ణోదకముతో బుచ్చుకొనిన కడుపుబ్బరము, గ్రహణి, సంగ్రహణి, మూలవ్యాధి, గుల్మము, ఉదావర్తము, వాతముచేజనించిన కడుపుబ్బరము, విషములు, ఉదరరోగము, మూత్రకృచ్ఛ్రము, తూనివాతము, ప్రతూనివాతము, అరుచి, ఊరుస్తంభవాతము, చిత్తభ్రమ, బధిరత్వము, అష్ఠీలకము, ప్రత్యష్ఠీలకము, శ్వాసకాసలు, హృద్రోగము, కుక్షిరోగము, నడుమునొప్పులు, ఈరోగంబులును, గజ్జలు, పొత్తికడుపు, కడుపు, స్తనములు, భుజములు, డొక్క, వీటియందు వాతశ్లేష్మములచే జనించిన రోగంబులును, నివృత్తియగునని యశ్వినీదేవతల సంహితయం దుదహరింపంబడి యున్నయది. (ఇది హింగ్వాదిచూర్ణము.)

శ్లో. చించాక్షారం పంచపలం లవణాని పలంపలమ్
సంచూర్ణ్య నిక్షిపేత్ప్రస్థే ద్వయే జంబీరవారిణి.
శంఖం దశపలం తప్త్వా నిక్షిపే త్సప్తవారతః
తత్సమస్తం విశోష్యాథ హింగువ్యోషం చతుష్పలమ్
బలీసూతవిషాన్భాగైః పలార్ధాంశ్చ పృథక్పృథక్
ఏత త్సమస్తం సంమర్ద్య జంబీరామ్లే దినత్రయమ్.
బదరాస్థి ప్రమాణేన వటికాం కారయేద్బుధః
ఏకైకాం భక్షయే త్ప్రాతః కోష్ణతోయం పిబే దను.
సర్వశూలం హరే ద్గుల్మ మజీర్ణం పరిణామజమ్
అతీసారగదం హన్యా ద్గ్రహణీం చ విశేషతః.

తా. చింతబెరడుక్షారము ౫ పలములు, ఉప్పు, సైంధవలవణము, పాదరలవణము, బిడాలవణము, సౌవర్చలవణము, ఇవి దినుసు కొకపలము; ఇటుల వీటిని చూర్ణముజేసి అందు ౨ పళ్లు నిమ్మపండ్లరసము బోసియుంచుకొని పదిపలములశంఖమును ప్రక్కలుజేసి ఒక మట్టిపాత్రయం దునిచి కొలిమిన చక్కఁగయూది పై నిమ్మపండ్లరసములో నద్దవలయు; ఇటుల నేడుపర్యాయములు కొలిమిలోనుంచి యూది యద్ది పిదప నాశంఖమును చూర్ణముజేసి యందు నేతితో పక్వముగ పొంగించిన ఇంగువ, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు ఇవి దినుసు కొకపలము; శుద్ధిచేసిన గంధకము ౪ పలము, శుద్ధిజేసిన పాదరసము ౪ పలము, శుద్ధిజేసిన వసనాభి ౪ పలము కలిపి నిమ్మపండ్లరసముతో మూడుదినములు చక్కఁగ ఖల్వమున మర్దించి రేగుగింజలంతేసి మాత్రలుజేసి నీడన యెండించి దేహతత్త్వము నెఱింగి యం దొకమాత్రను ప్రాతస్సాయంకాలముల యందు భక్షించి యుష్ణోదకము త్రాగిన సమస్తశూలాలు, గుల్మములు, అజీర్ణములు, పరిణామశూలలు, అతిసారములు, సంగ్రహణులు ఇవియన్నియు నశించు.

శ్లో. గోమూత్రసిద్ధం మండూరం త్రిఫలాచూర్ణసంయుతమ్
విలిహ న్మధుసర్పిభ్యాం శూలం హంతి త్రిదోషజమ్.

తా. గోమూత్రముచే సిద్ధముచేయబడిన మండూరములో కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు వీటిని సమముగ చూర్ణముజేసివైచి యందు తగుమాత్రము తేనెనైనను, నెయ్యినైనను కలిపి భక్షించిన త్రిదోషజనితశూలలు హరించు.

శ్లో. హింగ్వౌషధ్రికబేరాశ్చ వృద్ధా శ్చాలంబునాసుఖాః
గుడాభయం వాసఘృతో రసోన శ్చాలను త్వరః.

తా. ఇంగువ ౧ భాగము, తానికాయలు ౨ భా, శొంఠి ౩ భా, గచ్చపప్పు ౮ భా, ఇటుల వీటినెల్ల చూర్ణముచేసి యుష్ణోదకముతో బుచ్చుకొనినను, కరక్కాయలచూర్ణంబున బెల్లము కలిపి భక్షించినను, వెల్లుల్లిపాయలను నేతితో భక్షించినను, శూలలు నశించు.

శ్లో. పక్తిశూలం జయత్యాశు గుడార్ద్రితిలమోదకః
హింగ్వాభయం వచో వేల్లం పీత ముష్ణాంబునా జయేత్
ఆనాహశూలహృద్రోగవిషూచీగుల్మమారుతాన్.

తా. బెల్లము, అల్లము, నువ్వులు వీటిని సమభాగములుగ నూరి ముద్దచేసి నెల్లికాయంత భక్షించిన పరిణామశూలలు హరించు. ఇంగువ, కరక్కాయలు, వస, వాయువిళంగములు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యుష్ణోదకముతో బుచ్చుకొనిన ఆనాహశూల, హృద్రోగము, విషూచి, గుల్మము, వాతము, ఇవియన్నియు నశించు. ఇక ఆమశూలలకు చికిత్సలం జెప్పెద.—

శ్లో. ఏరండతైలం షడ్భాగం లశునస్య తథాష్టకమ్
ఏకంహింగు త్రిసింధూత్థం సర్వమేకత్ర మర్దయేత్.
త్రినిష్కం భక్షయేత్ప్రశ్చాదామశూలప్రశాంతయే.

తా. వెల్లుల్లి ౮ భా, ఇంగువ ౧ భా, సైంధవలవణము 3 భా, ఇటుల వీటిని చూర్ణముగావించి యందు చిట్టాముదము ౬ భా, బోసి చక్కగ మర్దించి పూటకు ౧ తులము పుచ్చుకొనిన ఆమశూలలు శమించు.

శ్లో. శుద్ధసూతం ద్విభాగంధం యామైకం మర్దయే ద్దృఢమ్
ద్వయో స్తుల్యం శుద్ధతామ్రం సంపుటే తన్నిరోధయేత్.
అధోర్ధ్వం లవణం దత్వా మృద్భాండే ధారయే ద్భిషక్
రుద్ధ్వా గజపుటే పాచ్యం స్వాంగశీతం సముద్ధరేత్.
సంపుటం చూర్ణయే త్సమ్య క్పర్ణఖండై ర్ద్విగుంజకమ్
భక్షయే త్సర్వశూలార్తో హింగుశుంఠీసజీరకమ్
వచామరిచజం చూర్ణం కర్షంచోష్ణం జలైః పిబేత్
అసాధ్యం సాధయే చ్ఛూలం రసోఽయం శూలకేసరీ.

తా. శుద్ధిజేసిన పాదరసము ౧ భాగము, శుద్ధిజేసిన గంధకము ౨ భా, వీటిని ఖల్వంబునం దునిచి ౧ ఝాము చక్కగ మర్దించవలయు. ఇట్లు మర్దింపబడిన రసగంధకములు బట్టునట్టు, శుద్ధిచేయబడిన తా. మ్రపురేకులచే నొకడబ్బినిగావించి యందా రసగంధకముల నునిచి మూతవేసి చీలమన్ను లేపనముజేసి యెండించి యొకకుండయం దుప్పుబోసి యందీ డబ్బినునిచి అందుపై మఱల యుప్పుబోసి యాకుండమూతిని మూకుడుచే మూసి చీలమన్ను లేపనముజేసి గజపుటమువేసి సాంగశీతలమున నాడబ్బినిగ్రహించి ఖల్వమునం దునిచి చక్కగ మర్దించి చూర్ణము గావింపవలయు. ఈచూర్ణంబును రెండు గురిగింజల ప్రమాణము తమలపాకులయం దునిచి భక్షించుటయగాక ఇంగువ, శొంఠి, జీలకఱ్ఱ, వస, మిరియాలు, వీటిని చూర్ణముజేసి కర్ష ప్రమాణము ఉష్ణోదకముతో బుచ్చుకొనిన ప్రబలమగు ఆమశూలలు హరించు. (ఇది శూలకేసరీరసము.)

శ్లో. వ్యాయామం మైథునం మద్యం లవణం కటుకాని చ
వేగరోధం సుతక్రం చ వర్జయే చ్ఛూలవా న్నరః.

తా. వ్యాయామము, మైథునము, మద్యపానము, వీటినిగావించుట, కారము, ఉప్పు, గలపదార్థములను భుజించుట, పరిగెత్తుట, మలమూత్రములను బంధించుట, మజ్జిగత్రాగుట, వీటిని శూలరోగులు వర్జింపవలయు.

ఇట్లు శూలచికిత్స ముగిసెను.

అనాహోదావర్తలక్షణము.

శ్లో. వస్తిమేహనయోశ్శూలం మూత్రకృచ్ఛ్రం శిరోరుజః
విషమోవంక్షణానాహస్స్యాల్లింగం మూత్రనిగ్రహాత్.

తా. పొత్తికడుపు, శిశ్నము, వీటియందు శూల, మూత్రకృచ్ఛ్రము, తలనొప్పి, ఇవిగలిగిన వంక్షణానాహారోగంబని యెఱుంగవలయు. ఈరోగము మూత్రనిగ్రహముచే జనించు.

శ్లో. మన్యాగళస్తంభశిరోవికారాజ్జృంభోపఘాతాత్పవనాత్మకాస్స్యుః
తథాక్షినాసా వదనామయాశ్చ భవంతి తీవ్రా స్సహకర్ణరోగైః.

తా. పెడతల, పెద్దనరము, కంఠము, ఇవి బిగబట్టుట, తలనొప్పిగలుగుట, ఒడలు విరుచుట, కండ్లు, ముక్కు, నోరు, చెవులు, వీటియందు తీవ్రమయిన వేదనగలుగుట, ఇట్టిలక్షణంబులుగలిగిన వాతానాహారోగంబని యెఱుంగవలయు.

శ్లో. వాయుః కోష్ఠానుగోరూక్షైః కషాయ కటుతిక్తకైః
భోజనైః కుపితస్సద్యః ఉదావర్తం కరోతిహి.
వాతమూత్రపురీషాంశ్చ కఫమేదోవహానిచ
స్రోతాంస్యుదావర్తయతి పురీషం చాపివర్తతే.
శ్వాసకాసప్రతిశ్యాయదాహమోహతృషాజ్వరాన్
వాతమూత్రపురీషాణి కృచ్ఛ్రేణ లభతే నరః.

తా. తీక్ష్ణము, కారము, వగరు, చేదు, గలపదార్థములను భుజించుటచే వాయువు ఉదరంబున కుపితమై ఉదావర్తరోగమును జనింపంజేయు. ఇట్లు కుపితమైన వాయువు, మూత్రము, పురీషము, శ్లేష్మము, మేదస్సు, నాడులు, వీటిని ఊర్ధ్వముఖము గావించి పురీషంబును నోటినుండి వెడలంజేయు. ఇటుల వెడలంజేసినపిదప శ్వాసకాసలు, పీనస, మోహము, దాహము, జ్వరము, ఇవి జనించుటయెగాక మూత్రపురీషాదు లతికష్టంబుగ విసర్జనంబగు.

అనాహోదావర్తచికిత్స.

శ్లో. త్రివృద్ధరీతకీశ్యామాస్నుహిక్షీరేణ భావయేత్
వటికామూత్రపీతాస్తాశ్శ్లేష్మాస్త్వానాహనాశనాః.

తా. తెల్లతెగడ, కరక్కాయలు, పిప్పళ్ళు, వీడిని సమభాగములుగ చూర్ణముజేసి యందు బొంతజెముడుపాలుబోసి భావనజేసి రేగుగింజలంత మాత్రలుజేసి యం దొకమాత్రను గోమూత్రంబుతో బుచ్చుకొనిన అనాహకరోగము నశించు.

శ్లో. హింగుమాతుఃకసింధూత్థైః పక్త్వా వర్తిం సువర్తితామ్
ఘృతాభ్యక్తాం గుదే దద్యా దుదావర్తవినాశినీ.

తా. ఇంగువ, సైంధవలవణము, వీటిని చూర్ణముగావించి యందు తేనెవైచి నూరి యొకవస్త్రంబునకు పట్టించి వత్తిజేసి నిప్పుశగయందు కాచి పిదప నేతితో అద్ది యావత్తిని యాసనంబున నెక్కించిన ఉదావర్తరోగము నశించు.

శ్లో. పిపాచ్యమూత్రామ్లరసేనదంతీపిండీతకృష్ణాబిడకుష్ఠధూమైః [త్.
వర్తిఃకరాంగుష్ఠనిభాంఘృతాక్తాంగుదేరుజానాహహరీంవిదధ్యా

తా. నేలదంతివేరు, మంగకాయ, పిప్పలి, బిడాలవణము, కోష్ఠు, సన్నగోధుమలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు గోమూత్రము, నిమ్మపండ్లరసము బోసి యుడికించి వస్త్రమునకు పట్టించి యంగుష్ఠప్రమాణము వత్తిజేసి నిప్పుశగయందు కాచి నేతిలోతడిపి యాసనమునం దెక్కించిన నొప్పి, పోట్లు, అనాహకరోగము, ఇవి యన్నియు హరించు.

శ్లో. హింగూగ్రగంధా బిడశుంఠ్యజాజీహరీతకీపుష్కరమూలకుష్ఠమ్
భాగోత్తరం చూర్ణితమేతదిష్టం గుల్మోదరానాహ విషూచికాసు

తా. ఇంగువ ౧ భాగము, వస ౨ భా, బిడాలవణము ౩ భా, శొంఠి ౪ భా, జీలకఱ్ఱ ౫ భా, కరక్కాయలు ౬ భా, తామరగడ్డలు ౭ భా, కోష్ఠు ౮ భా, ఇటుల వీటిని చూర్ణంబొనర్చి పూటకు ౪ తులము సేవించిన గుల్మము, ఉదరరోగము, అనాహకము, విషూచి, ఇవి హరించు.

అనాహోదావర్తములకు రసచికిత్స.

శ్లో. హింగూలం జయపాలటంకణవిషాణ్యంత్యార్ధభాగోత్తరం
సర్వం ఖల్వతలే విమర్ద్య మతిమాన్గుంజాద్వయం వై దదేత్
మార్తండోదయవా జ్జ్వరాదిసహిత శ్వాసోదరాధ్మానకే
పాండ్వాజీర్ణగదేనుపానవశతః పథ్యం చ తక్రోదనమ్.
వ్యోషేణార్ద్రిరసేన తచ్చ సితయా యుక్తం జ్వరే దారుణే
మాంద్యే గుల్మకఫానిలే చ పవనే శూలే చ శోథోదరే
వాతాస్రే స్వరవర్ణకుష్ఠగుదజే రోగానశేషాం జయేత్.

తా. శుద్ధిజేసిన ఇంగిలీకము ౨ భాగములు, శుద్ధిజేసిన నేపాళములు ౧౪ భా, పేల్చిన వెలిగారము ౧ భా, శుద్ధిజేసిన వసనాభి ౪ భా, ఇటుల వీటిని చూర్ణముజేసి యందు నిమ్మపండ్లరసముబోసి యొకదినము ఖల్వమున చక్కగ మర్దించి గురిగింజలంతేసి

మాత్రలుజేసి నీడను యెండించి యం దొకమాత్రను బాలురును, రెండుమాత్రలను వృద్ధులును, భక్షించిన చక్కగ విరేచనంబగు. మఱియు దీనిని శొంఠి, పిప్పలి,మిరియాలు, అల్లపురసము, శర్కర వీటి యనుపానములచే బుచ్చుకొనిన జ్వరాదులతోగూడిన శ్వాసము, ఉదరరోగము, ఆధ్మానము, పాండువు, అజీర్ణము, తరుణజ్వరము, అగ్నిమాంద్యము, గుల్మము, కఫయుక్తమగువాతము, వాయువు, శూల, శోభోదరము, వాతరక్తము, స్వరభేదము, కుష్ఠువు, మూలవ్యాధి, ఇవి మొదలగు నెల్లరోగములు నశించు. ఇందుకు పథ్యము.——మజ్జిగన్నమును భక్షింపవలయు. (ఇది మార్తండభైరవరసము)

ఇట్లు అనాహోదావర్తచికిత్స ముగిసెను.

గుల్మలక్షణము.

శ్లో. దుష్టా వాతాదయో ఒత్యర్థం మిథ్యాహారవిహారతః
కుర్వంతి పంచధా గుల్మం కోష్ఠాంతే గ్రంథిరూపిణమ్.

తా. మిథ్యాహారవిహారంబులచే వాతాదులు ప్రదుష్టంబులై ఉదరంబున నైదు విధంబులగు గ్రంథులంబోలిన గుల్మరోగంబులను జనింపంజేయు.

శ్లో. సవ్యస్త్రైర్జాయతే దోషైస్సమస్తైరపి చోత్థితైః
పురుషాణాం తథా స్త్రీణాం జ్ఞేయో రక్తేన చాపరః.

తా. వాతము, పిత్తము, శ్లేష్మము, సన్నిపాతము, వీటిదోషములచే స్త్రీలకును పురుషులకును గుల్మరోగము జనించు. మఱియు స్త్రీలకుమాత్రం బీగుల్మరోగము రక్తమువలన నుత్పత్తియగు.

శ్లో. ఉద్గారబాహుళ్యపురీషబంధతృష్ణాక్షమత్వాంత్రవికూజనాని
ఆటోపమాధ్మానమపక్తిశక్తిరాసన్నగుల్మస్య వదంతి చిహ్నమ్.

తా. అధికముగ తేనుపులువచ్చుట, మలము బంధించుట, దాహము గలుగుట, ఓర్పు లేకుండుట, పేగులలో గుడుగుడుమను శబ్దముగలుగుట, ప్రాణసంకటము గలుగుట, కడుపుబ్బుట, అగ్నిదీపనము లేకుండుట, ఇట్టిలక్షణంబులు గలిగిన గుల్మరోగం బతిశీఘ్రంబుగ నుత్పత్తియగునని యెఱుంగవలయు.

శ్లో. నవప్రసూతాహితభోజనా యా
యా చామగర్భం విసృజేదృతౌ చ
వాయుర్హి తస్యాః పరిగృహ్య రక్తం
కరోతి గుల్మం సరుజం సదాహమ్.

తా. నూతనముగ ప్రసవించినవనిత, అపక్వమగు గర్భముస్రవించిన యువతి, ఋతుకాలముగల మానిని, వీర లపథ్యంబొనర్చుటచే ధాతువులకు వైషమ్యంబు గలుగు.

అందుచే వాతము రక్తమును గ్రహించి తాపము, కడుపునొప్పి, వీటియుక్తమగు రక్తగుల్మమును జనింపఁజేయును.

గుల్మరోగచికిత్స.

శ్లో. వచాభయాబిడంశుంఠీహింగుకృష్ణాగ్నిదీప్యకాః
ద్విత్రిషట్చతురేకాష్టసప్తపంచాశకాన్క్రమాత్.
చూర్ణం మూత్రాదిభిః పీతగుల్మానాహోదరాపహమ్
శూలార్శశ్శ్వాసకాసఘ్నం గ్రహణీదీపనం పరమ్.

తా. వస ౨ భాగములు, కరక్కాయలు ౩ భాగములు, బిడాలవణము ౬ భాగములు, శొంఠి ౪ భాగములు, ఇంగువ ౧ భాగము, పిప్పళ్లు ౭ భాగములు, చిత్రమూలము ౫ భాగములు, ఓమము ౮ భాగములు, ఇటుల వీటినెల్ల దంచి చూర్ణం బొనర్చి అం దొకతులమును గోమూత్రముచే ౨ పూటలును భక్షించిన గుల్మము, ఆనాహకము, ఉదరరోగము, శూల, మూలవ్యాధి, శ్వాసకాసలు, సంగ్రహణి, ఇవి యన్నియు నశించి యగ్నిదీపనము గలుగు.

శ్లో. చిత్రకం గ్రంథికైరండశుంఠీక్వాథః పరం హితః
శూలానాహవిబంధేషు సహింగుబిడసైంధవః.

తా. చిత్రమూలము, మోడి, ఆముదపువేరు, శొంఠి, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అం దింగువ, బిడాలవణము, సైంధవలవణము, వీటిని సమముగ చూర్ణము జేసివైచి పుచ్చుకొనిన గుల్మము, శూల, ఆనాహకము, మూత్రపురీషముల బంధము, ఇవియన్నియు నివృత్తియగు.

శ్లో. పథ్యారోహితకక్వాథో యవక్షారకణాయుతః
పిబే త్ప్రాతర్యకృత్ప్లీహగుల్మోదరనివృత్తయే.

తా. కరక్కాయలు, రక్తబోళము, వీటిని సమభాగములుగ దంచి కషాయము బెట్టి అందు యవక్షారము, పిప్పలిచూర్ణము తగుమాత్రము కలిపి ప్రాతఃకాలములయందు పుచ్చుకొనిన యకృత్తు, ప్లీహము, గుల్మము, ఉదరరోగము, ఇవి హరించు.

శ్లో. శుద్ధసూతసమం గంధం జేపాలం త్రిఫలాసమమ్
త్రికటుం పేషయే త్క్షౌద్రమిశ్రం గుల్మం లిహ న్హరేత్.
ఉష్ణోదకం పిబే చ్చాను నారాచోఽయం రసోత్తమః.

తా. శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన నేపాళములు, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి తేనెచే ఖల్వంబున చక్కగ మర్దించి రేగుగింజంత మాత్ర

లుజేసి యం దొకమాత్రను భక్షించి యుష్ణోదకము త్రాగిన గుల్మము నశించు. (ఇది నారాచరసము.)

వాక్యమ్. అథవా ఉదయమార్తాండో దేయః.

తా. మఱియుం నుదయమార్తాండరసము సేవించిన గుల్మము నశించు.

శ్లో. శతాహ్వాచిరబిల్వత్వగ్దారుభార్గికణోద్భవః
కల్కః పీతో హరేద్గుల్మం తిలక్వాథేన రక్తజమ్.

తా. చల్లపిల్లిగడ్డలు, కానుగవేరుపట్ట, మానిపసుపు, గంటుభారంగి, పిప్పళ్లు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యం దుదకముకలిపి పుచ్చుకొనిన గుల్మము హరించు. మఱియుం నీచూర్ణంబును నువ్వులకషాయముతో బుచ్చుకొనిన రక్తగుల్మము నశించు.

శ్లో. తిలక్వాథో గుడఘృతవ్యోషభార్గీరజోన్వితః
పీతో రక్తభవే గుల్మే నష్టే శుక్రే చ యోషితః.

తా. నువ్వులకషాయంబున శొంఠి, పిప్పలి, మిరియాలు, గంటుభారంగి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి వైచి యందు తగుమాత్రముగ బెల్లము, నెయ్యి, కలిపి పుచ్చుకొనిన స్త్రీలరక్తగుల్మము, శుక్లనష్టము, ఇవి హరించు.

శ్లో. భార్గీకృష్ణాకరంజత్వగ్గ్రంథికామరదారుజమ్
చూర్ణం తిలానాం క్వాథేన రక్తగుల్మరుజాపహమ్.

తా. గంటుభారంగి, పిప్పళ్లు, కానుగపట్ట, మోడి, దేవదారుపట్ట, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి నువ్వులకషాయంబున వైచి పుచ్చుకొనిన రక్తగుల్మము నివృత్తియగు.

శ్లో. సాముద్రం సైంధవం కాచం యవక్షారం సువర్చలమ్
టంకణం సర్జికాక్షారం తుల్యం చూర్ణం ప్రకల్పయేత్.
అర్కక్షీరై స్నుహిక్షీరైర్ద్రవైర్గళితం చ విభావయేత్
అర్కపత్రం లిపేత్తేన రుద్ధ్వా భాండే పుటే పచేత్.
(బుదనిగ) తత్క్షారం చూర్ణయిత్వాథ త్ర్యూషణం త్రిఫలారజః
జీరకం రజనీవహ్ని ర్న్నవకస్య చ భాగతః.
క్షారార్ధం యోజయేత్సమ్యగేకీకృత్య విచూర్ణయేత్
వజ్రక్షారమిమం పూర్వం స్వయం ప్రోక్తం పినాకినా.
సర్వోదరేషు గుల్మేషు శూలశోఫేషు వర్జయేత్
అగ్నిమాంద్యే త్వజీర్ణే చ భక్ష్యం నిష్కద్వయం తథా.

వాతాధికే జలే కోష్ణే ఘృతే పిత్తాధికే హితః
కఫే గోమూత్రసంయుక్తమారనాళే త్రిదోషనుత్.

తా. ఉప్పు, సైంధవలవణము, కాచలవణము, యవక్షారము, సౌవర్చలవణము, వెలిగారము, సర్జక్షారము, వీటిని సమముగ చూర్ణముజేసి యందు జిల్లేడుపాలు బొంత జెముడు పాలుబోసి వెవ్వేరుగ మర్దించి జిల్లేడాకులకు లేపనముజేసి యాయాకులను తగుమాత్రపుకుండయం దునిచి దానిమూతిని మూకుడుచే గప్పి చీలమన్ను లేపనము జేసి యెండించి సూక్ష్మాగ్నిచే పక్వముజేసి యాక్షారంబునుదీసి ఖల్వమునం దునిచి చక్కగ మర్దించవలయును. పిదప ఈక్షారమున కర్ధప్రమాణము శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, జీలకఱ్ఱ, పసుపు, చిత్రమూలము, వీటిని చూర్ణముజేసి పై మర్దించియుంచిన క్షారంబునందు గలిపి మఱల చక్కగ మర్దించి యుక్తానుపానంబులతో ౨ వరహాలయెత్తు చూర్ణమును పుచ్చుకొనిన సమస్త ఉదరరోగములు, గుల్మములు, శూలలు, శోభ, అగ్నిమాంద్యము, అజీర్ణములు, ఇవి యన్నియు హరించునని సదాశివుండు వచించె. మఱియు నీక్షారంబును వాతాధిక్యంబున నుష్ణోదకముతోడను, పిత్తాధిక్యంబున నేతితోడను, శ్లేష్మాధిక్యంబున గోమూత్రముతోడను, త్రిదోషములయందు పుల్లనికలితోడను సేవింపవలయును. (ఇది వజ్రక్షారము.)

శ్లో. చించాక్షారం స్నుహీ క్షార మర్కక్షారం పలం పలమ్
ద్విపలం శంఖభూతిం చ రామఠం చ పలార్ధకమ్.
లవణాని చ సర్వాణి పలమాత్రాణి యోజయేత్
క్షారద్వయం పలార్ధం చ సర్వమేకత్ర చూర్ణయేత్.
జంబీరకరసైర్మర్ద్యమనలస్య దినత్రయమ్
భృంగరాజస్య నిర్గుండీముండ్యోశ్చైవ పృథగ్ద్రవైః.
ఆర్ద్రకస్య రసేనైవ ప్రత్యేకం మర్దయే ద్దినమ్
బదరీబీజమాత్రాం తు వటికాం కారయే ద్భిషక్.
ఏకైకాం భక్షయే త్ప్రాతః పంచగుల్మా న్వ్యపోహతి
సర్వశూలం నిహంత్యాశు అజీర్ణం చ విషూచికామ్.
మందాగ్నిం నాశయే చ్ఛీఘ్రం పథ్యం తైలామ్లవర్జితమ్
చించాశంఖవటీనామ గ్రహణీరోగహృత్పరా.

తా. చింతపట్టలక్షారము, బొంతజెముడుక్షారము, జిల్లేడుక్షారము, ఇవి దినుసు కొకపలము. శంఖభస్మము ౨ పలములు, ఇంగువ ౪ ప, సైంధవలవణము, పాదరలవణము, కాచలవణము, బిడాలవణము, సౌవర్చలవణము, ఉప్పు, వెదురుప్పు, చవుటిలవణము, పెట్లుప్పు, ఇవి దినుసుకు ౧ ప, సర్జక్షారము ౪ ప, యవక్షారము ౪ ప, ఇటుల

వీటినెల్ల చూర్ణముజేసి దానిని నిమ్మపండ్లరసముచే 3 దినంబులును, చిత్రమూలకషాయముచే 3 దినంబులును, గుంటగలగరాకురసముచే ౧ దినంబును, వావిలాకురసముచే ౧ దినంబును, బోడతరపాకురసముచే ౧ దినంబును, అల్లపురసముచే ౧ దినంబును, ఖల్వమున చక్కాగ మర్దించి రేగుగింజలంతేసి మాత్రలుజేసి నీడన యెండించి యం దొక మాత్రను ప్రాతఃస్సాయంకాలములయందు భక్షించిన అయిదువిధంబులగు గుల్మములు, శూలలు, అజీర్ణములు, విషూచి, మందాగ్ని, సంగ్రహణులు, ఇవియన్నియు హరించు. ఇందుకు పథ్యము:—నువ్వులనూనె, పులుసు, వీటిని వర్జింపవలయు. (ఇది చించాశంఖవటుకములు.)

శ్లో. సాముద్రలవణం గ్రాహ్యా మష్టకర్షమితం బుధైః
పంచ సౌవర్చలం గ్రాహ్యాం బిడం సైంధవధాన్యకమ్.
పిప్పలీపిప్పలీమూలం చిత్రకం కృష్ణజీరకమ్
నాగకేసరతాళీశా ఆమ్లవేతసకం తథా.
ద్వికర్షమాత్రాణ్యేతాని ప్రత్యేకం హారయే ద్బుధః
మరీచం జీరకం విశ్వమేకైకం కర్షమాత్రకమ్.
దాడిమస్య చతుఃకర్షం త్వగేలాచార్ధకర్షికే
ఏతచ్చూర్ణీకృతం సూక్ష్మం లవణం భాస్కరాభిదమ్.
శాణప్రమాణం దేయం తు మస్తుతక్రసురాసవైః
వాతశ్లేష్మభవం గుల్మం ప్లీహానముదరం క్షయమ్.
అర్శాంసి గ్రహణీకుష్ఠం విబంధం చ భగందరమ్
శోఫం శూలం శ్వాసకాసం చామదోషం చ హృద్రుజమ్.
మందాగ్నిం నాశయే చ్ఛీఘ్రం దీపనం పాచనం పరమ్
సర్వలోకహితార్థాయ భాస్కరేణోదితం పురా.

తా. ఉప్పు ౮ తులములు, పాదరలవణము ౫ తు, బిడాలవణము, సైంధవలవణము, ధనియాలు, పిప్పళ్లు, మోడి, చిత్రమూలము, నల్లజీలకఱ్ఱ, నాగకేసరములు, తాళీశపత్రి, పుల్లప్రబ్బలి, ఇవి దినుసు యొకటింటికి ౨ తు, మిరియాలు, జీలకఱ్ఱ, శొంఠి, ఇవి దినుసు యొకటింటికి ౧ తు, దాడింబపాలుపు ౮ తు, లవంగపట్ట ౪ తు, ఏలక్కాయలు ౪ తు, ఇటుల వీటినన్నిటిని చూర్ణముజేసి పూటకు నాలుగుమాషముల యెత్తు పెఱుగుమీది నీళ్లు, మజ్జిగ, కల్లు, చెఱుకుచే జేయబడిన మద్యము, ఉదకము, వీటిలో దేనిచేనైనను సేవించిన వాతశ్లేష్మయుక్తమగుగుల్మములు, ప్లీహము, ఉదరరోగము, క్షయము, మూలవ్యాధి, సంగ్రహణి, కుష్ఠువు, మలమూత్రబంధము, భగం

దరము, శోభ, శూల, శ్వాసకాసలు, ఆమదోషము, హృద్రోగము, మందాగ్ని, ఈ మొదలగురోగంబులన్నియుం నశించుటయగాక దీపనపాచనములు సగా గలుగునని మార్తాండుండు లోకహితార్థమై వచించె. (ఇది భాస్కరోక్తలవణము.)

శ్లో. దంతిహింగుయవక్షారాలాబుబీజం కణాగుడః
స్నుహిక్షీరేణ ఘుటికా సర్వేషాం కర్షమాత్రికా.
భక్షితా రక్తగుల్మఘ్నీ రుధిరస్రావకారిణీ.

తా. నేలదంతివేరు, ఇంగువ, యవక్షారము, చేదుసొరవిత్తులు, పిప్పళ్లు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు పాతబెల్లము, బొంతజెముడు పాలుబోసి నూరి కర్షప్రమాణము మాత్రలుజేసి యం దొకమాత్రను భక్షించిన రక్తగుల్మము నశించి రక్తము స్రవించు.

శ్లో. పక్వం తైలేఽర్కజం పుష్పం రుధిరస్రావకారి చ.

తా. జిల్లేడుపువ్వులను నూనెలో వేయించి తగుమాత్రము భక్షించిన గుల్మము నశించుటయగాక రక్తంబును స్రవించు.

ఇట్లు గుల్మరోగచికిత్స ముగిసెను.

హృద్రోగలక్షణము.

శ్లో. అత్యుష్ణగుర్వమ్లకషాయతిక్తశ్రమాభిఘాతాధ్యశనైః ప్రసంగైః
సంచింతనైర్వేగవిధారణైశ్చ హృదామయః పంచవిధః ప్రదిష్టః.

తా. ఉష్ణపదార్థములు, గురుద్రవ్యములు, పులుసు, కారము, వగరు, చేదుగల పదార్థములు వీటిని నధికముగ భుజించుట, మిగుల శ్రమము, అభిఘాతము వీటినిజెందుట, అధికముగ భుజించుట, అతిమైథునం బొనర్చుట, మిగుల చింతించుట, వేగముగ సంచరించుట, వీటిచే నైదువిధంబులగు హృద్రోగంబులు జనించు.

శ్లో. దూషయిత్వా రసం దోషా విగుణా హృదయం గతాః
హృది బాధాం ప్రకుర్వంతి హృద్రోగం తం ప్రచక్షతే.

తా. మఱియు వాతాదిదోషంబులచే దేహమందలి యన్నరసము చెడి యది హృదయంబున బ్రవేశించి బాధింపందొడంగు. ఇదియ హృద్రోగమనబడు.

శ్లో. నియమ్యతే మారుతజే హృదయం తు ద్యతే తథా
ఆధ్మానం కుక్షిహృత్కంఠవాతవిణ్మూత్రరోధతా.
తంద్రారోచకశూలాని తృష్ణాలింగాని నిర్దిశేత్.

తా. ఇటుల వాయువువలన జెడినయన్నరసము హృదయంబ బ్రొమ్మునొప్పి, కడుపుబ్బరము, కుక్షి, పొత్తికడుపు, కంఠము, వీటి మలమూత్రములబంధము, తంద్ర, అరుచి, శూల, దాహము, ఇ... ణంబులచే దీనిని వాతహృద్రోగంబని ఎఱుంగవలయు.

హృద్రోగచికిత్స.

శ్లో. క్వాథః కృతః పౌష్కరమాతులుంగపలాశభూతీకశఠీసురాహ్వైః
సనాగరాజాజివచాయవాహ్వాస్సక్షార ఉష్ణో లవణేన పేయః.

తా. తామరగడ్డలు, మాదీఫలము, మోదుగపట్టక్షారము, ఓమము, కచ్చూరములు, దేవదారు, శొంఠి, జీలకఱ్ఱ, వస వీటిని సమభాగములుగ దంచి కషాయముజెట్టి అందు యవక్షారము, సర్జక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, వీటిని సమముగ చూర్ణముజేసి, కలిపి హితోష్ణముగ పుచ్చుకొనిన హృద్రోగము నివృత్తియగు.

శ్లో. చూర్ణం పుష్కరజం లిహ్యా న్మాక్షికేణ సమాయుతమ్
హృద్రోగశ్వాసకాసఘ్నం క్షిప్రం హిక్కానివారణమ్.

తా. తామరగడ్డలను చూర్ణముజేసి యందు తేనెకలిపి భక్షించిన హృద్రోగము, శ్వాసకాసలు, వెక్కిళ్లు, ఇవియన్నియు శీఘ్రంబుగ హరించు.

శ్లో. శరావసంపుటే దగ్ధ్వా శృంగం హరిణజం పిబేత్
గవ్యేన సర్పిషా పిష్టం హృచ్ఛూలం నాశయే ద్ధ్రువమ్.

తా. దుప్పికొమ్మును మిగుల చిన్నవిగ తునకలుజేసి తగుమైన మూకుడుయందునిచి దానిమూతిని బిగించి చీలమన్ను లేపనముజేసి యెండించి గజపుటమువేసి యాభస్మమును ౫ గురిగింజలయెత్తు ఆవునెయ్యితో సేవించిన బ్రొమ్ముశూలలు హరించు.

శ్లో. చతుర్వింశత్పలం క్షీరం గవా మథ పచే చ్ఛనైః
ద్విరష్టపలకం యావ త్తావ త్కుర్యాత్తు శీతలమ్.
సితాక్షౌద్రం ఘృతం తస్మిన్నర్ధేచార్ధపలం క్షిపేత్
కర్షైకం పిప్పలీచూర్ణం క్షిప్త్వా పేయం హితం పరమ్.
సర్వదోషోత్థహృద్రోగం జ్వరం కాసం క్షయం జయేత్.

తా. ఇరువదినాలుగుపలముల యావుపాలను మందాగ్నిచే పదియారు పలంబులగువరకు కాచి చల్లార్చి యందు శర్కర ౪ ప, తేనె ౪ ప, నెయ్యి ౪ ప, పిప్పలిచూర్ణము ౧ ప, కలిపి పుచ్చుకొనిన సమస్తదోషంబులచే నుత్పన్నంబైన హృద్రోగము, జ్వరము, దగ్గు, క్షయము, ఇవియన్నియు నివృత్తియగు.

శ్లో. యష్టీనాగబలోదీచ్యార్జునైస్సర్పిస్సుసాధితమ్
హృద్రోగం క్షయపిత్తాస్రానిలాస్రశ్వాసకాసజిత్.

తా. అతిమధురము, చిట్టాముట్టివేరు, కురువేరు, మద్దిపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయముజెట్టి దీనికి సమముగ నెయ్యిబోసి యాకషాయము ఇగురువరకు కాచి పిదప యందుండెడినెయ్యిని ౧ తులము పుచ్చుకొనిన హృద్రోగము, క్షయము, రక్తపైత్యము, రక్తవాతము, శ్వాసకాసలు, ఇవియన్నియు నశించు.

శ్లో. సూతార్కగంధంక్వాథేనవరాయామర్దయేద్దినమ్
కాకమాచ్యావటీం కృత్వా చణమాత్రాం తు భక్షయేత్.
హృదయార్ణవనామాయం హృద్రోగదళనో రసః.

తా. శుద్ధిజేసిన పాదరసము, తామ్రభస్మము, శుద్ధిజేసిన గంధకము, వీటిని కరక్కాయలు, తానికాయలు, నెల్లిపరుగు, వీటికషాయముచే యొకదినంబును, నల్లకాచి సమూలకషాయముచే యొకదినంబును, ఖల్వమున చక్కగ మర్దించి శనగగింజలంతమాత్రలుజేసి నీడనయెండించి యం దొకమాత్రను భక్షించిన హృద్రోగము నశించు. (ఇది హృదయార్ణవరసము.)

శ్లో. వమనం రేచనం దద్యా ద్వీక్ష్యా హృద్రోగనాశనమ్
నారాచోదయమార్తండం దద్యా ద్ధృద్రోగహానయే.

తా. రోగతత్త్వమును, శరీరతత్త్వమును నెఱింగి వమనమునకు, విరేచనమునకు బుచ్చుకొనినను, నారాచరసము, ఉదయమార్తాండరసము, వీటిలో దేనినైనను సేవించినను, హృద్రోగము హరించు.

ఇట్లు హృద్రోగచికిత్స ముగిసెను.

మూత్రకృచ్ఛ్రలక్షణము.

శ్లో. పృథఙ్మలాస్స్వైః కుపితా నిదానై
స్సర్వేథవా కోప ముపేత్య వస్తౌ
మూత్రస్య మార్గం పరిపీడయంతి
యదా తదా మూత్రయతీహ కృచ్ఛ్రమ్.

తా. స్వకారణంబులచే ప్రకోపించిన త్రిదోషములు ప్రత్యేకములుగనైనను, ద్వంద్వములుగనైనను, నిజమలంబులను బొత్తికడుపుయందు జేర్చి మూత్రద్వారమును నిరోధింపం జేయుచున్నయవి. ఇటుల నిరోధించుటచే మూత్రం బతికష్టంబుగ విసర్జనంబగు. ఇదియ మూత్రకృచ్ఛ్రంబని బఱంగు.

శ్లో. తీవ్రార్తిరుగ్వంక్షణవస్తిమేఢ్రే
స్వల్పం ముహుర్మూత్రయతీహ వాతాత్.

తా. గజ్జలు, పొత్తికడుపు, శిశ్నము, వీటియందు దధికముగ నొప్పి, మంటలు, పోట్లు, వ్యథ, ఇవిగలుగుట ప్రతిక్షణమునను మూత్రము విసర్జనంబగుట, ఇట్టిలక్షణంబులుగలిగిన వాతముచేజనించిన మూత్రకృచ్ఛ్రమని యెఱుంగవలయు.

శ్లో. శుక్రే దోషైరుపహతే మూత్రమార్గే విధావితే
సశుక్రం మూత్రయేత్కృచ్ఛ్రాద్వస్తిమేహనశూలవాన్.

తా. వాతాదిదోషంబులచే శుక్లముజెడి యది మూత్రద్వారంబును భేదించు. మఱియు మూత్రము శుక్రముతోడ గలిసి యతికష్టంబుతోడ బైలువెడలు. ఇటుల వెడలునపుడు పొత్తికడుపు, మేహనము, వీటియందు శూలగలుగు.

శ్లో. అశ్మరీ శర్కరా చైవ తుల్యసంభవలక్షణే.

తా. మూత్రాశ్మరి, మూత్రశర్కర, అను నీ రెండురోగంబులు నొక్కకారణంబు ననుసరించే జనించు. వీటికి లక్షణంబులును నొకటిగనే యుండు.

మూత్రకృచ్ఛ్రచికిత్స.

శ్లో. పాషాణభేదస్త్రివృతాచిపథ్యాదురాలభాపుష్కరగోక్షురంచ
పలాశశృంగాటకకర్కటీనాం బీజం కషాయస్సనిరుద్ధమూత్రే.

తా. కొండపిండివేళ్ళు, తెల్లతెగడ, కరక్కాయలు, దురదగొండివేళ్ళు, తామరగడ్డలు, పల్లేరుకాయలు, మోదుగవిత్తులు, పరికగడ్డలు, దోసవిత్తులు, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము నశించు.

శ్లో. హరీతకీగోక్షురరాజవృక్షపాషాణభిద్ధన్వయవాసకానామ్ [బంధే.
క్వాథం పిబేన్మాక్షికసంప్రయుక్తం కృచ్ఛ్రే సదాహే సరుజే వి

తా. కరక్కాయలు, పల్లేరుకాయలు, రేలపట్ట, కొండపిండివేళ్ళు, దురదగొండివేళ్ళు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు తేనెకలిపి సేవించిన తాపయుక్తమగు మూత్రకృచ్ఛ్రము నశించు.

శ్లో. మూలాని కుశకాశేక్షుశరాణాం చేక్షువాలుకా
మూత్రాఘాతాశ్మరీకృచ్ఛ్రం పంచమూలీ తృణాత్మికా.

తా. కుశదర్భవేళ్ళు, రెల్లువేళ్ళు, చెఱుకువేళ్ళు, ముంజిదర్భవేళ్ళు, తియ్యకూతురుబుడమవేళ్ళు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన మూత్రాఘాతము, మూత్రాశ్మరీ, మూత్రకృచ్ఛ్రము, ఇవి నివృత్తియగు.

శ్లో. శిలాజత్వశ్మభిత్కృష్ణాత్రుటీతాం వా పిబేద్రజః.

తా. శిలాజిత్తు, కొండపిండివేళ్ళు, పిప్పళ్ళు, ఏలక్కాయలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యుష్ణోదకముతో నొకతులము బుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, మూత్రాశ్మరి, ఇవి హరించు.

శ్లో. హరిద్రామధుకం మూర్వా ముస్తకం దేవదారు చ
పిబే దక్షసమః కల్కం పయసా మూత్రపీడితః.

తా. పసుపు, అతిమధురము, చాగవేళ్ళు, తుంగగడ్డలు, దేవదారుపట్ట, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యం దొకతులముచూర్ణమును పాలలో కలిపి సేవించిన మూత్రకృచ్ఛ్రము నశించు.

శ్లో. ఏలోపకుల్యామధుకాశ్మభేదకౌంతీశ్వదంష్ట్రావృషకోరుబూకే
క్వాథం పిబేదశ్మజతుప్రదానం సశర్కరం సాశ్మరిమూత్రకృచ్ఛ్రే.

తా. ఏలక్కాయలు, పిప్పళ్ళు, అతిమధురము, కొండపిండివేరు, రేణుకలు, పల్లేరుకాయలు, అడ్డసరము, ఆముదపువేరు, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి యందు తగుమాత్రము శిలాజిత్తుభస్మము, శర్కర కలిపి పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము, మూత్రాశ్మరి, ఇవి నివృత్తియగు.

శ్లో. ఏలాశ్మభేదశిలాజతుపిప్పలీనాం
చూర్ణాని తండులజలైర్లులితాని పీత్వా
యద్వా గుడేన సహితాన్యవలేహ్య ధీమా
నాసన్నమృత్యురపి జీవతి మూత్రకృచ్ఛ్రీ.

తా. ఏలకులు, కొండపిండివేరు, శిలాజిత్తుభస్మము, పిప్పళ్ళు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యం దొకపలమును బియ్యపుకడుగుతోనైనను, బెల్లపునీళ్లచేనైనను పుచ్చుకొనిన మృత్యువాసన్నంబుగనుండెడి మూత్రకృచ్ఛ్రము సగా హరించు.

శ్లో. సమూలగోక్షురః క్వాథ స్సితామాక్షికసంయుతః
నాశయేన్మూత్రకృచ్ఛ్రాణి తథా చోష్ణం సమీరణమ్.

తా. పల్లేరుచెట్టు సమూలమును దంచి కషాయముబెట్టి యందు తగుమాత్రము శర్కర, తేనె, కలిపి పానంబొనర్చిన మూత్రకృచ్ఛ్రము, ఉష్ణవాయువు, ఇవి నివృత్తియగు.

శ్లో. తక్రేణ యుక్తం శితిసారకస్య
బీజం పిబే త్కృచ్ఛ్రవిదాహహేతోః.

పిబే త్తథా తండులధావనేన
ప్రవాళచూర్ణం కఫమూత్రకృచ్ఛ్రే.

తా. నల్లతుమికివిత్తులను చూర్ణముజేసి యందు మజ్జిగగలిపి పుచ్చుకొనిన తాప యుక్తమగు మూత్రకృచ్ఛ్రము నివృత్తియగు. మఱియు ప్రవాళభస్మమును బియ్యపు కడుగుతో పుచ్చుకొనిన శ్లేష్మయుక్తమగు మూత్రకృచ్ఛ్రము హరించు.

శ్లో. మంథం పిబేద్వా ససితం ససర్పి
శ్శ్రితం పయోవార్ధసితం ప్రదేయమ్
ధాత్రీరసేచేక్షురసం పిబేద్వా
కృచ్ఛ్రే సదాహే మధునా విమిశ్రమ్.

తా. వెన్నయెత్తబడిన పెరుగులో శర్కర కలిపి పుచ్చుకొనినను, లేక కాచిన పాలలో నెయ్యికలిపి యందు సగము శక్కరవేసి పుచ్చుకొనినను, లేక నెల్లికాయల రసంబున చెఱుకురసము కలిపి యందు తగుమాత్రము తేనెవైచి పుచ్చుకొనినను తాప యుక్తమగు మూత్రకృచ్ఛ్రము హరించు.

శ్లో. ఏర్వారుబీజయష్ట్యాహ్వాదార్వీవాతండులాంభసా
తోయేన కల్కం ద్రాక్షాయాః పిబేత్పర్యుషితేన వా.
పిబేన్మద్యేన సూక్ష్మైలాం ధాత్రీఫలరసేనవా.

తా. దోసవిత్తులు, అతిమధురము, మానిపసుపు, వీటిని సమభాగములుగ చూర్ణ ముజేసి యందు బియ్యపుకడుగు కలిపి పుచ్చుకొనినను, లేక ప్రాచీననీళ్ళతో దీపద్రా క్షను దంచి దానిరసమును పుచ్చుకొనినను, లేక ఏలక్కాయలచూర్ణమును, మద్యము తోనైనను, నెల్లికాయల రసముతోనైనను పానంబొనర్చినను, మూత్రకృచ్ఛ్రము నశించు.

శ్లో. రసభస్మ చ భాగైకం చతుర్భాగం తు గంధకమ్
పిష్ట్వా వరాటకాన్పూర్యాద్రసపాదం చ టంకణమ్.
క్షీరేణ పిష్ట్వా రుద్ధ్వాస్యం భాండే రుద్ధ్వా పుటే పచేత్
స్వాంగశీతం విచూర్ణ్యాథ లఘులోకేశ్వరో రసః.
చతుర్గుంజో ఘృతైర్దేయో మరీచైకోనవింశతి.
జాతీమూలం ఫలైకం తు హ్యజాక్షీరేణ పాచయేత్
శర్కరాభావితం చాను పీతం కృచ్ఛ్రహరం పరమ్.

తా. పాదరసభస్మము ౧ భాగము, శుద్ధిజేసిన గంధకము ౪ భా. ఇటుల వీటిని ఖల్వమున యొకదినము చక్కగ మర్దించి బొంగుగవ్వలయం దునిచి పైపాదరసభస్మ

మునకు నాలవభాగము వెలిగారమును ఆవుపాలచే ముద్దగ నూరి యీ గవ్వలమూతు లకు పొదిగి తగుమాత్రపు పిడతయందు దునిచి ప్రమిదచే గప్పి చీలమన్ను లేపనముజేసి యెండించి గజపుటము వేసి సాంగశీతలమున నాగవ్వలను గ్రహించి ఖల్వమునందు దునిచి సున్నగనూరి ఆభస్మమును నాలుగుగురిగింజలయెత్తు నేతితో భక్షించి పిదప ౧౯ మిరియాలు ౧ పలము జాజివేరు, వీటిని చూర్ణముజేసి మేకపాలలో వైచి కాచి అందు శర్కర తగుమాత్రముగ కలిపి త్రాగిన మూత్రకృచ్ఛ్రము హరించు. (ఇది లఘులోకేశ్వరరసము.)

ఇట్లు మూత్రకృచ్ఛ్రచికిత్స ముగిసెను.

మూత్రాఘాతలక్షణము.

శ్లో. మూత్రమల్పాల్పమథవా సరుజం సంప్రవర్తతే
స్థానాచ్చ్యుతం మూత్రయుతం ప్రాక్పశ్చాద్వా ప్రవర్తతే.
భస్మోదకప్రతీకాశం మూత్రాఘాతం తదుచ్యతే.

తా. వ్యథతోగూడి బొట్లుబొట్లుగ మూత్రోత్సర్జనంబగుట, మూత్రస్థానంబు నుండి మూత్రము బైలువెడలునెడ యది దుష్టశుక్రముతోగలసి ముందుగనైనను, వెనకనైనను, "భస్మముతోగలసిన నీరుచందంబున" బైలువెడలుట, ఇట్టి లక్షణంబులు గలిగియుండిన మూత్రాఘాతంబని యెఱుంగవలయు.

శ్లో. మూత్రం హారిద్రమథవా సరక్తం రక్తమేవ వా
కృచ్ఛ్రాత్పునః పునర్జంతోరుష్ణవాతం వదంతి తమ్.

తా. పచ్చగనైనను, ఎఱ్ఱగనైనను, రక్తముతో గూడియైనను, మూత్రోత్సర్జనం బతికష్టంబుగ యగుచుండిన నుష్ణవాతసహితమగు మూత్రాఘాతంబని యెఱుంగవలయు.

మూత్రాఘాతచికిత్స.

శ్లో. సదాభద్రాశ్మభిన్మూలం శతావర్యాశ్చ చిత్రకమ్
రోహిణీకోకిలాక్షౌచ క్రౌంచస్థూలత్రికంటకమ్.
శ్లక్ష్ణం పిష్ట్వా సురాపీతం మూత్రాఘాతనిషూదనమ్.

తా. తుంగగడ్డలు, కొండపిండివేళ్ళు, చల్లపిల్లిగడ్డలు, చిత్రమూలము, కటుకరోహిణి, నీరుగొబ్బివిత్తులు, తామరవిత్తులు, సన్నపల్లేరుకాయలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందొకతులమును మద్యముతో బుచ్చుకొనిన మూత్రాఘాతము నశించు.

శ్లో. నిదిగ్ధికాయాస్స్వరసం పిబేద్వా తక్రమిశ్రితమ్
జలే కుంకుమకల్కం వా సక్షౌద్రముషితం నిశి.

తా. వాకుడు సమూలమును దంచి రసముదీసి యందు మజ్జిగకలిపి పుచ్చుకొనినను, కుంకుమపువ్వును రాత్రి యుదకంబున నానబెట్టి యుదయమున చక్కగ నూరి యందు తగుమాత్రము తేనెకలిపి పుచ్చుకొనినను, మూత్రాఘాతము నివృత్తియగు

శ్లో. శృతశీతం పయోమాంసీ చందనం తండులాంబునా
పిబేత్సశర్కరం శ్రేష్ఠముష్ణవాతే సశోణితే.

తా. ఆవుపాలను చక్కగ కాచి చల్లార్చి యందు జటామాంసిచూర్ణము, శ్రీగంధపుచూర్ణము, బియ్యపుకడుగు, శర్కర, వీటిని తగుమాత్రముగ కలిపి పుచ్చుకొనిన నుష్ణవాతముచే జనించిన రక్తయుక్తమగు మూత్రాఘాతము హరించు.

శ్లో. దద్యాదుత్తరవస్తిం వా మూత్రాఘాతే సవేదనే.

తా. వేదనతోగూడిన మూత్రాఘాతరోగంబులకు ఉత్తరవస్తి జేయవలయు.

శ్లో. స్త్రీణామతిప్రసంగేన శోణితం యస్య సిచ్యతే
మైథునో పరమస్తస్య బృహ్మణీయో విధిర్హితః.

తా. పురుషుం డతిమైథునం బొనర్చుటచే శిశ్నద్వారంబున రక్తము స్రవించెనేని నతడు మైథునంబును వర్జించి పుష్టినిగలుగంజేసెడి యౌషధంబుల సేవింపవలయు.

శ్లో. దేయః పాషాణభేదోత్రానుపానైః కృచ్ఛ్రనాశనః
శీతోపచారం బహుళం కుర్యాల్లింగోద్భవే గదే.

తా. కొండపిండివేళ్ల చూర్ణమునైనను, దాని రసమునైనను, దాని కషాయమునైనను, యుక్తానుపానములతో సేవించిన మూత్రకృచ్ఛ్రము నశించు. మఱియు శిశ్నమునం దుద్భవిల్లినరోగములు శీతోపచారములచే నివృత్తియగు.

శ్లో. పిబేచ్ఛిలాజతుక్వాథే గణే వీరతరాదికే
రసం దురాలభాయా వా కషాయం వాసకస్య వా.

తా. వీరతరువాదిగణమును కషాయముబెట్టి యందు కర్పూర శిలాజిత్తుభస్మమును వైచి పుచ్చుకొనినను, దురదగొండివేళ్ల రసమును త్రాగినను, అడ్డసరపాకును కషాయముబెట్టి పానంబొనర్చినను, మూత్రాఘాతము హరించు.

శ్లో. త్రికంటకైరండశతావరీభి
స్సిద్ధం పయో వాతమయే సశూలే
గుడప్రగాఢం సఘృతం పయోవా
రోగేషు కృచ్ఛ్రాదిషు శస్తమేతత్.

తా. సన్నపల్లేరుకాయలు, ఆముదపువేళ్లు, చల్లపిల్లిగడ్డలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముపెట్టి పుచ్చుకొనిన వాతముచే జనించి పొట్టుగలిగియుండెడి మూత్రాఘాతము నశించు. మఱియు పాలలో బెల్లము, నెయ్యి, కలిపి పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రములన్నియు నశించు.

ఇట్లు మూత్రాఘాతచికిత్స ముగిసెను.

* మూత్రాశ్మరీలక్షణము.

శ్లో. వస్త్యాధ్మానం తదాసన్న దేశేషు పరితోఽతిరుక్
మూత్రేచ వస్తగంధిత్వం మూత్రకృచ్ఛ్రం శిరోరుజః.

తా. పొత్తికడుపువాచి యందంతట పోట్లుగలిగియుండుట, మూత్రము మేకపోతుమూత్రంబువలె దుర్గంధముగ నుండుట, తలనొప్పిగలుగుట, ఇట్టి లక్షణంబులు గలిగిన మూత్రాశ్మరి యని ఎఱుంగవలయు.

శ్లో. భల్లాతకాస్థిసంస్థానారక్తాపీతాసితాశ్మరీ.

తా. జీడిగింజలలోని పప్పుభంగి ఎఱుపుగను, పచ్చగను, తెల్లగను, అశ్మరి యుండు.

శ్లో. దౌర్బల్యం సదనం కార్శ్యం కుక్షిశూలమథారుచి
పాండుత్వముష్ణవాతం చ తృష్ణాహృత్పీడనం వమిః.

తా. దౌర్బల్యము, బడలిక, కుక్షిశూల, అరుచి, ఉష్ణవాయువు, దాహము, హృదయమునందు వేదన, వాంతులు, ఇవి గలిగియుండుట, దేహము కృశించుట, శరీరము తెలుపుబారియుండుట, ఇట్టి లక్షణంబులు గలిగిన మూత్రాశ్మరీరోగంబని ఎఱుంగవలయు.

మూత్రాశ్మరీచికిత్స.

శ్లో. శుంఠ్యగ్నిమంథాపామార్గశిగ్రువారుణగోక్షురైః
అభయారగ్వధఫలైః క్వాథం కుర్యాద్విచక్షణః.
రామఠక్షారలవణచూర్ణం దత్వా పిబేన్నరః
అశ్మరీమూత్రకృచ్ఛ్రఘ్నం దీపనం పాచనం పరమ్.

---

* శుక్లమూత్రాదికమేవ ఘనీభూతత్వేన అశ్మవదవస్థానా దశ్మేత్యుచ్యతే— అశ్మానం రాతి, దదాతీతి అశ్మరీ—అశ్మరియనగా మూత్రము, శుక్రము, ఇవి ఘనీభవించి రాయివలెనగు పిరోగమునం దిట్టిరాయి మూత్రద్వారంబును నిరోధించి మూత్రమును నతికష్టముగ విడుచునటులం జేయునో అదియ యశ్మరీరోగ మనంబడు.

తా. శొంఠి, తక్కిలివేరు, ఉత్తరేణివేరు, మునగపట్ట, ఉలిమిడిపట్ట, సన్నపల్లేరుకాయలు, కరక్కాయలు, ఏలకాయలు, వీటిని సమభాగములుగ దంచి కషాయము బెట్టి యందు ఇంగువ, యవక్షారము, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణము జేసి కలిపి పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము, మూత్రాశ్మరి, ఇవి హరించుటయగాక దీపనపాచనములును గలుగు.

శ్లో. శృంగిబేరయవక్షారపథ్యాకాళీయకాంజనమ్
ఆజం దధి భినత్త్యుగ్రా మశ్మరీ మాశు పాతనమ్.

తా. అల్లము, యవక్షారము, కరక్కాయలు, మానిపసుపు, నల్లతుమికివేరు, వీటిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి మేకపెఱుగులో కలిపి పుచ్చుకొనిన భయంకరమగు అశ్మరి నశించు.

శ్లో. తిలాపామార్గకాండే చ కారవల్ల్యా యవస్య చ
పలాశకాష్ఠసంయుక్తం సర్వతుల్యం దహే త్పుటే.
తన్నిమ్మైకమజామూత్రే వటీ చానందభైరవీమ్
పాయయే దశ్మరీం హంతి సప్తవారా న్న సంశయః.

తా. నువ్వులకట్టెలు, ఉత్తరేణికట్టెలు, కాకరతీగెలు, యవలదంటు, మోదుగకట్టెలు, వీటిని సమభాగములుగ యొకకుండయం దునిచి దానిమూతిని మూకుడుచే గప్పి చీలమన్ను లేపనముజేసి గజపుటము వేసిన భస్మంబగు. పిదప యాభస్మంబును గ్రహించి మేకమూత్రముతో ఖల్వంబున రెండుఝాములు చక్కగ మర్దించి నిమ్మప్రమాణము మాత్రలుజేసి ప్రాతఃస్సాయంకాలమున యం దొక్కొకమాత్ర చొప్పున నేడుదినంబులు భక్షించిన అశ్మరి నిస్సంశయముగ నివృత్తియగు. (ఇది ఆనందభైరవఘుటికలు.

శ్లో. ఆదౌ వ్యథా స్యా త్కటికుక్షిదేశే
తతో నిరోధా జ్జ్వలితం చ మూత్రమ్
ఇత్యశ్మరీలక్షణసోత్ర యుక్తః
పాషాణభేదీ స నిరూపితో౽ధః.

తా. అశ్మరీరోగము జనించుటకుముందు నడుము, పొత్తికడుపు, వీటియందు శూల గలుగుటయగాక మూత్రము ప్రతిబంధింపబడి యత్యుష్ణంబుగ వెడలు. కావున నీ అశ్మరీరోగంబునకు కొండపిండివేళ్లరసమును సేవించిన నది నశించునని ముం దుదహరించినాడను.

శ్లో. త్రికంటకస్య బీజానాం చూర్ణం మాక్షికసంయుతమ్
అవిక్షీరేణ సప్తాహం పిబే దశ్మరిభేదనమ్.

తా. సన్నపల్లేరుకాయలచూర్ణములో తేనె, గొఱ్ఱెపాలు, కలిపి ౭ దినములు పుచ్చుకొనిన అశ్మరి హరించు.

శ్లో. క్షారోనిపీతస్తిలపుష్పరాజ
స్సమాక్షికః క్షీరయుతస్త్రిరాత్రమ్
హంత్యశ్మరీం సింధువిమిశ్రితం వా
నిపీయమానం రుచకప్రయత్నాత్.

తా. నువ్వులపువ్వులను క్షారముజేసి యందు తగుమాత్రము తేనె, పాలు, కలిపి మూడుదినములు సేవించినను, లేక సైంధవలవణమున మాదీఫలపు రసము కలిపి త్రాగినను, అశ్మరి నివృత్తియగు.

శ్లో. గోపాలకర్కటీమూలం పిష్టం పర్యుషితాంభసా
పీయమానం త్రిరాత్రేణ పాతయత్యశ్మరీం హరాత్.

తా. నూగుదోసవేళ్లను వడగండ్లనీరుచే దంచి యారసమును మూడుదినములు త్రాగిన అశ్మరి నశించు.

శ్లో. గవ్యేన పిష్ట్వా పయసార్కపుష్పీ నిపీయమానా త్రిదినం ప్రభాతే
విదార్య వీర్యేణనిజేన తీవ్రామశ్మరీంయాకురుతే చ దాహమ్.

తా. జిల్లేడుపువ్వులను ఆవుపాలచే నూరి యం దావుపాలుకలిపి మూడుదినంబులు ఉదయమున పుచ్చుకొనిన దాహయుక్తమగు అశ్మరి శీఘ్రంబుగ హరించు.

శ్లో. యవక్షారగుడాభ్యాం చ పిబే త్పుష్పఫలోద్భవమ్
రసం మూత్రవిబంధఘ్నం శుక్రాశ్మరివినాశనమ్.

తా. యవక్షారమును చూర్ణముజేసి యందు తగుమాత్రము బెల్లముకలిపి ఖల్వమున మర్దించి రేగుగింజంత మాత్రలుజేసి యం దొకమాత్రను భక్షించినను, లేక అశ్మరీరోగములను నశింపంజేసెడి ద్రాక్ష, టెంకాయ, పువ్వులు, తంగేడుపువ్వులు, ఇవి మొదలగు పుష్పఫలముల రసములను త్రాగినను, శుక్రాశ్మరీ నివృత్తియగు.

శ్లో. శతావరీమూలరసో గవ్యేన పయసా సమః
పీతో నిపాతయత్యాశు హ్యశ్మరీం చిరజామపి.

తా. చల్లపిల్లిగడ్డలరసమును సమముగ పాలుబోసి కలిపి పుచ్చుకొనిన చిరకాలోద్భవమగు అశ్మరి నశించు.

శ్లో. వరుణస్య త్వచం శ్రేష్ఠాం శుంఠీగోక్షురసంయుతామ్
యవక్షారగుడం దత్వా క్వాథం కృత్వా పిబే ద్ధిమమ్
అశ్మరీశర్కరామూత్రకృచ్ఛ్రాఘాతరుజాపహామ్.

తా. ఉలిమిడిపట్ట, శొంఠి, పల్లేరుకాయలు, యవక్షారము, బెల్లము, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి చల్లార్చి బుచ్చుకొనిన అశ్మరి శర్కరామేహము, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, ఇవి హరించు.

శ్లో. గంధర్వహస్తబృహతీవ్యాఘ్రీగోక్షురకేక్షురాత్
మూలం కల్కం పిబేద్దధ్నా మధురేణాశ్మభేదనమ్.

తా. తెల్లాముదపువేరు, చిన్నములక, పెద్దములక, పల్లేరుకాయలు, నీరుగొబ్బివేరు, వీటిని సమభాగములుగ తియ్యనిపెరుగుతో దంచి యందలిరసమును త్రాగిన అశ్మరి నివృత్తియగు.

శ్లో. తిలాపామార్గకదలీపలాశయవసంభవః
క్షారః పేయో విమూత్రేణ శర్కరాస్వశ్మరీషు చ.

తా. నువ్వులకట్టె, ఉత్తరేణిపట్ట, అరటిసమూలము, మోదుగపట్ట, యవగడ్డి, వీటిని సమభాగములుగ భస్మంబొనర్చి యందు గొఱ్ఱెమూత్రమును కలిపి త్రాగిన అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, శర్కరామేహము, ఇవియన్నియు నశించు.

శ్లో. క్వాథశ్చ శిగ్రుమూలోత్థః కటూష్ణోశ్మరిపాతనః
క్షీరాన్నభుగ్బర్హిశిఖామూలం వా తండులాంబునా.

తా. మునగవేరుపట్టను కషాయముబెట్టి పుచ్చుకొనినను, లేక దర్భమూలమును కషాయముబెట్టి యందు తగుమాత్రము బియ్యపుకడుగు కలిపి త్రాగినను, చురుకు, ఉష్ణము, వీటితోగూడిన అశ్మరి నశించు. ఇందుకు పథ్యము:—పాలన్నము భుజింపవలయు.

శ్లో. అశ్మర్యాం చాశ్మరీకృచ్ఛ్రే శిలాజతుసమాక్షికమ్
యవక్షారం గోక్షురం చ ఖాదేద్వాచాశ్మరీహరమ్.

తా. శిలాజిత్తుభస్మమును తేనెతో సేవించినను, లేక యవక్షారము, పల్లేరుకాయలు, వీటిని చూర్ణముజేసి యుక్తానుపానముతో సేవించినను అశ్మరి, అశ్మరీ సహితమూత్రకృచ్ఛ్రము, ఇవి హరించు.

శ్లో. హింగ్వేలాక్షీరసర్పిస్తు మూత్రశుక్రామయాపహమ్.

తా. ఇంగువ, ఏలకాయలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తగుమాత్రము పాలు, నెయ్యి, కలిపి పుచ్చుకొనిన, మూత్రదోషము, శుక్రదోషము, ఇవి నశించు.

శ్లో. వరుణస్య తులాం క్షుణ్ణాం జలద్రోణే విపాచయేత్
పాదశేషం పరిస్రావ్య ఘృతప్రస్థం విపాచయేత్.
వారుణీకదలీం బిల్వం తృణజం పంచమూలకమ్
అమృతాత్వశ్మజం దేయం బీజం చ త్రపుసస్య చ.

శతపర్వాతిలక్షారః పలాశః క్షారఏవ చ
యూథికాయాశ్చ మూలాని కర్షైకాని సమర్పయేత్
అస్యమాత్రాం పిబే జ్జంతు ర్దేశకాలాద్యపేక్షయా
జీర్ణేచానుపిబే త్సర్వమజీర్ణే మస్తుమేవ చ.
అశ్మరీం శర్కరాం చైవ మూత్రకృచ్ఛ్రం చ నాశయేత్.

తా. సన్నారుతులముల సోమిపట్టైనను, ఉలిమిడిపట్టైనను దంచి యందు ౧౦౨౮ తులముల నీరుబోసి చతుర్థాంశముగ కషాయము కాచి వడియగట్టి యందు దఱు వదినాలుగు తులముల నెయ్యికలిపి యాకషాయము చుండువరకు సూక్ష్మాగ్నిచే మఱల కాచి పిదప యాఘృతంబును గ్రహించి యందు చాగవేళ్లు, అరటిగడ్డ, మారేడువేళ్లు, కుశదర్భ, కాశదర్భ, చెఱుకు, శరదర్భ, ముంజిదర్భ, తిప్పతీగ, శుద్ధిజేసిన కర్పూర శిలాజత్తు, దోసవిత్తులు, గరికెగడ్డి, నువ్వులకట్టెలక్షారము, మోదుగపట్టక్షారము, అడవిమొల్లవేరు, వీటినెల్ల దినుసుకు యొక్కొక తులముచొప్పున చూర్ణముజేసి యందు కలిపి కాలము, దేశము, దేహతత్త్వము, ఈ మొదలగువాటిని నెఱింగి పైనెయ్యిని పూటకు రెండువరహాలయెత్తు సేవించిన, అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, శర్కరామేహము, ఈ రోగంబులన్నియు హరించు. మఱియు నీఘృతము జీర్ణించినపిదప వలయు పదార్థముల భుజింపందగు. అయిన నాఘృతము జీర్ణంబు నొందకుండెనేని పెఱుగుమీది యుండకంబును పానం బొనర్చిన నది జీర్ణంబగు.

మూత్రకృచ్ఛ్రాదులకు రసచికిత్స.

శ్లో. శుద్ధసూతం ద్విధా గంధం శ్వేతపొనర్నవై ర్ద్రవైః
మర్దయిత్వా దినం ఖల్వే రుద్ధ్వాధో భూధరే పచేత్.
పాషాణభేదసంయుక్తం పిష్ట్వా చూర్ణం ప్రకల్పయేత్
భక్షయే దశ్మరీం హంతి రసః పాషాణభేదకః.

తా. శుద్ధిజేసిన పాదరసము ౧ భాగము, శుద్ధిజేసిన గంధకము ౨ భాగములు, ఇటుల వీటిని తెల్లగలిజేరు రసముచే నొకదినము ఖల్వమున చక్కగ మర్దించి బిళ్లజేసి నీడన యెండించి ప్రమిదెయందునిచి దానిపై వేఱొక ప్రమిదను గప్పి చీలమన్నులేపనముజేసి సూర్యపుటమునం దునిచి పిదప యొకకుండయందిసుకబోసి యందా ప్రమిదెను బూడ్చి మఱల నిసుకబోసి యాకుండమూతిని మూకుడుచే గప్పి చీలమన్నులేపనముజేసి యెండించి తగుమాత్రముగ భూమియందు పల్లముద్రవ్వి దానిచుట్టు పిడకలు పరచి పైకుండను మధ్యమునిచి మఱల నాకుండను పిడకలచే గప్పి గజపుటమువేసి యందలి యౌషధమును స్వాంగశీతలమున దీసి దానికి సమముగ కొండపిండివేళ్ల చూర్ణమును కలిపి ఖల్వమున మర్దించి దేహతత్త్వము నెఱింగి పూటకు రెండు వరహాలయెత్తు

చూర్ణమును యుక్తమగు ననుపానంబుతో సేవించిన అశ్మరు లన్నియు నశించు. (ఇది పాషాణభేదీరసము.)

ఇట్లు అశ్మరీరోగచికిత్స ముగిసెను.

ప్రమేహ, మధుమేహ, * పిటికా, లక్షణము.

శ్లో. సమక్రియత్వా ద్విషమక్రియత్వా
న్మహాక్రియత్వాచ్చ యథాక్రమం తే
మజ్జానమోజఃపిశితం ప్రదూష్య
శరీరిణాం వింశతిరేవ మేహాః.

తా. దోషయుక్తంబులగు వాతాదులచే మజ్జము, మాంసము, శుక్లము, ఇవి దుష్టంబులై ఉదమేహాది యిరువది మేహంబులను జనింపజేయు. మఱియు నీ మేహంబులు సమక్రియ, విషమక్రియ, మహాక్రియ, లన మూడువిధంబులుగ సంపుటయగాక సాధ్యము, కష్టసాధ్యము, అసాధ్యములుగ నున్నయవి.

శ్లో. దంతాదీనాం మలాఢ్యత్వం ప్రాగ్రూపం పాణిపాదయోః
దాహశ్చిక్కణతా దేహే తృట్స్వాసశ్చోపజాయతే.
సామాన్యలక్షణం తేషాం ప్రభూతావిలమూత్రతా.

తా. దంతములు, జిహ్వ, నోరు, ఇవి దుర్గంధయుక్తమై మిగుల మలంబుతో గూడియుండుట, చేతులు, కాళ్లు మండుట, శరీరము చమటతోగూడి జిగటగనుండుట, దాహము, శ్వాసము, ఇవి గలుగుట, బురదవలెనుండెడి బహుమూత్రంబును విసర్జించుట, ఇట్టిలక్షణంబులు ప్రమేహము జనించుటకు ముందు గలుగు. ఇట్టిలక్షణంబులు ప్రమేహములయందు సామాన్యంబుగ గలిగియుండునని ఎఱుంగవలయు.

శ్లో. ఉదమేహ స్తథా చేక్షు స్సాంద్రమేహ స్సురాభిధః
పిష్టప్రమేహ శ్శీతాఖ్య శ్శుక్రాఖ్య స్సికతా శనైః.
లాలా మేహ స్తథా క్షారో నీలమేహోఽథ కాలకః
హారిద్రామేహమంజిష్ఠో రక్తమేహ స్తథాపరః.
షోడశోఽథ వసామేహో మజ్జామేహః ప్రకీర్తితః
క్షౌద్రమేహ స్తథా హస్తిమేహానాం వింశతిః క్రమాత్.

తా. ఉదమేహము, ఇక్షుమేహము, సాంద్రమేహము, సురామేహము, పిష్టమేహము, శీతమేహము, శుక్రమేహము, సికతామేహము, శనైర్మేహము, లాలామేహము, క్షారమేహము, నీలమేహము, కాలమేహము, హారిద్రామేహము, మంజిష్ఠా

---

* పిటిక యనగా దేహంబున గ్రంథులు కట్టుట.

మేహము, రక్తమేహము, వసామేహము, మజ్జామేహము, క్షౌద్రమేహము, హస్తిమేహము, ౨౦ మేహంబు లిఱువదివిధంబులుగ నుండు.

శ్లో. పూతిప్రమేహాశ్చ ఘృతప్రమేహా
స్తక్రః ప్రమేహో ఘటికాప్రమేహాః
యథాభిధానం చ తథైవ లక్షణం
బలక్షయం యాతి నరస్య దేహః.

తా. పైన నుదహరింపబడిన ప్రమేహంబులు గాక పూతిప్రమేహము, ఘృతప్రమేహము, తక్రప్రమేహము, ఘటికాప్రమేహము లన నాలుగుప్రమేహములును, ఇంక ననేకప్రమేహంబులును గలవు. మఱియు వాటివాటి నామార్థములవలననే వాటివాటి లక్షణంబులం దెలిసికొనందగు. ఎట్లులనిన:—శిశ్నంబునుండి చెరుకురసమునలె నీరు స్రవింపుచుండిన నిక్షుమేహంబని ఎఱుంగుచందంబున సర్వమేహంబులను నిటులనే దెలిసికొనందగు.

శ్లో. సాధ్యాః కఫోత్థా దశ పిత్తజాశ్చ
యాప్యానసాధ్యాః పవనా చ్చతుష్కాః.

తా. కఫముచే జనించిన ౧౦ మేహంబులు సాధ్యంబులనియు, పిత్తముచే జనించిన ౬ మేహంబులు కష్టసాధ్యంబు లనియు, వాతముచే జనించిన ౪ మేహంబులు నసాధ్యంబు లనియు ఎఱుంగవలయు.

శ్లో. గుదేవ స్త్రీశిరస్యంసపృష్ఠమర్మసు చోత్థితాః
సోపద్రవా దుర్బలాగ్నేః పిటికాః పరివర్జయేత్.

తా. గుదము. పొత్తికడుపు, శిరస్సు, భుజములు, వీపు, మర్మస్థలములు, వీటియందు వేదనతోగూడి మేహపిటికలు జనించి అగ్నిమాంద్యంబును గలిగియుండిన నవి అసాధ్యంబులగుటచే నట్టిరోగికి చికిత్స చేయంజనదు.

ప్రమేహ, మధుమేహ, పిటికా చికిత్స.

శ్లో. త్రిఫలా దారుదార్వ్యబ్దక్వాథః క్షౌద్రేణ మేహహాః
గుడూచ్యాః స్వరసః పీతో మధునా సర్వమేహజిత్.

☞ కఫమువలన జనించెడు ఉదక, ఇక్షు, సురా, సికత, శనైః, క్షార, పిష్ట, సాంద్ర, శుక్ర, లాలా, ఈ ౧౦ మేహంబులయందును దోషదూష్యంబులు సమక్రియలుగనుండుటచే నివి సాధ్యంబులు. పిత్తమువలన జనించెడు హారిద్రా, కాల, శీత, మంజిష్ఠా, నీల, రక్త, ఈ ౬ మేహంబులయందును దోషదూష్యంబులు విషమక్రియలుగ నుండుటచే నివి కష్టసాధ్యంబులు. వాతమువలన జనించెడు, మజ్జా, వసా, క్షౌద్ర, హస్తి, ఈనాలుగు మేహంబులయందును దోషదూష్యంబులు మహాక్రియలుగ నుండుటచే నివి అసాధ్యంబులు.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, దేవదారుపట్ట, మానిపసుపు, తుంగగడ్డలు, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి అందు తేనెకలిపి పుచ్చుకొనినను, తిప్పతీగస్వరసమును తేనెతో పుచ్చుకొనినను, సమస్తమేహములు నశించు.

శ్లో. ఫలత్రికం దారునిశావిశాలాముస్తాచ నిష్కాథ్యనిశాసమేతమ్
పిబేత్కషాయంమధునాప్రయుక్తంసర్వప్రమేహేషుసముత్థితేషు.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, మానిపసుపు, పసుపు, వెఱ్ఱిపుచ్చవేరు, తుంగగడ్డలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు తగుమాత్రము తేనెకలిపి పుచ్చుకొనిన సమస్తమేహములు నశించు.

శ్లో. లోధ్రాభయాకట్ఫలముస్తకానాం విడంగపాఠార్జునధన్వయా
కదంబశాఖార్జునదీప్యకానాంబిడంగదార్వీఘునశాల్మలీనామ్. [నామ్
చత్వార ఏతే మధునా కషాయాః కఫప్రమేహేషునిషేవణీయాః.

తా. లొద్దుగపట్ట, కరక్కాయలు, కాయఫలపుపట్ట, తుంగగడ్డలు, వీటినైనను వాయువిళంగములు, అగరుశొంఠి, మద్దిపట్ట, దురదగొండివేరు, వీటినైనను, కడిమిపట్ట, మద్దిపట్ట, ఓమము, వీటినైనను, వాయువిళంగములు, తుంగగడ్డలు, బూరుగపట్ట, మానిపసుపు, వీటినైనను, సమభాగములుగ కషాయముబెట్టి యందు తేనెకలిపి పుచ్చుకొనిన కఫయుక్తమగు ప్రమేహములు హరించు.

శ్లో. లోధ్రార్జునోశీరకుచందనానా
మరిష్టసేవ్యామలకాభయానామ్
ధాత్ర్యర్జునారిష్టకవత్సకానాం
నీలోత్పలాజాజినిశార్జునానామ్.
చత్వార ఏతే విహితాః కషాయాః
పిత్తప్రమేహేషు మధుప్రయుక్తాః.

తా. లొద్దుగపట్ట, మద్దిపట్ట, వట్టివేళ్ళు, రక్తచందనము, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి యందు తగుమాత్రము తేనెకలిపి పుచ్చుకొనినను, లేక వేపపట్ట, వట్టివేళ్లు, నెల్లివరుగు, కరక్కాయలు, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి యందు తగుమాత్రము తేనెకలిపి పుచ్చుకొనినను, నెల్లివరుగు, మద్దిపట్ట, వేపపట్ట, కొడిశపట్ట, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి యందు తేనెకలిపి పుచ్చుకొనినను, నల్లకలువగడ్డలు, జీలకఱ్ఱ, పసపు, మద్దిపట్ట, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి అందు తేనెకలిపి త్రాగినను, పిత్తయుక్తమగు ప్రమేహములు హరించు.

శ్లో. ఏలాశిలాజతుకణాపాషాణభేదనిర్మితం చూర్ణమ్
తండులజలేన పీతం ప్రమేహరోగం హరత్యాశు.

తా. ఏలకాయలు, శిలాజత్తుభస్మము, పిప్పళ్ళు, కొండపిండివేళ్ళు, వీటిని సమ భాగములుగ చూర్ణముజేసి బియ్యపుకడుగుతో బుచ్చుకొనిన ప్రమేహములు శీఘ్ర ముగ నివృత్తియగు.

శ్లో. ఏలాసకర్పూరశిలాసధాత్రీ జాతీఫలం గోక్షురశాల్మలీ చ
సూతేంద్రవంగాయసభస్మసర్వమేతత్సమానం పరిభావయేచ్చ.
గుడూచికాశాల్మలికాకషాయైర్నిష్కార్ధమానాంమధునాతతశ్చ
బద్ధావటీచంద్రకళేతిసంజ్ఞాసర్వప్రమేహేషు నియోజయేత్తామ్.

తా. ఏలకాయలు, పచ్చకర్పూరము, శిలాజత్తుభస్మము, నెల్లివరుగు, జాజి కాయ, పల్లేరుకాయలు, బూరగబంక, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు పాదరసభస్మము, వంగభస్మము, లోహభస్మము, వీటిని సమభాగములుగ కలిపి ఖల్వ మున మర్దించి పిదప తిప్పతీగ, బూరుగపట్ట, వీటికషాయముచే వేర్వేఱుగ భావనజేసి అరవరహాయెత్తు మాత్రలుజేసి నీడన యెండించి యందొకమాత్రను తేనెతో భక్షించిన సమస్తమేహంబులు నశించు. (ఇది చంద్రకళావతీ రసము.)

శ్లో. గుడూచీరసమధునావంగభస్మప్రమేహనుత్
నాగభస్మతథైవాపి సర్వమేహనివారణమ్.

తా. తిప్పతీగరసమునకు సమముగ తేనె కలిపి యందు తగుమాత్రము వంగ భస్మమునైనను, సీసభస్మమునైనను, కలిపి పుచ్చుకొనిన సర్వమేహంబులు నివారణమగు.

శ్లో. వంగభస్మమృతం సూతం తుల్యం క్షౌద్రే విమర్దయేత్
ద్విగుంజం లేహయేన్నిత్యం హంతి మేహాంశ్చిరన్తనాన్.

తా. వంగభస్మము, పాదరసభస్మము, వీటిని సమభాగములుగ నుంచుకొని యందు తేనెకలిపి ౨ గురిగింజలప్రమాణము సేవించిన బహుకాలముగ శరీరమున నెల కొనియుండెడి ప్రమేహములు నశించు.

శ్లో. ద్వినిశాత్రిఫలాయుక్తం రాత్రౌ పర్యుషితం జలమ్
ప్రభాతే మధునా పీతం మేహమూలం నికృంతతి.

తా. మానిపసపు, పసపు, కరక్కాయ, తానికాయలు, నెల్లివరుగు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి రాత్రియందుదకంబున నానబెట్టి ఉదయమున చక్కగ పిసికి వడియగట్టుకొని యందు తగుమాత్రము తేనె వైచి త్రాగిన సమస్తమేహములు నివృత్తియగు.

శ్లో. శ్యామాకకోద్రవోద్దాలగోధూమచణకాఢకీ
కుళుత్థాశ్చ హితా భోజ్యే పురాణాం మేహినాం సదా.

తా. మేహరోగులు పాతవిగనుండెడి చామబియ్యము, అఱికబియ్యము, జొన్నలు, గోధుమలు, శనగలు, కందులు, ఉలవలు, వీటిని భుజింపవలయు.

శ్లో. యథామృతారసః క్షౌద్రయుక్త స్సర్వప్రమేహనుత్
హరిద్రాచూర్ణయుక్తో వా రసో ధాత్ర్యా స్సమాక్షికః.

తా. తిప్పతీగరసములో తేనెకలిపి పుచ్చుకొనిన సమస్తప్రమేహములు హరించు. మఱియు పసపుచూర్ణమున నెల్లికాయలరసము, తేనె, వీటిని కలిపి భక్షించిన సమస్తమేహంబులు హరించు.

శ్లో. క్షీరమాదుంబరం యత్నా ద్వ్యాకుంచం వా ప్రయోజయేత్
పిటికాసు సమస్తాసు లేపనం సంప్రశాంతయే.

తా. అత్తిపాలనైనను, భావించివిత్తులను నుదకముచే నూరినైనను, సమస్త పిటికలకు లేపనముజేసిన నవి నివారణమగు.

శ్లో. న్యగ్రోధోదుంబరాశ్వత్థశోనాకారగ్వధాసనమ్
ఆమ్రం కపిత్థం జంబూం చ ప్రియాళుం కకుభం ధవమ్.
మధూకం మధుకం రోధ్రం వరుణం వారిభద్రకమ్
పటోలం మేషశృంగీం చ దంతిచిత్రక మాఢకీమ్.
కరంజత్రిఫలాశక్రభల్లాతకఫలాని చ
ఏతాని సమభాగాని శ్లక్ష్ణచూర్ణాని కారయేత్.
న్యగ్రోధాద్యమిదం చూర్ణం మధునా సహ యోజయేత్
ఫలత్రయరసం చాను పిబే న్మూత్రవిశుద్ధయే.
ఏతేన వింశతి ర్మేహా మూత్రకృచ్ఛ్రాణి యాని వా
ప్రశమం యాంతి వేగేన పిటికాసు చ యోజయేత్.

తా. మఱ్ఱిపట్ట, అత్తిపట్ట, రావిపట్ట, దుందిలపుపట్ట, రేలపట్ట, వేగిసపట్ట, మామిడిపట్ట, వెలగపట్ట, నేరేడుపట్ట, చారపట్ట, మద్దిపట్ట, దేవదారుపట్ట, ఇప్పపట్ట, అతిమధురము, లొద్దుగపట్ట, ఉలిమిడిపట్ట, వేపపట్ట, చేదుపొట్ల, ఒద్దిపట్ట, నేలదంతివేరు, చిత్రమూలము, కందివేరు, కానుగపట్ట, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, కొడిశపట్ట, శుద్ధిజేసిన జీడిగింజలు, వీటిని సమభాగములుగ నున్నగ చూర్ణముజేసి యందొకతులమును తేనెతో సేవించి పిదప కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన మూత్రదోషము, మూత్రకృచ్ఛ్రము, ఇరువది మేహంబులు, పిటికలు, ఇవియన్నియు శీఘ్రముగ నశించు.

శ్లో. సౌవీరకం సురాం సూక్తం తైలం క్షీరం ఘృతం గుడమ్
అమ్లేక్షురసపిష్టాన్నానూపమాంసాని వర్జయేత్.

తా. రేగుపండ్లు, కల్లు, కలి, నువ్వులనూనె, పాలు, నెయ్యి, బెల్లము, పులుసు, చెఱుకురసము, పిండివంటకములు, ఊటగల పల్లములయందలి యుదకము, మాంసము, వీటిని ప్రమేహరోగులు వర్జింపవలయును.

శ్లో. పలాశతరుపుష్పాణాం క్వాథశ్శర్కరయా యుతః
నిషేవితః ప్రమేహాణి హంతి నానావిధాన్యపి.

తా. మోదుగపువ్వులను కషాయముబెట్టి యందు తగుమాత్రము శర్కర కలిపి పుచ్చుకొనిన సమస్తమేహములు నివారణమగు.

శ్లో. నజలం త్రిఫలాకల్కమాతపే ధారయేత్త్ర్యహమ్
తద్భాండే డోలికాయంత్రే చణకాన్ముష్టిమాత్రకాన్.
అహోరాత్రోషితా న్ఖాదేద్వర్ధమానం దినే దినే
అసాధ్యం సాధయే న్మేహం సిద్ధయోగ ఉదాహృతః.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యొకకుండయందు వైచి యందుదకముబోసి మూడుదినములు సూర్య పుటమున నునిచి పిదప యాకుండమధ్యంబున డోలాయంత్రమును గట్టి యందు వ్రేలు నటుల పిడికెడుశనగలను మూటగట్టి యొకయహోరాత్రము నా డోలాయంత్రంబు ననే వండి యాశనగలను వర్ధమానముగ భక్షింపుచుండిన నసాధ్యంబు లగుమేహంబులు నశించు. (ఇది సిద్ధయోగము.)

శ్లో. కర్కటీబీజసింధూత్థత్రిఫలాసమభాగికమ్
పీతముష్ణాంభసా చూర్ణం మూత్రరోధం నివారయేత్.

తా. దోసవిత్తులు, సైంధవలవణము, కరక్కాయలు, తానికాయలు, ఉశిరిక వరుగు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందొకతులమును ఉష్ణోదకముతో బుచ్చుకొనిన మూత్రబాధ నివృత్తియగు.

శ్లో. త్రికటుత్రిఫలాముస్తం గుగ్గులుం చ సమాంశకమ్
గోక్షురక్వాథసంయుక్తాం వటికాం కారయే ద్బుధః.
దేశకాలబలాపేక్షీ భక్షయేచ్చానులోమికామ్
నచాత్ర పరిహారోఽస్తి కర్మ కుర్యాద్యథేప్సితమ్.
ప్రమేహా న్వాతరోగాంశ్చ వాతశోణితమేవ చ
మూత్రాఘాతం మూత్రదోషం ప్రదరం చాపి నాశయేత్.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరు గు, తుంగగడ్డలు, శుద్ధిజేసిన గుగ్గిలము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు పల్లేరుకాయల కషాయము బోసి మాత్రపక్వమగువరకు ఖల్వమున చక్కగ మర్దించి రేగుగింజంత మాత్రలుజేసి నీడన యెండించి దేశము, కాలము, బలము, ఇవి మొదలగు వాటిని నెఱింగి అనులోమముగ భక్షించిన ప్రమేహము, వాతరోగము, రక్తవాతము, మూత్రాఘాతము, మూత్రదోషము, ప్రదరరోగము, ఇవియన్నియుం నివారణమగు. ఇందుకు పథ్యములేదు. కావున వలయుపదార్థముల భుజించుటయె గాక నెల్ల కార్యంబుల నొనర్పందగు.

ప్రమేహాదులకు రసచికిత్స.

శ్లో. మృతం సూతం మృతం వంగం మృతం లోహాభ్రకం సమమ్
మర్దయే న్మధునా సార్ధం రసోఽయం తాళకేశ్వరః.
మాషైకం భక్షయే త్క్షౌద్రే బహుమూత్రాపను త్తయే.

తా. రసభస్మము, వంగభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము, వీటినన్నిటిని సమభాగములుగ నొకటిగ జేర్చి యందు తేనెవైచి ఖల్వమున మర్దించి మాషప్రమాణము తేనెతో సేవించిన బహుమూత్రము హరించు. (ఇది తాళకేశ్వర రసము.)

శ్లో. శుద్ధసూతం సమం గంధం వంగం చ ద్విగుణం భవేత్
ఏకత్ర మర్దయే త్సర్వం వల్లమేకం ప్రమేహిణామ్.
శర్కరామధుసంయు క్తం పథ్యం చ క్షారవర్జితమ్
ఏషవంగేశ్వరో నామ సర్వమేహనికృంతనః.

తా. శుద్ధిజేసిన రసము ౧ భాగము, శుద్ధిజేసిన గంధకము ౧ భాగము, వంగభస్మము ౨ భాగములు, ఇటుల వీటినెల్ల యేకముజేసి యందు శర్కర, తేనె వైచి చక్కగ ఖల్వమున మర్దించి వల్లప్రమాణము భక్షించిన సమస్తమేహములు నశించు. ఇందుకు పథ్యము:—క్షారమును వర్జింపవలయు. (ఇది వంగేశ్వర రసము.)

శ్లో. విషోషణకణాటంకహింగులై స్సమచూర్ణకః
ఆనందభైరవస్యాస్య గుంజాతీసారమేహనుత్.

తా. శుద్ధిజేసిన వసనాభి, మిరియాలు, పిప్పళ్ళు, శుద్ధిజేసిన వెలిగారము, శుద్ధి జేసిన ఇంగిలీకము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు నిమ్మపండ్లరసము బోసి మాత్రపక్వముగ మూడుదినములు ఖల్వమున చక్కగ మర్దించి గుంజాప్రమాణము మాత్రలుజేసి నీడన యెండించి యందొకమాత్రను భక్షించిన మేహము, అతిసారము ఇవి నివృత్తియగు. (ఇది ఆనందభైరవ రసము.)

ఇట్లు ప్రమేహ, మధుమేహ, పిటికా, చికిత్స ముగిసెను.

మేదోరోగలక్షణము.

శ్లో. అవ్యాయామదివాస్వప్నశ్లేష్మలాహారసేవినః
మేధురాన్నరసం ప్రాయస్స్నేహాన్మేదో వివర్ధతే.

తా. సంచారం బొనర్పకుండుట, పగలు నిద్రించుట, శీతలపదార్థములు, మధురపదార్థములు, స్నిగ్ధపదార్థములు, వీటిని భుజించుట, ఈ మొదలగుకార్యంబు లొనర్చుటచే శరీరంబున మేదస్సు వృద్ధియగు.

శ్లో. మేదసా వృతమార్గత్వా చ్ఛుష్యంత్యన్యే చ ధాతవః
మేదస్తు చీయతే తస్మాదశక్తస్సర్వకర్మసు.

తా. ఇటుల వృద్ధిజెందిన మేదస్సు యితర ధాతుమార్గంబులను నడ్డగించుట వలన నాధాతువులు శుష్కించు. ఇటుల శుష్కించుటచే మేదోరోగి యేకార్యం బొనర్చుటకును నశక్తుండుగ నుండు.

మేదోరోగచికిత్స.

శ్లో. ఫలత్రయం త్రికటుకం సతైలం లవణాన్వితమ్
షణ్మాసముపభుక్తం చే త్కఫమేదోఽనిలాపహమ్.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉశిరికపరుగు, శొంఠి, పిప్పలి, మిరియాలు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తగుమాత్రము నువ్వులనూనె బోసి మాత్రపక్వముగ ఖల్వమున చక్కగ మర్దించి రేగుగింజంత మాత్రలుజేసి యాఱుమాసములు సేవించిన శ్లేష్మసంబంధమగు మేదస్సు, వాతము ఇవి నశించు.

శ్లో. అస్వప్నం చ వ్యవాయం చ వ్యాయామం చింతనాని చ
స్థౌల్యమిచ్ఛన్పరిత్యక్తుం క్రమేణాతిప్రవర్తయేత్.

తా. స్థౌల్యము నివృత్తించవలయునని ఇచ్ఛగల మేదోరోగి పగలు నిద్రింపక అతిమైథునము, వ్యాయామము, చింత, వీటిని నొనర్చుచుండవలయు.

శ్లో. వ్యోషాగ్నిముస్తత్రిఫలావిడంగం గుగ్గులుస్సమమ్
ఖాదన్ సర్వాన్ జయే ద్వ్యాధీనామవాతభవాన్గదాన్.
క్షౌద్రేణ త్రిఫలాక్వాథః పీతో మేదోహర స్స్మృతః.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, తుంగగడ్డలు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికపరుగు, వాయువిళంగములు, శుద్ధిజేసిన గుగ్గిలము, వీటిని గమభా

గములుగ చూర్ణముజేసి యందొకతులమును సేవించిన సమస్త మేదోరోగంబులు నివారణ మగుటయగాక ఆమనుచేజనించిన రోగంబులు సగా నివృత్తియగు. మఱియుం కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, వీనిని సమభాగములుగ దంచి కషాయము బెట్టి యందు తేనెవైచి పుచ్చుకొనిన మేదోరోగము నశించు.

శ్లో. శీతిభూతం తథోష్ణాంబు మేదోహృత్క్షౌద్రసంయుతమ్
ఉష్ణం భక్తస్య మండం వా పిబన్కృశతనుర్భవేత్.

తా. ఉదకంబును చక్కగ కాచి చల్లార్చి యందు తగుమాత్రము తేనెవైచి త్రాగిన మేదోరోగము హరించు. మఱియు మండమును హితోష్ణంబుగత్రాగిన మేదోరోగము నశించు.

శ్లో. వాసాదళరసైర్లేప శ్శంఖచూర్ణావచూర్ణితః
బిల్వపత్రరసో వాపి గాత్రదౌర్గంధ్యనాశనః.

తా. శంఖచూర్ణమున అడ్డసరపు రసంబైనను, మారేడాకుల రసంబైనను, బోసి నూరి శరీరమునకు లేపనము జేసికొనిన చమటచేజనించిన దుర్గంధము నశించు.

శ్లో. బబ్బూలస్య దళై స్సమ్యగ్వారిణా పరిపేషితైః
గాత్ర ముద్వర్తయే త్పశ్చా ద్ధరీతక్యా సుపిష్టయా.
భూయ ఉద్వర్తనం కృత్వా పశ్చాత్స్నానం సమాచరేత్
ప్రస్వేదాన్ముచ్యతే క్షిప్రం తతస్త్వేవం సమాచరేత్.
జంబూదళార్జునతరుప్రసవైస్సకుష్ఠై
రుద్వర్తనం ప్రకురుతే ప్రతివాసరం యః
ప్రస్వేదబిందుకణికానికరానిషంగో
దుర్గంధితా వపుషి తస్య పదం దధాతి.

తా. నల్లతుమ్మాకును ఉదకముచే చక్కగ నూరి ప్రతిదినంబును శరీరమునకు లేపనముజేసికొని కరక్కాలను నుదకముచే నూరి మరల శరీరంబునకు లేపనము జేసికొని స్నానం బొనర్చుచుండినను, లేక నేరేడుచిగుళ్లు, మద్దిచిగుళ్ళు, కోష్ఠు, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి ప్రత్యహము శరీరమునకు లేపనముజేసికొని స్నానం బొనర్చుచుండినను, మిగుల చమట స్రవింపుటచే జనించిన దుర్గంధము నశించుటయగాక బలంబును సగా గలుగు.

శ్లో. త్రిఫలాతివిషా మూర్వా త్రివృచ్చిత్రకవాసకైః
నింబారగ్వధషడ్గ్రంధాసప్తపర్ణనిశాహ్వయైః.

గుడూచీంద్రయవా కృష్ణా కుష్ఠసర్షపనాగరైః
తైలమేభిస్సమం పక్వం సురసాదిరసప్లుతమ్.
పానాభ్యంజనగండూషనస్యం వస్తిషు యోజితమ్
స్థూలతాలస్యకండ్వాని జయేత్కఫకృతాన్గదాన్.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉశిరికపరుగు, అతివస, చాగవేళ్ళు, తెల్ల తెగడ, చిత్రమూలము, అడ్డసరము, వేపపట్ట, రేలపట్ట, వస, ఏడాకులరటి, పసపు, తిప్పతీగ, కొడిశపిత్తులు, పిప్పళ్ళు, కోష్ఠు, ఆవాలు, శొంఠి, వీటిని దినుసుకు ౧ తులము చొప్పున చూర్ణముజేసి, యందు వావిలాకురసము ౧౯ తులములు, తులసియాకురసము ౧౯ తులములు, నువ్వులనూనె ౧౧౪ తులములు బోసి వీటినన్నిటిని యేకముజేసి సూక్ష్మాగ్నిచే వండి తైలపక్వముగ దించుకొని పూటకు ౪ పలముచొప్పున సేవించినను, అభ్యంజనము జేసికొనినను, గండూషముజేసినను, నస్యముజేసినను, వస్తికర్మ జేసినను, స్థూలత్వము, బద్ధకము, దురద, ఈమొదలగు కఫయుక్తమగు రోగంబులు నివారణమగు. (ఇది త్రిఫలాదితైలము.)

మేదోరోగమునకు రసచికిత్స.

శ్లో. శుద్ధసూతం మృతం తామ్రం తాళం బోళం సమం సమమ్
అర్కక్షీరైర్దినం మర్ద్యం క్షౌద్రే ర్లేహ్యాం ద్విగుంజకమ్.
బడబాగ్నిరసో నామ స్థౌల్యబృందం నియచ్ఛతి
పలం క్షౌద్రం పలం తోయ మనుపానం పిబేత్సదా.

తా. శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన గంధకము, తామ్రభస్మము, శుద్ధిజేసిన హారితాళకము, శుద్ధిజేసిన రక్తబోళము, వీటినన్నిటిని సమభాగములుగ నుంచుకొని యందు జిల్లేడుపాలు బోసి ఖల్వమున ౧ దినము చక్కగ మర్దించి ౨ గురిగింజల ప్రమాణము మాత్రలుజేసి నీడన యెండించి యం దొకమాత్రను తేనెతో బుచ్చుకొని పిదప ఒకపలము ఉదకంబునకు సమముగ తేనెకలిపి పానంబొనర్చిన మేదోరోగము నివృత్తియగు. (ఇది బడబాగ్నిరసము.)

ఇట్లు మేదోరోగచికిత్స ముగిసెను.

ఉదరరోగలక్షణము.

శ్లో. రోగా స్సర్వేఽపి మందాగ్నౌ సుతరాముదరాణి చ
అజీర్ణాన్మలినై శ్చాన్నై ర్జాయంతే మలసంచయాత్.
వాతోదరం చైపజలోదరం చ ప్లీహోదరం బద్ధగుదం తథైవ.

తా. విరుద్ధపదార్థములను భుజించుటచేతను, ఇంక ననేక కారణాంతరముల చేతను, అగ్నిమాంద్యము కలుగు. ఇటుల యగ్నిమాంద్యము గలుగుటచే నానావిధరోగం

బులు జనించుటయ గాక యజీర్ణము సగా జనించు. అందుచే నుదరంబున మలసంచయము గలిగి వాతోదరము, జలోదరము, ప్లీహోదరము, బద్ధగుదములను నుదరరోగంబులు జనించు.

శ్లో. కృశత్వమాంత్రోదరవృద్ధితంద్రాపచిర్మలాధ్మానబలాగ్నిహాని.

తా. శరీరము కృశించుట, పేగులు వృద్ధియగుటచే కడుపుబెరుగుట, తంద్ర, అరుచి, మలబద్ధకము, కడుపుబ్బరము, దౌర్బల్యము, అగ్నిమాంద్యము, ఇవి గలుగుట. ఇట్టి లక్షణంబులు ఉదరరోగంబున జనించు.

శ్లో. పీతం చోదకమేవం తు తస్మాజ్జాతం జలోదరమ్.

తా. పై మందాగ్న్యాదిలక్షణంబులుగలవారు నధికముగ నీరుద్రాగుటచే జలోదరము జనించు.

శ్లో. ఉదరం సజలం యస్య వర్ధతే శ్వయధుస్తథా
హస్తపాదా కృశౌ ధూమస్స్యాజ్జలోదరలక్షణమ్.

తా. ఉదరము జలయుక్తముగ నుండుట, ఉదరము వాపుతోగూడి వృద్ధియగుచుండుట, చేతులు, కాళ్ళు, సన్నగించియుండుట, నోటినుండి ఆవిరి పైలువెడలుచుండుట, ఇట్టిలక్షణంబులు గలిగిన జలోదరమని యెఱుంగవలయు.

శ్లో. రేచనం వమనం కుర్యాత్సర్వత్ర పాచనాని చ.

తా. సర్వ ఉదరరోగంబులకును, రేచన, పాచన, వమనముల కివ్వవలయు.

ఉ ద ర రో గ చి కి త్స.

శ్లో. విశాలా శంఖినీ దంతీ త్రివృన్నీలీ ఫలత్రయమ్
నిశావిడంగకంపిల్లమూత్రేణోదరను త్పిబేత్.

తా. వెఱ్ఱిపుచ్చవేరు, గిలగచెట్టువేరు, నేలదంతివేరు, తెల్లతెగడ, నీలివేరు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, పసుపు, వాయువిళంగములు, *కంపిల్లము, వీటినెల్ల చూర్ణముగావించి యందొకతులమును గోమూత్రముతో బుచ్చుకొనిన ఉదరరోగము నివారణమగు.

శ్లో. పయసా శృంగబేరాంబుకషాయో దారువహ్నిజః
చవ్యముస్తాసముత్థో వా పేయో జఠరశాంతయే.

తా. అల్లపురసమున పాలుకలిపి కాచి త్రాగినను, లేక దేవదారు, చిత్రమూలము, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనినను, లేక చవ్యము, తుంగ

---

* కంపిల్లదేశమున జనించి కఠినముగను, నెఱ్ఱగను, నుండెడి గ్రంథ్యము.

గడ్డలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనినను, ఉదరరోగము, అగ్నిమాంద్యము ఇవి నశించు.

శ్లో. ప్లీహినః పృష్ఠదేశే తు రక్తస్రావం తు కారయేత్.

తా. ప్లీహోదరరోగులకు వీపున రక్తమును స్రవింపంజేయవలయు.

శ్లో. వామభాగే భవే త్ప్లీహా గుల్మం వదనసన్ముఖమ్.

తా. శరీర వామపార్శ్వంబున ప్లీహోదరంబును, వదనాభిముఖంబున గుల్మంబును, జనించియుండు.

శ్లో. లవణం రజనీరాజీప్రత్యేకం పలపంచకమ్
చూర్ణితం నిక్షిపేద్భాండే తక్రం శతపలోన్మితమ్.
త్రిదినం ముద్రితం రక్షేత్ పశ్చాత్పంచపలం సదా.
పీత్వా వినాశయే త్ప్లీహం త్రిసప్తాహం న సంశయః.

తా. సైంధవలవణము ౫ పలములు, పసపు ౫ పలములు, ఆవాలు, ౫ పలములు, ఇటుల వీటిని చూర్ణముజేసి యొకకుండయం దునిచి ౧౦౦ పలముల మజ్జిగ బోసి యందు పైచూర్ణమును కలిపి యాకుండమూతికి మూడుదినములు నొకబట్టచే గట్టియుంచి నాలవదినము మొదలుకొని ప్రత్యహము ౫ పలములచొప్పున ౨౧ దినము సేవించిన ప్లీహోదరములు నిస్సంశయముగ నశించు.

శ్లో. సమూలపత్ర మేరండం రుద్ధ్వా భాండే పుటే పచేత్
తత్కర్షం పలగోమూత్రం పీతం ప్లీహవినాశనమ్.

తా. ఆముదపుచెట్టు సమూలమును యొకకుండయం దునిచి చీలమన్ను లేపనముజేసి యెండించి గాఢాగ్నియం దునిచి భస్మము గావించి దానిని సాంగశీతలమున గ్రహించి ఖల్వమున చక్కగ నూరి ప్రత్యహము యొకకర్షప్రమాణమును గోమూత్రముతో త్రాగిన ప్లీహోదరము హరించు.

శ్లో. హరీతకీనాగరదేవదారుపునర్నవాఛిన్నరుహాకషాయః
సగుగ్గులుర్మూత్రయుతశ్చ పేయశ్శోఫోదరాణాం ప్రవరః ప్రయోగః.

తా. కరక్కాయలు, శొంఠి, దేవదారుపట్ట, తెల్లగలిజేరువేరు, తిప్పతీగ, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు తగుమాత్రము శుద్ధిజేసిన గుగ్గిల చూర్ణమును, గోమూత్రమును వైచి త్రాగిన శోఫోదరములు నశించు.

శ్లో. రక్తస్రావేఽర్కదుగ్ధం చ సైంధవం లేపయే త్తథా
అగ్నిదాహం చ కుర్యాద్వా ప్లీహోదరహరం పరమ్,

తా. సైంధవలవణమును జిల్లేడుపాలతో నూరి లేపనం బొనర్చినను, లేక రక్షలు వేసినను, రక్తము స్రవించెడి ప్లీహోదరము నివారణమగు.

శ్లో. అంబుపానం దివాస్వాపం గుర్వభిష్యందిభోజనమ్
వ్యాయామం చాశ్వయానం చ జఠరీ పరివర్జయేత్.

తా. మిగుల నుదకపానం బొనర్చుట, పగలు నిద్రించుట, గురుత్వము గలపదార్థములు, జిగటగ నుండుపదార్థములు, వీటిని భుజించుట, మిగుల సంచరించుట, అశ్వం బునెక్కుట, వీటిని ఉదరరోగపీడితులు నివర్తింపవలయు.

శ్లో. సాముద్రశుక్తికాక్షారో యవక్షార స్ససైంధవః
గోదధ్నా సంప్రయుజ్యేత సర్వోదరవినాశనః.

తా. సముద్రపు గవ్వచిప్పలభస్మము, యవక్షారము, సైంధవలవణము వీటిని సమభాగములుగ చూర్ణము జేసి ఆవుపెరుగుతో బుచ్చుకొనిన సమస్త ఉదరరోగంబులు హరించు.

శ్లో. మూత్రాణ్యష్టావుదరిణాం పానే సేకే ప్రయోజయేత్
పిప్పలీవర్ధమానం వా పయసైవ ప్రయోజయేత్.

తా. ఆవు, మేక, నరుడు, గుఱ్ఱము, గాడిదె, మహిషము, ఒంటె, ఏనుగ వీటి మూత్రంబులను త్రాగుటయ గాక సేకము సగా చేసికొనినను, వర్ధమానపిప్పలిని పాల యుక్తముగ జేసి కాచి త్రాగినను, ఉదరరోగములు నశించు.

శ్లో. ఉష్ట్రీక్షీరం పిబే జ్జీర్ణే నిరన్నో జఠరామయీ
పక్షం మాసమృతుం వాపి నచ పానీయ మాచరేత్.

తా. ఉదరరోగపీడితు లొకమాసంబైనను, పక్షంబైనను, రెండుమాసంబులైనను, అన్నపానాదులను వర్జించి యొంటెపాలను ద్రాగుచుండిన ఉదరరోగము నశించు.

శ్లో. స్నేహస్వేదవిరేకాదివిధేయం ప్లీహరోగిణామ్.

తా. విరేచనమునకు బుచ్చుకొనుట, స్నిగ్ధోపచారంబులం జేయించికొనుట, చమటపడియునటులంజేయుట, వీటిచే ప్లీహోదరము శాంతిజెందు.

శ్లో. వామబాహౌ చ మోక్తవ్యా కూర్పరాభ్యంతరేసిరా
విధ్యేత్ప్లీహవినాశాయ యకృన్నాశాయ దక్షిణే.

తా. ప్లీహోదరరోగముగలవారి యెడమచెయ్యియొక్క మోచేతియందలి సిరను యకృద్రోగముగలవారి కుడిచేతియొక్క మోచేతియందలి సిరను, శస్త్రముచే బొడిచి రక్తమును స్రవింపంజేసిన నవి నశించు.

శ్లో. అర్కపత్రం సలవణమంతర్ధూమం విపాచయేత్
మస్తునా తం పిబే త్క్షారం ప్లీహోదరహరం పరమ్.

తా. జిల్లేడాకులు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ నొకకుండయం దునిచి శీలమన్ను లేపనము జేసి గాఢాగ్నిచే భస్మము గావించి యాభస్మంబును దేహతత్త్వము నెఱింగి పెరుగుమీది మీగడతో ఒకవరహాయెత్తునైనను, లేక ౨ వరహాల యెత్తునైనను, బుచ్చుకొనిన ప్లీహోదరము నశించు.

శ్లో. లవణం రాజికాచూర్ణం సమం గోమూత్రమిశ్రితమ్
త్రిశాణం హంతి పీతం చేద్యకృత్ప్లీహోదరాణ్యపి.

తా. సైంధవలవణము, ఆవాలు, వీటిని సమభాగములుగ చూర్ణముచేసి మూడు శాణములయెత్తు గోమూత్రముతో బుచ్చుకొనిన యకృత్ప్లీహోదరములు హరించు.

శ్లో. పాతవ్యో యుక్తితః క్షారః క్షీరేణోదధిశుక్తిజః
పయసా వా ప్రయోక్తవ్యాః పిప్పల్యః ప్లీహనాశనః.

తా. సముద్రపుగవ్వ చిప్పలను కాల్చి చక్కగ భస్మము గావించి దీనినిజేసి ౪ గురిగింజలప్రమాణమునకు మించకుండునటుల పాలలో కలిపి త్రాగినను, లేక పిప్పలి చూర్ణమును పాలలో గలిపి త్రాగినను, ప్లీహోదరము నివారణమగు.

శ్లో. భల్లాతకాభయా జాజీ గుడైశ్చ కృతమోదకః
సప్తరాత్రాం నిహంత్యేషః ప్లీహాన మతిదారుణమ్.

తా. పాతబెల్లమును పాకముబెట్టి అందు శుద్ధిజేసిన జీడిగింజలు, కరక్కాయలు, జీలకఱ్ఱ, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి వైచి నెల్లికాయంత లడ్డుకములు ౭ దినంబులు భక్షించిన మిగుల భయంకరమగు ప్లీహోదరము నివృత్తియగు.

శ్లో. లశునం పిప్పలీమూల మభయాం చైవ భక్షయేత్
పిబే ద్గోమూత్రగండూషం ప్లీహరోగవిముక్తయే.

తా. తెల్లగడ్డలు, మోడి, కరక్కాయలు, వీటిని సమభాగములుగ చూర్ణము జేసి యందొకతులమును భక్షించి పిదప గుటికెడు గోమూత్రమును త్రాగిన ప్లీహోదరము నశించు.

శ్లో. య స్సప్తరాత్రం విలిపే త్సుధాయాః
క్షీరేణ చూర్ణం మృదితం కణాయాః
లిహ్యాత్ప్రికామం మధురం చ భుక్తే
తస్యోదరవ్యాధిరుపైతి శాంతిమ్.

తా. పిప్పళ్ళను చూర్ణముగావించి యందు తగుమాత్రముగ బొంతజెముడుపాలు బోసి నూరి ౭ దినములు ప్లీహోదరములకు లేపనము జేయుటయగాక పిప్పళ్ళను బొంతజెముడుపాలచే ఖల్వమున మాత్రపక్వముగ మర్దించి శనగలంత మాత్రలుజేసి నీడన యెండించి యం దొకమాత్రను ప్రత్యహము భక్షింపుచుండిన, ఉదరరోగములు నివారణమగు. ఇందుకు పథ్యము:—పులుసు, కారము, పీటిని వర్జించి మధురపదార్థము లను భుజింపవలయును.

శ్లో. ఏరండతైలం దశమూలమిశ్రం
గోమూత్రయుక్తం త్రిఫలారజో వా
నిహంతి వాతోదరశోఫశూలం
క్వాథ స్సమూత్రో దశమూలజ శ్చ.

తా. దశమూలములను చూర్ణముజేసి యం దాముదము కలిపి చక్కగ కాచి ప్రతిదినము నొకతులము సేవించినను, లేక కరక్కాయలు, తానికాయలు, ఉశిరిక వరుగు వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యం దొకతులమును గోమూత్రంబున కలిపి పుచ్చుకొనినను, దశమూలములకషాయంబున గోమూత్రమును కలిపి పుచ్చుకొని నను, వాతోదరము, వాపు, శూల, ఇవి హరించు.

శ్లో. ద్వే పంచమూల్యౌ త్రివృతానికుంభే
సప్తలం చిత్రకశిగ్రుమూలమ్
కురంటబీజం త్రిఫలాం గుడూచీ
మేరండమూలం మదయంతికాం చ.
పాఠాంసభార్గింసునిషణ్ణంసునీలాంసరోహిషాయాస్యకుచేలికాంచ
పృథక్సమాహృత్య పలం జలస్య ద్రోణే పచే త్తచ్చరణాంశశేషమ్.
ఘృతం హి పక్వం సకషాయయుక్తం నిహంతి పీతం సకలోదరాణి.

తా. దశమూలములు, తెల్లతెగడ, నేలదంతివేరు, సంబరేణు, చిత్రమూలము, మునగవేరుపట్ట, తెల్లగోరింటవిత్తులు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, తిప్పతీగ, ఆముదపువేరు, మల్లెవేరు, అగరుశొంఠి, గంటుభారంగి, పిప్పళ్లు, నల్లగుంట గలగరాకు, కామంచిగడ్డి, దురదగొండివేరు, ఇవి దినుసొకటింటికి, ఒకపలము చొప్పున దంచి యందు ద్రోణప్రమాణము ఉదకము బోసి చతుర్థాంశముగ కషాయము కాచి వడియగట్టుకొని యందు ౨౫౬ పలముల నెయ్యిబోసి కషాయ మిగురువరకు సూక్ష్మాగ్నిచే వండి యాఘృతమును ప్రతిదిన మొకతులము సేవించిన ఉదరరోగంబు లన్నియును నశించు. (ఇది సర్వోదర దశమూలఘృతము.)

శ్లో. వాతోదరీ పిబే త్తక్రం పిప్పలీలవణాన్వితమ్
శర్కరామరిచోపేతం స్వాదుపిత్తోదరీ పిబేత్.

యవాని సైంధవాజాజీవ్యోషయుక్తం కఫోదరీ
సన్నిపాతోదరీ తక్రం త్రికటుక్షారసైంధవైః.

తా. వాతోదరముగలవారు పిప్పళ్లు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు పుల్లని మజ్జిగకలిపి త్రాగవలయు. పిత్తోదరముగలవారు మిరియాలను చూర్ణముజేసి అందు శర్కర, తియ్యనిమజ్జిగ కలిపి త్రాగవలయు. శ్లేష్మము చేజనించిన యుదరరోగముగలవారు ఓమము, సైంధవలవణము, జీలకఱ్ఱ, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి తియ్యనిమజ్జిగలో కలిపి పానము సేయనలయు. సన్నిపాతోదరముగలవారు శొంఠి, పిప్పలి, మిరియాలు, యవక్షారము, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తియ్యని మజ్జిగకలిపి త్రాగవలయు. ఇట్లొనర్చిన నాయుదరరోగములు నశించు.

శ్లో. పునర్నవానింబపటోలశుంఠీ
తిక్తామృతా దార్వ్యభయా కషాయః
సర్వాంగశోఫోదరకాసశూల
శ్వాసాన్వితం పాండుగదం నిహంతి.

తా. తెల్లగలిజేరువేరు, వేపపట్ట, చేదుపొట్ల, శొంఠి, నేలవేము, తిప్పతీగ, మానిపసుపు, కరక్కాయలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన సర్వాంగశోఫ, ఉదరరోగములు, కాసశ్వాసలు, శూల పాండువు, ఇవియన్నియు హరించు. (ఇది పునర్నవాదికషాయము.)

ఉదరరోగమునకు రసచికిత్స.

శ్లో. సూతభస్మం వంగభస్మం పలైకైకం ప్రయోజయేత్
మృతం తామ్రం గంధకం చ ప్రత్యేకం చ పలం పలమ్.
అర్కక్షీరై ర్దినం మర్ద్యం సర్వం తద్గోలకీకృతమ్.
రుద్ధ్వా తద్భూధరే పక్త్వా పుటైకేన సముద్ధరేత్.
ఏష వంగేశ్వరో నామ ప్లీహగుల్మోదరం జయేత్
ఘృతై ర్గుంజాద్వయో లేహ్యో నిష్క శ్వేతపునర్నవైః.

తా. పాదరసభస్మము, వంగభస్మము, తామ్రభస్మము, శుద్ధిజేసిన గంధకము, ఇవి దినుసొకటింటికి ఒక్కొకపలముచొప్పున ఖల్వమునం దునిచి జిల్లేడుపాలచే నొకదినము చక్కగ మర్దించి బిళ్లజేసి మూకుడుయం దునిచి దానిని మఱియొకమూకుడుచే మూసి చీలమన్నులేపనముజేసి యెండించి భూదరయంత్రంబున పుటమువేసి దానిని సాంగశీతలమున గ్రహించి రెండుగురిగింజలయెత్తు ఔషధమును ౧ వరహాయెత్తు తెల్ల

గలిజేరువేళ్ళ చూర్ణముతోడను, తగుమాత్రము నెయ్యితోడను, కలిపి సేవించిన ప్లీహము, గుల్మము, ఉదరరోగము, ఇవి నివారణమగు. (ఇది వంగేశ్వరరసము.)

శ్లో. రసగంధకతామ్రాణి లోహమభ్రం వషం తథా
టంకణం సర్జికాక్షారం దరదం చ కపర్దికమ్.
అర్కక్షీరేణ ఖల్వేచ వజ్రక్షీరేణ భావయేత్
నిర్గుండీభృంగరాజేన చార్ద్రద్రావేణ భావయేత్.
గుల్మే జలోదరే రోగే శోఫే పాండుక్షయే తథా
శూలే విషూచికాయాం చ అనుపానైః ప్రయోజయేత్.
త్రైలోక్యాడంబరో నామ కథితో రోగశాంతయే
వల్లమాత్రప్రమాణేన త్రిస్సప్తాహం ప్రదాపయేత్.

తా. శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన గంధకము, తామ్రభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము, శుద్ధిజేసిన వసనాభి, శుద్ధిజేసిన వెలిగారము, సర్జక్షారము, శుద్ధిజేసిన ఇంగిలీకము, గవ్వలభస్మము, వీటిని సమభాగములుగ నుంచుకొని, జిల్లేడు పాలచే నొకదినంబును, బొంతజెముడుపాలచే నొకదినంబును, వావిలియాకురసముచే నొకదినంబును, గుంటగలగరాకురసముచే నొకదినంబును, అల్లపురసముచే నొకదినంబును, ఖల్వమున క్రమముగ మర్దించి భావనజేసి వల్లప్రమాణము మాత్రలు గావించి నీడన యెండించి యుక్తానుపానముతో పూటకు రెండుమాత్రలుచొప్పున * ఇరువదియొక దినము పుచ్చుకొనిన గుల్మము, జలోదరము, వాపులు, పాండువ్యాధులు, క్షయము, శూల, విషూచి, ఇవియన్నియును నివృత్తియగు. (ఇది త్రైలోక్యాడంబరరసము.)

వాక్యమ్. అత్రోదయమార్తాండో దేయః.

తా. మఱియును నీరోగంబునకు ఉదయమార్తాండరసమును సగా ప్రయోగింపందగు.

ఇట్లు ఉదరరోగ చికిత్స ముగిసెను.

† శోఫలక్షణము.

శ్లో. సగౌరవం స్యాదనవస్థితత్వం సోత్సేధమూష్మా చ సిరాతనుత్వమ్
సరోమహర్షాంగవివర్ణతాచసామాన్యలింగంశ్వయథోః ప్రదిష్టమ్.

తా. దేహము జడత్వముగలిగియుండుట, స్వస్థచిత్తము లేకుండుట, శరీరమాన్నత్యము గలిగియుండుట, ఉష్ణముగనుండుట, నరములు సన్నగించి శరీరమునం దగు

---

* ౨౧ దినంబులలో జాడ్యము కుదరకుండెనేని రోగము నివృత్తియగువరకు పుచ్చుకొనవలయును. † వాపు.

బడుచుండుట, నగుర్పాటు కలిగియుండుట, వివర్ణముగనుండుట, ఇవి శోఫోదరమునకు సామాన్యలక్షణంబులని ఎఱుంగవలయు.

శ్లో. యో మధ్యదేశే శ్వయథు స్సకష్ట స్సర్వగశ్చ యః
అర్ధాంగేరిష్టభూతస్స్యాద్యశ్చోర్ధ్వం ప్రతిసర్పతి.

తా. శరీర మధ్యభాగంబుననైనను, సర్వాంగములయందైనను శోఫగలిగియుండిన నది కష్టసాధ్యంబనియు, శరీరార్ధభాగంబున శోఫ జనించి ఊర్ధ్వముఖంబుగ వ్యాపించియుండిన నసాధ్యంబనియు, ఎఱుంగవలయు.

శ్లో. శ్వాసో పిపాసాఛర్దిశ్చ దౌర్బల్యం జ్వరఏవ చ
యస్య చాన్నేరుచి ర్నాస్తి శ్వయథుం తం విసర్జయేత్.

తా. శ్వాసము, దాహము, వాంతి, దౌర్బల్యము, జ్వరము, అన్నద్వేషము, ఇట్టి లక్షణంబులతో గూడిన శోఫరోగి జీవించుట దుర్లభంబుగాన నట్టిరోగికి చికిత్స జేయంజనదు.

శ్లో. అనన్యోపద్రవకృత శ్శోఫః పాదసముత్థితః
పురుషం హంతి నారీం తు ముఖజో గుహ్యజ స్తథా.

తా. పురుషునికి జ్వరాద్యుపద్రవంబులు లేక నిర్హేతుకంబుగ వాపు పాదములయం దారంభించి ఊర్ధ్వశరీరంబున వ్యాపించినను, స్త్రీలకు నిర్హేతుకంబుగ వాపు ముఖమునం దారంభించి అధోభాగంబున వ్యాపించినను, వీరిరువురికిని గుహ్యస్థానంబునందు వాపు నిర్హేతుకంబుగ నారంభించి సర్వాంగములయందు వ్యాపించినను, మరణము సిద్ధించునని ఎఱుంగవలయు.

శ్లో. (అన్యచ్చ) స్త్రీణాం తు ముఖజ శ్శోఫః పుంసాం పాదగత స్తథా
అసాధ్యౌ తౌ విజానీయా చ్ఛోఫినౌ పరివర్జయేత్.

తా. స్త్రీలకు ముఖమునందును, పురుషులకు పాదములయందును, శోఫకలిగియుండిన నారోగము కుదురుట దుర్లభము గాన నట్టివారిని వర్జింపవలయు.

శోఫచికిత్స.

శ్లో. దారుగుగ్గులుశుంఠీనాం కల్కో మూత్రేణ శోఫజిత్
గోమూత్రస్య ప్రయోగో వా క్షీరం శ్వయథునాశనః.

తా. దేవదారుపట్ట, గుగ్గిలము, శొంఠి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తగుమాత్రముగ గోమూత్రము కలిపి త్రాగినను, లేక గోమూత్రమునుమాత్రము త్రాగినను, లేక ఉదరరోగమునకు జెప్పంబడియుండెడు పునర్నవాది కషాయంబును పుచ్చుకొనినను, శోఫలు నశించు.

శ్లో. కృష్ణాగ్ని విశ్వఘునజీరకకంటకారి
పాఠానిశాకరికణామగథాజటానామ్
చూర్ణం కవోష్ణసలిలై రవలోడ్య పీతం
నాతః పరం శ్వయథురోగహరం నరాణామ్.

తా. వావిలివిత్తులు, చిత్రమూలము, శొంఠి, తుంగగడ్డలు, జీలకఱ్ఱ, వాకుడు వేరు, అగరుశొంఠి, పసపు, గజపిప్పలి, పిప్పళ్లు, జటామాంసి వీటిని సమభాగములుగ చూర్ణముగావించి యందొకతులమును కించిదుష్ణం బగునుదకముతో బుచ్చుకొనిన శోఫలు నివారణమగు. ఈ శోఫరోగములను నివృత్తిజేయుంటకిది శ్రేష్ఠంబైన క్రియగా నున్నయది.

శ్లో. త్రిఫలాక్వాథపానం హి మహిషీసర్పిషా సహ
హంతి శోఫం ప్రమేహం చ నాడీవ్రణభగందరమ్.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉశిరికపరుగు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు బఱ్ఱెనెయ్యి కలిపిత్రాగిన శోఫలు, ప్రమేహములు, నాడీ వ్రణములు, భగందరములు, ఇవియన్నియును నివారణమగు.

శ్లో. న్యగ్రోధోదుంబరాశ్వత్థప్లక్షవేదసవల్కలైః
ససర్పిష్కైః ప్రలేపస్స్యాచ్ఛోఫనివారణఃపరః.

తా. మఱ్ఱి, అత్తి, రావి, జువ్వి, ప్రబ్బలి, వీటిపట్టలను సమభాగములుగ నూరి యందు నెయ్యికలిపి శరీరమునకు లేపనముజేసికొనిన శోఫరోగము నివృత్తియగు.

శ్లో. గోధూమకణికాయుక్తం నిర్గుండీపత్రచూర్ణకమ్
హోలికాతిలతైలేన యుక్త్వా శోఫవినాశినీ.

తా. గోధుమపిండిలో వావిలాకుచూర్ణమును గలిపి యందు తగుమాత్రముగ నుదకంబు వైచి నువ్వులనూనెచే రొట్టెలుగాల్చి భక్షించిన శోఫలు హరించు.

శ్లో. పునర్నవాదారుశుంఠీ సిద్ధార్థశిగ్రుమేవ చ
పిష్ట్వా చైవారనాళేన ప్రలేప స్సర్వశోఫజిత్.

తా. తెల్లగలిజేరువేరు, దేవదారుపట్ట, శొంఠి, తెల్లావాలు, మునగపట్ట, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి కలిలో కలిపి శరీరమునకు లేపనముజేసికొనిన సమస్త శోఫలు హరించు.

శ్లో. పునర్నవాగ్నినిర్గుండీవలితైరండజైర్ద్రుమైః
సహాచరై ర్జలం తప్తం తత్స్వేద శ్శోఫహా మతః.

తా. తెల్లగలిజేరువేరు, చిత్రమూలము, వావిలాకు, గుగ్గిలము, ఆముదపాకు, గోరింటవిత్తులు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యుష్ణోదకంబున వైచి కాచి

శరీరమునకు యొత్తడము వేసినను, చమటపడియుండుటల ఆవిరిపట్టినను, సమస్తశోఫలు నశించు.

శ్లో. కుటజార్క శిరీషాణాం విదళై రండనింబజైః
పత్రైర్యుక్తం జలం తప్తం తత్స్వేదో దృష్టశోఫహృత్.

తా. కొడిశపాకులు, జిల్లేడాకులు, దిరిశనపాకులు, నల్ల తెగడాకులు, ఆముద పాకులు, వేపాకు, వీటిని సమభాగములుగ నుదకంబున వైచి కాచి కించిదుష్ణముగ కాపడము వేసినను, లేక ఆవిరిపట్టినను, దుష్టశోఫలు హరించు.

శ్లో. ఆర్ద్రికస్స్వరసః పీతః పురాణగుడమిశ్రితః
అజాక్షీరాశినాం శీఘ్రం సర్వశోఫహరో భవేత్.

తా. అల్లపుస్వరసమున పాతబెల్లము కలిపిత్రాగినను, మేకపాలు పానంబొనర్చి నను, సమస్తశోఫలు హరించు.

శ్లో. సింహాస్యామృతభంటాకీ క్వాథం కృత్వా సమాక్షికమ్
కృచ్ఛ్రశోఫం జయే జ్జంతుం కాసం శ్వాసం జ్వరం వమిమ్.

తా. అడ్డసరము, తిప్పతీగ, వాకుడువేరు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు తగుమాత్రము తేనె కలిపి త్రాగిన మూత్రకృచ్ఛ్రము, శోఫ, జంతు రోగము, శ్వాసకాసలు, జ్వరము, వాంతి, ఇవి నశించు.

శ్లో. శేక స్తథార్కవర్షాభూనింబక్వాథేన శోఫజిత్
గోమూత్రేణాథ కుర్వీత సుఖోష్ణేనావసేచనమ్.

తా. జిల్లేడువేరు, తెల్లగలిజేరువేరు, వేపపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి శరీరమునకు యొత్తడము వేసినను, లేక గోమూత్రమును కించిదుష్ణము జేసి కాపడము వేసినను, శోఫలు నివారణమగు.

శ్లో. కృష్ణాపురాణపిణ్యాకం శిగ్రుత్వసిగతాతసీ
ప్రలేపోస్మర్ధనేయుంజాత్సుఖోష్ణామూత్రకల్కితాః.

తా. మిరియాలు, పాతగానుగపిండి, మునగపట్ట, నల్లఅగసిపట్ట, వీటిని సమభాగములుగ గోమూత్రముచే నూరి యుడికించి కించిదుష్ణముగ శరీరమునకు లేపనము జేసిన శోఫలు నివృత్తియగు.

శ్లో. బిల్వపత్రరసః పీతశ్శోషణశ్శ్వయథౌ రుజీ
విట్సంగే చైవదుర్నామ్నివిషూచ్యాం కామిలాస్వపి.

తా. మారేడాకులను దంచి రసముదీసి యారసమును ౨ తులములు త్రాగిన శోఫలు, మలబద్ధకము, మూలవ్యాధి, విషూచి, కామిలలు, హరించు.

శ్లో. బీజపూరజటాహింస్రా దేవదారుమహౌషధమ్
రాస్నాగ్నిమంథలేపోఽయం వాతశోఫవినాశనః.

తా. మాదీఫలపుపట్ట, జటామాంసి, నల్లయుప్పివేరు, దేవదారుపట్ట, శొంఠి, సన్నరాష్టకము, తక్కలిపట్ట, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి వాతశోఫలకు లేపనముజేసిన నవి నశించు.

శ్లో. హింగూలం జయపాలం చ మరీచం టంకణం కణా
సమ్మర్ద్య వల్లస్సఘృత స్సర్వశోఫహరః పరః.

తా. శుద్ధిజేసిన ఇంగిలీకము, శుద్ధిజేసిన నేపాళములు, మిరియాలు, శుద్ధిజేసిన వెలిగారము, పిప్పళ్ళు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి ఖల్వమున చక్కగ మర్దించి వల్లప్రమాణము నేతితో సేవించిన శోఫలు నశించు. (ఇది శోఫారిరసము.)

శ్లో. దేయో హ్యుదయమార్తండస్త్రైలోక్యాడంబరోఽథవా
అగ్నికుమారకోవాత్ర దేయ శ్శోఫవినాశనః.

తా. నేనిం దుదహరించియుండెడి ఉదయమార్తాండరసము, త్రైలోక్యాడంబరరసము, అగ్నికుమారకరసము, వీటిలో దేనినైననుసేవించిన శోఫలు నివృత్తియగు.

శ్లో. భల్లాతకభవే శోథే సతిలా కృష్ణమృత్తికా
నవనీతతిలై శ్లేపోఽథవా దుగ్ధం తిలాన్వితమ్.

తా. నువ్వులు, నల్లమన్ను, వీటిని నుదకముచేనూరి లేపనముజేసినను, లేక వెన్న, నువ్వులు, వీటిని నూరి లేపనముజేసినను, లేక పాలు, నువ్వులు, వీటిని నూరి లేపనము జేసినను, జీడిగింజలచే జనించినశోఫ హరించు.

శ్లో. విభీతకానాం ఫల మధ్యలేప స్సర్వేషు దాహార్తిహరః ప్రశస్తః
యష్ట్యాహ్వయముస్తై స్సకపిత్థపత్రై స్సచందనై స్తత్స్ఫిటికాసులేపః.

తా. తానికాయలలోనిపప్పును నుదకముచే నూరి లేపనముజేసిన జీడిగింజలచే జనించి తాపముతోగూడిన శోఫలు హరించు. మఱియు అతిమధురము, తుంగగడ్డలు, వెలగాకు, శ్రీగంధము, వీటిని నుదకముచే నూరి లేపనముజేసిన జీడిగింజల దోషముచే జనించిన శోఫయుక్తమగు బొబ్బలు నశించు.

శ్లో. పిష్టాన్నముష్ణం లవణాని మద్యం
మృదం దివాస్వప్నమజాంగలం చ
పయోగుడం తైలమథో గురూణి
శోఫం జిఘాంసుః పరివర్జయేత.

తా. పిండితోజేయబడిన పదార్థములు, ఉష్ణపదార్థములు, కారము, ఉప్పు, మృత్తిక, గ్రామ్యమాంసములు, గురుద్రవ్యములు, బెల్లము, వీటిని భక్షించుట, కల్లు,

పాలు, నూనె, మద్యము, వీటిని పానంబొనర్చుట, పగలు నిద్రించుట, ఈ మొదలగు వాటిని శోథరోగపీడితులు వర్జింపవలయు.

ఇట్లు శోఫరోగచికిత్స ముగిసెను.

అండవృద్ధిలక్షణము.

శ్లో. క్రుద్ధోఽనూర్ధ్వగతిర్వాయుశ్శోథశూలకరశ్చరన్
ముష్కౌ వంక్షణతః ప్రాప్య ఫలకోశాభివాహినీమ్.
ప్రపీడ్య ధమనీం వృద్ధిం కరోతి ఫలకోశయోః.

తా. అన్నపానాదివైషమ్యములచే నధోముఖంబుగ సంచరించెడివాయువు దుష్టంబై పొత్తికడుపునందు వ్యాపించి యందు శూలను, వాపును జనింపంజేసి పిదప గజ్జలమూలముగ వృషణకోశములయందు వ్యాపించి యందలినాడులకు వ్యథను గలుగంజేసి వృషణములయందలి విత్తులలో నొకటినైనను, రెంటినైనను వృద్ధిజేయుచున్నయది.

శ్లో. మూత్రాంత్రజావప్యనిలాద్ధే తుభేదస్తు కేవలః.

తా. మూత్రదోషముచేతను, ఆంత్రవృద్ధిచేతను, గలిగెడి అండవృద్ధికి వాతము ప్రధానంబుగనుండినను, వేరే మఱికొన్నికారణంబులును గలవు.

శ్లో. అంత్రవృద్ధిరసాధ్యోఽయం వాతవృద్ధిసమాకృతిః.

తా. మఱియు ఆంత్రవృద్ధిచే గలిగిన అండవృద్ధియు, వాతదోషముచే జనించిన అండవృద్ధియు, అసాధ్యములని ఎఱుంగవలయు.

అండవృద్ధిచికిత్స.

శ్లో. రాస్నాయష్ట్యమృతైరండపటోలం రేణుకా బలా
వృషస్యాత్క్వథితో వృద్ధిం హన్యా చ్చిత్రకతైలవాన్.

తా. సన్నరాష్ట్రకము, అతిమధురము, తిప్పతీగ, ఆముదపువేరు, చేదుపొట్ల, గోరింట, చిట్టాముట్టి, అడ్డసరము, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు చిత్రమూలచూర్ణము, చిట్టాముదము, తగుమాత్రముగ కలిపి త్రాగిన ఆంత్రవృద్ధి నశించు.

శ్లో. తైల మేరండజం పీత్వా బలాసిద్ధపయోన్వితమ్
ఆధ్మానశూలోపచితామంత్రవృద్ధిం జయేన్నరః.

తా. చిట్టాముట్టివేళ్ళ కషాయంబున ఆముదము, పాలు, కలిపిత్రాగిన ఆధ్మానశూల, ఆంత్రవృద్ధి, ఇవి నశించు.

శ్లో. శంఖోపరిచ కర్ణాంతే త్యక్త్వా సేవనిమాదరాత్
వ్యత్యాసాద్వా సిరాం విద్ధ్యేదంత్రవృద్ధినివృత్తయే.

తా. ఎడమప్రక్కయండము వృద్ధియయ్యెనేని కుడిప్రక్కయందును, కుడిప్రక్కయండము వృద్ధియయ్యెనేని నెడమప్రక్కయందును, కర్ణమూలనులయందలి నాడిని పొడిచి రక్తమును స్రవింపంజేయవలయు.

శ్లో. కర్ణకోశస్య మధ్యే తు రక్తాం నిర్హారయేచ్ఛిరామ్
ఉభాభ్యాం ద్వే సిరే వేధ్యే త్తేన వా తత్సుఖం భవేత్.

తా. ఇరుపార్శ్వములయందును అండములు వృద్ధియై యుండిన రెండు కర్ణమూలములయందలి నాడులను పొడిచి రక్తమును స్రవింపంజేయవలయు.

శ్లో. అజాజీహపుషా కుష్టం గోమయం బదరాన్వితమ్
కాంజికేన తు సంపిష్టం కుర్యాద్వర్ధ్మప్రలేపనమ్.

తా. జీలకఱ్ఱ, పెద్దసోపు, కోష్ఠు, ఆవుపేడ, రేగుపండు, వీటిని సమభాగములుగ కలితో నూరి అండములకు లేపనముజేసిన వర్ధ్మయను అండవృద్ధి నశించు.

శ్లో. లాక్షా కరంజబీజం చ శుంఠీదారుసగైరికమ్
కుందరం చ సమం కృత్వా చూర్ణయేన్మతిమాన్భిషక్.
కాంజికేన తు సంపేష్య స్తథా శ్వయథునాశనః.

తా. లక్క, కానుగవిత్తులు, శొంఠి, దేవదారుపట్ట, కావిరాయి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికి సమముగ కుందురుగడ్డివేళ్లను చూర్ణముజేసి కలిపి కలితో నుడికించి కించిదుష్ణముగ లేపనముజేసిన ఆంత్రవృద్ధి, వాపు, ఇవి నివారణమగు.

శ్లో. ఆర్ద్రికస్య రసః క్షౌద్రయుక్తో వృషణవాతజిత్.

తా. అల్లపురసమునకు సమముగ తేనె కలిపి త్రాగిన అండవాయువు నశించు.

శ్లో. ఫలత్రికోద్భవం క్వాథం గోమూత్రేణైవ పాచయేత్
వాతశ్లేష్మకృతం హంతి శోఫం వృషణసంభవమ్.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, వీటిని సమభాగములుగ దంచి గోమూత్రముచే కషాయముబెట్టి త్రాగిన శ్లేష్మముచే జనించిన వృషణశోఫలు హరించు.

శ్లో. రాస్నామృతా బలాయష్టీ గోకంటైరండజశ్శృతః
ఏరండతైలసంయుక్తో వృద్ధిమంత్రభవాం జయేత్.

తా. సన్నరాష్టకము, తిప్పతీగ, చిట్టాముట్టివేరు, అతిమధురము, పల్లేరుకాయ లు, ఆముదపువేరు, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి అం దాముదము కలిపి త్రా గిన ఆంత్రవృద్ధి హరించు.

శ్లో. గుగ్గులుంరుబుతైలం వా గోమూత్రేణ పిబే న్నః
ఆంత్రవృద్ధిం నిహంత్యాశు చిరకాలానుబంధినీః

తా. శుద్ధిజేసిన గుగ్గిలచూర్ణంబునైనను, ఆముదమునైనను, గోమూత్రమున కలిపి త్రాగిన దీర్ఘకాలముగ బాధింపుచుండెడి అండవృద్ధి నశించు.

శ్లో. సక్షీరం వా పిబేత్తైలం మాంసమేరండసంభవమ్
తైలం నారాయణం యోజ్యం పానాభ్యంజనవస్తిషు.

తా. ఆవుపాలయం దాముదము కలిపి పుచ్చుకొనినను, లేక ఆముదపుపప్పును నూరి ఆవుపాలలో కలిపి పుచ్చుకొనినను, లేక నారాయణతైలమును పానము, అభ్యం జనము, సేయుటయే గాక దానిచే వస్తికర్మజేసినను, అండవాయువులు నివారణమగు.

శ్లో. పంచవల్కలకల్కేన సఘృతేన ప్రలేపనమ్.

తా. పంచవల్కంబులు (అనగా మఱ్ఱి, రావి, అత్తి, జువ్వి, మామిడి, లేక వేప) వీటిపట్టలను దంచి రసముదీసి యందు నెయ్యికలిపి సుఖోష్ణముగ అండములకు లేపనముజేసిన అండవృద్ధి నివారణమగు.

శ్లో. పునర్నవామృతాదారుసక్షారలవణత్రయమ్
కుష్టం శఠీవచాముస్తారాస్నాకట్ఫలపుష్కరమ్.
యవానిహపుషాహింగుసతాహ్వాచాజమోదకః
విడంగాతివిషాయష్టీ పంచకోలకసంయుతైః.
ఏతైః కల్కసమై రక్తైః స్తైలప్రస్థే విపాచయేత్
గోమూత్రం ద్విగుణం దేయం కాంజికం చ తథైవ చ
పునర్నవాద్యమేతత్తు వస్త్రాపాదే తథోత్తమమ్
కట్యూరుపృష్టమేఢ్రేషు కుక్షౌ చ వృషణాశ్రితమ్.
కఫవాతోద్భవం శూలమంత్రవృద్ధివినాశనమ్.

తా. తెల్లగలిజేరువేరు, తిప్పతీగ, దేవదారుపట్ట, యవక్షారము, సర్జక్షారము. వెలిగారక్షారము, ఉప్పు, బిడాలవణము, నల్లఉప్పు, సైంధవలవణము, కాచలవణము, కోష్ఠు, కచ్చూరములు, వస, తుంగగడ్డలు, సన్నరాష్టకము, కాయఫలపుపట్ట, తామర గడ్డలు, ఓమము, పెద్దసోపు, ఇంగువ, పిల్లపీచరవేళ్ళు, అజామోదము, వాయువిళంగ ములు, అతివస, అతిమధురము, శొంఠి, పిప్పలి, మిరియాలు, చవ్యము, చిత్రమూలము,

వీటిని సమభాగములుగ చూర్ణంబొనర్చి దీనికిసమముగ తానికాయలబెరడు చూర్ణమును కలిపి యం దుదకముబోసి కల్కముజేసి పిదప యందు నువ్వులనూనె ఒకపడి వైచి వీటికన్నిటికి రెండింతలు గోమూత్రము, కలి, బోసి మైనపక్వముగ తైలముకాచి ప్రాతస్సాయంకాలములయం దొక్కొక పలముచొప్పున సేవించుటయే గాక వస్తికర్మ సగా జేసిన అండవాయువులు, నడుమునొప్పులు, తొడలు, పీపు, శిశ్నము, కడుపు, వృషణములు, వీటిని నాశ్రయించి వాతకఫములచే జనించిన శూలలు, ఆంత్రవృద్ధి, ఇవియన్నియు నశించు.

శ్లో. అంగుష్ఠమధ్యత్వక్ఛిత్వా దహేదంగవిపర్యయమ్.

తా. పాదముల బొటనవ్రేలి అధోభాగంబునందలి చర్మము దగ్ధమై నరముల యందు వ్యాపించునటుల రతులు వేయవలయు. ఎడమప్రక్క అండము వృద్ధిజెందియుండెనేని కుడికాలియందలి బొటనవ్రేలి యధోభాగంబునను, కుడిప్రక్క అండము వృద్ధిజెందియుండెనేని నెడమకాలియందలి బొటనవ్రేలి యధోభాగంబునను, రతులు వేయవలయు. ఇటులజేసిన అండవృద్ధి నశించు.

శ్లో. వచాసర్షపకల్కేన ప్రలేప శ్శోఫనాశనః.

తా. వస, ఆవాలు, వీటిని నుదకముచే నూరి అండములకు లేపనముజేసిన అండవాపులు హరించు.

శ్లో. పిప్పలీజీరకం కుష్ఠం బదరం శుష్కగోమయమ్
కాంజికేన ప్రలేపోఽయ మంత్రవృద్ధివినాశనః.

తా. పిప్పళ్ళు, జీలకఱ్ఱ, కోష్ఠు, రేగుపండ్లు, ఎండిన ఆవుపేడ, వీటిని సమభాగములుగ కలితో నూరి అండవృద్ధికి లేపనముజేసిన నది నివృత్తియగు.

శ్లో. దేవదారుమిసీవాసాటాంకలీమూలసైంధవైః
క్షౌద్రయుక్తైశ్చ తై ర్లేపో వృద్ధిమంత్రభవాం జయేత్.

తా. దేవదారుపట్ట, పెద్దసోపు, అడ్డసరము, వెఱ్ఱిపుచ్చవేరు, సైంధవలవణము, వీటిని సమముగ తేనెతో నూరి ఆంత్రవృద్ధికి లేపనముజేసిన నది నశించు.

శ్లో. దార్వీచూర్ణం గవాం మూత్రైర్నిపీతం ముష్కవృద్ధిజిత్.

తా. మ్రానిపసుపుచూర్ణమును గోమూత్రమున కలిపి త్రాగిన అండవృద్ధి నివారణమగు.

శ్లో. వేగహాతం పృష్ఠయానం వ్యాయామం మైథునం తథా
అత్యాశన మథాధ్వాన ముపవాసం పరిత్యజేత్.

తా. కాష్ఠంబులు మొదలగువాటిని గొడ్డలిచే ఛేదించుట, అండముల కభిఘాతము జనించెడి కార్యంబు లొనర్చుట, అశ్వాదుల నెక్కి సంచరించుట, శ్రమగలుగు నటుల బసిసేయుట, అతిమైథునం బొనర్చుట, త్రోవనడుచుట, వాతపదార్థముల నధికముగ భుజించుట, ఉపవాసము గావించుట, ఈ మొదలగు కార్యంబులను అండవృద్ధి గలవారు వర్జింపవలయు.

ఇట్లు అండవృద్ధిచికిత్స ముగిసెను.

కురంగలక్షణము.

శ్లో. అత్యభిష్యందిగుర్వన్నసేవనాన్నిచయం గతః
కరోతి గ్రంథివచ్ఛోఫం దోషోవంక్షణసంధిషు.

తా. మిగుల జిగటగలపదార్థములు, రోగాస్పదంబులగు శాకపాకంబులు, పులుసు, వీటిని నధికముగ సేవించుటచే వాతము దుష్టంబై గజ్జలయందు గ్రంథులం బోలినవాపును జనింపంజేయుచున్నయది. ఇదియ కురండరోగము.

శ్లో. వాతకోపిభి రాహారై శ్శీతతోయావగాహనైః.
ధారణే రణభారాధ్వవిషమాంగప్రవర్తనైః.
క్షోభణైః క్షుభితశ్చాన్యై క్షుద్రాంత్రావయవం యదా
పవనో విగుణీకృత్య స్వనివేశాదధో నయేత్.
కుర్యాద్వంక్షణసంధిస్థో గ్రంథ్యాభం శ్వయథుం సదా
జ్వరశూలాంగసాదాఢ్యం తం వర్ధ్మమితి నిర్దిశేత్.

తా. వాతమును ప్రకోపింపంజేసెడి పదార్థముల భుజించుట, శీతోదకంబున గ్రుంకుట, భారమును, మోయుట, గదలు మొదలగునాయుధముల ద్రిప్పుట, గట్టిగ మాటలాడుట, దూరము నడుచుట, రతికాలంబున వికారంబులగు బంధనంబు లొనర్చుట, ఈమొదలగు క్షోభకరంబులైన కార్యంబు లొనర్చుటచే వాతము దుష్టంబై సూక్ష్మరూపకమైన పేగులు, నరములు, వీటియందు వ్యాపించి నాడులకు వైకల్యమును గలుగంజేసి వాటివాటిస్థానంబులను వదులునటులం జేయుటయ గాక యానరంబులను నధోముఖము గావించి గజ్జలయందు గ్రంథులవంటిశోఫను జనింపంజేయు. ఇటుల శోఫను జనింపంజేసినపిదప జ్వరము, శూల, కృశత్వము, వీటిని నగా గలుగంజేయు. ఇదియ వర్ధ్మరోగము.

కురండచికిత్స.

శ్లో. ఇంద్రవారుణికామూలం తైలం పుష్కరజం తథా
సంమర్ద్యం చ సగోదుగ్ధం పిబే జ్జంతుః కురండకే.

తా. పెద్దపాపరవేళ్ళయం దధికముగ నువ్వులనూనె బోసి మర్దించి ఆవుపాలలో కలిపి ప్రతిదినంబును సేవించిన కురండరోగము నివారణమగు.

శ్లో. గవాం ఘృతేన సంయుక్తం కృత్వా సైంధవచూర్ణకమ్
పిబేత్సప్తదినే యావ త్తావ ల్లేపః కురండకే.

తా. ఆవునేతిలో తగుమాత్రముగ సైంధవలవణము కలిపి యొకకులముచొప్పున నేడుదినములు సేవించుటయ గాక ౭ దినంబులును కురండములకు లేపనము జేయుచుండిన నవి నివృత్తియగు.

శ్లో. సంచూర్ణితం సైంధవ మాజ్యయుక్తం
సంమర్ద్య తోయస్థితమేవ సోష్ణమ్
ముహుర్ముహు ర్యం కురుతే ప్రలేపం
విలీయతే తస్య కురండరోగః.

తా. సైంధవలవణమును నేతితో నూరి యం దుదకము కలిసి కించిదుష్ణముగజేసి కురండములకు లేపనముజేసిన నవి నివారణమగు.

శ్లో. ఏరండతైలం సమ్మిశ్రం కాసీసం సైంధవం పిబేత్
వస్త్రేణ వృషణం బద్ధ్వా కురండజ్వరనాశనమ్.

తా. సైంధవలవణము, అన్నభేది, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తగుమాత్రము ఆముదము కలిపి సేవించుటయ గాక వస్త్రముచే వృషణములను బంధించిన కురండములు, కురండజ్వరములు, ఇవి నివృత్తియగు.

శ్లో. తండులవారిమిశ్రం ఘనపూరం సంజ్ఞముచ్యతే లోకే
తన్మూలపిష్టలేపం కురండగళగండయోః కుర్యాత్.

తా. కానుగవేరును బియ్యపుకడుగుతో చక్కగ నూరి కురండములకు లేపనము జేసిన నవి నివృత్తియగు. మఱియు దీనిని గండమాలలకు సగా లేపనము జేయందగు.

శ్లో. ఈశ్వరీమూలమేరండమూలం మూషకచర్మ చ
ప్రలేపస్స్యా త్కురంటాఖ్యరోగవిచ్ఛేదకారకః.

తా. ఈశ్వరివేళ్ళు, ఆముదపువేళ్ళు, ఎలుకతోలు, వీటిని బియ్యపుకడుగులో చక్కగ మర్దించి కురండములకు లేపనముజేసిన నవి నివర్తియగు.

శ్లో. సువేషితం బ్రాహ్మణయష్టికాయా మూలం సమంతండులధావనేన
నిహంతిలేపాద్గళగండమాలాం కురండముఖ్యానఖిలాన్వికారాన్.

తా. గంటుభారంగివేళ్ళను బియ్యపుకుడితితో నూరి కురండములు, గండమాలలు, వీటికి లేపనము జేసిన నవి నివారణమగు.

శ్లో. వాతారితైలమృదితం సురవారుణీజం
మూలం నరః పిబతి యో మసృణం విచూర్ణ్య
గవ్యే నిధాయ పయసి త్రిదినావసానే
తస్య ప్రణశ్యతి కురండకృతో వికారః.

తా. పిన్నపాపరవేళ్ళను ఆముదముచే చక్కగ నూరి ఆవుపాలలో కలిపి మూడు దినములు త్రాగిన కురండములు నివర్తియగు.

శ్లో. తనుమూషికచర్మణా నిబద్ధః ప్రవిలేపాదథ చేశ్వరీజటాయాః
ఉపశాంతి ముపైతి మానవానా మచిరేణైవ కురండసంజ్ఞరోగః.

తా. పచ్చియెలుకతోలును కురండములకు కట్టుకట్టినను, లేక ఈశ్వరివేళ్ళను, బియ్యపుకుడితితో నూరి కురండములకు లేపనము జేసినను నవి నివర్తియగు.

శ్లో. యః పిత్తదోషేణ కురండరోగో భవేచ్ఛిరోర్ధక్షిణముష్కభాగే
తస్యోర్ధ్వభాగం శ్రవణస్య విధ్యేద్వామస్య వామే ప్రభవేపరస్య.

తా. పిత్తప్రకోపముచే బాలురకు కుడిప్రక్కయందలి యండములయందు కురండరోగము జనించిన నెడమచెవ్వి మధ్యంబునను, ఎడమప్రక్కయందు కురండరోగముజనించిన కుడిచెవ్వి మధ్యంబునను వేధింపవలయు.

ఇట్లు కురండరోగచికిత్స ముగిసెను.

గండమాలాపచీగ్రంథ్యర్బుదలక్షణము.

శ్లో. వివృద్ధశ్శ్వయథుర్యస్య ముష్కవల్లంబతే గళే
మహాన్వా యదివా హ్రస్వో గళగండం త మాదిశేత్.

తా. వాతాదిదోషములచే కంఠస్థానంబున శోఫగలిగి నది క్రమంబుగ అండము వలె పెద్దదిగనైనను, చిన్నదిగనైనను, వృద్ధిజెంది గళస్థానంబున వ్రేలుచుండిన నదియ గళగండ మనబడు.

శ్లో. కర్కంధుకోలామలకప్రమాణైః కక్షాసమన్యాగళవఙ్క్షణేషు
మేదఃకఫాభ్యాం చిరమందపాకైస్స్యాద్గండమాలా బహుభిశ్చ
[గండైః.

తా. మేదస్సు, కఫము, ఇవి మిళితంబులై చంకలు, మెడ, పెడతలనరము, మెడకొంకులు, వీటియందు "రేగుపండు, మిరియాలు, ఉశిరికాయ" వీటింబోలి చిర

కాలమునకు మందముగ పాకంబయ్యెడిగ్రంథులను జనింపంజేయుం. ఇదియ గండమాల యనబడు.

శ్లో. తే గ్రంథయః కేగిదవాప్తపాకాస్స్రవంతి నశ్యంతి భవన్తిచాన్యే
కాలానుబంధం చిరమాదధాతి సైవాపచీతి ప్రవదంతి కేచిత్.

తా. మఱియు నీగ్రంథులలో కొన్ని కాలక్రమముగ పక్వంబులై చీముస్రవించి క్రమంతటనే నశించుచున్నయవి. మఱికొన్ని నప్పుడప్పుడు నూతనంబులుగ నుత్పన్నంబులై దీర్ఘకాలమువరకు నెలకొనియుండు. ఇదియ అపచి యనంబడు.

శ్లో. వాతాదయో మాంస మసృక్ప్రదూష్య
సందూష్య మేదశ్చ తథా సిరాశ్చ
వృత్తోన్నతం విద్రథితం చ శోఫ
కుర్వంత్యతో గ్రంథిరితి ప్రదిష్టః.

తా. వాతాదిదోషంబులు, మాంసము, రక్తము, మేదస్సు, నాడులు, వీటిని జెరిపి "వల్మీకము దినదినంబునకు వృద్ధియగుచాడ్పున" వృత్తములుగను, ఉన్నతములుగను, శోథతో గూడినవిగను, నుండెడిగ్రంథులను జనింపంజేసి దినదినంబునకు వృద్ధియగునటుల జేయుచున్నయవి. ఇదియ గ్రంథిరోగ మనంబడు.

శ్లో. గాత్రప్రదేశే క్వచిదేవ దోషా
స్సందూషితా మాంస మసృక్ప్రదూష్య
వృతం స్థిరం మందరుజం మహాంత
మనంతమూలం చిరవృద్ధిపాకమ్.
కుర్వంతి గాఢోచ్ఛ్రయమాంసగాఢం
తమర్బుధం శాస్త్రవిదో వదన్తి.

తా. శరీరమునం దేదైన నొకస్థలంబున వాతాదులు బ్రకోపించి మాంసము, రక్తము, మేదస్సు, నాడులు, వీటిని జెరిపి గుండ్రముగను, బహుకాలము స్థిరముగనుండునదిగను, స్పృశించిన కొంచము వ్యథతోగూడినదిగను, మిగుల పోట్లుగలదిగను, చిరకాలము గతించినపిదప వృద్ధియై పక్వమగునదిగను, కఠినంబుగ నుండునదిగను, ఉన్నతంబుగ నుండునదిగను, మిగుల మాంసముతోగూడినదిగను, గొప్పవిగను, నుండెడుగ్రంథులను జనింపంజేయుచున్నయవి. దీనినే అర్బుదరోగంబని ఆయుర్వేదవేత్తలు వక్కాణించెదరు.

గండమాలాదిచికిత్స.

శ్లో. తుంబీరసేన కటుకేన చతుర్గుణేన
కల్కీకృతైర్మగదజాధిగణౌషధైశ్చ

తైలం శ్రుతం హరతి దేహేషు గండమాలా
మత్యుల్బణామపి గళే గళగండరోగాన్.

తా. పిప్పల్యాదిగణము, అనగా పిప్పళి, మోడి, చవ్యము, చిత్రమూలము, శొంఠి, వస, అతివస, జాజికాయ, అగరుశొంఠి, కొడిశపట్ట, రేణుకలు, నేలవేము, చాగవేళ్ళు, ఆవాలు, మిరియాలు, కటుకరోహిణి, తామరగడ్డలు, గంటుభారంగి, వాయువిళంగములు, కరకపువ్వు, జిల్లేడువేళ్ళు, చిన్నములక, పెద్దములక, సన్నరాష్ట్రకము, దురదగొండివేరు, ఓమము, అజామోదము, దుందిలపువేళ్ళు, ఇంగువ, ఇవి దినుసుయొకటింటికి ౧ భాగము చొప్పున నుంచుకొని అందు చేదుసొరకాయలరసము ౧౧౬ భాగములు బోసి నూరి దీనికి సమముగ నువ్వులనూనె కలిపి సూక్ష్మాగ్నిచే వండి పైనపక్వముగ దించుకొని, గండమాలలు, గళగండములు, వీటికి లేపనముజేసిన నవి నశించు.

శ్లో. సర్షపాశిగ్రుబీజాని షణబీజాతసీయవా
మూలకస్య చ బీజాని తక్రేణామ్లేన పేషయేత్.
గండాని గ్రంథయశ్చైవ గండమాలాస్తథైవ చ
ఆలేపాత్తేన శామ్యంతి విలయం యాంతి వాచిరాత్.

తా. ఆవాలు, మునగవిత్తులు, నల్లఆగసివిత్తులు, జనపవిత్తులు, యవగోధుమపిండి, ముల్లంగివిత్తులు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు పుల్లనిమజ్జిగ కలిపి గళగండములు, గ్రంథులు, గండమాలలు, వీటికి లేపనముజేసిన నవియన్నియు నశించు.

శ్లో. సర్షపారిష్టపత్రాణి దంతిభల్లాతకైస్సహ
ఛాగమూత్రేణ సంపిష్ట మపచిఘ్నం ప్రలేపనమ్.

తా. ఆవాలు, వేపాకు, నేలదంతివేరు, జీడిగింజలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు మేకమూత్రము బోసి నూరి అపచి గండమాలలకు లేపనము జేసిన నవి హరించు.

శ్లో. జలకుంభీకజం భస్మ పక్వా గోమూత్రగాలితమ్
పిబే త్కోద్రవతక్రాశీగళగండనివృత్తయే.

తా. ముండ్లచామంతిచెట్టును గాల్చి భస్మముజేసి అందు గోమూత్రము బోసి యుడికించి త్రాగిన గళగండములు నశించు. ఇందుకు పథ్యము:—ఆరికయన్నము, మజ్జిగ, వీటిని భుజింపవలయు.

శ్లో. వ్యోషం విడంగం మధుకం సైంధవం దేవదారు చ
తైలమేభిశ్శృతం నస్యా త్కృచ్ఛ్రామప్యపచిం జయేత్.

తా. శొంఠి, పిప్పలి మిరియాలు, వాయువిళంగములు, అతిమధురము, సైంధవలవణము, దేవదారుపట్ట, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు నువ్వులనూనె బోసి తైలపక్వముగ కాచి నస్యముజేసిన కఠినములగు అపచి, గండమాలలు, హరించు.

శ్లో. పశ్చాత్క్షారేణ సంశోధ్య వ్రణవత్సముపాచరేత్
క్షారాగ్నిభ్యాం దహేచ్చాపి స్వేదైశ్చ వివిధై ర్జయేత్.

తా. ఇట్లు నస్యము జేసినపిదప అపచీగండమాలలకు క్షారమును పట్టించి కఱుగుటయేగాక వ్రణములకు చికిత్సలు జేసెడిరీతిని నా గండమాలలను క్షారంబులచేనైనను, అగ్నికర్మలచేనైనను, చెమటపడియునటుల జేయుటచేనైనను, మఱియు నితర ఉపచారంబులచేనైనను, శాంతి యగునటుల జేయవలయు.

శ్లో. ఇభాండసదృశంమేదో హృత్వాచాగ్నిం ప్రయోజయేత్
జయేద్విద్రధివత్పూర్వ మర్బుదం దహనాదిభిః.

తా. ఏనుగుల అండములయందలి మేదస్సును దీయుంతెఱంగున నీ గండమాలల యందును మేదస్సును దీసి అందు రక్షలువేయవలయు. మఱియు విద్రధిరోగంబునకు రక్షలు మొదలగువాటిచే జికిత్సలం జేయుచందంబున అర్బుదగండమాలలకును చికిత్సలం జేయవలయు.

శ్లో. చుచుందరీవిపక్వంతుక్షణా త్తైలం వరం ఘృతమ్
నింబాశ్వమార నిర్గుండ్యాచాభ్యంగాన్నాశయేన్వ్రణామ్.

తా. గుగ్గిలమున తైలముదీసి యందు చుంచెలుకను ఖండించివైచి తైలపక్వముగ కాచి ప్రాతస్సాయంకాలములయందు గండమాలలకు లేపనము జేసినను, లేక వేపపట్ట, తెల్లగన్నేరువేళ్ళు, వావిలియాకు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు నెయ్యిబోసి ఘృతపక్వముగ కాచి గండమాలలకు లేపనముజేసినను, నవి నివారణమగు.

శ్లో. కుళుత్థం మరిచం హింగు సజలం గండపాచనమ్.

తా. ఉలవలు, మిరియాలు, ఇంగువ, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి యుడికించి హితోష్ణముగ గండమాలలకు లేపనముజేసిన నవి నశించు.

శ్లో. విష్ణుక్రాంతాచ పేటారీకాంజికేన సుపేషితా
కాలస్ఫోటం హరేల్లేపా దన్యగ్రంథిషు కాకథా.

తా. విష్ణుక్రాంతము, చిట్టాముట్టివేరు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి పుల్లనికలిలో కలిపి కించిదుష్ణముజేసి లేపనముజేసిన కాలస్ఫోటాదులు, గండమాలలు, నవి నివర్తియగు.

శ్లో. పుత్రజీవస్యమజ్జాంతుజలేపిష్ట్వా ప్రలేపయేత్
కాలస్ఫోటం విషస్ఫోటం సద్యోహన్యాత్సవేదనమ్.
కక్షాగ్రంథిం గళగ్రంథిం కర్ణగ్రంథించ నాశయేత్.

తా. పుత్రజీవిచెట్టుపట్టను నుదకముచే నూరి వేదనయుక్తమగు కాలస్ఫోటము, విషస్ఫోటము, వీటికిని కర్ణము, గళము, చంకలు, వీటియందలి గ్రంథులకును, లేపనము జేసిన నవియన్నియు శమించు.

శ్లో. సర్వేషామేవ గ్రంథీనాంర క్తస్రావః ప్రశస్యతే.

తా. సమస్త గ్రంథులయందును రక్తమును స్రవింపంజేయవలయు.

శ్లో. గదార్కదుగ్ధ తాళేన జేపాలేన వినాశయేత్.

తా. కోష్ఠు, హరితాళకము, నేపాళముల పప్పు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు జిల్లేడుపాలుబోసి నూరి సర్వగ్రంథులకు లేపనము జేసిన నవియన్నియు నివారణమగు.

శ్లో. గంధకం సూతకంతుల్య మర్కక్షీరంససైంధవమ్
పిష్ట్వాచ కాంచనీమూలం లేపోయంగండమాలికే.

తా. గంధకము, పాదరసము, సైంధవలవణము, వీటిని జిల్లేడుపాలు, ఉష్ట్రై త్త వేళ్ళరసము, వీటిచే చక్కగ మర్దించి సర్వగ్రంథులకు లేపనముజేసిన నవియన్నియు నివారణమగు.

శ్లో. పిష్ట్వా జేపాలతాణి స్వరసేనకృతావటీ
ఛాయాశుష్కాం తతోలేపాద్గండ మాలావినశ్యతి.

తా. నేపాళపువ్యాకులను దంచి రసముదీసి నీడన యెండించిన నది గట్టియగు. పిదప దానిని గంధముదీసి గండమాలలకు లేపనముజేసిన నవి నివర్తియగు.

శ్లో. రాజికాలశునంపేష్య లేపోహృద్గళ గ్రంథికః.

తా. ఆవాలు, తెల్లగడ్డలు, వీటిని నుదకముచే చక్కగ నూరి హృదయము, గళస్థానము, వీటియందైనను, ఇతర స్థలంబులయందైనను జనించిన గ్రంథులకు లేపనము జేసిన నవి నివారణమగు.

శ్లో. భల్లాతకాసీసహలుతాశదంతీ మూలైర్గుడస్నుగ్రవిదుగ్ధదిగ్ధైః
లేపేకృతేగచ్ఛతి గండమాలా సమీరవేగాదివ మేఘమాలా.

తా. జీడిగింజలు, అన్నభేది, చిత్రమూలము, నేలదంతివేరు, బెల్లము, వీటిని సమభాగములుగ నుంచుకొని యందు బొంతజెముడుపాలు, జిల్లేడుపాలు బోసి చక్కగ మర్దించి గండమాలలకు లేపనముజేసిన "ప్రబలమగువాయువుచే మేఘంబులు పలాయనం బగుచందంబున" నవి నివర్తియగు.

శ్లో. అలంబుసాయాస్స్వరసః పీతోద్విపలమాత్రయా
అపచ్యాగండమాలానాం కామిలాయాశ్చ నాశనః.

తా. అంతరతామరను కించిదుష్ణము జేసి యందు రసముదీసి రెండుపలములు త్రాగిన గండమాలలు, అపచి, కామిలలు, ఇవియన్నియు నశించు.

శ్లో. కాంచనారత్వచః క్వాథశ్శుంఠీ చూర్ణేన నాశయేత్
గండమాలాం తథాక్వాథః క్షౌద్రేణవరుణత్వచః.

తా. దేవకాంచనపు వేరుపట్టను దంచి కషాయముజెట్టి యందు దొకింత శొంఠి చూర్ణమును కలిపి పుచ్చుకొనినను, లేక ఉలిమిడిపట్టరసములో తేనెకలిపి పుచ్చుకొనినను, గండమాలలు నశించు.

శ్లో. జలేన పేషయేత్తుల్యం కాంచనం చిత్రకంవృషమ్
సప్తాహం లేపయేత్తేన సర్వజా గండమాలికాః.
స్ఫుటంతినాత్రసందేహాస్స్వఛే లేపమిమంకురు.

తా. దేవకాంచనపు వేరు, చిత్రమూలము, అడ్డసరము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందుదకముబోసి కలిపి ౭ దినములు గండమాలలకు లేపనముజేసిన నవి సర్వదోషంబులచే నుత్పన్నంబులై యుండినను, నిస్సంశయముగ స్ఫుటితంబులగు. ఇటుల పగిలినపిదప దీనినే లేపనము జేయవలయు. మఱియు నీక్రియను వ్రణములు, గడ్డలు, వీటికిని లేపనము జేయందగు.

శ్లో. వత్సనాభం నింబునీరం లేపాద్గండంవినశ్యతి.

తా. వసనాభిని నిమ్మపండ్లరసముచే నూరి గండమాలలకు లేపనముజేసిన నవి నివర్తియగు.

శ్లో. నిజద్రవేణసంపిష్టం ముండీమూలం ప్రలేపయేత్
గండమాలాక్షయంయాతి తద్రవం చ పిబేత్పలమ్.

తా. బోడతరరసముచే దాని వేరును నున్నగ నూరి గండమాలలకు లేపనము జేయుటయే గాక యా బోడతరరసంబున ౪ తులములు త్రాగిన నవి నశించు.

శ్లో. బ్రహ్మదండీయమూలం తు పిబేత్తండులవారిణా
స్ఫుటితాం హంతి లేపన గండమాలాం న సంశయః.

తా. బ్రహ్మదండివేరును బియ్యపుకడుగులో నూరి త్రాగుటయే గాక భిన్నంబైన గండమాలలకు లేపనము సగా జేసిన నవి శీఘ్రంబుగ నశించు.

శ్లో. షట్పలంవ్యోషచూర్ణం చ త్రిఫలా చ పలత్రయమ్
కాంచనారత్వచాచూర్ణం యోజయేద్ద్వాదశం పలమ్.
గుగ్గులుస్సర్వతుల్యస్స్యాత్సర్వమేకత్ర కుట్టయేత్
క్షౌద్రం పలశతం దేయం గుటికాం కర్షసమ్మితామ్.

భక్షయేద్గండమాలార్తో గళగ్రంథీంశ్చ నాశయేత్.

తా, శొంఠి, పిప్పలి, మిరియాలు, ఇవి ౬ పలములు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, ఇవి 3 పలములు, దేవకాంచనపుపట్ట ౧౨ పలములు, గుగ్గిలము ౨౧ పలము, ఇటుల వీటిని చూర్ణముజేసి యందు ౧౦౦ పలముల తేనెబోసి లేహపక్వముగ వండి ప్రాతస్సాయంకాలములయందు కర్ష ప్రమాణము సేవించిన గళగ్రంథులు, గండమాలలు, ఇవి నశించు.

శ్లో. అజమోదా చ సిందూరం హరితాళం నిశాద్వయమ్
క్షారద్వయం ఫేనయుతం సాధకం సరళోద్భవమ్
ఇంద్రవారుణ్యపామార్గకదళీకందకైస్సమైః
ఏభిస్సార్షపకం తైలమజామూత్రప్రయోజితమ్.
మృద్వగ్నౌ పాచయేదేతత్స్నుహ్యర్కక్షీరమిశ్రితమ్
అజమోదాదికం తైలం గండమాలాం వ్యపోహతి.
ఆమాం విదగ్ధాం తు పచేత్పక్వాం చైవ విశోధయేత్
రోపణం మృదుభావం చ తైలేనానేన కారయేత్.

తా. ఓమము, గంగసిందూరము, హరితాళకము, మానిపసుపు, పసపు, యవక్షారము, సర్జక్షారము, సముద్రఫేనము, గుగ్గిలము, పాపరవేరు, ఉత్తరేణివేరు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు అరటిగడ్డరసము, ఆవనూనె, మేకమూత్రము, బొంతజెముడుపాలు, జిల్లేడుపాలు బోసి, మందాగ్నిచే తైలపక్వముగ కాచి సాంగశీతలమున వడియగట్టుకొని గండమాలలకు లేపనముజేసినను, లేక పక్వముగాని గండమాలలకు బియ్యపుపిండిచే కట్టుగట్టి పక్వముగావించి యందలిచీమును స్రవింపంజేసి పైతైలమును లేపనముజేసినను, గండమాలలు నివారణ మగుటయే గాక మాంసపూరితములై స్వస్థంబగు. (ఇది అజమోదాదితైలము.)

శ్లో. గంధకం టంకణం సింధుకాంచనీనవసారకమ్
సౌవర్చలం యవక్షారం కాచం రక్తం సువర్చలమ్.
శీతం రక్తం చ పాషాణం మూషకోత్థం నియోజయేత్
జేపాలబీజమజ్జా చ సమం జంబీరపీడితమ్
శస్త్రైశ్ఛిత్వా ప్రదాతవ్యం వేష్ట్యమేరండపత్రకైః
ఏవం త్ర్యహాత్స్ఫుటంత్యేవ దధ్యన్నం దాపయేత్తతః.
గండమాలాపచీగ్రంథిర్బహిర్నిర్యాతి నాన్యథా.

తా. గండమాలలకు శస్త్రమును బ్రయోగించి పిదప గంధకము, వెలిగారము, సైంధవలవణము, పసపు, నవాసాగరము, సౌవర్చలవణము, యవక్షారము, కాచలవణము,

గంగసిందూరము, సర్జక్షారము, హారతి కర్పూరము, చంద్రచావ, శంఖపాషాణము, ఎలుకచర్మము, నేపాళములపప్పు, వీటెని సమభాగములుగ నుంచుకొని యందు నిమ్మ పండ్లరసముబోసి చక్కగ నూరి వస్త్రమునకు లేపనముజేసి యాగండమాలలపై వైచి ఆముదపాకులచే కట్టుకట్టవలయును. ఇటుల మూడుదినంబులు గావించిన గండమాలలు, అపచి, గ్రంథులు, ఇవియన్నియును నిశ్శంశయముగ నివారణమగు. ఇందుకుపథ్యము:— పెరుగన్నమును భుజింపవలయును.

శ్లో. అభిమంత్ర్య శనౌసాయం రవౌ ప్రాతస్సమాహరేత్
పేటారీమూలకం ధూపైర్ధూపయిత్వాథ ఖండయేత్.
చతుర్దశగుణైస్సూత్రై ర్బద్ధ్వాగ్రంథిం గళేస్థితమ్.

తా. శనివారము సాయంత్రంబున చిట్టాముట్టిచెట్టును నభిమంత్రించి మరుదిన ముదయమగు నాదిత్యవారంబున ప్రాతఃకాలంబున లేచి పరిశుద్ధుడై యాచిట్టాముట్టి చెట్టువద్దికేతెంచి దానికి ధూపమువేసి వేరు తెగకుండునటుల పెరికి తెచ్చి ౧౪ పోగు లుగలదారంబును పసుపుయందు తడిపి పైచిట్టాముట్టివేరునకు గట్టి దానిని షోడశోప చారంబులచే బూజించి ధూపదీపనైవేద్యతాంబూలాదులొసంగి యీక్రింద నుదహ రింపంబోయెడి మంత్రముచే నభిమంత్రించి యాచిట్టాముట్టివేరును గండమాలలు, గళ గండములు, ఇవిగలవారికి కంఠమునగట్టిన నవి నశించు.

గండమాలాది హరమంత్రము.

వాక్యమ్. గూఢం ప్రసహితిరితిరీచిత్రపుటకభూకనాగతే పాప టగాలాపరందశ మూలవాసుకాలదేపాల రేవంగురుప్రసాదాత్.

తా. ఈమంత్రంబును నభిమంత్రించవలయును.

శ్లో. నిర్గుండీస్వరసేనాథ లాంగలీమూలకల్కితమ్
తైలం నస్యేతహంత్యాశుగండమాలాం సుదుస్తరామ్.

తా. చన్నచర్లగడ్డను వావిలియాకురసముచే నూరి యందు నువ్వులనూనె బోసి పక్వముగ కాచి యానూనెను నస్యముజేసిన గండమాలాదులు నివారణమగు.

ఇట్లు గండమాలాదిచికిత్స ముగిసెను.

* శ్లీ పద లక్షణము.

శ్లో. మేదోమాంసాశ్రితంశోఫం పాదే శ్లీపదముచ్యతే.

* శ్లీపదమనగా—ఏనుగకాలు.

తా. వాతాదిదోషములచే మేదస్సు దూషింపబడి పాదములయందు మాంసాశ్రితమయినశోఫను జనింపంజేయు. ఇదియు శ్లీపదమనబడు.

శ్లో. యస్సజ్వరోవంక్షుణజోభృశార్తి
శ్శోథోనృణాం పాదగతశ్చ యస్స్యాత్
తచ్ఛ్లీపదం స్యాత్కరకర్ణనేత్ర
స్విగోష్ఠనాసాస్వపి కేచిదాహుః.

తా. జ్వరము, వ్యథ, వీటితోఁగూడిన శోఫ గజ్జలమూలంబుగ పాదములయందు వ్యాపించి శ్లీపదరోగమును జనింపంజేయు. మఱియు నీశ్లీపదరోగము హస్తము, చెవి, నేత్రములు, పిరుదులయం దున్నతమైనప్రదేశము, నాసికము, పెదిమలు, వీటియందును జనించునని ఆయుర్వేదవేత్తలు వక్కాణించెదరు.

శ్లో. లంఘనాలేపనైస్స్వేదై రేచనైశ్చ ప్రసేచనైః
ప్రాయశ్శ్లేష్మహరైరూష్ణై శ్శ్లీపదం సముపాచరేత్.

తా. లంఘనములు సేయుట, ఔషధంబుల లేపనం బొనర్చుట, చమట, రక్తము ఇవి స్రవించునటులం జేయుట, విరేచనమునకు బుచ్చుకొనుట, కషాయములచే యొత్తడము వేయుట, ఈ మొదలగుకార్యంబు నొనర్చుటచేతను, శ్లేష్మహరౌషధంబుల సేవించుటచేతను ఉష్ణోపచారంబులచేతను, శ్లీపదము నివారణమగు.

శ్లీపదచికిత్స.

శ్లో. సిద్ధార్థశోభాంజనదేవదారు
విశ్వౌషధైర్మూత్రయుతైః ప్రలింపేత్
పునర్నవా నాగరసర్షపానాం
కల్కేన వా కాంజిక మిశ్రితేన.

తా. తెల్లావాలు, మునగపట్ట, దేవదారుపట్ట, శొంఠి, వీటిని సమభాగములుగ గోమూత్రముచే నూరి పాదములకు లేపనముజేసినను, లేక తెల్లగలిజేరువేరు, శొంఠి, తెల్లావాలు, వీటిని సమభాగములుగ కలితో నూరి పాదములకు లేపనముజేసినను, శ్లీపదము నశించు.

శ్లో. ధుత్తూరైరండనిర్గుండీ వర్షాభూశిగ్రుసర్షపైః
ప్రలేపశ్శ్లీపదంహంతి చిరోత్థ మపిదారుణమ్.

తా. నల్లఉమ్మెత్త చెట్టుసమూలము, ఆముదపువేరుపట్ట, తెల్లగలిజేరువేరు, మునగపట్ట, తెల్లావాలు, వీటిని సమభాగములుగ వావిలిమాకురసముచే నూరి పాదములకు లేపనముజేసిన ఘోరంబై బహుకాలంబుగ బాధింపుచుండెడి శ్లీపదము హరించు.

శ్లో. పలాశమూలస్వరసం పిబేద్వా తైలేన తుల్యం సితయా స పానామ్
మూత్రేణ పక్త్వామరదారువిశ్వం శ్రీగుగ్గులుం శ్లీపదిభిర్నిషేవ్యమ్.

తా. తెల్లావాలనూనెకు సమంబుగ మోదుగవేరురసమును కలిపి సేవించినను, లేక దేవదారుపట్ట, శొంఠి, మారేడుకాయలు, శుద్ధిజేసిన గుగ్గిలము, వీటిని సమభాగములుగ గోమూత్రముచే నూరి పక్వముజేసి సేవించినను, శ్లీపదము నివారణమగు.

శ్లో. గుడూచీకటుకీశుంఠీదేవదారువిడంగకమ్
పిష్ట్వా గోమూత్రసంయుక్తం లేపం శ్లీపదనాశనమ్.

తా. తిప్పతీగ, కటుకరోహిణి, శొంఠి, దేవదారుపట్ట, వాయువిళంగములు, వీటిని సమభాగములుగ గోమూత్రముచే నూరి పాదములకు లేపనముజేసిన శ్లీపదము నివారణమగు.

శ్లో. పాదకండూహరం కుర్యాన్నవనీతేన మాక్షికమ్
పాదదాహహరం ఖాదేత్తిలాద్విగుణవాకుచీమ్.
చూర్ణితా మధుసర్పిర్భ్యాం కర్షమాత్రిప్రశాంతయే.

తా. ఆవువెన్నతో తేనెను జేర్చి మర్దించి పాదములకు లేపనము జేసికొనిన పాదములయందలి దురద నశించు. మఱియు నువ్వులు ౧ భాగము, భావంచివిత్తులు ౨ భాగములు, ఇటుల వీటిని చూర్ణముజేసి యందు తేనె, నెయ్యి, కలిపి కర్షప్రమాణము సేవించిన, కాళ్లమంటలు నివర్తియగు.

శ్లో. మదనం చ తథా సిక్థం సాముద్రలవణం తథా
మహిషీనవనీతేన సంతప్తే లేపనం హితమ్.
సప్తాహాత్స్ఫుటితౌ పాదౌ జాయతే కమలోపమౌ.

తా. మ్రంగకాయలు, ఉప్పు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తగుమాత్రముగ తేనెమైనము, బఱ్ఱెవెన్నకలిపి చక్కగ నూరి ఏడుదినంబులు పాదములకు లేపనముజేసికొనిన కాళ్లమంటలు హరించుటయగాక పగిలినపాదములు సగా స్వస్థంబై కమలములవలె ప్రకాశించు.

ఇట్లు శ్లీపదచికిత్స ముగిసెను.

* వి ద్ర ధి ల క్ష ణ ము.

శ్లో. త్వగ్రక్తమాంసమేదాంసి ప్రదూష్యాస్థిసమాశ్రితాః
దోషాశ్శోఫం శనైర్ఘోరం జనయన్త్యుచ్ఛ్రితాభృశమ్.

* విద్రధియనగా—గర్భములోబుట్టి నాభిలో గడ్డరూపముగ బైలువెడలెడు రోగము.

మహాశూలమృజావ_స్థం వృత్తం వాప్యథవాయతమ్
సవిద్రధిరితి ఖ్యాతో బుద్ధై ర్జ్ఞేయ స్స షడ్విధః.
ర_క్తవిద్రధి లింగం తు పి_త్తవిద్రధివత్స్మృతమ్.

తా. వాతపి_త్తశ్లేష్మంబులు ప్రదుష్టంబులై చర్మము, రక్తము, మాంసము, మేద స్సు, వీటికి వైకల్యమును గలుగంజేసి ఎముకలనాశ్రయించుకొని శూల, వ్యథ, వీటితో గూడి గుండ్రముగనైనను, దీర్ఘముగనైనను, నుండెడి ఘోరంబగుశోఫను జనింపంజేయు. ఇదియ విద్రధిరోగ మనంబడు. మఱియు నీవిద్రధి ౬ విధంబులుగనుండు. ఇయ్యారు విధంబులలో పిత్తవిద్రధికిగల లక్షణంబులే రక్తవిద్రధికిని గలిగియుండునని ఎఱుంగ వలయు.

శ్లో. విద్రధి_స్త్వపృజో౽ంతస్థస్సో౽భ్యంతర ఇతి స్మృతః.

తా. మఱియు నీవిద్రధి రక్తాంతర్గంబైయుండె నేని నది యంతర్విద్రధి యనంబడు.

శ్లో. తత్కాలేస్రావయేద్ర_క్తమగ్నికర్మాథ వా గదమ్.

తా. ఇట్లుఅంతర్విద్రధిరోగము జనించియుండునపుడు రక్తమును ప్రవింపజేయ వలయు. లేక రక్షలనైనను వేయవలయు. మఱియు విద్రధిరోగంబులను హరించెడి యౌషధంబులను సగా సేవింపవలయు.

విద్రధిచికిత్స.

శ్లో. కాసీససైంధవశిలాజతుహింగుచూర్ణై
ర్మిశ్రీకృతోవరుణవల్కలజః కషాయః
అభ్యంతరేస్థితమపక్వమతిప్రమాణం
న్వాణామయం హరతి విద్రధిముగ్రశోఫమ్.

తా. అన్నభేది, సైంధవలవణము, శిలాజిత్తు, ఇంగువ, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనిని ఉలిమిడిపేళ్లకషాయముతో సేవించిన ఉదరంబున నపక్వమై గడ్డ కట్టి భయంకరమగు శోఫయుక్తమై యుండెడి అంతర్విద్రధి నివారణమగు.

శ్లో. పక్వేషు విద్రధిషు పూయమతిస్రవత్సు
నాడీషు చ వ్రణగదేషు భగందరేషు
స్యాద్గండమాలిషు ఫలత్రిక గుగ్గులుస్సా
త్పథ్యం ఫలత్రికఘృతం లఘుభోజనం చ.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, శుద్ధిజేసిన గుగ్గిలము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి సేవించినను, లేక త్రిఫలఘృతమును సేవించినను, పక్వమై చీము ప్రవింపుచుండెడి విద్రధులు, నాడీవ్రణములు, వ్రణములు, భగందరములు,

గండమాలలు, ఇవియన్నియుం నశించు. ఇందుకుపథ్యము:—లఘువుగ భోజనంబు గావింపవలయు.

శ్లో. త్రీణి పలాని ఫలత్రితయస్య ద్వే తు పలే భవతో మగధాయాః
పంచ పలాని భవంతి పురస్య స్యాత్ఫలత్రిక గుగ్గులు యోగః.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉశిరికపరుగు, ఇవి దినుసుకు ౧ పలము, పిప్పళ్ళు ౨ పలములు, శుద్ధిజేసిన గుగ్గిలము ౫ ప, ఇటుల వీటిని చూర్ణముజేసి సేవించిన పక్వమై నధికముగ చీము స్రవింపుచుండెడి విద్రధి, నాడీవ్రణములు, వ్రణములు, భగందరములు, గండమాలలు, ఇవియన్నియుం నివృత్తియగు. (ఇది త్రిఫలగుగ్గిలము.)

శ్లో. జలౌకా పాతనం శస్తం సర్వస్మిన్నేవ విద్రధౌ
మృదు ర్విరేకో లఘ్వన్నం తుంబశృంగాగ్నికర్మ చ.

తా. సమస్త విద్రధిరోగంబులయందును జలగలు, సొఱకాయబుఱ్ఱలు, కొమ్ములు, వీటిచే రక్తమును స్రవింపంజేయవలయును. లేక రతులనైనను, వేయవలయు. ఇట్లొనర్చినపిదప సుఖవిరేచనంబునకు బుచ్చుకొని లఘువుగ భుజింపవలయు.

శ్లో. దశమూల చ్ఛిన్న రుహా పథ్యా దారు పునర్నవా
జ్వరవిద్రధిశోఫేషు శిగ్రు విశ్వయుతా హితా.

తా. దశమూలములు, తిప్పతీగ, కరక్కాయలు, దేవదారుపట్ట, తెల్లగలిజేరు వేరుపట్ట, మునగవేరు, శొంఠి, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన జ్వరసహిత మగువిద్రధి, వాపులు, ఇవి నశించు. (ఇది దశమూలాదికషాయము.)

శ్లో. సౌభాంజనస్య నిర్యాసో హింగుసైంధవసంయుతః
అచిరా ద్విద్రధిం హంతి ప్రాతఃప్రాత ర్నిషేవితః.

తా. మునగబంక, ఇంగువ, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి ప్రాతఃకాలములయందు సేవింపుచుండిన నతిశీఘ్రంబుగ విద్రధిరోగము నివారణమగు.

శ్లో. శిగ్రుమూలం జలే ధౌతం దారపిష్టం ప్రలేపయేత్
తద్రసం మధునా పీత్వా హంత్యంతర్విద్రధింనరః.

తా. మునగవేరుపట్టరసములో నరతులము వసనాభిచూర్ణము కలిపి ఉదరంబునకు లేపనముజేసినను, లేక మునగవేరుపట్టను నుదకముచే నూరి రసముదీసి యందు తేనె కలిపి పుచ్చుకొనినను, అంతర్విద్రధులు నశించు.

శ్లో. శిగ్రుదీప్య వరుణ ద్వియామినీ కుంజరాశనకృతః కషాయకః
బోలచూర్ణ సహితోం తరస్థితం విద్రధం ప్రశమయే దసంశయమ్.

తా. మునగవేరుపట్ట, ఓమము, ఉలిమిడిపట్ట, మానిపసుపు, పసుపు, రావిపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు రక్తబోళచూర్ణమును కలిపి త్రాగిన నిస్సంశయముగ సంతర్విద్రధులు హరించు.

శ్లో. వర్షాభూ వరుణాంఘ్రిభ్యాం క్వాథో విద్రధినాశనః.

తా. తెల్లగలిజేరువేరు, ఉలిమిడివేరు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పానంబొనర్చిన విద్రధులు నివారణమగు.

ఇట్లు విద్రధిచికిత్స ముగిసెను.

వ్రణలక్షణము.

శ్లో. ఏకదోషోత్థిత స్సాధ్యో వ్రణానాం పూర్వలక్షణమ్
షడ్విధస్స్యా త్పృథ క్సర్వరక్తాగంతునిమిత్తజః.

తా. వాతదోషము, పిత్తదోషము, శ్లేష్మదోషము, సన్నిపాతము, రక్తదోషము, ఆగంతుకము, లన నాఱుదోషంబులచే వ్రణంబులు జనించు. ఇం దొకదోషము, ఆగంతుకము, లన నాఱుదోషంబులచే వ్రణంబులు జనించు. ఇం దొకదోషము నాశ్రయించి జనించిన వ్రణములు సాధ్యంబులనియు, యనేకదోషబులచే జనించిన వ్రణములసాధ్యంబులనియు ఎఱుంగవలయు.

శ్లో. మందోష్మతా ల్పశోఫత్వం కాఠిన్యం త్వక్సవర్ణతా
మందవేదనతా చైవ వ్రణశోఫస్య లక్షణమ్.

తా. కించిదుష్ణము, కించిచ్ఛోఫ, కఠినత్వము, చర్మమునకు సమానమగువర్ణము, స్వల్పవేదన, ఇవి గలిగియుండిన వ్రణశోఫయని ఎఱుంగవలయు.

శ్లో. ద్విధా వ్రణస్సువిజ్ఞేయ శ్శారీరా గంతుభేదతః
దోషై రేక స్తయో రన్య శ్శస్త్రాదిక్షతసంభవః.

తా. మఱియు వ్రణంబులు శారీరంబులనియు, ఆగంతుకంబులనియు రెండువిధంబులుగ నుండు. అందు వాతాదిదోషంబులచే జనించిన వ్రణంబులు శారీరంబులనియు. ఆయుధతాడనములచే జనించిన వ్రణములు ఆగంతుకములనియు, ఎఱుంగవలయు.

శ్లో. స్తబ్ధః కఠినసంస్పర్శో మహాస్రావో మహారుజః
తుద్యతే స్ఫురతి శ్శ్యావో వ్రణో మారుతసంభవః.

తా. వ్రణంబులు స్తబ్ధముగను, కఠినముగను, మిగుల చీము, రక్తము, ఇవి స్రవింపుచుండుట, పోట్లు, చుఱుకు, ఇవి గలిగియుండుట, స్ఫురింపుచుండుట, ధూమ్ర

వర్ణము గలిగియుండుట, ఇట్టి లక్షణంబులు గలిగియుండిన వాతవ్రణంబులని యెఱుంగ వలయు.

శ్లో. పూతి పూయా తిదుష్టాస్ర క్స్రావ్యుత్సంగీ చిరస్థితః
దుష్టవ్రణో తిగంధాది శ్శుద్ధలింగవిపర్యయః.

తా. దుర్గంధముగల చీము, చెడినరక్తము, ఇవి స్రవింపుచుండుట, వ్రణము బిగబట్టియుండుట, వ్రణము తోఁజెబారి దీర్ఘకాలము నెలకొనియుండుట, ఇట్టిలక్షణంబులు గలిగియుండిన నది దుష్టవ్రణంబని యెఱుంగవలయు.

శ్లో. కపోతవర్ణప్రతిమో యస్యాంతః క్లేదవర్జితః
స్థిరశ్చ పిటికావాంశ్చ రోహతీతి తమాదిశేత్.

తా. పావురాయిపిట్టవర్ణము గలిగియుండుట, వ్రణమధ్యంబున శుష్కించి కఠినంబై చిరకాలము స్థిరముగనుండుట, వ్రణంబుపై చిదుములు జనించియుండుట, ఇట్టి లక్షణంబులుగల వ్రణమును రోహతియను వ్రణమని యెఱుంగవలయు.

శ్లో. ప్రవృత్తపూయరుధిరా వ్రణాయేషాం చ మర్మసు
క్రియాభి స్సమ్యగారబ్ధా నసిద్ధ్యంతిచయేవ్రణాః.
ఏతా న్వివర్జయేద్వైద్య స్సంరక్షేదాత్మనోయశః.

మర్మస్థలములయందు వ్రణముజనించి యందు దౌర్గంధ్యముతో గూడిన చీము, రక్తము, స్రవింపుచుండిన నావ్రణము కుదురుట దుర్లభంబుగాన నట్టిరోగికి యశస్సు నపేక్షించెడి వైద్యుండు చికిత్స జేయంజనదు.

వ్రణ చికిత్స.

శ్లో. శిరీషోన్మత్తవాకూచీ హింస్రా కాలాసుదర్శనః
తండులీయక మూలం చ ప్రలేప శ్శోఫనాశనః.

తా. దిరిశనపువిత్తులు, ఉమ్మెత్తాకు, భావంచివిత్తులు, జటామాంసి, నీలియాకు, నేరేడుపట్ట, చిఱ్ఱివేళ్లు, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి వ్రణములకు లేపనముజేసిన నవి నివారణమగు.

శ్లో. తిలకల్క స్సలవణో ద్వేహరిద్రే త్రివృద్ఘృతమ్
మధుకం నింబపత్రాణి లేపస్స్యా ద్వ్రణశోధనః.

తా. గానుగపిండి, సైంధవలవణము, మానిపసుపు, పసుపు, తెల్లతెగడ, అతిమధురము, వేపాకు, వీటిని సమభాగములుగ దంచి యందు తగుమాత్రముగ నెయ్యివైచి నూరి వ్రణములకు లేపనముజేసిన నవి నశించు.

శ్లో. తిలసైంధవ యష్ట్యాహ్వా నింబపత్ర నిశాయుతైః
త్రివృన్మధుయుతైః పిష్టైః ప్రలేపో వ్రణశోధనః.

తా. నువ్వులు, సైంధవలవణము, అతిమధురము, వేపాకు, మానిపసుపు, పసపు, తెల్లతెగడ, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తేనెవైచి మర్దించి వ్రణములకు లేపనముజేసిన నవి నివర్తియగు.

శ్లో. న్యగ్రోధోదుంబరాశ్వత్థ కదంబ ప్లక్ష వేతసః
కరవీరార్క కటుకా కషాయోరోపణే హితః.

తా. మఱ్ఱిపట్ట, అత్తిపట్ట, రావిపట్ట, కడపపట్ట, జువ్విపట్ట, ప్రబ్బలిపట్ట, తెల్లగన్నేరు వేరుపట్ట, జిల్లేడువేరు, కటుకరోహిణి, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి వ్రణములకు లేపనముజేసినను, యొత్తడమువేసినను, నవి శీఘ్రంబుగ నివర్తియగుటయగాక మాంసభరితంబులై స్వస్థంబగు.

శ్లో. శోఫే మహతిసంవృద్ధే శాంతి శ్శోణితమోక్షణాత్
ఏకతశ్చక్రియా స్సర్వా రక్తమోక్షణమేకతః.

తా. వ్రణములయం దధికముగ వాపుగలిగియుండిన రక్తమును స్రవింపంజేయవలయు. మఱియు చికిత్సలు జేయుటకన్నను సర్వవ్రణములయందును రక్తమును స్రవింపంజేయుటయే శ్రేష్ఠంబైనక్రియగ నున్నయది.

శ్లో. హరత్యష్టాంగులం తుంబీ శృంగంచ ద్వాదశాంగులమ్
సిరా సర్వాంగజం రక్తం జలౌకా చతురంగుళమ్.

తా. నాడులు, సర్వాంగము, వీటియందలి దుష్టరక్తమును ఎనిమిదంగుళముల ప్రమాణముగల సొరకాయ బుఱ్ఱలచేతను. పండ్రెండంగుళముల ప్రమాణముగల కొమ్ములచేతచేతను, నాలుగంగుళముల ప్రమాణముగల జలగలచేతను, స్రవింపంజేయవలయు.

శ్లో. యేక్లేదపాకేసతి గంధవంతో వ్రణా మహాంతస్సరుజ స్సశోఫాః
వ్రయాంతితే గుగ్గులుమిశ్రితేన పీతేన శాంతి త్రిఫలాజలేన.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు తగుమాత్రముగ శుద్ధిజేసిన గుగ్గిలచూర్ణమును కలిపి త్రాగిన చీముపట్టి పక్వమై దుర్గంధము, పోట్లు, వాపు, వీటితో గూడియుండెడి వ్రణములు నశించు.

శ్లో. నింబపత్ర తిలా దంతీ త్రివృత్సైంధవ మాక్షికమ్
దుష్టవ్రణప్రశమనో లేప శ్శోధనకేసరీ.

తా, వేపాకు, నువ్వులు, నేలదంతివేరు, తెల్లతెగడ, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తగుమాత్రముగ తేనెగలిపి నూరి దుష్టవ్రణములు, వాపుగలవ్రణములు, వీటికి లేపనముజేసిన నవి హరించు. (సింహామువంటి యీనింబపత్రాది లేపనము యేనుగంబోలిన వ్రణములను హతంబుగావించు.)

శ్లో. అభయా త్రివృతా దంతీ లాంగలీ మధు సైంధవైః
సుషవీపత్రదుత్తూరకర్ణ మోటకుఠారికా.
పృథగేతే ప్రలేపేన గంభీరవ్రణశోషణాః.

తా. కరక్కాయలు, తెల్లతెగడ, నేలదంతివేరు, చన్నచర్లగడ్డ, సైంధవలవణము, నల్లజీలకఱ్ఱ, లేక పిప్పళ్ళు, తాళిశపత్రి, ఉమ్మెత్తసమూలము, నల్లతుమ్మపట్ట, గగ్గరవేరు, వీటిలో దేనినైనను తేనెచే ఖల్వమున చక్కగ మర్దించి వ్రణములకు లేపనము జేసిన నవి నివారణమగు.

శ్లో. అగ్నిదగ్ధే వ్రణే సమ్యక్ప్రియుఙ్ఞీతచికిత్సకః.

తా. మఱియు నగ్నిచే దగ్ధంబులై వ్రణంబులకు పైఔషధంబులను లేపనము జేసిన నవి నివర్తియగు.

శ్లో. సద్యఃక్షతం వ్రణంవైద్య స్సశూలంపరివర్జయేత్.

తా. వ్రణములు పక్వంబులై భిన్నంబులైనపిపద యందు శూల గలిగియుండిన నావ్రణంబులు కుదురుట దుర్లభంబుగాన వాటికి చికిత్స జేయంజనదు.

శ్లో. యష్టీమధుకయుక్తేన కించిదుష్ణేనసర్పిషా
మత్వాగంతువ్రణంవైద్యే ర్ఘృతక్షౌద్రసమన్వితమ్.
శక్తిక్రియాప్రయోక్తవ్యా పిత్తరక్తోష్మణా నిశి.

తా. అతిమధురముకు చూర్ణంబొనర్చి యందు కొంచముగ నెయ్యికలిపి కించి నుష్ణముజేసి వ్రణములకు లేపనముజేయుంటయ గాక పిత్తోద్రేకము, రక్తశోధకము, వీటిని గావించెడిపదార్థములు, ఉష్ణకరము లగుపదార్థములు, వీటిలో నెయ్యి, తేనె కలిపి రాత్రులయందు సేవించిన ఆగంతుక వ్రణములు నశించు.

శ్లో. ఆదాభగ్నంవిదిత్వాతు సేచయే చ్ఛీతవారిణా
పంకేనాలేపనం కార్యం బంధనంచకుశాన్వితమ్.
ఆలేపనార్థంమంజిష్ఠా మధుకంచామ్లపేషితమ్
శతధౌతఘృతోన్మిశ్రం శాలిపిష్టంచలేపనమ్.
నాడీనాంగతిమన్వీక్ష్య శస్త్రేణోత్పాట్యకర్మవిత్.

తా. అభిఘాతముచే నెముకలు భిన్నంబులయ్యోనేని వాటిని ప్రథమంబున శీతోదకంబుచే సేచనముజేసి పిదప నాడులకు వేధగలుగకుండునటుల శస్త్రముచే

భిన్నంబులైన నెముకలను బైలువెడలునటులం జేయుటయగాక యాయెముకలను క్రమంబుగ సంధారణం బొనర్చి యందుపై మృదువుగనుండెడి యెఱ్ఱమన్ను లేపనము జేసి మంజిష్ఠ, అతిమధురము, వీటిని నిమ్మపండ్లరసముచే నూరి దర్భాదులయందు వైచి వ్రణములకు కట్టుగట్టుటయేగాక నేతిలో ౧౦౦ మార్లు నుదకముబోసి చక్కగ మర్దించియందు మృదువుగనుండెడి వరిపిండిని మిశ్రమముజేసి లేపనంబొనర్చిన అభిఘాతాదులచే జనించిన వ్రణములు నివర్తియగు.

శ్లో. ఘృతంసదుగ్ధం వ్రణతర్పణేనహన్యాద్గతింకోష్ఠగతాపియాస్యాత్.

తా. పాలు, నెయ్యి, వీటిని కలిపిపుచ్చుకొని ఉదరంబున జనించియుండెడి సర్వవ్రణములు నివారణమగు.

శ్లో. జాత్యర్క శమ్యాక కరంజ దంతీ
సింధూత్థ సౌవర్చల యావశూకైః
వర్తిఃకృతా హంత్యచిరేణనాడీం
స్నుక్ క్షీరపిష్ట్వా సహసైంధవేన.

తా. జాజియాకు, జిల్లేడుపట్ట, రేలపట్ట, కానుగపట్ట, నేలదంతివేరుపట్ట, సైంధవలవణము, సౌవర్చలవణము, యవక్షారము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసియందు బొంతజెముడుపాలుబోసి నూరి వస్త్రమునకు పట్టించి నాడీవ్రణములకు వేయుటయగాక వర్తిజేసి యావ్రణంబులలో చెక్కించినను, లేక సైంధవలవణమును బొంతజెముడుపాలచే నూరి వస్త్రమునకు పట్టించి వర్తిజేసి వ్రణంబులలో సెక్కించినను, * నాడీవ్రణములు నశించు.

శ్లో. కృశదుర్బలభీరూణాం నాడీ మర్మాశ్రితా యుతా
క్షారమాత్రేణ సంఛిద్యా స్నశస్త్రేణకదాచన.

తా. కృశించియుండెడివారు, దుర్బలులు, భయపడువారు, వీరలకు మర్మస్థానములయందు నాడీవ్రణములు జనించెనేని వాటిని క్షారముచేతను, గోవు మొదలగు వాటిమూత్రములచేతను, నివర్తిజేయవలయునే గాని శస్త్రమునుమాత్రము ప్రయోగింపంజనదు.

శ్లో. సమూలపత్రాంనిర్గుండీం పీడయత్వా రసేనతు
తేనసిద్ధంసమంతైలం నాడీదుష్టవ్రణాపహమ్.

తా. వావిలిసమూలమును దంచి రసముదీసి సమముగ నువ్వులనూనె కలిపి మం
నపక్వముగ కాచి యాతైలమును నాడీసంబంధమగు దుష్టవ్రణములకు లేపనవ
జేయుచుండిన నవి నివారణమగు.

---

* నాడీవ్రణమనగా— నారపుండ్లు.

శ్లో. నరాస్థితైలలేపేన స్ఫుటితశ్శుష్యతి వ్రణః.

తా. నరునియస్థులను కుండయందునిచి పాతాళయంత్రముచే తైలముదీసి యా తైలమును భిన్నంబైన వ్రణములకు లేపనముజేయుచుండిన నవి యతిశీఘ్రంబుగ నివర్తియగు.

శ్లో. విడంగత్రిఫలావ్యోష చూర్ణంగుగ్గులునా సమమ్
సర్పిషావటికాంకుర్యా త్ఖాదేద్వా హితభోజనైః.
దుష్టవ్రణాపచీమేహ కుష్ఠనాడీవిశోధనః.

తా. వాయువిళంగములు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికపరుగు, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికి సమముగ శుద్ధిజేసిన గుగ్గిలపుచూర్ణమును కలిపి యందు నెయ్యిబోసి ఖల్వమున చక్కగ మర్దించి రేగుగింజంతమాత్రలు జేసి యందొకమాత్రను దేహతత్త్వము నెఱింగి భక్షించిన దుష్టవ్రణములు, అపచియను గండమాలలు, మేహము, కుష్ఠువులు, నాడీవ్రణములు, ఇవియన్నియు నశించు. ఇందుకు పథ్యము:—హితకరము లగువస్తువులను భుజింపందగు.

శ్లో. మనశ్శిలాసమంజిష్ఠా కారాచరజనీద్వయమ్
ప్రలేపస్సఘృతక్షౌద్ర స్త్వగ్విశుద్ధికర స్స్మృతః.

తా. మణిశిల, మంజిష్ఠ, యవక్షారము, మానిపసపు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు నెయ్యి, తేనె, కలిపి ఖల్వమున చక్కగ మర్దించి చర్మగతవ్రణములకు లేపనముజేయుచుండిన నవి నశించు.

శ్లో. కరంజారిష్టనిర్గుండీరసో హన్యా ద్వ్రణక్రిమీన్.

తా. కానుగాకు, వేపాకు, వావిలియాకు, వీటిని దంచి రసముదీసి కించిదుష్ణముజేసి పుచ్చుకొనుటయగాక యారసమును లేపనము సగా జేయుచుండిన వ్రణసంబంధములగు క్రిములు నశించుటయ గాక వ్రణంబులును నివర్తియగు.

శ్లో. నింబశమ్యాకజాత్యర్క సప్తపర్ణాశ్వమారకాః
క్రిమిఘ్నామూత్రసంయుక్తా సేకలేపనధావనైః.

తా. వేపపట్ట, రేలపట్ట, జాజిఆకు, జిల్లేడు, ఏడాకులఅరటి, తెల్లగన్నేరువేరు, వీటిని సమభాగములుగ దంచి యందు గోమూత్రముబోసి కషాయముబెట్టి సుఖోష్ణముగ వ్రణములకు లేపనము, కాపడము, కడగడము, వీటిని గావించిన యందలి క్రిములు నశించు.

శ్లో. జాతీనింబపటోలపత్రకటుకా దార్వీనిశాసారిబా
మంజిష్ఠాభయసింధుతుత్థమధుకై ర్నక్తాహ్వబీజైస్సమైః

సర్పిస్సిద్ధమనేనసూత్మ్సవదనా మాంసాశ్రితా స్స్రావిణో
గంభీరాస్సరుజో వ్రణాస్సుగతికా శ్శుధ్యంతి రోహంతి చ.

తా. జాజి ఆకు, వేపాకు, చేదుపొట్లాకు, కటుకరోహిణి, మానిపసపు, పసపు, తెల్లసుగంధిపాలవేరు, మంజిష్టి, కరక్కాయలు, లేక నల్లవట్టివేరు, సైంధవలవణము, మైలతుత్తము, అతిమధురము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికి సమముగ కానుగవిత్తుల చూర్ణమునుకలిపి యందు దావునెయ్యి బోసి ఘృతపక్వముగ కాచి యానెయ్యిని సాంగోతలమున గ్రహించి సన్నముగ రంధ్రములుబడి మాంసమును నాశ్రయించుకొని చీము, రక్తము, వీటిని స్రవింపంజేయుచు అంతర్గతమై వేదనతో గూడి యుండెడి వ్రణములకు లేపనముజేయుటయ గాక వత్తినిజేసి యందు దెక్కించిన నావ్రణములు నశించు.

శ్లో. పటోలీనింబపత్రాణాం క్వాథ స్సంశోధనే హితః
కల్కస్సంరోపణేశస్త స్తిలానాంమధుకాన్వితః.

తా. చేదుపొట్లాకు, వేపాకు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి దీనిచే వ్రణములను కడుగవలయు. ఇట్లొనర్చిన సర్వవ్రణములు నివర్తియగు. మఱియు నువ్వులు అతిమధురము, వీటిని సమభాగములుగ చూర్ణంబొనర్చి కల్కముజేసి వ్రణములకు లేపనముజేయుచుండిన నవి మాంసభరితంబులై స్వస్థంబులగు.

ఇట్లు వ్రణచికిత్స ముగిసెను.

* భగందరలక్షణము.

శ్లో. గుదస్యద్వ్యగుంళేదేశే పార్శ్వతఃపిటికా భవేత్
భిన్నోభగంధరోజ్ఞేయ స్సచ పంచవిధస్స్మృతః.

తా. గుదస్థానంబునకు రెండంగుళములకు పైన పార్శ్వమునందు నొక గ్రంథి జనించి యది కాలక్రమంబుగ భిన్నంబగు. ఇదియ భగందరోగము. మఱియు నీభగందరము లైదువిధంబులుగ నుండు.

శ్లో. క్షతోద్గతిః పాయుగతావివర్ధతే
హ్యుపేక్షణాత్సాక్రిమిభిర్విదార్యతే
ప్రకుర్వతేమార్గమనేకథాముఖై
ర్వ్రణై స్తదున్మార్గిభగందరంభవేత్.

---

* భగందర మనగా—ఆసనపవిత్రము.

తా. ఇట్లుత్పన్నంబయిన భగందరమున కంటకాకారంబులగు చిదుము లుత్పన్నంబులై నవి మలద్వారమువరకు వ్యాపించి వృద్ధిజెందు. కావున దీనికి చికిత్సలం జేయవలయు. ఇట్లు చికిత్సలంజేయక నుపేక్షించిన నది భిన్నంబై యందు క్రిములు జనించు. ఇటుల జనించిన క్రిములు, రక్తము, మాంసము, వీటిని భుజింపందొడంగుటచే వ్రణము విస్తీర్ణమయి యం దనేకతూట్లు గలుగు. ఇటుల జనించినతూట్లన్నియు నేకంబై ఒక ద్వారంబగు. ఇదియ ఉన్మార్గి భగందరము.

భ గ ం ద ర చి కి త్స.

శ్లో. కుష్ఠం త్రివృత్తిలా దంతీ మాగధీ సైంధవం మధు
రజనీత్రిఫలాతుత్థం హితం స్యాద్వ్రణలేపనమ్.

తా. కోష్ఠు, తెల్లతెగడ, నువ్వులు, నేలదంతివేరు, పిప్పళ్ళు, సైంధవలవణము, పసపు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, మయిలతుత్తము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తేనెకలిపి చక్కగ మర్దించి భగందరములకు లేపనముజేసిన నవి నశించు.

శ్లో. రసాంజనం హరిద్రే ద్వే మంజిష్ఠానింబపల్లవాః
త్రివృత్తేజోవతీ దంతీ కల్కో నాడీవ్రణాపహః.

తా. రసాంజనము, మానిపసపు, పసపు, మంజిష్ఠ, వేపచిగుళ్ళు, తెల్లతెగడ, మాల్కంగణీవిత్తులు, నేలదంతివేరు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యం దుదకముబోసి నూరి భగందరములకు లేపనముజేసిన నవి నివారణమగు.

శ్లో. నిశార్కక్షీరసింధ్వగ్నిపుంఖిలాంగలివత్సకైః
ఏభిః ప్రసాధితం తైలం భగందరవినాశనమ్.

తా. పసుపు, సైంధవలవణము, చిత్రమూలము, తెల్లవెంపలివేరు, మంజిష్ఠ, కొడిశవిత్తులు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు జిల్లేడుపాలు, నువ్వులనూనెబోసి తైలపక్వముగ కాచి భగందరములకు లేపనముచేసినను, లేక వైతైలమునందు వత్తిని దడిపి యం దెక్కించినను, నవి నివారణమగు.

శ్లో. త్రిఫలారససంయుక్తం బిడాలాస్థిప్రలేపనమ్
దుష్టవ్రణం నిహంత్యాశు భగందరహరం పరమ్.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, వీటికషాయముచే పిల్లియెముకను గంధముదీసి భగందరములు, దుష్టవ్రణములు వీటికి లేపనముజేసిన నవి నివారణమగు.

శ్లో. చిత్రకార్కత్రివృత్పాఠామలయూహామమారకా
సుధావచాలాంగలికీః హరితాళం సువర్చికామ్.
జ్యోతిష్మతీం చ సంహృత్య తైలం ధీరో విపాచయేత్
ఏతద్ధి స్యందనం నామ తైలం దద్యాద్భగందరే.
శోధనం రోపణం చైవ సవర్ణకరణం తథా.

తా. చిత్రమూలము, తెల్ల తెగడ, అగరుశొంఠి, భావంచివిత్తులు, గన్నేరువేరు, వస, చన్నచర్లగడ్డ, హరితాళకము, సౌవర్చలవణము, మాల్కంగణివిత్తులు, వీటిని సమ భాగములుగ చూర్ణముజేసి యందు జిల్లేడుపాలు, బొంతజెముడుపాలు కలిపి దీనికి రెండింతలు నువ్వులనూనె బోసి తైలపక్వముగ కాచి భగందరములకు లేపనముజేసిన నవి నశించు. మరియు నీతైలము, భగందరములను శోధించుటకును, వాటిని నివార ణముజేయుంటకును, యందలిచీమును వెడలింపంజేయుంటకును, వాపు, నొప్పి, వీటిని నివృత్తిజేయుంటకును, వ్రణంబులను హరింపంజేసి యవి మాంసపూరితం బగునటుల జేయుటకును, నుపయోగింపందగు. (ఇది స్యందనతైలము.)

వాక్యమ్. పూర్వోక్తత్రిఫలాగుగ్గులుం భక్షయేత్.

తా. మఱియు ముం దుదహరింపబడిన త్రిఫలగుగ్గిలమును సేవించిన భగందర ములు నివారణమగు.

శ్లో. ఖదిరత్రిఫలాక్వాథో మహిషీఘృతసంయుతః
విడంగచూర్ణసంయుక్తో భగందరవినాశనః.

తా. చంద్రచావ, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, వీటిని సమ భాగములుగ దంచి కషాయముబెట్టి అందు బఱ్ఱెనెయ్యి, వాయువిళంగముల చూర్ణము కలిపి సేవింపుచుండిన భగందరము నివారణమగు.

శ్లో. శునోస్థిభూలతాతక్రపేషితా ఖరరక్తయుక్
లేపో భగందరం హన్యాన్నరాస్థ్నాం తైలమేవ చ.

తా. కుక్కయెముకలు, భూలతలు, వీటిని సమభాగములుగ మజ్జిగచే నూరి యందు గాడిదెరక్తంబును కలిపి భగందరములకు లేపనముచేసినను, నరునియెముకలలో తైలమును దీసి లేపనముజేసినను నవి నివృత్తియగు.

ఇట్లు భగందరరోగచికిత్స ముగిసెను.

* ఉపదంశలక్షణము.

శ్లో. హస్తాభిఘాతాన్నఖదంతఘాతాదధావనాదత్యుపసేవనాద్వా
యోనిప్రదోషాచ్చ భవంతిశిశ్నే పంచోపదంశా వివిధప్రకారాః.

తా. చేతులు, గోళ్ళు, దంతములు, వీటి యభిఘాతముచేతను, సురతానంతరము శిశ్నమును గడుగక నుపేక్షించుటచేతను అతిమైథునం బొనర్చుటచేతను, యోని దోషముచేతను, మేఢ్రంబున నయిదువిధంబులగు ఉపదంశరోగములు జనించు. ఇటుల జనించిన ఉపదంశరోగము లనేకవిధంబులుగ నుండు.

శ్లో. సతోదభేదస్ఫురణైస్సకృష్ణై స్స్ఫోటైర్వ్యవస్యేత్పవనోపదంశమ్.

తా. వేదన, పగుళ్ళు, స్ఫురణము, కృష్ణవర్ణము, వీటితోగూడి బొబ్బలును గలిగియుండెనేని వాతోపదంశరోగంబని ఎఱుంగవలయు.

శ్లో. కాలేన శోఫక్రిమిదాహపాకై ర్విశీర్ణశిశ్నో మ్రియతేస తేన.

తా. మరియు శిశ్నంబున కాలక్రమముగ శోఫయునుగలిగి పురుగులుజనించి తాపసహితమయి శిశ్నము బగిలి పొంగుపారి సళ్ళినట్లుండెనేని నట్టి యుపదంశరోగి యమునిసదనంబునకుం జను.

ఉపదంశ చికిత్స.

శ్లో. పటోలనింబత్రిఫలాకిరాతైః క్వాథం పిబేద్వాఖదిరాసనాభ్యామ్
సగుగ్గులుంవా త్రిఫలాయుతంవాసర్వోపదంశాపహరః ప్రయోగః.

తా. చేదుపొట్లు, వేపపట్ట, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, సీమనేలవేము, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి త్రాగినను, లేక చండ్రచావ, వేగిసపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు కరకతాండ్ర ఉశిరికల చూర్ణమునయినను, శుద్ధిజేసిన గుగ్గిలచూర్ణమునయినను కలిపిత్రాగినను, ఉపదంశములన్నియు నశించు.

శ్లో. వటప్రరోహార్జునజంబుపథ్యాలోధ్రం హరిద్రాసహితః ప్రలేపః
సర్వోపదంశేష్వవరోపణార్థం చూర్ణం చ తజ్జం విమలాజలేన.

తా. మఱ్ఱిచిగుళ్ళు, మద్దిపట్ట, నేరేడుపట్ట, కరక్కాయలు, లొద్దుగపట్ట, పసపు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు బొంతజెముడుపాలు కలిపి చక్కగ నూరి శిశ్నమునకు లేపనముజేసిన సమస్తోపదంశములు నివృత్తియగుటయగాక మాంసభరితంబులయి స్వస్థంబులగు.

---

* ఉపదంశంబనగా:—సుఖసంకటరోగము.

శ్లో. దహేత్కటాహే త్రిఫలాంతామ్మషీం మధుసంయుతామ్
కృత్వోపదంశే లేపోఽయం సద్యో రోపయతి వ్రణమ్.

తా. కరకతాండ్రఉశిరికలను సమభాగములుగ ఇనుపబాణలిలో వైచి మశిజేసి యామశిని తేనెచే నూరి శిశ్నమునకు లేపనముచేసిన ఉపదంశరోగము మాంసభరితంబయి శీఘ్రంబుగ స్వస్థంబగు.

శ్లో. సర్జికాతుత్థకాసీసం శైలేయకరసాంజనమ్
మనశ్శిలాసమైశ్చూర్ణం విసర్పివ్రణనాశనమ్.

తా. సర్జక్షారము, మయిలతుత్తము, అన్నభేది, శిలాజిత్తు, రసాంజనము, మణిశిల వీటిని సమభాగములుగ చూర్ణముజేసి తేనెచే మర్దించి శిశ్నమునకు లేపనముజేసిన ఉపదంశములు, విసర్పి యనువ్రణము, ఇవి నివారణమగు.

శ్లో. అశ్వత్థోదుంబరప్లక్షవటవేతసజశ్శృతః
వ్రణశోఫోపదంశానాం నాశకః క్షాళనైస్సృతః.

తా. రావి, అత్తి, జువ్వి, మఱ్ఱి, ప్రబ్బలి, వీటిపట్టలను సమభాగములుగ దంచి కషాయముబెట్టి శిశ్నమును హితోష్ణముగగడిగిన వ్రణములు, వాపుసహితమగు ఉపదంశములు ఇవి నివృత్తియగు.

శ్లో. శుద్ధసూతం చ భల్లాతం పిప్పలీమూలపిప్పలీ.
ఆకల్లుకం జాతిపత్రీ ఖురకం దేవపుష్పకమ్.
మర్దయేత్సమభాగేన పురాణగుడమిశ్రితమ్
ఉపదంశేషు సర్వేషు ప్రమాణం రక్తికా వటీ.

తా. శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన జీడిగింజలు, పిప్పళ్లు, మోడి, అక్కలకఱ్ఱ, జాజిపత్రి, వంగభస్మము, లవంగములు, వీటిని సమభాగములుగ మర్దించి యందు పాతబెల్లమువైచి ఖల్వమున చక్కగ మర్దించి గురిగింజలంత మాత్రలుజేసి పూట కొక మాత్రచొప్పున ప్రాతస్సాయంకాలములయందు భక్షించిన ఉపదంశంబులన్నియు శీఘ్రంబుగ నివారణమగు.

ఇట్లు ఉపదంశచికిత్స ముగిసెను.

శుక్రదోషలక్షణము.

శ్లో. తైస్తైర్భావైరహృద్యైస్తు రిరంసోర్మనసి క్షతే
ద్వేష్యస్త్రీసంప్రయోగాచ్చ క్లైబ్యం తన్మానసం స్మృతమ్.
కటుకామ్లోష్ణలవణైరతిమాత్రోపసేవితైః
సౌమ్యధాతుక్షయో దృష్టః క్లైబ్యం తదపరం స్మృతమ్.

అతివ్యవాయశీలో యో న చ వాజిక్రియారతః
ధ్వజభంగమవాప్నోతి సశుక్రక్షయ హేతుజమ్.
మహతా మేఢ్రరోగేణ మర్మచ్ఛేదేన వా పునః
క్లైబ్యమేతచ్చతుర్థం స్యాన్నరాణాం పుంస్త్వోపఘాతజమ్.
జన్మప్రభృతి యః క్లీబః క్లైబ్యం తత్సహజం స్మృతమ్
బలినః క్షుబ్ధమనసో నిరోధాద్బ్రహ్మచర్యతః.
షష్ఠం క్లైబ్యం మతం తత్తు స్థిరశుక్రనిమిత్తజమ్
అసాధ్యం సహజం క్లైబ్యం మర్మచ్ఛేదాచ్చ యద్భవేత్.
సాధ్యానామితరేషాం తు కార్యో హేతువిపర్యయః.

తా. స్త్రీసంభోగేచ్ఛగలపురుషునికి మనోహరంబులుగాని ఆయాభావములచే మనస్సునకు వ్యథగలుగుటచేతను, ద్వేషయుక్తురాలగు వనితాసంభోగముచేతను, కారము, పులుసు, ఉప్పు, ఉష్ణముగలపదార్థములు, వీటిని మిగుల భుజించుటవలన సౌమ్యంబనుధాతువు క్షయించుటచేతను, సదా మైథునం బొనర్చుటవలన శిశ్నమునకు భంగము గలుగుటచేతను, సుఖసంకటము మొదలగు మేఢ్రరోగములచేతను, మర్మచ్ఛేదనముచేతను, బలవంతునికి మనస్సంతాపము గలుగుటచేతను, బ్రహ్మచర్యవ్రతము బూని వీర్యమును నిరోధించుటచేతను శుక్రదోషముగలుగు. మరియు జన్మప్రభృతి నపుంసకుడుగనుండిన నది సహజంబయిన వీర్యనష్టంబేను. అయినను మర్మచ్ఛేదముచే గలిగెడి వీర్యనష్టంబును, జన్మప్రభృతి నపుంసకత్వంబునకు హేతువుగనుండెడి వీర్యనష్టంబును, చికిత్సంజేయుంట కసాధ్యంబులనియు, తక్కినవన్నియు సాధ్యంబులనియు, ఎఱుంగవలయు.

శు క్ర దో ష చి కి త్స.

శ్లో. ఘృతభ్రష్టో దుగ్ధమాషపాయసో వృష్య ఉత్తమః
దధ్నస్సమం శరచ్చంద్రసన్నిభం దోషవర్జితమ్.

తా. నేతితోవేయించిన మినుపపప్పును ఆవుపాలలోవైచి శర్కరకలిపి పాయసముజేసి పానంబొనర్చిన "శరత్కాలచంద్రునింబోలి" దోషవర్జితుం డగుటయ గాక మిగుల వీర్యవృద్ధియుం కలుగు.

శ్లో. శతావర్యుచ్చటాచూర్ణం పేయమేవం సుఖార్థినా.

తా. చల్లపిల్లిగడ్డలు, తెల్లగురిగింజలు, వీటిని చూర్ణముజేసి ఆవుపాలలో వైచి త్రాగిన నత్యంతముగ వీర్యవృద్ధి గలుగు.

శ్లో. విదారీకందకల్కం తు ఘృతేన పయసా నరః
ఉదుంబరసమం ఖాదన్వృద్ధోఽపి తరుణాయతే.

తా. నేలగుమ్మడుగడ్డను దంచి కల్కముజేసి యందు నెయ్యి, పాలు, కలిపి లేహ్యపక్వముగ వండి అత్తిపండంత భక్షింపుచుండిన వృద్ధునికయినను వీర్యవృద్ధి గలుగు.

శ్లో. బస్తాండసిద్ధే పయసి సాధితా నసకృత్తిలాన్
యః ఖాదేత్స నరో గచ్ఛేత్స్త్రీణాం శతమపూర్వవత్.

తా. మేకపోతువృషణములను చక్కగ మర్దించి ఆవుపాలలోవైచి యుడికించి యందు నువ్వులపిండి కలిపి పక్వముగవండి పలుమారు భక్షింపుచుండిన సంఖ్యాతీతం బగుస్త్రీలతో రతికేళిందేలదగిన వీర్యవృద్ధి గలుగు.

శ్లో. శతావరీరజః ప్రస్థం ప్రస్థం గోక్షురకస్య చ
వారాహ్యాంవింశతిపలం గుడూచ్యాః పంచవింశతిః.
భల్లాతకానాం ద్వాత్రింశచ్చిత్రకస్య దశైవతు
తిలానాం శోధితానాం చ ప్రస్థం దద్యాత్సుచూర్ణితమ్
త్ర్యూషణస్యపలాన్యష్టౌ శర్కరాయాశ్చ సప్తతిః
మాక్షికం శర్కరార్ధేన మాక్షికార్ధేన వై ఘృతమ్.
శతావరిసమం దేయం విదారీకందజం రజః
ఏతదేకీకృతం చూర్ణం స్నిగ్ధే భాండే నిధాపయేత్.
పలార్ధముపయుంజీత యథేష్టం చాపి భోజనమ్
మాసైకముపయోగేన జరాం హంతి రుజామపి.
వలీపలితఖాలిత్యమేహపాండ్వాద్యపీనసాన్
హంత్యష్టాదశకుష్ఠాని తథాష్టావుదరాణి చ.
భగందరం మూత్రకృచ్ఛ్రం గృధ్రసీం సహలీమకామ్
క్షయం చైవ మహాశ్వాసాన్పంచకాసాన్ సుదారుణాన్.
అశీతిం వాతజాన్ రోగాం శ్చత్వారింశచ్చ పైత్తికాన్
వింశతింశ్లైష్మికాం శ్చైవ సంసృష్టాన్ సాన్నిపాతికాన్.
సర్వానర్శోగదాన్ హంతి వృక్షమింద్రాశనిర్యథా.
సకాంచనాభోమృగరాజవిక్రమస్తురంగమంచాప్యనుయాతివేగతః
స్త్రీణాంశతంగచ్ఛతిసోఽతిరేకం ప్రకృష్టదృష్టిశ్చయథావిహంగః.

పుత్రా౯ సంజనయేద్వీరా౯ నరసింహానిభాం స్తథా
నారసింహామిదం చూర్ణం సర్వరోగహరం నృణామ్.

తా. చల్లపిల్లిగడ్డలచూర్ణము ౧ ప్రస్థము, పెద్దపల్లేరుకాయలచూర్ణము ౧ ప్రస్థము, నేలతాటిగడ్డలచూర్ణము ౨౦ పలములు, తిప్పసత్తు ౨౮ ప, శుద్ధిజేసిన జీడిగింజలు ౩౨ ప, చిత్రమూలచూర్ణము ౧౦ ప, తెల్లనువ్వులపిండి ౧ ప్రస్థము, శొంఠి, పిప్పలి, మిరియాలు ౮ ప, శర్కర ౬౦ ప, తేనె ౩౫ ప, ఆవునెయ్యి ౧౬౪ ప, నేలగుమ్ముడుగడ్డచూర్ణము ౧ ప్రస్థము, ఇటుల వీటినెల్ల యేకంబొనర్చి ప్రాతస్సాయంకాలములయం దరపలముచొప్పున నిచ్ఛాపథ్యంబుగనుండి నొకమాసము సేవింపుచుండిన ముదిమి, మేహములు, పాండువు, పీనస, పదునెనిమిది కుష్ఠువులు, ఎనిమిది ఉదరరోగములు, భగందరము, మూత్రకృచ్ఛ్రము, గృధ్రసివాయువు, హాలీమక మనుకామిల, క్షయము, మహాశ్వాసలు, దారుణములైన నైదువిధంబులగు కాసలు, ఎనుబది వాతరోగములు, నలువది పైత్యరోగములు, ఇరువది శ్లేష్మరోగంబులు, ద్వంద్వరోగములు, సన్నిపాతము, మూలరోగములు నివిమొదలగు సర్వరోగంబులు, "పిడుగుచే వృక్షము నశించుభంగి" నశించు. మరియు నీచూర్ణంబును సేవించిన స్వర్ణముంబోలిన కాంతియును, సింహామువంటి పరాక్రమంబును, అశ్వమువంటి వేగంబును, విహంగంబులవంటి దృష్టియును, గలిగి నూర్గురుస్త్రీలతో సురతం బొనర్పందకిన వీర్యవృద్ధియు గలుగుటయగాక నృసింహుని సమానంబగు పుత్రులను జనింపంజేసెదరు. (ఇదియ నారసింహచూర్ణము.)

శ్లో. శర్కరాక్షౌద్రమరిచైస్తుగాక్షీర్యాచ బుద్ధిమా౯
యుక్త్యాయుక్తం ససూత్తైలం నవే కుంభే శుచౌ పుటే.
భార్జితే ప్రక్షిపేచ్ఛితే ఘృతాఢ్యం షష్టికౌదనమ్.
తం దద్యాద్యుపరిష్టాచ్చ రసానం మాత్రయా పిబేత్.
వర్ణస్వరబలోపేతః పుమాం స్తేన వృషాయతే.

తా. మిరియాలు, వెదురుప్పు, సన్నయేలక్కాయలు, వీటిని సమభాగములుగ చూర్ణము జేసియుంచుకొని యొకమృణ్మయభాండంబును నెఱ్ఱగనగునటుల కాల్చి కించిదుష్ణముగ నుండునపు డందు తగుమాత్రముగ శర్కర, తేనె, ఆవునెయ్యి, అరువదిదినంబులకు ఫలించెడి ధాన్యపుఅన్నమును, వైచి పైచూర్ణంబును కలిపి యన్నిటిని యేకంబొనర్చి ప్రత్యహము భక్షింపుచుండిన వీర్యవృద్ధి గలుగు.

శ్లో. గోక్షురకః క్షురకశ్శతమూలీవానరినాగబలాతిబలా చ [మస్తి.
చూర్ణమిదం పయసా నిశి పేయం యస్య గృహే ప్రమదాశత

తా. పెద్దపల్లేరుకాయలు, నీరుగొబ్బివిత్తులు, చల్లపిల్లిగడ్డలు, తీటకొవెలవిత్తులు, చిట్టాముట్టివేళ్ళు, పేరాముట్టివేళ్ళు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి ఆవుపాలలో

కలిపి రాత్రులయందు సేవింపుచుండిన నూఱుగురు సుందరాంగనలతో మన్మథకేళిని సలుపందగిన వీర్యవృద్ధి గలుగు.

శ్లో. ఏవమామలకం చూర్ణం స్వరసేనైవ భావితమ్
శర్కరామధుసర్పిర్భిర్యుక్తం లీఢ్వా పయః పిబేత్.
ఏతేనాశీతివర్షోపి యువేవ పరిహృష్యతి.

తా. ఉశిరికవరుగును చూర్ణంబొనర్చి దాని రసముచేతనే భావనయును జేసి యందు శర్కర, తేనె, నెయ్యి కలిపి పుచ్చుకొని పాలుత్రాగుటయగాక మధురాహారంబులను నొనర్చుచుండిన నెనుబదివత్సరంబుల వృద్ధునికయినను వీర్యవృద్ధి గలుగు.

శ్లో. పిప్పలీలవణోపేతౌ బస్తాండౌ క్షీరసర్పిషా
సాధితౌ భక్షయేద్యస్తు సగచ్ఛేత్ప్రమదాశతమ్.

తా. పిప్పళ్ళు, సైంధవలవణము. మేకపోతువృషణములు వీటిని చక్కగ మర్దించి యం దావుపాలు, నెయ్యి, కలిపి లేహపక్వముగ వండి యందొకపలమును భక్షింపుచుండిన నూఱుగురు స్త్రీలతో రమించదగిన వీర్యవృద్ధి గలుగు.

శ్లో. కర్షం మధుకచూర్ణస్య ఘృతక్షౌద్రసమన్వితమ్
పయోఽనుపానం యో లిహ్యాన్నిత్యవేగస్స వా భవేత్.

తా. ఒకతులము అతిమధురచూర్ణంబున నెయ్యి, తేనె కలిపి భక్షించి పిదప ఆవుపాలను త్రాగిన సదా కొఱవడని వీర్యవృద్ధి గలుగు.

శ్లో. చూర్ణం విదార్యాస్సుకృతం స్వరసేనైవ భావితమ్
సర్పిఃక్షీరయుతం లీఢ్వా శతం గచ్ఛేద్వరాంగనాః.

తా. నేలగుమ్ముడుగడ్డను చూర్ణంబొనర్చి దాని రసముచేతనే భావనయును జేసి యం దావుపాలు, నెయ్యి, కలిపి త్రాగిన నూఱుగురు వరాంగనలతో సురతంబొనర్పందగిన వీర్యవృద్ధి గలుగు.

శ్లో. స్వయంగుప్తేక్షురకయోర్బీజచూర్ణం సశర్కరమ్
ధారోష్ణేన నరః పీత్వా పయసా న క్షయం వ్రజేత్.

తా. దూలగొండివిత్తులు, నీరుగొబ్బివిత్తులు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికి సమముగ, శర్కర కలిపి యొకతులము చూర్ణమును అప్పుడుపితికి నురుగుతో గూడియుండెడి పాలలో వైచిత్రాగిన నెన్నటికిని కొఱవడని వీర్యవృద్ధిగలుగు.

శ్లో. గోధూమానాం పలశతం నిష్కాథ్యసలిలాఢకే
పాదావశేషే పూతే చ ద్రవ్యాణీమాని దాపయేత్.

గోధూమం గుంజాతఫలం మాషద్రాక్షాపరూషకమ్
కాకోలీ క్షీరకాకోలీ జీవంతీ స శతావరీ.
అశ్వగంధాసఖర్జూరా మధుకంత్ర్యూషణం సితా
భల్లాతకచాత్మగుప్తాసమభాగాని కారయేత్.
ఘృతప్రస్థం పచేదేకం క్షీరం దత్వా చతుర్గుణమ్
మృద్వగ్నినా చ సిద్ధే చ ద్రవ్యాణ్యేతాని నిక్షిపేత్.
త్వగేలాపిప్పలీధాన్యకర్పూరం నాగకేసరమ్
యథాభాగం వినిక్షిప్య సితా క్షౌద్రపలాష్టకమ్.
దత్వేక్షుదండేనాలోడ్య విధివద్వినియోజయేత్
శాల్యోదనేన భుంజీత పిబేన్మాంసరసేన వా.
కేవలస్య పిబేదస్య పలమాత్రాం ప్రమాణతః
న తస్య లింగశైథిల్యం న చ శుక్రక్షయో భవేత్.
బల్యం పరం వాతహరం శుక్రసంజననం పరమ్
మూత్రకృచ్ఛ్రప్రశమనం వృద్ధానాం చాపి శస్యతే.
పలద్వయం తదశ్నీయాద్ద్విరాత్రమతంద్రితః
స్త్రీణాం శతం చ భజతే పీత్వా చానుపిబేత్పయః.
అశ్విభ్యాం నిర్మితం చైత ద్గోధూమాద్యం రసాయనమ్.

తా. నూఱుపలముల గోధుమలను నొకకుండయందు వైచి యందు ఆఢకప్రమాణము నుదకముబోసి కషాయముబెట్టి చతుర్థాంశముగ దించుకొని యందు గోధుమరవ, తెల్లగురిగింజలు, మినపప్పు, ద్రాక్ష, చిట్టీతపండ్లు, కాకోలి, క్షీరకాకోలి, తిప్పసత్తు, పిల్లపీచర, పెన్నేరుగడ్డ, ఖర్జూరము, అతిమధురము, శొంఠి, పిప్పలి, మిరియాలు, శుద్ధిజేసిన జీడిగింజలు, దూలగొండివిత్తులు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి కలిపి యందొకపడి ఆవునెయ్యి, పైకషాయమునకు నాలుగింతలు ఆవుపాలు వైచి చెరుకు తుంటతో కలియబెట్టుచు సూక్ష్మాగ్నిచే వండి యందు లవంగపట్ట, ఏలకులు, పిప్పళ్ళు, మిరియాలు, పచ్చకర్పూరము, నాగకేసరములు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి వస్త్రగాలితమొనర్చి వైచి, చెరుకుతుంటలతో కలియబెట్టి లేహపక్వముగ దించుకొని ప్రత్యహము యొక్కొకపలముచొప్పున భక్షింపుచుండిన రతికాలమునందు లింగశైథిల్యంబును, శుక్రనష్టంబును, గలుగకుండుటయ గాక, శరీరంబునకు బలము, వీర్యవృద్ధి, వీటిని గలుగంజేసి వాతరోగంబును మూత్రకృచ్ఛ్రంబును, బోకడుచు. మరియుం దీనిని ప్రత్యహము ౨ పలములచొప్పున ౧౦ దినములు భక్షించి పాలుత్రాగిన నూర్గురు సుందరులతో బొందదగిన వీర్యవృద్ధియుం గలుగు. ఇందుకు పథ్యము.—శాల్యోద

నంబునైనను, మాంసరసంబునైనను భక్షింపందగు. (ఇది అశ్వినీదేవతలచే నిర్మింపంబడిన గోధూమాదిరసాయనము.)

శ్లో. ఘృతం శతావరీగర్భం క్షీరే దశగుణే పచేత్
శర్కరాపిప్పలీక్షౌద్రయుక్తం తద్వృష్యముచ్యతే.

తా. పొట్టుతీసిదంచిన చల్లపిల్లిగడ్డలు ౨౦ పలములు, ఆవునెయ్యి ౨౦ ప, ఆవుపాలు ౪౦౦ ప, ఇటుల వీటినెల్ల యొకభాండంబునం దునిచి సూక్ష్మాగ్నిచే పాలిగురువరకు కాచి వడియగట్టుకొని యాఘృతంబును గ్రహించి యందు శర్కర, పిప్పలి చూర్ణము, తేనె, వీటిని సమముగ కలిపి ప్రత్యహము సేవింపుచుండిన మిగుల వీర్యవృద్ధి గలుగు.

శ్లో. కూష్మాండకాత్పలశతం సుస్విన్నం నిష్కలీకృతమ్
ప్రస్థం ఘృతస్య తైలస్య తస్మింస్తప్తే ప్రదాపయేత్.
త్వక్పత్రధాన్యాకవ్యోషజీరకైలాద్వయానలమ్
గ్రంథికం చవ్యమానంగపిప్పలీ విశ్వభేషజమ్.
శృంగాటకం కశేరుం చ ప్రలంబంతాళమస్తకమ్
చూర్ణీకృతం పలాంశం చ గుడస్య చ తులాం పచేత్.
శీతీభూతే పలాన్యష్టౌ మధునస్సంప్రదాపయేత్
కఫపిత్తానిలహరం మందాగ్నీనాం చ శస్యతే.
కృశానాం బృంహణం శ్రేష్ఠం వాజీకరణముత్తమమ్
ప్రమదాసు ప్రసక్తానాం యేచ స్యుః క్షీణరేతసః.
క్షయేన చ గృహీతానాం పరమేతద్భిషగ్జితమ్
కాసం శ్వాసం జ్వరం హిక్కాం హంతి ఛర్దిమరోచకమ్.
గుడకూష్మాండకం ఖ్యాతమశ్విభ్యాం సముదాహృతమ్.

తా. ఒకపడి నువ్వులనూనె, ఒకపడి నెయ్యి, వీటిని చక్కగ కాచి యందు నూరుపలములు పైబెరడుదీసిన బూడిదగుమ్మడుపండు బద్దలనువైచి యుడికించి పిదప యందు లవంగపట్ట, లవంగపత్రి, ధనియాలు, శొంఠి, పిప్పలి, మిరియాలు, జీలకఱ్ఱ, చిన్నయేలకులు, పెద్దయేలకులు, చిత్రమూలము, మోడి, చవ్యము, తీటకోవెలవిత్తులు, పిప్పలి, శొంఠి, పరికగడ్డలు, తుంగగడ్డలు, చిట్టాముట్టి, నేలతాటిగడ్డలు, వీటిని దినుసు కొక్కొకతులముచొప్పున చూర్ణముజేసి వైచి యందు నూరుపలముల పాతబెల్లంబును కలిపి లేహపక్వముగ వండి చల్లార్చి యం దెనిమిదిపలముల తేనె కలిపి తగుమాత్రముగ భక్షించిన వాత, పిత్త, శ్లేష్మ, దోషములు, మందాగ్ని, క్షయము, కాసశ్వాసలు, జ్వరము, ఎక్కిళ్ళు, వాంతి, అరుచి, ఇవి నశించుటయే గాక కృశించెడివారలకు బలంబును,

మిగుల స్త్రీసంగమం బొనర్చుటచే క్షీణరేతస్సు గలవారలకు వీర్యవృద్ధియుం గలుగు. (ఇది అశ్వినీదేవతలచే నిర్మింపబడిన గుడకూశ్మాండక లేహము.)

శ్లో. యత్కించిన్మధురం స్నిగ్ధం జీవనం బృంహణం గురు
హర్షణం మనసశ్చైవ సర్వం తద్వృష్యముచ్యతే.

తా. ఒకింత మధురముగల పదార్థములు, స్నిగ్ధపదార్థములు, ప్రాణధారణకర పదార్థములు, పుష్టిని గలుగంజేసెడిపదార్థములు, గురుపదార్థములు, సంతోషకరములగుపదార్థములు, మనస్సున కింపుగలపదార్థములు, వీటిని సేవించిన వీర్యవృద్ధి గలుగు.

శ్లో. భల్లాతకబృహతీఫలదాడిమఫలకల్కసాధితం కురుతే
లింగం మర్దనవిధినా కటుతైలం వాజిలింగాభమ్.

తా. శుద్ధిజేసిన జీడిగింజలు, వాకుడుపండ్లు, దాడింబపండ్లు, వీటిని సమములను కల్కముజేసి సేవించుటయ గాక ఆవనూనెను శిశ్నంబునకు లేపనముజేసికొని సురతం బొనర్చిన శిశ్నము అశ్వమేహనమువలె బలిమిగ నుండుటయ గాక రేతస్ఖలనము సగా గాకయుండు.

శ్లో. కనకరసమసృణవర్తితహయగంధామూలవిశ్వపర్యుషితమ్
మాహిషమివ నవనీతం గతబీజే కనకఫలమధ్యే.
గోమయగాఢోద్వర్తితం పూర్వం పశ్చాదనేన సంలిప్తమ్
భవతి హయలింగసదృశం లింగం కఠినాంగనాదయితమ్.

తా. పెన్నేరుగడ్డను నల్లయుమ్మెత్తాకురసముచే చక్కగ మర్దించి యందు బఱ్ఱె వెన్న కలిపి ముద్దజేసి నల్లయుమ్మెత్తకాయ బొంగులలో నునిచి ఆవుపేడపాదిగి లఘుపుటమువేసి దానిని సాంగశీతలమున గ్రహించి నల్లయుమ్మెత్తకాయల రసముచే ఖల్వమున మర్దించి శిశ్నమునకు లేపనముజేసికొనిన నశ్వమేఢ్రముంబోలి బలిమిగనుండుటచే మదించినస్త్రీలతో రమించిన నాయువతులకు హితంబుగనుండు.

శ్లో. అశ్వగంధావరీకుష్ఠమాంసీ సింహీఫలాన్వితమ్
చతుర్గుణేన దుగ్ధేన తిలతైలం విపాచయేత్.
స్తనలింగకర్ణపాలీవర్ధనం మ్రక్షణాదిదమ్.

తా. పెన్నేరగడ్డ, చల్లపిల్లిగడ్డ, కోష్ఠు, జటామాంసి, పెద్దములకపండ్లు, వీటిని సమభాగములుగ దంచి యొకభాండమునం దునిచి దీనికి నాలుగింతలు ఆవుపాలుపైచి వీటికన్నిటికి సమముగ నువ్వులనూనె బోసి సూక్ష్మాగ్నిచే తైలపక్వముగ వండి దించుకొని శిశ్నము, స్తనములు, వీటికి లేపనముజేసిన నవి మిగుల కఠినంబులగు. ఇది అశ్వగంధతైలము.

శ్లో. మూలేన హయగంధాయా మాహిషీసలిలమర్దితపూర్వం
అథలిప్తంభవతి లఘుకృతరాసభలింగం ధ్రువం పుంసామ్.

తా. పెన్నేరుగడ్డను గంధము దీసి బఱ్ఱెమూత్రంబున కలిపి మేహనమునకు లేపనముజేసికొనిన గార్దభశిశ్నమువలె బలిమిగ నుండు.

శ్లో. నీలోత్పలసితపంకజకేసర మధుశర్కరావలిప్తేన
సురతే సుచిరం రమతే దృఢలింగో భవతి నాభివివరేణ.

తా. నల్లకలువగడ్డలు, తెల్లతామరకుసుమములు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తగుమాత్రము చక్కెర, తేనె, కలిపి మర్దించి లింగమునకు లేపనము జేసికొని సురతంబొనర్చిన నత్యంతసుఖముగ నుండుటయ గాక మేఢ్రంబును దృఢంబుగ నుండు.

శ్లో. సిద్ధం కుసుంభతైలం భూమిలతాచూర్ణమిశ్రితం కురుతే
చరణాభ్యంగేన రతేర్బీజస్తంభాద్దృఢం లింగమ్.

తా. భూమిలతను చూర్ణంబొనర్చి కుసుంభతైలంబున వైచి పాదములకు మర్దించుకొని సురతంబొనర్చిన వీర్యము స్తబ్ధంబుగ నుండుటయ గాక శిశ్నంబును దృఢంబుగ నుండు.

శ్లో. సప్తాహం ఛాగభవసలిలసంస్థం కరభవారుణీమూలమ్
గాఢోద్వర్తనవిధినా లింగస్తంభం కురుతే.

తా. దుష్టపువేరు, చాగవేరు, వీటిని ఏడుదినములు మేకమూత్రములో నానబెట్టి లింగమునకు దట్టముగ లేపనముజేసికొని రతియొనర్చిన వీర్యస్తంభనము గలుగు.

శ్లో. గోరేకోన్నతశృంగత్వగ్భవచూర్ణేన ధూపితం వస్త్రమ్
పరిధాయ చ భజ లలనాం సాకన్యావతి హర్షాక్రాంతా.

తా. మిక్కిలి పొడవుగల ఆవుకొమ్ములపై బెరడును చూర్ణముజేసి యగ్నియందు వైచి యొకవస్త్రంబునకు ధూపమువేసి యావస్త్రంబును ధరించి తనకిష్టంబయిన స్త్రీతో సంగమం బొనర్చిన నా కన్యాలలామ వశ్యంబగు.

శ్లో. సమతిలగోక్షురచూర్ణం ఛాగీక్షీరేణ సాధితం సమధు
భుక్తం క్షపయతి షాండ్యం యజ్జనితం కుప్రయోగేణ.

తా. తెల్లనువ్వులు, పల్లేరుకాయలు, వీటిని చూర్ణంబొనర్చి యందు మేక పాలు, తేనె, వైచి చక్కగ మర్దించి భక్షించిన కుప్రయోగముచే జనించిన షండత్వము వదిలి వీర్యవృద్ధి గలుగు.

ఇట్లు శుక్రదోషచికిత్స ముగిసెను.

కుష్ఠరోగలక్షణము.

శ్లో. కపాలమౌదుంబరమండలాఖ్యజిహ్వాఖ్యకుష్ఠాన్యథ పుండరీకమ్
సిధ్మాభిధం కాకణనామధేయం చర్మాఖ్యమన్యత్కిటిభం తథైవ.
వైపాదికం చైవకిలాససంజ్ఞం దద్రుస్తథా చర్మదళం చ ఖండః
పామా చ విస్ఫోటశతారుషీ చ విచర్చికా చేతి దశాష్టకుష్ఠాః.

తా. కపాలము, ఔదుంబరము, మండలము, జిహ్వాము, పుండరీకము, సిధ్మము, కాకణము, చర్మము, కటిభము, వైపాదికము, కిలాసము, దద్రువు, చర్మదళము, ఖండము, పామము, విస్ఫోటకము, శతారుషము, విచర్చికము, లను పదునెనిమిది కుష్ఠువులు గలవు.

శ్లో. ప్రభూతైర్వా జలౌకాభిశ్శృంగాలాబుసిరావ్యధైః
స్నిగ్ధస్య మోక్షయేద్రక్తం దుష్టం కుష్ఠే పునఃపునః.

తా. జలగచేనయినను, సొరకాయ బుర్రలచేనయినను, కొమ్ములచేనైనను, శస్త్రములచే నాడీలను వ్యధచేసియైనను కుష్ఠువులయందలి దుష్టరక్తమును పలుమారు స్రవింపంజేయవలయును.

శ్లో. వమనం చ యథా దోషం కర్తవ్యం చ విరేచనమ్.

తా. వాతాదిదోషములచే జనించిన కుష్ఠువులకు వాటివాటి దోషానుసారములుగ వమనవిరేచనములకు బుచ్చుకొనవలయును.

కుష్ఠరోగచికిత్స.

శ్లో. గుడూచీ త్రిఫలా దార్వీ క్వాథో హ్యుష్ణైశ్చ వారిభిః
త్వగ్దోషవ్రణశోఫఘ్నః పీతో మాసం చ గుగ్గులుః.

తా. తిప్పతీగ, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, మానిపసపు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనినను, లేక గుగ్గిలచూర్ణమును

ఉష్ణోదకముతో నొకమాసము పుచ్చుకొనినను, కుష్ఠము, చర్మదోషము, వ్రణశోఫలు, ఇవి నశించు.

శ్లో. ఖదిరత్రిఫలానింబపటోలామృతవాసకైః
అష్టకోయం జయేత్కుష్ఠాన్కండూవిస్ఫోటకాదికాన్.

తా. చండ్రచావ, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, వేపపట్ట, చేదుపొట్ల, తిప్పతీగ, అడ్డసరము వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పానం బొనర్చిన దురద, బొబ్బలు, వీటితో గూడియుండెడి కుష్ఠువులు నివారణమగు.

శ్లో. బీజాని వా మూలకసర్షపానాం లాక్షారజన్యౌ ప్రపునాటబీజమ్
శ్రీవేష్టకవ్యోషవిడంగతుల్యం పిష్ట్వాజమూత్రేణవిలేపనంస్యాత్.
దద్రూణి సిధ్మాన్కిటిభాని పామాం కపాలకుష్ఠం విషమం చ
[హన్యాత్.

తా. ముల్లంగివిత్తులు, ఆవాలు, లక్క, మానిపసుపు, పసపు, తగిరిశవిత్తులు, దిరిశనపుబంక, శొంఠి, పిప్పలి, మిరియాలు, వాయువిళంగములు, వీటిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి మేకపోతుమూత్రంబున కలిపి లేపనము జేసికొనిన దద్రుకుష్ఠము, సిధ్మకుష్ఠము, కటిభకుష్ఠము, పామకుష్ఠము, కపాలకుష్ఠము, విషమకుష్ఠము, ఇవి నివారణమగు.

శ్లో. ఆరగ్వధదళైః పిష్టైర్లేపః కాంజికయుక్కృతః
కరిత్వగ్దద్రుకుష్ఠాని హంతి పామాం విచర్చికామ్.

తా. రేలచిగుళ్ళను కలిచే చక్కగ నూరి లేపనముజేసికొనిన మహాకుష్ఠువులు, దద్రుకుష్ఠువు, పామకుష్ఠువు, విచర్చికకుష్ఠువు, ఇవి నశించు.

శ్లో. వేల్లవ్యోషవరాబ్దాగ్నివిషోగ్రాగుడతుల్యకః
లేపాత్కుష్ఠాదికాన్హంతి త్రివారం సకపాలికాః.

తా. వాయువిళంగములు, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, తుంగగడ్డలు, చిత్రమూలము, వసనాభి, వస, బెల్లము, వీటిని సమభాగములుగ ఖల్వంబున చక్కగ మర్దించి యందు పుల్లని కలి కలిపి మూడుపూటలును లేపనముజేసికొనిన కపాలికాదికుష్ఠువులు నివృత్తియగు.

శ్లో. బలివేల్లాగ్నిభల్లాతదంతిశమ్యాకనింబజైః
కాంజికే పేషితైర్లేపశ్శ్వేతకుష్ఠవినాశకృత్.

తా. గంధకము, వాయువిళంగములు, చిత్రమూలము, శుద్ధిజేసిన జీడిగింజలు, నేలదంతివేరు, రేలపట్ట, వేపపట్ట, వీటిని సమభాగములుగ కలితో నూరి లేపనముజేసికొనిన శ్వేతాదికుష్ఠువులు నశించు.

శ్లో. గంధకస్సయవక్షారస్సిధ్మహృత్తోయలేపతః
అహిత్వక్పయసా పిష్ట్వా లేపస్త్వక్కిల్బిషాపహః.

తా. గంధకము, యవక్షారము, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి లేపనముజేసికొనిన సిధ్మకుష్ఠువు నశించు, మఱియు పాముకుబుసమును నీళ్ళచే నూరి లేపనము జేసికొనిన కుష్ఠువులన్నియు నివృత్తియగు.

శ్లో. తాళకాద్ద్విగుణం గంధం వాకూచ్యా గోజలార్దితమ్
సిధ్మం ప్రలేపనాదాశు హంతి మాసప్రయోగతః.

తా. తాళకము ౧ భాగము, గంధకము ౨ భాగములు, భావంచివిత్తులు 3 భాగములు, వీటిని చూర్ణముజేసి యందు గోమూత్రము కలిపి యొకమాసము లేపనము జేసిన సిధ్మమనుకుష్ఠువు నశించు.

శ్లో. శుక్లస్య కరవీరస్య రసో వేల్లం చ చిత్రకమ్
ఏభిస్సుపాచితం తైలమభ్యంగాత్కుష్ఠజాతినుత్.

తా. తెల్లగన్నేరు సమూలమును దంచి రసముదీసి యందు వాయువిళంగముల చూర్ణము, చిత్రమూలచూర్ణము, నువ్వులనూనె, కలిపి తైలపక్వముగ వండి యాతైలమును లేపనము, అభ్యంగనము, గావించిన కపాలాదికుష్ఠువులు నివారణమగు.

శ్లో. వరావేల్లకణాచూర్ణం లీఢం సన్మాక్షికైస్సదా
హంతి కుష్ఠాన్క్రిమీన్మేహాన్నాడీవ్రణభగందరాన్.

తా. కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, వాయువిళంగములు, పిప్పళ్లు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తగుమాత్రము తేనె కలిపి పుచ్చుకొనిన కుష్ఠువులు, జంతురోగము, మేహములు, అస్థివ్రణములు, భగందరములు, ఇవియన్నియు నివృత్తియగు.

శ్లో. రసగంధకయోః పిష్టం కటుతైలేన భృంగజైః
ద్రవైస్సమ్మర్ద్య తల్లేపాత్సర్వకుష్ఠం వినశ్యతి.

తా. పాదరసము, గంధకము, వీటిని ఖల్వమున కలియనూరి పిదప యందు ఆవాలతైలము, గుంటగలగరాకురసము, బోసి ఖల్వమున వెవ్వేరుగ చక్కగ మర్దించి లేపనముజేసికొనిన కుష్ఠువులు నివారణమగు.

శ్లో. రసోషణం సైంధవం చ విడంగం చామృతారసః
కాంజికేన విమర్ద్యాథ లేపస్సిధ్మవినాశనః.

తా. పాదరసము, మిరియాలు, సైంధవలవణము, వాయువిళంగములు, తిప్పతీగరసము, వీటిని సమభాగములుగ పుల్లనికలితో నూరి లేపనముగానించిన సిధ్మకుష్ఠవు నివృత్తియగు.

శ్లో. రసగంధకహేమం చ సాభ్రకం కటుతైలతః
మర్దితం మర్దనాత్తస్య కుష్ఠజాతం వినశ్యతి.

తా. పాదరసము, గంధకము, తంగేడుపట్ట, లేక నాగకేసరములు, అభ్రకము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు దావలతైలము కలిపి చక్కగ ఖల్వమున నూరి సర్వకుష్ఠవులకు మర్దనముజేసిన నవి నివారణమగు.

శ్లో. శ్వేతశ్విత్రాది కుష్ఠాని హ్యసాధ్యాని ప్రయత్నతః
తస్మాత్తేషాముపాయశ్చ నాత్రైవ లిఖితో మయా.

తా. శ్వేతకుష్ఠు వసాధ్యంబగుటచే దానికి విశేషంబులగు చికిత్సలనిచట యందహరించుటకు విరమించినాడ.

శ్లో. తాళకశ్శాణమాత్రస్స్యాచ్చతుశ్శాణా చ వాకుచీ
గోమూత్రయుక్తం తచ్చూర్ణం లేపనాచ్ఛ్విత్రనాశనమ్.

తా. తాళకము ౧ శాణము, భావంచివిత్తులు ౪ శాణములు, ఇటుల వీటిని గోమూత్రముచే చక్కగ నూరి లేపనముజేసిన శ్విత్రకుష్ఠవు నివృత్తియగు.

శ్లో. గుంజాఫలాగ్నిచూర్ణస్య లేపనం శ్వేతకుష్ఠనుత్
శిలాపామార్గభస్మాపి లేపాచ్ఛ్విత్రవినాశనమ్.

తా. తెల్లగురిగింజలు, చిత్రమూలము, వీనిని సమభాగములుగ కలితో నూరి లేపనముజేసినను, లేక మణిశిల, ఉత్తరేణిభస్మము, వీటిని నుదకముచే నూరి లేపనముజేసినను, శ్వేతకుష్ఠవులు నివారణమగు. మరియు వాతరక్తప్రకరణమునందుదహరింపంబడియుండెడి మంజిష్ఠకషాయంబును, కొడిశపట్టకషాయంబును, సేవించిన కుష్ఠవులు నివృత్తియగు.

శ్లో. అన్నపానం హితం కుష్ఠేనత్వామ్లలవణోషణమ్
దధిదుగ్ధగుడాంశ్చాపి తిలమాషాన్త్యజేన్నరః.

తా. శుద్ధాన్నపానంబును కుష్ఠరోగులు సేవించుటచే హితంబులగు. అయినను పులుసు, ఉప్పు, కారము, పెరుగు, పాలు, బెల్లము, నువ్వులు, మినుములు, ఈ మొదలగువాటిని కుష్ఠరోగులు వర్జింపవలయు.

శ్లో. లలాటే హస్తపాదేషు సిరాశ్చాస్య విమోక్షయేత్.

తా. నుదురు, చేతులు, పాదములు, వీటియందు కుష్ఠరోగులకు రక్తమును స్రవింపం జేయవలయు.

శ్లో. ప్రచ్ఛన్నమల్లకే కుష్ఠే శృంగాద్యైశ్చ యథాయథమ్.

తా. రక్తముచే నాచ్ఛాదింపబడిన నల్లకాదికుష్ఠువుల యథోచితముగ కొమ్ములు మొదలగువాటిచే రక్తమును స్రవింపం జేయవలయు.

శ్లో. మనశ్శిలాలంమరిచాని తైల మార్కఃపయః కుష్ఠహరః ప్రదేహః
కరంజబీజైడగజంసకుష్ఠం గోమూత్రపిష్టం చ వరప్రదేహః.

తా. మణిశిల, హరితాళకము, మిరియాలు, వీటిని సమభాగములుగ నువ్వుల నూనె, జిల్లేడుపాలు, వీటిచే నూరి లేపనముజేసినను, లేక కానుగవిత్తులు, తగిరిశవిత్తులు, కోష్ఠు, వీటిని సమభాగములుగ గోమూత్రముచే నూరి లేపనముజేసినను కుష్ఠువులు నశించు.

శ్లో. హయవేల్లాగ్నిభల్లాతదంతిశమ్యాకనింబజైః
కాంజికైః పేషితై ర్లేప శ్శ్వేతకుష్ఠవినాశకృత్.

తా. పెన్నేరుగడ్డ, వాయువిళంగములు, చిత్రమూలము, జీడిగింజలు, నేలదంతి వేరు, రేలపట్ట, వేపవిత్తులు, వీటిని సమభాగములుగ దంచి కలితో నూరి లేపనము జేసిన శ్వేతకుష్ఠువు నశించు.

శ్లో. గుంజాకుష్ఠవచానింబై ర్వారిపిష్టైః ప్రలేపనాత్
శ్వేతావరాజితామూలం హంతి శ్విత్రమసంశయమ్.

తా. తెల్లగురిగింజలు, కోష్ఠు, వస, వేపవిత్తులు, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి లేపనముజేసిన శ్వేతకుష్ఠువు, నశించు. మరియు గంటెనవేరు, తెల్లవావిలి వేరు, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి శ్వేతకుష్ఠువునకు లేపనముజేసిన నది నివారణమగు.

శ్లో. మండలానిచ ఘృష్ట్వాథ చిత్రకేన ప్రలేపయేత్
తత్తో వాతారిబీజైశ్చ లేపో మండలకుష్ఠనుత్.

తా. మంటలు గలుగునటుల మండలకుష్ఠువుమీద చక్కగ రుద్ది చిత్రమూలమునైనను వావిలివిత్తులనైనను, నుదకముచే నూరి లేపనముజేసిన, మండలకుష్ఠువు నివృత్తియగు.

కుష్ఠువులకు రసచికిత్స.

శ్లో. శుద్ధతాళం మృతంసూతం తుల్యం తాభ్యాం చతుర్గుణమ్
భర్జితా్వ విజయా యోజ్యా సర్వతుల్యం గుడం క్షిపేత్.

శ్వేతకుష్ఠహరం నిష్కం రసోఽయం విజయేశ్వరః
దార్వీఖదిరనింబానాం క్వాథం తమనుపాయయేత్.

తా. శుద్ధిజేసిన హరితాళకము ౧ భాగము, పాదరసభస్మము ౧ భా, వేయించిన భంగికల్లీలు ౪ భా, బెల్లము ౧౦ భా, ఇటుల పీటినన్నిటిని నేకంబొనర్చి ఖల్వంబున చక్కగ మర్దించి నిష్కప్రమాణము మాత్రలుజేసి యం దొకమాత్రను ప్రాతస్సాయంకాలములయందు భక్షించి తోడనే మ్రానిపసపు, చండ్రచావ, వేపపట్ట, పీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పానంబొనర్చిన శ్వేతకుష్ఠువు నివారణమగు, (ఇది విజయేశ్వరరసము.)

శ్లో. శుద్ధసూతం మృతం చాభ్రం మృతంతామ్రం సమంసమమ్
మర్దయే ద్వాకుచీతైలే యామైకం కృతగోళకమ్.
ద్విగుణే పాచయేద్గంధే సతైలే లోహపాత్రకే
గంధతైలే విజీర్ణేతు తద్గోళాంశం మృతాయసమ్.
పంచాంగనింబసంయుక్తం మధునా గోళకీకృతమ్
నిష్కైకం కీటభం హంతి వజ్రపాణిమహారసః.

తా. శుద్ధిజేసిన పాదరసము, అభ్రకభస్మము, తామ్రభస్మము, పీటిని సమభాగములుగ ఖల్వమునం దునిచి యందు భావంచివిత్తుల తైలముబోసి ఒకఝాము చక్కగ మర్దించి ముద్దజేసి దీనికిరెండింతలు శుద్ధిజేసినగంధకమును కలిపి పిదప వాటిని నొక ఇనుపపాత్రయందు వైచి ఆవి మునుగునటుల యందు భావంచివిత్తుల తైలముబోసి తైల మిగురువరకు సూక్ష్మాగ్నిచే కాచి సాంగశీతలమున గ్రహించి పై పాదరసాదిముద్దకు సమముగ లోహభస్మము, వేపపట్ట, వేపాకులు, వేపపువ్వులు, వేపవిత్తులు, వేపవేరు, పీటిచూర్ణమును, తేనెను వైచి ఖల్వమున చక్కగ మర్దించి నిష్కప్రమాణము మాత్రలుజేసి నీడన యెండించి యం దొకమాత్రను భక్షించిన కీటభాదికుష్ఠువులు నివృత్తియగు. (ఇది మహావజ్రపాణిరసము.)

శ్లో. భృంగరాజహరీతక్యో ర్మూల మన్తఃపుటే దహేత్
ఆరనాళేన తల్లేపా చ్ఛ్వేతకుష్ఠవినాశనమ్.

తా. గుంటగలగరాకు, కరక్కాయలు, పీటివేళ్ళను పుటపాకము జేసి యందు పుల్లనికలిబోసి చక్కగ నూరి శ్వేతకుష్ఠువులకు లేపనముగావించిన నవి నశించు.

ఇట్లు కుష్ఠరోగచికిత్స ముగిసెను.

శీతపిత్తలక్షణము.

శ్లో. వరటీదంశసంస్థాన శ్శోఫ స్సంజాయతే బహిః
సకండూతోద బహుళశ్ఛర్దిజ్వరవిదాహవాన్.
ఉదర్దమితి తం విద్యా చ్ఛీతపిత్తమథాపరే.

తా. కందిరీగ కరచిన దేహంబునందు దద్దు లుత్పన్నంబు లగుచుందంబున దురద పోట్లు, అధికవాంతి, జ్వరము, తాపము, వీటితోగూడిన శోఫగలిగెనేని ఉదర్దరోగం బని యెఱుంగవలయును. మఱియును కొందఱు దీనినే శీతపిత్తం బనియెదరు.

శీతపిత్తచికిత్స.

శ్లో. సిద్ధార్థరజనీకుష్ఠై ప్రపున్నాటతిలై స్సహ
కటుతైలేన సమ్మిశ్ర మేతదుద్వర్తనం హితమ్.

తా. తెల్లావాలు, పసపు, కోష్ఠు, తగిరిశవిత్తులు, నువ్వులు, వీటిని సమభాగములుగ దంచి అం దావాలతైలము బోసి నూరి లేపనము జేసిన ఉదర్దరోగము నివారణమగు.

శ్లో. కుష్ఠంహరిద్రే సురసంపటోలం
నింబాశ్వగంధే సురదారుశిగ్రు
ససర్షపం తుంబురుధాన్యకం త్వ
క్చండావచూర్ణాని సమాని కుర్యాత్.
తైస్తక్రపిష్టైః ప్రథమం శరీరం
తైలాక్తమ్ముద్వర్తయితుం యతేత
తథాస్య కండూపిటికాసకోఠా
కుష్ఠాని శోఫశ్చ శమం వ్రజంతి.

తా. ఉదర్దరోగి ప్రథమంబున శరీరమునకు ఆవాలతైలమును లేపనము జేసి కొని పిదప కోష్ఠు, పసపు, మానిపసపు, తులసియాకు, చేదుపొట్ల, వేపపట్ట, వెన్నేరు గడ్డ, దేవదారు, మునగపట్ట, ఆవాలు, తుంబురనెడు గ్రంథ్యము, ధనియాలు, లవంగ పట్ట, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు మజ్జిగబోసి నూరి లేపనముజేసి కొనిన దురద, పిటికలు, మండలకుష్ఠువు, శోఫలు, ఉదర్దరోగము, ఇవియన్నియును నశించు.

శ్లో. నింబస్య పత్రాణి సదాఘృతేన
ధాత్రీవిమిశ్రాణ్యథవా ప్రయుంజాత్
విస్ఫోటకోటక్షతశీతపిత్తం
కండ్వస్రపిత్తం సకలాని హన్యాత్.

తా. వేపాకును దంచి చక్కగ చూర్ణముజేసి దీనికిసమముగ నెయ్యినైనను ఉశీరికవరుగు చూర్ణమునైనను, కలిపి సేవించిన విస్ఫోటకము, ఉదర్దము, కుష్ఠము, గాయములు, శీతపిత్తము, దురద, రక్తపిత్తము, ఇవియన్నియు నివారణమగు.

శ్లో. యష్టీమధూకపుష్పంచ సరాస్నం చందనద్వయమ్
నిర్గుండీసకణాక్వాథం శీతపిత్తహరం పిబేత్.

తా. అతిమధురము, ఇప్పపువ్వులు, సన్నరాష్ట్రకము, శ్రీగంధము, రక్తచందనము, వావిలివేరు, పిప్పళ్ళు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన శీతపిత్తము నశించు.

శ్లో. యత్రానేకానిలగదా శ్శీతవాతాదయ స్స్మృతాః
హిమయంతీహ గాత్రాణి రోమాంచస్ఫురితాని చ.
శిరోక్షివేదనాలస్యం శీతవాతస్య లక్షణమ్.

తా. శరీరము చల్లగనుండుట, గగుర్పొడుచుట, ఉలికిపడుట, శిరస్సు, నేత్రములు, వీటియందు వేదనగలుగుట, ఆలస్యముగ నుండుట, ఇట్టిలక్షణంబులు గలిగిన శీతవాతాద్యనేకవిధ వాతరోగంబులని ఎఱుంగవలయు.

శీతపిత్తమునకు రసచికిత్స.

శ్లో. రసేన గంధం ద్విగుణం ప్రగృహ్య పునర్నవావహ్నిరసైర్విమర్ద్య
పక్వార్కపత్రోత్థరసేన తస్మాద్విపాచయేదష్టగుణేన పశ్చాత్.
రసార్ధభాగేనవిషంచదద్యా ద్విపాచయేద్వహ్నిజలైః క్షణంతత్
శీతారిసంజ్ఞో హి రసోఽయమస్య వల్లంతదర్ధం యదివార్ద్రికేన.
మరీచచూర్ణేన ఘృతప్లుతేన సేవేత మాసం సఘృతం సపథ్యమ్.

తా. శుద్ధిచేసిన పాదరసము ౧ భాగము, శుద్ధిజేసిన గంధకము ౨ భాగములు, ఇటుల వీటిని తెల్లగలిజేరువేరు, చిత్రమూలము వీటిరసములచే ఖల్వమున చక్కగ మర్దించి యం దెనిమిదిభాగములు పండుజిల్లేడాకుల రసముబోసి సూక్ష్మాగ్నిచే పక్వముగ నుడికించి యందుపై పాదరసమున కర్ధభాగము శుద్ధిజేసిన వసనాభిని చూర్ణముచేసి కలిపి చిత్రమూలకషాయముచే మరల యొకింతసేపు ఉడికించి ఖల్వమున మర్దించి వల్లప్రమాణంబైనను, వల్లార్ధప్రమాణంబైనను, మాత్రలుజేసి నీడన యెండించి యం దొకమాత్రను అల్లపురసముతోనైనను, మృతసహితమగు మిరియాలచూర్ణముతోనైనను, నొకనూసము సేవించిన శీతపిత్తాదులు నశించు. ఇందుకు పథ్యము.—ఘృతాన్నమును భుజింపవలయు. ఇది శీతారిరసము.

ఇట్లు శీతపిత్తచికిత్స ముగిసెను.

స్పర్శవాతలక్షణము.

శ్లో. అంగేషు తోదనప్రాయో దేహస్స్పర్శం న విందతి
మండలానిచ దృశ్యంతే స్పర్శవాతస్య లక్షణమ్.

తా. అంగములయందు పోట్లు పొడిచినటుల వ్యథగలుగుట, స్పర్శజ్ఞానము లేకుండుట, శరీరంబున దద్దులుగలుగుట, ఇట్టిలక్షణంబులుగలిగిన స్పర్శవాతంబనిఎరుంగవలయు

స్పర్శవాత రసచికిత్స.

శ్లో. తాళం రసేనాష్టగుణం జయాంచ
విమర్ద్య యత్నాద్గుటికా గుడేన
నిబద్ధతాం సేవయ మాసయుగ్మం
దినోదయే స్పర్శవికారనుత్యై.

తా. శుద్ధిజేసిన పాదరసము ౧ భాగము, శుద్ధిజేసిన హరితాళకము ౮ భా, యెండిన భంగియాకు ౮ భా, బెల్లము ౧౩ భా, ఇటుల వీటిని ఖల్వంబున నూరిచి చక్కగ మర్దించి రెండుమాషముల ప్రమాణము మాత్రలుచేసి ప్రాతస్సాయంకాలములయం దొక్కొకమాత్ర చొప్పున రెండుమాసములు సేవించిన స్పర్శవాతము నివారణమగు. (ఇది తాళకేశ్వర రసము.)

శ్లో. అష్టభాగో రసశ్శుద్ధో విషతిందో ర్దశైవతు
గంధకస్య దశద్వౌ త్రికటుత్రిఫలయో స్త్రయః.
వహ్నిచిత్రకముస్తానాం వచాశ్వగంధయో రపి
రేణుకావిషకుష్ఠానాం పిప్పలీమూలనాగయోః.
ఏకైకస్తు భవేద్భాగ ఇవిగ్రాహాః క్రమేనచ
గుడ శ్చతుర్వింశతిస్స్యా ద్వటికా బదరాకృతిః.
క్రమేణ వానుసేవేత స్పర్శవాతాపనుత్తయే.

తా. శుద్ధిజేసిన పాదరసము ౮ భాగములు, శుద్ధిజేసిన విషముష్టిగింజలు ౧౦ భా, శుద్ధిజేసిన గంధకము ౧౨ భా, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, శుద్ధిజేసిన జీడిగింజలు, తుంగగడ్డలు, పెన్నేరుగడ్డ, రేణుకలు, శుద్ధిజేసిన వసనాభి, కోష్ఠు, మోడి, నాగకేసరములు ఇవి దినుసుయొకటింటికి యొక్కొకభాగము, ఇటుల వీటిని చూర్ణముజేసి అందు ౨౪ భాగములు పాతబెల్లము కలిపి మాత్రపక్వముగ ఖల్వమున మర్దించి రేగుబండంత మాత్రలుజేసి క్రమముగ ౧-౨-౩ మాత్రలచొప్పున దేహతత్త్వము నెరింగి భక్షించిన స్పర్శవాతము నశించు.

ఇట్లు స్పర్శవాతచికిత్స ముగిసెను.

అమ్లపిత్తలక్షణము.

శ్లో. అవిపాక క్లమక్లేద తిక్తామ్లోద్గారగౌరవైః
హృత్కంఠదాహారుచిభిశ్చామ్లపిత్తం వదేద్భిషక్.

తా. అజీర్ణము, బడలిక, ఇవి గలిగియుండుట, నోట నీరు స్రవింపుచుండుట, పులుసుగనైనను, కారముగనైనను, తేనుపులు వచ్చుట, కంఠము, ఱొమ్ము వీటియందు మంటగలుగుట, అరుచిగనుండుట, ఇట్టిలక్షణంబులు గలిగిన, అమ్లపిత్తంబని ఎరుంగ వలయు.

శ్లో. భుక్తేవిదగ్ధే ప్యథవాప్యభుక్తే కరోతి తిక్తామ్లవమిం కదాచిత్
ఉద్గార మేవం విధమేతి కంఠం హృత్కుక్షిదాహశిరసోరుజశ్చ.

తా. భోజనానంతరముననైనను, అన్నము జీర్ణింపకయుండునపుడైనను, భోజనం బొనర్పకయుండునపుడైనను, కారము, పులుసు, వీటితోగూడిన తేనుపులు వచ్చుటయ గాక వాంతియగుట, హృదయము, కుక్షి, వీటియందు మంటగలుగుట, తలనొచ్చుట, ఇట్టిలక్షణంబులు గలిగిన అమ్లపిత్తంబని ఎరుంగవలయు.

అమ్లపిత్తచికిత్స.

శ్లో. అమ్లపిత్తేతు వమనం పటోలారిష్టవారిణా
విరేచనం త్రివృచ్చూర్ణం మధుధాత్రీఫలద్రవైః.

తా. చేదుపొట్ల, వేపపట్ట, వీటిని దంచి కషాయముబెట్టి యందు వమనమును గలుగంజేసెడి యౌషధమును కలిపి త్రాగవలయు. మరియు ఉశిరికవరుగును కషాయము బెట్టి యందు తెల్లతెగడచూర్ణము, తేనె, కలిపి విరేచనమునకు బుచ్చుకొన వలయు. ఇట్లొనర్చిన అమ్లపిత్తము నివృత్తియగు.

శ్లో. త్రికటు త్రిఫలా ముస్తంబీజంచైవ విడంగజమ్
ఏలాపత్రంచ సర్వాణి సమభాగాని కారయేత్
యావంత్యేతాని సర్వాణి లవంగం తత్సమం భవేత్
సర్వచూర్ణా ద్ద్విగుణితం త్రివృచ్చూర్ణం తు కారయేత్.
యావంత్యేతాని సర్వాణి తావతీ శర్కరా భవేత్
సర్వమేకీకృతం పాత్రే స్నిగ్ధే చైవ నిధాపయేత్.
భోజనాదౌ తతో భక్షేన్మాషాష్టకమిదంశుభమ్
శీతతోయానుపానం చ నారికేళోదకం తథా.

తతో యథేష్టమాహారం కుర్యాత్తీరోదనం చవై
అమ్లపిత్తం హరత్యాశు శూలదుర్నామనాశనమ్.
ప్రమేహవింశతిం చైవ మూత్రాఘాతాం స్తథాశ్మరిమ్
అవిపత్యకరం చూర్ణ మగస్త్యమునిభాషితమ్.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు, తుంగగడ్డలు, వాయువిళంగములు, ఏలక్కాయలు, తాళిసపత్రి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికిసమముగ లవంగముల చూర్ణము, వీటికన్నిటికి రెండింతలు తెల్లతెగడచూర్ణము, అన్నిటికి సమముగ చక్కెర కలిపి యేకంబొనర్చి స్నిగ్ధభాండమునం దునిచి భోజనము గావించుటకు పూర్వంబున ౧ మాసములయెత్తు చూర్ణమును భక్షించి శీతోదకంబునయినను, టెంకాయనీరునయినను, పానంబొనర్చి పాలన్నమును యథేచ్ఛంబుగ భుజింపవలయు. ఇటులొనర్చిన ఆమ్లపిత్తము, శూల, మూలవ్యాధి, ఇరువది ప్రమేహములు, మూత్రాఘాతము, రాళ్ళుపడెడి మూత్రాశ్మరి, ఈ మొదలగు రోగంబులన్నియు నివారణం బగునని నగస్త్యమహాముని వచించె. (ఇది అవిపత్యకరచూర్ణము.)

శ్లో. పాఠానింబపటోలత్రిఫలాసనయాసయోజితో జయతి
అధికకఫ మమ్లపిత్తం సహితో గుగ్గులునా క్రమశః.

తా. అగరుశొంఠి, వేపపట్ట, చేదుపొట్ల, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, వేగిసపట్ట, దురదగొండివేరు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు శుద్ధిజేసిన గుగ్గిలచూర్ణమును కలిపి పుచ్చుకొనిన నధికముగ కఫముబడుట, ఆమ్లపిత్తము, ఇవి హరించు.

శ్లో. సహింస్రా మృతభాండాకీ క్వాథంకృత్వా సమాక్షికమ్
అమ్లపిత్తం హరేద్దుష్టం శ్వాసం కాసం జ్వరం వమిామ్.

తా. జటామాంసి, తిప్పతీగ, పెద్దములక, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు తేనె కలిపి త్రాగిన దారుణమగు ఆమ్లపిత్తము, శ్వాసకాసలు, జ్వరములు, వాంతి, ఇవియన్నియు నశించు.

శ్లో. పిప్పలీమధుసంయుక్తా అమ్లపిత్తవినాశినీ
జంబీరస్వరసః పీతస్సాయం హంత్యమ్లపిత్తకమ్.

తా. పిప్పలిచూర్ణంబున తేనెవైచి పుచ్చుకొనిన ఆమ్లపిత్తము నశించు, మఱియు పిప్పలిచూర్ణంబున నిమ్మపండ్లరసము బోసి ప్రాతఃకాలంబున సేవించిన సూర్యుం డస్తగిరి జెందుటకుపూర్వమే ఆమ్లపిత్తము నశించు.

శ్లో. అమ్లపిత్తే ప్రయోక్తవ్యః కఫపిత్తహరోవిదిః
గుడకూశ్మాండకం చైవ తథా ఖండామలక్యపి.

తా. ఆమ్లపిత్తరోగి కఫపిత్తంబునకు నుదహరింపఁ బడియుండెడి యౌషధంబుల సేవింపవలయు. మరియు గుడకూశ్మాండ లేహంబునయినను, ఖండామలకంబునయినను సేవించిన నమ్లపిత్తము నశించు.

శ్లో. జ్వలంతమివ చాత్మానం మన్యతే యోమ్లపిత్తవాన్
తస్యైవ శోధనం పథ్యం నశాంతి శ్శోధనం వినా.

తా. అమ్లపిత్తరోగికి శరీరంబంతట తాపము గలిగియుండు. కావున నత్తాపము శాంతిజెందుటకయి విరేచనంబునకు బుచ్చుకొనవలయు. ఇతరక్రియలచే శాంతిని జెంద నేరదు.

శ్లో. గుడపిప్పలిపథ్యాభి స్తుల్యాభిర్మోదకః కృతః
పిత్తశ్లేష్మాపహః ప్రోక్తో మందాగ్నించాపి దీపయేత్.

తా. పిప్పళ్ళు, కరక్కాయలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి అందు పాతబెల్లము కలిపి లడ్డుకములుజేసి భక్షించిన ఆమ్లపిత్తము, కఫము, మందాగ్ని, ఇవి నశించుటయ గాక దీపనంబును గలుగు.

శ్లో. యవగోధూమవికృతి స్తీక్ష్ణసంస్కారవర్జితా
యథాస్వంలాజసక్తూన్వా సితామధుయుతా న్పిబేత్.

తా. ఆమ్లపిత్తరోగి కారము, పులుసు, ఇవి మొదలగువాటిని వర్జించి వరిపేల పిండి, గోధుమలసత్తు, వీటిలో దేనినయినను భక్షించినను, లేక వరిపేలపిండి సత్తులో తేనె, నెయ్యి, శర్కర, వీటిలో దేనినయినను, కలిపి భక్షించినను ఆమ్లపిత్తము నశించు.

శ్లో. నిస్తుష యవవృషధాత్రీక్వాథం త్రిసుగంధమధుయుతం పీత్వా
అపహరతి చామ్లపిత్తం యది భుంక్తే ముద్గయూషేణ.

తా. యవలసత్తు, ఆడ్డసరము, ఉశిరికవరుగు, లవంగపట్ట, తాళిశపత్రి, ఏలక్కాయలు, వీటిని సమభాగములుగ కషాయముబెట్టి యందు తేనె కలిపి పుచ్చుకొనిన అమ్లపిత్తము హరించు. ఇందుకు పథ్యము.—పెసరకట్టుయన్నమును భుజింపవలయు.

శ్లో. యవకృష్ణా పటోలానాం క్వాథం క్షౌద్రయుతం పిబేత్
నాశయే దమ్లపిత్తం చ హ్యరుచిం చ వమిం తథా.

తా. యవలసత్తు, పిప్పళ్ళు, చేదుపొట్ల, వీటిని సమభాగములుగ కషాయము బెట్టి యందు తేనె కలిపి భక్షించిన ఆమ్లపిత్తము, అరుచి, వాంతి, ఇవియన్నియు నివృత్తియగు.

శ్లో. భూనింబనింబత్రిఫలాపటోళ్రీ
వాసామృతాపర్పటమార్కవాణామ్
క్వాథో హరేత్క్షౌద్రయుతోఽమ్లపిత్తం
చిత్తం యథా వారవధూకటాక్షః.

తా. సీమనేలవేము, వేపపట్ట, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికపరుగు, చేదుపొట్ల, అడ్డసరము, తిప్పతీగ, పర్పాటకము, గుంటగలగర, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అందు తేనె కలిపి పుచ్చుకొనిన "వారవిలాసిని పురుషుని చిత్తమును నిజకటాక్షవీక్షణముచే నపహరించుచందంబున" ఆమ్లపిత్తము నతిశీఘ్రంబుగ హరించు.

శ్లో. కూశ్మాండస్వరసో గ్రాహ్యః పలానాం శతమాత్రకమ్
రసతుల్యం గవాక్షీరం ధాత్రీచూర్ణం పలాష్టకమ్
లఘ్వగ్నినా పచేత్తావద్యావద్భవతి పిండితమ్
ధాత్రీతుల్యా సితా యోజ్యా పలార్ధం లేహయేదను.
ఖండకూశ్మాండకం ఖ్యాతమమ్లపిత్తం నియచ్ఛతి.

తా. బూడిదెగుమ్మడురసము ౧౦౦ పలములు, ఆవుపాలు ౧౦౦ ప, ఉశిరికపరుగుచూర్ణము ౮ ప, శర్కర ౮ ప, వీటినన్నిటిని నేకముజేసి మందాగ్నిచే లేహపక్వముగ వండి ప్రాతకు అరపలముచొప్పున సేవించిన ఆమ్లపిత్తము నశించు. (ఇది ఖండకూశ్మాండక లేహము.

ఇట్లు ఆమ్లపిత్తచికిత్స ముగిసెను.

విసర్పి, విస్ఫోటక, లక్షణము.

శ్లో. రక్తం లసీకాత్వఙ్మాంసం దూష్యంతే తత్ర యో మలాః
విసర్పాణాం సముత్పత్తౌ సర్వత్ర పరిసర్పణాత్.

తా. వాతాదిదోషములచే రక్తము, మేదస్సు, త్వక్కు, మాంసము, ఇవి దూషింపబడి సప్తధాతువులయందు వ్యాపించి విసర్పి యనురోగమును జనింపఁజేయుచున్నయది.

శ్లో. జ్వరోఽతిసారో వమధుస్తృణ్మాంసదరణం క్లమః
అరోచకావిపాకౌ చ విసర్పాణాముపద్రవాః.

తా. ఇటులజనించిన విసర్పిరోగంబునందు జ్వరము, అతిసారము, వాంతి, దాహము, బడలిక, అరుచి, మందాగ్ని, ఇవి జనించి మాంసంబును క్షీణించు.

శ్లో. త్వచమాశ్రిత్య తే రక్తం మాంసాదీని ప్రదూష్య చ
ఘోరాన్కుర్వంతి విస్ఫోటాన్సర్వాన్జ్వరపురస్సరాన్.

తా. మఱియు నావాతాదిదోషములు చర్మమునాశ్రయించి రక్తము, మాంసము, ఇవి మొదలగు సప్తధాతువులను దూషింపంజేసి జ్వరపూర్వకమైన ఘోరంబగు విస్ఫోటకములను జనింపంజేయు.

శ్లో. అగ్నిదగ్ధనిభాస్స్ఫోటాస్సరుజా రక్తపిత్తతః
క్వచిత్సర్వత్ర వా దేహే విస్ఫోటా ఇతి సంస్మృతాః.

తా. ఇటులజనించిన స్ఫోటకంబులు "అగ్నిదగ్ధంబులైన బొబ్బలంబోలి" వ్యాధి, రక్తపిత్తము, వీటితోగూడి, దేహమునం దొకస్థలంబుననైనను, లేక సర్వత్రయైనను, విస్ఫోటకంబుల జనింపంజేయు.

విసర్పి, విస్ఫోటక, చికిత్స.

శ్లో. భూనింబవాసాకటుకా పటోలం ఫలత్రికం చందననింబసిద్ధః
విసర్పదాహజ్వరశోషకండూ విస్ఫోటతృష్ణావమినుత్కషాయః.

తా. నేలవేము, అడ్డసరము, కటుకరోహిణి, చేదుపొట్ల, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, శ్రీగంధము, వేపపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పానంబొనర్చిన విసర్పి, తాపము, జ్వరము, శోష, దురద, విస్ఫోటకము, దాహము, వాంతులు, ఇవియన్నియు నివారణమగు.

శ్లో. కనకభుజగవల్లీ మాలతీపత్రమూర్వా
కనగదకునటీభిర్మర్దితస్తైలయోగాత్
అపహరతి రసేంద్రః కుష్ఠకండూవిసర్పం
స్ఫుటితచరణరంధ్రం శ్యామలత్వం త్వచాయాః.

తా. నల్లఉమ్మెత్తవేరు, నాగమల్లివేరు, జాజియాకు, చాగవేళ్లు, రేణుకలు, కోష్ఠు, మణిశిల వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికిసమముగ నువ్వులనూనె కలిపి యందు పాదరసము వైచి చక్కగ ఖల్వమున మర్దించి శరీరమునకు లేపనముజేసికొనిన కుష్ఠువు, దురద, విసర్పి, కాళ్ళపగుళ్ళు, చర్మదోషము, ఇవి నశించు.

శ్లో. ఏరండతుంబీకటునింబచక్ర మర్దోత్థబీజాని చ సోమరాజి [మ్.
అంకోలబీజాని సమాని కృత్వా పాతాళయంత్రేణ స్తైలమేషా
ప్రగృహ్యతేనాథ విమర్దయేత విసర్పకాదీన్వికృతిం ప్రయాంతి.

తా. ఆముదపువిత్తులు, చేదుసొరవిత్తులు, వేపవిత్తులు, తగిరిశవిత్తులు, ఖావంచివిత్తులు, ఊడుగవిత్తులు, వీటిని సమభాగములుగ తగుమైన కుండయం దునిచి పాతాళయంత్రముచే నందు తైలముదీసి శరీరమునకు లేపనముజేసికొనిన విసర్పి, విస్ఫోటకము, ఇవి నశించు.

శ్లో. పటోలామృతభూనింబవాసారిష్టకపర్పటైః
ఖదిరాష్టయుతః క్వాథో విస్ఫోటజ్వరశాంతయే.

తా. చేదుపొట్ల, తిప్పతీగె, సీమనేలవేము, అడ్డసరపాకు, వేపపట్ట, పర్పాటకము, ఖదిరాష్టకము, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పుచ్చుకొనిన విస్ఫోటకజ్వరము నివృత్తియగు.

శ్లో. దూర్వావచోదుంబరజంబుశాలసప్తచ్ఛదాశ్వత్థకషాయకల్కైః
సిద్ధం హి సర్వజ్వరదాహపాకవిస్ఫోటశోఫాన్వినిహంతి సర్పిః.

తా. గరికెవేళ్లు, వస, అత్తిపట్ట, నేరేడుపట్ట, మద్దిపట్ట, ఏడాకుల అరటిగడ్డ, రావిపట్ట, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి దీనికి సమముగ నెయ్యి కలిపి ఘృతపక్వముగ కాచి యందొకతులము సేవించిన జ్వరములు, నోటిపుండ్లు, విస్ఫోటకములు, శోఫలు, ఇవియన్నియు నశించు.

ఇట్లు విసర్పి, విస్ఫోటకచికిత్స ముగిసెను.

మసూరికాలక్షణము.

శ్లో. స్ఫోటాః కృష్ణారుణారూక్షాస్తీవ్రవేదనయాన్వితాః
మసూరాకృతిసంస్థానాః పిటికాస్యుర్మసూరికాః.

తా. కృష్ణవర్ణము, రక్తవర్ణము, వేడిమి, తీవ్రమైన వేదన, వీటితోగూడి "చిరుశనగలాకృతింబోలిన" పిటికలు జనించు. (ఇదియ మసూరికారోగ మనబడు.)

శ్లో. తాసాం పూర్వజ్వరః కండూ గాత్రభంగోఽరుచిర్భ్రమః
త్వచి శోఫశ్చ వైవర్ణ్యం నేత్రరోగశ్చ జాయతే.

తా. మరియు మసూరికారోగము జనించుటకుముందుగ జ్వరము, దురద, ఒడలువిరుపు, అరుచి, భ్రమ, శోఫ, వైవర్ణ్యము, నేత్రములకు బాధ, ఇవి గలుగు.

మసూరికాచికిత్స.

శ్లో. నిశాద్వయోశీరశిరీషముస్తకై
స్సలోధ్రభద్రశ్రియనాగకేసరైః
పటోలమూలారుణతండులీయకై
పిబేద్దరిద్రామలకల్కసంయుతమ్.

మసూరీవిస్ఫోటవిసర్పిశాంతయే
తథా సరోమాంచవమిజ్వరాపహాః.

తా. మ్రానిపసపు, పసపు, వట్టివేళ్లు, దిరిశనపువిత్తులు, తుంగగడ్డలు, లొద్దుగ పట్ట, శ్రీగంధము, నాగకేసరములు, చేమపొట్ట, తామరగడ్డలు, వాయువిళంగములు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు కొంచముగ పలువుచూర్ణము, ఉశిరికవరుగుచూర్ణము, కలిపి త్రాగిన మసూరిక, విస్ఫోటకము, విసర్పి, గగుర్పాటు, వాంతి, జ్వరము, ఇవియన్నియును నశించు.

శ్లో. పంచవల్కలచూర్ణేన క్లేదసీమవచూర్ణయేత్
భస్మనా కేచిదిచ్ఛంతి తిలచూర్ణైస్తథాపరే.

తా. పంచవల్కల చూర్ణకల్కము, పంచవల్కల క్షారము, నువ్వులచూర్ణము, వీటిని సేవించుటచే మసూరికాదిరోగంబులు హరించు.

ఇట్లు మసూరికాచికిత్స ముగిసెను.

స్నాయుకలక్షణము.

శ్లో. కుర్యాత్తంతునిభం సూత్రం శ్వయధుం జనయత్యపి
శనైశ్శనైః క్షతాద్యాతి పునస్థ్సానాంతరం భజేత్.
సస్నాయుక ఇతి ఖ్యాతః క్రియోక్తాత్ర విసర్పివత్.

తా. దేహంబున "సూత్రతంతువులభంగి శోఫగలిగి" అందు మెల్లమెల్లగ క్షతంబు లుత్పన్నంబులై దేహంబంతయు క్రమముగ వ్యాపించు. ఇదియ స్నాయుకం బన బరంగు. ఈ స్నాయుకరోగంబునకు విసర్పికివలె చికిత్సలం జేయవలయు.

స్నాయుకచికిత్స.

శ్లో. గవ్యం సర్పిస్త్ర్యహం పీతా నిర్గుండీస్వరసం త్ర్యహమ్
పీత్వా స్నాయుకమత్యుగ్రం హంత్యవశ్యం న సంశయః.

తా. మూడుదినములు ఆవునెయ్యి త్రాగి పిదప మూడుదినంబులు వావిలిసమూల మును నుదకముచే దంచి రసముదీసి కించిదుష్ణముజేసి పానంబొనర్చిన నత్యుగ్రంబులగు స్నాయుకరోగములు నిస్సంశయముగ నశించు.

శ్లో. కుష్ఠరామఠశుంఠీభిః కల్కశ్శిగ్రుసమన్వితః
పానలేపనయోగేన జంతుపీడావినాశనః.

తా. కోష్ఠు, ఇంగువ, శొంఠి, మునగపట్ట, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యం దుదకముకలిపి కల్కముజేసి పుచ్చుకొనుటయ గాక శరీరంబునకు లేపనము జేసి కొనిన స్నాయుకజనితజంతుజాడ్యములు నశించు.

శ్లో. శిగ్రుమూలఫలైః పిష్టైః కాంజికేన ససైంధవైః
లేపనం లశునం చాగ్నిరాజికాపిండికాదికే.

తా. మునగవేరుపట్ట, మునగవిత్తులు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ పుల్లనికలితో నూరి శరీరమునకు లేపనముజేసినను, లేక వెల్లుల్లి, చిత్రమూలము, ఆవాలు, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి శరీరమునకు లేపనముజేసినను, స్నాయుకము, పిండికము, (అనగా బొబ్బలు) ఇవి నివృత్తియగు.

వాక్యమ్. గుడూచీరసేన టంకణక్షారః పేయః. అథవా శణబీజం భాగ
మేకం గోధూమపిష్టం భాగమేకం ద్వయమేకీకృత్య ఘృతేన
పక్తవ్యమ్. గుడేన త్రిదినం భక్షయితా స్నాయుకో నశ్యతి.

తా. తిప్పతీగరసముతో వెలిగారభస్మమును కలిపి సేవించినను లేక జనపవిత్తులొకభాగము, గోధుమపిండి యొకభాగము, తగుమాత్రముగ నెయ్యి కలిపి కించిదుష్ణముజేసి బెల్లముతో మూడుదినములు భక్షించిన స్నాయుకరోగము నశించు.

ఇట్లు స్నాయుకరోగచికిత్స ముగిసెను.

క్షుద్రరోగలక్షణము.

శ్లో. స్నిగ్ధాస్సవర్ణా గ్రథితాస్సరుజాముద్గసన్నిభాః
గ్రంథయోష్టాంగదేశేషు క్షుద్రాస్తేత్ర క్వచిత్క్వచిత్.
దారుణశ్చేంద్రలుప్తాదిపలితం క్షుద్రసంజ్ఞితమ్
సర్వేషాం పంచకం చైవ కుర్యాదాదౌ యథాక్రమమ్.

తా. దట్టమై, సవర్ణము, నొప్పి, వీటితోగూడి "పెసలంబోలిన" గ్రంథులు శరీరంబునందలి యెనిమిదియంగములయం దొక్కొకచో జనింపుచున్నయవి. మఱియు దారుణము, ఇంద్రలుప్తము, పలితము, ఇవి మొదలగు నలువదినాలుగు క్షుద్రరోగంబులు గలవు. వాటికి నయిదువిధంబులగు నుపచారములను క్రమముగ నొనర్పవలయును.

క్షుద్రరోగచికిత్స.

శ్లో. త్రిఫలాగుగ్గులుస్సేవ్యః పశ్చాద్బాహ్యప్రలేపనమ్
శస్త్రేణోత్కృత్య వల్మీకం క్షారాగ్నిభ్యాం ప్రసాధయేత్.

తా. త్రిఫలగుగ్గిలమును సేవించుటయ గాక దానినే శరీరమునకు లేపనముజేసి కొనినను, లేక శస్త్రములచే దుర్మాంసములను ఛేదించి క్షారములు, అగ్నికర్మలు, వీటిని గావించినను, వల్మీక మను వ్రణము స్వస్థంబగు.

శ్లో. మనశ్శిలాలంభల్లాతసూక్ష్మైలాగరుచందనైః
జాతిపల్లవకల్కైశ్చ నింబతైలం విపాచయేత్.
వల్మీకం నాశయేత్తైలం బహుచ్ఛిద్రం బహూభృతమ్.

తా. మణిశిల, హరితాళకము, జీడిగింజలు, చేదుజీలకర్ర, సన్నఏలకులు, అగరుచెక్క, శ్రీగంధము, జాజిచిగురు, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి కల్కము జేసి దీనికిసమముగ వేపవిత్తుల నూనెకలిపి తైలపక్వముగ కాచి వడియగట్టుకొని * వల్మీకమునకు లేపనముజేసిన నది నశించు.

శ్లో. ప్రియంగూచందనం లోధ్రం కుష్ఠం పాండుపటచ్ఛదమ్
కాలీయకాన్వితం తైలం కుర్యాచ్చంద్రనిభం ముఖే.

తా. ప్రేంకణపుపువ్వులు, శ్రీగంధము, లొద్దుగపట్ట, కోష్ఠు, పండిన మఱ్ఱియాకులు, మానిపసుపు, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి కల్కముజేసి యందు నువ్వుల నూనెబోసి తైలపక్వముగ కాచి ముఖమునకు లేపనముజేసికొనిన మంగు, ముఖమునలుపు, ఇవి హరించు. ముఖము చంద్రుని సమానంబగు.

శ్లో. లోధ్రధాన్యవచాలేపస్తారుణ్యపిటికాపహః
తద్వద్గోరోచనాయుక్తైర్మరిచైశ్చ ప్రలేపనమ్.
సిద్ధార్థకవచాలోధ్రసైంధవైశ్చ ప్రలేపనమ్
గవ్యేన చార్జునం త్వగ్వా మంజిష్ఠావాసమాక్షికా.
కంటకైశ్శాల్మలేయైశ్చ క్షీరపిష్టైర్విలేపయేత్
ముఖే తారుణ్యపిటికాస్సంక్షయం యాంత్యశేషతః.

తా. లొద్దుగపట్ట, ధనియాలు, వస, వీటిచైనను, లేక గోరోచనము, మిరియాలు, వీటిచైనను, లేక తెల్లావాలు, వస, లొద్దుగపట్ట, సైంధవలవణము, వీటిచైనను నుదకముచే నూరి లేపనము జేసికొనినను లేక మద్దిపట్ట, మంజిష్ఠ, అడ్డసరము, వీటిని ఆవుపాలచేతను, తేనెచేతను, నూరి లేపనము జేసికొనినను, లేక బూరుగముండ్లను ఆవుపాలచే నూరి లేపనము జేసికొనినను, ముఖమునందు యౌవనంబున జనించెడి మొటిమలు, మంగు, ఇవి నివృత్తియగు.

---

* వల్మీకంబనగా.—పాముపుట్టవలె గ్రంథులు జనించి దుర్మాంసపూరితమైయుం దనేకఛిద్రములుగలిగి చీముస్రవింపుచు మిగులబాధతో గూడియుండెడి వ్రణము,

శ్లో. పురాణమథ పిణ్యాకం పురీషం కుక్కుటస్య చ
మూత్రే పిష్ట్వా ప్రలేపోఽయం శీఘ్రం హన్యాదరుంషికామ్.

తా. పాతగానుగపిండి, కోడిమలము, వీటిని గోమూత్రముచే నూరి లేపనము జేసికొనిన కపాలంబున జనించి యనేక ఛిద్రంబులతోగూడి చీము స్రవింపుచుండెడి అరుంషిక యనువ్రణము నశించు.

శ్లో. ఖదిరారిష్టజంబూనాం త్వగ్భిర్వా మూత్రసంయుతైః
కుటజత్వక్సైంధవైర్వా లేపాద్ధన్యాదరుంషికామ్.

తా. చంద్రపట్ట, వేపపట్ట, నేరేడుపట్ట, వీటిని గోమూత్రముచే దంచి రసము దీసి శిరస్సుకు లేపనము చేసికొనినను, లేక కొడిశపట్ట, సైంధవలవణము, వీటిని గోమూత్రముచే నూరి లేపనము జేసికొనినను, అరుంషిక యనుశిరోవ్రణము నశించు.

శ్లో. అరుంషికాం జలౌకాభిర్బహుశో గ్రాహయేద్భిషక్
ప్రక్షాళయేన్ముఖం తక్రసైంధవక్వాథవారిభిః.
ముహుర్ముహుస్తతో లింపేత్పటోలారిష్టవాసకైః
నింబోదకేన లవణైస్తతో హన్యాదరుంషికా.

తా. అరుంషిక యనుశిరోవ్రణమునకు ప్రతిదినంబును జలగలనంటించి రక్తమును స్రవింపంజేసి పిదప మజ్జిగలో సైంధవలవణమును వైచి గాచి దీనిచే యావ్రణమును కడుగుటయ గాక చేదుపొట్ల, వేపపట్ట, అడ్డసరము, సైంధవలవణము వీటిని సమభాగములుగ నిమ్మపండ్లరసముచే నూరి లేపనము జేసికొనిన నది నశించు. ఇక శిరస్సునందలి రోమసమూహంబున జనించెడి దారుణంబులకు చికిత్సల వచించెద.—

శ్లో. ఆమ్రబీజస్య చూర్ణంతు శివాచూర్ణం సమం ద్వయమ్
దుగ్ధే పిష్ట్వా ప్రలేపోయం దారుణం హంతి దారుణమ్.

తా. మామిడిపప్పు చూర్ణమునకు సమముగ ఉశిరికపరుగుచూర్ణమును కలిపి ఆవుపాలచే చక్కగ నూరి లేపనము జేసికొనిన దారుణం బనుపుండ్లు నశించు.

శ్లో. భృంగరాజరసేనైవ లోహకిట్టం పలత్రికమ్
సారిబాం చ పచేత్కల్కైస్తైలం దారుణనాశనమ్.
అకాలపలితం కండూమింద్రలుప్తం చ నాశయేత్.

తా. మూడుపలముల లోహకిట్టమును గుంటగలగరాకు రసముచేతను, సుగంధిపాలవేళ్ళ రసముచేతను, చక్కగ మర్దించి దీనికిసమముగ నువ్వులనూనె కలిపి తైలపక్వముగ కాచి యా తైలమును ప్రత్యహము నభ్యంజనము గావించికొనిన దారుణము నశించుటయ గాక నకాలంబున నరసినవెంట్రుకలు సగా నల్లనగు. మఱియు దురద, ఇంద్రలుప్తము, ఇవి నశించు. (ఇది భృంగరాజతైలము.)

శ్లో. కంటకారీఫలరసైస్తుల్యం తైలం విపాచయేత్
జపాపుష్పద్రవైర్వాథ తల్లేపో దారుణప్రణుత్.

తా. వాకుడుపండ్ల రసంబుననైనను, దాసానిపువ్వుల రసంబుననైనను, సమముగ నువ్వులనూనె బోసి తైలపక్వముగ కాచి లేపనము జేసికొనిన దారుణములు నివృత్తియగు.

శ్లో. పారదం మర్దయేన్నిష్కం కృష్ణధత్తూరకద్రవైః
నాగవల్లీద్రవైర్వాథ వస్త్రఖండం ప్రలేపయేత్.
తద్వస్త్రం మస్తకే వేష్ట్య ధార్యేయామత్రయం తతః
యూకాః పతంతి నిశ్చేష్టాః పరీక్షా నాత్ర సంశయః.

తా. నిష్కప్రమాణము పాదరసమును నల్లఉమ్మెత్తాకు రసముచేనైనను, కమ్మ రేకుమల పాకు రసముచేనైనను, చక్కగ మర్దించి యొకవస్త్రంబునకు లేపనముజేసి దానిని మూడుఝాములు శిరస్సున కట్టియుంచిన నిస్సంశయంబుగ యందలిపేలు మలమల మాడి భస్మంబగు. (ఇది శ్రేష్ఠంబైన క్రియ.)

శ్లో. కోద్రవాణాం తృణక్షారపానీయం పరిధావనే
కుర్యాద్దారుణికే మూర్ధ్ని లేపోవా మధుసంయుతః.

తా. ఆరికగడ్డిని కాల్చి క్షారముజేసి యం దుదకముకలిపి దీనిచే దారుణంబులగు పుండ్లుగల శిరస్సును ప్రక్షాళనముజేసినను, లేక పైక్షారంబున తేనె కలిపి లేపనముజేసినను, దారుణములు నశించు.

ఇట్లు క్షుద్రరోగంబున దారుణాదిచికిత్స ముగిసెను.

* ఇంద్రలుప్తచికిత్స.

శ్లో. ఇంద్రలుప్తే మహాలేపో మధునా బృహతీరసః
గుంజామూలఫలం వాపి భల్లాతకరసేఽపి వా.

తా. వాకుడుపండ్లరసమున తేనె కలిపి లేపనముజేసినను, జీడిగింజల నూనెతో గురిగింజవేరునైనను, గురిగింజలనైనను, గంధముదీసి లేపనముజేసినను, ఇంద్రలుప్తము నశించు.

శ్లో. ప్రియాళుబీజమధుకకుష్ఠమాషైస్ససైంధవైః
గుంజాఫలైశ్చిరం లింపేత్కేశభూమిం సమంతతః.

తా. సారపప్పు, అతిమధురము, కోష్ఠు, ఉద్దిపప్పు, సైంధవలవణము, తెల్లగురిగింజలు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు టెంకాయపాలు కలిపి శిరస్సుకు

---

* ఇంద్రలుప్తంబనగా,—పేలు కొరకుజాడ్యము.

లేపనము జేసిన బహుకాలంబుగ వెంట్రుకలు లేకయుండెడి బట్టశిరస్సున సగానధికంబుగ వెంట్రుక లుత్పన్నంబులగు.

శ్లో. గుంజాపత్రవిషం తైలం లాక్షామధుక కాంజికమ్
పతంత్యనేన నో కేశా లేపా ద్రోహంతి చ ద్రుతమ్.

తా. గురిగింజాకు, వసనాభి, లక్క, అతిమధురము, వీటిని సమభాగములుగ చూర్ణము జేసి పుల్లనికలితో నూరి యం దధికముగ నువ్వులనూనె బోసి తైలపక్వముగ గాచి వెంట్రుకలు రాలిపోయిన బట్టశిరస్సుకు లేపనము జేసిన నవీనముగ వెంట్రుక లుద్భవిల్లు.

ఇట్లు క్షుద్రరోగంబున ఇంద్రలుప్తచికిత్స ముగిసెను.

* కే శ కృ ష్ణీ క ర ణ చి కి త్స.

శ్లో. త్రిఫలా నీలినీపత్రం లోహం భృంగరసై స్సమమ్
అవిమూత్రేణ సమ్మిశ్రం కృష్ణీకరణ ముత్తమమ్.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, నీలియాకు, లోహచూర్ణము, వీటిని సమభాగములుగ గుంటగలగరరసము, గొఱ్ఱెమూత్రము, వీటిచే జక్కగ మర్దించి వెంట్రుకలకు లేపనము జేసిన నకాలంబున నరసినవెంట్రుకలు నల్లనగు.

శ్లో. అయోరజోభృంగరాజత్రిఫలాకృష్ణమృత్తికా
సితమిక్షురసే మాసం లేపనాత్పలితం జయేత్.

తా. లోహచూర్ణము, గుంటగలగరాకు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, రేగటిమన్ను, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి చెరుకురసంబున ముప్పది దినములు నానబెట్టి అకాలంబున నరసినవెంట్రుకలకు లేపనము జేసిన నవి నల్లనగు.

శ్లో. ధాత్రీ పలద్వయం పథ్యే ద్వే తథైకం విభీతకమ్
పంచామ్రమజ్జాలోహస్య కర్షైకంచ ప్రదీయతే.

పిష్ట్వా లోహమయే భాణ్డే స్థాపయే దుషితం నిశి
లేపోయం హంతి నచిరా దకాలపలితం మహత్.

తా. ఉశిరికవరుగు ౨ పలములు, కరక్కాయలు ౨ ప, తానికాయ ౧ ప, మామిడిపప్పు ౫ ప, లోహచూర్ణము ౧ తులము, ఇటుల వీటినెల్ల చూర్ణముజేసి ఇనుప

* కేశకృష్ణీకరణంబనగా—తెల్ల వెంట్రుకలు నల్లగనగుట.

పాత్రయందు వైచి యందు నువ్వులనూనె బోసి మర్దించి యొకరాత్రి నానబెట్టి మరు దినమున వెంట్రుకలకు లేపనముజేసిన నకాలంబున నరసినవెంట్రుకలు నల్లనగు.

ఇట్లు క్షుద్రరోగంబున కేశకృష్ణీకరణచికిత్స ముగిసెను.

పామాచికిత్స.

శ్లో. ప్రపున్నాటస్య బీజాని వాకుచీసర్షపాస్తిలాః
కుష్ఠం నిశాద్వయం ముస్తం పిష్ట్వా తక్రేణ చైకతః.
ప్రలేపాదస్య నశ్యన్తి కండూపామావిచర్చికాః.

తా. తగిరిశవిత్తులు, భావంచివిత్తులు, ఆవాలు, నువ్వులు, కోష్ఠు, మానిపసుపు, పసుపు, తుంగగడ్డలు, వీటిని సమభాగములుగ మజ్జిగతో నూరి లేపనముజేసిన దురద, తీటపుండ్లు, విచర్చిక యనుకుష్ఠువు, ఇవి నశించు. (పామ అనగా గజ్జి.)

శ్లో. రసద్విజీరద్వినిశామరీచ ద్వైత్యేంద్రసిందూరమనశ్శిలానామ్.
చూర్ణీకృతానాం ఘృతమిశ్రితానాం త్రిభిః ప్రలేపై రపయాతి [పామా.

తా. పాదరసము, నల్లజీలకఱ్ఱ, చేదుజీలకఱ్ఱ, మానిపసుపు, పసుపు, మిరియాలు, గంధకము, గంగసిందూరము, మణిశిల, వీటిని సమభాగములుగ నేతితో నూరి మూడు దినంబులు లేపనముచేసిన దురద, గజ్జి, ఇవి నశించు.

శ్లో. అర్కపత్రరసే పక్వం హారిద్రాకల్కసంయుతమ్
నాశయేత్సార్షపం తైలం పామా కండూవిచర్చికా.

తా. జిల్లేడాకురసంబున పసుపుచూర్ణంబును, ఆవాలతైలమును కలిపి కించిదుష్ణముజేసి లేపనముజేసిన తీట, దురద, విచర్చిక, ఇవి నశించు.

శ్లో. అశ్వత్థస్య త్వచో భస్మచూర్ణేన సహ మిశ్రితమ్
నవనీతం ద్వయో స్తుల్యం మర్ద్యం తేన ప్రలేపయేత్.
ఆసనే గుదపార్శ్వే చ కటిస్థాం పిటికాం జయేత్.

తా. రావిపట్టక్షారంబునకు సమముగ క్రొత్తరాతిసున్నమును కలిపి యీ రెంటికి సమముగ వెన్నకలిపి మర్దించి లేపనముజేసిన ఆసనము, గుదపార్శ్వములు, కటిస్థానము, గజ్జలు, వీటియందలి తీటలు నశించు.

ఇట్లు క్షుద్రరోగంబున పామాచికిత్స ముగిసెను.

అగ్నిదగ్ధమునకుచికిత్స.

శ్లో. యవా న్దగ్ధ్వా మషీ కార్యా తైలేన యుతయా తయా
దద్యా త్సర్వాభిదగ్ధేషు ప్రలేపం వ్రణరోపణమ్.

తా. యవలను కాల్చి మసిజేసి యందు టెంకాయనూనె కలిపి అగ్నిదగ్ధంబులైన బొబ్బలు మొదలగు వ్రణములకు లేపనముజేసిన నవి నివృత్తియగుటయ గాక మాంసపూరితంబులై స్వస్థంబులగు.

శ్లో. సిక్థం సర్జరసోజీరం ఘృతపక్వం త్ర్యహం హరేత్
లేపతో వహ్నిదగ్ధస్య దుఃఖం మృత్యుంజయో యథా.

తా. రాళము, సర్జరసము, జీలకర్ర, వీటిని చూర్ణముజేసి నేతిలో కలిపి యందు తేనెమైనము వైచి యామయినము కరుగువరకు కాచి సాంగశీతలమున గ్రహించి అగ్నిచే దగ్ధంబులైన వ్రణాదులకు లేపనముజేసిన "ప్రపంచపరిపాలకుడగు ఫాలాక్షునిచే నార్తులదుఃఖంబులు నివృత్తియగుమాడ్కి" నవి నివారణమగు.

శ్లో. మధూచ్ఛిష్టం సమధుకం లోధ్రం సర్జరసం తథా
మంజిష్ఠాచందనం మూర్వా పిష్ట్వా సర్పిర్విపాచయేత్.
సర్వేషా మగ్నిదగ్ధానా మేతద్రోపణ ముత్తమమ్.

తా. అతిమధురము, లొద్దుగపట్ట, రాళము, మంజిష్ఠి, శ్రీగంధము, చాగవేళ్ళు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు నెయ్యి, తేనెమైనము, వైచి చక్కగ కాచి సాంగశీతలమున గ్రహించి యగ్నిచే దగ్ధంబులైన బొబ్బలు మొదలగువ్రణంబులకు లేపనముజేసిన నవి నశించు.

ఇట్లు క్షుద్రరోగంబున అగ్నిదగ్ధచికిత్స ముగిసెను.

అంగసుగంధకరణచికిత్స.

శ్లో. తాంబూలాపత్రచూర్ణం తు చూర్ణం కుష్ఠశివాభవమ్
వారిణా లేపనం కుర్యా ద్గాత్రదౌర్గంధ్యనాశనమ్.

తా. తమలపాకులు, కోష్ఠు, ఉశిరికవరుగు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యం దుదకముబోసి నూరి శరీరమునకు లేపనముజేసిన శరీరమందలి దౌర్గంధ్యము నశించు.

శ్లో. ఇత్యాదిబహవో యోగాః క్షుద్రరోగా స్త్వనేకధా
తేనాత్ర కథితా ముఖ్యా యుక్త్యా కరుణయా మయా.

తా. ఇట్టియోగంబులును, క్షుద్రరోగంబులును ననేకంబులు గలవు. కావున గ్రంథవిస్తరభీతిచే నిందు ముఖ్యంబులగు కొన్ని చికిత్సలనుమాత్రము నుదహరించినాడను.

ఇట్లు క్షుద్రరోగంబున అంగసుగంధకరణచికిత్స ముగిసెను.

ముఖరోగలక్షణము.

శ్లో. ముఖే హ్యోష్ఠగదాదంతవేష్టగా దంతగా స్తథా
అనుజిహ్వాగతా స్తాలుగతా గళగతా స్తథా.
ముఖరోగాః పంచషష్టిస్సప్తస్వాయతనేషు చ
పృథగ్లక్షణమేతేషాం విస్తరా న్నాత్ర లేఖితమ్.

తా. ముఖము, పెదిమలు, ఇగుళ్ళు, దంతములు, నాలుక, తాలు, కంఠము, వీటియం దఱువదియైదు విధంబులగు రోగంబులు జనింపుచున్నయవి గాన వాటిలక్షణంబులనెల్ల వివరించుటవలన గ్రంథవిస్తరం బగుననెడిభీతిచే విరమించినాడను.

ముఖరోగచికిత్స.

శ్లో. శ్రీవేష్టకం సర్జరసం సురదారుం సగుగ్గులుమ్
యష్టీమధుకసంచూర్ణ మోష్ఠజే ప్రతిసారిణమ్.

తా. దేవదారుబంకచే జేయబడిన ధూపద్రవ్యము, సర్జరసము, దేవదారుపట్ట, గుగ్గిలము, అతిమధురము, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి లేపనము జేసిన పెదిమలయందు జనించెడి ప్రతిసారిణి యనురోగము నశించు.

శ్లో. శీతాదే హృతరక్తం చ తోయే నాగరసర్షపామ్
నిష్క్వాథ్య త్రిఫలాముస్తాం గండూష స్సరసాంజనః.
ప్రియంగవశ్చ ముస్తా చ త్రిఫలా చ ప్రలేపనమ్.

తా. శీతగాలిచే పెదిమలుపగిలి రక్తము స్రవింపుచుండిన శొంఠి, ఆవాలు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, తుంగగడ్డలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు రసాంజనము కలిపి పుక్కిలించి యుమ్మివేయుటయ గాక కొఱ్ఱబియ్యము, తుంగగడ్డలు, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి పెదిమలకు లేపనము జేసిన నది నివృత్తియగు.

శ్లో. జాతీపత్రామృతాద్రాక్షాయాసదార్వీఫలత్రికైః
క్వాథః క్షౌద్రయుత శ్శీతో గండూషై ర్ముఖపాకజిత్,

తైలం ప్రసిద్ధమితి తచ్ఛ్రివణామయఘ్నం
కర్ణప్రణాదిబధిరత్వహరం నరాణామ్
భూ్రిమస్తకశ్రవణశష్కులికాంతరేషు
శూలాపహం చరకశాస్త్రచికిత్సితోక్తమ్.

తా. ఇంగువ, తుంగగడ్డలు, దేవదారు, పిన్నసదాపవిత్తులు, ముల్లంగిక్షారము, గంటగలగర, దుందిలపుపట్ట, సైంధవలవణము, సముద్రలవణము, సురాకారము, మున గపట్ట, శొంఠి, బొంతజెముడుపట్ట, సర్జక్షారము, బిడాలవణము, వస, అంజనపురాయి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికిసమముగ మాదీఫలరసము, అరటిగడ్డరసము, లేనె కలపి వీటికన్నిటికి సమముగ నువ్వులనూనె బోసి తైలపక్వముగ కాచి కర్ణముల యందు వైచిన కర్ణరోగము, కర్ణవ్రణము, చెవుడు, ఇవి నశించుటయ గాక కనుబో మలు, శిరస్సు, చెవులు, వీటియందలి శూలలు నివృత్తియగునని చరకాచార్యకృత వైద్య శాస్త్రమునం దుదహరింపబడి యున్నయది.

శ్లో. నాగరసైంధవమాగధిముస్తాహింగువచాలశునంతిలతైలమ్
అర్కసుపక్వపలాశరసేన కర్ణరుజం బధిరం వినిహంతి.

తా. శొంఠి, సైంధవలవణము, పిప్పళ్లు, తుంగగడ్డలు, ఇంగువ, వస, వెల్లుల్లి, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు పండుజిల్లేడాకులు, మోదుగపట్ట, రసము వైచి నూరి ఆరసముచేతనే కల్కముజేసి దీనికిసమముగ నువ్వులనూనె బోసి తైలపక్వ ముగ కాచి కర్ణములయందు వైచిన కర్ణరోగములు, చెవుడు, ఇవి నివారణమగు.

ఇట్లు కర్ణరోగచికిత్స ముగిసెను.

నాసారోగలక్షణము.

శ్లో. అపీనసం పూతినాసా నాసాపాకస్తథైవ చ
తథా శోణితపిత్తం చ పూయశోణితమేవ చ.
క్షవథుభ్రంశముద్దీప్తౌ నాసానాహః పరిస్రవః
నాసాశోషేణ సహితా దశైకాశ్చేరితా గదాః.

తా. అపీనసము, పూతినాసము, నాసాపాకము, శోణితపిత్తము, పూయశో ణితము, క్షవథు, భ్రంశము ఉద్దీప్తము, నాసానాహము, పరిస్రావము, నాసాదోషము, లన ౧౧ విధములగు నాసారోగంబులు గలవు.

నాసారోగచికిత్స.

శ్లో. రక్తకరవీరపుష్పంజాత్యంవా తథామల్లికాయాః
ఏతైస్సమం తిలతైలం నాసారోగ్నినాశనం పరమ్,

తా. ఎఱ్ఱగన్నేరుపువ్వులు, జాజిపువ్వులు, మల్లెపువ్వులు, వీటియందు రసము దీసి దీనికిసమముగ నువ్వులనూనె కలిపి తైలపక్వముగ కాచి ముక్కులలో వైచిన నాసికారక్తము హరించు.

శ్లో. గృహధూమకణాదారు క్షారరక్తైస్ససైంధవైః
సిద్ధం శిఖరిబీజైశ్చ తైలం నాసార్శసాం హితమ్.

తా. కరుదూపము, పిప్పళ్లు, దేవదారుపట్ట, యవక్షారము, లక్క, సైంధవలవణము, ఉత్తరేణివిత్తులు, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి కల్కముజేసి యందు నువ్వులనూనె కలిపి తైలపక్వముగ కాచి ముక్కులలో పిండిన నాసికారక్తము నశించు.

శ్లో. కళింగహింగుమరిచం లాక్షాసురసకట్ఫలైః
కుష్ఠోగ్రశిగ్రుజంతుఘ్నై రేవ పిండః ప్రశస్యతే.
తైరేవ మూత్రసంయుక్తైః కటుతైలం విపాచయేత్
అపీనసే పూతినాసే శమనం కీర్తితం పరమ్.

తా. కొడిశవిత్తులు, ఇంగువ, మిరియాలు, లక్క, వావిలియాకు, కాయఫలము, కోష్ఠు, వస, మునగ, వాయువిళంగములు, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి రేగుబండంత మాత్రలుజేసి ప్రాతస్సాయంకాలములయం దొక్కొకమాత్రచొప్పున భక్షించుటయ గాక ఈమాత్రలను గోమూత్రంబున వైచి వీటికి సమముగ ఆవాలతైలము కలిపి యందలి గోమూత్రము చుంచుపరకు సూక్ష్మాగ్నిచే కాచి యూతైలమును ముక్కులలో వైచిన అపీనసము, పూతినాసము, ఇవి నశించు.

శ్లో. శుంఠీకుష్ఠకణాబిల్వ ద్రాక్షాకల్కకషాయకః
సాధితం తైలమాజ్యం వా న స్యాత్క్షవధురుక్ప్రిణుత్.

తా. శొంఠి, కోష్ఠు, పిప్పళ్లు, మారేడుపండు, ద్రాక్ష, వీటిని సమభాగములుగ దంచి కల్కముజేసి దీనికిసమముగ నువ్వులనూనెనైనను, నెయ్యినైనను, కలిపి తైలపక్వముగ కాచి నాసికలయందు వైచిన తుమ్ములతోగూడిన నాసారోగము నివృత్తియగు.

శ్లో. పూయస్స్రివతి దుర్గంధో నాసాయా అతితాపకృత్
కృతే నస్యే చ తం హన్యాచ్ఛ్వేతం జీరం సితాయుతమ్.

తా. తెల్లజీలకఱ్ఱను చూర్ణముజేసి యందు శర్కర కలిపి నస్యముజేసిన చీము స్రవింపుచు దుర్గంధము, అతితాపము, వీటితోగూడిన నాసారోగము హరించు.

శ్లో. ఘృతాక్తకుంకుమం నస్యేచ్ఛుష్కపీనసజి ద్భవేత్.

తా. కుంకుమపువ్వును నేతితో నూరి కించిదుష్ణముజేసి నస్యముజేసిన నాసారోగము నశించు.

ఇట్లు నాసారోగచికిత్స ముగిసెను.

నేత్రరోగలక్షణము.

శ్లో. ఊర్ధ్వంగమాభిరుపగమ్య శిరశ్శిరాభి
ర్దోషా స్స్వహేతుకుపితాః కఫపిత్తవాతాః
కంఠోష్ఠతాలురసనారదమూలకర్ణ
నాసాస్యలోచనశిరస్సురుజ స్సృజంతి.

తా. అపథ్యంబు లొనర్చుటవలన వాతపిత్తకఫములు స్వదోషములచే కుపితములై నాడీలమూలంబుగ శిరస్సునఁ జేరి కంఠము, పెదవులు, దవడలు, జిహ్వ, దంతమూలు, కర్ణములు, నాసికము, ముఖము, నేత్రములు, కపాలము, వీటియందు రోగములను జనింపఁజేయును.

శ్లో. షట్స్వప్తతిర్లోచనజావికారా స్తేషా మభిష్యందసముద్భవానామ్
శ్లేష్మాశ్రయత్వాదతిలంఘనం ప్రాక్ప్రశస్యతే ముద్గరసోదనం చ.

తా. మఱియు *అభిష్యందముచే ౭౬ విధంబులగు నేత్రరోగంబులు జనించు. ఈ నేత్రరోగములు శ్లేష్మము నాశ్రయించి జనించియుండెనేని ప్రథమంబున లంఘనము వేసి పిదప పెసరకట్టన్నంబు నిడవలయును.

నేత్రరోగచికిత్స.

శ్లో. ఆశ్చ్యోతనే చ త్రిఫలా సలోధ్రా సగైరికా దారునిశా ప్రశస్తా
ఆలేపనే గైరికచందనం చ సతార్క్ష్యశైలం మునిభిః ప్రదిష్టమ్.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, లొద్దుగపట్ట, కావిరాయి, మానిపసుపు, పసుపు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి దీనిచే నేత్రంబులను ప్రక్షాళనము జేసి పిదప కావిరాయి, శ్రీగంధము, రసాంజనము, వీటిని గంధముదీసి నేత్రములచుట్టు పట్టువేసిన నేత్రరోగములు నివారణమగునని మహర్షులు వచియించిరి.

శ్లో. దధ్నా ససైంధవం లోధ్రం మధూచ్ఛిష్టయుతం ఘృతమ్
పిష్టమంజనలేపాభ్యాం సద్యో నేత్రరుజాపహమ్.

తా. సైంధవలవణము, లొద్దుగపట్ట, తేనెమైనము, నెయ్యి, పెరుగు, వీటిని ఖల్వమున మర్దించి నేత్రములచుట్టు పట్టువేయుటయగాక దీనిచే అంజనము సగాగావించిన నేత్రరోగంబులన్నియు నివారణంబగు.

శ్లో. బృహత్యేరండమూలత్వక్శిగ్రుమూలం ససైంధవమ్
అజాక్షీరేణ సంపిష్ట్వా వర్తిర్వాతాక్షిరోగజిత్.

---

* అభిష్యందంబనగా—రాగద్వేషాదులచే జనించెడి క్లేశము.

తా. వాకుడువేరుపట్ట, ఆముదపువేరుపట్ట, మునగవేరుపట్ట, సైంధవలవణము, వీటిని సమభాగములుగ దంచి యందు మేకపాలుబోసి నూరి వస్త్రంబునకు లేపనము జేసి వత్తిగావించి నేత్రములయందు రాచిన నేత్రరోగంబుల హరించు.

శ్లో. అర్జునే శర్కరా మస్తు క్షౌద్రై శ్చాశ్చ్యోతనం హితమ్
శంఖ క్షౌద్రేణ సంయుక్తం కతకం సైంధవేన వా.
సితయార్ణవఫేనం వా పృథగంజన మర్జునే.

తా. అర్జునంబను నేత్రరోగంబున పెరుగుమీది నీళ్లు, శర్కర, తేనె, వీటిని సమముగ జేర్చి చక్కగ కలిపి నేత్రములలో వైచినను, లేక శంఖము, తేనె, వీటినైనను, చిల్లగింజలు, సైంధవలవణము, తేనె, వీటినైనను, సముద్రపునురుగు, చక్కెర, తేనె, వీటినైనను, అంజనము గావించినను, నేత్రరోగంబులు హరించు.

శ్లో. చందనం గైరికం లాక్షామాలతీకలికా స్సమాః
వ్రణశుక్రహారీ వర్తి శోణితస్య ప్రసాదనీ.

తా. శ్రీగంధము, కావిరాయి, లక్క, జాజిచిగుళ్ళు, వీటిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి యందుదకముబోసి చక్కగ నూరి మృదువుగనుండెడి తెల్లటివస్త్రంబునకు పట్టించి వర్తిజేసి నేత్రములయందు రాచిన వ్రణశుక్రములు, నేత్రములయందలి దుష్టరక్తము, ఇవి నశించు.

శ్లో. కతకస్య ఫలం శంఖం సైంధవత్ర్యూషణం సితా
ఫేనం రసాంజనం క్షౌద్రంవిడంగాని మనశ్శిలా.
కుక్కుటాండత్వక్ఛలానివర్తి రేషాం సుఖావహా
తిమిరం పటలం కాచం మలం చాశు వ్యపోహతి.

తా. చిల్లగింజలు, శంఖము, సైంధవలవణము, శొంఠి, పిప్పలి, మిరియాలు, శర్కర, సముద్రపునురుగు, రసాంజనము, వాయువిడంగములు, మణిశిల, కోడిగుడ్ల పెంకులు, జాజికాయ, వీటిని సమభాగములుగ దంచి యందు తేనెబోసి నూరి వస్త్రమునకు లేపనముజేసి వర్తులుగావించి నేత్రములయందు రాచిన, తిమిరములు, పటలములు, కాచములు, సారబిందువులు, కంటిపుశి, ఇవియన్నియు నివృత్తియగు.

శ్లో. వ్యోషోత్పలాభయాకుష్ఠతార్క్ష్యైర్వర్తిః కృతా హరేత్
అర్బుదం పటలం కాచం తిమిరార్మాదికా న్గదాన్.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, నల్లకలువగడ్డలు, కరక్కాయలు, కోష్ఠు, రసాంజనము, వీటిని సమభాగములుగ నుదకముచే నూరి వస్త్రమునకు పట్టించి వర్తులు జేసి నేత్రములయందు రాచిన అర్బుదము, పటలము, కాచము, తిమిరము, అర్మము, ఈమొదలగు నేత్రరోగములు నివారణమగు.

శ్లో. హంత్యర్జునం శర్కరయాబ్ధిఫేనో
రాత్ర్యంధతాంగోశకృతాచ కృష్ణా
దధ్నా విఘృష్టం మరిచం చరాత్ర్యం
ధంనాశయేదంజన ముత్తమంచ.

తా. శర్కర, సముద్రపునురుగు, వీటిని తేనెచే నూరి నేత్రములయందు వైచిన అర్జునమను నేత్రరోగము హరించు. మరియు పిప్పలిని ఆవుపేడరసముతో గంధముదీసి నేత్రములకు వేసినను, లేక మిరియాలను, పెరుగుతో గంధముదీసి నేత్రములకు వేసి నను, రేచీకటి నివారణమగు.

శ్లో. అజాపిత్తగతం వ్యోషంధూమస్థానే నియోజయేత్
చిరిబిల్వరసైర్ఘృష్టం రాత్ర్యంధహర మంజనమ్.

తా. మేకచేదుకట్టులో శొంఠి, పిప్పలి, మిరియాలు, వీటిని చూర్ణముచేసి కలిపి దీనిని కొన్నిదినములు పొగవ్యాపించెడి స్థలమున కట్టియుంచి పిదప దానిని కానుగవేరు పట్టరసముతో ఖల్వమున చక్కగ మర్దించి మాత్రలుజేసి నీడన యెండించి నేత్రముల కంజనము వేసిన రేచీకటి నివారణమగు.

శ్లో. స్వర్ణం వరాటికాసూతం సారం పూతిజపత్రకమ్
నవనీతేన సంయుక్తం హంతి పుష్పం చిరంతనమ్.

తా. బంగారువర్ణముగల గవ్వలు, శుద్ధిజేసిన పాదరసము, తాళిశపత్రి, వీటిని సమభాగములుగ కానుగాకురసముచే ఖల్వంబున చక్కగ మర్దించి మాత్రలుజేసి నీడన యెండించి ఆవువెన్నచే నేత్రముల కంజనము వేసిన బహుకాలముగ నుండెడి కంటి పువ్వులు నివృత్తియగు.

శ్లో. రసకేశాక్ష సింధూత్థం వ్యోషం తుత్థం సటంకణమ్
క్షౌద్రేఘృష్టావటీపుష్పం సర్వనేత్రామయాన్ జయేత్.

తా. శుద్ధిజేసిన కపురి, కురువేరు, శుద్ధిజేసిన హేమమాక్షికము, సైంధవలవణము, శొంఠి, పిప్పలి, మిరియాలు, శుద్ధిజేసిన మైలతుత్తము, శుద్ధిజేసిన వెలిగారము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి ఖల్వంబున తేనెచే చక్కగ మర్దించి కణికెలుజేసి నీడన యెండించి దానిచే గంధముదీసి నేత్రముల కంజనము వేసిన కంటిపువ్వులు మొదలగు నేత్రరోగంబులన్నియు నివారణమగు.

ఇట్లు నేత్రరోగచికిత్స ముగిసెను.

శిరోరోగలక్షణము.

శ్లో. భ్రమో దాహో జడత్వం చ వాతే పిత్తే కఫే క్రమాత్
శిరోరోగస్య విజ్ఞేయం లక్షణం చ పృథక్పృథక్.

తా. వాతపిత్తశ్లేష్మదోషంబులచే శిరోరోగము జనించెనేని యప్పుడు క్రమంబుగ భ్రమ, తాపము, జడత్వము గలుగు.

శ్లో. శిరోరోగాస్తు జాయంతే వాతపిత్తకఫైస్త్రిభిః
సన్నిపాతేన రక్తేన క్షయేణ క్రిమిభి స్తథా.

తా. వాతము, పిత్తము, శ్లేష్మము, సన్నిపాతము, దుష్టరక్తము, క్షయము, క్రిములు, వీటిచేతను శిరోరోగము జనింపుచున్నయది.

శిరోరోగచికిత్స.

శ్లో. పథ్యాక్షధాత్రీభూనింబై ర్నిశానింబామృతాయుతైః
కృతః క్వాథ ష్షడంగో యం సగుడ శ్శీర్షశూలహా.
భ్రూశంఖకర్ణశూలాని తథార్ధంశిరసో రుజామ్
సూర్యావర్తం శంఖకం చ దంతపాతం చ తద్రుజః.
నక్తాంధ్యం పటలం శుక్రం చక్షుఃపీడాం వ్యపోహతి.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, నేలవేము, పసుపు, వేపపట్ట, తిప్పతీగ, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యం దాఱవభాగము బెల్లము కలిపి పుచ్చుకొనిన, కనుబొమలు, నుదుటియెముక, చెవులసంధులు, వీటియందు జనించెడి శూల, ఒంటితలనొప్పి, సూర్యావర్తము, శంఖకము, దంతపాతము, దంతశూల, రేచీకటి, పటలము, శుక్రము, నేత్రశూల, ఇవి నివృత్తియగు.

శ్లో. కరంజశిగ్రుబీజాని పత్రకం సర్షపత్వచః
సర్వేషాం శీర్షరోగాణా మేత చ్ఛీర్షవిరేచనమ్.

తా. కానుగవిత్తులు, మునగవిత్తులు, తాళిశపత్రి, ఆవాలు, లవంగపట్ట, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి వస్త్రగాలిత మొనర్చి నస్యముచేసిన శిరోరోగంబులన్నియు నివారణమగు. (ఇది సర్వశిరోరోగములను శోధించెడి నస్యము.)

శ్లో. నావనం సగుడం విశ్వం పిప్పలీసైంధవాంబునా
భుజస్తంభాదిరోగేషు సర్వమూర్ధగదేషు చ.

తా. బెల్లము, అల్లపురసము, పిప్పళ్ళు, సైంధవలవణము, వీటిని నుదకముచే నూరి ముక్కులలో పిండిన భుజస్తంభవాయువు, శిరోరోగము, ఇవి నశించు.

శ్లో. సశర్కరం కుంకుమమాజ్యభృష్టం నస్యం విధేయం పవనాస్రగుత్థే
భ్రూశంఖకర్ణాక్షిశిరోర్ధశూలే దినాభివృద్ధిప్రభవే చ రోగే.

తా. కుంకుమపువ్వును నేతితో పక్వముగ వేయించి చూర్ణముజేసి యందు శర్కర కలిపి నస్యముజేసిన కనుబొమలు, నుదుటియెముక, నేత్రములు, కర్ణములు,

వీటియందు వాతరక్తములచే జనించిన శూలలు, ఒంటితలనొప్పి, సూర్యావర్తము ఇవి నశించు.

శ్లో. కుష్ఠమేరండజం మూలం లేపః కాంజికపేషితః
శిరోర్తిం నాశయత్యాశు పుష్పం వా ముచుకుందజమ్.

తా. కోష్ఠు, ఆముదపువేరుపట్ట, వీటిని కలిచే నూరి శిరస్సు మొదలగువాటి యందలి శూలలకు లేపనముజేసినను, లేక తెల్లగంటెనపువ్వులను నుదకముచే నూరి లేపనముజేసినను, శిరశ్శూల నిశ్చయముగ నశించు.

శ్లో. దేవదారునతం విశ్వం నలదం విశ్వభేషజమ్
లేపః కాంజికసంపిష్టస్తైలయుక్తశ్శిరోర్తినుత్.

తా. దేవదారుపట్ట, గ్రంథితగరము, కోష్ఠు, వట్టివేళ్లు, శొంఠి, వీటిని సమభాగములుగ కలితో నూరి యందు నువ్వులనూనె కలిపి తైలపక్వముగ కాచి శిరస్సునకు లేపనముజేసిన తలనొప్పి నివృత్తియగు.

శ్లో. గిరికర్ణిఫలం మూలం సజలం నస్యమాచరేత్
మూలం వా నిధధేత్కర్ణే నిహంత్యర్ధశిరోరుజమ్.

తా. తెల్లగంటెనవిత్తులు, తెల్లగంటెనవేరు, వీటిని నుదకముచే నూరి నస్యము జేసినను, లేక తెల్లగంటెనవేరును నలియగొట్టి కర్ణములయం దుంచుకొనినను, ఒంటి తలనొప్పి నివృత్తియగు.

శ్లో. మరీచం భృంగజైర్ద్రావై ర్మరీచం శాలితండులైః
అర్ధశీర్షవ్యథాం హంతి లేపో వాశుంఠివారిణా.

తా. మిరియాలను గుంటగలగరాకురసముచే నూరి లేపనముజేసినను, లేక మిరియాలు, వరిబియ్యము, వీటిని గుంటగలగరాకురసముచే నూరి లేపనముజేసినను, లేక శొంఠిని నుదకముచే గంధముదీసి లేపనముజేసినను, ఒంటితలనొప్పి నివృత్తియగు.

వాక్యమ్. అత్ర రసాయనభైరవో నస్యే లేపే యోజయేత్.

తా. మస్తకశూలలకు రసాయనభైరవమును నస్యముచేసినను, లేక శిరస్సునకు లేపనముచేసినను, నవి నివారణమగు.

ఇట్లు శిరోరోగచికిత్స ముగిసెను.

స్త్రీ రోగ లక్షణము.

శ్లో. అసృగ్దరం యోనిదోష స్స్కంధోషమూఢగర్భజః
సూతికాస్తనరోగశ్చ స్తన్యరోగాశ్చ సప్తధా.

తా. అసృగ్దరము, యోనిదోషము, స్కంధము, మూఢగర్భము, సూతికారోగము, స్తనరోగము, స్తన్యరోగము, లన 7 విధంబులగు స్త్రీరోగంబులు గలవు.

శ్లో. యోనే స్స్రవతి రక్తం చ శోణం పీతాసితాసితమ్
అసృగ్దరం భవే త్సర్వం సాంగమర్దం సవేదనమ్.

తా. ఒడలువిరుపు, వేదన, ఇవిగలిగి యోనినుండి యెఱ్ఱగనైనను, పచ్చగనైనను, తెలుపుగనైనను, నల్లగనైనను, రక్తము స్రవింపుచుండిన అసృగ్దరంబని ఎఱుంగవలయు.

శ్లో. అంగమర్దో జ్వరః కంపః పిపాసా హ్యురుగాత్రతా
శోఫశూలాతిసారా చ సూతికారోగలక్షణమ్.

తా. శరీరము పోట్లు, జ్వరము, వణుకు, దాహము, శరీరము బరువు, శోఫ, పొత్తికడుపుశూల, అతిసారము, ఇవి గలిగియుండిన సూతికారోగంబని ఎఱుంగవలయు.

శ్లో. అన్యేషాం పంచదోషాణాం లక్షణం నాత్ర భాషితమ్.

తా. మఱియు నితరంబులగు నైదుదోషంబులకు లక్షణంబులు జెప్పంబడవయ్యె.

స్త్రీరోగచికిత్స.

శ్లో. దేవదారువచాకుష్ఠం పిప్పలీవిశ్వభేషజమ్
కట్ఫలం ముస్తభూనింబతిక్తాధాన్యం హరీతకీ.
గజకృష్ణాచ దుస్పర్శా గోక్షురంధన్వయాసకమ్
బృహత్యతివిషాచ్ఛిన్నా కర్కటం కృష్ణజీరకమ్.
సమభాగాన్వితై రేతై స్సింధురామఠసంయుతైః
క్వాథమష్టావశేషం తు ప్రసూతాం పాయయే త్స్త్రియమ్.
శూలకాసజ్వరశ్వాసమూర్ఛాకంపశిరోర్తిభిః
యుక్తప్రలాపతృడ్దాహతంద్రాతీసారవాంతిభిః.
నిహంతి సూతికారోగం వాతపిత్తకఫాన్వితమ్.

తా. దేవదారు, వస, కోష్ఠు, పిప్పళ్లు, శొంఠి, కాయఫలము, తుంగగడ్డలు, నేలవేము, కటుకరోహిణి, ధనియాలు, కరక్కాయలు, గజపిప్పళ్లు, వాకుడు, పల్లేరుకాయలు, దురదగొండివేరు, పెద్దములక, అతివస, తిప్పతీగ, మారేడువేరు, నల్లజీలకఱ్ఱ, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి అష్టాంశముగ దించుకొని యందు సైంధవలవణము, నేతితోపొంగించిన ఇంగువ, వీటిని తగుమాత్రముగ కలిపి బాలింతత్రాగిన శూల, కాస, జ్వరము, శ్వాస, మూర్ఛ, వణుకు, తలనొప్పి, వదురుట, దాహము, తాపము, తంద్ర, అతిసారము, వాంతి, సన్నిపాతము, వీటితోగూడిన సూతికారోగములు నశించు.

శ్లో. దార్వీరసాంజనవృషాబ్దకిరాతబిల్వ
భల్లాతకైరవకృతో మధునా కషాయః
పీతో జయత్యతిబలం ప్రదరం సశూలం
పీతాసితారుణవిలోహితనీలయుక్తమ్.

తా. మానిపసుపు, రసాంజనము, అడ్డసరము, తుంగగడ్డలు, నేలవేము, మారేడు వేరు, శుద్ధిజేసిన జీడిగింజలు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యందు తేనెకలిపి పుచ్చుకొనిన శూలలు, తెలుపు, యెఱుపు, పసుపు, ఈవర్ణములతో గూడి యుండెడి ప్రదరరోగములు నశించు.

శ్లో. మధునా తార్క్ష్యసంయుక్తం మూలం స్యాత్తండులీయకమ్
తండులాంబుయుతం పానాత్సర్వప్రదరనాశనమ్.

తా. చిఱ్ఱివేళ్ళను బియ్యపుకడుగుచే నూరి యందు తేనె, రసాంజనము, కలిపి త్రాగిన ప్రదరరోగంబులన్నియు నివృత్తియగు.

శ్లో. ఆఖోః పురీషం ధాతక్యాః పుష్పం భోలం తథైవచ
సమభాగాని సంచూర్ణ్య టంకమేతం చ భక్షయేత్.
దినసప్తప్రయోగేణ సర్వప్రదరనాశనమ్.

తా. ఎలుకపెంటికలు, ఆరెపువ్వు, రక్తబోళము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి పూటకొక టంకప్రమాణముచొప్పున ౭ దినంబులు సేవించిన ప్రదరరోగంబులు నివృత్తియగు.

శ్లో. కుశమూలం సముద్ధృత్య పేషయేత్తండులాంబునా
ఏతత్పీత్వా త్ర్యహాన్నారీ ప్రదరాత్పరిముచ్యతే.

తా. దర్భవేళ్ళను బియ్యపుకడుగుతో దంచి యారసమును మూడుదినంబులు త్రాగిన ప్రదరరోగము నివారణమగు.

శ్లో. రాస్నాశ్వదంష్ట్రామృతకైశ్శృతం శూలహరం పయః.

తా. సన్నరాష్టకము, చిన్నపల్లేరుకాయలు, తిప్పతీగ, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి పానంబొనర్చిన గర్భశూలలు నివృత్తియగు.

శ్లో. గుడూచీత్రిఫలాదంతిక్వాథేన పరిషేషితైః
పిప్పలీమరిచైర్మాషైశ్శతాహ్వా కుష్ఠసైంధవైః.
వర్తిస్తుల్యా ప్రదేశిన్యా ధార్యా యోనివిశోధినీ.

తా. తిప్పతీగ, కరక్కాయలు, తానికాయలు, ఉశిరికవరుగు, నేలదంతివేరు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి దీనిచే పిప్పళ్లు, మిరియాలు, ఉద్దిపప్పు, చల్లపిల్లిగడ్డలు, కోష్ఠు, సైంధవలవణము, వీటిని నూరి వస్త్రమునకు లేపనముజేసి బొట్టన

స్త్రీలంతలావుగల వర్తినిగావించి యోనియం దుంచుకొనిన గర్భమునందలి శూల హరిం చుటయు గాక ప్రదరరోగంబులు సగా నివృత్తియగు.

శ్లో. పిత్తజంబూకసంపిష్టం పక్వం తింత్రిణిసంయుతమ్
లేపమాత్రేణ నారీణాం యోనికందం హరేత్పరమ్.

తా. నక్కచేదుకట్టు, లొద్దుగపట్ట, చింతపండు, వీటిని నూరి యుడికించి యో నియందు లేపనముజేసిన యోనిగడ్డలు నివృత్తియగు.

శ్లో. కుశకాశోరుబూకాణాం మూలైర్గోక్షురకస్య చ
శృతం క్షీరం సితాయుక్తం గర్భిణ్యాశ్శూలనుత్పరమ్.

తా. దర్భవేళ్ళు, కాశగడ్డివేళ్ళు, ఆముదపువేరు, పల్లేరుకాయలు, లేక పల్లేరు వేళ్ళు, వీటిని సమభాగములుగ దంచి కషాయముబెట్టి యం దావుపాలు, శర్కర, కలిపి త్రాగిన గర్భిణీస్త్రీల శూలలు నశించు.

శ్లో. మాతులుంగస్య మూలాని మధుకం మధుసంయుతమ్
ఘృతేన సహ భోక్తవ్యం సుఖం నారీ ప్రసూయతే.

తా. మాదీఫలపువేరుపట్ట, అతిమధురము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తేనె, నెయ్యి, కలిపి గర్భిణీస్త్రీ సేవించిన సుఖప్రసవంబగు.

శ్లో. పిప్పలీపిప్పలీమూలం చవ్యం శుంఠీయవానికా
జీరకే ద్వే హరిద్రే చ బిడసౌవర్చలం తథా.
ఏతైరేవౌషధైః పిష్టైరారనాళం విపాచయేత్
ఆమవాతహరం వృష్యం కఫఘ్నం వహ్నిదీపనమ్.
వజ్రకం కాంజికం నామ స్త్రీణామగ్నివివర్ధనమ్
సూతికారోగశమనం శూలఘ్నం క్షీరవర్ధనమ్.

తా. పిప్పళ్ళు, మోడి, చవ్యము, శొంఠి, ఓమము, జీలకఱ్ఱ, సహజీర, పసుపు, మానిపసుపు, బిడాలవణము, సౌవర్చలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు కలిబోసి యుడికించి పిదప ఖల్వంబున మర్దించి మాత్రలుజేసి నీడన యెండించి దేహతత్త్వము నెఱింగి సేవించిన ఆమవాతము, శూలలు, కఫము, సూతికారోగము, ఇవి హరించి మిగుల దీపనము గలుగుటయు గాక స్తనములయందు పాలు, శరీరమునకు బలము, ఇవియును గలుగు. (ఇది వజ్రకాంజికము,)

శ్లో. వాతవ్యాధివిధానేన సూతికాం సముపాచరేత్
జలౌకాభిర్హరేద్రక్తం వస్తినా చోపనాహయేత్.

తా. వాతవ్యాధుల కుదహరింపంబడియుండెడి యౌషధంబులనే సూతికాసం బంధమగు రోగములయందును నుపయోగింపందగు. మరియు జలగలచే దుష్టరక్తమును

స్రవింపంజేసి యుక్తంబగు పత్రములు మొదలగువాటిచే కట్టుగట్టుటయ గాక విరేచనంబునకును నివ్వవలయు.

శ్లో. లేపో విశాలమూలేన హంతి పీడాం స్తనోత్థితామ్
వసకార్పాసికేషూర్వకుమూలం సౌవీరకేన వా.

తా. వెఱ్ఱిపుచ్చవేరును నుదకముచే నూరి కించిదుష్ణము జేసి స్తనములయందు లేపనము జేసినను, లేక అడవిప్రత్తివేళ్ళు, చెదుసొరవేళ్ళు, వీటిని గోధుమకలిచే నూరి స్తనములకు లేపనము జేసినను, స్తనరోగములు నశించు.

శ్లో. విదారికందం సురయా పిబేత్ స్తన్యవివర్ధనమ్
పాఠామూర్వాబ్దభూనింబదారుశుంఠీకళింగకైః.
శారిబామృతతిక్తాఖ్యైః క్వాథస్తన్యవివర్ధనః.

తా. నేలగుమ్మడుగడ్డను నూరి మద్యములో కలిపి త్రాగినను, లేక అగరుశొంఠి, చాగవేళ్ళు, తుంగగడ్డలు, నేలవేము, దేవదారు, శొంఠి, కొడిశవిత్తులు, సుగంధిపాలవేళ్ళు, తిప్పతీగ, కటుకరోహిణి, వీటిని సమభాగములుగ దంచి కషాయముపెట్టి పానంబొనర్చినను స్త్రీలకు స్తన్యములయందు పాలు స్రవింపునటుల వృద్ధిజెందు.

ఇట్లు స్త్రీరోగచికిత్స ముగిసెను.

బాలరోగలక్షణము.

శ్లో. జ్వరాతిసారాదయ ఏవ రోగా
బాలస్య దేహే ప్రవదంతి సర్వే
స్తనాదిదంతాది చ భూతబాధా
తేషాం తు పూర్వోక్తమిదం సమాచరేత్.

తా. శిశువులకు సహజంబుగ జ్వరము, అతిసారము, ఈమొదలగునవి జనించు. మఱియు స్తన్యపానముచేతను, భూతాదులు సోకుటచేతను, దంతములు జనించునపుడును, జ్వరాదిరోగంబులు జనించు గాన నీక్రింద నుదహరింపంబోయెడి చికిత్సలం జేయవలయు.

బాలరోగచికిత్స.

శ్లో. భైషజ్యం సర్వముద్దిష్టం మహతాం యజ్జ్వరాదిషు
కార్యం గదేషు బాలానా మత్ర మాత్రా లఘీయసీ.

తా. జ్వరాతిసారాదులయందు జెప్పంబడిన యౌషధంబులనే నాయారోగంబులకు దగినట్టు బాలుర తారతమ్యమును, దేహదార్ఢ్యంబును, వ్యాధిబలంబును, ఎఱింగి నివ్వంవగు.

శ్లో. శృంగికణారుణాబ్దానాం చూర్ణం లీఢం సమాక్షికమ్
కాసశ్వాసాతిసారాంశ్చ వమీంస్సం నాశయేచ్ఛిశోః.

తా. కరకపువ్వు, పిప్పళ్లు, చిత్రమూలము, తుంగగడ్డలు, వీటిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి యందు తగుమాత్రముగ తేనె కలిపి శిశువులకొసంగిన శ్వాస కాసలు, అతిసారము, వాంతి, ఇవి నివృత్తియగు.

శ్లో. గృహధూమనిశాకుష్ఠరాజికేంద్రయవైశ్శిశోః
లేపస్తక్రేణ హంత్యాశు సిధ్మపామావిచర్చికాః.

తా. కరుదూపము, పసుపు, కోష్ఠు, ఆవాలు, కొడిశపిత్తులు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు మజ్జిగ కలిపి శిశువులదేహమునకు లేపనము జేసిన శిబ్బెము, గజ్జి, పుండ్లు, ఇవి హరించు.

శ్లో. వచాకుష్ఠవిడంగస్య కోష్ణక్వాథావగాహనాత్
దద్రూవిచర్చికాకండూక్రిమిభిర్ముచ్యతే శిశుః.

తా. వస, కోష్ఠు, వాయువిళంగములు, వీటిని సమభాగములుగ దంచి యుదకంబునవైచి కాచి కించిదుష్ణముగ శిశువులకు స్నానముచేయించిన దద్దులు, పుండ్లు, క్రిమిరోగము, ఇవి నశించు.

శ్లో. ముఖపాకేతు బాలానాం తామ్రసారమయోరజః
గైరికం క్షౌద్రసంయుక్తం భైషజ్యం సరసాంజనమ్.

తా. రక్తచందనము, లోహభస్మము, కావిరాయి, రసాంజనము, వీటిని సమభాగములుగ తేనెచే ఖల్వమున చక్కగ మర్దించి ఆస్యపాకముగల శిశువుల జిహ్వామొదలగువాటికి లేపనము జేసిన నోటిపుండ్లు మొదలగునవి నివృత్తియగు.

శ్లో. గుదపాకేతు బాలానాం పిత్తఘ్నం కారయేత్క్రియామ్
రసాంజనం విశేషేణ పానలేపనయోర్హితమ్.

తా. గుదపాకముగల శిశువులకు పిత్తమును శమింపజేసెడి చికిత్సలం జేయవలయు. మఱియు రసాంజనమును, పానము, లేపనము, వీటిని గావించునటులంజేసిన శిశువుల గుదపాకము నశించు. (గుదపాకమనగా ఆసనము యుండికి యెఱ్ఱగనుండుట.)

శ్లో. కణోషణసితాక్షౌద్రసూక్ష్మైలాసైంధవైః కృతః
మూత్రకృచ్ఛ్రే ప్రయోక్తవ్యశ్శిశూనాం లేహ ఉత్తమః.

తా. పిప్పళ్ళు, మిరియాలు, సన్నయేలకులు, సైంధవలవణము, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు శర్కర, తేనె, కలిపి శిశువులకొసంగిన మూత్రకృచ్ఛ్రము నశించు.

శ్లో. అశ్వత్థత్వగ్బలాక్షౌద్రైర్ముఖపాకే ప్రలేపనమ్.

తా. రావిపట్ట, చిట్టాముట్టివేళ్లు, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తేనె కలిపి శిశువుల జిహ్వా మొదలగువాటికి లేపనముజేసిన ముఖపాకము నశించు.

శ్లో. సర్పత్వగ్లశునం మూర్వా సర్షపారిష్టపల్లవాః
బిడాలవిడజారోమమేషశృంగో వచా మధు.
ధూపశ్శిశోర్జ్వరఘ్నోఽయమశేషగ్రహనాశనః.

తా. పాముకూసము, వెల్లుల్లి, చాగవేళ్లు, ఆవాలు, వేపచిగుళ్లు, పిల్లిమలము, మేకవెంట్రుకలు, మేకకొమ్ము, వస, వీటిని సమభాగములుగ చూర్ణముజేసి యందు తేనె కలిపి శిశువులకు ధూపమువేసిన ప్రబలంబులగుజ్వరము, గ్రహపీడలు, ఇవి నశించు.

శ్లో. (శివ) తత్వన్నిర్మాల్యసిద్ధార్థం సర్పత్వక్కేశసంయుతమ్
సప్తపర్ణత్వచం పిష్ట్వా మూర్వాతిక్తాసమన్వితామ్.
శిశోరుద్వర్తనం కుర్యాత్సర్వగ్రహనివారణమ్.

తా. మొగిలిపువ్వు, తెల్లావాలు, పాముకూసము, వెంట్రుకలు, ఏడాకులరటిపట్ట, చాగవేళ్లు, కటుకరోహిణి, వీటిని నుదకముచే నూరి శిశువుల శరీరమునకు లేపనముజేసిన సమస్తగ్రహదోషములు నివారణమగు.

ఇక సాధారణంబుగ శిశువులకుసోకెడి బాలగ్రహచికిత్సల వచించెద.—

శ్లో. బలిశాంతీష్టకర్మాణి కార్యాణి గ్రహశాంతయే
మంత్రశ్చాయం ప్రయోక్తవ్యస్తత్రాదౌ సర్వకామికః.

వాక్యమ్. ఓం నమోభగవతే గరుడాయ త్ర్యంబకాయ సద్యస్తవస్తుతః స్వాహా. ఓం కం పం టం శం వైనతేయాయ నమః, ఓం హ్రీం హ్రూం క్షః.

బాలదేహప్రమాణేన పుష్పమాలాంతు సర్వతః
ప్రగృహ్యాముచ్ఛికాభక్తబలిర్దేయస్తు శాంతికః.

ఓంకారిస్వర్ణపక్షీ బాలకం రక్షరక్షస్వాహా, గరుడబలిః ఓం నారాయణాయ నమః.

తా. బాలురకు గ్రహములు సోకెనేని నవి నివృత్తియగుటకై పై ఓంనమో యనుమంత్రంబుచే బలులు, శాంతికర్మలు, హోమములు, అభిమంత్రించుట, వీటిని గావింపవలయు.

వాక్యమ్. ప్రథమే దివసే మాసే వర్షే వా గృహ్ణాతి నందనా నామ మాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, అశుభం శబ్దంముంచతి, ఆత్కారం చ కరోతి, స్తన్యం న గృహ్ణాతి. బలిం తస్య ప్రవక్ష్యామియేన సంపద్యతే శుభమ్. నద్యుభయతటమృత్తికాం గృహీత్వా పుత్తళికాం కృత్వా శుక్లౌదనం, శుక్లపుష్పం, శుక్ల సప్తధ్వజాః, సప్తప్రదీపాః, సప్తస్వస్తికాః, సప్తవటకాః, సప్తశష్కులికాః, సప్తజంబుస్వస్తికాః, సప్తముష్టికాః, గంధం పుష్పం తాంబూలం మత్స్యం మాంసం సురామద్యభక్తం చ పూర్వస్యాం దిశి చతుష్పథే మధ్యాహ్నే బలిర్దేయః. తతోఽశ్వత్థపత్రం కుంభే ప్రక్షిప్య శాంత్యుదకేనస్నాపయేత్, రసోనసిద్ధార్థకమేషశృంగనింబపత్రశివనిర్మాల్యైర్బాలకం ధూపయేత్. ఓం నమో నారాయణాయ అముకస్య వ్యాధిం హన హన ముంచ ముంచ హ్రీంఫట్ స్వాహా. ఏవం దినత్రయం బలిం దత్వా చతుర్థదివసే బ్రాహ్మణం భోజయేత్, తతస్సంపద్యతే శుభమ్.

తా. శిశు వుదయించిన ప్రథమసంవత్సరము, ప్రథమమాసము, ప్రథమ దివసంబున, నందన యనుగ్రహము శిశువునకు సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరముగలుగుటయ గాక, అశుభశబ్దంబులు, ఆత్కారములు, వీటిని సేయుచు చను గుడువకయుండు. కావున నాగ్రహము నివృత్తియై శిశువునకు శుభమువాటిల్లెడి బలిని జెప్పెద.—ఏటి యిరుప్రక్కలయందలి మృత్తికనుదెచ్చి చిన్నబొమ్మనుజేసి దానితోడ తెల్ల అన్నము, తెల్లపుష్పములు, తెల్లని ౭ ధ్వజములు, ౭ దీపములు, ౭ స్వస్తికలు, ౭ కుడుములు, ౭ చక్కిలములు, ౭ జంబుస్వస్తికములు, ౭ పిండిముద్దలు, గంధము, పుష్పము, తాంబూలము, మత్స్యము, మాంసము, మద్యము, శ్రేష్ఠంబైనయన్నము వీటిని దీసికొని పూర్వదిశయందు నాలుగు త్రోవలుగలిసెడి ప్రదేశమున కేగి మధ్యాహ్నకాలంబున బలినిగావించి యొకఘటంబున నుదకంబును, నశ్వత్థపత్రంబును వైచి శాంతికరంబులగు మంత్రంబులచే నభిమంత్రించి శిశువునకు స్నానముజేయించి పిదప వెల్లుల్లి తెల్లాఆవాలు మేకకొమ్ము, వేపాకు, మొగిలిపువ్వు, వీటిసిచూర్ణముజేసి ధూపము వేయవలయు. "ఓం నమోనారాయణాయ అముకస్యవ్యాధిం హనహన ముంచముంచ హ్రీం ఫట్ స్వాహా" అనునీమంత్రంబును పూజావాహనబలికార్యంబులయందుపయోగింపవలయు. ఈప్రకారము మూడుదినంబులు గావించి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నం బిడవలయు. ఇట్లొనర్చిన శిశువునకు సోకియుండెడి నందన యనుగ్రహము నివృత్తియై శుభము వాటిల్లు.

వాక్యమ్. ద్వితీయే దివసే మాసే వర్షే వా గృహ్ణాతి సునందా నామ మాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, చక్షురున్మీలయతి, గాత్రముద్వేజయతి, క్రందతి, స్తన్యం న గృహ్ణాతి, ఆత్కారశ్చ భవతి. బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్. తండులహస్తపృష్టైకం దధిగుడఘృతం చ మిశ్రితం శరావైకం గంధం తాంబూలం పీతపుష్పం, పీతసప్తధ్వజాః, సప్తప్రదీపాః, దశస్వస్తికాః, మత్స్యమాంససురాతిలచూర్ణాని పశ్చిమస్యాం దిశి చతుష్పథే బలిర్దేయః, దినాని త్రీణి సంధ్యాయాం తతశ్శాంత్యుదకేన స్నాపయేత్, శివనిర్మాల్యసిద్ధార్థమార్జారరోమ ఉశీరఘృతైర్బాలస్యధూపం దద్యాత్, ఓం నమోనారాయణాయ అముకస్య వ్యాధిం హన హన ముంచ ముంచ హ్రీం ఫట్ స్వాహా. చతుర్థదివసే బ్రాహ్మణం భోజయేత్, తతస్సంపద్యతే శుభమ్.

తా. శిశు వుదయించిన రెండవసంవత్సరము, రెండవమాసము, రెండవదినమున, సునందయనుగ్రహము శిశువునకు సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరము వచ్చుటయ గాక కన్నులు నిక్కబొడుచుకొని, దేహము వణుకుచు, నిద్రింపక, రోదనము సేయుచు, స్తన్యపానము బొనర్పక, ఆత్కారము సేయుచుండు. కావున నాగ్రహము నివృత్తియై శిశువునకు శుభముగలిగెడి బలిని జెప్పెద.— పచ్చిపిండియందు పెఱుగు, బెల్లము, ఘృతము, వేసి కలిపి యొకచెయ్యిపలె జేసి మూకుడుయందునిచి దానితోడ గంధము, తాంబూలము, పచ్చనిపువ్వులు, పచ్చని ౭ ధ్వజములు, ౭ దీపములు, ౧౦ స్వస్తికలు, మత్స్యమాంసము, మద్యము, నువ్వులపిండి, వీటినిగ్రహించి పశ్చిమదిశకేగి యందు నాలుగు త్రోవలుగలిసెడి ప్రదేశమున సాయంకాలమునందు బలినొసంగి పిదప శాంత్యుదకంబుచే శిశువుకు స్నానముజేయించి మొగిలిపువ్వు, తెల్లావాలు, పిల్లి వెంట్రుకలు, వట్టివేళ్ళు, వీటిని చూర్ణముగావించి యందు నెయ్యి కలిపి ధూపము వేయవలయు. "ఓం నమోనారాయణాయ అముకస్యవ్యాధిం హన హన ముంచ ముంచ హ్రీం ఫట్ స్వాహా" అను నీమంత్రంబును పూజావాహనాదులయందు ప్రయోగింపవలయు. ఈప్రకారము మూడుదినంబులు గావించి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నంబిడవలయు. ఇట్లొనర్చిన నాశిశువునకు సోకియుండెడి సునందయనుగ్రహము నివృత్తియై శుభము నొందును.

వాక్యమ్. తృతీయ దివసే మాసే వర్షే వా గృహ్ణాతి పూతనా నామ మాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, గాత్రముద్వేజయతి, స్తన్యం న గృహ్ణాతి, ముష్టిం బధ్నాతి, క్రందతి, ఊర్ధ్వం నిరీక్షతే, బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్. నద్యుభయతటమృత్తికాం గృహీత్వా పుత్తళికాం కృత్వా గంధపుష్ప తాంబూలం, రక్తచందనం, రక్తపుష్పం, రక్తసప్తధ్వజాః, సప్తప్రదీపాః, సప్తస్వస్తికాః, పక్షిమాంససురాఅగ్రభక్తం చ దక్షిణస్యాం దిశి అపరాహ్ణే చతుష్పథే బలిర్దాతవ్యః. శివనిర్మాల్యగుగ్గులుసర్షపనింబపత్రమేష శృంగైర్దినత్రయం ధూపయేత్. ఓం నమోనారాయణాయ బాలస్య వ్యాధిం హన హన ముంచ ముంచ హ్రాసయ హ్రాసయ స్వాహా. చతుర్థ దివసే బ్రాహ్మణం భోజయేత్, తతస్సంపద్యతే శుభమ్.

తా. శిశువుజనించిన మూడవసంవత్సరము, మూడవమాసము, మూడవదినమున, పూతనయను గ్రహము శిశువునకు సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరము గలుగుటయు గాక, శరీరము వణఁకుచు, స్తన్యపానం బొనర్పక, చేతులవ్రేళ్లు ముడుచుకొని, ఏడ్చుచు, కండ్లు నిక్కబొడుచుకొని జూచుచుండు. కావున నాగ్రహనివృత్తికై బలిని జెప్పెద.—ఏటి మృత్తికను దీసికొనివచ్చి చిన్నబొమ్మను జేసి దానితోడ గంధము, పుష్పము, తాంబూలము, రక్తచందనము, రక్తపుష్పము, ౭ యెఱ్ఱధ్వజములు, ౭ స్వస్తికలు, పక్షిమాంసము, మద్యము, శ్రేష్ఠంబైన యన్నము, వీటిని గ్రహించికొని దక్షిణదిశకేగి యందు నాలుగుత్రోవలు గలిసెడిమార్గంబున నపరాహ్ణమున బలినొసంగి శాంత్యుదకంబుచే శిశువునకు స్నానముజేయించి మొగిలిపువ్వు, గుగ్గిలము, ఆవాలు, వేపాకు, మేకకొమ్ము, వీటిని చూర్ణముజేసి ధూపము వేయవలయు. "ఓం నమోనారాయణాయ బాలస్యవ్యాధిం హన హన ముంచ ముంచ హ్రాసయహ్రాసయ స్వాహా" అను నీమంత్రంబును పూజావాహనబలులయం దుపయోగింపవలయు. ఈప్రకారము మూడు దినములు గావించి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నం బొసంగవలయు. ఇట్లొనర్చిన నాశిశువునకు సోకియుండెడి పూతనయను గ్రహము నివృత్తియై శుభము వాటిల్లు.

వాక్యమ్. చతుర్థే దివసే మాసే వర్షే వా గృహ్ణాతి ముఖమణ్డికా నామ మాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, గ్రీవాంనామయతి, అక్షిణీ ఉన్మీలయతి, స్తన్యం న గృహ్ణాతి;

రోదితి, స్వపితి, ముష్టిం బధ్నాతి. బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్, నద్యుభయతటమృత్తికాం గృహీత్వా పుత్తళికాం కృత్వా ఉత్పలపుష్పం, గంధతాంబూలం, దశధ్వజాః, చత్వారః ప్రదీపాః, త్రయోదశస్వస్తికాః, మత్స్యంమాంససురాఅగ్రభక్తం చ ఉత్తరస్యాం దిశి అపరాహ్ణే చతుష్పథే బలిం దద్యాత్. అద్యమూసికో ధూపః. ఓం నమో నారాయణాయ హన హన ముంచ ముంచ స్వాహా. చతుర్థదినసే బ్రాహ్మణం భోజయేత్, తతస్సంపద్యతే శుభమ్.

తా. శిశువుద్భవిల్లిన నాలవసంవత్సరము, నాలవమాసము, నాలవదినమున, ముఖమండిక యనుగ్రహము శిశువునకు సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరము గలుగుటయ గాక, మెడ వ్రేలవేయుచు, కండ్లు నిక్కబొడుచుకొని, చన్నుగుడువక ఏడ్చుచు, సదా నిద్రింపుచు, హస్తములవ్రేళ్లను ముడుచుకొని యుండును. కావున నా గ్రహనివృత్తికై బలిని వచించెద.—ఏటి యిరుపార్శ్వములయందలి మృత్తికను దీసికొనివచ్చి చిన్నబొమ్మను గావించి దానితోడ నల్లకలువపుష్పములు, గంధము, తాంబూలము, ౧౦ ధ్వజములు, ౪ దీపములు, ౧౩ స్వస్తికలు, మత్స్యము, మాంసము, మద్యము, శ్రేష్ఠమైన యన్నము, వీటిని గ్రహించి ఉత్తరదిశ కేగి యందు నాలుగుత్రోవలుగలిసెడి ప్రదేశమున నపరాహ్ణమందు బలినొసంగి శాంత్యుదకంబుచే శిశువునకు స్నానము జేయించి ప్రథమసంవత్సరంబునకు జెప్పియుండెడి ధూపమునే వేయవలయు. "ఓం నమోనారాణాయ హన హన ముంచ ముంచ స్వాహా" అనునీ మంత్రంబును పూజావాహనబలులయందు ప్రయోగింపవలయు. ఈప్రకారము మూడుదినంబులొనర్చి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నంబిడిన నాశిశువునకు సోకియుండెడి ముఖమండిక యనుగ్రహము నివృత్తియై శుభము గలుగు.

వాక్యమ్. పంచమే దివసే మాసే వర్షే వా గృహ్ణాతి కటపూతనా నామ మాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, గాత్రముద్వేజయతి, స్తన్యం న గృహ్ణాతి, ముష్టిం చ బధ్నాతి. బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్. కుంభకారచక్రస్య మృత్తికాం గృహీత్వా పుత్తళికాం నిర్మాయ గంధతాంబూలం, శుక్లోదనం శుక్లపుష్పం, పఞ్చధ్వజాః, పంచప్రదీపాః, పంచవటకాః, ఐశాన్యాం దిశి బలిర్దాతవ్యః, శాంత్యుదకేన స్నాపయేత్, శివనిర్మాల్యసర్పనిర్మోకగుగ్గులునింబపత్త్రైర్బాలకం ఘృతైర్ధూపం దద్యాత్. ఓం నమో నారాయ

ణాయ అముకస్యవ్యాధిం చూర్ణయ చూర్ణయ హన హన స్వాహా. చతుర్థే దివసే బ్రాహ్మణం భోజయేత్, తతస్సంపద్యతే శుభమ్.

శిశువుజనించిన నైదవసంవత్సరము, నైదవమాసము, నైదవదినమున, కటపూతన యను గ్రహము శిశువునకు సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరము గలుగుటయు గాక, దేహము వణకుచు, స్తన్యపానం బొనర్పక, చేతులవ్రేళ్లు ముడుచుకొనియుండు. కావున నాగ్రహము నివృత్తియై శిశువునకు శుభముగలిగెడి బలిని వక్కాణించెద.— కుమ్మరవాని చక్రముయందలి మృత్తికను దీసుకవచ్చి చిన్నబొమ్మనుజేసి దానితోడ గంధము, తాంబూలము, తెల్లనియన్నము, తెల్లనిపువ్వులు, అయిదుధ్వజములు, అయిదు దీపములు, అయిదుపిండివంటలు, వీటిని దీసికొని గృహము బైలువెడలి యీశానదిశ యందు బలినొసంగి శాంత్యుదకముచే బాలునకు స్నానముజేయించి మొగిలిపువ్వు, పాము కూసము, గుగ్గిలము, వేపాకు, వీటిని చూర్ణముజేసి యందు నెయ్యి కలిపి ధూపమువేయ వలయు. "ఓం నమోనారాయణాయ అముకస్యవ్యాధిం చూర్ణయ చూర్ణయ హన హన స్వాహా" అను నీమంత్రంబును పూజావాహనబలులయందుః బ్రయోగింపందగు. ఇటుల మూడుదినంబు లొనర్చి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నంబిడవలయు. ఇట్లొనర్చిన శిశువునకు సోకియుండెడి కటపూతన యనుగ్రహము నివృత్తియై శుభంబుగలుగు.

వాక్యమ్. షష్ఠే దివసే మాసే వర్షే వా గృహ్ణాతి శకునికా నామ మాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, గాత్ర భేదం చ దర్శయతి, దివా రాత్రావుత్థానం భవతి, ఊర్ధ్వం నిరీక్షతే, బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్. పిష్టకేన పుత్తళికాం కృత్వా, శుక్లపుష్పం, రక్తపుష్పం, పీతపుష్పం, గంధం, తాంబూలం, దశ ప్రదీపాః, దశధ్వజాః, దశస్వస్తికాః, దశముష్టికాః, దశవటకాః, కురజంబూడికామత్స్యమాంససురా ఆగ్నేయ్యాం దిశి నిష్క్రాంతే మధ్యాహ్నే బలిం దాపయేత్, శాంత్యుదకేన స్నాపయేత్, శివనిర్మాల్యరసోనగుగ్గులుసర్పనిర్మోకనింబపత్రఘృతైర్ధూపం దద్యాత్, ఓం నమో నారాయణాయ చూర్ణయ చూర్ణయ హన హన స్వాహా. చతుర్థదివసే బ్రాహ్మణం భోజయేత్, తతస్సంపద్యతే శుభమ్.

తా. శిశు వుదయించిన ఆఱవవత్సరము, ఆఱవమాసము, ఆఱవదినంబున, శకునిక యనుగ్రహము సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరము గలుగుటయ గాక

ఒడలు వివర్ణముగను, దివారాత్రులయందు నిద్రింపకను, కన్నులు నిక్కబొడుచుకొని యుండు. గాన నాగ్రహము నివృత్తియై శుభము గలిగెడిబలిని వాక్రుచ్చెద.—పచ్చి పిండితో బొమ్మనుజేసి దానితోడ తెల్లనిపువ్వులు, ఎఱ్ఱనిపువ్వులు, పచ్చనిపువ్వులు, గంధము, తాంబూలము, ౧౦ దీపములు, ౧౦ ధ్వజములు, ౧౦ స్వస్తికలు, ౧౦ పిండి ముద్దలు, ౧౦ కుడుములు, క్షీరజంబూడికములు, మత్స్యమాంసము, మద్యము, వీటిని దీసికొని గృహము బైలువెడలి నిజనస్థలంబున నాగ్నేయదిశయందు మధ్యాహ్నంబున బలినొసంగి శాంత్యుదకముచే శిశువునకు స్నానము జేయించి మొగిలిపువ్వు, వెల్లుల్లి, గుగ్గిలము, పాముకూసము, వేపాకు, వీటిని చూర్ణముజేసి యందు నెయ్యి కలిపి ధూపము వేయవలయు. "ఓం నమో నారాయణాయ చూర్ణయ చూర్ణయ హన హన స్వాహా" అను నీమంత్రంబును పూజావాహనబలులయందు బ్రయోగింపవలయు. ఈప్రకారము మూడుదినంబులు గావించి నాలవదినమున బ్రాహ్మణుని కన్నం బొసంగ వలయు. ఇటులజేసిన శిశువునకు సోకియుండెడి శకునికయనుగ్రహము నివృత్తియై శుభము గలుగు.

వాక్యమ్. సప్తమే దివసే మాసే వర్షే వా యదా గృహ్ణాతి శుష్కరేవతీ నామమాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, గాత్రముద్వేజయతి, ముష్టిం బధ్నాతి, రోదితి. బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్. రక్తపుష్పం, శుక్లపుష్పం, గంధ తాంబూలం, రక్తోదనం, కృసరః త్రయోదశస్వస్తికాః, మత్స్యమాంస సురాః త్రయోదశధ్వజాః, పంచప్రదీపాః, పశ్చిమదిగ్భాగే గ్రామని ష్కాశే అపరాహ్ణే వృక్షమాశ్రిత్య బలిం దద్యాత్, శాంత్యుదకేన స్నానం, గుగ్గులుమేషశృంగసర్షపఉశీరఘృతైర్బాలకం ధూపయేత్, ఓం నమో నారాయణాయ దీప్తతేజసే హన హన ముంచ ముంచ స్వాహా. చతుర్థదివసే బ్రాహ్మణం భోజయేత్. తతస్సంపద్యతే శుభమ్.

తా. బాలుం డుద్భవిల్లిన నేడవసంవత్సరము, నేడవమాసము, నేడవదినంబున, శుష్కరేవతి యనుగ్రహము సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరము గలుగుటయ గాక, ఒడలు వణుకుచు, చేతులవ్రేళ్ళు ముడుచుకొని, ఏడ్చుచుండు. గాన నాగ్రహము నివృత్తియై శుభముగలిగెడి బలి న్వచించెద.—రక్తపుష్పములు, తెల్లనిపుష్పములు, గంధము, తాంబూలము, రక్తాన్నము, పులగము, ౧౩ స్వస్తికలు, మత్స్యము, మాంసము, ౧౩ ధ్వజములు, ౫ దీపములు, వీటిని దీసికొని గృహము బైలువెడలి నిర్మానుష్యంబగు ప్రదేశమునందలి యేదైన నొకవృక్షంబు నాశ్రయించి మధ్యాహ్నంబున బలినొసంగ

వలయును. పిదప బాలునకు శాంత్యుదకంబుచే స్నానముజేయించి గుగ్గిలము, మేకకొమ్ము, తెల్లావాలు,వట్టివేళ్ళు, వీటి చూర్ణమును నేతితో ధూపమువేయవలయును. ''ఓం నమో నారాయణాయ దీప్తతేజసే హన హన ముంచ ముంచ స్వాహా'' అను నీమంత్రంబును పూజావాహన బలులయందు బ్రయోగింపందగు. ఇటుల మూడుదినంబులు గావించి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నం బొసంగవలయు. ఇటులచేసిన బాలునకు సోకియుండెడి శుష్కరేవతి యనుగ్రహము నివృత్తియై శుభంబు గలుగు.

వాక్యమ్. అష్టమే దివసే మాసే వర్షే వా యది గృహ్ణాతి అర్యకా నామ మాతృకా. తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, గృధ్రగన్ధః పూతిగంధశ్చ జాయతే, ఆహారం చ న గృహ్ణాతి, ఉద్వేజయతి గాత్రాణి, బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్. రక్తపీతధ్వజాః, చందనం పుష్పం, శష్కుల్యః, పర్పటికాః, మత్స్యమాంససురాజంబూడికాః, ప్రత్యూషే బలిర్దేయః, ప్రాంతరే. మంత్రః. ఓం నమో నారాయణాయ చతుర్దిశమోక్షణాయ వ్యాధిం హన హన ముంచ ముంచ దహ దహ ఓం హ్రీం ఫట్ స్వాహా. చతుర్థదివసే బ్రాహ్మణం భోజయేత్. తతస్సంపద్యతే శుభమ్.

తా. శిశువుజనించిన యెనిమిదవవత్సరము, యెనిమిదవమాసము, యెనిమిదవదినంబున, అర్యక యనుగ్రహము సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరము గలుగుటయగాక, శరీరము గృధ్రగంధంబైనను, దుర్గంధంబైనను, గలిగి ఆహారమును భుజింపక, దేహము వణకుచుండు. కావున నాగ్రహము నివృత్తియై బాలునికి శుభము గలిగెడి బలిని జెప్పెద.—ఎఱ్ఱగను, పచ్చగను నుండెడిధ్వజములు, చందనము, పుష్పములు, చక్కిలములు, పర్పటిక మనుభక్ష్యములు, మత్స్యమాంసము, మద్యము, జంబూడికములు, వీటిని దీసికొని గృహము బైలువెడలి గ్రామప్రాంతంబున నరుణోదయకాలంబున బలినొసంగి బాలునకు శాంత్యుదకముచే స్నానముజేయించి ధూపము వేయవలయును. మరియు ''ఓం నమో నారాయణాయ చతుర్దిశమోక్షణాయ వ్యాధిం హన హన ముంచ ముంచ దహ దహ ఓం హ్రీం ఫట్ స్వాహా'' అను నీమంత్రంబును పూజావాహనబలులయం దుపయోగింపవలయును. ఈప్రకారము మూడుదినంబులు గావించి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నం బిడవలయు. ఇట్లొనర్చిన బాలునకు సోకియుండెడి నా అర్యక యనుగ్రహము నివృత్తియై శుభంబు గలుగు.

వాక్యమ్. నవమే దివసే మాసే వర్షే వా గృహ్ణాతి భూసూతికా నామ మాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, నిత్యం ఛర్ది ర్భవతి, గాత్రభేదం పశ్యతి, ముష్టిం బధ్నాతి. బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్. నద్యుభయతటమృత్తికాం గృహీత్వా పుత్తళికాం నిర్మాయ శుక్లవస్త్రేణ వేష్టయేత్, శుక్లపుష్పం, గంధతాంబూలం, శుక్లత్రయోదశధ్వజాః, త్రయోదశదీపాః, త్రయోదశస్వస్తికాః, త్రయోదశపుత్తళికాః, త్రయోదశమత్స్యపుత్తళికాః, మత్స్యమాంససురాః, ఉత్తరదిగ్భాగే గ్రామనిష్కాశే బలిం దద్యాత్, శాంత్యుదకేన స్నానం, గుగ్గులునింబపత్రగోశృంగశ్వేతసర్షపఘృతై ర్ధూపం దద్యాత్. మంత్రః. ఓం నమో నారాయణాయ చతుర్భుజాయ హన హన ముంచ ముంచ స్వాహా. చతుర్థదివసే బ్రాహ్మణం భోజయేత్. తతస్సంపద్యతే శుభమ్.

తా. బాలుండుద్భవిల్లిన తొమ్మిదవవత్సరము, తొమ్మిదవమాసము, తొమ్మిదవ దినంబున, భూసూతిక యనుగ్రహము బాలునకు సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరము, పలుమారు వాంతి, ఇవి గలుగుటయ గాక, శరీరము వివర్ణంబై చేతులవ్రేళ్లు ముడుచుకొని యుండు. కావున నాగ్రహము నివృత్తియై బాలునికి శుభముగలిగెడి బలిని జెప్పెద.— ఏటి యిరుప్రక్కలయందలి మృత్తికను దీసుక వచ్చి చిన్నబొమ్మను జేసి దానిని తెల్లనివస్త్రంబుచే గప్పి దానితోడ తెల్లనిపువ్వులు, గంధము, తాంబూలము, ౧౩ తెల్లనిధ్వజములు, ౧౩ దీపములు, ౧౩ స్వస్తికలు, ౧౩ పచ్చిపిండిచే చేయబడిన చిన్నబొమ్మలు, ౧౩ మత్స్యాకారము గలబొమ్మలు, మత్స్యమాంసము, మద్యము, వీటిని గ్రహించి గృహము బైలువెడలి ఉత్తరదిశయందు నిర్మానుష్యప్రదేశంబున బలి నొసంగి శాంత్యుదకముచే బాలునకు స్నానముజేయించి గుగ్గిలము, వేపాకు, ఆవుకొమ్ము, తెల్లావాలు, వీటిని చూర్ణముచేసి యం దొకింత నెయ్యి కలిపి ధూపమువేయవలయుం. "ఓం నమో నారాయణాయ చతుర్భుజాయ హన హన ముంచ ముంచ స్వాహా" అను నీమంత్రంబును పూజావాహనబలులయం దుపయోగింపవలయుం. ఇటుల మూడుదినంబులు గావించి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నం బొసంగవలయు. ఇట్లొనర్చిన బాలునకుసోకియుండెడి భూసూతిక యనుగ్రహము నివృత్తియై శుభము గలుగు.

వాక్యమ్. దశమే దివసే మాసే వర్షే వా గృహ్ణాతి నిర్ఋతీ నామ మాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, గాత్ర

ముద్వేజయతి, ఆత్కారం కరోతి, రోదితి, మూత్రం పురీషం చ భవతి. బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్. పారావారమృత్తికాం గృహీత్వా పుత్తళికాం నిర్మాయ గంధతాంబూలం, రక్తపుష్పం, రక్తచందనం, పంచవర్ణధ్వజాః, పంచప్రదీపాః, పంచస్వస్తికాః, పంచపుత్తళికాః, మత్స్యమాంససురాః వాయవ్యాం దిశి బలిం దద్యాత్, కాకవిష్ఠాగోమాంసగోశృంగరసోనమార్జారరోమనింబపత్రఘృతైర్ధూపయేత్. ఓం నమో నారాయణాయ చూర్ణితహస్తాయ ముంచ ముంచ స్వాహా. చతుర్థదివసే బ్రాహ్మణం భోజయేత్. తతస్స్వస్థో భవతి బాలకః.

తా. బాలుఁడుజనించిన పదియవసంవత్సరము, పదియవమాసము, పదియవదినమున, నిర్ఋతి యనుగ్రహము బాలునకు సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరము గలుగుటయ గాక, శరీరము వణఁకుచు, ఆత్కారము సేయుచు, ఏడ్చుచు, నధికముగ మూత్రపురీషోత్సర్జనంబుల గావింపుచుండు. కావున నబ్బాలునికి సోకినగ్రహము నివృత్తియై శుభముగలిగెడి బలిని వచించెద.—సముద్రతటంబునందలి మృత్తికను దీసుకవచ్చి చిన్నబొమ్మనుచేసి దానితోడ గంధము, తాంబూలము, రక్తపుష్పము, రక్తచందనము, అయిదువర్ణములు గలధ్వజములు, ౫ దీపములు, ౫ స్వస్తికలు, ౫ పచ్చిపిండిబొమ్మలు, మత్స్యమాంసము, మద్యము, వీటిని దీసికొని గృహము బైలువెడలి వాయవ్యదిశయందు బలిని యిచ్చి శాంత్యుదకముచే బాలుని స్నానముజేయించి కాకిమలము, గోమాంసము, ఆవుకొమ్ములచూర్ణము, వెల్లుల్లి, పిల్లివెండ్రుకలు, వేపాకుచూర్ణము, నెయ్యి, వీటిని యేకంబొనర్చి ధూపము వేయవలయు. "ఓం నమో నారాయణాయ చూర్ణితహస్తాయ ముంచ ముంచ స్వాహా" అను నీమంత్రంబును పూజావాహనబలులయం దుపయోగింపవలయు. ఇటుల మూఁడుదినములు గావించి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నం బొసంగవలయు. ఇట్లొనర్చిన నా నిర్ఋతి యనుగ్రహము నివృత్తియై బాలునకు శుభంబు గలుగు.

వాక్యమ్. ఏకాదశే దివసే మాసే వర్షే వా యది గృహ్ణాతి పిలిపిచ్ఛికా నామ మాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, ఆహారం న గృహ్ణాతి, ఊర్ధ్వదృష్టిర్భవతి, గాత్రభంగో భవతి. బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్. పిష్టకేన పుత్తళికాం కృత్వా రక్తచందనం రక్తం చ తస్యాముఖం దుగ్ధేన సించేత్, పీతపుష్పం, గంధతాంబూలం, సప్తపీతధ్వజాః, సప్తప్రదీపాః, అష్టౌ వటకాః, అష్టౌ శష్కులికాః, అష్టౌ పూరికాః, మత్స్యమాంససురాః, పూర్వస్యాం దిశి

బలిర్దాతవ్యః, శాంత్యుదకేన స్నానం, శివనిర్మాల్యగుగ్గులుగోశృంగసర్ప నిర్మోకఘృతైర్ధూపయేత్. ఓం నమో నారాయణాయ ముంచ ముంచ స్వాహా. చతుర్థదివసే బ్రాహ్మణం భోజయేత్. తతస్స్వస్థో భవతి బాలకః.

తా. బాలుం డుద్భవిల్లిన పదునొకొండవసంవత్సరము, పదునొకొండవమాసము, పదునొకొండవదినమున, పిలపిచ్ఛిక యనుగ్రహము బాలునకు సోకు. ఆగ్రహము సోకిన తోడనే జ్వరము గలుగుటయె గాక, ఆహారమును భుజింపక, పైచూపు చూచుచు, ఒడలు విరుచుచునుండు గాన నాగ్రహము నివృత్తియై బాలునికి శుభముగలిగెడి బలిని వచించెద.—పచ్చిపిండితో చిన్నబొమ్మను జేసి పాలలో రక్తము, రక్తచందనము, వీటిని కలిపి దానిముఖముమీద చల్లవలయు. పిదప యాబొమ్మతోడ పచ్చని పుష్పలు, గంధము, తాంబూలము, ౭ పచ్చనిధ్వజములు, ౭ దీపములు, ౭ పిండివుంటలు, ౭ చక్కిలములు, ౭ పూరీలు, మత్స్యమాంసము, మద్యము, వీటిని దీసికొని గృహము బైలు వెడలి పూర్వదిశయందు బలిని యిచ్చి శాంత్యుదకముచే బాలుని స్నానముజేయించి మొగిలిపువ్వు, గుగ్గిలము, ఆవుకొమ్ము, పాముకుబుసము, వీటిని చూర్ణముజేసి యందు కొంచముగ నెయ్యి కలిపి ధూపమువేయవలయు. “ఓం నమో నారాయణాయ ముంచ ముంచ స్వాహా” అను నీమంత్రంబును పూజావాహనబలులయం దుపయోగింపవలయు. ఈప్రకారము మూడుదినంబులు గావించి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నం బొసంగవలయు. ఇట్లొనర్చిన నాపిలిపిచ్ఛిక యనుగ్రహము నివృత్తియై బాలునకు శుభము గలుగు.

వాక్యమ్. ద్వాదశే దివసే మాసే వర్షే వా యది గృహ్ణాతి కాముకా నామ మాతృకా, తయా గృహీతమాత్రేణ ప్రథమం భవతి జ్వరః, విహస్య వాదయతి కరేణ వర్జయతి, గృహ్ణాతి, క్రామతి, నిశ్శ్వసితి, ముహుర్ముహు రాహారం న కరోతి. బలిం తస్య ప్రవక్ష్యామి యేన సంపద్యతే శుభమ్, క్షీరేణ పిష్టపుత్తళికాం కృత్వా గంధం, తాంబూలం, శుక్లపుష్పం, శుక్లసప్తధ్వజాః, సప్తప్రదీపాః, సప్తపూరికాః, కరస్థేన దధిభక్తేన, సర్వకర్మబలిం దద్యాత్, శాంత్యుదకేన స్నాపయేత్, శివనిర్మాల్యగుగ్గులుసర్షపఘృతైర్ధూపయేత్, ఓం నమో నారాయణాయ ముంచ ముంచ హన హన స్వాహా. చతుర్థదివసే బ్రాహ్మణం భోజయేత్, తతస్స్వస్థో భవతి బాలకః.

తా. బాలుడుజనించిన పండ్రెండవవత్సరము, పండ్రెండవమాసము, పండ్రెండవ దినంబున, కాముక యనుగ్రహము బాలునకు సోకు. ఆగ్రహము సోకినతోడనే జ్వరము

గలుగుటయు గాక, పిచ్చిపట్టినవానివలె నవ్వుచు, మాటలాడుచు, చేతులతో నేదైన నొకవస్తువును గ్రహింపుచు, వదలుచు, పరుగులిడుచు, నిట్టూర్పు విడుచుచు, భోజనమునందిచ్ఛలేకుండు కావున నాగ్రహము నివారణమై బాలునికి శుభముగలిగెడి బలి స్వీకరించెద.—పచ్చిపిండిలో పాలువైచి కలిపి యొక చిన్నబొమ్మనుజేసి దాని తోడ గంధము, తాంబూలము, తెల్లనిపువ్వులు ౭ తెల్లనిధ్వజములు, ౭ దీపములు, ౭ పూరీలు, పెరుగన్నము, వీటినికొని గృహము బైలువెడలి బలిని యిచ్చి శాంత్యుదకముచే బాలుని స్నానము జేయించి మొగిలిపువ్వు, గుగ్గిలము, తెల్లావాలు వీటిని చూర్ణముజేసి యం దొకింత నెయ్యి కలిపి ధూపమువేయవలయు. "ఓం నమో నారాయణాయ ముంచ ముంచ హన హన స్వాహా" అను నీమంత్రంబును పూజావాహనబలులయం దుపయోగింపవలయు. ఇటుల మూడుదినంబులు గావించి నాలవదినంబున బ్రాహ్మణుని కన్నం బొసంగవలయు. ఇట్లొనర్చిన బాలునికియుండెడి కాముక యనుగ్రహము నివృత్తియై శుభము గలుగు.

ఇట్లు బాలగ్రహచికిత్స యనుకౌమారతంత్రము ముగిసెను.

విషలక్షణము.

శ్లో. స్థావరం జంగమం చైవ ద్వివిధం విషముచ్యతే
మూలాత్మకం స్థావరం స్యాత్సర్పాదీనాం తు జంగమమ్.
స్థావరాణాం చ సర్వేషాం వమనం కారయేద్భిషక్.

తా. విషములు స్థావరమనియు, జంగమమనియు, రెండువిధంబులుగ నుండు. అందు వసనాభి మొదలగునవి స్థావరవిషములనియు, సర్పము మొదలగునవి జంగమవిషములనియు నెఱుంగవలయు. మరియు సమస్తస్థావరవిషములకు వమనమున కివ్వవలయు.

శ్లో. స్థావరం తు జ్వరం హిక్కాం దంతఘర్షం గళగ్రహమ్
ఫేనచ్ఛర్ద్యరుచిం శ్వాసం మూర్ఛాం చ కురుతే భృశమ్.

తా. జ్వరము, ఎక్కిళ్ళు, పండ్లు పటపటకొరుకుట, గొంతు పట్టికొనినట్లుండుట, నోట నురుగుగట్టుట, వాంతియగుట, అరుచి, శ్వాస, మూర్ఛ, ఇవి గలుగుట, ఇట్టి లక్షణంబులుగలిగిన స్థావరవిషంబని ఎరుంగవలయు.

శ్లో. నిద్రాం తంద్రాం క్లమం దాహమపాకం రోమహర్షణమ్
శోఫం చైవాతిసారం చ కురుతే జంగమం విషమ్.

తువులు కఱచినస్థలంబున లేపనముజేసిన వాటివిషములు నశించు. మఱియుం నీయౌషధము యెలుకలవిషంబును నతిశీఘ్రంబుగ నశింపంజేయు.

శ్లో. శిలాతాళకకుష్ఠాని పిష్ట్వా నిర్గుండిజద్రవైః
పానం మూషకదంష్ట్రాణాం దత్వా తీవ్రవిషం హరేత్.

తా. శుద్ధిజేసిన మణిశిల, శుద్ధిజేసిన హరితాళకము, కోష్ఠు, వీటిని సమభాగములుగ ఖల్వమున నునిచి వావిలియాకురసముచే చక్కగ మర్దించి యుండకంబున వైచి కించిదుష్ణముజేసి పానంబొనర్చినను, లేక కఱచినస్థలంబున లేపనముజేసినను, ఎలుకకాటు లతిశీఘ్రంబుగ నశించు.

శ్లో. చించాపలసమాయుక్తం గృహధూమం పలార్ధకమ్
పురాణాజ్యేన సప్తాహం లీఢ్వా చాఖువిషం హరేత్.

తా. చింతపండు ౧ పలము, కరుధూపము ½ ప, వీటిని పాతనేతితో నూరి ప్రతిదినంబును నొక్కొకతులముచొప్పున నేడుదినంబులుసేవించిన యెలుకవిషము హరించు.

ఇట్లు సర్పాదిదంశవిషచికిత్స ముగిసెను.

శ్వానదంష్ట్రావిషచికిత్స.

శ్లో. పిష్ట్వాపామార్గమూలం తు కర్షైకం మధునా పిబేత్
శ్వానదంష్ట్రావిషం హన్యాత్కుమారీదళసైంధవమ్;
దంశస్థానే బంధయేత్తు త్రిదినాంతే సుఖావహమ్.

తా. ఉత్తరేణివేరును నుదకముచే నూరి యొకకర్షప్రమాణము తేనెలో కలిపి త్రాగిన కుక్కకాటు నశించు. మఱియు సన్నకలబందపట్ట, సైంధవలవణము, వీటిని నూరి కుక్క కఱచినస్థలమునందు 3 దినములు కట్టుగట్టిన కుక్కకాటు నశించు.

ఇట్లు శ్వానదంష్ట్రావిషచికిత్స ముగిసెను.

రోగగణనము.

శ్లో. జ్వరోఽతిసారగ్రహణీ చార్శోఽజీర్ణం విషూచికా
క్రిమిరుక్చ తథా పాండుః కామిలారక్తపిత్తకమ్.
రాజయక్ష్మాథ కాసశ్చ హిక్కాశ్వాసస్తథైవ చ
స్వరభేదారోచకే చ ఛర్దిస్తృష్ణా చ మూర్ఛనమ్.

పానాత్యయ స్తథా దాహోన్మాదభూతాఖ్య ఉన్మదాః
అపస్మారో వాతరోగో వాతరక్తం తథైవ చ.
ఊరుస్తంభామవాతౌ చ శూలోన్న పరిణామజః
అథ్మానశ్చాప్యుదావర్తం గుల్మో హృద్రోగ ఏవ చ.
మూత్రకృచ్ఛ్రం తథా మూత్రాఘాతాశ్మరి చ శర్కరా
ప్రమేహో మధుమేహశ్చ పిటికా మేద ఏవ చ.
ఉదరం త్వథ శోఫోఽంత్రముష్కవృద్ధిభిరేవ చ
గళగండం గండమాలాపచిగ్రంథ్యర్బుదాని చ.
శ్లీపదం విద్రధిశ్చైవ వ్రణశోఫ స్తథైవచ
భగ్నవ్రణం నాడివ్రణం భగంధరోపదంశకః.
శుక్రదోషశ్చ కుష్ఠం చ శీతపిత్తం తథైవ చ
శీతవాతస్స్పర్శవాత స్తథామ్లం పిత్తమేవ చ.
విసర్పిశ్చ సవిస్ఫోటో మసూరీస్నాయునాయకా
క్షుద్రాస్యకర్ణనాసాక్షిశిరస్త్రీబాలకామయాః.
విషం చ సంగ్రహేత్వస్మిన్ సచికిత్సం పృథక్పృథక్.

తా. జ్వరము, అతిసారము, గ్రహణి, అర్శస్సు, అజీర్ణము, విషూచిక, జంతు రోగము, పాండువు, కామిల, రక్తపిత్తము, రాజయక్ష్మము, కాస, ఎక్కిళ్లు, శ్వాసము, స్వరభేదము, అరోచకము, ఛర్ది, దాహము, మూర్ఛ, పానాత్యయము, తాపము, ఉన్మాదము, భూతోన్మాదము, అపస్మారము, వాతరోగము, వాతరక్తము, ఊరుస్తంభము, ఆమవాతము, శూల, పరిణామశూల, అధ్మానము, ఉదావర్తము, గుల్మము, హృద్రోగము, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, మూత్రాశ్మరి, మూత్రశర్కర, ప్రమేహము, మధుమేహము, పిటికలు, మేదోరోగము, ఉదరరోగము, శోఫ, అండవృద్ధి, ముష్కవృద్ధి, గళగండము, గండమాల, అపచి, గ్రంథులు, అర్బుదము, శ్లీపదము, విద్రధి, వ్రణశోఫ, భగ్నవ్రణము, నాడీవ్రణము, భగందరము, ఉపదంశము, శుక్రదోషము, కుష్ఠువు, శీతపిత్తము, శీతవాతము, స్పర్శవాతము, ఆమ్లపిత్తము, విసర్పి, విస్ఫోటకము, మసూరిక, స్నాయుకము, క్షుద్రరోగము, ముఖరోగము, కర్ణరోగము, నాసారోగము, నేత్రరోగము, శిరోరోగము, స్త్రీరోగము, బాలరోగము, విషములు, ఈరోగంబుల కింద వేర్వేరుగ చికిత్సలు జెప్పబడియె.

శ్లో. చికిత్సాసారనామాయం గ్రంథః పరమదుర్లభః
శ్రీమద్గోపాలదాసేన వాగీంద్రేణ చ ధీమతా.

పరోపకారపుణ్యాయ ప్రయాసేన చ నిర్మితః
ఆలోక్య సుశ్రుతం బృందం హారీతం చరకం తథా.
ఆత్రేయవాగ్భటం సిద్ధం సారసార్ణవవాదికమ్
బహూనాం గ్రంథరత్నానాం సారముద్ధృత్య యత్నతః.
శ్రుతం దృష్టం చానుభూతం తత్సర్వం లిఖితం మయా
గ్రాహ్యం తత్కుశలైర్వైద్యైః సద్యస్సారోపయోగికమ్.

తా. శ్రీమద్వైద్యశిఖామణియును, విద్వాంసుడును, నగు గోపాలదాసుం డను పేరుగల నేను సుశ్రుతము, బృందము, హారీతము, చరకము, ఆత్రేయము, వాగ్భటసిద్ధసారసార్ణవము, యీ మొదలగు వైద్యశాస్త్రరత్నంబుల నవలోకించి యందు సారాంశములను నతిప్రయాసచే సంగ్రహించి పెద్దలవలన విని వారు క్రియలనొనర్చు కాలంబున జూచి అనుభవించి తత్కాలమునం దుపయోగించెడి చికిత్సలు గలిగి యుండెడు దుర్లభంబగు చికిత్సాసారంబను నీవైద్యశాస్త్రంబును పరోపకారాత్మక పుణ్యమునకై రచియించినాడను.

శ్రీమద్గోపాలదాసునిచే రచియింపబడిన
చికిత్సాసారము
సంపూర్ణము.